118

2040

మహాభారతము

కవిరాజు

త్రిపురనేని రామస్వామి చౌదరి



2040

మాత్రమే

విజయవాడ 2

తాకూక్ పరిశోధనా కేంద్రం విజయవాడ

సూత్ర ప్రకాశము ..... గ్రంథం

రామస్వామి చౌదరి త్రిపురనేని రచయిత

294 ..... పరిచ సం... 2040 ..... ప్రవేశ సం

కా.త్ర - సూ

బాతుపురాణము [illegible]

ప్రాత పురాణమునుగాదు, పాతకహరమౌ

సూతపురాణం బియ్యది

పూతపురాణంబు పుణ్యాపురుషావళికిన్.

సూతాశ్రమ ప్రచురణ

సర్వస్వామ్యములు
సూతాశ్రమమువారివి.


ప్రతులకు :

సూతాశ్రమ గ్రంథమాల

హనుమాన్‌పేట :: విజయవాడ.

సూతపురాణము

ప్రథమాశ్వాసము



కవిరాజు

త్రిపురనేని రామస్వామి చౌదరి

ప్రతిఫలము

సూతప్రోక్తపురాణసంహితను సంశుద్ధాంతరంగంబుతో
బ్రాతస్స్నాయములం బఠించునెడలన్ బ్రహ్మయురారోగ్యముల్
భూతప్రీతియుఁ జిత్తశుద్ధియుఁదమోలుంటాక వైరాగ్యమున్
నీతిప్రోత వివేచనంబు గలుగున్ నిత్యంబు సత్యంబుగన్.

రామస్వామిగారు

(జీవితం)

తొలిపలుకులు

యుగములు, త్రేతాయుగము, ద్వాపరము, కలి
యుగము, వర్తమానము, కలియుగమెది ?, సూత
పురాణ రచనావశ్యకత యేమి ?

ఇష్టానిష్టదేవతాస్తుతి

ఉపక్రమణిక

కవి విచారము

(స్వప్నాది వృత్తాంతము)

కవి ప్రయాణము

వ్యాసశౌనక సంవాదము

కబీరుదాసుని పూర్వజన్మ వృత్తాంతము

ఈ కథ వ్రాసిన విన్నను
వాకొన్నను జాతిపంటి పసవము సుబ్బున్
తేకువ జోకయుం బ్రబ్బున్
ప్రాకటముగ సిబ్బులుబ్బు పైరము లబ్బున్

సూతపురాణము

ప్రథమాశ్వాసము



కవిరాజు

రా మ స్వా మి గా రు

అగ్నిజాతి నిరంకుశత్వం; మిగతాజాతుల మాధ్యం, అజ్ఞానం, భీనిసత్వం—అవీ ఆరోజులు.

అప్పుడూ రామస్వామిగారి జననం. చిన్నతనం అంగ లూరులో. కోణంగి తనానికీ, కొంటెతనానికీ పర్యాయపదం. ఇప్పటికీ కట్టుకథలుగా చెప్పుకుంటూ వుంటారు— "అమ్మ కడగొట్టు బిడ్డ."

గుడివాడలో చదువు.

ఇంత చిన్నతనంలోనే వొక సంఘటన—

రామస్వామిగారికొక బ్రాహ్మణస్నేహితుడుండేవాడు. ఒకనాడు యిద్దరూ మిఠాయి దుకాణం దగ్గరకు వెళ్ళారు. రామస్వామిగారు మిఠాయి కొంటూ వుండగా బ్రాహ్మణ స్నేహితుడు నాకూడా కొనిపెట్టువలసిందని అడిగాడు. దాని కూడా రామస్వామిగారే డబ్బిచ్చారు. తన పొట్లాం జేబులో పెట్టుకొని రామస్వామిగారు రెండో పొట్లాం అందు కోబోయేసరికి బ్రాహ్మణ స్నేహితుడు వారించాడు. "రామ

స్వామీ! నీవు ముట్టుకోగూడదు!" అని ఆ పొట్లాం తానే తీసుకొన్నాడు. రామస్వామిగారికి పెద్ద ప్రశ్న కలిగింది — "నే డబ్బిచ్చాను. నేనెందుకు ముట్టుకోగూడదు?"

తరువాత బందరులో చదువు. నాలుగోఫారం నుంచీ కవితావ్యాసంగం. బందరులో యెక్కువగా కృషి. ఒక ప్రక్క కవిత్వం—మరొకప్రక్క స్పోర్ట్స్. ఫుట్ బాల్ అద్భుతంగా ఆడేవారు. టీముకు కెప్టెన్. ప్రిన్సిపాల్‌తో పోట్లాడి, 'ఈ సంవత్సరం నీ కాలేజీకి కప్పు రాకుండా చేస్తాను.' అని చెప్పి ,మరొకస్కూల్లో చేరి, ఆ స్కూలుతరఫున టీముకు కెప్టెన్‌గా వచ్చి కప్పు గెలుచుకువెళ్ళారు.

కవిత్వం...అవధానాలు. కవిత్వ విషయంలోనూ, సంస్కృతాధ్యయనంలోనూ అష్టకష్టాలు—యెక్కడకు వెళ్ళినా ఎొకటేమాట. "నీవు శూద్రుడవు." ఆసూరి కాంతయ్య సూరిగారి (జిల్లారెజిస్ట్రారు) వద్ద కావ్యపఠనం. చివరకు వెంకట శాస్త్రిగారి శిష్యత్వం. స్కూల్లోనే కాకుండా వారింటికివెళ్ళి చదువు—వెంకటశాస్త్రిగారి వాత్సల్యం.

రామస్వామిగారి ఆనాటి కవిత్వానికి ఎొక నిదర్శనం—

ఒక బ్రాహ్మణవిద్యార్థి రామస్వామిగారి పద్యాలు తన గురువుదగ్గరకు తీసుకువెళ్ళి ఎవరు వ్రాసిందీ చెప్పకుండా, "ఈ పద్యాలు దిద్దిపెట్టండీ," అన్నాడు. ఆయన పద్యాలు చూచి, ఎొకపదాన్ని చూపుతూ, "ఈ పదం తీసివేసి మరొక

పదం వేస్తే బాగుంటుంది'' అన్నాడు. ''ఈ పద్యాలు రామస్వామి వ్రాసినవి'' అన్నాడు విద్యార్థి. ''అయితే ఏదీ, మళ్ళీ ఒకసారి చూడనివ్వు,'' అన్నాడు గురువు.

చౌటపల్లిలో స్వయంవ్యక్తులను తయారుచేసే సంఘ స్థాపన. అన్నివృత్తులూ తామే (ఈ సంఘమే) చేయాలని దీని ఆదర్శం. ఐర్లెండ్‌నుండి వ్రాసిన ఉత్తరాలనుబట్టి, ఆ గ్రామం లో పురాణాలకు వ్యతిరేకంగా, దేవుడులేడనీ, దయ్యాలు లేవనీ, అగ్రజాతికి ప్రత్యేక హక్కులుండగూడదనీ ప్రచారం చేసినట్లు తెలుస్తూవున్నది. ఈ ప్రచారంవల్ల వాగ్వాదాలూ, దూషణతిరస్కారాలూ జరిగినట్లుకూడా తెలుస్తూవున్నది. రామయ్యగారికి వుత్తరంవ్రాస్తూ, ''ఉన్న సంగతులు నీకు విశదంగా వ్రాశాను. మీరే ఆలోచించుకొని ఒక నిర్ణయానికి రండి! నేను చెప్పానుగదా అనిమాత్రం చేయ బోకండి!'' అనివ్రాశారు.

ఒక చిన్న సంఘటన—

రామస్వామిగారు ఒకనాడు మొహంపుల్లలకోసం చెట్టు యెక్కబోతూవుండగా, ఆ చెట్టుకి యినుపమేకులూ, మేకులకు జుట్టూ చుట్టివుంది. కిందికి చూచేప్పటికి డబ్బులూ, నిమ్మకాయలూ, వేపబెత్తమూ (చేతబడిసంబంధం) పడివున్నయి. కొంచెం తటపటాయించారు. చెట్టెక్కి పుల్ల కోసుకొని, నెమ్మదిగా చెట్టుదిగివొచ్చి, డబ్బులు జేబులో

వేసుకొని, బెత్తం తీసుకొని ఫూళ్లోకి వెళ్ళారు. ఫూళ్లోగోల—ఆ బెత్తం చాలారోజులవరకూ వారిదగ్గరే వుంది.

రోజులు గడిచాయి. తమ సిద్ధాంతాలను వ్యాపారా తిరిగి ప్రచారం మొదలుపెట్టారు. పురాణాలను నమ్మగూడ దనీ, దేవుడు లేడనీ, బ్రాహ్మణులు శూద్రులను పశువులకంటే నీచంగా చూస్తూవున్నారనీ, ఈ బానిసత్వాన్ని పోగొట్టు కోవాలనీ ఉపన్యాసాలు...స్థలితం! రాళ్ళు రువ్వటం, రాళ్ళు .సుని చూచినట్లు చూడటం, వెళ్ళినఫూళ్లో భోజనంకూడా చిక్కక తిరిగిరావటం.

''పలనాటి వీరులపౌరుషం'', ''రాణాప్రతాప్'' నాటక ప్రచురణ—సమాజాలు ప్రదర్శించటం—నాటకాలు వేళ్లు ఫుల్లో ఉద్యోగాన్ని పెంచటం—ప్రభుత్వం—ప్రభుత్వం పట్టకుం టుందని అనుమానపడి ''రాణాప్రతాప్'' తగలబెట్టటం—

కురుక్షేత్రసంగ్రామ ప్రచురణ. ఆ రోజుల్లో పాండవు లంటే ఎంతో పూజ్యభావం! అప్పుడు పాండవులకంటే కౌర వులు నీతిపరులనీ, పాండవులకు రాజ్యార్హతలేదనీ వాదించారు! ఇంకేముంది? ఒక్క—సారి సంఘం గుప్పుమన్నది. ''చలమయ్య కొడుకు నాస్తికుడు'' అని లోకం కోడైకూసింది. అగ్నిజాతి ఒక్క—సారి భగ్గున మండిపడింది. ఒక పత్రికలో ఒక విమర్శ కుడు, ''ఆముక్తెద్దులు రెండు పోరాడుచుండ'' అనే పద్యాన్ని విమర్శిస్తూ, ''శూద్రకవీ, శూద్రపోలికలూ'' అన్నాడు.

నాదోపవాదాలు చెలరేగినవి. తిట్టారు, శపించారు. సంఘం తన ఆకోశాన్ని వెళ్ళగక్కింది. సంఘంలో ఈ పుస్తకం కలిగించిన అలజడి మరేపుస్తకం (శంబుకవధ తప్ప) కలిగించ లేదు. పది సంవత్సరాలు తిరిగి వచ్చేటప్పటికి మాత్రం ఈ పుస్తకాన్నే "యింటర్ మీడియేట్"కి పాఠ్యగ్రంథంగా పెట్టుకొన్నారు.

1914 లో ఇంగ్లండు ప్రయాణం. యుద్ధంకోజులు. బంధువుల నిరోధం. వినేస్వభావముంటేనా? పైగా వెళ్ళ బోయే ముందు యెవరో తుమ్మారట. అందరూ బ్రతిమాలారు; వినలేదు; బయలుదేరారు. లండనులో గాంధీదర్శనం— కృష్ణాపత్రికలో వ్యాసపరంపరలు—

ఐర్లెండ్‌లో మూడేళ్ళు విద్యాభ్యాసం. బాల్యాదీ, మాంసనిషేధం. అప్పటికీ, యిప్పటికీ, యెప్పటికీ అంతే. పాశ్చాత్య దేశాల్లోనూ అంతే! దోసకాయముక్కలూ, టొమేటోలూ ఆహారం—

జీవహింసచేసి జీవింతు ననుకంటె
జెట్టయొందుఁగూడఁ బుట్టఁబోదు
జీవహింసమాని జీవింపరాదొకో—

అని సిద్ధాతం. పాశ్చాత్య దేశంలోకూడా వేషంలో మార్పేమీ లేదు. ఎక్కడకు వెళ్ళినా తలపాగా ప్రత్యక్షం. ఒక లేడీ—"రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్‌లా వుండాలి; నీవు

ఇలా వుంటావేం?" అని అడిగింది. రామస్వామిగారు— "అయితే మీవాళ్లు మాదేశం వచ్చినప్పుడు ధోవతులు కట్టరేం?"

ఆమె మాట్లాడలేదు!

అవి యుద్ధంరోజులని చెప్పాం. ఒకరోజు ఒక యువతి రామస్వామిగారి దగ్గరకువచ్చి చందా అడిగింది. "ఎందుకూ?" అని ప్రశ్నించారు రామస్వామిగారు. "దెబ్బలుతిన్న సోల్జర్ల కోసం" అన్నదాయువతి. "నయంచేయించుకుని మమ్మల్ని హింసించటానికేగా? నేనివ్వను" అన్నాడు రామస్వామిగారు.

డబ్లిన్ గ్రంథాలయాలలో పఠనం; శంబుకవధ పీఠిక యీ గ్రంథాలయాల్లోనే తయారు. గారిష్టరుపట్టా.

ఇంగ్లండు ముఖ్యపట్టణాలూ, ఉత్తర దక్షిణ ఆస్ట్రేలియాలూ, సింగపూర్, సిలోన్ వగైరాప్రదేశాల పర్యటనం...

దక్షిణాఫ్రికాలో ఒక సంఘటన:—

డర్బన్‌లో స్టీమరాగింది. ఆసియావాసులు అక్కడ దిగకూడదని ప్రభుత్వం వుత్తరవు జారీచేసింది.

రామస్వామిగారు అవమానంతో కంపించిపోవటం: "నేనేం దొంగనా? ఆసియావాసులంతా దొంగలా!"—

ప్రభుత్వ ప్రతినిధి వచ్చి 'పాస్‌పోర్టు' చూపమని అడిగాడు. నోటీసు ఉపసంహరించుకొనేవరకూ చూపనని రామస్వామిగారి జవాబు.

"చూపన్?"

"చూపను"

"అరెస్టుచేయిస్తా!"

"చూస్తాను."

అది జపాన్ ఓడ. కెప్టెన్ వచ్చి బ్రతిమాలాడు. వినలేదు. కెప్టెన్ వెళ్ళి ప్రభుత్వపు ప్రతినిధితో మాట్లాడాడు. తిరిగివచ్చి. "డర్బన్ చూట్టానికి వెళ్ళవచ్చు" అని చెప్పాడు. "ఏషరతులతో", అని రామస్వామిగారు అడిగారు. నేను 'సూ్యరిటీ' వున్నాను అని కెప్టెన్ చెప్పాడు. "అయితే నేను దిగాదిగను-పాస్‌పోర్టు చూపాచూపను", అని రామస్వామి గారి జవాబు. కెప్టెన్ కేమీ తోచలేదు. అప్పటికే గంట ఆలస్యమయింది. గంట ఆలస్యమంటే యెంతో డబ్బునష్టం. మళ్ళీ వెళ్ళి ప్రభుత్వప్రతినిధితో మాట్లాడి రామస్వామిగారి దగ్గరకు నవ్వుతూ వచ్చి, "మీరు ఏషరతులూ లేకుండానే దిగవొచ్చు" అని చెప్పాడు. అప్పుడు రామస్వామిగారు తన పాస్‌పోర్టు చూపారు.

ఇక్కడ మరొకమాట చెప్పాలి. యూరప్‌లో ప్రయాణం చేసేటప్పుడు రామస్వామిగారు ప్రతిహోటల్లోనూ 13 నెంబరు గదిలోనే మకాం. ఎందుకో తెలుసా? 13 నెంబరు మంచిదికాదని సాధారణంగా తెల్లవాళ్లెవరూ ఆ నెంబరు గదిలో వుండరు. అందుకని అద్దెతక్కువ. రామస్వామిగారు

అనివార్యంగా హోటలు మానేజరు దగ్గరకువెళ్ళి, ''13 నెంబరు గది కావాలి,'' అని అడిగేవారు. మేనేజరు కాసేపు తెల్లబోవటం; మనిషిని ఎగాదిగా చూడటం; చివరకు తీసుకువెళ్ళి చూపటం.

ఇతరులకు 13 నెంబరు పడదు; రామస్వామిగారికి మాత్రం ఆ నెంబరే కావాలి!...స్వదేశాగమనం. బందరులో ప్రాక్టీసు. మళ్ళీ సంఘసేవా, సారస్వతసేవా మొదలు. మళ్ళీ సంగ్రామం మొదలు. బ్రాహ్మణేతరోద్యమమూ, ఉపన్యాసాలూ, ప్రచారమూ. దినపత్రిక నడపటానికి బెజవాడ నివాసం. ఇంగ్లండునుండి స్వదేశంలో అడుగుపెట్టగానే జస్టిస్ పార్టీకి వ్యతిరేకంగా జరిగిన బ్రాహ్మణేతర మహాసభకు అధ్యక్షత...

సైతుపత్రికా సంపాదకులుగా తెనాలి ఆగమనం. పత్రికద్వారా మళ్ళీ సంగ్రామం.

శంబుకవధ ప్రచురణ. రాముడు శంబుకుని చంపుట అధర్మమనీ, ద్రావిడులను దాస్యంలో ఉంచటానికి వసిష్ఠుల వారు పన్నిన కుట్రఅనీ, ఆర్యకుతంత్రంవల్ల రామరాజ్యంలో ద్రావిడులకు భగవంతుని పూజచేసుకునే హక్కుకూడా లేదనీ దీని సారాంశము. ఈ స్వాతంత్ర్యముకోసం శంబుకుడు తన ప్రాణాలను అర్పించాడు. ఈ పుస్తకానికి కలిగిన వ్యాప్తి తెలుగులో మరే పుస్తకానికీ కలగలేదు. దక్షిణాఫ్రికా వెళ్ళింది, ఊరూరా తిరిగింది, ఉద్రేకంపెంచింది, వివాదాలూ

దూషణతిరస్కారాలూ, అప్పటి రామస్వామిగారిస్థితి శంబుక వధలోని అంగదుడే చెప్పాడు—"ప్రాకృతజనసంబునకు మీ చరిత్రము దురవగాహము. ద్విజులు మిమ్మ్మెఁ బాషండుఁడ వనియు, మతద్రోహివనియు దెగడుదురు. ద్విజేతరులో విద్యాగంధము లేమిచే బ్రాహ్మణద్వేషివనియుఁ దన్మూలమున రాజదండనకుఁ బాత్రుడవనియు గొణుగుదురు. కట్ట కడకు మీ రిరుతెగలకు గానివా రగుటయే ఫలితము."

ఇలాగేవుండేవి పరిస్థితులుకూడా! అగ్రజాతిలో ద్వేషం పెరిగిపోయింది. మిగిలినవారిలో భయమెక్కువైంది. దగ్గరకు రావటానికి భయం—తమనుకూడా లోకం బ్రాహ్మణద్వేషులని దూషిస్తే! కాని ఆకోబుల్లోకూడా అమృతఘుడియలు లేకపోలేదు—

ఒక మీటింగులో ఉపన్యాసంచేసి రామస్వామిగారు బయటికి వచ్చారు. ఒక శతవృద్ధ కట్టుపోటుతోవచ్చి అమాంతంగా రామస్వామిగారిని కౌగలించుకొని ఆవురుమన్నాడు. "ఏమి?" అని తబ్బిబ్బుపడుతూ అడిగారు రామస్వామిగారు. "ఏంలేదు బాబూ! ఇక నే నెక్కువరోజులు బతకను. నిన్నుచూచి చచ్చిపోవాలని వచ్చాను" అన్నాడు ఆ శతవృద్ధుడు...

తరువాత టంగుటూరుగారు కమ్మనుమహాజనసభ కధ్యక్షుత. మదరాసులో జరిగిన కమ్మ మహాజనసభలో స్వసంఘ పోరోహిత్య తీర్మానం. మళ్ళీ మీటింగులు. స్వసంఘ పోరోహి

త్యాస్ని గూర్చి ప్రచారం. మాంసంతినటం మానిపించారు. యజ్ఞోపవీతాలు వేయించారు. స్వకులంలో పురోహితులను సృష్టించారు. మంత్రాలు చదివించారు. పెండ్లింగ్లు చేయించారు. యజ్ఞాలు చేయించారు.

కొల్లూరు కమ్మ మహాజనసభలో "కమ్మవారు క్షత్రియులా?" అంశంమీద శంకరపీఠాధిపతులతో వివాదం. పీఠాధిపతుల పలాయనం.

తెనాలి ఛైర్మన్; ఆంధ్రాయూనివర్సిటీ సెనేట్ మెంబరు; తెలుగు టెక్స్ట్బుక్ కమిటీ మెంబరు—సంస్కృత ప్రాముఖ్యను తగ్గించటానికి ప్రయత్నం.

ఛైర్మన్గా వుండగా:

కొలుపులొచ్చాయి. కొలుపులు కొలవాలనీ అమ్మవారికి బలియివ్వాలనీ, కొన్నిట్లో మెజారిటీ పట్టుబట్టింది. రామస్వామిగారి పార్టీలో ముఖ్యులే పట్టుపట్టటం! రామస్వామిగారు వినలేదు—"జీవహింసకు ఒప్పుకోను" అన్నారు. ఊరంతా అలజడి. "అయితే విశ్వాసరాహిత్య తీర్మానమే" అన్నారు కొన్నిలక్ష్మి. "ఏమైనాసరే" అన్నారు రామస్వామిగారు. విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టారు. కాని చౌదరిగారు వినలేదు...ఏమైనాసరే!! అప్పుడు కొలుపులుమాత్రం జరగలేదు. జీవహింస ఆగిపోయింది.

ఈ రోజుల్లో పూతపురాణ ప్రచురణ:—

పూతపురాణాల్లోని పొల్లు సర్వమూ తూర్పారబట్టారు.

పాతపురాణాలు తాను చెప్పినవిగానని సూతుడే చెప్పాడట— "నామెడకు అంటగట్టారు" అని చెప్పి యదార్థధర్మాలు చెప్పాడు. ప్రజల్లో కొంతచైతన్యం: అక్కడక్కడ ఏకలవ్యులు బయలుదేరటం. ఏవ్యూరికి ఆ వ్యూరిలోనే ప్రశ్నలూ జవాబులూ.

ఆంధ్రమహాసభలో కవిరాజు బిరుదు. ఈ సంగతి ఎవ్వరోవచ్చి చెప్పాక. "ఓహో", అన్నారు రామస్వామి గారు.

సూతపురాణ ప్రచురణతో అగ్రజాతిలో ఆగ్రహం మరీయెక్కువైంది. ఒక్క వుదాహరణ! ఒక 'వాల్మీకి'కి ఒక శాస్త్రి సూతపురాణాలిచ్చాడు—"ఎవరివి?" అని 'వాల్మీకి' అడిగాడు. "రామస్వామిగారివి." "ఆ నాస్తికుడివా! ఆ నాస్తికుడివా!!" అని ఆ పుస్తకాలు లాక్కుని ముక్కలు ముక్కలుగాచించి తగలబెట్టాడు. ఈ సంగతివిని రామస్వామి గారి జవాబు—"అందరూ నా పుస్తకాలు కొని, ఈ విధంగా చేసినా బాగుండు—" ఖూనీపర్కటన:—ఆర్యబుషులకు తమ నిరంకుశత్వాన్ని నిలబెట్టుకోటానికి,స్వర్గం లోక వంక—సంఘాభి వృద్ధికి భగవంతుడు ఆటంకం—లోకం నాస్తికమయం కావాలి—తమ అధికారానికి ఆటంకమయితే హత్యచెయ్యటానికి ఆర్య బుషులు వెనుదీయరు!!

తంజావూరు జస్టిస్‌పార్టీసభకు బొబ్బిరాజాకు వ్యతిరేకంగా అధ్యక్షత. అప్పుడు మునుస్వామి నాయుడుగారు

ప్రధానమంత్రి; జస్టిస్ పార్టీ నాయకుడు — నాయకత్వానికి బొబ్బిలిరాజా పోటీ! అందుకే తంజాప్రాళ్ళో ఆ మీటింగు. ఇది జరక్కుండా చెయ్యాలని పట్టుదల...ఎక్కువ ప్రతినిధులు మునుస్వామిగారి పార్టీవారే రావటంవల్ల, మీటింగు పెట్టటం ఆలస్యం చేశారు. మీటింగు పోస్టుపోన్ చేస్తారు అని పుకారు. ప్రజల్లో ఉద్రేకం పెరిగింది. గోడలు దూకారు. రామస్వామిగారే ముందు! హాల్లో ప్రవేశించారు. ప్రతినిధులు రామస్వామిగార్ని ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారు. థీర్మానాలు ప్యాసుచేశారు. మీటింగు సమాప్తి.

దీన్నిగురించి వ్యాఖ్యానంచేస్తూ 'రామస్వామి అనే ఒకరు' (One Ramaswamy) అని ఒక పత్రిక వ్రాసింది. రామస్వామిగార్ని బాగా తెలిసివుండికూడా బొబ్బిలిరాజాకి పరితికూలంగా చేశారనే ఉద్దేశంతో అలావ్రాసింది. రామస్వామిగారు అది చూశారు. మద్రాసువచ్చి ఆ పత్రిక ఆఫీసుకు వెళ్ళి, 'రామస్వామి అనేబకరు' (One Ramaswamy) అని విజిటింగ్ కార్డుమీద వ్రాసి ఎడిటర్‌కి పంపారు. ఎడిటరు గబగబా తలుపులన్నీ బిగింపించుకున్నాడని వేరే చెప్పాలా?

"తంజనగరపు కోటగోడలు చెంగుచెంగున నెగురునప్పుడు
కంచికోటల కంచుతలుపులు కంగుకంగున వ్రేయునప్పుడు"
—గీతం.

"వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడో తెల్పుడీ
పూసిపోదుము మెడను వైతుము పూలదండలు భక్తితో"—గీతం.

ఆంధ్రరాష్ట్రోద్యమం—ప్రచారం—గీతాలు:—

తెలుఁగుబిడ్డా మరచిపోకుర
తెలుగుదేశము పురిటి గడ్డర
కొక్కొ-రో-క్కో పాటఁబాడర
తెలుఁగువారల మేలుకొలపర—మొదలైనవి.

శుద్ధిసంఘం—కారణం—ఆర్యుల్లాగా, బ్రిటిషువారు తమ రాజకీయాధికారాన్ని నిలబెట్టుకోటానికే మతాన్ని వాడటం. ఇది జరకుండా క్రిస్టియన్స్‌ని హిందూమతంలోకి జేర్చుకోవటం. తెలుగుమంత్రాల్లో పెళ్ళిళ్ళు—మళ్ళీ ఉపన్యాసాలూ—ప్రచారమూ!—''వివాహవిధి'' పుస్తక ప్రచురణం—ప్రతివీ అర్థంకాని సంస్కృతంలో వుండబట్టేగదా అగ్రజాతి ప్రాముఖ్యము. అందుకని నుంత్రాలను మామూలుమాటలు చేశారు. తానే నడుంకట్టి పెళ్ళిళ్లు చేయించటానికి పూనుకున్నారు. ఈ పెళ్ళిళ్లు చాలా త్వరలో పాప్యులర్ అయ్యాయి. ఎన్నో పెళ్ళిళ్లు చేయించాము. చేయిస్తున్నారు. ఒక పెళ్ళి చెయ్యటం—ఒక ఉపన్యాసం ఇవ్వటం. ఇదీ పద్ధతి...

'భగవద్గీత' ప్రచురణ:—భగవద్గీత హృదయం బ్రద్దలైంది. భగవద్గీతా, భగవంతుడూ హాస్యాస్పదులయ్యారు. పరిహాసం సంఘసంస్కరణకు ఎంతగాగా ఉపయోగిస్తుందో ఈ పుస్తకం నిరూపిస్తుంది.

ఈ గీత ప్రబల శత్రువుల్నీ ప్రబలమిత్రుల్నీ తయారు చేసింది. విమర్శకుల మాటలు విని రామస్వామిగారిలా

అన్నారు—"అయితే నా పుస్తకం తన కర్తవ్యాన్ని నెరవేర్చుకున్నదన్నమాట."

తరువాత గుడివాడలో సన్మానం—కవిరాజు సన్మానం. రామస్వామిగారు చేసిన సారస్వత సాంఘిక సేవకు సన్మానం.



తొలిపలుకులు

అతిప్రాచీనకాలముందొట్టి యిందనుక భారతవర్షంబున సనన్య సామాన్యప్రతిభాపభావంబున సర్వప్రపంచమును గబళింపఁజాలు పజ్ఞాచక్షువులున్నను, విద్య, పాకృతజనదుర్లభమగుటంజేసి, భారతలోకం బజ్ఞానగాఢాంధకారబంధురముగానుండెఁ. ఏతత్కారణంబున నట్టిదాస్యులకు మిక్కుటమగు గౌరవము చేకూరియుండెను. వారు చెప్పినదే మాట, వారు పాడినదే పాట యయ్యెను. నాల్గు మాటలు నేర్చిన జాల్మఁడైనను జనసామాన్యముచేఁ బూజనీయుఁడుగా నెంచఁబడుచుండెను. సంస్కృతము కవిభాష యగుటచేతను, బ్రజలకు దురవగాహ మగుటచేతను, దదాభిషయం దేమి చెప్పఁబడినను సయ్యది యతిపవిత్రతఁగాంచెను. చిలుకలవలె నాల్గుసంస్కృత శ్లోకములు పఠింపఁ జాలినవాఁ డత్యధిక మానసనీయుఁడయ్యెను. ఈ విధముగ విద్వల్లోకమునుండి కాలక్రమంబున నాచార్య పరంపర బయలువెడలెను. తొలుదొల్త నీ యాచార్యకము వ్యక్తిగతమై, తుదకుఁ దచ్ఛిష్యపరంపరా వశమై యుండెను. పదపడి కొండొకకాలంబునకుఁ గులాధీన మయినది. ఆచార్యత్వము వ్యక్తిగత మైనప్పుడు, విశేషప్రజ్ఞాధురంధరులు గురుపీఠము నలంకరించిరి. కులకర్మాగత మైనయప్పుడు ప్రాజ్ఞులాచార్య పీఠమునకు దూరగు లైరి. దూరగులగుటయేకాక, మీఁదుమిక్కిలి, రానురాను బహిష్కృతులయిరి. ఆచార్యత్వ

మొకకులమున జీర్ణించినప్పుడు విద్యా వ్యాసంగము శీర్ణించుట స్వభావసిద్ధమేకదా? ఏతన్మూలమున గురుసాన్నిధ్యమునన్న పండితమ్మన్యులకన్న దదితరులే యతిశయ శేముషీధురీణులగుట సంభవించుచుండెను. నేడు చూడరానా? పుష్పగిరి శంకరపీఠము నధివసించిన వర్తమాన శంకరస్వామి ఆదిశంకరునితో నుపమింపఁబడుటకు నర్హుడా? శక్తి సామర్థ్యములు సన్నగిల్లినకొలంది, గురుపీఠంబునకుఁ బండిత ప్రకాండుల దెసనీర్ష్యా సూయలు వర్ధిల్లఁజొచ్చెను. ఇతరుల విద్యాప్రకర్ష తాత్కాలికాచారపరంపరకుఁ గన్నుగుట్ట గుండెదిగు లేర్పడినది. పదం పడి కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యగ్రస్తమైనది. ఆచార్యత్వమునకు రాచబాట లుత్పన్నమగుటచే, దొంగ దారు లుత్పన్నమైనవి. విద్యాపక్షపాతము నశించినది. ధర్మ పక్షపాతము శిథిలమైనది. సత్యనిరతి కృశించినది. "యథా గురు స్తథాశిష్య" యనునట్లు ప్రజాసామాన్యమునందు ధర్మ చ్యుతి యేర్పడినది. చిత్తశుద్ధి లుప్తమైనది. చిత్తసంస్కారము లేని శుష్కాచారమె మోక్షసాధన మను గాథలు తలయెత్త సాగినవి. ఈ యభిప్రాయమె క్రమక్రమముగ నలుదిక్కులు నలముకొనుటంజేసి, నేటి భారతవ్యవస్థంబున దాంభికులకు, జాల్మలకు మానమర్యాద లేర్పడినవి. దాంభికులు ధర్మాది కారు లగుటచే ధర్మము వ్యత్యస్తమైనది. ధర్మాధర్మవివక్ష జ్ఞానము గల్గియు మోమోటుగలవారగుటచే ధర్మాధికారులు కూడ నిటునటు "ఉయ్యాలో జంపాలో" యనుచున్నారు.

ధర్మాభిమానము, కులాభిమానము, ఆత్మాభిమానముగామాతే నది. ఇవన్నియు నుత్కృష్టస్థానమునుండి పతితమైనజాతియొక్క బహిర్లక్షణములు. వర్తమాన భారతలోకంబు చచ్చీ చావని యవస్థలో నున్నది. అవతారపురుషులును, గారణజన్ములు ననఁదగిన మహాత్ముల యుద్బోధచే జీవలక్షణములు కొన్ని యస్పుటముగాఁ గన్పించుచున్నవి. సూత్రప్రాయముగానున్న పై వాక్యములను సోదాహరణముగా సందర్భానుసారంబుగా నిట విపులీకరించుచున్నాము.

యు గ ము లు

కాలచక్రంబునకుఁ గృత త్రేతా ద్వాపర కలియుగంబులను నాలుగాకు లుండుననియుఁ, బగటిని నెన్నంటి రాత్రి యెట్లు వచ్చుచుండునో, యట్లు మర్యాద దప్పకుండ జనఁగా గృతము ముగిసిన వెంటనే త్రేతయుఁ, త్రేత ముగిసిన ద్వాపరము, ద్వాపరము ముగిసినఁ గలియుగము, వచ్చునని పురాణములు చెప్పుచున్నవి. ఈ పరివర్తనము కేవలము నైజవిరుద్ధముగాఁ గన్పట్టుచున్నది. కాలమునకు స్వభావసిద్ధముగా మంచి చెడుగులు కలవనుట నైతండికులాడుమాట. మంచి చెడుగులను గల్పించునది లోకము. "లోకమేనాఁడు కాసు పీసమయిన వీసరపోకుండ, మర్యాద మీఱకుండ, నీతిబద్ధమై, ధర్మపక్షపాతమున సంచరించునో, నాఁడు కృతయుగమవతరించును. నాల్గవపాలు ధర్మపీడ తటస్థించినయెడలఁ ద్రేత

యే తెంచును. ఆరపాలు ధర్మము శీర్ణమయినచో ద్వాపరము పొడచూపును. మూడుపాళ్లు ధర్మనాశనము కల్గినఁ గలి యుగము తలచూపు''సని పౌరాణికుల వాదము. ఈ యనంత కాలమున యుగపరివర్తనము పురాణోక్త నియమబద్ధముగాక ప్రవర్తిల్లు విషయము మన మెఱుంగుదుము. ప్రజాబాహుళ్యము యొక్క ధర్మప్రవర్తనముచే యుగములు కల్గుచుండు ననుట నిర్వివాదము. లేనిచోఁ బ్రపంచమునం దెల్లెడ నొక్క కాలమునం దొక్కయుగమె ప్రవర్తిల్లవలయును. ఇది యనుభవ విరుద్ధమమగుటయేకాక, సనాతన మతసిద్ధాంతమునకే ప్రతికూలము. ఏకకాలమునండలి వివిధదేశ చరిత్రలఁ బరిశీలించి, పంచిననయెడల మా వాక్యములు సుబోధములు కాకమానవు.

చీనాదేశ యాత్రికుఁడయిన ''ఫాహ్యనుత్సాంగ్'' మిగుల పురాతన కాలమున హిందూదేశముయొక్క యాయాప్రాంతముల సంచరించుచుఁ దత్తత్కాలపు హిందువులనుగూర్చి వ్రాసిన వ్రాతలను జదివినచో శరీరము పులకరించక మానునా? పిమ్మట నా కాలమునాఁటి యన్యదేశముల మీఁదికి దృష్టి సారింపుఁడు. ఇంగ్లండు నిజముగా మృగదశనుండి వెలువడు చున్నది. పర్వత కందరమందిరములు, కోటరకుటీరములు, చర్మాంబరములు, అపక్వమాంసభక్షణము, నిరంతరదేశభ్రమణము కల్గి మృగదశాలీలావిలోలమై యున్నది. ఆకాలము నాఁటి ''అమెరికా, ఆఫ్రికా'' దేశములను బరికించినచో

సంతకన్నను లోఁచ్చె హీనమానవసంవాసితమై యున్నవి. పురాణములుచెప్పు మాటలు నిజములే యగునెడల నన్ని దేశములయందును నొక్క కాలమున నొక్కవిధమగు నాగరికతయే, యనఁగా నొక్కవిధమగు ధర్మావలంబనమే లోచనగోచరము కావలసియుండును. భిన్న దేశముల యందొక్క కాలముననే, భిన్ననీతి ప్రవర్తిల్లుచుండవచ్చు నందురా? అది మా వాదమునే స్థిరపఱచును. పురాణము లొక్క భారత దేశమునుగూర్చియే వక్కాణించెనందురా? అట్టిది కానరాదు. మ్లేచ్ఛదేశములనుగూర్చికూడ నీతులు, ధర్మములు బోధింపఁబడినవి. కావున కృతయుగమునుండి క్రమక్రమముగాఁ జల్లఁగా కలియుగము వచ్చెననుట విస్రంభపాత్రముగఁదోఁచదు. పాఠక మహాశయా! కొన్ని యంశములను ముందు చర్చింతుము. సావధానముగా నాలింపుము.

బంగరుముద్ద నెగరవేసికొనుచు నటవీమార్గంబునఁ బోవుచున్నను జోరభీతి కల్గింపనట్టియు, దానపూర్వకముగా, మతవివక్షత లేక బండారమునసున్న ద్రవిణమునంతయు వెచ్చించి పండితపరివరులఁ దనియించి యశఃకాయుఁడైన హర్షవర్ధనునిచేఁ బరిపాలింపఁబడినట్టియు, పూజ్య రాజ్యము, అన్నదమ్ముల పాళ్లు తెగక, రాజ్యకాంక్షచే నొకరి కుత్తుకలొకరు తెగనఱికికొని చచ్చిన పాండవరాజ్యమునకన్నను, భగవద్ధ్యానముఁ జేసికొనుచుఁ గాలక్షేపముఁజేయు నిరపరాధుని వంకఁబెట్టి చంపిన రామరాజ్యము కన్నను నుత్కృష్టము

కాదా? చేఁజిక్కిన నిరుపమాన సౌందర్య ఖనియు, బలవద
రాతులయిన తురుష్కుల రాణివాస స్త్రీయుసగు, మదవతీ
శిరోవతంసమును మాతృభావమున నాజన్మవిరోధియగు
మొగలాయి చక్రవర్తి సన్నిధికంపిన ఛత్రపతిశివాజి, త్రిభువ
నసామ్రాజ్యమదంబున విజ్రుఁడయ్యుఁ గపటాకారంబున,
విషయవాంఛాపరత్వంబున, మునిపత్నినిమోసగించి సంభోగిం
చిన యింద్రునికన్నను, భర్తయగు శంఖచూడుని జంపి తద్వే
షంబున మహావతివ్రతయగు తులసీసతిని వంచించి రతిక్రీడలం
దేలిన శంకరునికన్నను, వివాహితయగు స్త్రీని బలాత్కారం
బుగ రాజ్యగర్వంబునఁదెచ్చి మన్మథక్రీడలకుం జొచ్చిన త్రిశం
కునికన్నను నుత్తముఁడుకాఁడా? శివాజీకాల మేయుగ
మగును? ఇందాద్రుల కాలమే యుగమగును? యోజించిన
బోధపడకుండునా? ఉపర్యుక్తపురాణగాథలు పౌరాణికవాద
మును నిర్మూలితము చేయుచున్నవి. మహనీయుల నిష్క
ళంక పవిత్రపరివర్తనచేఁ దెలుపఁబడిన సామాన్యజనముయొక్క
ధర్మాధర్మప్రవర్తనముపై యుగములాధారపడియుండును.
అనఁగాఁ గృత త్రేతా ద్వాపర కలియుగంబు లొకదానిని
వెన్నంటి యొకటి రావలయునను మర్యాదలేదు. తారుమా
రుగా రావచ్చును. హిందూదేశమున నెన్నిసారులో యిట్టి
యుగపరివర్తనము తటస్థించినది. ఆత్మలాభము నపేక్షించి
వేలకొలంది గోవులను వధించి యజ్ఞమును మిషచే విప్రసంత
ర్పణముఁ గావించిన రంతిదేవుని కాలము కృతయుగమా?

కలియా ? విచారించిన బోధపడును. ప్రజావనార్థము సన్యస్త రాజ్యుఁడై, త్యక్తకళత్ర పుత్రకుఁడై, జీవితకాలము సంతయుఁ గుడిచిన చోటఁ బండక, పండినచోటఁ గుడువక వెచ్చించి కాలగోచరుఁడయిన బోధిసత్వునికాల మేయుగమునందుండ వలయును ?

సర్వస్వమును సనాతన ధర్మారాధనకయి సమర్పించి, దానందనివిఁజెందక, నిర్మోహముతో, వీతభయముతో, నాత్మ సమర్పణముఁ గావించిన శ్రాద్ధానందసన్యాసి జీవితము, ఈర్ష్యా లోలుండయి పరులను జెడఁదిట్టి,శపుఁడయిన వసిష్ఠునిజీవితమున కన్నను నుత్తమముకాదా ? ద్వేగ్నముకాని చిత్తముతోఁ బాఠకమహాశయా ! పరిశీలింపుము. సంస్కృతగ్రంథములను జెనుక ముందు బిరుదులను తగిలించుకొన్నయట్టి వారెవ్వరో వ్రాసిపెట్టిరని చెప్పి యా గ్రంథములయందు వాకొనఁబడిన దంతయు ధర్మమని భ్రమప్రమాదమునకు లోనుగాకుము.

కృ త యు గ ము

ఏతన్నిమాంసకు వలయు పరికరములన్నియుఁ బురాణ గాథలనుండి గ్రహింపఁబడినను, శ్రుతిస్మృతేతి హాసముల నుండి యేకొలఁదిగనో యిచట గ్రహింపఁబడుచున్నవి. కావున పాఠకులు సావధానముగ నాకర్ణింపఁ బ్రార్థింపఁబడుచున్నారు. యుగములను గూర్చియు యుగధర్మములను గూర్చియు విపు

లముగా నిచట చర్చించి యేకాల మేయుగ మగునో చూపింతుము.

కృతయుగమునందు సార్వభౌములు లేరు. బహుబాహు బలగర్వ విలీథుఁడయిన వీరుఁడెవ్వఁడో రాజ్యసముపార్జనముఁ జేసి రంతులు నైచుచుండును. జైత్రయాత్రలనుగూర్చి చిత్ర గుప్తునివంటి వాఁడెవ్వఁడో వ్రాయసమస్థుఁడు. జాతి మత వివక్షతలు లేవు. గాంధర్వవివాహములు మెండు. తప్పిన, రాక్షస వివాహములు తఱచు. వివాహబంధ మామరణ ముండునఁ గాదు. వధూవరుల యిష్టానిష్టములపై నాధారపడి యుండెను. జాత్యంతర వివాహములు జరుగుచుండెను. వావి వరుసలుకూడ నున్నట్లు కన్పట్టదు. తాత మనుమరాలిని నుద్వాహమగు నాచారము శిష్టాచారముగఁ బరిగణింపఁబడు చుండెను. ఓఘురథుని తండ్రియయిన సుదర్శనుఁడు, అత్మజుని కూతురయిన 'ఓఘవతి'నిదగినవరుఁడు దొరకమిచేఁ బెండ్లి యాడెను. 1. ఏకగర్భజాతులు పెండ్లిచేసికొనుట దోషము కాదు. ఇంద్రియసంతృప్తిఁ గావించుకొనుట దక్క వివాహ సంబంధ మెట్టిదో యెఱుఁగని స్త్రీ పురుషు లుండిరి. విటే విటుల వనవిహారములు, నెత్తమ్మలపై సయ్యాటలు మిక్కుటము. దీనముగ విచారించిన నాఁటి వివాహములు నేఁటి పాశ్చాత్యదేశమందలి వివాహములట్లు పొడకట్టు చున్నవి.

---

1. భారతము. అకూతీసుచిప్రజాపతి సంతానమయిన యజ్ఞుఁడు, దక్షిణ యను వారు మిథునమయిరి.

స్త్రీలకు సంసార సంబంధములుకూడ నామమాత్రముగ నున్నవి. "ఇల్లాలు, మగనాలు" అను మాటలయర్థము నాఁటి సతీమణులకు బోధపడుట దుష్కరము. శుల్క-ములు లేవు. గంధర్వులు, కిన్నరులు, కింపురుషులు మొదలగువా రందఱు దేవయోనులఁట. అనఁగా ఆంగ్లకవి శేఖరుఁడగు "బెర్నార్డ్‌షా" కవి కల్పితుఁడయిన అతీతమానవుఁడు -Super Man. తత్కారణంబున వారి చరిత్రలను జర్చించి భారత ధర్మనిర్ణయముఁ జేయుట సమంజసము కాదేమో? కాని నాఁటి హిందార్యులకు వారివర్తనమే వారి శీలవృత్తమువలె యాదర్శప్రాయముగా నుండెను. అందుచేతనే నేఁడు మనము కేవలము జారత్వముగా నెంచుచున్న గాంధర్వవివాహము గంధర్వులచే నవలంబింపఁబడియుండుటచేతనే పవిత్రతఁగాంచి నది. ‡ కులముంబట్టి విద్యానిషేధము లేదు. మానవునిప్రకృతినిఁ బట్టి తన్నిషేధము కల్గుచుండెడిది. జనులు సత్యశీలురు. అబద్ధ మాడుట యెఱుంగరేమో! ధర్మసంస్థాపనార్థమై గురువుల తోడి పోరాటము బాహాటము. విధవలనుటయే యెఱుంగము. అతి బాల్య వివాహములకు నుపపత్తియే లేదు. * కుటుంబ జంబాలమున్నట్టు లూహింపఁజాలము, స్వైరవిహారము మెండు. జారత్వముచే సంతానము కల్గినను తాళిగట్టిన మగఁ డేవపడుట కానము. దేవగురుపత్నియగు బృహస్పతిభార్య, తార, పరపురుషుఁడును, భర్తృమిత్రుఁడునైన చంద్రునితోఁగవగూడి గర్భిణియై

‡ సత్యకామ జాబాలి చరిత్రము. * సంధ్యాదేవి జననము.

త్రేతాయుగము

పంచాయతిలోఁ జంద్రునివలన గర్భిణియైతినని యొప్పుకొని బిడ్డనుగని యాబిడ్డను జంద్రునికేయొసంగి, మరలఁ దాళిగట్టిన మగఁడగు బృహస్పతిఁజేరి కాపురముఁ జేసెను. ఇందుచే సంఘ బహిష్కృతకాలేదు. భర్తయు దేవతా గురుపదంబునుండి చ్యుతుఁడుకాలేదు. ఇఁక బృహస్పతియో మతిలేక మమతచే నన్నభార్యయుఁ బూర్ణగర్భిణియునగు 'మమత' సమ్మతిలేక పైఁబడి గర్భస్థశిశువు వలదనుచున్నను బలిమిపై రమించెను. ఇందుచే మమత దోషదూషితకాలేదు. బృహస్పతి దివస్పతి మన్ననకుఁ బాత్రుఁడు కాకపోలేదు. ‡ సర్వసాధారణముగ బ్రాహ్మణులకు క్షత్రియులు లోఁబడియున్నను సప్పుడప్పుడు బ్రాహ్మణులపైఁ దిరుగుబాటుకూడఁ గలదు. ఈ కాలమున మఱవఁదగని విషయ మొండున్నది. * స్త్రీలవిషయమైయెట్టి కపటవర్తనముఁజూపి, యెట్టి యత్యాచారముఁజేసినను దోష ముగాఁ దలంపఁబడలేదు.

త్రేతాయుగము

ప్రజలకు స్థిరవాసము లేర్పడెను. స్వైరవిహారము తగ్గెను. తపోనియతిచే దేహయష్టిని గృశింపఁజేయుట వృద్ధి

---

‡ క్షత్రియులు భార్గవకుల నిర్మూలనము గావించుట. పౌర్వుని జన్మ చరిత్రము జూడఁదగును. (భారతము)

* వృందను విష్ణువు మోసగించుట. తులసిని శివుఁడు మోసగించుట. అహల్యను నింద్రుడు మోసగించుట. క్రతుస్థలను యక్షుఁడు మోసగించుట యెఱుఁగఁదగును.

యయ్యెను. ఐహికఫలాపేక్షచేఁ దపస్సు చేయుటకుఁ దోడుగా నాముష్మిక చింతచే నా మరణానంతము తపస్సునందు లీనమై యుండుట తటస్థించుచుండెను. ఆశ్రమపద్ధతి వివిధగా నవలం బింపఁబడుచుండెను. సంసారసంబంధంబులు వృద్ధికాఁజొచ్చెను. స్త్రీలు సర్వ స్వతంత్రురాండ్రుకారను నూహ యుత్పన్నము కామొందెడిను. జనసోదనకులు వధువును నా మెయభిప్రాయ మడుగకుండ వరునకిచ్చుట పోషఁగుచుండెను. ‡ అధిష్ఠాన పురాధినేత యగు యయాతి తనకుమారితను, దారుణ్య లావణ్యములకులదానిని మాధవి యను కన్యను గాలవుఁడను బ్రాహ్మణుఁ డొక్కఁడు గురుదక్షిణలకై యాచింప, నా బ్రాహ్మణుఁడు కోరిన గుఱ్ఱములు తనవద్ద లేమిం జేసి, యితరులకడఁ గుదువఁబెట్టి గుఱ్ఱములను దెచ్చికొనుటకై సమర్పించెను. గాలవుఁడా మెను గైకొని, క్రమక్రమముగ మూవురరాజులకు నిచ్చి, యొక్కొక్కపుత్రుఁడు కలుగునటకు నుంచి, వలయు హయకత్నములంగొని, కడకు సుదతీరత్నముఁగూడఁ గైకొని తన గురువగు విశ్వామిత్రునకు సశ్వములతోఁబాటు మాధవినిగూడ గురుదక్షిణగా నొసంగెను. దీన మాధవి కన్యాత్వము దూషితము కాలేదు. కైవల్యము నపేక్షించి యడవులంబట్టి యున్న ఋషులు లౌకికవ్యాపారరతులై రాజసమ్మోహమునకు ముఖములం ద్రిప్ప నారంభించిరి. గాంధర్వ రాక్షస

---

‡ మాధవియందె ఇక్ష్వాకునకు, వసుమనస్సు జనించెను. దివోదాసునకు ప్రవర్ధనుఁడు ప్రభవించెను. ఔశీనరునకు శిబిపుట్టెను. (భారతము.)

2840
33

వివాహములకు స్వయంవరము తోడ్పడినది. గోమాంస భక్షణముకాని, మాంసభక్షణముకాని సామాన్యముగనె యున్నది. అనూచానుడైనను, గోమాంసభక్షకుడుగ నుండుట విపరీతము కాదయ్యె. • త్రిధన్వుని కాలములోఁ బెద్దకఱవు వచ్చినది. విశ్వామిత్ర బ్రహ్మర్షి కుటుంబమును బోషించుకొనఁజాలక కుమారుని నొక్కని నూరుగోవులకు విక్రయించి యుదరపోషణముఁ గావించుకొన సమకట్టి వీథులవెంటఁ దిరుగుచుండఁగా త్రిధన్వుని జ్యేష్ఠపుత్రుఁడయిన త్రిశంకుమహీపతి విశ్వామిత్రుని కుటుంబమును బోషింపఁబూనికొని తినుబండారము సమకూర్పఁజాలక, వసిష్ఠుని గోవును నాహారార్థము దొంగిలించికొనివచ్చి, యాఁకటిబాధకోర్వక తానే యాగోవునుజంపి, సంజుడు భుజించెను.

ఇల్లాంద్రు వెలయు చుండిరి. ఒకరిభార్య నొకరుదెచ్చి యుంచుకొనుట ధర్మవిరుద్ధముగా నెంచఁబడుచుండెను. త్రయ్యారణ్యని పుత్రుడయిన త్రిశంకుఁడు వివాహిత నొక్కర్తుకను బలాత్కారముగాఁ గొనివచ్చినందులకుఁ దండ్రి కుపితుఁడై వానిని రాజ్యభ్రష్టునిగాఁజేసి చండాలరూపంబున వర్తింపుమని శపించెను. కులద్వేషము మోసులెత్తెను. ‡ సూర్యవంశపు పుత్రుఁడైన జంబుకుమారుని మాయోపాయముపన్ని బ్రాహ్మణులు లక్ష్మణునిచేఁ జంపించిరి. ※ ఈ విధముగనే తపోనియతినున్న శంబూకుని రామునిచే వధియింపుమాలి జంపించిరి.

• బ్రహ్మపురాణము. ‡ రామాయణము. ※ ఉత్తర రామాయణము.

ద్వాపరము

ద్వాపరమున నూతనధర్మపీడలు వెలువడినవి. రాజ్య తృష్ణ విపరీతముగఁ బెంపొందినది. శంతనుఁడు జ్యేష్ఠభ్రాత యయిన దేవాపిని రాజ్యభ్రష్టునిగావించి, యడవులకంపి తాను రాజయ్యెను. వీని సంతతియైన కురుపాండవులు కూర్చుండనొల్లక పాళ్ళకుదురక తామె కొట్టుకొని చచ్చుట యేగాక భారతఖండమునంతయు రక్తప్లావితమునుజేసి, భారత దేశమున దరిద్రదేవతను దాండవింపఁజేసిరి. ధరణీరాజ్య మితరులకుఁ జేరునేమో యను చింతాశల్యముచే గళత్రము లను బరులవద్దకంపి సంతానమును బడయుటకు వెనుదీయ రైరి. ♦ 'బహుపతిత్వము చరమదశయందుండెను. గోమాం సభక్షణము మానఁబడెను.' గోమేధము, నరమేధములు లుప్తములయ్యెను. అశ్వమేధము మాత్రము నసలు సాగు చుండెను. అశ్వమాంసభక్షణము నేఁడు జర్మనులయందు న్నది. సురాపానము వెనుకకు మరలిస్థిరపడదము. బల రాముఁడు సురాపానప్రియుఁడు వీనికి సభాపూజ్యత కల్గు చునే యుండెను. యాదవప్రళయమునకు సురాపానమే మూల కారణము. విప్రముఖంబునే విద్య పర్యవసిల్లవలయునను

♦ పాండవజననము, ధృతరాష్ట్ర పాండురాజుల జన్మము; ఆజ్మకుని జన్మము, అంగరాజు జననము - భారతము.

వాదము బయల్వెడలెను. * శూద్రుఁడైన యుగ్రశ్రీవసుఁడు తనకుఁ బ్రత్యుత్థానముఁ జేయ లేదని బలరాముఁడు ప్రాగిన మైకములో నాగలితోఁ బ్రాణములు గొనియెను. ప్రజలల్పా యుష్యులు గారు; దుర్బలులుగా గూడ లేరు. రామాయణ యుద్ధకాలమునన్న ద్వివిదుని బలరాముఁడు సంహరింపఁ గల్గెను. జాంబవంతుని గృష్ణుఁ డొడిచి పుచ్చెను. పరశురా ముని గురుకుల పితామహుఁ డయిన భీష్ముఁ డోడించెను. గాంధర్వము, రాక్షసము, స్వయంవరమునకుఁ దోడు వధూ వరుల జనకులే పెండ్లిరాయబారములు సాగింపఁజొచ్చిరి. ♦ అచ్చటచ్చట వధూవరు లేర్పఱచుకొన్న నిబంధనలపై వివాహములు సాగుచుండెను. ‡

క లి యు గ ము

విద్య, ద్విజుల మున్లై యనుమాట ప్రచారములోనికి వచ్చెను. తాము చదువవచ్చు ననుటకన్న నితరులు చదువఁ గూడ దను వితండవాదము హెచ్చినది. స్త్రీలస్వాతంత్ర్యము నిర్మూలింపఁ బడినది. బుద్ధదేవుని మహిమాతిశయముచే యజ్ఞయాగాదులు నశించినవి. బలులు మటుమాయమైనవి.

❋ భాగవతము.

♦ శశిరేఖావివాహము. ఉత్తరావివాహము.

‡ జరత్కారుని వివాహము. ఉలూచీ చిత్రాంగదా వివాహము.

-భారతము.

నరమేధములకుఁ బ్రత్యామ్నాయముగఁ గాళీపూజ బయలు దేరినది. గోమేధము, అశ్వమేధము పూర్వకథలైపోయినవి. అన్నివిధవివాహాములు కాలక్రమమున నశించి శుల్క-సంభావిత మైన నామమాత్ర వివాహాములు మిగిలినవి. పెండ్లివిషయము నందు వధూవరులకు లవలేశమయిన స్వాతంత్ర్యము లేకపోయి నది. వధూవరుల మాతాపితలకు సర్వస్వామ్యము చేజిక్కినది. "బ్రాహ్మణోమమదేవతా" యను సూక్తి సర్వవిధముల సార్థకమయినది. యంత్రగాని చేతంబడిన తోలుబొమ్మవలె బ్రాహ్మణాధీనమునంబడి రాజులు రాజ్యతంత్రము నిర్వర్తించిరి. ఆశ్రమపద్ధతి నశించినది. కాని వర్ణధర్మములు విచ్చలవిడి పెచ్చుపెరిగినవి. బహుపతిత్వము మిక్కిలి గర్హ్యావస్థితికి వచ్చినది. బహుపత్నీత్వముకూడఁ గొంచె మించుమించుగా నాదరణే యనుభవించినది. కపోతమిథునధర్మమే యుచితమని ప్రజల మనంబున కెక్కినది. సురాపానము నీచముగనే చూడఁబడినది. భిన్నమతము లుత్పన్నమయి కొంతకాల మొకరికొకరు తక్కువ లాక రుత్తరించుకొనుట నిత్యకర్మమయినది. పూర్వమువలె భారతఖండమున కేతెంచిన విదేశీయులు కొందఱు సనాతన ధర్మావలంబకులై యుండె వసించిరి. మత ములపేరిటఁ బ్రకూరకర్మంబులు విశంకటప్రచారముఁ గాంచి నవి. కుమారిలభట్టు నిరంతర బౌద్ధహననమును సనాతన ధర్మముగా భావించెను. శంకరుఁడు కపటోపాయములచే బహుళసంఖ్యాకులయిన జైనులను బీఁచమడంచెను. రామాను

జుఁడు నైష్ణేతరులను బెక్కుర నుక్కడంచెను.

వావివరుసలు మిగుల కట్టుదిట్టములకు లోఁబడెను. ఈ విషయమున శిష్టాచారము నతిక్రమించినవారలు కడుంగడు హేయముగా జూడఁబడుచుండిరి. ప్రజాసామాన్యము తమ ధర్మమునుగాని స్వాస్థ్యమునుగాని యెఱుంగఁజాలక శోచనీయ దశంబడి పోరలాడఁదొడంగెను. "విస్సన్న చెప్పినదే వేద", మయి బ్రాహ్మణవాక్యములే మణిమంత్రౌషధము లయినవి. ఈ దుస్థితి నూతకోలఁ జేసికొని విప్రులు ప్రజలయొక్క సూక్ష్మదేహమునే సశింపఁజేసిరి. దీనికై యవలంబింపఁబడిన మార్గములు పండితజనగర్హ్యములు. పౌరాణికులు ధర్మమును సామాన్యధర్మములనియు, విశేషధర్మము లనియు విభజించి లోకప్రతారకులైరి. విశేషధర్మములు బ్రాహ్మణేతరలోక మునుఁ బీల్చి, పిప్పిఁజేయుటకు నొడ్డిన యురులు. కాలక్రమ మున నీ యురులే యొడ్డినవారి కుత్తుకలను నులిమివేయు కొనునుట్లయినవి. ఈ యవియే యార్యజాతి పతనహేతు లైనవి. ఆర్యధర్మము తురకమసీదయినది. కరిభ్రమింగిన వెలఁగ పండయినది. మధురోగి శుష్కకళేబర మయినది. మతాం తరులచే గ్రసితమయినది. హిందువు నిలువుగ్రుడ్డున బాహ్య ప్రపంచమును వీక్షింపఁదొడఁగెను; నిర్జీవప్రతిమ యయ్యెను; శుష్కవేదాంతము శరణముఁ బొందెను.

వర్తమానము

విద్య సామాన్యమయినది. కులానుకూల ధర్మనిర్ణయమునై బ్రాహ్మణేతరలోకము దాడివెడలినది. ధర్మసంగ్రామమనుటచే విజయలక్ష్మి కరుణాపాంగ వీక్షణములు బ్రాహ్మణేతరలోకము పయిఁ బ్రసరించుచున్నవి. నిద్రావస్థ వొరలాడుచున్న బ్రాహ్మణేతరుఁడుత్థితుఁడై నడుము కట్టికొని రణరంగమున కఱుకుచున్నాఁడు. అవదేశంబున "ద్రావిడ సంఘములు", తెలుఁగుదేశంబున "బ్రాహ్మణేతర సంఘంబులు", మహారాష్ట్రదేశంబున "సత్యశోధకపంథ", వంగదేశంబున కాయస్థుల భిరుగుబాటు, పాంచాలాదిరాష్ట్రంబుల 'ఆర్యసమాజము' 'హిందూమహాసభ' ఏకముఖంబునఁ బౌరాణికులు ప్రతిష్ఠించిన విశేషధర్మ నిగూఢాలమునకై యత్నించుచున్నవి. ఇవి యన్నియుఁ బెక్కుశతాబ్దులనుండి శుష్కించి, శుష్కించి జీవచ్ఛవమై యున్న హిందూసంఘ శరీరమునకు జీవకళలు. ఇఁక హిందూసంఘము సర్వాంగ సుందరముగా జీవింపగలదు. మతాంతరులను, జాత్యంతరులను హిందూసంఘమున లయింపఁజేయుటచేతను, జండాలాది నిమ్నజాతులకు సత్వము లొసంగుటచేతను, మరల భారత ఖండంబున సర్వసౌభ్రాతృత్వము నెలకొల్పి దుండగీండ్ర వాతంబడి మరణించిన శ్రాద్ధానందస్వామి మృతజీవుఁడయ్యెను.

వావిపరుసలు సన్నగిల్లుచున్నవి. అజ్ఞానముతోఁబాటు మూఢవిశ్వాసము మూలముడుంగుచున్నది. బ్రాహ్మణ కులమునకుఁగూడ వన్నెదేఁగలిగిన పండితులు, విద్వద్వ్యం ద్యులు బ్రాహ్మణేతర కులములయందుఁ బొడముటచే బ్రాహ్మణగౌరవము నిదాఘసదీ జలంబులంబలె నదృశ్య మగుటఁచే దదితర కులములకు సాంఘిక దాస్యవిముక్తి కలుగుచున్నది. బ్రాహ్మణపౌరోహిత్యము లేని వివాహములు వందలకొలంది జరుగుచున్నవి. స్త్రీ స్వాతంత్ర్య వాదులు బయలుదేరుచున్నారు. స్వాతంత్ర్య మలవడుచున్నది. నైవా హిక విషయములయందుం దిది తేట తెల్లమగుచున్నది. స్వైర విహారముకూడ మెండగుచున్నది. పట్టణంబుల నాశ్రయించి కొనియున్న యీ యవస్థ పల్లెలకుం బ్రాఁకుచున్నది. అసూర్యంపశ్యలగు సతీమణుల బిడ్డలు పట్టణములంజేరి నిర్వ్యాపారలై వీధుల వెంటఁ దిరుగుట గాననగును. విశేష ధర్మాభిమానము ప్రజలలో నశించుటచేతను, ప్రభుసాహా య్యములేని బ్రాహ్మణులు తద్ధర్మముల నాచరణకుఁ దేఁజా లకపోవుటచేతను, హెచ్చులోచ్చులు లేని న్యాయ్యము సమవర్తి యయినది. మద్యపానము, కృతత్రేతాద్వాపర యుగంబులఁబోలె నన్నికులములలోనికిం బ్రవేశించుచున్నది. అప్పుడే కొన్ని కులములకు శిష్టాచారమయినది త్యజింపఁ బడిన గోమాంసభక్షణము, పాశ్చాత్యసంసర్గచేఁ దాఁబేటి నడకతో విద్వాంసుల చేరువకుఁ జేరుచున్నది. ఐశ్వర్య

మదోన్మత్తులు, ధనలుబ్ధులు నగు కొందఱు వావివఱసలు లేక విహరించుచున్నారు. మతాంతర, జాత్యంతర వివాహములు కూడ సమారంభములగు చున్నవి. స్త్రీ పునర్వివాహములు దట్టమగుచున్నవి, మతవిషయమున నెల్లరకు సరిసమానము లగు హక్కులు కలుగుచున్నవి.

కలియుగమేది?

పౌరాణికులు వర్తమానకాలమును గలియుగ ప్రథమ పాదమనుచున్నారు. కాని నిజముగ నిది కలియుగ ప్రథమ పాదమేనా? లేక సంధికాలమా? ప్రస్తుతము విశ్వాసమగుచున్న లక్షణములఁగూర్చి యిట విపులముగాఁ జర్చించి పాఠకుల నిర్ణయమునకు వదలుచుంటిమి.

దుర్జ్ఞేయమైన భాషయందున్న కథలెల్లను నజ్ఞులకు శిరోధార్యములగు నన్న సంగతి లోకవిదితము. ఇది యెఱింగియే విప్రులు సంస్కృతము పవిత్రమగు భాషయనియు, అందలి వాక్యములు భగవదుక్తములనియు, వాని నితరభాషలోనికిఁ బరివర్తనముఁ జేసినయెడల, వానినంటియున్న పవిత్రత కలుషిత మగు నను నభిప్రాయము లోకమున వ్యాపింపఁజేసిరి. సంస్కృత భాషయందలి మంత్రములను దెనుఁగుభాషలోనికిఁ దెచ్చినయెడల సామాన్య జనంబునకు నవగాహమై యందలి నీతులు ధర్మములు సులభైకవేద్యములగును. మానసనీయము లైనచో మన్నింపఁబడును. కాని-చోఁ దిరస్కరింపఁబడును.

కృతయుగము	త్రేతాయుగము	ద్వాపరయుగము	కలియుగము
1. వివాహములు కాసరావు. వావివరుసలక్కరలేదు. స్త్రీపురుషప్రభేదమొక్కటియే పాటింపఁబడినది. (ఎ) బృహస్పతి సోదరుడయ్యున్నయగు రుచికుని భార్యయైనమమతతో రతిక్రీడలం దేలెను. (బి) చంద్రుడు చదువు నేర్చికొనుటకై యొజ్జకడ కేగి గురుతల్పగుఁడయ్యెను. (సి) సుదర్శనుఁడుసొంత మనుమరాలి యందు	1. వివాహము లాచరణలోనికి వచ్చుచున్నవి. వావినరుసలు నియమబద్ధము లగుచున్నవి. (ఎ) దేవయాని తనజనకుని శిష్యుడైన కచుని పెండ్లాడుమనిబలవంతపెట్టఁగా గురు పుత్రియని తిరస్కరించె. (బి) త్రిశంకునృపతి వివాహితయైన యొక స్త్రీని బలాత్కారముగాఁ గొనివచ్చుటచేఁ దండ్రియైన త్రయ్యారణ్యుఁడు కొడుకును జండాలుఁడవు గ	నాఁటివరుసలతోఁ బెండ్లాడుట నిరాఘాటముగా జరుగుట ప్రారంభమైనది. కుంతి కన్యాత్వము నఁ గర్ణునినిఁ గాంచినను, ఇది తప్పను నభిప్రాయము మోసుకొత్తుటచేతనే దూర్వాసుని వరమడ్డముగాఁ బెట్టువలసివచ్చినది. ద్రౌపది దేవి బహుపతిత్వము శిష్టాచార సమ్మతమని చెప్పుటకు వ్యాసభట్టారకుఁడు కావలసివచ్చెను. గోమేధము నరమేధము	పెండ్లిండ్లు మిగుల కట్టుదిట్టములకుఁ జిక్కెను. వావివరుసలులేని పెండ్లిండ్లు నల్వురి నోటఁ బడుచుండెను. భర్తతోడిదే లోకమని చెప్పి, మృతుఁడైన పతితోఁజితినెక్కి, సహగమనముం జేసి, పేరంటాండ్రును, సతులును సగుట మిగుల గసనయ్యె. మేధములన్నియుసశించినవి; సురాపానము కడు నీచముగఁ జూడఁబడుచుండెను. త్రాగుఁబోతు

కృ త యు గ ము	త్రే తా యు గ ము	ద్వా ప ర యు గ ము	క లి యు గ ము
సంతానముం బడసెను. (డి) ఆకూతీరుచి ప్రజాపతి సంతాన మయిన యజ్ఞుడు దక్షిణ యను వారలు భార్యాభర్తలైరి.	మ్మని శపించెను. (సి) సీతాదేవిని రావణుడు ప్రతారించిగొని పోవుటచే లోకము దూషించినది. (డి) నియోగమున్నది. మదయంతీ వసిష్ఠుల సమాగమము; కాని, యరుదు కాఁజొచ్చినది. సురాపానమున్నది. కాని శుక్రుఁడుపాపహేతువని శపించెను. సత్యనిష్ఠ వశింపఁ జొచ్చినది.*తత్కారణముచేతనే కల్లల పుట్టయి న	లున్న జాడ పొడకట్టదు. బలరాముఁడు శౌండుఁడు. అంతమాత్రముచేతనే యితని పూజ్యత తగ్గలేదు. సత్యశీలతకన్నఁ గార్యచతురతకు గౌరవమధికముగా నున్నది. క్షేత్రజుఁడు, కానీనుఁడు, ఇంకను ధర్మసంతానముగనే పరిగణింపఁ బడిరి. ఐస ను బొండుమహారాజు ధర్మవిరుద్ధము కాదని దీర్ఘోపన్యాసము చేయవలసివచ్చినది. ఇట్టి సంతానమునకు నచ్చ	కడ సన్నిదుర్గుణము లుండునని ప్రజలుతలంపసాగిరి.సత్యనిష్ఠకలవానినిలోకికుడని వెక్కిరించుటకలదు. ఔరసుఁడుపత్నీదక్కఁ దక్కినవారధర్మసంతానముగాఁ బరిగణింపఁ బడుటయే కాక హేయముగాఁ జూడఁబడుచుండిరి. బహుపతిత్వము లేదనియే చెప్పవచ్చును. బహుపత్నీత్వము మిగుల సకృతుగానున్నది. మాంసభక్షులున్ననుమాంసభక్షణము

(1)ఔరసుడు (2)క్షేత్రజుఁడు (3)దత్తుఁడు (4)కృత్రిముఁడు(5)గూఢోత్పన్నుఁడు(6)అపవిద్ధుఁడు (7) కానీనుఁడు (8) సహోఢజుఁడు (9) క్రీతుఁడు(10)పౌనర్భవుఁడు (11) స్వయందత్తుఁడు

II. ద్వాదశపుత్రులు.

* భాగవతము

కృతయుగము	త్రేతాయుగము	ద్వాపరయుగము	కలియుగము
(12) పారశవుఁడు (13) శౌద్రుఁడు. (ఎ) క్షేత్రజుఁడనఁగా భర్త యిష్టముమీఁద అంకుతనముఁ జేయఁగాఁ బుట్టిన బిడ్డఁడు. (బి) గూఢోత్పన్నుఁడు; మగనికిదెలియకుండఁబుం కుమగనికిబుట్టిబిడ్డఁడు. (సి) కానీనుఁడు; పెండ్లికాకమునుపు అంకుమగనికిఁ బుట్టినవాఁడు. (డి) సహోఢజుఁడు; గర్భిణితో నుండఁగఁ బెండ్లియాడిన యామెకుఁ	హరిశ్చంద్రునకు సత్యపరిపాలనవ్రత మంటఁగట్టి ప్రపంచమునకు నీతి బోధింప యత్నములు జరిగెను. క్షేత్రజుఁడు, కానీనుఁడు గాఁగలపుత్రులు ధర్మసంతానముగనె తలంపఁబడిరి.	టచ్చట యెొత్తిపొడుపుల ముడుపుకెల్లుచునే యుండెను. కులమును బట్టి గౌరవాగౌరవములు వచ్చటకార్య్యము నొందఁజొచ్చెను. సంజయుఁడు,విదురుఁడు,ఉగ్రశ్రవసుల చరిత్రము సాక్షి. నరమేధములు నరబలులుగా మారినవి. నరకాసురుఁడు 16000 రాచకన్నియలఁ జెఱనుంచుట. జడభరతుఁడు కాళికకు బలిగా శీసికొని పోఁబడెను.	పాపభూయిష్ఠమను నమ్మికయున్నది. పితృయజ్ఞముఖములయందు మాతృమే మాంసభక్షణము శాస్త్రీంగీకృతమయినది. కులముంబట్టి బహుళముగా గౌరవాగౌరవములు చూపఁబడుచుండెను. దేశమునందు శక్తిపూజా మిషచే నరబలులు జరుగుచున్నవి.

బుట్టిన బిడ్డఁడు.
(ఇ) పౌనర్భవుఁడు;మా
ఱుమనువుఁ జేసికొన్న
యా మెకు నంతకుముం
దుఁగల్గినబిడ్డఁడు.ఇంతకు
మిగిలిన జారత్వ మొం
డుండుట సాధ్యపడునా?
III. గోమేధము నరమేధ
ముబహుళముగా నున్న
వి.IV.సురాపానము దో
షముగా నెంచఁబడలేదు.
V.మనుజులుసత్యశీలురు

*

ఔరా! దీనింబట్టి విచారించినఁ గృతయుగమునందు ధర్మము నాల్గుపాదములఁ నడచునను మాటకు సర్థమేమో బోధపడదా? ఎట్టి నికృష్టకార్యములు చేసినను నల్వురును బ్రోవయి ధర్మమని సిద్ధాంతీకరించిరన్నమాట.

కార్యకలాపమంతయు నీవిధముగ సంస్కరింపఁబడుట యుత్త మోత్తమము. పూర్వమొకప్పుడు అంగిలేయుల వివాహాది శుభకార్యముల సందర్భమునందు, అంత్యకర్మముల విషయమునను జెప్పఁబడు మంత్రములన్నియు 'లేటిన్' భాషయందుండెను. పాశ్చాత్య జనంబునకుఁ దన్మంత్రార్థము దురవగాహముగా నుండుటచే ఇంగ్లీషుభాషకుఁ బరివర్తనముఁ జేయఁబడెను. తన్మూలముగఁ బ్రజలు తాము చెప్పునది యేమో, మంత్రార్థమేమో గ్రహింపఁగల్గిన వారైరి. భావమెఱుంగక మంత్రోచ్చారణముఁ గావించు పక్షికన్నను నిది యుత్తమముకాదా?

ప్రజలెంతదనుక భావము గుర్తెఱుఁగక, యర్థము గ్రహింపక, శబ్దజాలమునకు గౌరవము చూపింతురో, యంత దనుక పురోవృద్ధి పురాయింపదు. ఇన్నిపేల సంవత్సరములు కడచన్నను ద్విజేతరులకు సామాన్యధర్మములతోఁ గాల క్షేపముఁ జేయుయోగ్యత కలుగనేరదయ్యెను. స్మృతులుదారభావమును జూపింపఁజాలవయ్యెను. హిందూ ప్రభువులు ధైర్యసాహసములు గొంటువడుటచే దాస్యనిగళ సంతానితులై ప్రజాసామాన్యమునకు విముక్తిమార్గముఁ జూపింప లేకపోయిరి. ఇంతియేకాక యవరోధములు కల్పించిరి. తుదకు విదేశీయ ప్రభువుల కాలములో విముక్తిమార్గము లభించుచున్నది. ఈ పరిణామ మెంతచిత్రము! స్వదేశీప్రభువు

కాలములో సమకూడని మహోపకారము విదేశీప్రభువుల కాలములోఁ దటస్థించినది.

సూతపురాణరచనావశ్యకత యేమి ?

ప్రాకృత జనంబునకు వేదార్థము సులభైకవేద్యము కాదని యెఱింగి నైదికులును, నిష్కామములును, లోకసంసర్గ రహితులును, నిసర్గభూత దయాశీలురును నయిన ఋషి చంద్రులు నిర్వ్యాజ కరుణావిశేషంబున "స్త్రీశూద్ర ద్విజ బంధువు"లను ముక్తిమార్గముఁ జూపి తరింపఁ జేయుటకునై వేదార్థము నుటంకించి పురాణములు వ్రాసిరని యార్యోక్తి. ఈ యార్యోక్తియందు విశ్వాసముంచి మూఢలోకంబు పురాణము లార్షేయములనియుఁ దత్కారణమునఁ బూజ్యములనియు దదంతర్గత ధర్మములు, నీతులు, కథలు శిరోధార్యములనియు విశ్వసించు చున్నది. ఈ విశ్వాసమువలనఁ గలిగిన ప్రతిఫల మాత్మదోహముగాఁ బరిణమించుటఁజేసి, పురాణము లెంతవఱకుఁ బ్రతికూలములో, ఎంతవఱకు నీతిబాహ్యములో, యెంతవఱకుఁ బక్షపాతభూయిష్ఠములో మోడ్పు గన్నుతోనున్న విద్వల్లోకమునకుఁ జూపించు తలంపుతో సూతపురాణము రచింపఁబడినది. తత్కారణమున సూతపురాణము కారణజన్మ. భగవదవతారమని యెంచఁబడువారిం గూర్చియైనను, హేయభాజనమగు వర్ణనలుచేయుటకుఁ బురాణములయందుఁ గవిలేఖిని జంకలేదు. ఇందులకు నిదర్శనము

గా నొండుకథ నిట క్లుప్తీకరించి వ్రాసెదము—"తొల్లి తార కుండను దనుజుండు నిజభుజోర్జిత దుర్దమ విక్రమచాతురీవిభ వంబున సర్వలోకములు నిర్జించి యిం ద్రాదులను నింపొందాను లఁగాఁ జేసికొని లోకము లేలుచుండెనఁట. ఈ దాడికి నోర్వ లేక యింద్రాదులు కుట్రలుపన్ని విష్ణువుతో మోజింపఁగాఁ బురాణదంపతులగు నుమామహేశ్వరులకు జన్మించిన పుత్రుఁ డొక్కఁడే తారకాసురుని జయింపనేర్చునని నొక్కిచెప్పెను. అందుపై దేవతలు గుసగుసలువోయి యెట్టులో మన్మథునిఁ బ్రేరేఁచి పురాణదంపతులకుఁ గామోద్రేకముఁ గల్పించి, క్రీడోన్ముఖులం జేసిరి. ఈ క్రీడకుఁ దుద మొదలు లేక పోయెను. విరోధునియింట నూడిగముఁ జేయుచున్న యిం ద్రాదు లాలస్యమునకుఁ దాళలేక యగ్నిదేవునిఁ బురాణ దంపతు లేమిచేయుచున్నారో చూచిరమ్మని పంపిరి. అగ్ని భట్టారకుండును దొంగనడలచేఁ బోయి తొంగిచూడ సగ్నయై యున్న పార్వతీసతి ద్విగ్నయై మఱుగునకు నఱుగ వాచామ గోచరుఁడైన మహేశ్వరునకు రేతఃపతనమయ్యెనఁట. ఎచ్చట? ఎదురుగ నిలిచియున్న యగ్నిభట్టారకుని నోటిలో. అప్ప డగ్నిదేవుఁడావఁ ద్రాసినట్లయి, యేమిచేయుటకుఁ దోఁచక పరువుపరువుగ గంగానదికిఁబోయి ముఖప్రక్షాళనము గావించు కొన నారేతస్సు శరవణమునందుఁ బడెను. పడిన వెంటనే యందుండి యారుమొగములతోడను, బండ్రెండు చేతుల తోడను గుమారస్వామి యవతరించి దేవసేనానియై తారకుని

వధించెనఁట.'' ఇయ్యది ''స్త్రీశూద్ర ద్విజబంధువు'' లకుఁ జెప్పఁబడిన కథ. స్త్రీల యుపయోగార్థమై వాయఁదగిన కథ యేనా? ఇట్టికథను, ఈ జుగుప్సాకరమగు వర్ణనాంశమును విన్న వారికి మనశ్చాంచల్యము సంభవింపదా? కొందఱు మహా నీయులు బయలు దేరి యిట్టికథలకు నంతరార్థము బోధింప సమ కట్టుదురు. నిజముగ వంద్యమైనయర్థము, నీతిదాయకమయినవిష య మెక్కటియున్న, నిట్టిభాషలో నిట్టివర్ణనలతో నీకథ నేల చెప్పవలయును? మఱచితిమి. ఆక్షేయమగు గ్రంథమును నిట్లు చర్చింపఁదగదు. వాల్మీకి యంతవాఁడో, వ్యాసుని యంత వాఁడో వ్రాసిన గ్రంథములయందుఁ ద్యాజ్యములగు నంశము లుండునా? తెలుఁగు దేశములోఁ బ్రచారమునందున్న చిత్ర కథలు, యుక్తులు తెనాలిరామలింగనికి నంటఁ గట్టినట్లు, పూ ర్వమున్న గ్రంథములన్నియు వ్యాసుని మెడకుఁ దగిలించుట యాచారమైనది. పాఠకమహాశయా ! వివేచనముతో గ్రంథ పరిశీలనము గావించుకొనుము.

ఇఁక బరమకరుణాస్వభావుండయిన సూతర్షి చిరకాల జీవియగుటచే ద్వాపరయుగమునుండి పరమ తపోనిష్ఠాగరిష్ఠుం డయి గంగాతీరముననుండి నేఁడీభారతలోకంబున జరుగుచున్న వంచనను, మోసమును సంపూర్ణముగా గ్రహించి, జారిపడి లోకమును మనుమార్గమునందు నడిపించుటకై తలపోసి, శిష్య పరమాణులయిన మాయందలి దయాతిరేకముచే సత్యమును

బోధించి మమ్మా యత్నమునకుఁ బురికొల్పెను. మేమును గుర్వాజ్ఞాబద్ధులమై గ్రంథరచనకు దొరకుంటిమి.

విప్రుఁడా! లోకపరివర్తనము గమనింపుము. ఆత్మరక్షణకయి యెట్టికట్టుదిట్టములు జరుగుచున్నవోపరికింపు. హిందూ సంఘమునందు నీ వొక్కఁడవే బ్రాజ్ఞుఁడవై యుండి యధికారము సాగించుకొనవలయునని యత్నించిన-చో గొన్ని నాళ్ళ కయినను కులక్షయము, సంఘక్షయము కాకమానవు. ఇతర సంఘములు నిన్ను దిగమ్రింగక మానవు. జపాను దేశమునం దలి 'సామోయ్' జాతి చూపిన యాత్మత్యాగములో శతాంశముఁ జూపింపలేవా? ఆత్మత్యాగమేకాదు-ఆత్మరక్షణము. దీర్ఘదృష్టితో విచారింపుము. బ్రాహ్మణేతర విద్యార్థులను గొండపల్లెకుం గొంపోయి పరాభవించితినని కులుకుదువా? దానిప్రతిఫలమేమియో యాలోచించుకొనుము. బాలుర కోమల హృదయ క్షేత్రములయందు నెట్టి దుర్బీజములను నాటుచుంటివో తిలకింపుము. నీ బాగోగులనైన నీవేల చూచికొనవు? అకలంకుఁడును, నత్యధికపూర్వాచార పరాయణుఁడును సగు మాలవ్యాపండితుని వర్తనమునందుఁ గలిగిన పరివర్తనమునైన నేలకన్గొనవు? దొంగనై హరించిన ప్రత్యేకస్వత్వములను సంఘమునకేల తిరిగి యర్పింపవు? అర్పింపకున్న నెంతకాలము వానినిం బట్టికొని పెనఁగులాడ గలవు? ముమ్మాటికి నాలోచించుకొని కార్యోన్ముఖుఁడవు

సూతపురాణరచనావశ్యకత యేమి ?

కమ్మ. పరుషవాక్యములని మమ్మాగినియకు. సత్య మెప్పు డును బరుషముగనే యుంచునుగదా !

ప్రాకృతజనంబుమాట యెట్టులున్నను మద్విరచిత గ్రంథములయందు నిదివఱకు విద్వల్లోకంబు చూపిన యాదర మునే యీ గ్రంథము యెడలఁ జూపుటకుఁ ప్రార్థించుచుం టిమి. మా యభిప్రాయముతో నేకీభవింపకపోయినను విమర్శనార్థ మయినను గ్రంథమును బఠింతురుగాక.

ఇట్లు విద్వద్విధేయుఁడు,
కృతికర్త.

సూతపురాణము

ప్రథమాశ్వాసము

ఇష్టనిష్టదేవతాస్తుతి.

ఇల్లును వాకిలిం గలిగి యిద్దరొ ముగ్గురొ యాండ్రుగల్గి పై
బిల్లలు జల్లలుం గలిగి వెక్కసమైన కుటుంబ భారమన్
వెల్లువ నీదలేక పలవించెడి ద్రైవతకోటి నా మొఱల్
మెల్లగ నాలకించి లవలేశము మున్నినొసంగ నేర్చునే ?

ఇల్లిల్లుఁ దిరిగెడి యిల్లాలి కోసమై
ద్రైత్యారి యూరూరుఁ దరలుచుండఁ
బొట్ట కూడును లేక కట్ట గుడ్డయు లేక
త్రిపురారి ముష్టికై తిరుగుచుండ
పెండ్లి పేరంటంపుఁ బెద్దచిక్కులు లేని
క్రీస్తువు సిలువపైఁ ద్రెళ్ళుచుండ
క్రవ్వించి రేఁగు శాత్రవులఁ గాంచి మహమ్మ
దిరుగూరికి గుడార మెత్తుచుండ

వీరి పాల్వాడి నే మొఱపెట్టుకొన్నఁ
జెంతకును జేరి నా గోడుఁ జెప్పికొన్న
నార్తురా? తీర్తురా? యడియాసగాక
యిట్టివారికి జోతలుపెట్టు టేల?

ఏది చరాచరంబయిన సృష్టికి సర్వము మూలకారణం
బేది మునీశ్వరప్రతతి కేని యగోచరమైన దొడ్డ నె
ల్లేది లయాంతమందయిన నించుక వైకృతమందకుండు, నే
తాదృశ నిత్య సత్య పరతత్వ మహత్వము నాశ్రయించెదన్.

భారతభూతధాత్రితలభాగము సర్వము సొంత యిల్లుగా
నారసి సర్వభూతములయందు సమత్వము విజ్ఞు రాల్చి నే
వారమణీయ భూతదయ వర్ధిలఁ జేసి ప్రపంచమందుఁ బెం
పారిన బుద్ధదేవుని పదాబ్జము లౌదలఁ దాల్చు టొప్పదే?

శివుని యాజ్ఞలేనిదె చలిచీమ యైనఁ
గుట్టఁబోదని బుధులాడు గుట్టుతోంగి
వలదు నాజోలికేమి రా వలదటంచు
శివునకును ప్రొక్కఁ జెల్లింతుఁ జేతులెత్తి.

ముడుపుఁ గట్టినఁగాని సమ్మోదపడరు
వేఁట తలఁజూచి కాని మోమోటపడరు
పోఁతురాజాదు లే నెట్లు పూజ సేతు
లంచగొండితనమ్ము కాన్పించుచుండ?

విభుఁ డొకఁడు చేయునంట పై పెత్తనంబు !
కర్మ మొకఁడు సంసార చక్రంబుఁ ద్రిప్పునంట !! ద్వంద్వ ప్రభుత్వ మిం దమర లేదె ?
ఎంత కాలంబు సాఁగునో యిటిచిట !

ప్రతిసర్గంబుఁ దృణీకరించి మును విశ్వామిత్రుఁడున్ సృష్టికిం బ్రతిసృష్టిం బొనరించెనందు రది యబ్రంబౌనే? విప్రుల్ ప్రజాపతి నెమ్మోమును దండకేలు తొడలున్ బాదంబులున్ బుద్ధిని హ్మతిచేయోనిమయంబుఁ జేసిరను లోకోక్తిన్ విచారించినన్.

గుడులలోనికి దేవుని కొల్వుకొఱకు
నరుగుచున్న యద్విజుఁ గన్నుఁ. దెఱచి చూచి
దేవుఁ డూరకుండును భూమి దేవుఁ డూర
కుండఁడు దన పుట్టి మునుఁగుచున్న మాడ్కి.

దక్షిణాగ్నికాయందు నిర్జయులు తెల్లవాసు భారతీయులఁ బెట్టు పాట్లుఁగాంచి
గొల్లుమని యేడ్చు నెంతో గగ్గోలుపడుచుఁ
బనవుచుండును నీనాఁటి బ్రాహ్మణుండు.

కాని తానుమాత్రమొ యంటరాని వాండు
ముట్టరా దూళ్ళను బ్రవేశ పెట్టరాదు,
పొమ్మనుచునుండు మాలల బోధపడదు
తండ్రి ! నేటి బ్రాహ్మణుని చిత్తప్రవృత్తి.

ఎన్ని పుట్టువుల్ దొల్లి నే నెత్తినానో
యెఱుక లేక యున్న దదృష్ట గరిమచేత
నదయె కల్గినఁ దలిదండ్రు లందఱకును
వట్టిపోవుదు దండముల్ పెట్ట లేక.

అలకలుదీర్చి కొంకెతన 'మాట్టె' యొసర్పఁగఁబోకుమంచు నా
యలుకలు దీర్చి చెప్పి మనసారఁగ సాఁకుచు బద్ధరాగులై
కలఁకలు లేక వర్తిలిన గణ్యుల. నా తలిదండ్రులన్ దనూ
పులకలుగా నుతించెదను బుణ్యులఁ జల్మయ రామమాంబలన్.

మాలదాసరికోట మహితభూసురునోట
నొకరీతి మాటాడి యొప్పినావు
మాలవాడల బాట మహితభూసురు పేట
నొకరీతిగఁ జిందుఁ ద్రొక్కినావు
మాల గేస్తుని యింట మహితభూసుర నింట
నొకరీతిఁ బదముల నుంచినావు
మాలపెద్దల చెవి మహితభూసురు చెవి
నొకరీతి సామెత లూదినావు

కన్నబిడ్డలదెస నొక్క కనికరంబె
చూపి యెల్లవారికి దారి చూపినావు
తల్లి ! నీమాట, నీపాటఁ దలఁచుకొన్న
జలదరించుచు మేనెల్లఁ బులకరించు.

సవరస వేదివై తెలుఁగు నాటఁ దెలుంగుకవిత్వనుర్మముల్
గవు సెనఁదీసి కన్పుఁపఁ గల్గిన సత్క-విరాజు, రాజస
త్క-వి యగు పన్నె చోడరసికప్రభు జాను తెనుంగు కబ్బపుం
జవు లెఱుఁగంగ సాధ్య మె రసజ్ఞులు ప్రాజ్ఞులు గానివారికిన్ ?

ఆయత రాజ్య వైభవము నంత త్యజించుచు సన్యసించి జా
తీయపుఁ దీరుతీయములు తెట్టలుగట్టఁ దెలుంగుకబ్బ మా
ప్యాయస మా విధంబుగను బల్కిన మా చినవేమరెడ్డినిన్
బాయక ప్రస్తుతించెదను బల్మరు భక్తి పురస్సరంబుగన్.

సాంద్రయశోవిశాలుఁడయి సత్క-వితా విభవాభి రాముఁడై
యింద్రసమానుఁడై గణన కెక్కిన కృష్ణుఁడు పెంచినట్టి ని
స్తంద్రకవిత్వభూజ ఫలసారముఁ గ్రోలుచు శ్లేషచే హరి
శ్చంద్ర నలావనీపతుల సత్క-థ వ్రాసినవాని నన్నెదన్.

అంకిలిలేని కవిత్వము
జంకని సాహితిని జూపి సత్క-వికోటిన్
సుంకం బడుగంగల మా
వేంకటకవిరాజు శక్తి వినుతి యొనర్తున్,

ఆదికవిచంద్రుఁ డనుచు, నన్నయ్యభట్టు
యాంధ్ర కవితా ప్రపంచస్వయంభు వనుచు
మించి నిర్ధారణముఁ జేయ నెంచికాదె
నిజ మెఱిఁగి కప్పిపుచ్చ యత్నింతు రిపుడు.

కోపులు పెట్టువాఁడ బుధకోటికిఁ గబ్బము మింటనుండి యొ
కూఁపున నేల నూఁపడ నోపదు, కాని క్రమక్రమంబుగా
నేపగుఁ గాన నన్నయ సృజించెను నాంధ్ర కవిత్వమన్న భా
షాపరిణామవేత్త లనిశమ్ము భృశమ్ముగ నమ్మరే మ్మెయిన్.

పుట్టిన నాఁడే గంటముఁ
బట్టిన నాఁడే కవిత్వపట్టంబును జే
పట్టిన నాఁడే యెట్టులు
పట్టువడునో సమయబద్ధ పద్యము లల్లన్ !

కావున–

తెలుఁగు కబ్బమొగతి నిగ్గదేరెనో ! క్ర
మ క్రమముగ నెట్టి పరిణామ దశఁగనెనో !
మానసించి శాఖాచంక్రమణముగా ని
చట వచింతు సత్కవిలోక సమ్మతముగ.

మోటుమానిసి నోట మోజుచిందులు ద్రొక్కఁ
పనితంపుఁ బాటలఁ బాడనేర్చి
జోలపాటలు నేర్చి యేలపాటలు నేర్చి
గొబ్బిళ్ళ పాటల గునుకు నేర్చి
తేవారములు నేర్చి ద్విపదలెన్నియొ నేర్చి
క్రిపద చొక్కపు నడతీరు నేర్చి
రగడ లెన్నియొనేర్చి రహి సకలలు నేర్చి
జంగమకథ మేలుచాలు నేర్చి

చాలగీతముల్ నేర్చి సీసములు నేర్చి
వెండి బంగారు పద్దెముల్ వెండి నేర్చి
ప్రోడపిల్లయై పాతర లాడనేర్చి
దెలుఁగు కబ్బపుఁ గన్నియ దెలివితోడ.

ఇంతియే కాని సన్నయ వింతగాఁగఁ
బుణికి గంటముఁ జేఁబట్టి కణత లదరఁ
గైతఁ బుట్టించెనను మాట కల్లమాట
బోధలేని కాకవులు చెప్పుదురు గాక.

పడుచుఁ దనముచేఁ దనయింటి పాటమాని
యిరుగువారి పాటలనేర్చి యెగిరిపడఁగఁ
జీఁదుసరిగాఁగఁ బడదయ్యె చిట్టచివర
కెరవుసొమ్ముల కాసింప నింతెకాదె.

నేటికీదారిఁ బెఱవారి నీడఁ జేరి
బ్రతుకఁగోరి తండ్రించెడు బ్రదికిచెడ్డ
వారి యగచాట్లు కాంచినవారలకట !
కంటఁదడి పెట్ట కుండఁగాఁ గలుగు చెట్లు ?

పూర్వకవి సంప్రదాయమ్ము బుజ్జగించి
కుకవి నింద నొసఁగుట గొప్పయగునె ?
కుకవులుండుటచేతనే సుకవి చంద్ర
కీర్తిచంద్రికల్ దిశలెల్లఁ గెరలియాడు.

ప్ర థ మా శ్వా స ము

కలిగినదానిలో మనసుకల్గిన దానిని గైతచెప్పు వా
రలు కవిరాజులో ! కుకవి రాజులో ! భక్తి పురస్సరంబుగాఁ
బలుకు వెలందికిచ్చు నెడఁ బాపము ! కాకవులంచు మాటికిన్
బలుకుచుదూరు లెల్లఁ దగవా ? తెగవాగిన మెప్పుగల్గునే ?

పాయక పూర్వగాథలని ప్రత్న కవీంద్రులు నేఁటిదాఁక, రా
మాయణ భారతాది కృతులన్నియు వాసిరి తిప్పితిప్పి యే
దోయొక కబ్బమంచు దలఁకొక్కటి, యక్కట! నూతనాంశమే
దో యొకటేనియుం దెలుప నోపని గ్రంథసమూహ మేటికో!!

పాక మెట్లున్న నేమి సంబరము ? కవులె
ఱుంగరొక్కొ- "లోకోభిన్నరుచి" యనంగ
రసిక శేఖరులగు నెల్లరకు రుచించు
కమ్మతనమునె చూపింతుఁ గైతలందు.

తాతముత్తాతలో కత్తిఁ జేతఁబట్టి
వాదరనుజూపి రిపుల లోఁబఱచుకొనిరి
కమ్మకత్తికిఁ బ్రతియయ్యెఁ గలము, కాని
కత్తిపోటును మీఱుదో కలముపోటు.

పూర్వోక్తక్రమంబున నిష్టా నిష్టదేవతాభి స్మరణాదులు
గావించి, పదంపడినిఖిల పురాణవ్యాఖ్యానవైఖరీసమేతసూతర్షి
ప్రోక్తధర్మకథనా సంవిధానంబునకుపక్రమింపకపూర్వముదిక్ప్ర
దర్శనంబుగా మద్వంశావతారాభి వర్ణనంబుఁ గావించెద.

కలచొక డంగలూరనెడి గ్రామము మూగుడివాడ సీమలో
పల బహుపండిత ప్రకర భాసురమై కవిరాట్సమాజ సం
కలితమునై యనేక బుధకాండ విరాజిత మందిరాళియై
విలసిత కమ్మవంశ పరివేష్టితమై దివిముట్టి వెల్గుచున్.

సంగీత నైపుణీ భంగికి నీయూరె
యావాసమన వెంకటాది సాక్షి
సంస్కృత సాహితీ సంపత్తి కీ యూరె
దండనా బురుషోత్తముండు సాక్షి
రమణీయకవి కీ గ్రామంబె మనికి నా
నుడికి గోపాల కృష్ణుండు సాక్షి
శతనధానవిధానచాతురి కీ యూరె
నిక్కయని వచింప నేనె సాక్షి

గణితశాస్త్రకూలంకష జ్ఞానమునకు
స్థాన మీయూరనంగ రత్నమ్మ్ సాక్షి
కమ్మవంశంబు ప్రతిభా ప్రగల్భమనుట
కింతమంది యంతర్వాణు లెల్ల సాక్షి.

పండిత ప్రకాండ కవీశ బహుళ గాన
గణితశాస్త్రజ్ఞ పౌరాణిక ప్రధాన
వంతమై యిందు వెల్గొందు మంతు కెక్క-
తిరుపురనేన్యన్వాయము దీర్ణ మహిమ.

శుంభద్భుజుండై సాక్షా
చ్ఛంభుఁడై యీ వంగడమున జన్మించె ననన్
శంభుఁడు కూటస్థుండై
యంభోనిధిఁ గల్పవృక్షమట్టుల వెలసెన్.
శాశ్వతశివాలయ ప్రతిష్ఠాత, యుగ్ర
హరసంప్రదాత, విమల వారిపూర్ణ
తత తటాకనిర్మాత, యుద్యానవన వి
ధాత, మత్కులత్రాత, ముత్తాత తాత.

ఏతద్వంశంబునఁ గొంతకాలంబు గడవ—

గుణమణియై గ్రామణియై
మణియ లసత్కుమ్మవంశ మండన చూడా
మణియై మార్గణ చింతా
మణియై యఖపంక గగనమణియై చెలఁగెన్.
ఊరు నాఁడును గొండాడఁ బేరుమోసెఁ
బాటి వారలు లేరని పరులు పొగడఁ
బెత్తనముఁ జేసె ముత్తాత కత్తిదాఁచి
యట్టి మహనీయ కమ్మకులాబ్ధిశశికి.
గోపాలక విభవుండై
గోపాలకశక్తియుక్తి గుణ లోలుండై
కాపేయవిహీనుండై
గోపాలుఁ డుదయమొందె గోపాలుండై.

ఇమ్మహనీయు గర్భమున నీడ్యతరోరుయశఃప్రభాభ్యుదై
కమ్మకులావతంసములు గల్గిరి నల్గురు వంశపావనుల్
కొమ్మలు మూఁగుకున్ సుజనకోటులు కూటువఁగట్టి మెచ్చలో
పమ్మసుమంత లేక పెఱవాసు స్తుతింపఁ జరించి రందఱున్.

ఇందఱిలోఁ దృతీయ సుతుఁ డిద్ధపరాక్రమ లాంఛనుండు, సం
కీందన తుల్యుఁ డార్తజనరక్షకుఁ డాశ్రిత పక్షపాతి, పే
రందిన బల్లిదుండు, చలమయ్య సమాఖ్యుఁడు రామమాంబనా
నందవతిన్ వివాహమున నవ్యవిలాసముతోఁడఁ గైకొనెన్.

ప్రేమమయాత్మ తా నడికిరేయయినన్ గుడువంగఁ బెట్టెడిన్
దామసమన్న లేదు తన దాయలనైనను గన్నతల్లిగా
నేమి వచించినన్ గసర డెన్నఁడు మాజననీమతల్లి సా
ధ్వీమణి ధర్మముఁ నెఱపి దివ్యపదంబును బొందె ధీరవై.

అమ్మకడగొట్టుబిడ్డఁడ నాటచేత
నెంతమారాముఁ జేసిన నేవపడక
విడని గారాముతోఁ ననున్ బెంచె దాన
నమ్మమాట జ్ఞప్తికి వచ్చు నహరహంబు.

క్రోరమీసము మీఁదఁ గుసిచేయి వైచిన
నరుల గుండియలు నీ అగుచు నుండు
కనుగొన లెఱ్ఱగాఁ గనుగొన నుంకింప
నైరిసమూహంబు వడఁకుచుండు

అభయహస్తంబిచ్చి యాదరించెద నన్న
జగములొక్కటియైన జంకకుండు
మడిమంచుపడియైన నుడివిన పనియెల్ల
దెగువమైఁ బట్టి సాధించుచుండు

రౌద్రరసమూర్తి శౌర్యసముద్రుఁ డద్రి
ధీరుఁ డుద్భద్రవితరణ దేవతాద్రు
మమ్ము విద్రావిత రిపుండు మహితభద్ర
మూర్తి మాతండ్రి చలమయ్య పుణ్యకీర్తి.

ప్రాణపంచకమ్ము నంతరాత్మయుఁ గూడ
నాత్మజాత్మజాతలైన భాతిఁ
బుత్ర పంచకమ్ము పుత్రికయొక్కర్తు
కాన్పుపంట యనఁగ గల్గి రందు.

సుకుమారకోమల సుకవితా జిష్ణుండు
గోపాలకృష్ణుండు కోవిదుండు
గురుకులసంవాస పరిగత దేవభా
షా పండితుండు నర్నయ్య ఘనుఁడు

సాధు సజ్జన సంఘసాంగత్య శీలుండు
శ్రీరామనామ సుశ్రీయుతుండు
శాలివాహనరాడ్వీజయనాటక గ్రంథ
కర్త సుబ్రహ్మణ్య కవివరుండు

గురుజనపదాంబుజ నిబద్ధ పరమభ క్తి
సురుచిరామల వృత్త సంశుద్ధ చరిత
యతివమిన్న సీతారత్న మనఁగ నొప్పి
వెలసె విద్యాకుటుంబమై వినుతి కెక్కి.
పుత్రులలోనఁ గనిష్ఠుఁడ
విత్రగణసమావృతుఁడ సమిద్ధపశుండన్
జిత్రప్రబంధ దక్షుఁడ
సూత్రించెద ధర్మకోటి సూతుని దయచే.

మహిళాధర్మవిశిష్ట వృత్తయయి కావ్యప్రాత సంధాత్రియై
విహితాలాప కలాకలాపయయి సద్విద్యావతీభూషయై
రహి నొప్పారిన పున్నమాంబ సుదతీప్రాలంబముక్తామణిన్
గృహిణింగాఁగొని సంతతింగని ముదం బిట్టింకఁగోలోప్పోయితిన్.
చెదరని ముంగురుల్ రసము చిప్పిలు తీయని తేటమాటలున్
వదలని ప్రేమబంధమును వల్లని చల్లని బుల్లి నవ్వులున్
గుదురని జంకుచూపు గమి గూపులు గల్గియు నా మనస్సులో
మొదలుచునుండఁగా ప్రతినిమేషము మత్కులకాంత నేటికిన్.

ఉ ప క్ర మ ణి క

కవుల స్వాతంత్ర్యమో ! మంటఁ గలిసిపోయెఁ
బొట్టకూటికి వఱువట్లు పుట్టినపుడె
యడ్డమైన దేప్రరుగొట్లు నాశ్రయించి
భయములేకుండఁ గవులెట్లు వాయఁగలరు ?

రప్పించి మెప్పు పై రత్నాంబరము లిచ్చు
నొసపరి దొరయైన మసఁగవలయు
అడిగించుకొనకుండ సగ్రహారములిచ్చు
నుర్వీశ్వరుండైన నొప్పవలయు

మదకరీంద్రము డిగ్గి యెదు రేగుదెంచెడి
మండలేశ్వరుఁడైన నుండవలయు
తెలవారుటకుమున్న 'దిన వెచ్చ' మంపించు
భూమీశ్వరుండైనఁ బొదలవలయు

దోయిలిడి పత్ర ఫల పుష్పతోయ మైన
నీయనేరని దేశమం దేవిధంబు
పుట్టఁగలరు స్వతంత్రులౌ 'దిట్టకవులు'?
లేరు లేరంచు గునిసెన లేచిరారు.

కొందఱు సత్యము మెత్తురు
కొంద అసత్యంబు మెచ్చుకొనుచుందు రిక్కన్
గొందఱు రెండున్ మెచ్చెద
రందఱి మెప్పింప సాధ్య మగునే నాకున్.

లోకులు దిట్టిన నిజమే.
వాకొనఁగా గట్టిపట్టఁ బట్టినవాఁడన్
లోకుల యిష్టానిష్టము
లా ! కవిలోకంబుకలము నాఁకట్టంగన్.

ధర్మమధర్మమంచుఁ బెఱుదారులు ప్రొక్కుచు నాసలేక దు
ష్కర్మము లాచరించు కలికాలపుఁ బెద్దలఁగాంచి తప్పుఁడై
మర్మము విప్పిచెప్పి మనుమార్గమునన్ నడిపింపలోకమున్
నిర్మలుఁడైన సూతముని నీతులు పల్కెడు నాముఖంబునన్.

తేఁకువలేని నేనెటులఁ దిన్నని పల్కులు పల్కఁ బూనెదన్
లోకులు ననున్నఁగూర్చి తమలో నెట్లులాడిన నాడుకొందు రౌఁ
గాక గురూపదిష్టమగు కార్యము గావున సాహసించి యీ
స్తోకసుధీ ప్రభావుఁడగు సూతుఁడు చెప్పిన నేను వ్రాసెదన్.

ఓ జనులార ! నా మనవి యున్నది యొక్కటి నాలకింపుఁడీ
వ్యాజముతోఁ బురాణములు వ్రాసిరిపూర్వులు తద్విరుద్ధముల్
భ్రాజిలు నిందు సూతముని పల్కులు గావునఁ గాంచినంతనే
యోజనసేయమాని పరుషోక్తులకుం జొరవద్దు తొందరన్.

మనసునచ్చు నెడల మన్నింపఁగావచ్చు
మనసు నొచ్చునెడల మానవచ్చుఁ
గాని వివరమేమి కనకుండ వినకుండఁ
బరులఁ బ్రువ్వఁదిట్ట ఫలము కలదె ?

క వి వి చా ర ము

చదివితి నేఁ బురాణముల సాంగముగా భయభక్తియుక్తులన్
జదువు టకానియందుఁగలసందియముల్ సతతంబు హెచ్చుచున్
బొదలక చిత్తశాంతి పరిపూర్ణముగా భ్రమియింపుచుండ నా
మదిమదినుండదయ్యెనొకమార్గమయేనియుఁదోఁచదెమ్మెయిన్

పకులచే విజ్ఞానధురంధరుల మనిపించుకొను కొందఱు
మహనీయులం జేరి సందేహములఁ దీర్చికొననెంచి—

అనుమాన మిది యెట్టు లపనయింతువో యన్న
నపచారమని పల్కఁ నార్యుఁ డొకఁడు
సందేహ మీవంచ సంభవించె నటన్న
నపరాధ మని చెప్పఁ నార్యుఁ డొకఁడు
మలికితం బీగతి మలసె నా మతి నన్న
నది దోషమని యూఁడు నార్యుఁ డొకఁడు
విచికిత్స యీయెడ విస్తరించె నటన్న
నహితాచరణమను నార్య డొకఁడు.
శంకలను బాపనేరక మంకుతనముఁ
జూప నెవ్వఁడుఁ తలయూచుఁ జూచి చూచి?
యుక్తి లేనిమాటకుఁ జెవి యొగ్గఁగలఁడె
పరుఁ డెవ్వండేని విశ్రంభపరుఁడు దక్క?

ఈ సంతాపభరంబునన్ జీవికి గే లెంతేని నిర్దింపకే
నాసాసంబడి కన్నవారల సదా యర్థించి ప్రశ్నింపుచున్
వీసం బేనియు లాభమందక తుదిన్ వేసారి వేసారులన్
నా సందేహ నివృత్తియందు మిగులన్ నైరాశ్యముం జెందితిన్.

పదంపడి కతిపయవాసరంబులుపోవఁ గొం డొకనాఁడు
తాంబూల చర్వణంబుఁ గావించుచుండ మెఱపు మెఱసిన

యొఱపున నొక్కయూహ నామనోగోచరంబగుడు మేను
గరుపార నీవిధంబుగఁ దలంచితి_

పూతాత్ముండగు వ్యాసుఁడేవిధముగా బోధించెఁ దచ్ఛిష్యుఁడై
సూతుం డేగతి నీపురాణతతి సంశోధింప కిట్లాడెఁ? నే
రీతిన్ శౌనకుఁ డాదిసంయమనరుల్ పృచ్ఛింప కూకొట్టి? రా
సూతుండుం జిరకాల జీవియయెఁ! యీ సుశ్లోకు దర్శించెదన్.

రంగత్తుంగతరంగ సంగమగతిన్ రంగారి శీతాద్రిరా
ట్పుత్రాంగాగ్రంబుదోరంగి నంగవసుధన్ శృంగారముంగొల్పునా
గంగోత్సంగము నందు ఘోరతపమున్ గావించు సూతుం డటుం
చుంగొండాడుచునుండురాయమినిసచ్ఛ్రేణిగాంచఁగానవ్యోడిన్

అంచు వితర్కించి శయ్యాతలంబునఁజేరి సుషుప్త్యవస్థ
నైమఱచియుండ, పెన్నునఁదట్టినట్టయిన నదరిపడిలేచి కట్టె
దుట నున్న యద్భుత తేజోమయంబగు నొక్కయాకారంబు
పలుకించి తదేకధ్యానంబున నిరీక్షించుచుండ నా మహాతేజం
బిట్లు మాటాడినట్లు వినవయ్యె.

వత్సా! యేటికి సంశయంపడఁగ? నీ భావానురూపంబుగా
నుత్సాహంబున్నఁగార్యమున్ నడపు నీ యుద్యోగమున్ నెగ్గునిన్
వాత్సల్యప్రతిభాప్రబోధమున సంభావించి సూతర్షి సం
విత్సంపన్ను ని జేసి పంపు చనుమా విప్పారు నుత్కంఠతో.

ఆతం శీతరి జహ్ను సు
తా తట్టినీ తటము నందుఁ దత్పరమతితో
నాతత తపముం జేసెడుఁ
భాతకపాత్రిత్యహరణ భాగ్యోదయుఁడై.
ఆతఁడు నీదు సంశయము లన్నిటిఁ దీర్చును దీర్చినంతనే
యాతనివద్దనుండి సెలవంది క్రమంబునఁ జాఁగి క్రొమ్మెక్కి యా
నీతులనెల్ల గ్రంథముగ నేర్పున నొక్కుసఁగూర్పు దానఁ బ్ర
ఖ్యాతియుఁజిత్తశాంతియును గల్గును;గల్గును భుక్తిముక్తులున్.

పాలసులు కొంద జెల్లని పరిహసింపఁ
దలఁచు చుందురు దానిచేఁ దలఁగవలదు
నిజమెఱింగిన మనుజుండె నీతిపరుఁడు
కాస కొమహ్నిఁ బొడఁగాంచఁబొమ్మ్ము.

అని యానతిచ్చి తిరోహితంబగుడు, రాత్రిశేషం
బెల్లుటలో కడపి, సంభ్రమాకులుండనై—

పాల పాలవారకమునుపే
కలఁగిన మదితోడఁ గాల్య కరణీయంబుల్
పొలపొలచేసి పదంపడి
నెలలితి నే విజయవాడ వీటికి నెలమిన్.

—

క వి ప్ర యా ణ ము

కెలన పెంపెక్కిన కృష్ణానదీ తోయ
ములయందు భక్తితో మునిఁగి మునిఁగి
కనక భూషాన్విత కనకదుర్గాదేవి
ముదముఁగో దర్శించి ప్రొక్కి ప్రొక్కి
ఆనకట్టను జేరి యత్తివిస్మయంపడి
యూంగిలేయులఁ గొనియాడి యూడి
సంకీర్ణముగనుండి సంకుల క్వ్రణనముల్
సలుపు 'ఎంజిను'లను దలఁచి తలఁచి

సారిది కొండపై గీములఁ జూచి చూచి
సృష్టివైచిత్ర్యమునకు నచ్చెరువుపొంది
రేయి యఁచ్చోటనే పుచ్చి తెపకడనె
పయనమై పోయితిని రైలుబండి నెక్కి.

వాయుసమానవేగమునఁ బర్వ్వడిపోయెడి రైలుబండిలోఁ
గాయము కందకుండ నెసకమ్మున నుండి బహిఃప్రదేశమున్
ఛాయక చూచుచున్న యొడఁబాదపసంహతి భూమినుండి యు
త్పాయతవేగమందుచు బయల్పడినట్లుగఁ దోఁచె బుద్ధికిన్.

హేలాదోహల చిత్తవృత్తిఁజను-చో హేలాపురంబున్ బయిన్
గాళీఘట్టముఁ జూచినాఁడ వరుసన్ గల్యాణ యుక్తంబులై
వాలాయంబు తనర్చు జానపదముల్ ప్రాస్తింపఁ గన్గొంటి నీ
లీల నైనముఁజేసి మామక మనఃక్లేశంబు నాశంబుగన్.

కతిపయ వాసరంబు లిటు కాలముఁబుచ్చుచుఁబోవనొక్కనాఁ
డతిరభసంబుతోడుతఁ బ్రయాగ ప్రయాగ యటన్న కేకలున్
శ్రుతిఁబడినంతనే యొడలి చోపుడు మాన్పెఁ బ్రభాత నీత శా
శ్వత జలజాత జాత మృదు సౌరభ శీతల వాత పోతముల్.

దిగుదిగుఁడని 'పోర్టరు'ల
ధ్వగులం దొరపెట్టి గట్టి వా యచ్చుపడఁ
దిగ తత్పరమతినై త
న్నగరమ్మునుజూచి వచ్చినాఁడను నాఁటఁ.

అంత కుఁతప్రవేటుదూరంబుసనుండి యభంగ భంగ
శీకరోపేతం బయి, సౌగంధికాబ్జ మనోజ్ఞ మృదుమధుర పరి
మళ సంవాసితంబై, మందంబై, సడయాడు సమీర కుమా
రునిచేఁ దైర్థికుల నర్ఘ్యపాద్యాది విధులం బూజింపించుచుఁ,
గేళీలోలకలహంసీ కలకంఠ స్వరంబున నభ్యాగతుల నాహ్వా
నించుచు, నూర్మిమాలికా డోలికల నతిథిద్విజబాలికల సత్క
రించు త్రిపథగాహ్రద పవిత్రోదకంబుల నవగాహంబుఁజేయ
బుద్ధివొడమముడు—

కైలాసశైల శృంగమునుండి గొల గొల
దిగుచుండు నెది హిందుదేశమునకు
వంగదేశామిత భాగ్యసంపద కేది
యాధారభూతమై యలరుచుండు

ఆదికాలమునుండి యార్యుల కెయ్యది
పరమ పవిత్రమై పరగుచుండు
పితృదేవతల కెల్ల బిండసంతతి నేది
కొనిపోయి 'యందిచ్చు' నను జగంబు

స్వచ్ఛ వాఃపూరవ్హార పరిచార యగుచు
గ్రాలు నే నది యట్టి గంగాభవానిఁ
బోయి దర్శించి హర్షించి మ్రొక్కి-నాఁడ
భవము సార్థకపడి నంచు భక్తితోడ.

అంగవ్రాతము సేదదేరెఁ బధికాయాసంబు పోకారె, మై
పొంగారెన్, మునిరాడ్డిదృక్కు ద్విగుణీభూతంబుగాఁ గూరె, ము
స్గంగా నా తెలిసీటి యందున బుబుత్కూతృష్ణలుం దీరె, హా!
గంగా స్నాన మహత్వ మప్పుడుగదా కస్పష్టె నా బుద్ధికిన్.

అనంతరంబు జలంబులమధ్య నెల్వాడి యచ్చోటువాసి యుదన్ముఖంబుగాఁ గొంతదవ్వుఁ జనుడు—

మున్క- మాత్రాన నెచ్చోట ముక్తికల్గు
నట్టి ఘోరాఘమర్షణ మైన భవ్య
జాహ్నవీ యమునా నదీ సంగమంబుఁ
గాంచినాఁడను గన్నుల కబువుదీఱ.

భస్మ మలందిన పశుపతి యొడలిపై
కృష్ణసర్పావళీ ఘృణుల యట్లు
శ్వేతవర్ణండైన సీరి దేహంబుపై
నలరు కృష్ణోత్తరీయంబు నట్లు
ఆకాశవీథిపై నట్టిట్టు నెలకొన్న
స్వచ్ఛశరన్మేఘ సంఘ మట్లు
పాల సంద్రిము మీఁదఁ బవళించి యోగ ని
ద్రాస్థితిఁ గూర్కు మాధవుని యట్లు

గంగ కాళింది జలములు కలసి మెలసి
యా ప్రయాగ సమీపమునందు బహుళ
ఘన రభసమున నురుగులు కట్టుచుండఁ
బొంగి పొరలుచు ముందుకుఁ జెంగలించు.

సంగమస్నానమాడిన సద్ధచేసి
పూర్వసంచిత పాపంబు పోవునటుచు
బుటుకు బుటుకున జలములో మున్గినాఁడ
నలము నివముచే మేన్ల జలదరింప.

అంత నంతర్వాహినియైన సరస్వతీశైవలినిం గూర్చి
కేలుమోడ్చి ప్రయాణోన్ముఖుండనై, తాపింఛతరుషండ నీ
రంధ్రచ్ఛాయానుషంగంబులైన కళిందాసుత తటంబుల వీక్షిం
పఁ గాంక్షించి ముందులకుఁ బోవ, శైశవంబునఁ జదివిన భాగ

వతాం తర్గతములయిన వాచామగోచరుండైన ధూర్తగోపా
లుని లీలావిలాసంబు లన్నియు నా మనోగోచరంబులయ్యె.

ఈ తీరమునఁగదా కృష్ణుండు గొల్లఁడై
మెలఁగుచు మందాల మేపినాఁడు

ఈ కూలమునఁగదా కృష్ణుండు రసికుఁడై
శారదరాసంబుఁ జల్పినాఁడు

ఈ గట్టుననెకదా కృష్ణుండు సుమనోజ్ఞ
వేణుగానంబుఁ గావించినాఁడు

ఈ యొడ్డుననెకదా కృష్ణుండు గోపికా
స్త్రీ మానధనము హరించినాఁడు

ఇచ్చటనెకదా కృష్ణుండు విచ్చలవిడి
సంచరించెడి శాత్రవ సంహతులను
గ్రాచి వ్రేపల్లె నిష్కంట కమ్ముగాఁగఁ
జేసినాఁ డతిదోస్సార చిత్రమహిమ.

అదె బృందావనవీథి యచ్చటనె యజ్ఞాకృష్ణుండువంశంబుఁ గెం
దెవిం జేరిచి చొక్కిపాడిసది యాకీరాళి కన్మోడ్పఁగా
మొదవుల్ నిట్టకనిల్వఁజాలు గరఁగఁ వ్రేపుల్ చిగుర్పంగ శా
రద రాత్రంబులు విశ్వమోహనముగా రాణింపఁ గోణంగియై.

సరిక్రొత్తగానిడ్డ జాజి పూఁబోదరిళ్ళు
తీరైన పెళ్ళి పందిళ్లు గాఁగ
జలజల పైరాలు చక్కఁవిచ్చిన పూలు
పైఁ జల్లుకొను తలంబ్రాలు గాఁగ
కసరెక్కఁ గీరలేకయె పాడు కోయిల
కూజితంబులు మంత్ర కోటి గాఁగ
చెవులు పండువు గాఁగఁ జిలుకఁ గోర్వంకలు
పాడు పాట నివాళి పాట గాఁగ

ఎబ్బె మెఱుఁగఁ జాలని గొల్ల గుబ్బెతలకు
సొక్కఁపొడి చల్లి తన నిగ్గు సోయగమున
మాటు పెళ్ళిళ్ళు చేసెడి మాయదారి
వింతచర్యలు నా మనోపీధి కెక్కె.

తృణగుల్మావృతకూలసాలముల సందీపించు కాళిందిలో
మణిరోచిష్ణుత నొప్పు కాళియ ఫణా మధ్యప్రదేశంబునన్
ఘృణిరంజన్మణి కింకిణుల్ మెఱయ శ్రీకృష్ణుండు నర్తించుచున్
ఫణినిన్ వేల్మిడిఁ దోసిపుచ్చిన తదావాసస్థలం బిద్దియే.

కాలియందలి యుండెలు గల్లు రనఁగఁ
జిందుఁ ద్రొక్కఁచుఁ దనతల్లి చేతికోలఁ
గాంచి కల్లారి కన్నీరు కాప్చి నట్టి
నవ్య నవనీత చోరుండు నాకుఁ దోఁచె.

పిల్లనగ్రోవి మేను మరపించెడు పాటలు పాడుచుండ, వ్రే పల్లియ గొల్లపిల్లలు సెబాసని చిందులు ద్రొక్కుచుండ, మా నల్లని దొంగ దొంగ నవునన్ గిలిగింతలుపెట్టి, గోపికా పల్లవ పాణులం గలిసి పాడిన పూబొదరిండ్లఁజూచితిన్.

రామునిగూడి గోపకులు రాఁ బశువర్గముతోఁ గిలారులై యోమటిపంటికావడుల నొప్పుగఁ దాలిచి శైశవంబునన్ శ్యామల వర్ణుఁడైన జలజాక్షుఁడు ప్రొద్దులు పుచ్చినట్టి యా యామున సైకతంబు లివియంచుఁ దలంచితి సంతసించితిన్.

ఱుమతో నెఱ్ఱనియొండలో యమున'దాఁకా' గోవులందోలి తా యమునాతీర తమాలవృక్షముల ఛాయన్ నిల్చి కెంగేల వం శముఁ గీలించుచుఁ బాటఁబాడుచును గోసంతానమున్ నీటికో సము పోసియని కృష్ణు బేరజము నశ్రాంతంబు లోనెంచితిన్.

నిరంతర శ్రీకృష్ణపాదపాథోజాత పరిక్షాళన పవిత్రీ కృతంబులగు నిర్మలోదకలబులఁ గృతస్నానుండనై వచ్చిన కార్యంబు వేగిరపెట్టుచుండ, వెండియు గంగాతీరంబుఁజేరి సూతర్షి సందర్శనాభిలాషంబునఁ బోవఁదొడంగితి.

కాయలు దుంపలుందినుచుఁ గష్టము లోర్చుచుఁ గొన్నిరోజులా చాయనె పోవుచుండగఁ గృశత్వముఁ బొందె శరీర యష్టి, యా మాయెనొ దార్ఢ్యమే నెఱుఁగ నైతిని, గాళ్లు వడంకసాఁగె, నా కాయతి తోఁచదయ్యె నిఁక నట్టులె పోయితి నూగులాడుచున్.

ప్ర థ మా శ్వా స ము

దుర్భర నిదాఘసమయం బగుటయు, నగ్నిమింటఁ
జండాశుండు నిష్పలం జెరుగుటయు, ఝరీసమానరయంబున
ఘర్మజలంబు మైనుండి దిగజాఱుటయు, నడువనేరక యెట్లె
ట్లులో తడబడుచు, నడుగులిడుచు, మార్గము దుర్గమంబగుటఁ
గార్యంబు దుస్సాధంబని, యెడదకుఁదోఁప, నున్న జవసత్వం
బులు సంక్షీణింప, నెట్టకేలకు ఖిన్నుండనై పథిశ్రేమంబున
డసిన నిట్టూర్పు పుచ్చుచుండ—

మంజు సౌరభసిక్త మంద మందానిల
సంచయ మెదురేగు డెంచె నంత
ఉత్సాహ రభసాంచ దుడ్డీన పరతంత్రి
పక్షి సంఘంబు కన్పట్టె నంత
వివిధ లతాగుల్మ విసరసమావృత
వృక్ష రాజములు గాన్పించె నంత
నానా శకుంత సంతాన సమాకుల
స్వానము లొక్కటిగ విన్పడియె నంత

నడచి పోవంగఁ గ్రమముగా నాకు నపుడు
చివురు జొంపముల్ గొమ్మల చెలువు నింప
గొనబు నీఁ డ్రెడి లేమావి గున్న కిందఁ
బండితిని బైర వాసంబుఁ బఱచి కొనుచు.

మృదులానిలోచ్ఛ్వాస మృగశాబలోలాక్షి
యలివేణి, శుకవాణి యబ్జపాణి
రంభోరువు పికస్వర మరాళగామిని
కోకిల సలాప కుందరదన
కాంచననాస పంకజవక్త్రబింబ బిం
బోష్ఠి లతాంగి నీలోత్పలాక్షి
స్తబకలికుచకుచ చంపకసౌగంధి
పున్నాగనతనాభి పువ్వుబోడి

యైన వనలక్ష్మి నవలక్ష్మి యగుచుఁ దనకుఁ
దాన సొబగుగాఁ దాళ వృంతములు దాల్చి
విసరు చుండంగ మెలమెల్ల విసివికొనక
పవ్వళించితి నలమటఁ బాపికొనఁగఁ

ఆదరించెడి వా రొక రైన లేని
కాని పొలిమేర సీమ నేకాకి యగుచు
మేను మఱచి నిద్రించెడి వాని యూడి
గమ్మ్ని చేయుట స్త్రీ స్వభావమ్మ్ని కాదె!

పండుటాకుల సెజ్జ వసివాడు దేహంబు
కసుగంద నీకుండ నొసఁగుసుఖము
చెమట చిత్తడిఁ బుట్టు చిదచిద మాన్పుచుఁ
గొసరి వీచెడి గాలి యొసగు సుఖము

విన సొంపు మాటలఁ బిల్చి పాడెడు నట్టి
యున్మత్త శారిక లొసఁగు సుఖము
బీరెండ నీరెండఁ బెడఁబ్రోసి నవకంపు
సహకార వృక్ష మొసంగు సుఖము

బడలికను బాపి యానంద పదవి నొసఁగఁ
బడిన కడగండ్లు మఱపింప భావి సుఖము
తలపులం బాఱి నొకరీతిఁ దనివిఁ జెంది
గాఢ సుప్తిని బొందితిఁ గన్ను మూసి.

పథికాయాసముచేత డస్సిన నన్ను బాటించి లే గాడ్పుల
వ్యధికశ్రాంతతఁ బాపి నిద్రఁగనుమయ్యా! యంచు జోకొట్టఁగా
బృధులానందముతోడ మైమఱచి హాయిం జెంది నిద్రించితిన్
వ్యధవో, బాల రసాలసాల నిబిడవ్యాకీర్ణ సచ్ఛాయలో.

నెకొక్కని యెంతకాలమిటు నిద్దురఁబోతినో లేచి చూచుచుం
వక్కఁ తపోధనుం డొకఁడు ప్రక్కను నిల్వఁగ సంభ్రమంబుతోఁ
గ్రక్కున లేచి యాముని గాంచి నమస్కృతిఁ జేసి యావరం
బెక్కుడుగాఁ దొడంగ మదభీష్టము దీరునటంచు నెంచితిన్.

శైశవము నుండి బాధించు సంశయముల
నెల్ల మూలమట్టుగఁ బాపి యిపుడు నన్ను
సుద్ధరింపంగ వచ్చిన సిద్ధుఁడనుచు
లోన తలపోసి యిట్లంటి వానితోడ:

అయ్యా ! మీ రెవ్వారు ? నా
కుయ్యాలింపంగ నిచటకుం బ్రేముడితోఁ
జయ్యన వచ్చిన జడదా
ల్పయ్యల పౌ రాణి కేడ్యు లవుదు రె ? చెపుఁడీ.

అను నావిస్మపమూలకించి కరుణాయత్తైక చిత్తంబునన్
నను గన్నారఁగఁజూచి, చేనిమిరి సన్మానంబుతోఁ, బాలకా !
చనదొక్కింతయుశంకసూతబుషిరాట్సాన్నిధంబుసౌమ్యంబువ
చ్చినకార్యం బెఱిఁగింపుమాయనఘుడున్ జేదోడువాదోడగున్.

నిఖిల పురాణ వ్యాఖ్యాన విజ్ఞానసమేతుండయిన సూత
ర్షి కిఁ నేను బుత్రోపమానుండనైన ప్రియతమాంతేవాసిని.
నీ వెవ్వండవు ? ఏ కార్యార్థి మెటనుండి యిటకుఁ జనుదెంచి
తివి ? వినసర్వ్వాంబేని విన్పింపు మనవుడు.

సదసద్వివేకులౌ శౌనకాదులు తొల్లి
ప్రశ్నింప సూత పౌరాణికుండు
కృపతోడఁ బదునెన్మిది పురాణముల నెల్ల
విన్పింప మునులెల్ల వినిరికాడె !
ఆ పురాణములందు వ్యాపరించిన ధర్మ
సందేహములు నన్ను సంగ్రసింపఁ
బంక్తేతమ్మానస్యాలఁ బల్వార నర్థించి
సంశయమ్ములఁ బాయఁ జాలనైతి

వానిఁ దొలఁగించుకొన నెంచి వచ్చినాఁడ
సూతు దర్శించు వాంఛమై శుభగచరిత !
గ్రామమో ! యంగలూనుఁ గమ్మకులుఁడఁ
ద్రిపురనేని రామస్వామి దెల్పుచుంటి.

ననాన్నాముని మూర్ధన్యుని
సన్నిధికిం దోడుకొనుచుఁ జన వేడెద నా
విన్నప మాలించుఁడి యీ
పన్ననిఁ గాపాడునట్టి పని మీఁదె కదా.

అనిన యనంతరమ్మున ప్రియమ్మున రమ్మనిచెప్పి తోడుతోఁ
జనియెను దారిఁ జూపుచుఁ బ్రశస్తమనోహర సౌరభాఢ్య పు
ష్ప నివహ రంజ దత్యధిక వంజుల మంజుల కుంజ పుంజ సం
జనిత పథా వరోధ పరిసర్పిత ధామకు నొక్క సీమకున్.

సృత్యంబుచేఁ జొక్కు నీలకంఠములపైఁ
గోడె త్రాఁచులు నడయాడుచుండె
బాలెంత క్రోల్పులుల్ పాల్చేప బతిమాలి
యిట్టిపిల్లలకుఁ జన్నిచ్చుచుండె
కొధమ సింగపుఁ బిండు గున్న టేన్గుల నెక్కి
యట్టిట్టు పాతర లాడుచుండె
కాడు బిడాలముల్ బాడుగాఁ గాపాడ
నాఖువుల్ పింపిళ్ళ నాడుచుండె

నీని సన్నిం[illegible] సంతోష వివశుఁడవుచయి
కాంచి సూతర్షి నిశ్చల భక్తి తపః ప్ర
భావమునకు నబ్బురపాటుఁ బడుచు సభుడు
జనులవరుతోడ నాజాడఁ జనినవాఁడు.

మాకుతుఁ డట్టి పుప్పొడి దుమారము రేపఁగఁ గంటిలోనికిన్
బోరుసఁ జేర తీచ్చవడి పుష్పమరందము మాని తుమ్మెదల్
మీఱిన దొడ్డ కిన్కఁను సమీరు హమీరు శపించుచుండె ఝుం
కార మిషంబుతో సతఁడు కంపిలి పోవఁగఁ జెట్ల సందుగన్.

కుఱుఁగలి కాసలోన రవి గ్రుంకుచు నుండఁగ నెఱ్ఱచాయలున్
గుఱుకులు కట్టఁగా నిజము గొబ్బునఁ దోఁచక తీచ్చపాటుతో
నెరగలియంచు భీతిపడి యేమియు నేరక కాకిమూఁకలుఁ
బరువడి 'కావుకావు'మని పాఱుఁదొడంగెను మింట నొంటిగఁ.

సంజ నీరెండ పుష్ప మంజరుల నెల్లఁ
బొల్పు మీరెడి మంకెన పూలొసర్చెఁ
బర్ణ సంతతులను బల్లవములఁ జేసె
నేమి చెప్పదు నా వనసీమ గోము.

కొఱుఁకులకుఁ జిగ్గపూరేండ్లు గూండ్లువట్టెఁ
జన్ని యీవులు మందల తెన్నువట్టెఁ
దొడరి పడమటి యెఱ్ఱలు దోలువేళఁ
గడల ముతేముతే చీఁకట్లు గ్రమ్మువేళ.

ఇట్లభిరామంబయిన నావననీమ దరియుంజొచ్చి పోవునెడ—
పర్ణకుటీర మొండు సుమ భారపుటీరము మాఁటునుండి సం
పూర్ణముగాక కంటఁబడె ముందుగ సుస్వర సంయుతంబులై
కర్ణములం బడెఁ శుక పిక ప్రకర స్వనముల్ సదాపతత్
పర్ణ సమూహ సంకలిత పద్ధతిఁ బోవఁగఁబోవ సంతస్కృ.

యుగములనాఁ డేసి యుంచిన యాకులు
చివికి జీర్ణముగాఁగఁ జెదలువట్టి
ఆలనపాలన యదిలేమి ముంగిటఁ
గాకాకు లిట్టట్టు కదలుచుండ
అదలించుటకు లేమి నడవిపందులు చొచ్చి
పెలగించుచు నుండఁ బెరటిచెట్లు
పైఁ బరామర్శించు వారలుండమిచేత
గోడల మన్నెల్లఁ గూలుచుండ
సారవంతములైన యోషధులు గల్గి
విరియఁ బూచిన తీవల విరివి గల్గి
భయము భక్తి గొల్పెడు నిట్టి పర్ణశాల
మానివాసయోగ్యంబగు దానిఁగంటి.

దట్టముగాఁ బెఱిగిన కస
విట్టట్టుగఁ ద్రోసిపుచ్చి యేర్పఱిచిన పెన్
గుట్టల మెట్టెడి మార్గముఁ
బట్టి చనితిఁ బర్ణశాల వాకిలి కంతన్.

వడుగులు మూఁడు బ్రొద్దులను భక్తిని స్నానములాడుకోఁ బ్రమ
మడుగులలోనికిం దిగుచు మాటికి వచ్చుచుఁ బోవుచుండఁగా
నడుగుల జాడ లేటి యిసుకందున సైతము గానవచ్చె న
ప్పుడు పొడఁగట్టుఁగట్టెదుటఁబొంకముగా నొక పర్ణశాలయున్.

కల్మషాభావమైన గంగా ప్రవంతి
యమల తోయంబునం దీదు లాడుచున్న
పలు తెఱఁగుల రంగుల పులుఁగు లెలుఁగు
లాలకించితిఁ గర్ణపేయంబు గాఁగ.

పర్ణశాలముందు బాదరించెడు నట్టి
వేది మధ్యమందు వెల్గువాని
భస్మలిప్తదేహుఁ బద్మాసనస్థునిఁ
గాంచినాఁడ నతుల కౌతుకమున.

కాంచినయంత నామదికిఁ గల్గెను గట్టి ప్రశాంతి, బ్రహ్మతే
జోంచిత మూని చంద్రవదనాబ్జ గళత్కరుణాప్రపూర్ణ దృ
క్పంచయ మల్ల నా పయికిఁ జల్లఁగఁ బర్విన యంతమాత్ర యి
ట్లుంచుఁ దలంచితిన్ దుదకు నాత్రముతోఁ మెయిపులకరింపఁగన్

కష్టము తీరునంచుఁ దమకంబున వాగ్మి, త్రికాలవేది, నా
కిష్టముఁగూర్ప జాలిన నిరీహుఁ డితండని విశ్వసించి, సం
తుష్టిని బొంది సూతముని పూర్వాహుఁడౌనని శ్రద్ధతోఁ ద వి
స్పష్టముగాఁ బ్రణామమును జల్పితిఁ దుంపెసలారు భక్తితోఁ.

శ్రద్ధాభక్తులఁ బాదపద్మముల మస్తంబుంచియున్నట్టి నన్
బుద్ధిక్షోభముఁ బొందకుండుమని సంబోధించి దీవించి నీ
విద్ధాత్రీస్థలికిన్ మదర్థమయి యిట్లే తెంచు వృత్తాంతముం
బుద్ధిఁజూచి గ్రహించితిన్ మునుపెయాఁమూలంబుగానర్భకా!

వ్యాసభట్టారకుఁడు మొన్న వచ్చి చెప్పె
శిష్యుఁ డొకఁడు విద్యార్థియై చేరఁగలఁడు
వాని ధర్మసందేహాము ల్వాపి పంపు
మఖిల లోకైక కల్యాణ మగును దాన.

అంచు వచియించి నను గుస్తరించి నిమిరి
మేను నికటాసనస్థునిగా నొనర్చి
యింబు మీరంగ శరదంబు దంబు డంబు
ననుకరించునట్టుల నిట్టు లనియెమౌని.

సనన దీక్షాతంత్ర సమయంబునందున
శౌనకాది మునీశ సంచయంబు
ప్రొద్దు రవ్వంతైనఁ బోకుండె ధర్మముల్
విన్పింపుమని నన్ను వేడుటయును

చిన్నతనంబున శిష్యుండనై వ్యాసు
సన్నిధిఁ జదివిన చదువులెల్ల
ధర్మ సంస్థాపనార్థము సంగ్రథించి పు
రాణ సమూహంబుఁ బ్రకట పఱచి

చెప్పితినటంచు వంచకుల్ చెప్పుచుండఁ
బేరు మోసమటంచు భావింపలేక
నమ్మి చెడుచున్న వారు లోకమ్మునందు
దానఁ గల్గఁగాఁ జొచ్చె సంతాపభరము.

ఎట్టుల నాపేరిట భువిఁ
బుట్టించు మహోపకారముం బాపకొనక
ధట్టుఁడ నౌదునో యని యొ
ప్పట్టునఁ దలపోయుచుందుఁ బాయని చింతన్.

పుక్కిటి గాథల నన్నిటి
నొక్కటిగాఁ జేర్చిపెట్టి యుంచిన మాత్రన్
మిక్కిలి మతముం దెల్పెడి
చక్కటిగల గ్రంథమౌనె చర్చించినఁనో?

నాపేరన్ వెలయించి నామెడకు సంటన్ గట్టి తద్గ్రంథముల్
నాపై నేరముమోపఁగాఁదలఁచియున్యాయంబున్యాయంబుగాఁ
బాపంబున్ సుకృతంబు గాఁగ రచియింపఁజాలినా రెవ్వరో!
నాపైఁబెట్టినయట్టి యీయగడుమాస్పంగాఁ బ్రయత్నించెదన్.

అనిన యనంతరంబు నే నిట్లని విన్నవించుకొంటి—

సకల పురాణముల్ చదివి సంగతులన్నియు నే గ్రహింపఁగా
వికలతఁ జెందె నా మనసు వేయి విధమ్ముల శ్రద్ధతో బుధ
ప్రకరము నడ్గి యందలి పరస్పరఘోరవిరుద్ధగాథలన్
నికరముగా గ్రహింపఁగను నేరకపోయితి మానిచంద్రమా!

అంబుజా సప్తకం బాపోశనముఁ జేసె
నొక్కరుండని చెప్పు నొక్కకథను
సర్వభూచక్రంబుఁ జూపచుట్టఁగఁ జుట్టె
నొక్కరుండని చెప్పు నొక్కకథను

సప్తాశ్వ జాయకై సాసంబ్బైను బట్టి
యొక్కరుండని చెప్పు నొక్కకథను
కొండకై యెగిరెడి కొండఱెక్కలు గూల్చె
నొక్కరుండని చెప్పు నొక్కకథను

క్రోతి కొండమ్రుచ్చులకును గొండలకును
మానవులు పుట్టిరనిచెప్పు 'మాయమాట'
లన్ని కథ లీ పురాణము లండె కలపు
పిట్టకథలకు నివియెల్ల బుట్టినిండ్లు.

పాశోజనాభుండు భగవంతుఁ డొకచోట
నొకచోట సైరిణశాపోప హతుఁడు
అల్లికాతుఁ డద్వితీయబ్రహ్మ మొకచోట
నొకచోట బుషిపత్నులకు విటుండు

అబ్జగర్భుండు స్వయంభువౌ నొకచోట
నొకచోట శత్రు పాదోపహతుఁడు
దేవకీపుత్రుఁ డింద్రియజేత యొకచోట
నొక యోట జారసాళికి గురుండు

శుక పరబ్రహ్మ మొకచోట శుద్ధ జడుఁడు
వేఱె యొకచోట సంసారి బిడ్డతండ్రి
యన్నికథలీ పురాణము లందె కలవు
పిట్టకథలకు నివియెల్లఁ బుట్టినింట్లు.

ఒకయెడ గుణకర్మంబులె
ప్రకృతము వర్ణవ్యవస్థఁ బాల్పుచ్చెడి నే
ఱొకయెడ జన్మము మాత్రమె
ప్రకటపఱుచుఁ బొమ్మనును బురాణము లనఘా !

వ్యాసుఁడె యీ పురాణముల వ్రాసిన నిట్టివి సంభవించునే?
వ్యాసుఁడువ్రాయ లేదు ప్రతిభాఢ్యుఁడుసూతుఁడు చెప్పలేదికన్
మాసరమైన యీసుగల మానిసి మీరలు చెప్పినట్లుగా
వ్రాసెనటంచుఁ జెప్పెద రబద్ధమొ బద్ధమొ లోకు లిప్పుడున్.

జాతి మాత్రోప జీవ్రలు నీతి దప్పి
సడ్డఁ జేయక స్వోత్కర్షఁ జాటుకొఱకు
వ్రాసి రష్టాదశ పురాణవర్గ మను వ
దంతి ప్రజలలో నొకటి యుత్పన్నమయ్యె.

కొందఱు ప్రక్షిప్తంబులఁ
బొందించి యనేకగతులఁ బులు మానిసులై
యిందనుక మోసపుచ్చిరి
యందఱు నిజమెఱుఁగరాని దయ్యె మహాత్మా !

ఒజ్జలు మీరుగదా మీ
యజ్జలపై బడినవాఁడ నజ్జము గాఁగన్
ముజగములయందలి వి
ద్వ్యజ్జనము నుతించు ధర్మ పథమును జెపుఁడీ.

ఆగతా నాగత విదులకైన మీదు
దర్శనముఁ జేసి మీచేతఁ దథ్య మెఱిఁగి
యవల లోకమ్మునకుఁ దెల్పునట్టి వాంఛ
నరుగుదెంచితి నిటకుఁ గాఱడవిఁ దాటి.

అన్నంతనె నామాటలు
విన్నంతనె సంభ్రమంబు వికుఱ్ఱచు నుండన్,
విన్ననువున ముని యనియెను
బన్నికతో సుప్రసన్న భావముతోడన్.

'ఓ'యన్న గంగలో నూయూల లూఁగెడి
కొదమ రాయంచ లూఁకొట్టు చుండ
సమిధలు గొనితేరఁ జనినచో వన్యమృ
గావళి తోడు నీడగుచునుండు

గానంబు సేయంగ గమకింప మైన గో
ర్వంకలు నీ సహపాఠు లగును
నిదురించు నినులేప నీడోద్భవ చయంబు
నీ వందిమాగధ నికర మగును.

చాల కటికనేలను తెల్లు చాప మీఁదఁ
గందమూలములఁ గుడిచి నిష్కామ వృత్తి
సుద్దులాడ నొక్కరినైనఁ జూడకుండ
నెట్లు దినములు వేగింతు విచటనుండి ?

గాంగసైకతమ్ముల మీఁదఁ గట్టినట్టి
పూరి యింటిలో నీవు కాపురము నిల్చి
చలికి గ్రొస్సి శుషోష్మ వాసముల డస్సి
బ్రహ్మచర్యంబు నడుప నార్ద్యంబు కలదె ?

నీవారి నుజ్జగించియు
నీవారాన్నంబుఁ గుడిచి నిల్తువె యిచ్చో ?
నీవారిఁ ద్రావి నిత్యము
నీవారి మనంబు కుంద నిన్విడుచుటచే.

ఎంతకాల మిందు నేకతంబున నుండి
యధ్యయనముఁ జేయ ననువు పడునో ?
తామసింపకుండ ధర్మ సూక్ష్మంబులు
తెలియఁబఱతుఁ దేట తెల్లముగను.

అనిన మత్స్యస్వహస్తుండనై, నిస్తుల మహిమాభిరా
మయు, సమస్త వస్త్వంతర్యామయు నగు నాదిశక్తింగూర్చి
ప్రస్తుతించి వినమిత శిరస్కుండనై తత్పాదారవిందంబులదృష్టి
నిబద్ధముఁ జేసి యీకరణి విన్నవించుకొంటిని—

గంగా పూత జలాభిషేకము నశోక ప్రసగ్వీలాసంబునున్
భృంగీ గీత వినోదమున్ బికవచః పీయూష మాధుర్యమున్
శృంగారాబ్జ మయూఖ సద్ధరజినుల్ చెందమ్మి కొందావి మీ
సంగాతంబును మీ పొలంబుడుగ వాంఛాసిద్ధి చేకూరునే?

పరమపావన గాంగ పాథస్సమూహంబు
పుష్క-రిణీకూప పుష్క-రంబు
కలకంఠ శారికా కాకలీ రావంబు
కర్ణ పుటో దీర్ణ కలకలంబు
పైకొను పుష్పాళ్ళ వలిగాడ్పు తెమ్మెరల్
తీరని పెడగబ్బు మారుతంబు

త్రోటిపోటుల గాట్ల దొరగిల్లిన పండ్లు
కొంకె జబ్బులు దెచ్చు వంటకములు

సరిసమానములొక్కొ! యే సరణి నేని
యెటేగి యెటేగి నేనేల యసేకు సేతు?
నడవిలోనున్న మునిపల్లె విడచిపెట్టి
పొట్టకూటికిఁ గోరాడు పట్టణంబు.

ముక్తిదాయకులైన మిమ్ములను బాసి
నవ్య విజ్ఞాన సంపాదనమ్ము రోసి
యే యెడాటమ్మునందు నేనేమి చేసి
యెట్లుగ నేర్తు ధర్మమ్ముల నెనని డాసి?

కావుఁ గృత్రిమ సౌఖ్య ప్రపూర్ణంబయిన లోకంబుఁ
గంటగించెద. అఖిలజంతుసామాన్యములయిన యీసుఖంబు
లభిలషించెద—

గురుకులవాసక్లేశము
నకుదారఁగ ననుభవించి యైనను సరియే
నెఱి కస్తిమీఁది సాముగ
జరుపంగలవాఁడ బ్రహ్మచర్యవ్రతమున్.

కావున—

ఎంతకాలంబు మీరు నన్నిచట నుండు
మనుచు నాక వెఱ్ఱిదరో నే సంతకాల
మిచట నావక పదములే యేడు గడఁగఁ
గొలిచి సేవించువాఁడనో గురువరేణ్య!

సర్వ పౌరాణ సందేహ సంచయంబుఁ
దీర్చి నన్ను విద్యా సముద్దీర్ణుగాఁగఁ
జేయు నందాఁక నిందె వసింతు నయ్య
శిష్య పరమాణువుగ నన్నుఁ జేసికొన్న.

చిటిపొటి మాటలతో ము
చ్చట చెప్పుటతోఁ జదువులు చదివించెఁ గురు
విటతట యొజ్జలఁ గొలిచితి
నేటునలె మిము నుజ్జగింతు నేనని చెప్పన్.

సూతముని కంఠీరవుండు సముత్కంఠతెల్పుకంఠస్వరంబుతో—

పాత్రమెఱింగి దానము ధృవంబుగఁజేయుట పాడియంచు స
చ్ఛాత్రునికోసరంబు నలుచక్కలు చూచితి రేపు మాపులున్
జిత్రముగాఁగ నా తలపు సిద్ధిని బొందెను నేఁటితోడ నే
యాత్రములేక ధర్మముల సన్నిటిఁ జెప్పెద నాలకింపుమా.

శిష్యకోటి వాంఛా ఫల సిద్ధిఁ జేయు
నెల్ల నాచార్యధర్మమా నెఱుఁగనొక్కొ !
నీ యభీష్టము లెల్ల విన్పించు నెడల
నెఱుకగలవారిమాటల నెఱుఁగ జేతు.

అయిన నిప్పుడు ప్రదోషకాలంబాసన్నంబగుచున్నది. సంధ్యావందనాదులు నిర్వర్తించి, నిదురింపుము. రేపు సావధానంబుగా విషయచర్చఁ గావింపవచ్చుననిన, నమస్కారంబాచరించి సెలవంది, కాల్యకరణీయంబులఁ దీర్చికొని, ఫల భక్షణంబు సలిపి, యథోచితంబుగా వేదికామధ్యంబుననున్న దర్భసంస్తరణంబున, శయించి సుఖనిద్రపోయితి—

మధుర పేశలసౌరభ మహిత గాంగ
పుండరీకపరాగ సంపూర్ణమంద
సుప్రభాత వాయువులు వీచోపు లిడుచు
మేలుకొల్పంగ మెలమెల్ల మేలుకొంటి.

సంధ్యావందనాదులు నిర్వ_ర్తించి జగదుపకారశీలియు, నిష్ఠురతపోశాలియు నగు సూతమహాముని సందర్శించి సాష్టాంగదండప్రణామంబు లాచరించి తదనుమతిని సమీపమున గూర్చున్న నన్నుఁజూచి, విస్మారినమోమ్ముతోఁ గరుణార్ద్రింబులగు చూడ్కులు నిగుడించుచు నీసరణి వాకుర్చెఁ—

వేసవి వెట్టనున్ సరకు పెట్టక యెట్టొకొక్కొ జ్ఞానతృష్ణచే
గాసిలి కాశీదేశమని కంకక కొంకక వచ్చితీవు నా
కోసము, సంశయంబులను గొబ్బునఁదెల్పుము, తీర్చువాఁడ మా
వ్యాస గురూపదిష్టమగు భాతి నటంచు వచించె సూత్రధామున్.

నాన్నుడు సంస్కృతం బతి సనాతనద్దైవతభాషయంట, భూ
దేవతలంట తాము తమదే యఁట దాయలుగారటే పసుల్
కావున నద్విజుల్ చదువఁగా నరకంబు లభించునంట నేఁ
డీ విధి విప్రులెల్ల వచియింతురు వింతురు ధర్మపద్ధతుల్.

చదువఁగరాదో యద్విజులు సంస్కృతభాష వివేచనంబుతోఁ!
జదివినవాని నెల్లను ద్విజన్మ్మలకున్ వినిపింపరాదొ! యి
య్యది పొనరించినన్ నరక మందునఁ గూలి నశింపఁ దప్పదో!
విదితముగాఁగఁ జెప్పుఁడు వివేకులు మీరలటన్న సూతుఁడున్.

ప్ర థ మా శ్వా స ము

కార్యాకార్యవివక్షయుం దెలిసియుం గాలుష్యముం దూఁటఁగా
ధైర్యస్థైర్యము లేక ధర్మముల నుద్ఘాటింతు రే? భూసురుల్
మర్యాదన్ దిగ్రద్రావి యీసరణి రామస్వామి! చిత్రంబహో!
యీ ర్యావర్తపుణ్యభూమియ కెట్టా! యేమి కానున్న దో!!

భవితవ్యంబును గూరిచి
పోవలి పోవలి పెద్దప్రొద్దుఁ బుచ్చఁగనేలా?
ప్రవచించెద నా యెఱిఁగిన
ప్రవిమల వేదో క్త ధర్మ పద్ధతి వినుమా !

ఈ సంప్రశ్న ము సత్రయాగమున మున్నే వచ్చె నానాఁడు మా
ఱూసాడంగను లేక శౌనకుఁడు తా యోజించి యోజించి సం
ప్రాసంబుంగొని మోడ్పుకన్ను గవతో ధ్యానింప విచ్చేయుచున్
వ్యాసర్షీంద్రుఁడు ధర్మనిర్ణయము నొప్పన్ జేసె నిష్పక్షుఁడై.

వ్యాసశౌనకసంవాదరూపంబయిన యేతదుపాఖ్యానంబు సర్వప్రాణిమోదంబు, నఘాపనోదంబు, నగుటంజేసి విన్పింతు నాలింపుము. దాన నీ సంశయంబు దీరు.

వ్యా స శౌ న క సం వా ద ము.

నై మిశమందుఁ దొల్లి యతినాథులు పావన సత్రయాగమున్
నేమము తోడఁ జేయఁగ మునిప్రవసుండును నిర్జి తేంద్రియ
గ్రాముఁడు నైన శౌనకుని రమ్మని పిల్వఁగఁ జూడఁబోవుచున్
మామక పర్ణశాలకయి నన్ గొనిపోవఁగ వచ్చి యిట్లనెన్.

సూతా! సంయములెల్ల నైమిశవనస్థోణీ తలంబందు వి
ఖ్యాతోదంచిత సత్రయాగ మిపుడే కావింపనున్నారు, మ
చ్చేతఃప్రీతిగ రమ్ము పోవుదము విచ్చేయంగ నున్నారఁటే
పూతాత్ములో ఋషిపుంగవుల్ త్రిజగతీపుణ్యాత్ము లెందెందలో.

పెద్దలసేవఁజేయు తలపెప్పుడ నీ తలఁగల్గుఁ గాన నొం
దుద్దియు లేనివారు చనుచుండిరి యూడకు వారివద్దనున్
బుద్ధులు సేర్వవచ్చు మనపుట్టువు సార్థకమౌను, లెమ్ము వే
ఱెద్దియుఁబల్కకించు వచియింపఁగ వల్లె యటంచు సేనునున్.

పుణ్యుఁడు శౌనకుండు పరిపూత చరిత్రుఁడు వెంటరాఁగఁ గా
రుణ్యముతోడ బాటల నెఱుంగుటఁ జొచ్చితి నీటకంట లా
వణ్యము, సౌరభప్రసవపణ్య మగణ్యము నైమిశాఖ్య కా
రణ్యవరేణ్యమున్ మునిశరణ్యము కోర్కెలు సందడింపఁగన్.

పొడుపుగుబ్బలిమీఁదఁ బొడతేర జాబిల్లి
పండువెన్నెల కాయుచుండె నపుడు
పండువెన్నెలఁజూచి పగలంచు భ్రమియించి
పరభృతానీకంబు పాడ సాఁగె
పరభృతగానంబు పమ్మంగఁ బలవించి
బ్రహ్మచారి యులికి పడుచునుండె
బ్రహ్మచారిని జూచి బైరాగులెందలో
ముసి ముసి నవ్వులో మున్గియుండ

మమ్మొఁ జూచి చూడకముండె మానివరులు
చేరి కుశల సంప్రశ్నముల్ సేసి పిసప
స్థిలంబుసఁగోరి కూర్చుండఁబెట్టి
యుబుసుపోకకు మాటాడు చుండిరంత.

అడవి ప్రూలగబ్బు సపహారించి భరించి
కుంటిసడకతోడఁ గొంకె గాలి
యెుడలికెక్కి ప్రాకి పొడుగు గడ్డము లూఁచు
చుండ నిట్లుపలెక్క నొక్క తపసి.

కథకుఁ డొక్కఁడు బేసు సత్కథలఁ జెప్ప
వలయుఁ గావున నిపుఁడొక్క ప్రథిత యశుని
నిర్ధరించి పౌరాణిక నిఖిలగాథ
లాలకింప స్వశ్రేయసమగు నఁటన్న.

శౌనక యతి మూర్ధన్యుఁడు
మానిత మహనీయ సూక్ష్మ మాధుర్యముతోఁ
దా నీగతి వచియించెను
మానివరేణ్యులకు ధర్మమార్గముఁ దెలుపన్.

సూతుఁడు జ్ఞానయోగపరిశోధిత దివ్యమనోంబుజాత వి
ఖ్యాతుఁడు ధర్మశాస్త్రుతఁ గర్భరహస్య విశిష్ట తత్వ ని
ష్ణాతుఁడుగల్గనొండొకనిసాయము సేయముగాకయున్నె? యో
పూతచరిత్రులార ! మన పుణ్యముచే నతఁడుం జిచ్చటన్.

చదివినవాఁడు శాస్త్రములు సర్వము, బెద్దలయందు భక్తిచే
మెదలినవాఁడు నెల్లపు డనేయగుణాఢ్యుఁడు శీలవృత్తముల్
పొదలినవాఁడు ప్రల్లదనమున్ మెఱమెచ్చులు లేనివాఁడు, మె
చ్చొదవినవాఁడితండొకరుఁ డొప్పును సత్కథకుండు నౌటకున్.

అను నీ శౌనకవాక్యము లాలించి నైసర్గికనిష్కపట వాక్చారుష్యంబున దుర్వాసుండుపాలంభనంబుగా నిట్లనియె—

సభికులా! వేదవేత్తలు ద్విజన్మ్యులు, భాషయె! సంస్కృతం బనే కభవహారాఢ్యనైమిశము కాఁగలక్షేత్రము, కాలమన్ననో శుభతరసత్రయాగ మెఱు సూతుఁడు నిర్మలధర్మవైదుషీ విభవముగల్గియున్నను, వివేకము కల్గిన నట్టివాఁడయ్యెడున్?

ద్విజులసేవించి కఱుదలు తెలియవచ్చు
ద్విజులఁ బూజించి స్వర్గమే తేరవచ్చుఁ
గాని యద్విజుల్ ద్విజులకెం దేని ధర్మ
మర్మము లుపదేశింప సంభావ్య మగునె?

సృష్టిలోఁ దొలుదొల్త నేభాష భగవతి
వాణికి జిలిబిలి పల్కులయ్యె
ఆబాలగోపాల మమరులేభాషలో
దేవాదిదేవు స్తుతించుచుంద్రు

ప్ర థ మా శ్వా స ము.

మనముందు నేగిన ముని ముముక్షువు లెందు
"నేతి నేతి" యని యూహించినారు
వేదవేదాంగము లాదినారాయణుం
డే భాషలోఁ జెప్పి ఋషుల కిచ్చె

ఇట్టి సంప్రాజ్యభాషయం దెట్లు సాహ
సింపఁగలఁడు ? సూతుఁ డుపన్యసింపఁ దనకు
లేశమగు నధికారంబు లేనటంచు
నెఱిఁగియుండియు శౌనకా ! యెఱుఁగఁబల్కఁ.

ఈ సూక్ష్మసమాకర్ణనంబునఁ గొందఱు వాచంయములు
విషాదచిత్తులై దిక్కులుచూడఁ దొడంగిరి. మఱికొందఱు
పుల్లవడినమోమములతో నానంకఁ జూడ్కులు ప్రసరింపఁజేసిరి.
ఇంకఁ గొందఱు విహ్వలస్వాంతులై, యేమిచెప్పుటకుఁ దోఁచక
యెవ్వరేమిచెప్పుదురో యని వేచియుండిరి. అంత శౌనకుండు
పిడుగడచినట్లై, కొంతవఱకుఁ దెప్పిరిలి సదస్యుల యూహబిం
ముల దృష్టి నిబద్ధముంజేసి రాల్పఁగ నీరెలుంగుతోఁ—

"వేదవ్యాసఋషీంద్రుఁ డెన్నఁడు చతుర్వేదోక్త ధర్మంబులున్
వేదాంగంబులు సంస్కృతంబున సదా విన్పించె సూతర్షికిన్
నాదంబేటికి ? నాఁడె యద్విజులు నేర్వన్ నేర్పఁ గీర్వాణ భా
షాదోషజ్ఞతఁ బొంద నన్యులయి రీ సందేహ మింకేటికిన్ ?

కావున సందియంపడెడి కారణమేదియు గల్గకైన మీ
భావము నమ్మకున్న యెడ వ్యాసుఁడు వేదవిభాగకర్తయే
యీవల కేగుదెంచి మన యెల్లర ముం దిదమిత్థమంచు సౌ
ఖ్యావహమంచు ధర్మగతి యంచు వచించుఁ దలంగనేటికిన్?

బాదరాయణుఁ డొక్కఁడే వేదవేత్త
యగ్గు ఁడతఁ డొక్కఁడే సంశయంబుఁ దీర్చు ఁ
బకులు రవ్వంత చాల రీపని కటంచు
సరవిఁ గన్గవ యరమోడ్చి సంస్మరింప.

శీతవాతాతప జాత బాధలు లేని
మెఱుఁగు టొడలు మిఱు మిట్లు గొల్పు
మెలచుట్టి రాఁజుట్టి మెలివెట్టి దోఁచిన
డంబైన కృష్ణాజినంబు మెఱయ
భాగీరథీ దివ్య వారి ప్రపూర్ణ క
మండు లెడమప్రక్క మక్కళింప
యోగదీక్షావేళ నుపయోగపడెడి త్రి
దండంబు కుడిచేతఁ ద్రస్తరింప

పర్వతేంద్రుని దెసనుండి వచ్చు ధాటి
జడలు గట్టిన వెండ్రుకల్ కడలఁ బాఱ
వ్యాసభగవానుఁ డింతలో వాయుగతిని
నుట్టిపడ్డట్టులయ్యె మా కట్టిదుటను.

ఎక్కడ హిమవత్పర్వత
మెక్కడ నై మిశము గడియ యేగక మున్నే
చెక్కుచెమర్పదహో ! యా
చక్కిని నే తెంచె సిద్ధ సంకల్పుడగుచున్.

బ్రహ్మతేజంబు వదనబింబంబు నందు
నృత్యమాడుచు జగము మోహింపఁ జేసు
సంయములు లేచి కడు సంతసంబుతోఁ "న
మోనమ" యటంచుఁ బల్కఁగ మోడ్పు కేల

మమ్ముల నట్టిచూచి యభిమానము రాగము త్రొళ్ళుచుండఁగా
ముమ్మరమైన వత్సలత మోమెసలారఁగఁ గూరుచుండుఁడీ
యుమ్మలికమ్ముఁ బొందకుఁడి యోరిమి వెట్టఁడసియంచుమాదు చే
మమ్ము నెఱింగి సంతసిలి మన్ననతో నిటుపల్కఁ బిమ్మటన్.

శౌనకా ! నీవు మమ్మొద సంస్మరించి
నంతనే బుద్ధిగోచర మయ్యె మాకు
సర్వవృత్తంబు; నీదు సంశయముఁ దీర్ప
బుజు పథమ్మని దుర్వాసుఁ డెలమిఁ జెందు.

ఆలింపుము నా సూక్తులు
దూలింపుము తప్పకుండ దుష్కృత్యములన్
వాలింపుము ధర్మంబుల
నాలించియొసుంగు శౌనకా ! కృపతోడన్.

దుర్వాసోమని? వినవో
గర్వారంభంబుషించి కడు శ్రద్ధనెయిన్
పూర్వాపర విషయంబుల
సర్వము చర్చించి ధర్మ సంగతి వినుతున్.

పతితపావన భాష గీర్వాణభాష
యంచు నెంచుచుంటిమికాదె? యందుచేతఁ
బతితులకుఁ గల్గు నక్కటి పాటఁజూడ
నన్యులకుఁ గల్గునొక్కొక్క రవ్వంతయైన?

పామరులై ద్విజేతరులు వర్తిలుచుండిరి గాన సంస్కృతం
బేమి జిహ్మృష్టులైనఁ బఠియింపఁగరాదని వక్కణించుచోఁ
బామకులం బరింపఁగల పాటవమబ్బని భాషయేల? త
న్నామ విచారమేల? యవధానముతోఁ దలపోసి చూడుమా!

కరము పవిత్రవంతమగు గాంగజలంబుల ముట్టినంతనే
పరమదురాత్మఘోరతర పాపముకూడ నశించు నాగతిన్
సరబడితో ద్విజేతరులు సంస్కృతభాషను నభ్యసించినన్
దరణవిధానముంగలుగు ధర్మసమాదరణైక పద్ధతిన్.

ప్రాణి యొక్కఁడు సంసార బంధముక్తిఁ
గాంచునెడల భాషా పరిజ్ఞానమునను
దెలిసియుండియు నయ్యది తెలుపకున్న
మనుజుఁడెందు నిషిద్ధ వర్తనుఁడు కాఁడె?

మఱియు జాతిద్విజుం డుద్విజుని ముఖంబున ధర్మంబు లెఱుంగుటశిష్టాచారవిరుద్ధమందురో! ధర్మప్రతిబద్ధమందురో!! వేదప్రతిషిద్ధమందురో!!! గ్రహింప నయితికానిదయ్యె. అయిన ను శిష్టాచారంబుఁ దెల్పెద నాకర్ణింపుము—

మగనాలోర్తు కృపాకటాక్షమున సంభావించి తత్త్వార్థ మంపఁగ విప్రోత్తముఁడయ్యెఁ గౌశికుఁడు ధర్మవ్యాధునింజేరి బోయగదా యంచుఁ దలంప కా మహితు వేదార్థావబోధంబునన్ విగతాఘుండగుఁ బెల్ల మీ రెఱుఁగరే వేదాంతపారంగతుల్.

తదుపాఖ్యానంబు నామూలంబుగా ఘర్ణించెద నాలింపుఁడు—

కౌశికనామ భూసురుఁ డొకం డతి ఘోర తపో విశేషసం
వేశుఁడు యోగనిష్ఠ వట వృక్షము క్రిందఁ దపించుచుండ శా
ఖాశిఖరంబునంగల బకంబు శిరంబున విష్ఠవైప నా
క్రోశముతోఁ గనుంగొనినఁ గొక్కెర యుక్కటి నేలపైఁబడెఁ.

పడిన ముదికొంగఁ గని జాలిపడి యతండు
లిప్సదిగనాడి దిగ్గున లేచి చనియె
నుంఛవృత్తిని జీవించుచుండు వాఁడు
నాఁటుపల్లెకు భిక్షాటనమ్ముకొఱకు.

అరిగి యిటులొక్కయీవాలివు టాలి యింటి
ముంగిటను నిల్చి యూరకే కొంగ ద్రుంగ
ననుచు నుగ్గడుకుడిచి యురి యాడియాడి
కొనకు "భవతి భిక్షాం దేహి" యనుచుఁ బిలిచె.

పిలిచిన పిల్పు తక్షణమ వీనులలోఁ బడినంతమాత్రనే
మెలత పతివ్రతామణి యమేయచరిత్ర పవిత్రశీల ని
ర్మల సుగుణాభిరామ గరిమంబగు భక్తిని భిక్షగొంచు రాఁ
దలపఁగ నింటికిప్పుడు పథశ్రమతో దయితుండు వచ్చినన్.

చెమటబట్టఁబట్టి చిదచిదలాడంగ
నడచివచ్చినారె నాథ యిపుడు ?
శ్రమము పోన నట్టె జలకంబులాడఁగా
రండి రండి యంచు రమణి యపుడు

చల్లనినీరు తోడి పది స్నానముఁజేసియు నేదదేరఁగాఁ
దెల్లమషుంగు దువ్వలువఁ దెచ్చి ధరింపఁగ నిచ్చి భోజనం
బల్లనపెట్టి ముచ్చటలనాడి పరుండఁగఁబెట్టి నిద్రఁబోఁ
జల్లఁగలేచి భిక్షఁగొని సాధ్వీవతంసము వచ్చె సంతటన్.

మొలకనవ్వులతో వచ్చు ముగువఁగాంచి
యడగియుండని కినుకచే నాడుఁ గలిచి
కన్నుగవ కొనల్ గెంపారఁ గౌశికుండు
కర్కశస్వరమునఁ బలెఁ గంత మెత్తి.

ఇంటి ముంగిట బ్రాహ్మణు నిట్టె నిలువఁ
బెట్టి పనిపాటలను దలపెట్టి యిట్టి
యాగడంబేల చేసితివమ్మ నీవు !
కొఱవిచేతను తల గోఁకికొనినమాడ్కి.

అలిగినేని విప్రుఁ డంబుధి జలమెల్ల
బుడిసిలింపఁగలఁడు గడియలోన
వానిఁ జెనకి యెవఁడు బ్రదికిపోయినవాఁడు
సమయకుండ మూఁడు జగములందు.

అనిన నమ్మహాపతివ్రత మందహాసంబు మోమున
కొక వింతశృంగారంబుఁ దెచ్చుచుండ నాబాపని కాకమాట
లకుఁ జీకాకువడక—

కొక్కెర రెట్టనై చెనని కోపదురత్యయ దుష్టబుద్ధిచే
బొక్కిపడంగఁ జేసితివి పోరచిగాదె భవత్తపంబు? నీ
కెక్కడి బ్రాహ్మణత్వము? మఱెక్కడిసద్గతి? యోర్పులేనివాఁ
డకట! బ్రాహ్మణుండగునె? యార్యులు విన్న హసింపకుందురే?

శమదమంబులులేక విజ్ఞాన ధనము
లేక సమదర్శకత్వంబు లేక యూర
కిట్టి బ్రాహ్మణుఁడంచు గీర్తింపఁబడినంత
మాత్ర వచ్చునే బ్రాహ్మంబు? చిత్రమిదియు!

విప్రుఁ డల్గిన లోకముల్ భీతిపడుట
నేను జకిం- గ్రహించిఁ గాని నీదు
కోప వ్రాగ్నికీలలు కొంగఁ జెఱచుఁ
జెఱపలేవు పాతివ్రత్య శీలవతుల—

అనుచు సాకూత సస్మితాసనముతోడ
మర్మభేదకముగ నామె మాటలాడ
ధారణీసురుడుఱూతఁ దటమటించి
యావఁ బ్రాపినట్లగుచు నిట్లాడెఁ దుదకు:

తల్లి యెఱుంగకాడితిని, ధన్యవు, సైపుము నాదు తప్పు, నీ
యుల్లమునందుఁ బాల దయయుంచుము, దుర్ల భయోగదృష్టిచే
నెల్ల గ్రహించి మించితివి, యేగతి నీకిది లభ్యమయ్యె! నీ
వల్ల నెఱుంగఁగోరెదను వాకొనుమమ్మ యటంచు వేడినన్.

పతియే దైవమటంచునమ్మి కొలువన్ బ్రాప్తించె నీయోగమీ
వతికోపంబునఁ గొంగఁజంపి యిటు భిక్షార్థంబుమై రాఁగ మ
త్పతి యే తేరఁగఁ బూజలన్ సలిపి నీ భైక్ష్యంబుఁ గైకొంచు వ
చ్చితి కోషించితి నందుచేత నిదియా చెప్పంగదే ధర్మమున్?

ఎట్టి తపమొనరించిన నేమిఫలము?
బ్రాహ్మణత్వము నీకుఁ జేపడఁగలేదు
వినుమిచటను ధర్మవ్యాధుఁ డనెడి బోయ
కలఁడు వానిచే ధర్మముల్ దెలిసికొనుము.

అనిసఁ గౌశికుండు కటకటంబడి నన్ను, బ్రాహ్మణోత్త
ముని, బోయకుశిష్యునిగాఁ బంపెద వెత్తల్లి యనాసతీరత్నము-

పుట్టువుచేతఁబోయయతిపూజ్యుఁడు బ్రాహ్మణుఁడయ్యె గర్మమున్
బట్టి వివేకి యంత నెఱవాది యొకండిలఁ గల్గఁబోవఁడీ
పట్టుల నీవు నిక్కముగ బాపఁడవౌటకుఁ గోరుదేని నీ
కట్టిడి యేలచేసెదవు? గ్రక్కునఁ బోఁగదె వానియొద్దకున్.

కౌశికమౌనిచంద్ర! యపకర్మ ఘటిల్లదు నీకు మామకా
దేశము విన్న; నాతఁ డుపదేశ మొనర్చుచు ధర్మముల్ పవి
త్రాశయుఁడౌటచేత నెనుకాడఁడు నమ్ముము, పక్షపాత మే
కోశమునందు లే దతని కోసము పోయిన గౌరవంబగున్.

అన విని కౌశికుండు మఱుమాటాడ వెఱచి యాపతివ్రతా రత్నంబుచే నామంత్రణంబు వడసి ధర్మవ్యాధుని గృహంబునకుఁ బోవ—

చీకులు వ్రేలఁగట్టుటను జీగిలిమాగిలియైన యంగడిన్
లోకులు మాంసమున్ విలువ లోపలికిం జనుదెంచి మూఁగఁ జీ
కాకును బొందకుండ నెసకమ్మున నంజుడు నమ్ముచున్న లో
కైకగుణోత్తరుం బ్రథితుఁగన్గొని కౌశికుఁ డబ్బురంబుతో.

హింసాబహుఘోరంబగు
మాంసంబును నమ్ము వృత్తి మానని వీనిన్
సంసేవించిన నేగతి
సంసారవిముక్తిఁ బొంద సాధ్యంబగునో!

అని సంశయాగ్రస్తంబగు మనంబుతోఁ గొంతవడి విత
ర్కించి యమ్మహాపతివ్రత వాక్యంబులు తిరస్కరింపనోడి ధర్మ
శీలుండగు ధర్మవ్యాధునిం జేరి వినయంబున—

నళినదళాక్షి వంపఁగ సనాతన ధర్మజిఘృక్షచే మిమున్
గలిసికొనంగ వచ్చితిని గాన్పున మీరు విశిష్టధర్మని
ష్ఠులు ననుఁబాఁఅజూచి పరిశుద్ధమనస్కత ధర్మసూక్ష్మముల్
దెలిపిన పెంట నే నెఱిఁగి దివ్యపదంబును బొందవచ్చితిన్.

అని యిట్లు విన్ననింప ధర్మవ్యాధుండు నెలవులనుండి
తొంగిచూచు మందహాసంబుతో నిట్లనియె—

పరిభవబుద్ధి నీవు బహు పాత్రజమందున నున్న కొక్కెరన్
మరణముపాలుసేయుటయు, మానినితో వివదించి కోపినై
పరుసని మాటలాడుటయుఁ బొసలు వాపుకొనంగ వచ్చు పే
నెఱిఁగినవాఁడఁగాన వచియింపఁగ నద్దిక నీయుదంతమున్.

ధర్మవ్యాధుని దివ్యజ్ఞానమునకు విస్మయంపడి కౌశికుం
డేవ పడక మనఃపూర్వకముగా నేనించి, యీ మహనీయునిచే
బోధితుండయి ధర్మంబులనెల్ల నెఱింగి, కృతకృత్యుండయి
కాలానుసరణంబుగఁ గాలగోచరుండై ముక్తిపదంబునొందెను.

బోయయు జామయు గురులె
సాయురె! యొకవిప్రు ధర్మ మార్గానుగతున్
జేయుట యెఱిఁగియు మీరిటు
పాయని సందేహమేల పడఁగా నలసెన్.

జ్ఞానులమంచు లోఁదలఁచి గర్వపడంగను మేలుగల్గ ద
జ్ఞానులఁ జూచి యేవపడఁ గార్యము కల్గను జ్ఞానులెప్పు డ
జ్ఞానుల చెంతఁ జేరి యిదికా దిదియాయని నచ్చఁజెప్పి సు
జ్ఞానులఁ జేయు టే విధియకార్యమయాను మఱొండుచేసినన్.

గావున నజ్ఞులం బిలిచి కమ్మని నీతులు చెప్పమాని పై
గా వివరంబుగల్గిన యొకండెవఁడేనియుఁ బజ్జఁజేరనే
ర్తోనకో సాఁకుఁజెప్పి పెడత్రోవలఁబెట్టి కలంచు టెల్ల దు
ర్భావము, సెప్పనేల? యిది రాక్షస లక్షణమాను శ్రేసకా!

ఇది భావించియె సూతునిం జిఱుతనాఁడే చేరఁగాఁదీసి యా
చదువుల్ చెప్పుచు ధర్మముల్ స్మృతిరహస్యంబుల్ శ్రుతిజ్ఞానమున్
విదితాచార విశేషముం దెలిపి ధీ విస్తారునిం జేసి యొ
ప్పిదముం జూపితి మెల్ల వారలకు సంప్రీతాంత రంగంబుతోఁ.

అతని యన్యాజ భక్తిచే నలరినాము
అతని శుశ్రూషచే మోద మందినాము
అగు ఁ డాతఁడు మా సత్రియాగమందుఁ
గశకుఁ డౌటకు సభ్యాట కల్గరాదు.

గీర్వాణభాషయం దం
తర్వాణులు మెచ్చుకొనెడి నైపుణ్యముతోఁ
సర్వము నాచేఁ దెలిసియు
గర్వింపఁడు చిత్తశుద్ధిఁ కలవాఁ డగుటకా.

ధర్మబద్ధముకాని చందమును జెప్ప
వేదసారంబుఁ దరచి చెప్పితిని దీని,
మల్లగుల్లము మానుమో మానిచంద!
పిదపకాలంబు వచ్చుచున్నది మఱింత.

సంతోషంబగు నిచ్చటన్ నిలువ మీఁజన్నంబుకై కాని మా
కెంతే నీయెడ నిల్వరా దుదయ మందే సేతు బంధంబునన్
నంతల్ దీరఁగఁగల్గుఁకఁగావలయుఁ గానన్ బోదుమచ్చోట కం
చంత్థానముఁ బొందె వ్యాసబుషిరా ట్చాశ్చర్యధుర్యంబుగన్.

మర్వాసుం డలునిర్వాదనన్నఁగనిసంతోషంబుతోఁ వ్యాసుఁడున్
సర్వాంగీణముగాఁగఁజెప్పి మము నిస్సందేహులం జేసె నిం
కర్వాచీనులు మోదమంద భవదీయాలాప మాలించుచున్
బూర్వాచారవిదగ్ధులం దెలుపు సంపూర్ణ ప్రబోధంబునన్.

ధరాధర్మములు నే
నిర్మలమతిఁ దెలిసికోనఁగ నిష్ఠురపఙ్తిన్
ధర్మం బిప్పుడు దెల్సితి
నర్మిలి యుమియింపుమయ్య! యూనరబుద్ధిన్.

కథకుఁడవై మాకు మనో
రథములు వెసఁదీరు విధము పరిఢితమనీషన్
వ్యధ లుడుగు విధముగా మధు
మధనుని కథఁ జెప్పుమనుచు మఱిమఱిపల్కెన్.

అంత సత్రియాగమునందు సఖిలమౌని
వరులమోత్రిలను గీర్వాణ భాషయందుఁ
బొగడి నాఁడను భగవంతు నిగమవేద్య
ఘనుని యఘమవ్రణములైన కథల నెల్ల.

ఎవని ముఖాబ్జనిర్గళితమేని సుభాషిత మైన యట్టిచోఁ
బ్రవిమలభక్తిఁ గైకొనుట పాడి యెఱుఁగును, ఘోరపంక సం
భవమగు పద్మ మాఁదలను బండితకోటి ధరింపుచుండదే?
తవులదు ధర్మపీడ యవధానముతోఁ నిటు లాచరించిన.

ఇంతియె కాక మఱొండు సంగతిఁ జెప్పెద, సావధా
నంబుతోఁ వినుము—

తెలియఁడె నీకు మీఁ తెలుఁగు దేశమునన్ బ్రభవించి భక్తి సం
కలిత మహానుభావుఁడయి కాలిన గోపన విప్రజాతుఁడై
వెలసినమాట ! యాతఁడు పవిత్రుఁడు మ్లేచ్ఛుఁడు నౌ కబీరుచేఁ
దెలియఁడె భక్తియోగము సుధీజన సన్నుత మోక్షపద్ధతిన్.

మ్లేచ్ఛసేవ సధర్మంబు లేనియెడల
సద్విజముఖంబునను ధర్మ మూలకింప
దోష మెట్లగు? నివి ధర్మ దూరులాడు
నట్టి వేద నిషిద్ధ వాక్యములు గావె?

కన్నదానిని గురులచే విన్నదాని
నేను వచియించితిని గాదె యిపుడు నీకు
వ్యాస శౌనక సంవాద మైన కథను
ఏరికే సంశయంబులు? తెల్పువమ్మ.

అనఁటి పండు విప్పి యఱచేత నిడినట్లు
తెల్పినపుడు నాకుఁ దెలియకున్నె?
ధర్మశాస్త్రములును, దదీహాస్యములును
వేయుమాట లేల? వినుతశీల.

పలుమఱు విప్పిచెప్పెతిరి వ్యాసుఁడు చెప్పిన పూర్వకాలముం
గలిగిన కొన్నిధర్మములు గౌరవ బుద్ధిని వింగాని యీ
కలియుగమందు మే మిపుడు కల్గిన హేతువుఁ బట్టి మీరలుఁ
గలియుగ ధర్మముల్ నుడువఁ గాదగు సారెకు దేశికేశ్వరా.

నావిని సూతుఁ డిట్లనె, సనాతన ధర్మము లార్యధర్మముల్
గావున నెట్లు మార్వఁడును? కాలము కల్పము లేని మార్పుగా
లేవు సనాతనంబయి చలింపక సుస్థిరమాటచేతనే
యీ వసుధాస్థలిఁ వినుతి కెక్కెను నైదిక ధర్మమెంతయుఁ.

అరసిచూడఁ గృతయుగంబ యైనఁ దేత
యైన నేమి? ద్వాపరయుగ మైన నేమి?
కలియయిన నేమి? ధర్మమొక్కటియు చుమ్ము
తారు మారగుచుండిన ధర్మమౌనె?

కర్మభ్రిష్టునకైనన్
గర్మఫలనకునైన ధర్మగతి యొక్కటియే
ధర్మము మారదు, కాలము
ధర్మమ్మును మార్చుననుట ధౌర్త్యము చుమ్మా.

చత్రివిచత్రముగాగఁ గృ
త త్రేతా ద్వాపర యుగ ధర్మంబులు దా
మై తుర్గ్లుచు వచ్చుననుట
విత్రిపులనునట్టి సూ త్రమ్ము విధమిది కుట్టా !

ధర్మ మెప్పుడు నాల్గు పాదముల నడచు
నది కృతయుగంబు, త్రేత మూఁడైన, ద్వాప
రంబు రెండు, కలియొక చరణమ, యైన
ధర్మవిచ్యుతిని యుగ భేదమగునన్న.
తెలిసీ తెలియక పలికెదఁ
దెలిపితిరే సంస్కృతంబు తీరొకకొంతన్
దెలుఁగు విషయమ్ము నాకుం
దెలుపంగావలయుఁ దేట తెల్లముగాఁగనే.

అస్యభాషను గడివొంగ యై పఠించి
యఁడుఁ బేరుపర్తిస్థలఁ బొంది పిదప
క్షమయును సౌదార్యమునులేక శంకలేక
''అప్పకవి''వఁకఁ దెలుఁగు కావ్యముల నిట్లు.

"ఉపమగల్గిన శయ్యల నొప్పియున్న
సంశ్లిభవుని కావ్యంబు గ్రాహ్యంబుకాదు"
పొమ్మనియె నార! యేమి చెప్పనురు మీర
లప్పకవి వాక్యములఁ గూర్చి యతఁడఁ గూర్చి.
అంతట నిర్భరకరుణాగర్భంబులగు సూక్తుల—
మాఁని వచించెను నెఱేఁగిన
దానిన్ వచియింపకున్న ధర్మధ్వంసం
బౌను గుమారా! నేఁడీ
మానవలోకంబు దురభిమతహితమగుటన్.
అప్పకవి పల్కులకు నేల యాగ్రహంబు?
పదులఁ దెగడువాఁ డెప్పుడు పలువ యుగును
నేది యెట్లున్న ధర్మంబు నెఱుఁగఁగోరి.
యుద్గీతివిగానఁ జెప్పెద నాలకింపు.

చదువులు చదివినవాఁడఁ కొ
చదువ్రటఁ గాకాక శాస్త్ర సంశోధనమున్
బదిలముగఁ జేసెనఁ కొ యా
చదువుల ఫలితంబె యింత చక్కఁగ నుండెన్.
చదువులు గాల్పనే జగతి సత్యము శౌచము వృత్తశీలముల్
గుదురకయున్న వో మనుజ కోటికి? కూటికి నెన్నఁజేనియున్
జదివినవారు తొల్లి మన నాడులఁగల్గిరె? పొట్టకూటికై
చదివినయట్టి యప్పకవి సత్తము చిత్తమునఁ కెట్టులుండెడిన్?

ఎఱుఁగవే పరశ్నేీయాసహిష్ణు భావ
బంధురత నిట్టి గోముఖ వ్యాఘ్రు వితతి
పుట్టుచుండు నప్పుడపుడు భూమిమీఁద
నీతిపేరిటఁ బ్రజకు దుర్నీతిఁ గఱపఁ?

పరుల ప్రతిభఁ జూచి ప్రమఁజూచి ప్రథఁజూచి
కావ్యపటిమఁ జూచి కన్నుఁగుట్టి
యంఘ్రిభవుని కాన్య మగాహ్యా మని గొణ్గి
నప్పకవివరుండు తప్పమాట.

గొణిగెనుగాని దొంగయయి గొణ్గిన వెంటనె రామరాజభూ
షణకవిసార్వభౌముని లసత్కృతినుండి గ్రహించె పద్యమున్
గణగణ మ్రోగు గంటమును గైకొనివాయుటొ కెత్తు, పిమ్మటన్
మిణుకక దాని నిల్పుకొని నెగ్గుటొ కెత్తిగదా కుమారకా!

ఇంతియేకాని నిజముగాఁ గృతులయందుఁ
గుటిలబుద్ధి పీడితుఁడౌచుఁ గులముఁ బట్టి
గ్రాహ్య మగ్రాహ్య మనుచు నిర్ణయముఁజేయు
వానికెట్టి ప్రాయశ్చిత్తమైన లేదు.

పరిశీలించినఁ గావ్యరాజికి గుణప్రాశస్త్యముం బట్టియే
గురుభావంబు పొసంగు, నేల కులమున్ గోత్రంబులెక్కింపఁ? బు
క్కరుఁడైనన్ గని భారతంబుబలె నొక్కండైనఁ దిక్కన్న యు
త్తరరామాయణముంబఠించునొకో! యీతార్కాణముంజాలదే?

అతిసుకుమార సౌరభ సమన్విత పేశల పుష్పమంజరీ
వితతినిగాంచి వెగ్గలపు వేడుకఁ బొందక తోటమాలి పం
డితవరుఁడైన బ్రాహ్మణుఁడు నిక్కముకాదని బైసిలిమాలి దు
ష్కృతమతిఁ ద్రోసిపుత్తునని తీత్తలువచ్చెడు మూరుఁడుండునే?

అనిన యనంతరంబు జ్ఞానతృష్ణావీక్ష్యమానమానసుం
డనై వక్ష్యమాణంబుగా సూతమునీంద్రుని బ్రశ్నించితిని—

తెనుఁగును మ్లేచ్ఛభాషయని తిట్టి, శపించి,లిఖించి గ్రంథముల్
వినుకలిలేక యాంధ్రులను మ్లేచ్ఛులటంచును దూరనాడుచున్
గనుకనివాదులాడెడి జనంబుల కెట్టిగతుల్ లభించునో!
మునివర చెప్పుఁడయ్యనయమున్ మనుమార్గముదప్పకుండఁగన్

కన్న తెల్గుభాస గాసటబీసట
మాకు సంస్కృతంబె మాతృభాష
యని మృషోక్తులాడు నవనీసురులు తెల్గు
భాసఁ దెలిసి చదువఁ బాడియగునె?

చదివిన దోషంబగునే?
చదువంగారాని చదువు సాహసవృత్తిన్
జదివిన వారికి నిష్కృతి
పొదలునె యేమైనఁ జెప్పు పుణ్యచరిత్రా?

అన విని సూతమౌని కృణ మర్థనివీలిత నేత్రపద్మ మై
యని యెనునన్ను జూచియనయంబు తెనుంగున మాటలాడుచున్
దెనుఁగు బలింపుచున్ దెనుఁగు దేశమునం బ్రభవించి యెవ్వఁడో
తెనుఁగు దెనుంగువారలను దిట్టునొ నిష్కృతి లేదు వానికిన్.
మఱియు—

అరయఁ ద్రికాలవేదులయి నట్టి మునీశ్వరామణుల్ ధరా
మరులు పరింపఁగూడదు సుమా! తెలుఁగంచును దొల్లిచెప్పినో
యిరి యిదియాలకింప డెవఁడేని పరించినవాఁడు ఘోరమా
నిరయమునందు యాతనల నింపిరివందురు వేయివర్షముల్.

నిరయ మనుభవించి మరలి యామిూఁదను
హీనజన్మమెత్తి యెడలి యెడలి
మనుజుఁడగుచుఁ దుదకు మహిమిూఁదఁ బుట్టును
వేదవాక్యమిదియు వినుము కుట్టి!

దీనికి దారార్థంబుగాఁ జిన్న యుపాఖ్యానంబుఁ
జెప్పెద నాకర్ణింపుము—

కబీరుదాసుని పూర్వజన్మవృత్తాంతము.

సప్తఋష్యాశ్రమ స్థలి నంటి యే నది
పాఱుచుండెడు నేడు పాయలగుచు
దక్షిణాపథమెల్లఁ దరియింప నేనదిఁ
గొనితెచ్చె గౌతమ మునివిభుండు

సాదారుకైతుల కేదారభూములు
ఫలియించు నేనదీ వారిచేత
గంగానదీకల్ప గళితాఘయూ దేన
వేంగిదేశంబెల్ల వృద్ధిగాంచె

అట్టి గోదావరీ నదీ ప్రాంతభూమి
నలరుచుండు ద్రాక్షారామ మందు వెలసెఁ
దెలుఁగువారింటి వేలుపీ దేవుఁడనఁగ
భీమనాథుండు నైరి దృగ్భీముఁడగుచు.

ఆపురి దేవశర్మయను నట్టి మహాత్ముఁడు భూసురుండు వి
ద్యాపరిపూర్ణుఁడొక్కరుఁ డుదారుఁడు వాసముఁజేయువానికిన్
బాపలులేని పెద్ద వలవంత గుదింప యథోచితంబుగా
బాపలు మోదమొంద భయభక్తినొనర్చెయనేక యజ్ఞముల్.

బుమతఁ డొకఁడైన లేకున్నఁ బుట్టు గతులు
వాయు నా పితరులకు నివాప జలము
చుళుక మేనియు నిచ్చెడి చొప్పు లేదు
పుణ్యమిటు పొకాలెనని లోఁ బొగులుచుండ.

ఓ మెడు నోముపంటయన నొక్క కుమారుఁడు దేవశర్మకున్
మోమునఁ దెల్వివార గృహమున్ వికసింపఁగ సంభవించెఁ ద
ద్గ్రామనివాసులెల్ల నుడికారముతో మన దేవశర్మకున్
బూమెలపుట్ట పుట్టెనని పొంగి చెలంగి మెలంగుచుండఁగన్.

శాస్త్రులన్నెల్ల రాఁబిలిచి శ్రద్ధను జాత సుకర్మముల్ యథా
శాస్త్రముగాఁగఁజేసి విలసన్నవ సౌరభ చందనాగరుల్
వస్త్రములిచ్చిపంపి బుధవర్యుఁడు పెద్దలయాజ్ఞ చొప్పునన్
శాస్త్రి యటంచుఁ బేరిడెఁ ప్రశస్తకలాకుశలత్వ బుద్ధిచే.

జనకుఁడ దె చేతిమీఁదుగా సాఁకుచున్నఁ
బూటకొకరీతి నిగ్గులపుట్ట యగుచుఁ
గూర్చుతల్లికి గారాల కూఁచి యగుచుఁ
బుటమరించెను మనశాస్త్రి పోసరించి.

బాల్యము చన్నయంత కులపద్ధతి శాస్త్రిని విద్యలందుఁ గౌ
శల్యమునుం గఱింప గురు సన్నిధి కంపెను దేవశర్మ చా
పల్యము లేక శాస్త్రి చదువంగఁ బ్రయత్నముఁ జేసి భావనై
ర్మల్యముతోఁ సదా గురుపరంపరఁగొల్చుచునొక్క-భాతిగన్.

అరువదినాలుగు కళలను
గురుముఖమున నేర్చి చదివి కూలంకష సు
స్థిరపాండిత్య ప్రతిభా
పరిణత చిత్తాబ్జుఁడగుచుఁ బాఱుఁడు చెలఁగెన్,

గానకోవిదుఁ డాశాస్త్రి కంఠమెత్తి
సామగానంబుఁ జేసినఁ జపలనుండి
తుంబురుఁడె తంబురటువైచి ప్రక్కొపడుచు
వీనుదోయిని నిక్కించి వినుచునుండు.

తర్కవేదాంత ధర్మశాస్త్రముల నెల్లఁ
జతురమతితోడఁ గడముట్టఁ జదివినాఁడు
సంస్కృతంబునఁ జదువని చదువె లేదు
సుంతయేనియు గర్వింపఁ డింతచదివి.
కొంతకాలంబిట్టుచన్న యనంతరంబు—

చెల్లుచెడుకాలమున కెప్పు పుట్టుచుండుఁ
గుక్కమూత్రిపిందియ లన్న ఫక్కఁ బడుచు
శాస్త్రికారాటములు హెచ్చె సర్వభాష
లందుఁ బండితుండనెడి పేరందు కొఱకు.

కేరి తనతండ్రిమాటలఁ గేలిచేసి
తెలుఁగుభాసను జదువఁగాఁ దెగువచేసి
నడుముగట్టెను దాఁ బదినాళ్లలోన
చదివి వైచెడఁ దెలుఁగంచు నెదురులేక.

అనవిని దేవశర్మయిటు లాడె విపర్యయ మేలచేసెదో?
తనయ! వివేకవంతుఁడవు ధర్మపు వీసరఁ బుచ్చఁబోకు, మే
లెనయదు తెల్గుభాస మన మెన్నొతరంబులు ముట్టలేదు ము
ట్టినయెడఁ గీడుమూఁడునని డెప్పరమౌనని చెప్పిరార్యులుఁ.

కలఁగి దనతండ్రి పల్కిన పలుకులెల్లఁ
గంటిపెప్పల తుదలనే గెంటివైచి
తన మనోనిశ్చయము మానమునను తెల్పె
దిట్టయై శాస్త్రి నిర్వాత దీపమట్లు.

కడచెనో! లేదో! వత్సర మొకండు స్వాయంకృషి చేసి దీక్షతో
ముడుఁగక తెల్లుబాసఁ గడముట్టి గ్రహించెను గుట్టుమట్టులున్
బడసె యశంబు పేర్చడిన పండితకోటియు మాఁగువారఁగా
బుడుతనుగూర్చితండ్రిమదిఁబొందుచునుండఁగ మోదఖేదముల్

ఈర్ష్యతర ప్రభావమున నెన్ని గ్రహించినవేమి? ధర్మపున్
బిడ్డ ములేకయే తలఁగఁ బెట్టినదాని ఫలంబుగా మనో
జాడ్యము మోసుపెట్ట నిఁక శాస్త్రి విపాకుల నిచ్చె బుద్ధికిన్
బాడ్యమిఁగానరాని 'నెలబాలుఁడు' గన్పడకున్నె యీవలన్?

సొబగున్ రూపముగాఁజువార మొగమున్ సొంపార వై వర్ణ్యమున్
నిబిడంబై యెసలార, సర్వసుకలా నిష్ణాతుఁడైనట్టి బా
డబుసాస్వస్థ్యం బుబలాటమై తిబిరియై డక్కా సదా తీవ్రమై
గుబులై గింగిరులై చనెన్ జివరకున్ గోరాడు పెన్నాతియై.

కోమలప్రాయంపుఁ బ్రేమంపుఁ గొడుకుకుఱ్ఱి
కుఱ్ఱి తనమండె యిటులాటకుం జలించి
క్రమ్మ కన్నీరు బొటబొట కారుచుండ
దిగులు పడుచు శుష్కించెను దేవశర్మ.

ధర్మవ్యతికరణమ్మున
నిర్మలమతియైన శాస్త్రి నెంజలిచేతన్
దుర్మరణంబందెను బ్రా
కర్మముఁ దప్పింప నెవరు కర్తలు ధరలో?

పెద్దల మాటలన్ వినిన బెద్దరికంబిదె వచ్చు బుత్రకా !
వద్దు పఠింపగా దెలుగు బాస నటంచును దండ్రిచెప్పగా
నద్దములోని నీడకు భయంపడువాడన ? యంచు మొండియై
గ్రద్దరియై పొకాలెను గకావికలై జనకుండు కుందగన్.

పండితుడైన బ్రాహ్మణుడు పాదలిప్తోవను బోనివాడు భీ
మండలి మండనుండు మను మార్గము దప్పిన కారణంబునన్
గొండొకకాలమున్ నరక కూపము నందు వసించి శేషమున్
వెండియు భూమిపై ననుభవింపగ జన్మ పరంపరాహతిన్.

రంగశాయికివిందు శ్రీరంగమందు
జన్మమెత్తెను నొక్క యాసామి యింట
గంగికుట్టికి వత్సమై కడకు శాస్త్రి
ప్రాగ్భవ విశేష పుణ్య సంపాదనమున.

తల్లిచనుబాలు నొకపూట దార్వి గడ్డి
పోచ యొకడైస ముట్టక పొక్కిపొక్కి
పొదుగు దుఃఖంబుచే దల్లి పొదుగగు మాని
తుదకు నుసురుసురనుచును దొరగె నుసురు.

తొరగిన వెంటనే యెముకలు దొడ్డ గుణంబుల పట్టుగొమ్మయై
సురుచిర రూపసంపదల శోభిలి శుభ్రగుణాలవాలుడై
గురుతర రామభక్తి పరిగుంభిత చిత్త సరోజుడై గుణో
త్తరుడయి దేశికేంద్రుడయి తాబ్రభవించెగబీరునాముడై

పుట్టిననాఁటను గొలెను
బట్టిన శ్రీరామభక్తి పరతంత్రుండై
గొట్టినఁ దిట్టిన మెట్టిన
నెట్టినఁ దానేమి యనక నిర్మోహుండై.

గతజన్మంబునఁ దండ్రి చెప్పిననుడుల్ సైకొక సంసార దు
ర్గతి బంధంబులఁ జిక్కుటందెలిసి పూర్వజ్ఞాన సంపత్తి, సం
తత భద్రాచల రామచంద్ర చరణ ధ్యానంబుచే యోగియై
గతమోహుండయి సంచరించె నపవర్గ ప్రాప్తి జిజ్ఞాసుఁడై.

తెలుఁగునాఁడు నిరీహతోఁ దిరిగి తిరిగి
బ్రాహ్మణుండగు గోపన్న భక్తియోగ
ము నుపదేశించి రామదాసుని నొనర్చె
లోక సంసర్గమును మానిలోఁ దలంచి.

గేహము లేకపోయిన నకించనుఁడై యొకచోటనేని గో
దోహనకాలమైనఁ దన త్రోవను నిల్వఁగఁబోక కర్మసం
దోహముఁ బాసి యస్యజన దుర్లభ మోక్షపదంబుఁ బొందె వ్యా
మోహము లేని సజ్జనులు ముక్తిపదంబును బొందు టబ్రమే?

ఇట్లు శేషకర్మఫలంబు నెల్ల ననుభ
వించి మృతజీవుఁ డయ్యె గబీరుదాసు
మారు మూలలఁగూడ నీ పేరుఁ దెలియుఁ
దెల్గువాఁడవు నీకిది తెలియదొక్కొ !

ఎంత నిస్సంగుఁడైనను నెంత జ్ఞాని
యైన నెంత సాధుచరిత్రుఁడైన నకుఁడు
భుక్తకర్మ్మఁడైననుగాని ముక్తిఁగనఁడు
త్రిజగములను నీ మాటకుఁ దిరుగు లేదు.

సూతుండిట్లు కరుణావిశేషంబునను, శిష్యవాత్సల్యంబు
ను ధర్మంబుల విస్పష్టంబుగా బోధించి పదంపడి శేషధర్మం
బులనెల్ల జేపు విన్పింతుమన్న వల్లెయని భక్తిపూర్వక ప్రణా
మంబు లాచరించి కాల్యంబులఁ దీర్చికొనఁ బనివినితిని.

ప్రథమాశ్వాసము సమాప్తము

సూతపురాణము

ద్వితీయాశ్వాసము

సూతమహర్షి స్వర్గలోక ప్రయాణము

గంగావతరణము

త్రివిష్టప సందర్శనము

నందనోద్యానము

నారద సూతర్షి సంవాదము

వేల్పుల వలస

దానవిడయోధుల మంతనము

శూద్రులు, శూద్ర శబ్ద వ్యుత్పత్తి

అసురుల వలస

ద్రౌపదీ పృష్టద్యుమ్నుల జన్మవృత్తాంతము

నె న రు

వేఁగుఁబోకనే పద్మముల్ విచ్చుచుండుఁ
గమ్మనెత్తావి విరఁజిమ్ము కాంక్షతోడ
నడుగఁబడకుండఁ బాలధుల యలపుఁబాప
నెట్టిఁకాఁడైన నిమర్మ మెఱుఁగఁగలఁడె ?

ఫలశ్రుతి

సూతప్రోక్త పురాణసంహితను సంశుద్ధాంత రంగంబుతోఁ
బ్రీతస్వాంతయమునం బఠించునెడలన్ బ్రహ్మాయురారోగ్యముల్
భూతప్రీతియుఁ జిత్తశుద్ధియుఁ దమోలుంటాక వైరాగ్యమున్
నీతిప్రోత వివేచనంబు గలుగున్ నిత్యంబు సత్యంబుగన్.

సూతపురాణము

ద్వితీయాశ్వాసము

జోతలు

మలమలమాడు పొట్ట, తెగపూసిసబట్ట, కలంతపెట్టగా
విలవిలయేడ్చుచున్న నిఱుపేదకు జాలినిఁ జూపకుండ, ను
త్తలపడిపోయి జీపరహితంబగు బొమ్మకు నిండ్లు వాకిళుల్
పొలమును బొట్ల నిచ్చెడి ప్రబుద్ధవదాన్యుల నిచ్చ మెచ్చెదన్.

చేసిన దోస మీశ్వరుని చింతనచే నశియించుననన్న వి
శ్వాసము కల్గి రేబవలు, పాప మొనర్చుచుఁ దీరినప్పుడే
దో సమయంబునం గలముఁ దొందరగాఁగొని రామకోటినిన్
ప్రాసెడి భక్తకోటి పదపంకజముల్ శరణంబు వేడెదన్.

కామపరీతబుద్ధి గుణకర్మపరీక్షను వాని బ్రాహ్మణ
స్వాములఁజేసి కొందఱని బానిసలం బొనరించి కొండఱన్
బూమెలు చెప్పి యీ భరతభూమిఁగలంచెడి వర్తమాస హిం
దూమత సంప్రదాయమును దోసిలియొగ్గి భజింతు నిచ్చలున్.

పొచ్చెములేని మిండతలపొ త్తయిసన్ బహుపాప మంచు వా
క్రుచ్చుచు నాలిమ్రుచ్చులయి కొక్కి-రి వేలుపు నాగవాస మం
దిచ్చెడి కమ్మతావిగల యెంగిలిభాగల మీఁది పేర్మిచేఁ
గ్రచ్చఱు యజ్ఞముల్ సలుపు బ్రాహ్మణదీక్ష తులన్ స్మరించెదన్.

మఱచితిఁదొల్లిపూర్వకవి మాన్యుల నెంచుచు మత్కులీనుఁడౌ
బిరుదుమగండు సాయసము వేంకటనాథకవీంద్రచంద్రు సం
స్మరణ మొసర్పనైతిని బ్రమాదవశంబునఁ గాన నిప్పుడా
కొఱతను దీర్చికొంటి, నిదిగో! కుసుమాంజలి యెత్తి వానికిన్.

మాతృభాషవలని మమకారమునఁ జేసి
తెలుఁగు భాసఁ జదివి "దేశికవిత"
నుడుల కూర్పు నేర్పు నోరూకునట్లుగాఁ
బలుక నేర్చినారె తెలుఁగుకవులు.

క థా ప్రా ర ం భ ము

ప్రథమా శ్వాసంబును నే
గ్రథియించితి సూతమూని కరుణారస దృ
క్ప్రభగమనుఁడన్నై యావలి
కథావిధానంబుఁ గౌతకా ! విను, వినుతున్.

అరుణోదయాతూర్పు వర్ణ మంబరంబున భార
త పతత్రి వేగు గీతములు పాడ
కలకలారావ సంకలన సంకులముగా
గ్రుష్టపుట్టపులెల్ల గూండ్లు వీడ
సౌగంధికాజ్ఞాత జాతసౌరభసిక్త
మందానిలంబట్టె మలసియాడ
పుండరీకశరాయతండంబు హాయిగా
గుప్పుపెట్టఁగ గొండ గుహాలనీడ

వేగుజాముననే లేచి జాగులేక
జాహ్నవీ తోయములయందు స్నానమాడి
జపముఁగావించి సూత్ని సాధుమూర్తి
మరలి నాశ్రోడఁ దనయాశ్ర మంబుఁ జేరి.

చీకటిగాన్గచెట్లుకడఁ జింపిరియూకుల చాఁపమీఁదఁ బుం
స్కోకిల కాకలీధ్వనులు శ్రోత్రపుటంబుల విందుఁ గూర్పఁగా
వ్యాకులపాటులేని హృదయమ్మున సమ్మని కూకుచుండి నా
కైకనుదోయి క్రొవ్వు సరిగా నుపవిష్టుఁడ నై స పెంటనే.

శేషధర్మమ్ములను వచించెద నటించుఁ
జెప్పినిని నిన్న పుత్రకా ! చెప్పుఁ
నీ యెఱుంగవలసినట్టి నిఖిలమైన
ధర్మసూక్ష్మముల్ పెద్దలఁ దలఁచి యుసిగ.

పిమ్మట గురు గుశుభ క్తిని
సమ్మని మూర్ధన్యనాస నోఁదల నిడుచున్
బమ్మెరపాటును విడచి క్ర
మమ్మునఁ బల్కఁజిని వక్ష్య మాణ విధమునన్.

కంతమునఁ జించుకొంచు సరిగా వినుచో నుఱచేతిలోన వై
కుంఠమునఁ జూపఁగాఁగలపు కొన్నిపురాణములంచుఁ జాల ను
త్కంఠతఁ గొందఱాదరపు తప్పకు నా కెఱిఁగింపుమయ్య ని
ష్కళంకచరిత్ర ! వీకు బుధకోటి నరాగరి చెప్పినొప్పునన్.

సర్వసంగపరిత్యాగ సాధుమూర్తి
లైన మీకు మోమోటమి యనుట లేదు
కాన దూరుపొగడ్తలన్ గణుతిసేయ
కున్నదున్నట్లుగాఁ జెప్పఁడో యతీంద్ర !

ద్వితీయాశ్వాసము

దేవతాలోక మేదిక్కుస నెలుఁగొందు ?
కాలమానంబెట్టు గడలుసందు ?
దేవతలెవ్వారు? దేవేంద్రుఁ డెట్టిఁడు ?
తన్మార్గ మేరీతిఁ దనరుచుండు?
దేవేంద్రుఁ డెందుచేఁ ద్రిభువన సామ్రాజ్య
పట్టభద్రుఁడనెడి ప్రణుతింగాంచె?
దేవలోకమునందు దేవతాళికినెట్టి
శీలవృత్తంబులు చెలఁగుచుండు?

అమరపరిపంథు లేభాతి నసురులైరి ?
పుణ్యాజనులైరి? రాక్షసమూకలైరి?
దేవదానులకును భారతీయులకును
గాంగసేమైన యున్నదే? సంగరహిత?

అనిన యంత పౌరాణికప్రకాండుఁడు; ప్రహృష్టాంతరం
గుండై మున్నొక యప్పుడు స్వానుభవంబున నెఱింగిన సమా
చారంబు సాంగంబుగా విన్పింతు వినుమనియిట్లుచెప్పఁదొడఁగె

పూతమహర్షి స్వర్గలోక ప్రయాణము

నారుకావని నున్న తాపసశ్రేష్ఠులఁ
బొడఁగాంచ నొకనాఁడు బుద్ధిపుట్ట
యోగబలంబుచే నుప్పొంగి నింగికిఁ
గనుఁపప్ప పాటులోఁ జనఁగ నచట

బ్రహ్మర్షి సంఘంబు బహుళసఖ్యాకమై
వాదోపవాదముల్ ప్రస్తరించి
సర్వశాస్త్రంబుల జర్చించుచుండెను
నిరుపమానాతి పాండిత్యగరిమ

సభికులెల్ల రానంద రసప్రవిష్టు
లగుచు నాలించుచుండి నేకాగ్రవృత్తి
నంత బ్రహ్మవాదులఁజేరి యభినుతించి
తత్సభాస్థలిఁ గూర్చున్న తక్షణమున

దేవతలనుగూర్చి దేవలోకముఁగూర్చి
చర్చ తీవ్రముగను సాగఁజొచ్చె
సంయమీంద్రు లెల్ల సంశయగ్రస్తులై
యూహకున్నమీఁద నూహలేక.

వివరించిరి సంయములు ప
లువు రొగి త్రిదివమ్ము దేవలోకం బనుచున్
బవచించిరి "త్రిదివే" మరి
త్రివిష్టపం బగునటంచు దేవమునీంద్రుల్.

హిమవత్ భూధ్రము నైలా
సమహీధ్రము నుత్తరించి చనఁగఁ "దిబెట్" ని
క్కువ కన్పట్టు ననుచు సం
యమినిరస్యాలు కొంతమంది యని రనిరాఁదగ.

గొందులు మరుభూమి కవలఁ
జెందిన దేశం బని తెగఁజెప్పిరి తుదకున్
సందడి బుట్టెను సభలోఁ
గ్రందుగ నలుమూలల 'నవ్వుఁ గా ద'ను నుడులన్.

వారి వారించి మెలపుతో వాలఖిల్యా
సంయమీంద్రులు నావంకఁ జక్కఁజూచి
"తాపసోత్తమ దివ్య సంకల్పసిద్ధి
కలుగువాఁడవు నీవేగి తెలిసిరమ్ము.

హిమవంతంబును దాఁటి వానప్రస్థుల కంతే వాసయోగ్యంబు కాని మహీభాగముఁజూచి మంచుపడు ఆ నేలన్ విలోకించి వేగమయచ్చో వసియించు పంచజనులన్ గన్నార వీక్షించి సంయమి లోకంబునకు వెల్లఁదెల్పుమ"ని సంభావించి వారు క్రుద్యఁగన్.

విని వెంటనె వింటి కెగసి
ఘనాఘనసమూహమధ్యగతుఁడ నగుచు బో
వని మౌనీశ్వరు లాహా
యని దిక్కులుచూడ నుత్తరాభిముఖుఁడనై.

నదులు నల్లని త్రాచు లనఁగఁదోఁచె
మలలు పిల్లల బొమ్మరిండ్లవాడ్కిఁ దోఁచె
గగనపథిని వాయువేగంబుతోడఁ
బఱచుచుండిన నాకు విభ్రమము గదుర.

పచ్చనిహొంబట్టు పఱపు వైచినరీతిఁ
బసరుగ్గెక్కడి లతాప్రతతి యుండ
వెలిమబ్బుఁ దెగఁజించి తెలినీరు గొనితెచ్చు
సన్నని శృంగరాజమ్ము లుండ
ఏకోసఁ గనరాని యెనలేని మంచు మా
కులు వేరు వెల్లంకు లలమియుండ
పిల్లికూనలనైసఁ బెంపఁజాలిన నీరు
గొని కొండవాగులు చనుచునుండ

వెండిపూతఁ బూసినభాతి వెలుఁగుచుండఁ
గొఱలి కనులకు మిఱుమిట్లు గొలుపుచుండఁ
బోఁచు శృంగముల్ కంటిఁ గందోయినిండ
మన్ను వారికిఁ బెనుదండ మంచుకొండ.

చదలడాఁకు ప్రమాణిమొదలు కుదులు పొదల
మొదలు తుమ్మెదల రొదలు కదలు నడులు
విసులు క్రొందవి విరిగుత్తి పదులు పొదలు
మొదలు తుదలేని ముదిగొండ మొదలుగంటి.

గోలాంగూల లులాయ సూకర తరక్షు వ్యాఘ్ర శుండాల శా
ర్దూల స్యంకు హరీంద్ర సాలముఖ జంతుప్రాప్త హింత్రాల శ
క్రోకుల వ్యాఘ్రు తమాల తాళ వివిధ క్రోణీజసంతాన వా
భీలంబై కనుపట్టుఁదుంగ హిమవద్భీమాటవీరూపమున్.

ద్వితీయాశ్వాసము

అంత ననంతసాహసంబున, నెడతెగని మంచుబొట్టు
దుమారంబు కన్గప్పుచున్నను, జుట్టుకు చుట్టుకునఁ దేలుగుట్టిన
చండాన వడిగండ్లొడలికి నొప్పిగలిగించుచున్నను సరకుసేయక
తారాపథ గమనుఁడనై
యాయూథగతిం జనంగ నట పైపై నీ
హారావనీధ్రశృంగము
దారికి నడ్డంబయగుచుఁ దాసరికట్టన్.
మిక్కిలి యక్కజపాటుస
దిక్కులు పరికించుచుండ దీవ్యద్భోభా
భిక్కృత మందరయగు గిరి
యొక్కటి కన్పట్టె ముందు నుచ్చంబగుచున్,

నాలో నాలోచింపఁగఁ
గైలాసము మాట నాకు జ్ఞప్తికిరాఁగా
వైళమ నేలకు డిగ్గుచు
నాలోఁదచ్చైల విభవమయయుచు నటుపై.

చూచిత్రిఁ గందళీపిహిత సుందర కందర మందిరావళుల్
చూచితి మాతులుంగతతి లుంగ లవంగలతాకుటుంగముల్
చూచితి సంబరావరణ సంబిధరాధర తుంగ శృంగముల్
చూచితి సిద్ధకాంతిజన శుద్ధ సమిద్ధకుటీర పద్ధతుల్.

మబ్బులందు మున్గి మటుమాయ మగుటచే
సూర్యరశ్మియేమి సోకకున్కఁ
గప్పుచున్న మంచు కఱిగమి నాకొండ
వెండికొండబోలె వెల్గుచుండె.

ప్రాలేయ ప్రావృత త
చ్ఛైలము రజతాద్రిఁబోలె జానుగ నుండెన్
శూలినివాసం బగుచుం
గ్రాలెన్ రజతాద్రియనఁ బురాణములందున్,

కొండబోరియనుండి కొలఁదిగాఁ గొలఁదిగాఁ
గఱఁగి పడెడి మంచు కరుడుగట్టి
నెల్లరాడుగాఁగ వెలసినమాత్రన
స్ఫటిక లింగమూర్తి యటులఁదోఁప.

కొండకోనలందు గ్రుమ్మరు చుండెడి
భిల్లబాల యింటి వేలుపగుచు
శైవలింగమూర్తి "శాంబరీ భిల్లుఁడై"
రాణకెక్కె నీ పురాణములను.

నేనుపాల్పు మేనబోఁగాఁ
గనుగొంటిని నాముక్కు కొ[illegible]నలెను డె
ల్లని దోషతివలె నుండెన
వినునాకను వాలుకొక విస్మయిగోలెన్.

ద్వి తీ యా శ్వా స ము

పరిశుద్ధతోయమయ మై
పజపగు సమ్మంచుకొండ ప్రస్థముమీాదన్
దొరలితొరగి మండాకిని
పరిపాటిన్ వచ్చివచ్చి బయలంబడంగా.

ముంగలం గైలాసశిఖరి
ముంగిట గండోపలములు మునికొనియుండన్
లింగాకృతితో సభ్యావి
గంగాస్రోతోనిపాత కషితము లయ్యెన్.

లింగాకారము తోడనున్న శిలలన్ లీలావిలాసార్థమై
నింగిన్ వచ్చెడి వేల్పుకన్నెలు సదానిఃఖేదులై సట్టి ని
స్సంగుల్ దివ్యతపోధనుల్ గొలుతు రశ్రాంతంబు సద్భక్తితో
గంగా భంగజలాభిషేకమనుచున్ గౌతూహలప్రక్రియన్.

తత్కారణమున నేత
తుత్తీకలమువీాద శిప్రడు కూర్చుండి మహా
పత్కాలమ్మున నిజ భ
క్తోత్కరమును బ్రోచునంచు రుషుగక పెద్దల్.

మతిమాలిన కవిచంద్రులు
గతిమాలిన వారలగుచుం గదుకక యెవరో
బతిమాలిన నల్లిరి సి
ద్ధితిమాలిన కత యిది యిషన్మృత్తముగాంగన్.

నూతపురాణము

ఈ చిత్రకథం జెప్పెదం
బ్రాచీన కవీంద్రకోటి పల్కినరీతిన
"దూచా"లు తప్పకుండగ
నీ చిత్తాబ్జమునందజేర్చి నిజమున్ గనుమా.

గంగావతరణము

ఉగ్రమయూఖ సత్కులసముద్భవుండై సగర క్షితీంద్రుండ
వ్యగ్ర సమగ్రజాగ్రదసి పాతనైరిసృపుండు, నిగ్రహా
నుగ్రహ శక్తిశాలి, యపనోదిత పాపచయుండు తొల్లి ప్ర
త్యగ్రయశస్వియై భరత ధారుణినేలె సనాతనంబుగన్.

సగరనృపాలమౌళి భుజసౌష్ఠవదారుడు వైరివీర సం
రగుడు చమూప్రణాశన పరాక్రమ భద్రకళాకుశీలవ్ర
డగణితవైభవోన్నతిని నాప్తవచోగతి సశ్వమేధముల్
సుగతులఁ గోరిచేయుటకుఁ జొచ్చెను మున్పరి గొన్న వేడ్కతో.

క్రించుదనమ్మునన్ రిపులు రేగి తిరస్కృతిఁ జూపకుండ లా
గించి సమస్త శత్రు పృథివీశ్వర సీమల సంచరింపఁగా
బంచెను దివ్యలక్షణ విభాసిత జాత్రి తురంగరత్నమున్
మంచిముహూర్తమందుబుధమండలి మెచ్చఁగ శాస్త్రసమ్మతిన్

విడిచిపుచ్చిన తేజి విశ్వంభరాస్థలి
ఖురపుటంబులచేతఁ గొట్టికొట్టి
ధారావిశేషంబు దైవార నుప్పొంగి
నింగి నీఁదికి దాఁటుఁ దొంగలిడుచు
హయపాలకులు దిగ్భ్రమాయత్తచిత్తులై
తేజి యేగడ నంత తెలియలేక
తనువెంటఁ బోయెడి తేజి నెఱుంగఁగలేక
తేజి నిల్పఁగలేక తెగఁపలేక

పుడమిపతికి నివేదింప వెడలిపోయి
యజ్ఞదీక్షితుఁడైన ధరాధినేత
సగర సార్వభౌముని జేరి సంగతులను
విన్నవింప నాలించి పృథ్వీవరుండు—

అఱువదివేల పుత్రకుల నందఱఁ బిల్చి తురంగరత్నముం
సురపురి నున్నఁ దెంపు మదశోభితులై రిపులెవ్వరేనియుం
బోరిఁబోరి నిక్కి నచ్చునెడ బోరలు చీల్చుచు సూర్యవంశపుం
బరువు ప్రతిష్ఠ నిల్పి గరువంబును జూపుఁడటంచుఁ బంపఁగన్.

ఉత్సాహపూర్ణులై యుద్భటారభటులై
యుద్వేగసంతప్తులై నోర్వలేక
సగరావనీభర్త సంజాతులెల్లరు
వార్యంబు నెమకంగ బయలుదేఱి.

వారాశిపర్యంత వసుమతీతలమెల్ల
గాలించి గాలించి కత్తలాని
ఎచ్చోటఁ గనరాక యేమేని తోఁచక
ముడివడ్డ మోమునో ముసుఁగు వెట్టి

యురుపరీభావ ఖిన్నుఁడై యొక్కఁ-చోటఁ
గూడి యందఱు కర్జంబు లాడికొనుచు
నసకమున వారిలో నొక్కఁడొడుఁగఱచి
తెలివివాఱిన మోముతోఁ బలికె నిటుల,

కొకిబికి కొండగూడెములు గుట్టలు మెట్టలు చెట్టు పుట్టలుఁ
బెకబెకలాడు మూడెములు పిల్చినఁ బల్కఁడి పట్టణంబులుఁ
సకలముఁ జూచి చూచియును జాతరజక్కిని గాంచమైతి నే
మొకమున భూతలేశ్వరుని మోసలఁజేరఁగనేర్తు మైనమున్.

తెలిపెద నాలకింపుఁ డొకతీరును యుజ్జయినీపురంగ సిం తయో
తెలివి కలట్టి దీ కుతల దేశమునం దెట డాఁగియుండినన్
నలువురుచేరి పట్టుకొని న్యాదముఁ జేసెదరంచు వే రసా
తలమున డాఁగనోపు నిది తథ్యము తప్పదటుంచుఁ జెప్పఁచున్.

జన్మము నాఁడె పోయిన
మన్నింపఁడు తండ్రి మనల మక్కువతోడన్
మున్నెన్నఁడు చేకూరని
విన్నాదసము సూర్యనంశ వీరుల కబ్బున్.

కావుగ గుతలం బెట్టెటూ
దవేగన్ గ్రొచ్చిత్రవ్వి ద్వీట్చక్రంబున్
జావఁగఁగొట్టి హయంబున్
భూవరునకు నీయవలయుఁ బోడిమి నఁగన్.

అగుసగు నంచు రాకొమరు లప్డపుడే కొఅమ్ట్లు తెచ్చి వా
రగణిత శక్తిసంపన సహాస్నిశలుం ధర గ్రొచ్చిగ్రొచ్చి యే
పగిదినిఁ జేసి ఘోటకముఁ బట్టి సృపాలవతంసు యజ్ఞమున్
ముగిసెటునట్లు చేయుటకుఁ బూనికి క్రొవ్వి తదేకచిత్తులై.

బొరియలుపెట్టి తాల్మిఁగొని భూమినిద్రవ్వఁగ జాతిలోపలన్
పరలెడి కప్పరీతి నొకవైపున గోచరమయ్యె ముంగలన్
దురగ మొకండు మానికులధూర్వహుఁడో కపిలుండు ధారుణీ
శ్వరతనుజాతులందఱును బాపురె! బాపురె! యంచునార్చుచున్

గికురించి మసల నీ ఘో
టకముం గొనితెచ్చి యిచ్చటన్ జప మనుచున్
ముకుమూసికొనియె వీఁడని
యొకసక్కెము లాడుచుండ బుషిచంద్రుండున్.

తపమునుబాసి కోప పరితాప పరాభవతప్త చిత్తుఁడై
కృప యనువాట రోసి తమకించి శపింపఁ గపాయతాత్ముఁడై
చపలుల దిక్కఁ చూచుసెపఁ నార విహీన వివర్ణ దేహులై
కపిలుని కంటి మంటఁబడి క్రాఁగరి, బూడిదలైరి నెంటనే.

సగరుం డీ వృత్తాంత మె
ఱిఁగి సేనలవారిపలుకఁ బ్రియపౌత్రకునిన్
సుగుణాఢ్యు నంశుమంతుం దు
రగముం గొనితేరఁ బంపెఁ బ్రబలంబునసహన్.

అంశుమంతుఁడు మతిమంతుఁ డగుటచేతఁ
జేతమున సంభ్రమంబును జెందకుండఁ
గపిలు సన్నిధిఁ జేరి నిష్కపటబుద్ధి
మ్రొక్కి, వచ్చిన కార్యంబు వక్కణింప.

అక్కటికంబుతోఁ గపిలుఁ డప్పుడు వానికి వచించె "నీపితల్ చక్కటిఁదప్పి సాధుల వెలార్చుచు బూనెను బాపకర్మంబులై మ్రక్కిరి, నీవు మమ్ము బలిమాలఁగ వచ్చితి వందుచేత నీ జక్కని నీవు తీసికొని సాఁగుము నీ సరసాలు పీటికిన్.

"బూది రాసులైన మీ పూర్వులకును
గతులు కల్పింపనెంచుచోఁ గష్టమనక
మింటి గంగను గొనితెచ్చి మునుకలిడఁగ
వలయు"మని యంశుమంతుతో నుడివి పంప.

అంశుమంతుఁ డంతట కపిలమహాముని యాజ్ఞా మాత్రంబు విడచి యజ్ఞాశ్వంబును గైకొని, యజ్ఞదీక్షితుఁడయిన తాతకు సమర్పింప యజ్ఞంబు పరిసమాప్తిఁ గావించి సగర సార్వభౌముండు కాలానుసరణంబుగా, దివంగతుండైన నఖిలభూజన

ద్వితీయాశ్వాసము

మనఃప్రియంబుగాఁ బట్టాభిషిక్తుండై, రాతలు సుగతిహీను
లగుటకు సతిదుఃఖితుండై

ప్రథితగుణుఁ డంశుమంతుఁ డత్యధిక భక్తిఁ
దాతలకు సద్గతులు గూర్ప నైత్యవైరిఁ
గూర్చి ఘోరతపముఁ జేసి కొట్టకొనకుఁ
జేయునది లేక ముక్తిని జెందెనంత.

అంశుమంతుని పౌత్రకుఁడౌ భగీర
థుండు నిష్ఠగరిష్ఠుఁడై దొడ్డతపముఁ
గాలి బొటమన ప్రేలినై గాలిఁ దినుచుఁ
జేసి గంగాశిఖులను మెచ్చింప నపుడు-

కడలె బ్రహ్మాండ మొడలెఱుంగక గంగ
చిడిముడిపాటుతో మిడిసిపడుచు
సుడిగుండములతోడ శూన్యంబులోనుండి
నుచ్చిళ్ళుగ్రిక్కు-చు నులిసి నులిసి
శివ జటాజూటంబుఁ జేరి యందుండి బ్ర
హ్మ వ్యక్తదేశంబుసందుఁ జొచ్చి
బ్రతోషజూప భగీరథుని వెంటఁ బ్రాగ్దిశ
కుచు సాగి దేశముల్ కొన్ని కడచి

సగరవసుమతీశ్వర తనూజాతచయము
గ్రొచ్చి త్రవ్విన బొరియలగుండఁ బోయి
బూదిరాసులఁ దిన్నఁగాఁ బొడిచి తడిపి
గతులు కల్పించెనంట దుర్గతుల కంట.

ఏతెన్నాలంబున మందాకిని, భాగీరథీనామంబున జగ
ద్విశ్రావంబుఁగాంచి, పతితపావనియను వాసిఁగాంచెనంట.

బొరియ లేడు పెట్టి భూమండలముఁ ద్రవ్వి
గంగనీరుఁదెచ్చి కడుపునింప
జలధు లేడుగల్గె సగర భూజానికి
ముందు లేదహో ! సముద్రచయము.

సప్తసముద్ర సంతతి విశాల మపార మగాధమై పరి
వ్యాప్తముగాన నెట్టులొక వాహిని నీరము నింపుసంచు సం
తృప్తులుగాక కొందఱొక తీరున బల్కిన రంతకాని ప
ర్యాప్తముగాఁగ నేయిఁబన లప్పుల నింపిన నింపకుండునే?

వెగ్గలపుఁ బట్టుదల నొక్క- పగ్గతపసి
పుక్కిటనుబట్టి పిన్నగాఁ బుక్కిలింపఁ
జాలని జలంబుఁ గుంభజకేపామహర్షి
యొకటి గొని పిచ్చి యొకచోట నుంపలేదె?

ద్వితీయాశ్వాసము

గగనంబులోనుండి గంగమ్మ శివుమస్త
ముస దూకె ననుమూట ములుచమూట
అతి తపోనియతిచే సల భగీరథుండు గం
గను దెచ్చె ననుమూట కల్లమూట
గంగాజలంబుచేఁ గంఠి నింఠింపఁగా
బడియె సుమ్మనుమూట బహుగుమూట
శైవ జటాజూట సకయై తిరుగాడె
వేల యేండ్లనుమూట వెట్టిమూట

సగరసుత భస్మరాసుల సగవి దడిపి
స్వర్గమునకంపె ననుమూట వట్టిమూట
టక్క-నేర్పెడి కవుల గంగాలవాతి
కాదసంగరాదు ప్రాచీన కవులుగాన.

గంగామూల మెఱుంగఁగోరి సగరక్ష్మానేతృ పౌత్రుండు మే
గంగాకూలముఁ బట్టిపోయి తుదకుం గార్యంబు సాధింప శీ
ఘ్రాంగుండై మరణించెఁ దక్క-థను బర్యాలించి తెంపెప్పుడుం
ద్భంగఖ్యాతిని బొందెఁ బట్టినపనిక్ దుర్వారుఁడై తీర్చుచున్.

గంగాతటినీమూలము
సాంగముగ నెఱిఁగి భగీరథాఖ్యుఁడు పృథు
ర్తింగనె భాగీరథియని
గంగాశైవలిని దాన గణుతికి నెక్కెన్.

వినువారలున్నఁ గథలన్
వినిపించెడివారుగల్గ విస్మయమగునే?
విని కని చక్కఁగ నిజముం
గనుగొనఁగా వలయుఁగాని కాదనకుండన్

కైలాసగిరిముందుఁ గల గండశైలంబు
పుడుకులిచ్చెడి లింగమూర్తి గాఁగ
అల్లిబిల్లిగఁ జుట్టు నల్లు పుష్పలతాంచ
యంబు చంద్రార్ధ జూటంబు గాఁగ
ప్రస్థంబుపైనుండి పడుచున్న జలధార
తరళగంగా ప్రపాతంబు గాఁగ
పడి జాలుగాఁ బాఱు వఱ్ఱు భగీరథు
నడుగంటి చను గంగ నడక గాఁగ

నమ్మకం బుట్టిపడునట్లు నక్కఱ బుద్ధి
పూర్వకంబుగా లోకముం బుంపిలించి
చిత్రకథ వ్రాసినారు ప్రాచీనకవులు
స్వార్థమో! పరార్థమో! భగవంతుఁ డెఱుంగు.

అనంతరంబు ప్రకృతిశిల్పకళావైదగ్ధ్యంబున కచ్చెరువు పడి, హిమాలయ పర్వతపు నెత్తమ్మునుండి క్రిందికిజూచుచు నాకాశంబున నున్న చాయఁగన్నట్టి విస్మయంపడుచు గంగావతరణంబుఁ జేసి.

గురుతర హిమవద్ధరణీ
ధరపరిసరము త్తరించి తత్పరమతిఁ దా
మరుభూములఁ గని మరలిచి
సురకరువలి చుట్టుముట్టి సుడివుడిఁ బెట్టన్.

మంచుగప్పిన మరుభూమి మండలంబు
మీఁదఁ బడి యేటవాలుగా మిహిరకిరణ
పాళి కన్ను చెదరునట్లు ప్రతిఫలించి
యినుమడించి వినీథికి నెగయుచుండె.

అరుదగు గుట్టమిట్టలను సన్నిటిఁ జూచుచుఁ బోయి పోయి యు
త్తరకురుభూములం గడచి దవ్వులనున్న ద్రాక్షిష్టపంబు సం
బరపడి చూచి యూహాలము పచ్చికబీళ్ళను దోఁటి దొడ్లకున్
వరుసగఁగాంచి యుల్లె నిలువంబడిపోతి భ్రమాకులుండనై.

విపుల సరోవరంబొకఁడు వీక్షణమాలిక కడ్డురాఁగ నే
నపుడు తలంచినాఁడ నిదియాఁగదమానసమంచు భంగముల్
తపతపమంచుఁ గూలములఁ దానుచుఁ బైఁబడుచుండ నింతలో
రెపరెపమంచు లేచిచనె నీవ్యుస మింటికి రాజహంసలున్.

బంగరు పూతఁబూసిన విభాతని దోఁచెడి తమ్మితూండ్లతోఁ
దొంగలి తేకులందెగడి దూకొనివచ్చెడి కమ్మతావులున్
రంగరు వన్నె చిన్నె గల రంగుపులుంగుల నంగికూయి యు
ప్పొంగఁగఁజేసె నన్నుఁ బరిపూర్ణరసానుభవంబుఁగూర్చుచున్.

వీమియు దూరభారమని యెంచక నేను ద్రివిష్టపంబు గ
న్గో మదిఁ బట్టుపటి యిదిగో! యదిగో!! యని పోయి పోయి బి
డ్డా! మిహిరుండు కన్పడనియట్టి పొలంబుల దాఁటిపోయి యా
యా మడ లుత్తరించి మతి యామష లెన్నియొ యేగి నిల్వఁగా.

దూదిసింజలరీతి దులదుల పడసాఁగెఁ
బై నుండి హైమంబు పట్టపగ లె
ప్రాగుత్తులను భ్రాంతి పుట్టఁగా మిక్కిలి
కసిదీర వడిగండ్లు విసరికొ ట్టె
మిట్టమధ్యాహ్నంబె మిథునముల్ చెలఁగేఁగి
చెట్టుచేమలచుట్టు చేరసాఁగె
కనుతెప్పపాటులో గలిసిన మిథునమ్ము
లప్పుడే తారుమా రగుచునుండె

చేతులును గాళ్లు క్రొవ్వాలి చేతనప్రజ
కొంకరలు పోవఁజొచ్చెను గొలఁది గొలఁది
వింతదేశంబు దీనిలో వేగుపెట్టు
లనుచు నాందోళితస్వాంతుఁ డైతి నేను.

పాఱు సెలయేళ్ళ నీ తుంపరలతోడ
విరుల క్రొందావి విరజిమ్మి తరులసీడ
సురల యాచారములనెల్ల జూడఁగోరి
యెదురుచూచుచు నిలుచున్న యింతలోన.

ద్వితీయాశ్వాసము

త్రివిష్టప సందర్శనం

లెంకలు పంకల నిలఁబడి
యుంకిలిమాస్పఁ స్ఫురత్సమాంచ ద్ధూళీ
పంకిల ఘుంటాపథమున
బంకేజాతాస్యయోర్తు వచ్చుచునుండన్.

అంగజాలల నెవ్వరీ యాఁడుపడుచు
తెల్పుఁడంచును నేను ప్రార్థించినంత
వాఁడు తెల్పిరి యూర్వశీభామ యీమె
యధిక లావణ్యసీమ, వేశ్యాలలామ.
ఎదురులేనట్టి నెఱజాణ యెమ్మెలాఁడి
యీమె వాంఛితార్థంబు లీడేర్పకున్నఁ
దిట్టు. దినకుండఁ బోవలే రెట్టివాఁపు
మాటినంగ యీయమ యుంచు మాటఁదెల్పు.

దడదడలాడె గుండెలు యదాయదల్లె మునుదొంగ ప్రొద్దునన్
విడివడిపోయి పైకొనఁగ వెంపరలాడుచుఁ జేర నర్జునుం
డొడబడకుండిసం గినిసి యుంకి, నపుంసకుఁ జేసె నీమె నేఁ
డుడుగునె యెంటి నగ్గనిన నుక్కిరి బిక్కిరిచేసి చంపదే.

బండవానిచేతి చిప్పలు బదరు వేల్పు
టాలి కీల్జడ వ్రేలు పెఁజేలుమసఁగ
సొమ్మసిలకుండఁ గన్నిరు గ్రమ్మకుండ
నొంటిప్రాణంబుతోనైన నుండు టరిది.

గ్లాకొలుకుల పొత్తంబు నెల్లఁజదివి
యారితేరిన యామె నయ్యాటలందు
బడుగు బైరాగి కెట్టు లీపాట్లు తెలియు ?
వంగి జోహారుఁజేయు టేపాటియెఱుఁగు ?

మర్త్యలోకవాసుఁ డనెడి మాటవిన్నఁ
బులకరించెడి మేనితోఁ బొంగిపోయి
యీమె మోహాంబునిధిలోన నీదులాడు
ననుచుఁ బెద్దలు చెప్పిన రామెఁగూర్చి.

అంచుఁ గొంతవడి వితర్కించి, యీమె బారి కగ్గము గాకుండు టుచితంబని తలంచి, యోగమాయాప్రభావంబున నదృశ్య శరీరుండనై దేవలోకంబు నాల్గుమూలలు గాలింప నుంకించి దశదిశలుపలక్షింప—

ఎత్తైన నెత్తమ్ము లెక్కి తారలు దాఁప
శశిరాంశు బింబంబు చేతఁదకుక్క
పరికించి కనుగొన్న భారతఖండంబు
ప్రతలంబు రీతిఁ గన్పట్టుచుండు
చదలంటు ప్రాఁకుల సందుగొందులదూరి
కుందును బిచ్చుక కుంటునేల్పు
నీలాబ్ధమాలికా నిచయంబు చెలరేఁగి
కోట కొమ్మలఁజిక్కి కొనుచునుండు

ద్వితీయాశ్వాసము

సభవీథి విటుంకంబు సందడుగ వి
మానములు సౌధములఁదాకి మరలుచుండు
నాపుకీ సంస్థితులను గన్నారఁజూడ
మేఘమండలమందున్న మెలఫుదోఁచు.

నే సంతెట నెమ్మదిగా సడుగులు లెక్కఁబెట్టుకొనుచు
ముందులకుఁ బోవంబోవ—

సగ్గలై రాగ నిగ్గగ్గలై చదలేటి
యందుస జలకంబు లాడువారి
జుమ్మనుతేంట్లక్రోఁ జూజంబులాడుచు
హరిచందనము క్రింద నొరగువారి
కోడాడు కొంగ్రొత్త కోడెగాండ్రనుజూచి
వాలారుచూపులఁ బట్టువారి
మేలువాఁలఁగూడి మిన్నేటి యిసుక తి
న్నెలను వెన్నెలరేల మెలఁగువారి

గంగగట్టుస గడిమిడి గట్టి నేల
సీసములపొంత తమయంత కూరుచుండి
చిత్తరుపు వ్రాయు బిత్తర చేడియలను
నివ్వెర పడిసోయి నిదానించి చూచి.

కంచుకంబుఁ దీసి కనకాంగితోఁ గాంచి
జడుపు లేక దుమికె మనసు గులుకోన
నీఁతకొట్టుచున్న యువతిఁ జేరి రెమొకస్త్రీ
కన్ను సైగఁ జేసి నన్నుఁ బిలచి.

మనకెలాటి నాగుల మానక్కి- మసలి బాహ్య
లోక మానవులంచి రసలుబ్ధు లగుచు
గాఢతర పరిష్వంగ సౌఖ్యముఁ దేలు
వేల్పుజంటలఁ గనుఁగొంటి నెంట నంట.

బంగరు తమ్మిపూలగమి ప్రస్ఫుటితాంబులఁ జిమ్ముచుండఁగాఁ
జెంగటఁ జిందు గాంగజలశీకరముల్ మెయిఁ బెప్పుచుండఁ స
ర్వాంగకముల్ పకంకఁగ మృగాజినమున్ బయిగప్పుకొంటి భ
స్మాంగుఁడనై యలంపునిసుమంతయుఁ బోవఁగ నొక్కపెట్టునన్.

త్రసరేణుపటలంబు సుమపరాగ జటిలంబయి తుషార సించితంబగుటచే నుబ్బిలియుగుఁ బ్రోవను "బాలిపనుదునేమో" యను శంక నమ్మదిగ నడుగులిడుచు నూర్వశీ పర్వేందుముఖి గంధర్వవరుని చెట్టఁబట్టి సుమపాన్పుగున్న క్రిందవంజని క్రీడోత్కంఠిత సనోత్స్య పరిరంభ సుఖాప్తిం బొందుచుండె గీర్వాణభటుండొక్కరుండు హుహూహూలు జనుదెంచి దేవతాసార్వభౌముని యాదేశంబు దేవతాంగనకు విన్పించఁ గ్రీడాభంగ సంభవోన్మాద ముస వాగిశీరాననీ యుద్ధ గొణఁగికొనియె—

ద్వితీయాశ్వాసము

విష్టపత్రయమందు విష్ణుఁ డెవ్వండేని
తపము సల్పుచునున్నఁ దల్లడిలును
తనకొంప గూలిపోయినరీతి నాహార
పానీయములు మాని పల్లటిలును
అనవస్థగ్రస్తుఁడై భీతుఁడై ప్రతీకారంబుఁ
నాచరింపఁజాలు నిబ్బరము లేక
మంత్రతంత్రంబుల మాటున జవరాండ్రి
మాలిమితో బతిమాలి, యింటి

పట్టునం బడినాత్మని పట్టుమనుచుఁ
గుడిచి కూర్చుండనీయఁడీ కుత్సితుండు
రేయిఁ బవ లెల్ల లోకముల్ ద్రిమ్మరంగఁ
జెప్పి పంపించుఁ దనమాట చెల్లుననుచు.

ఆఁడు తోడుఁ బుట్టినవాఁడు కాఁడొ
ఆఁడువారల యగచాట్లు నాలకించి
యాదరింపఁడు, స్వర్గంబునందునున్న
వేల్పు సానులగతు లిట్లు నేగుచుండె.

అంచు రోషించి మంత్రరుద్ధభుజంగమువోలె, నాభుజంగి
చేయునది లేక నిట్టూర్పు విడచి——

వదలలేక వదలలేక వదలి ప్రియుని
బాహుపంజరమ్ము నుండి బయటఁబడుచు
బాష్పసంరుద్ధకంఠయై పలుకలేక
యూర్వశీకాంత దేవేంద్రు నొద్దకంత—

తడఁబడు నొల్లని నడతోఁ
విడివడి క్రీలాడుచున్న వ్రీలిన జడతోఁ
సుడుగని యూర్పుల వడతోఁ
దుడుకోకఁ గన్నట్టుచున్న తొడతోఁ జనియెన్.

అచటి మిన్నేటినారను సరుగు నాకు
నిసుకతిన్నెల నెలరాలయిండ్ల నాట
పాటలందు మునిఁగి తేలు స్వైరిణీ జ
నమ్ము దేవకన్యా నివహమ్ము గాంచె.

సురను నాచేరఁ దెగఁద్రావి సోమముట్టు
మైమఱచి నేలపైఁ గూలి మరులు కూస
రాగములుతీయు గోవాంద్ర నాగరస ని
మగ్నతను జూచి యూసడసుయుఁడ నైతి.

నాక యిద్దరినున్న మధూక వనముఁ
బాసి వచ్చు సుమాళంపు నగరు తావి
నాసికాపుటిఁ జేరి యున్మత్తుఁ జేయ
దిగ్భ్రమాకులుండ నగుచుఁ దెన్ను దప్పి.

చక్కని రాచబాటఁబడి సాగుచుఁబోవ నశోకవృక్షముల్
చిక్కని పూవ్వుఁదేనియలు చింది పయింబడఁగార్చు చుండఁగా
మక్కని జంపుజొంపముల మాటున వ్రాగిన పూవ్వుగుత్తులున్
జిక్కణ్ణివై నరీతి విరఁజిమ్ముచునుండెను గమ్మతావులున్.

చల్లని మార్గికుల సీడను
మల్లాపచునుండ మార్గమశ్యమునందున్
దెల్లని యుసుపుల దొడిగిన
గల్లంతులమారి జాణ గకవిక సవ్వోన్.

వలిపంపుఁ జీరఁగట్టియుఁ
గలపంబునుబూసి కర్పికారముఁ జెవులన్
సెలయఁగ సొగసుగ నిల్చిరి
సలభీపార్శ్వంబులందుఁ బల్లవపాణుల్.

కలకల నవ్వుచు దిశలన్
గలకలమను నెమ్మొగంబు కాంతులు పర్వన్
గలకంఠస్వరములతోఁ
గలవాణులు పాడుచుండఁగా విని చుంతన్.

రాచబాటను విడనాడి పక్కనున్న .
చందికాంతశిలాచయస్థగిత మైన
వీథిఁబడి పోవుచుండఁ దివిష్టపమునఁ
గానరాని విస్తారముల్ గానిపించె.

శ్రోత్రియులవరుఁడైన సోమయాజులు సాని
కొంప తల్పులు చేతఁ గొట్టుచుండ
వీరగంధముతోడఁ బెనఁగి కూలిన మల్లు
సానివాడఁ బచారు సల్పుచుండ
యజ్ఞయాగాదుల నాచరించిన యోగి
రోపడంపుల యిండ్లఁ గోయుచుండ
నిటిలించి తపములో నెగ్గిన జటిలుండు
బొజ్జుగుబోటుల పొఁజు పొంతనుండ

దారి తెలియక జడదారి తారుచుండఁ
గొఱచె తెలగంటి కన్నె గన్గొనుచుండ
వనుపుకాఁ డట్టె పెడవవ్వ నవ్వుచుండ
సల్లకల్లోలమై యుండె నాకపురము.

విసవిస సోమయాజి యొకవీథిని బోవుచు నిశ్శ్వకాంతత్రో
గుసగుసలాడుచెల్లఁ గని కోపనగావుస సోనదమ్మయున్
బుసబుసలాడి భూస్థలిని బోకడ ద్రిట్టివియున్నెయంచుఁ దా
దసతస ప్రాటిర మొకదానిని దాకెను దొంగదారినిన్.

ఎదురగు మదిరాక్షుల కే
నొదిగి యొదిగిపోన నారి యూర్పులనలిచే
మదిరాసన వాసనచే
మది మరిగోలేక తాపసుకూలుగ నుండెన్.

ద్వితీయాశ్వాసము

అంత నా గబ్బుగొట్టుటచే నుక్కిరిబిక్కిరియైనటులుండి యేమియుం దోఁచక, నే నిటునటు పోయి పోయి, కొలువుఁ దీర్చియున్న వేలుపు సురత్రాణిహజారము జేరి, మణిమయ పట్టభంగమ్ముల భంగమ్ము నందక ద్వారికులం ద్రోసికొని, హిందోలగంబుఁజొచ్చి విలోకించుడు—

ప్రాచీనబర్హి విలసత్
ప్రాచీ దిక్పాలకుండు దగఁ గూర్చుండెన్
ప్రాచీన బర్హి పీఠిని.
వాచంయమి గణము గొల్వఁ బ్రాభవ మొప్పన్.

మోళికట్టెడువాని మోచేయికడనుండు
కోలెమ్ము కోకపుక్కి గునిసియాడ
దనుజుం డొనర్చిన దండచే మచ్చలు
పునుఁగు పూఁతలలోనఁ బొనుఁగుపడఁగ
జారుచుండిన యాఁడు సవరించుకొని తుంబు
రుండు పాటలు పాడి యొప్పుచుండ
తెఱగంటిబోటులు తెఱచిన కనులతో
వింజామరలుపట్టి వీచుచుండ
రాజసంబు దీపింపగా భ్రాజమాన
విమల చింతామణీ భద్రపీఠమందు
సంగజాలలు సందడి సాగుచుండఁ
కొలువుఁదీర్చి మహేంద్రుండు గూరుచుండె.

భోగములాసఁజేసి చనిపోయినపిమ్మట వానిఁ బొందఁగా
యాగము లాచరించిన ధరామర దీక్షితకోటి పుంగలన్
గాగర కొంగుదాఁకునటు గంతులు వైచెడి స్వర్గ వారకాం
తా గజదంత దంతురిత తాండవకేళిని గంటి ముచ్చటన్.

తెఱగంటి దొరనుఁ జూచినఁ
దిరముగ సందేహ మొండు దీరెను నాకున్
దెరఁ దీసిసభాత్రిగ నా
తెరఁగును విస్పింతుఁ దేట తెల్లముగాఁగన్.

పార్శీస బర్హా వన్నెవాసికినెక్కి
దేవతాపతి దేశ దేశములను
"పార్శీసబర్హా" శబ్దమ్ము జానుతెనుంగు
భాసయందుసజేసు బాఁతనెమిలి

చిత్రచిత్రింబుగాఁ జిత్రింపఁబడియుండు
వేలకన్నులు బర్హా పించమందు
వేఁ గన్ను లుండెను వేల్పు తూలికమేస
నన్న వదంతిని సందెదాస

సకట నశ్వాశ్వమునుబట్టి యంకురించె।
గాపురుషయోగ్యమైనట్టి కథ యొకండు
వేయి గన్నులు నాకు గన్పింపలేదు
పొడలుమాత్రము గన్పించె నొడలినిండ.

పౌరాణిక గాథా ప్రబంధసబద్ధములయిన యిట్టి కథలు పెక్కులుగలవు. వానిలోఁ గొన్నింటి నిట వివరింతు, దత్తావధానుండవై యాకర్ణింపుము. ఆకర్ణించిన పిమ్మట సత్యంబు బోధపడఁగలదు—

ధరణీంద్రుఁడైనట్టి దశరథున కరదం
బులు పది గలవంచుఁ బలుకునటుల

దైత్యేశుఁడైనట్టి దశకంఠునకుఁ గంఠ
ములు పది కలవంచుఁ బలుకునటుల

దితిజసేనానియౌ త్రిశిరునకును మూఁడు
తలలు గలవటంచుఁ బలుకునటుల

ఋసి.పుత్రుఁడైనట్టి ఋష్యశృంగున కొక్క
మనుబోతు కొమ్మొండె నని యెడునటుల

వినుము ప్రాచీనబర్హి కి వేయిగనులు
కలవని పురాణములు పల్కఁ గంఠమె ట్టి
వేయికన్నులు నాకుఁ గన్పింపలేదు
పొడలుమాత్రము కన్పించె నొడలినిండ.

మాండూక్యముని లోకమాన్యుండు మాండూక
మునకు జన్మించినాఁ డనెడిరీతి
సుశ్లోక చరితుండు శుకయోగి శుకిగర్భ
మున సంభవించినాఁ డనెడిరీతి

మహానిత్యబ్రహ్మచారియైన శౌనకబ్రహ్మర్షి
శునిగర్భమునఁ గల్గె ననెడురీతి
అఖిలాస్త్రసంవేదియైన యశ్వత్థామ
యశ్వసుసకుఁ బుట్టె ననెడిరీతి

వినుము ప్రాచీన బర్హి కి వేయిగనులు
కలవని పురాణములు పల్కఁ గంతమెఱ్ఱి
వేయికన్నులు నాకుఁ గన్పింపలేదు
పొడలుమాత్రము గన్పించె నొడలినిండ.

అప్పుడు త్రివివలోకేశ్వరుని సన్నిధి సంతర్వాణి ద్వయం బునకుఁ బ్రచండవాదంబు ప్రవర్తిల్లుచుండె. ఎవ్వరని యచటి వారి నడుగ దేవగురుండగు బృహస్పతియు, స్మృతిరచయిత యగు మనువని నా కెఱిఁగించిరి. నేనును వాదంబేమియో, యెట్లు ముగియునో యని వేడుకపడి చూచుచుండ, దేవగురుం డావేశముతో మనువు నుపలక్షించి యిట్లు ప్రశ్నించెను—

ఓరక యుండలేక యెటులో స్మృతియొండు లిఖించెనన్న చో బేరుప్రతిష్ఠ వచ్చునను వెంపరి వేడుకవ్రాసితొక్కో? మీ భారతవర్షమందుఁ దలవంపులుగల్గఁగఁ బండితాళికిన్ దీరని హైమనస్యము గదించుచుఁ దత్ప్రజ కెల్లకాలముఁ.

జాతులఁబట్టి మేము స్మృతిసంహితలన్ రచియింపలేదిటన్
జాతులఁబట్టి తప్పులు విచారణఁ జేయము శిక్ష చెప్పఁగన్
జాతులఁబట్టి ధర్మము ప్రచారముసేయము బందుకట్టి నీ
భూత దయాగుణంబునకు మోదము నందిపిఁ దెప్ప నేటికిన్ !

అజ్ఞాను లొనరించు నపరాధములకెల్ల
నతిమాత్ర శిక్షలు న్యాయమయ్య ?
జ్ఞాను లొనర్చు దోషముల కన్నింటికి
నామమాత్రపు శిక్ష న్యాయమయ్య ?
ఒకరీతి నేరంబునకుఁ బెక్కురకముల
దండనల్ విధియింప ధర్మమయ్య ?
భరతవర్షమునందుఁ బ్రజలకు ధర్మైక్య
సంచారమును మాన్పఁ గాడియయ్య ?

ఆంధ్రులను మ్లేచ్ఛజాతులయందుఁ జేర్చి
ప్రాసిపెట్టితివిదియేమి పాపమయ్య ?
ఆంధ్రజాతి గూరిచి యెట్టి యానుపాను
తెలియకుండంగ స్మృతి నేల పలికితయ్య?
వానవంగుళ్ళకోర్చి రే బవలు తెప్ప
వాల్ప కూడిగం బొనరించు ప్రాతలకును
ప్రాత, యొంటి, పొల్లును ప్రతిష్ఠలంబ
టుంచుఁ జెప్పితి విదియెట్టి న్యాయమయ్య ?

భద్రముఁ గూర్పఁగాఁ బ్రజకు వ్రాసితి నీ స్మృతి నందువయ్యయో!
శూద్రునకున్ ధనం బమర క్షోభపడున్ జగమెల్లనంచు నే
మాత్రి రచించితో మనుజమాత్రుఁడు కాఁడొకో శూద్రుఁడక్కటా!
శూద్రుఁడవీవొకో! లేక మరి శూద్రుఁడొకో! చెప్పు సురేంద్రుసన్నిధిన్.

ఒక్కటి యడిగెదఁ జెప్పుము
యొక్కటి ''శూద్రంతు కారయేద్దాస్య'' మాటఁ
జెక్కరణిఁ స్మృతి వ్రాసితి
నక్కటికము నీకు సుంతయైనను గలదే?

కటికవానికిఁ గల్గు నక్కటికమైనఁ
గానరాదు నీయెడల మహానుభావ!
ఋషివి యెట్లైతి వేగతి స్మృతిని వ్రాసి
ధర్మనిర్ణయమ్మును జేయఁ దగితి వయ్య?

గరుడ గంధర్వ కిన్నర కింపురుషముఖ్య
నానాప్రథిత దేవయోనివితతి
జాత్యంతరు లనేక శతవర్షములనుండి
యిందొక్కచో వసియింపలేదె?
పక్షపాత విశిష్ట శిష్టస్మృతుల నేము
రచియించినార మే క్రమముఁదప్పి?
ఐకమత్యముతోడ నన్నదమ్ముల రీతిఁ
జరియింపలేదె పొచ్చెంబులేక

ప్రజలయం దెచ్చులొచ్చులు వర్ధిలంగ
స్మృతులు వ్రాయించు భూపతుల్ స్మృతులువ్రాయు
పండితావళియున్న భూమండలంబె
యదుపులేనట్టి మ్లేచ్ఛ రాజ్యంబు సుమ్ము.

ప్రజల సమదృష్టితోఁజూచి రాష్ట్రమందు
నీతిబాధలు లేకుండ నీతిగల్గి
ప్రజలఁబ్రోచుట రాజధర్మంబు కాని
పక్షపాతంబుఁ జూపింపఁ బాడియౌనె?

ఈ సూటిపోటు మాటలకు మను వ్యలికిపడి క్షణకాలం
బాగి యీ విధంబుగాఁ జెప్పఁదొడంగె—

అప్రతిమాన బుద్ధిధనులై స్మృతులం దలకించుసేయు మా
విప్రులు కొందఱట్టె పలవించి కడున్ బలవంతపెట్టఁగా
నప్రతిభుండనై జడుఁడనై స్మృతి వ్రాసితి నన్ క్షమింపుఁడీ
క్షిప్రగతిన్ బ్రమాదపడి చేసినకార్యముగాన గీష్పతీ!

అనువాట లాలకించుచు
ననిమిషగురుఁ డంతఁ బల్కె నాత్రేయుతోడన్
వినుమని శ్రద్ధాభక్తుల
మనువు సమాచింపనుండె మక్కువతోడన్.

. కల్లారితనముఁ బూనకు
మిల్లిదిగో ! దివ్యదృష్టి యిచ్చెద నీకున్
మెల్లన భారతదేశం
బెల్లన్ గనుగొమ్ము నిన్ను నేమను కొనుచో.

నేను భారతదేశకష్టగాథాప్రపంచమంతయు నెఱింగిన వాఁడ నగుటచేతను, మనువు బృహస్పతివాక్యంబులు పూర్వపక్షంబు సేయనేరక డిల్లపడియుండుటచేతను నటనుండ కోసి యగిడివచ్చుచు స్వర్లోకంబు వీక్షింప బయలుదేర—

హిమవాలుకార్ద్రగీతతి
సుమసూనీ మిళిత లలిత శుభ్రామృతవై
శమితాధ్వోరు శ్రమవై
ప్రమదోద్యానంబునుండి పాఱుచునుండెన్.

ఆ సెలయేళ్ళ గట్టుకడ యంచుల వెంబడి సాఁగిపోవఁగా
నానవయోనులైన వివిధాగమతండము జాగరూపులై
కాసెలబిగ్గఁగట్టి మడిఁ గట్టుచుఁ బాదులుత్రవ్వి నీరమున్
దోసెలఁబోసి పెంచు ప్రువ్వుదోఁటల కాపరిమూకఁ జూచితిన్.

నందనోద్యానము

నందనముఁ జూచు కోర్కెలు సందడింపఁ
బారిజాత పరిమళంబు దారిఁజూపఁ
గమ్మతావుల గొజ్జంగి కాల్వదాఁటి
నందనోద్యాన వనసీమయందుఁ జొచ్చి.

ఒకపంక వీక్షింప నుత్పల్లసౌవర్ణ
పంకజాత పరాగ పంకిలంబు
ఒకచాయఁ గనుగొన్న శుకశారికానీక
కోకిల కాకలీ కూజితంబు
ఒకప్రేవఁ బొడగన్న వికచమందార పు
ష్ప మరంద గురు ధురీ ప్లావితంబు
ఒకకోనఁ బరికింప నురువేపధుఃగ్లాని
సంహారకసమీర చాలితంబు

మధురవేణు వీణాగాన మండితంబు
సైైరకేళీ సహారిణీ సంకులంబు
విటవిటీ నటీసట పరివేష్టితంబు
నందనోద్యాన మానంద మందిరంబు.

తడవ్రలనాఁటనుండియును డాపసవృత్తిని బూనియున్న నా కడవులె యాటపట్టులయినందునఁ దన్మృగపక్షిజాతులం దుడుగని నేస్తముంగలిగి యుండుటచేతను సంభ్రమంబునన్ వెడలిచి నందనోపవనవీథులు చూడఁగ నాల్గుమూలలఁ.

అంతట నాగుబ్బగాఁ బెఱిగిన పూఁబొదరింట్లు, పూఁబొదరింట్లనుండి, పూఁదేనె దిగఁగ్రాపి మత్తిల్లి వెలువడు తేఁటిపోఁజు, తేఁటిపోఁజు రొద కులికిపడు బిత్తరికన్నులు, కన్నుల

నెన్నాడు గోవాంధ్రమునుగ్గి నిత్యకల్యాణము పచ్చతోరణమై
వెలుంగుచుండ నే నిటునటు తిలకించుచుండ—

కొమ్మ్నలొన్గొక పొదరిల్ల గ్రుమ్మ్నలైవ
నంగ మొలతోో సురాంగన యంగవైచె
నంగదట్టము విడివడ్డ నంగరాగ
మంగహారముచేఁ జాలసంగవింప.

గుబ్బలిమాటునఁ సురలకోసము పెట్టిన యొక్క- యంగడిఁ
గబ్బలికన్నె చెన్నుఁగని కై వణఁకఁ సుర చింది ముంగిటఁ
జొబ్బిలఁ ద్రాగుఁబోతు లటసోలుచుఁ దూలుచునుండ దారి పె
న్నుబ్బలియైన నందనము నొక్కెఁడఁగంటిని తీచ్చపాటుతోో.

జాకుసిగలోన గేదంగిసరులు తురిమి
జారుపయ్యెంటలోన మందార ముంచి
నీటుతోో నెలకట్టుపై నిక్కినడువఁ
జారణస్త్రీ యొకత కాలుజారిపడియె.

తీఁగ తూఁగుటయ్యాలలోఁ దేఁగబోఁదీఁ
గుడి జోడుగ నొక వేల్పుకోడెకాఁడు
కోఁగిలింతల పొంగులోఁ గాలుజారఁ
గేకిసల్ గొట్ట నెడకాంధ్రు క్రిందఁ బడియె.

ద్వి తీ యా శ్వా స ము

పన్నీటి యేటిమీఁదను
బ్రిన్నని యొక్కదొన్నె పైభాగమునఁ
గన్నులు మూయని కన్నియ
కన్నుంగవమాయు కోడెకానిం గంటిన్.

పారిజాత సంతాన పుష్పముల నేరి
తెచ్చి మేలి గేదఁగులతోఁ దెప్పఁగట్టి
పజ్జఁ బాఱాడు గొజ్జంగి వాక విడిచి
తెప్పనిమీఁద సచ్చరలేమ తేలిపోయె.

కాతరభావ మేమియును గన్పడనీక యధేప్సితంబుగాఁ
గేతకి కుంజపుంజముల బ్రీకేవల నావల సంచరింపుచున్
జేతులు చేతులుం గలిపి చిక్కఁరు బొక్కఁగాఁగ స్త్రీలతోఁ
బాతరలాడుచున్న మగవారలఁ గాంచితి నాఁకతోఁటలో.

కామశాస్త్ర నిష్ణాతల గబ్బితనము
కళలుజార్చెడి నోక్క పకుంబునందె
షోడశకలానిధినిబోని బ్రోడ కౌర !
వేల్పు జవరాండ్ర పొలయలక్క బేరజంబు.

విరుల తేనెసోనలు వెలివిరియుచుండ
కరుల మదధారలోడికల్ గట్టుచుండ
భ్రమరకాంతలు నివ్వాళిఁ బాడుచుండ
నవ్యవైఖరిఁ బొడకట్టె నందనంబు.

నెల్ల గారుఁ జూచి నెల్ల జక్కి–నిజూచి
కల్ప పంచకంబుఁ గనులఁజూచి
సంజనోపవసము నాల్గుమూలలుఁజూచి
వేల్పుపోఁజుఁజూచి వెడలుచుంటి.

ఇంతలోఁ బడమటిదిక్కు–నకుఁ బ్రొద్దుచాలఁగై వ్రాలు టయుఁ, బెద్దతడ్వు విరామంబులేక నలుదిక్కు–లు మల్లాడు టయు, విపరీతంబులు పెక్కు–ఁజూచి మనంబు చెదరుటయుఁ, జేయునది లేక–

కొంచెము విశ్రాంబును
గాంచఁదలఁచి యొక్క చెట్టుకడ కేగంగాఁ
బొంచి లతాంగి యొకత నా
వంచకురా నా సొంపోడఁ బల్కఁ బని నిటులన్.

ఇంపగు యువతీ యువకులు
క్రందుగ నున్నట్టిచోటఁ గన్పించ రహిన్!
చిందులు తెగఁద్రొక్కెఁడి కసి
గందులు పచియించుమమ్మ కారణ మన్నన్.

స్వైరవిహార నిష్ఠమెయి సర్వదిగంతర దివ్యదేశ సం
చారముఁజేయు మాకు గృహచారము చాలక సంతుగల్గినన్
వారలనెల్ల గన్న మగవారికి నిర్వ్యము కాని పెంచు నా
చారము లేదు స్వర్గమున సత్యముఁ జెప్పితినంచు నామెయున్.

ఆలకింపుము స్వర్గలోకమందునున్న
మానినులయందుఁ బెండ్లిండ్లు లేనికార
ణమున మరులెత్తి మర్త్యలోకము, దేశ
దేశముల పయింబడి నారు తిరుగుచుండ్రు.

మగనాండ్రిచ్చట నుండరు
మగనాండ్రన్నక దెలియదు మాబోంట్లులకున్
మగవాండ్ర మనుచు మాపై
మగబీరముఁ జూపరాదు మా మగవారల్.

అని నిష్కపటంబుగా వచియింప స్వర్గలోకనాగరికంబునకు నాలో నే నేవపడి, యేమిచేయుటకుఁ దోచక, మెల్లన లేచి, ప్రక్కకొదిగిపోవుచుండ సురాంగన నన్నుఁజూచి కేరింత లాడ నిట్లు దలపోయఁదొడంగితి–

కల్లనిచ్చెడి చెట్లకుఁగల్లు గౌర
వంబు పెఱవానికిని లేదు, వజ్రిమ్రోల
గజ్జెకట్టెడి బోగంపుగరితకున్న
పలుకుబడి కాసరాదెట్టివారి కిందు

ఇండ్లో యున్నవి కాని యిల్లాండ్రులేరు
బాగు! శివ! శివా!! యిది వట్టి భోగభూమి
యుండరాదిందు మావంటి యోగులకును.

మిన్నేటిగట్టుపై మిడుకుదునందునా
కొంచెకన్నియ లీతగొట్టు చోటు
నందనోద్యానంబునందుందు నందునా
గోవాండ్ర గమిగుంపు గూడుచోటు
పొన్నాని పొవరిండ్లఁ బన్నుందునందునా
కాముకీ కాముకుల్ గలియుచోటు
కొండనెక్కులలెక్క కూర్చుందునందునా
చొరవతోఁ బ్రోయాండ్రు తిరుగుచోటు

కానమిటఁ జూటుచోటొక్క జేనెడైన
మాని జనవాస యోగ్యమౌదాని నకట !
రాగు! శివ! శివా!! యిది వట్టి భోగభూమి
యుండరాదిందు మావంటి యోగులకును.

అని తలంచుచుఁ జేతికందు దూరంబులోనున్న పరిష్కృత నిష్కాటంబునుజేరి, కృష్ణాజినంబు సెజ్జగాఁజేసికొని నాఁటిప్రొద్దిగ్గఁ జూచినవింతవింతసంగతులనుగూర్చివిచారించుకొనుచు, నిదురంబోయి, సర్వభూతమనఃప్రియంబగు నుషఃకాలంబునలేచి యమరనదికింజని కాల్యంబులఁ దీర్చికొని, చల్లనినీటస్నానంబాడి మెల్లని పరీమళవాయువులచే సేదఁదేఱి, కపిపాలనున్న భస్మంబునుదీసి, యన్యమనస్కుండనై, మైనలందికొని చూచుడు భస్మలేపనంబు, పుప్పొడిపూఁతయయ్యె.

ద్వి తీ యా శ్వా స ము

నేను దిగులుపడి, నాకంబు విటవిటే భోగ్యంబుకాని, మానిజన
వాసయోగ్యంబుకాదని యెంచి వైళమ భరతఖండంబునకు
రాఁ బ్రయాణోన్ముఖుండ నగుటయు—

భస్మలిప్తంబైన బడుగు దేహపుకాంతి
మంచుకొండలమంచు సంచుమించ

మధుర వీణాగాన మహిమంబు గంధర్వ
యువతీజనంబును నుదుటపఱప

ద్రుతతరంబైనట్టి గతి చాకచక్యంబు
కాయసిద్ధిని జూటఁ గల్గుచుండ

సంస్కృతవైయాఘ్ర చర్మసంత్యాగంబు
నిస్సంగతత్వంబు నెఱపుచుండ

త్రిభువనవిహారి నారద దేవమౌని
సంగరహితుండు. శుద్ధాంతరంగమూర్తి
మోమునై మందహాసంబు మోసులెత్తఁ
దత్క్షణంబ నాప్రమోదఁ బ్రత్యక్షమయ్యె.

వయోవృద్ధుండును, గుణప్రవృద్ధుండును, ప్రబుద్ధుండును, సంకల్పసిద్ధుండును, అనుకంపాబద్ధుండును నగు వీణావాదన విశారదుం డగు నారదునకు నమస్కారముఁ జేసి, నావచ్చిన కార్యంబు విన్నింప, నారదుం డర్ధనిమీలితాక్షుండై యిట్లనియె—

సూ త పు రా ణ ము

నారద సూతర్షి సంవాదము

అదె ! కంటివె ! మందాకిని
యిదె ! త్రిదివక్ష్మోణి వీరలెల్లను సురల
ల్లదె ! నందన వనవాటిక
యిదె స్వర్గమని బలుకఁబడియెఁ బురాణములన్.

పక్ష్మముల్ కుఱుచలై పనుపడఁ బరులకు
గనుఁ దెప్పలార్చుట గానరామి

ఇవముచే రేఁ బవ లివతళించుటచేతఁ
జెమట చి ష్టడి దరిఁజేరరామి

కూటియెద్దడి మాన్పకొఱకునై పదుపాట్లు
ముసలితనంబును మూలఁద్రోయు

దృఢగాత్రులగుటచే మృతినొందునందాఁక
వార్ధక్యపదవి చేపడమిచేత

ననిమిషులనంగ నస్వేదులనఁగ నిజ
రు లనఁగఁ ద్రిదశులన యోగదూషికెక్కి
స్వర్గలోకాకులు పురాణచయమునందు
వాసి కెక్కిరి సర్వప్రపంచములను.

ఇంతియె కాక త్రివిష్టపశబ్దార్థముంబట్టి యింద్రుఁడు
ముజ్జగంబుల దొరయని ప్రసిద్ధి వడసెఁగాని బాహుబలంబుచే
లోకత్రయంబును జయించికాదు—

ద్వి తీ యా శ్వా న ము

అసవిని నేనిటు వాకొని
తిని : నారదమూని ! భారతీయులకును స్వ
ర్గ నివాసులకును నే స్తం.
బును జుట్టుతికమును రాకపోకలు గలవే ?
లు

ఓ త్రికాలజ్ఞ ! ధర్మసంయు క్తచరిత !!
అరసి పచియుంపుఁడి, సురశబ్దార్థమేమొ !
ఎఱుల సురలైరో నాకొకులెల్ల దొల్లి !!
యాతుధాను లెట్లైరొ సురారులెట్ల !!!

అసుకులనెడి నామంబెటు
లసురవిరోధిచయమునకు లభియించెను దా
పసవర ! పుణ్యజనులు రా
క్షసులన నుతికెక్కి రేమికతమునఁ జెపుఁడీ.

అంత దేవర్షి చంద్రుఁడయిన నారదుండు తెలివివాని మోమునతో ననున్నుఁదిలకించి సాభిప్రాయంబగు మందహాసంబుఁ జేసి యిట్లనియె.

బహుళశృశంసుఁడై పరమ పాపపరుండయి పాకవైరి దు
స్సహమగు బ్రహ్మహత్య నెటి సల్పి పదచ్యుతుఁడైన దేవతల్
"నహినహి దేవలోకమున నాయకుఁడౌటకు నర్హుఁ"డంచొగిన్
సహరుషుని గ్రోఁతెచ్చి సురనాథునిజేయుట నీవెఱుంగవే.

కొమరుప్రాయమునాఁడు కుంతి భోజునిపుత్రి
సూర్యోపగూహన సుఖము కనదె?
పుత్రార్థి మాద్రి యశ్వులఁబొంది రహి నొక్క
పర్యాయ మె కవలఁ బడయ లేదె?
మేనకా కనకాంగి మాని విశ్వామిత్రు
నెట్టన గిరిగీసి నిల్పలేదె?
పుంజికస్థల యెడల పులకరింపఁ బురా
పుని గూడి ప్రొద్దులు పుచ్చలేదె?

దశరథుఁడును ముచికుంద ధరణివిభుఁడు
దిక్కు-మాలిన దేవతల్ దేవురింప
వచ్చి బాసటలై నిలువంగలేదె?
పొంగెమున్న దే యని యేల ప్రశ్నఁజేయ?

సురయనంగ మద్యంబు తత్సురనుద్రావి
వినుతి కెక్కిరి సురలను పేరిచేత
సురను నొక్క-నాఁడేని మూఁమూఁడుకున్న
కారణముచే ననురులైరి కడమవారు.

ఆ ర్తరక్షాపరాయణు లవ్వుటచేత
వాసిఁ గాంచిరి రాక్షసప్రవరు లనఁగ
యాతనా ప్రాణివితతిఁ గాపాడుకతన
యాతుధాను లనంగఁ బ్రఖ్యాతిఁ గనిరి.

ద్వితీయాశ్వాసము

అటమటోంబ్రుమును దుండగీం బ్రచరించు
ధర్మపీడలు దప్పించి ధర్మపరుఁ
బ్రోచువారు గావుఁ నైరి పుణ్యపురుషు
లనుచు నారదుం డడిసయంత నేను.

తెల్లంబోయి పౌరాణికగాథలందు రాక్షసులం గూర్చి
కర్ణకఠోరంబులగు కథలు కలవవియెట్లన్న-

క్రూర సమీకరంగమునఁగూడి చలంబున దేవదానవుల్
పోర జయాభిలాషులయి పోయి పరాజితు లైరి దైత్యు ల
వ్వారినిగూర్చి దేవతలు వారక బ్రాసిరబద్ధ సంగతుల్
గారఁజేయలేని యొకకార్యము కల్గున లోకమందునన్.

గెల్పోటముల నొక్కపొల్పునఁ జూచిన
వృత్రాసురుఁడు తత్వవేత్తకాఁడె?
రణనీతిబద్ధుఁడై ప్రాణముల్ వాసిన
స్వర్ణనేత్రుఁడు నీతిశాలికాఁడె?
కాపట్య మెఱుఁగియుఁ గాశ్యపి నిచ్చిన
బలిదైత్యుఁడు వదాన్యవరుఁడుకాఁడె?
సమగ్రీత వేదవిజ్ఞానధనుండైన
విశ్వరూపుఁడు వేదవేత్తకాఁడె?

న్యాయమగునె నీతండ్రికు లాడుమాట
పాటిసేయుట నీవంటి పండితులకు ?
పక్షపాత భూయిష్ఠమా పాఠములను
ప్రాసిపెట్టెను దేవతా వందికోటి.

అనినయసంతరమునారదమహాసేంద్రుకడకెలవంది, మనో వేగంబున భాగీరథిందాటి, కైలాసంబు త్తరించి,హిమవంతంబు నతిక్రమించి, భారతవర్షంబుజొచ్చి, నాకై యెదురు చూచు చున్న వాలఖిల్యాదులకు సర్వంబునివేదించి, యామంత్రణంబు వడసి, యతిజవంబున నా యీ యాశ్రమంబును జేరి యథా స్థితిగా భగవత్కాలక్షేపముం జేయుచుంటినని చెప్పి పిమ్మటి కథ వచియింప నుపక్రమించె.

పెల్లుల వలస

కాలము మంచిదై వివిధాగా దెగబంటిన పుట్టపైరులే
చాలవు పొట్టకూటికయి స్వర్గమునందు వసించువారికిన్
నాలుగు రెండుమాసములు నాతముకూడ లభింప దాపయిన్
గూలియు నాలి చేపడదు కొంచెమునైతము చెప్పనేటికిన్.

ఈతి బాధలు గల్లుచో నింక నేమి
కీలదు? సల్లవో! గ్రుక్కెడు గంజియైన
బొక్కెడు పేర్చి మెతను బుట్టబోవ దందు
నిట్టినాడికము నొక్కయేడు నందు.

వేసిన పైరెల్ల మోసులెత్తకమున్నె
సంగోరు తినివేసె జట్టిమిడుత
ఏడాదిపొడవున నివతళింపఁగ భూమి
విసివడ్డ సాఁబాలు సుడిసిపోయె

ముక్కాఁరుపంటలు ప్రమక్కిపోవఁగ నిట్లు
పట్టెడు కలియైనఁ బుట్టదయ్యె
వలిచుట్టఁ బెట్టంగ నడగండ్ల కడగండ్లఁ
గడుపు కకూఁర్తియుఁ గడవదయ్యెఁ

ప్రజల కన్నపానీయముల్ వట్టిపోయెఁ
గంటికిని గూర్కు కఱవయ్యెఁ గానికాల
మరుగుదేరంగఁ గటకటా! యమరపురిని
దుర్భరంబైన దుర్భిక్షు తొడరినపుడు

కాపులు పడిగాపు లగుచుఁ
గూపెట్టుచు జేని కొలుపుకూటములఁ జొరఁగా
నేపనికై వచ్చిరిరని
కాపులఁ ప్రశ్నింపఁ డెంత గామిడి యతఁడో.

ఎత్తికోళ్ళకు కనికరం బెనయ లేదు
మెత్తుకోళ్ళకు మది జాలిఁ బొందలేదు
వేడికోళ్ళకు దయ యుద్భవింపలేదు
ముజ్జగంబుల దొగ యెంత ములుచవాఁడో.

పలుకరింపని దొరవడక బాఅడజూచి
మూతి బిగడబట్టి లోలోన రోతపుట్టి
నాదరింపని జేని గాజ్యంబు దొలగి
వలసపోవుటే మిగుల సంభావ్యమనుచు.

ప్రేమ్పజేని దివాణంబు విడచిపెట్టి
వెంటు దెఅగంటి మూడకలబంటు లపుడె
గుసగుసలువోయి యొకచోటు గూడి మాడి
పట్టబట్టరి యెటకేని వలసపోవ.

అంత దేవతానీకమ్మునందు గొన్ని
తెగ లయోనిజప్రభృతులు తెగువజేసి
యిళ్లు వాకిళ్లు తెగనమ్మి గొల్లుమనుచు
పవి యొకసారి నాకంబువంక జూచి.

తరతరంబులనుండి తనివోవగాజేయు
సుఖనిచ్చ చెట్లను సురుగుకెట్లు ?
బెదరించి యందందు బెల్లించుకొని తెచ్చు
హవ్యకవ్యములం బోనాడుకెట్లు?
మున్నాట యర్వది ప్రొద్దుల ముతపించు
వెల్లాటకత్తెల వీడుకెట్లు?
మందయానలతోడ మందాకిని మునింగి
విహరించుకోర్కెల విడచుకెట్లు ?

పండు వెన్నెల మాపులఁ బాయు చెట్లు?
గండుకోయిల పాటలఁ గడచు చెట్లు?
అనుచుఁ గన్నీటిజాలుతో వెనుకతిరిగి
బ్రేలుకాఁపడి మోమ్ముతో వెడలనెంచి.

మూటలు ముల్లెలుఁ దలలమోపి భరంబునఁ దొట్రుపాటులో
దోఁటలుదొడ్డనుఁ వదలిద్రొక్కి-సలాడుచు నందజేకమై
బాటలఁబట్టి పేరలపువాయఁగఁ బాటలుచొక్కి పాడుచున్
బూఁటలు రోజులున్ నడచిపోయిరి కొండల నేటవాలుగా.

అమరనది దాఁటి ముదిగొండ నవతరించి
కొంద తోటునటు పరికించి కొట్టకొనకు
భరతవర్షంబు వీక్షించి పట్టపవలె
మెట్టి రాంగిలేయులఁబోలెఁ బొట్టకొఱకు.

భరతవర్షంబుఁ జొరక యసురు లయోని
జప్రముఖ దేవయోనులు క్షిప్రగతిని
పశ్చిమాశాభిముఖముగాఁ బైనవైరి
కొల్లగొట్టంగ దేశంబు కొల్లయనుచు.

సింధు గంగా నదీ పుణ్యజీననములఁ
బూఁచికాచిన తరులతాపుంజములను
గలయఁ బరికింప మిఱుమిట్లుగొలుప నందె
నెలవు లేర్పఱచికొనంగ నిశ్చయించి.

పరమబుభుక్షుచే నవసి భారతభూమిని జొచ్చి పిమ్మట
సురలను తొంటిపేర్వాడిచి నూత్న సమాఖ్యను నార్యనామముల
బిరిగొనువేడ్కఁదాల్చి పిరివీకును మాని క్రమక్రమంబుగా
గురుతర కాయకష్టములకుం దలలొగ్గుచుఁ గీర్తికాములై.

చిదుగు కంపలన్నెల్లఁ బొదుపుగా నొకచోటఁ
బెచ్చుగాఁబెట్టి కార్చిచ్చుఁబెట్టి
పొడవుగాఁ బెరిఁగిన నిడుదచెట్టులన్నెల్ల
గొడ్డళ్ళచేఁ బడఁగొట్టివైచి
ఎండకన్నెఱుఁగక యివతళించెడు నేల
పై నున్న యాచారముల్ పాయఁద్రోసి
గుట్టమెట్టలుగాఁగ బిట్టుఁగా బడియున్న
పలుగుతూ లన్నింటిఁ దొలఁగఁబుచ్చి

భరత భూఖండలంబును వాసయోగ్య
మైనదానిగా నొనరించి యచ్చటచట
నార్య లగ్రిహారంబుల నవతరింపఁ
జేయ సమకట్టి యద్భుతామేయశక్తి.

జాంగలముల లాంగలములఁ జక్కఁజేసి
యెక్కలిని మిక్కిలి వసించు నిక్కఁజేసి
యార్యకౌమారవర్గంబు కార్యనిరతిఁ
గాత్రగడ్డతోఁ బల్లెలఁ గట్టిరంత.

ద్వితీయాశ్వాసము

చిఱుతామర కొలనువలెన్
బరిమితిలేకుండ వాకు వర్థిలుచుండన్
సిరిసంపత్తులతోడన్
బెజవారికిఁ గన్నుఁగుట్టె బెడిదంబగుచున్.

గండాడుక్రోల్పులుల్ గండరించెడిచోటఁ
గోరాడు నేనుఁగుల్ గూడుచోట

బుసకొట్టు నాగముల్ మసకలాడెడిచోట
గర్జిల్లు సింహముల్ కవియుచోట

అంపిల్లి వృషభముల్ అంకెనై చెడిచోట
మంపిల్లి తోడేళ్లు మరగుచోట

కారుదున్నలుకూసి కసవుమేసెడిచోట
కారుమబ్బులు తొంగి కలియుచోట

తిండికై వాల్మేకంబులు తిరుగుచోట
వత్సములును బాలురును మహోత్సవముఁ
బండెములు వైచికొని క్రేళ్ళు వారుచుండ
నూరువల్లెలు తలయెత్తి నొక్కటొకటి.

అంతకంతకు నీతి నార్యసమితి
వర్థిలఁ గులము పెద్దలు భావిగతులఁ
బాయకట్టులఁ జర్చించి బండుకట్టి
గట్టుదిట్టముల్ చేయుట కర్జమనుచు.

పాత్రులను బిలిచి బ్రహ్మ
క్షత్రియ వైశ్యులని యార్యసంఘంబును వ
ర్ణత్రయముగ విభజించుచు
సూత్రించిరి ధర్మకోటి నూరులదయచే.

నిత్యనైమిత్తిక నియమంబులను దీర్చి
భగవంతుఁ బూజింప బ్రాహ్మణులను

ఖడ్గధారలచేతఁ గంపకోటలఁగట్టి
కాపాడఁ బల్లెల క్షత్రియులను

వాణిజ్య గోపరిపాలన కృషులచే
బండారములనింప వైశ్యవరుల

నియమించి వేర్వేఱ నిర్దిష్ట కార్యముల్
జాగరూకతతోడ జరుపుచుండఁ

గూటియెద్దడిలేకుండఁ గొన్ని నాళ్లు
సకల సౌభాగ్యగరిమచే సాఁగ "మూఁడు
పూవు లాఱు కాయ"లనిన పోల్కి నెగడఁ
జూచువారికి నొడలెల్ల సొక్కఁబుట్ట.

బ్రాహ్మణుండు వేదపాఠంబు సేయంగ
క్షత్రియుండు రిపులఁ జక్కఁబఱుప
వైశ్యవరుఁడు కృషియు వాణిజ్యమును జేయ
నార్యసమితి యెసఁగె ననుదినంబు.

ద్వి తీ యా శ్వా స ము

పుట్టి పెరుగుచున్న బొట్టియలకు నెల్ల
నూత్న శౌర్యపటిమ నూరిపోసి
కుబుసమూడ్చినట్టి కోడ్రాచులఁజేసి
పెంచినారు కులము పెద్దలెల్ల.

మాంత్రికులు విప్రవసు లప్రమత్తులగుచుఁ
జెడని తంత్రంబుఁ జక్కగా నడుపుచుండఁ
జుట్టుప్రక్కల పొలమెల్లఁ జుట్టఁబెట్టి
కైవశముఁ జేసికొనినారు ఋత్రవరులు.

దేశం బీవిధముగ నై
దేశిక వీరభటులకు నధీనమయిన, నా
క్రోశముతోఁ బాకించి స్వ
దేశ మారాటపడుచుఁ దికమక లగుచున్.

ద్రావిడ యోధుల మంతనము

రచ్చబ్రహ్మానుర్రింద ద్రావిడమన్నెలు
రెడ్డిగములు నైచి గడ్డుదేరి
రెడ్డిగములఁ బిచ్చి యొడ్డోలగంబుండి
మాటలాడి రిట్లు మంతనమున.

వింటి మె వింతలు ? నిజముగఁ
గంటి మె యెపుడేని యిట్టి కార్యమ్ములఁ ? గూ
ర్చుంటి మె చేతులు ముడుచుక ?
బంటులమని ప్రల్లదీండు) పగ్గెలు కొట్టన్.

బొల్లి మొగమువిూఁదను నిల్పొబొట్టఁబెట్టి
రాలుచప్పల కెల్లను గేలుమోడ్చి
గంద్రగోళంబుఁ గావించు కల్లరీఁడ)
డాష్ట్యమును మాన్పకుండుట ధర్మ వగునె ?

దేశము మసయదికాదో !
దేకోద్ధరణంబు భాగధేయముకాదో ! !
దేశవినాశకులగు వె
దేశిక హాననంబు మన యదృష్టముకాదో ! ! !

అవిసి తే నెలుచిల్క- నమృతకల్పము లైన
పండ్లనిచ్చెడి వృక్షపం క్తిగల్గి
తమయంతనే క్షీరధారలు గురియించు
పొదుగులుండిన యాల కదుపుగల్గి

తావుల్ గుబుల్కొను పూవుఁదీవెల కప్ప
డంబుల పొదరిండ్ల డంబుగల్గి
తనసి నాఁగటికట్టు దాఁకకుఁ జేఁగఁ బఁపు
బలముగ్గ మంచి పొలముగల్గి

యెల్లకాలంబు పోషించె నింతదనుక
"నడుగనిదె యన్నమును బెట్టి దమ్మ"యైన
ననెడి సామెత వ్యర్థమై చనగ నిటి
మాతృదేశంబు మనమెట్లు మఱువనచ్చు?

కుళ్ళులేగి యీకరణిఁ గూడని కార్యము లాచరించుచున్
బాలలు బాలురున్ బెదరి పాఱగ బొబ్బలు పెట్టిపెట్టి గ
గ్గోలొనరించి దేశమును కొల్లియొ గొప్పయొ యాక్రమింప నీ
పోలిక నూరకుంట మనబోంట్లకు ధర్మమె? రాజకర్మమే?

సమరు బెదురులేని నాయంకులెందఱో
సొంత నాడు కొఱకు వంతదక్కి
ప్రాణపడ్డసులుల విధముగాఁ బోరాడ
నేర్చువారు కలరు నిశ్చయముగ.

ఇప్పుడె మనమెల్లరమును
జప్పుడుగాకుండ వైరి సైన్యముమీఁదఁ
గుప్పించి దూఁకి పొడుచుట
దప్పని పని వేఱులేదు ధర్మంబన్నన్.

అంపకోలలు పొదినుండి యవలంబడెను
పదనుచురకత్తు లొరనుండి బయటఁబడెను
మన్ను మిన్నును గానక మన్నెదొరలు
సింగినాద మూఁదుచుఁ గూచి సేసి యప్పుడు.

రక్తము వాఁగులై దెసలఁ దంయిని ఘోరకమున్న క్రూరమై
నక్తములెల్ల రోదన పినద్ధములై గనరాకమున్న యీ
దృక్తతి పోకమున్న మన దేశము ముష్కర శత్రుకోటికిన్
భుక్తమయూనె? యేమియయిపో యెనునీసుభటాలియంతయున్?

సరిలకుండఁ బ్రాణంబు లొడ్డియైనఁ
బీన్గుపెంటలుగాకుండఁ బృథివియెల్ల
మనము స్వాధీనపఱతుమే మా స్తురకును?
ననిసమాత్రోన సైనికు లదరిపడుచు.

కోలాహలముఁ జేయుచు, "శత్రులనదమదించు టొండె ప్రాణంబులను వీడుటొండె" సంభవించుననుచు బంతంబులాడి కొనుచుఁ దమతమ మనికిపట్టులకుంజని, సమధిక సమరోత్సాహంబునఁ గట్టాయితులై —

పంబిన కోపవేగమున సైరుల యుక్కడగింప తీవ్రరో
షంబున బారు టీలెలును జోడులు కత్తికటారి పిండు వి
ల్లంబులుదాల్చి యొక్కమొగి నందఱు మచ్చరమూనిసింహనా
దంబులుచేయుచుర్ సమర ధాత్రికిఁ జేరఁగ గుంపు గుంపులై.

వింటికొప్పుమీఁద వీరరక్తముఁజల్లి
పలుకవాలునకును బలులువెట్టి
మూఁగదేవరలకు మ్రొక్కుబడులుదీర్చి
పైనమైరి రిపుల బారిసమర.

అంతకుమున్నే రిపు వ్యూ
హ్రాంత మెఱిఁగి యార్యులు బహు దర్పముతో ని
శ్చింత మెయిన్ సాయుధు లై
పంతముతో వచ్చినారు బవరము సేయన్

ఒంటరు లై సరిసరు లై
బంటులు చెలఁకేఁగి యుభయ పక్షములందున్
గంటింపఁబడుచు గెంటుచు
బంటింపక వారనేక భంగులఁ బోరన్.

గండరగండ లై పిఱికి కండ యొకించుక లేక చండదో
ర్దండగదా ప్రహారముల దండు పయింబడి పోరుచుండఁగా
నేండులుపూండులున్ గడచెనింతియ కాని జయంబుమాత్రమున్
రెండుకుదుళ్ళవారిని వరింపకపోయె నిఁకేమిచెప్పెదన్.

అంత భటులెల్ల జర్జరితాంగులగుచుఁ
గాందిశీకు లై తాత్కాలికంబు గాఁగ
గలను జాలించి రంతియేకాని పిదపఁ
బెనఁగులాటను తృణమైన వీడరైరి.

మోహరములుదీర్చి యుద్ధభూమి వడంకఁ
బాహాబాహిని బోరియు
నోహటిలెను ద్రావిడ సుభటోత్కరమెల్లన్.

నీఁగిన ద్రావిడసైన్యము,
బాగుగ వీక్షించి యార్యవాహిను లెంతో
వేగమ నన్నాఁడను నీ
యూగము బరికించి దేశమంతయు బెదరన్.

పిల్లలు ప్రౌఢుల్లఁగలసి
యల్లో నేరేళ్ళనాఁటి యురిగెడిభాతిన్
జెల్లాచెదరై ద్రావిడు
లల్లారి చెట్టుకొక్కరై యడవులలో.

ఒంజలిచేత ద్రావిడులు యుద్ధము మాని విషాదచిత్తులై
వింజముడాఁటి కారు టడవిఁ దలదాఁచుకొనంగఁజొచ్చుచున్
సంజల దొంగదాఁకలను జాటున మాటున దక్షిణాశకున్
గొంజక క్రొత్తనాడికలకుం జని నిశ్చిరి యచ్చటచ్చటన్.

చెంచులుమాత్రము విజపు
టంచుల విడిపోవలేక యటనే తఁడఁబో
సించుకొనుచు డాగి రయో!
పెంచిన దేశంబు విడచిపెట్టఁగఁ దలఁపే?

మాన్యతరమైన దేశాభిమానగరిమ
పచ్చినెత్తురుఁ ద్రాఁగిడి పగఅనడుమ
నుసురు లఱచేత నిడికొని మసలుచుండు
చెంచువారలఁజూచి గ్రహించవలయు.

ద్వితీయాశ్వాసము

నేఁడును వింధ్యపర్వతపు నెత్తములందునఁ జెంచువారు మ
ల్లాడుచు: గానసౌదురు, ప్రయత్నము లేకయె చింకిగుడ్డలున్
వాఁడి శరంబులున్ బలుక వాలును దాలిచి భీకరంబుగా
గూడెము వీడి, తేనియలకోసము చెట్టుల నెక్కి డిగ్గుచున్.

శూద్రులు; శూద్రశబ్దవ్యుత్పత్తి

ద్రావిడయోధు లీగతిఁ బరాజితులై చన నార్యసైనికుల్!
త్రోవల నడ్డగించి పెఱతోయుచువారలనెల్లఁ బట్టి త
జ్జీవములన్ హరించుచు విశృంఖలులై విహరించి రక్కటా
కేవల దుష్టబుద్ధిఁ దమకించి త్యజించి సమీకశర్మమున్.

పాఱుఁబోతులుఁ బందలు బడుగువారు
బవరమున వికలాంగులై పడినవారు
చేతఁబడఁ బాయకట్టులఁ జేర్చిపెట్టి
రాక్ష్య లానందరసమగ్ను లగుచుఁ బిదప.

సందియమందక కుందక
యందుండిన భటులనెల్ల నావేశముతో
బండెలలోఁ బడఁగొట్టియుఁ
గుందింపఁగ మొదలుపెట్టి కుక్షితు లగుచున్.

బానసేంద్రుగాఁ గొందఱు బానిసేంద్రు
గాఁగఁ గొందఱు నియమించి కాడుచేసి
కలుషితాజ్ఞాస గాఢాంధకారమునను
ముంప యత్నముల్ చేసిరి తెంపుతోడ.

కులపతియైన వసిష్ఠుఁడు
కులుకుచు శాత్రవులు గోడుఁ గనుచుటచేత
దలపోసి పోసి యీ గతిఁ
బలికెను దనవారితోడ వజ్జరి యగుచున్.

చేతఁబడినారు పగవారు చేతఁదక్కి-
వారి జీవముల్ గొనుటగొండె వదలుటగొండె
వెట్టిపనియైన మెడకంటఁగట్టుటగొండె
మనము నిశ్చయించుట పాడి యనుచుఁ బలుక.

పటుచుమగవాండ్రు "తమచేతఁ బడిన రిపుల
విడువ ధర్మంబుగాదం"చు నుడువుచుండఁ
దలలు నెఱసిన మంత్రవాదు లిటులనిరి
భావి కలగతులన్నిఁ బొరఁజూచి:

మన కగ్గమైరంచు మాస్తుర పరికాండ్రఁ
దల కోసివైచుచో దారుణముగఁ
బగతు రింకను బటాపంచలైపోలేదు
మనపైకి రావచ్చు మాపా రేపా

మఱమిప్పు డొనరించు మారణకర్మంబు
విన్నవా రొడలిపైఁ బ్రీతిఁ దొరఁగి
దగదీరఁ గ్రొన్నెత్రుఁ దెగఁద్రావు కత్తుల
వేటులాడరె మన చేటుమూడ

వారు సామాన్యులా? వీరభటులుకారె?
మన మెఱుంగమే వారి సంహాసనశక్తి.
మంత్ర తంత్రంబులను బిల్కుమార్పనలయుఁ
గాని వేఱుమార్గము కొఱగా దటన్న.

అగునగు ననుచు వసిష్ఠుఁడు
పగఱఁ బరిసిపుచ్చవలయు బహుతంత్రములన్
బిగిగలుగు రాజనీతిని
వెగటించు మఱొండు కార్యవిధిచే ననుచున్.

నూతనవైఖరిఁ మిగుల నూతనధర్మము లుగ్గడింపఁగా
నాతరి బ్రాహ్మణోత్తముల నందఱికిం బిలిపించి చెప్పఁగా
నాతతశేముషీ విభవ మచ్చపడన్ దలపూచి వారలున్
హైతవబుద్ధి మాటుపడఁగాఁ దెగవ్రాసిరి ధర్మసూత్రముల్.

సల్లని ద్రావిడచర్మము
తెల్ల తమనేను సోఁక దెగమాయునటం
చుల్లములోలాడి ద్రావిడ
వల్లభులనుగూడఁ దాఁకవలదని రార్యుల్.

తమజాతిలోనఁ గలిసినఁ
దమవర్ణము మాసిపోవుఁ దప్పక యనుచున్
దమకక్ష్మా ద్రావిడజనులను
దమజాతిని జేర్పవైరి తగవని యార్యుల్,

ద్రావిడులలోనఁ జెడ్డల
రావించి మఱొక్క-నాఁడు ఱచ్చకుఁదగు వై
నీవిధము వసిష్ఠుఁడనియెఁ
దీవరమును మాటుపుచ్చి తీయనినుడులన్.

మీకున్న యింటిపేరులు
కోకొల్ల వినుటకు సొంపుఁ గూర్పవు వైఁగా
మీకున్ జ్ఞాపకముండవు
మీకిత్తము మంచిపేరు మేమొకటనుచున్.

పగఱు యింటివరనడంబు వలనఁ గ్గల్గు
దైహికము మానసికమైన దారుణార్తి
బ్రుంగుచుండుటఁ దలపోసి గ్రొవ్వుచేత
శూద్రులను పేరుపెట్టిరి శుద్ధశఠులు,

బ్రాహ్మణఁ డాల్మిలేక పౌర పౌచ్చము లెవ్వియు మానలేక య
త్యున్నతమజాతి సంజనితులుండిరి ద్రావిడసంఘమందు నాఁ
జిత్తమునందు నొక్కఁడు చింతిలకుండఁగ శూద్రులంచు దు
ర్వృత్తినివఁగ్గునై వ్యవహరించిరి దూరముఁజూడకుండఁగన్.

ద్వితీయాశ్వాసము

మానవజాతియన్న యభిమానము లే కసమానమైన దు
ర్మానము నూని ద్రావిడుల మానము నెల్ల హరించుకోరకై మై
మానమునందు సుంత యనుమానము లే కవమానమున్ సదా
మానక హీనమానవ సమానముగాఁ జరియించిరార్యులున్.

ఎన్ని గతులను వీలౌనో యన్ని గతుల
మతము పేరిట దుస్తంత్ర మంత్రములను
బ్రబ్ధితమూఢులఁజేసిరి ద్రావిడులను
వినుము వివరింతు నవియెల్ల విశదముగను.

తిరుమంత్రముఁ జెప్పెదమని
తిరుమంత్రముఁ జెప్పినారు తిన్నగఁ జెవిలో
ధరణీసురులకు ద్రొక్కినఁ
బరమపదము వచ్చునంచుఁ భరలోకమునన్.

చదువ్రలు నేర్పుచో మిగుల జ్ఞానముకల్గి వివేచసంబునున్
గదురును దాన నయ్యాదియె కల్గినఁ దాము వచించు నీతి సం
పద తలకెక్కఁ బోదనుచు బ్రాహ్మణవర్యులు ద్రావిడావళిన్
జదువఁగరాదటంచు మతిశాస్త్రములన్ లిఖియించిరెన్నియో.

చిఱుతనాఁటనుండియును సంస్కృతముఁ జదివి
నంతఁ దమగుట్టు బయలౌ నటంచు నెంచి
"చదువరాద"ని చెప్పిరి సంస్కృతంబు
నదియె పంచాక్షరీమంత్ర మయ్యెఁదుదకు.

అన్యులెవరేని సేయగా యాగడంబు
నేది యిట్టిదికలదె సృష్ట్యాదినుండి ?
భాషగఅమటకొక్క స్వాత్వంబువలెన ?
చదువు జిజ్ఞాసకగ్గినఁ జదువరాదొ !

"స్నిగ్ధశాస్త్రంబులఁ బఠించి నిగ్గుదీసి
మేముచెప్ప నీ కాలింప మేలుకల్గుఁ
జదువ కష్టకష్టంబులు సంభవించు"
ననుచు మాన్సించిరట్టి విద్వాంసవర్యు.

ద్రావిడకన్యల నార్యులు
వావిరి చెఱపట్ట ధర్మపద్ధతి యయ్యెన్
గేవలఁ మార్యులకన్నెల
ద్రావిడులు వివాహమాడఁ దప్పెనొయక్క.

సాఁగుచుండె నేఁడిట్టి యాచారమింకఁ
గేరళమునందు మిగులఁ గేకిసలతోడ
వెక్కసంబుగ సంబూద్రి విప్రులందు
ననుచితంబన్నవా రొక్కరైనలేరు.

ఇచ్చి పుచ్చుకొనుట కల్లనేని తుల్య
భావ మేర్పడు సు మ్మిరువాఁగులందు
ననుచు నీయ మానుచుఁ బుచ్చుకొనుట యొకటె
మహితధర్మ మనిరి నేఁటి మాధ్వులట్లు.

ద్వి తీ యా శ్వా స ము

గుడులలోనికిఁ బోవుటఁ గూడదనిరి
బడులలోనికిఁ బోవుట పాపమనిరి
మడులఁ గట్టుకొను టధర్మమార్గమనిరి
చటుల దుస్తంత్ర వైదగ్ధ్యసార మార !

పల్లిజల నపలపింపఁగఁ గైతవంబుచేత
స్మృతుల ద్రాయించినారు పండితులచేత
ద్రావిడులు మ్లేచ్ఛజాతివారలని; కలదె
పాపపరిహార మిటువంటి వంచకులకు ?

చింతా లేశము లేకయె
యంతఃకరణప్రవృత్తి నావల నిడుచున్
సంతోషముతోఁ దెగఁబడి
యెంతెంతలు చేసినార లేమివచింతున్ ?

ఈవగఁగుత్సితాత్మలయి యెంతయు ద్రావిడమానసంబునున్
నోవఁగఁజేసి యార్యులు మనోరథసిద్ధిని బొందలేక తా
మేవగనేని తంత్రము వహించుచు వారల స్థూలదేహముల్
బోవఁగఁ జేయఁగా మనసుపుట్టినఁ బట్టనిగట్టి కిక్కతో.

ఆర్యవిమోక్షలంగొని యనార్యులు పెండిలియాడ వర్ణసాం
కర్యముకల్గి యున్నతి గకావికలానని దూరదృష్టిచే
నార్యసభాపతుల్ స్మృతులయందున వ్రాసిరి ద్రావిడాళి త
త్కార్య మెసర్చినన్ గతిన దండనలం బొరిపుత్తుమం చొగిన్.

ఒక్క-యధర్మమున్ సలుపకుండఁ బరా ర్థిని గోరకుండఁ గొం
డొక్క-విధంబునన్ జెమటయోడ్చి ధనంబును గూడఁజెట్ట నా
యొక్కము ద్రావిడప్రజకు ముచ్చిలియో బలవంతపెట్టియో
దక్క-కయుండఁ జేయుటయె ధర్మమటంచు వచించిరార్యులున్.

అంగద చిచ్చునార్చుకొనినైన ననార్యులు పట్టుఁడేనియున్
బొంగలి ముట్టగూడ దొకపూటయుఁ జక్క-నిబట్టకట్ట రా
దెంగిలికూడు సాపడియె యెప్పుడు తప్పక వెట్టిఁజేయుచున్
గింగిరిపాతఁ గట్టుకొని కిట్టుచె ధర్మమటందు రార్యులున్.

జాత్యభిమాన దుర్విషయసక్త మనంబునఁ గూరకర్మలై
సత్యము ధర్మమున్ వదలి శత్రుల రాయుచె కర్జమంచుఁ బా
తిత్యము మూటఁగట్టికొని త్రిక్క-క యూర్యులు మంత్రితంత్రవి
ద్యత్య నిమగ్నులై తలపరానివి కానివి చేసి రెన్నియో !

కొమరుంబారియపు కండకావరమునన్ గోవాంఘ్రి దుర్గులై
భ్రమచే దారివిడకన్యకానివహా లావణ్యంబునంజొక్కి డం
బముతోడన్ జెఱపట్టినన్ స్మృతులహో ! పల్లాట్టమాలైన ధ
ర్మము కాదంచును జెప్పనేరవుకదా ! మర్యాదబద్ధంబులై.

ఎల్లర దొడ్డ పెంట భుజియించెడి జంతువులెన్నియేని న
ట్టిల్లును జొచ్చుచున్న నెవ రేమనరార్యులు, కాని జంకుతో
మెల్లఁగ దారివిడుల్ గడప మెట్టినమాత్ర కషాయితాక్షులై
గొల్లున దిట్టిపోసెదరు కూడదటంచు వచించునేస్మృతుల్ ?

ద్వి తీ యా శ్వా స ము

కోయ సయితికాని తీయు మామిడిపండ్లఁ
జేతికందిచ్చెడి చెట్లసడుము
జడివానకైనను దడియకుండఁగనుంచు
ముండ్లుగల్గని ఘోద రిండ్లనడుము

మోరలుపైకెత్తి పుల్లాప్రపెయ్యలు
క్రేళ్లువారెడి పచ్చి బీళ్ళనడుము
ఎండకారునట్టి నెండిపోవని తేట
కొండవ్రంతలకొండ కోననడుము

విసులక్రొందావిఁ జిల్కఁ పయ్యేరలుగ్రోలఁ
బాఁటాకులపాక లేర్పఱచికొనుచుఁ
సందుఁ దలదాఁచికొను ద్రావిడాళ్ళి నెల్ల
వానరులటంచు నార్యులు వదలినారు.

గడుసు రాయబారములెట్లు నడపఁగలరు?
కడలి కానకట్టలనెట్లు కట్టఁగలరు?
కాసెపనినేర్చి యిండ్లెట్లు కట్టఁగలరు?
వానరులెయైన ద్రావిడ ప్రజలు చెపుమ.

అగ్ని సాక్షి ప్రమాణంబు లాచరించి
ప్రేల్మడచి పరుల్ తప్పుఁ జూపింపరాని
రీతిగా నెట్లువారు వర్తింపఁగలరు?
వానరులెయైన ద్రావిడ ప్రజలు చెపుమ!

ఎదురు చెప్పఁగ నేక్కచ్చనా రెదుట లేమి
బెదరు నదుకు లేకుండ ద్రావిడులఁగూర్చి
నీచ వాక్యంబులను వ్రాయ నేర్చినారు
బడుగు వెద్దలు గంటంబు పదనుచెడఁగ.

కాఱీయులందఁగా బురుషకారము వ్యర్థమయైన ధైర్యముఁ
జారఁగనీక ద్రావిడులు సాధుమృగంబులపోల్కి నెట్టి ధి
క్కారమునైన నెట్టి యపకారమునైన సహించి నీరసా
కారముతోడ నుండిరి వికారము లేకిటు లుత్తరంబునన్.

భగ్నమనోరథులై యు
ద్విగ్న మనస్కులయి ద్రవిడ వీరవరేణ్యుల్
భుగ్నులయి దాస్యపంకని
మగ్నులగుచు నుండిరి యవమానకునులై.

మంచికాలంబునకు వేచి పొంచి పొంచి
యార్య మందిరంబులయందు నణఁగి మణఁగి
చివికిపోయిన మనసుతో నవసి నవసి
యుత్తరాదిని ద్రావిడు లున్నయంత.

దక్షిణభూమికెం జనిన ద్రావిడు లద్భుత శక్తిమంతులై
దీక్షవహించి దానిని స్వదేశముగాఁ దలపోసి దక్షులై
యాకృతి నిండుగట్టుకొని యండె నసించి క్రమక్రమంబుగా
సక్షయమైన వైభవము సందిరి వందురు మాని యందఱున్.

పంటకాల్వ లయ్యెను గొండవాగులెల్లఁ
బంటపొలము లయ్యెను జొటిపడియలెల్లఁ
బంటపైరులు తలయెత్తి గంటలోసఁ
బంటకాపు చల్లనిచేయి పడినమాత్ర.

దక్షిణ దిగ్భాగమున సు
శిక్షితులై ద్రావిడకుల నేభరతతి ధ
ర్మక్షయమెది లేకుండఁగ
రక్షింపుచు బీదసాద లైతుల నెల్లన్.

రాజ్యములం గడించి సమరస్థలి శత్రులఁ బిక్కఁబారి ద్రా
జ్యములన్ హరించకయె రాజ్యములఁ దొలిరాజులేల సా
మ్రాజ్య పదాభి షేకులయి ద్రావిడ భూపతివర్గ మెంతయో
ప్రాజ్యముగఁ నేలి జనరంజనఁజేసెను దక్షిణంబునన్.

భూవము బంతిపెట్టి రిపు భూభుజ సంతతికిన్ సరస్వతీ
దేవికి నాట్యరంగముగ దేశమునుం బొనరించి లక్ష్మికిన్
స్థావరమొక్క టేర్పఱచి చక్కఁగ సర్వకకుబ్విభక్తి తో
జోవిభవంబుచేతఁ బరిశుద్ధులు సిద్ధులు నైరి భూవరుల్.

భారతయుద్ధమందుఁ గురుపాండవసైన్యము రాజ్యకాంక్షచేఁ
బోరఁగ నిల్వఁగా సమరభూమి పరాజితవైరివీర పృ
థ్వీ రమణుండు పాండ్యుఁ డవనీధీరుఁడు ద్రావిడ భూమిభర్త యా
రాకులంబునెల్లఁ దెగటార్పఁగ ధర్మజ పక్షపాతియై.

వింధ్యదక్షిణభాగవిశ్వంభరను నొక్క-
గొడుగుక్రిందికిఁ దెచ్చి విడిచినారు
కాకిచే గబురంపి కప్పముల్ దెప్పించి
కొని వైరి కభయంబుఁ గూర్చినారు
దానధర్మశ్రేణి యూనంబుగాకుండ
బండారముల వెలిపఱచినారు
దండెత్తివచ్చిన మండలేశులనెల్లఁ
బూరిమేసెడిదాఁకఁ బొడిచినారు.

సరిగఁ బాలించి దుష్టశిక్షణము శిష్ట
రక్షణముఁ జేసిరి ప్రజానురంజకముగ
రాజమాత్రులే ద్రావిడప్రభువులెల్ల
నిఖిలలోకైక కల్యాణ నిలయులైరి.

క్రమముగా వంశ పారంపర్యముగవచ్చు
నాచారములను గాపాడినారు
ఉత్పన్నదశఁ బొందకుండ నెల్లప్పుడు
శృంగారకళలఁ బోషించినారు
కాటకంబులనెల్ల బూటకంబులుచేసి
సీమలన్నింటి రక్షించినారు
దొంగదొద్దడికాండ్రఁ దూలించి రాష్ట్రంబు
లెద్దడిలేకుండ దిద్దినారు

ఆలగోలును గగ్గోలు బాలగోలు
కంటఁబడకుండ భూసురులఁ గాచినారు
రాజమాత్రులే ద్రావిడ ప్రభువులెల్ల
నిఖిలలోకైక కల్యాణ నిలయులైరి.

ఎన్నఁమో రామచంద్రా! యంచు నారాట
పడి యంగలార్చెడి వారులేరు
చినిఁగిపోయిన చీరచెఱఁగొక్కటియు లేక
ప్రాతకై యర్థించు వారులేరు
దినవెచ్చమునకునై దేవులాడుచును గ
వ్వయుఁగూడ యాచించు వారులేరు
చేసాచి యడిగిన సీ లేదు బొమ్మంచు
బదరించి మాటాడు వారులేరు

ద్రావిడరాష్ట్రములండెల్ల నవిటి చెవిటి
గూని గ్రుడ్డివారొకరైనఁ గానరారు
రాజమాత్రులే ద్రావిడ ప్రభువులెల్ల
నిఖలలోకైక కల్యాణ నిలయులైరి.

గుడులఁ గట్టించి గోపుర కోటితోడ
మంచి మడివాన్యములు సమర్పించి యధిక
భైవభక్తిఁ జూపించిరి దేవళముల
ద్రవిణమంతయు వెచ్చించి ద్రవిడనృపులు,

భాటసారులు నిలువంగ భాటకడల
వేసి పెంచిన తోఁటలు విసుఁగులేక
నీడనిచ్చుచునున్నవి నేఁడుకూడ
''వనము తోఁటలు'' దక్షిణా పథమునందు.

కాలవశంబునన్ ద్రవిడ ఖండము సర్వము ఛిన్నభిన్నమై
వ్రీలిన భిన్నరాష్ట్రములు భిన్నకులంబులు నుద్భవించెఁ ద
న్మూలమునన్ బురాతన సమున్నతి కోల్పడిపోయి పిమ్మటన్
జాలఁ గృశించెఁ గందువడె శాత్రవులుం దలలెత్త వెండియున్.

ఆబ్ధరస్ప కాలవైపరీత్యంబుచేత
రాష్ట్రములు చీలిపోయిన రాజులెల్లఁ
బెదరి నలుదిక్కులకు నేగి చిన్న చిన్న
సీమలార్జించి దొరలైరి నేఁగిలేక.

దేశకాల పాత్రంబులవలనఁ గల్గిన పెక్కు మార్పులచే నాయా సీమలకునేగిన ద్రావిడులు, నూతనాచారంబులు పట్టువడుటచే భిన్ననామరూపంబులందాల్చి విజృంభించి, పదంపడి దక్షిణాపథమున మరల దక్కులుఁజేసికొని, వివిధ రాజవంశంబుల పేరిట, నిష్కంటకంబుగా మహావైభవముతోఁ బరిపాలించిరి. కాలాను రూపంబునఁ గల్గిన యీ పరిణామదశను నాను పూర్వికగ వర్ణించుట సుకరంబుగా దయినను, నానేర్చినకొలఁది పెద్దలవలన వెలిఁగిన కొలఁది వెలిఁగింతు నాలింపుము.

ద్వి తీ యా శ్వా న ము

ద్రావిడులు విజ్జోడె తమిళులు, తెలుఁగులు, కన్నడులు, మల
యాళులు మొదలగు జాతులుగఁ జీలి, దక్షిణాపథంబు నాల్గు
చెఱఁగుల నాక్రమించి, వెవ్వేరు నాగరికతయు భాషయుఁ
బ్రతిభయుఁ గలుగఁ గట్టుమాఱఁ జిరకాలం బరిష్టంబులేకుండ
నేలుచుండ—

ఐక్యముతోడఁ బంచజను లందఱు హాయిగనుండఁ జోళ చా
లుక్యముఖాది భూమిపతులుఁ భువినేలిరి కొంతకాలమే
జోక్యముకల్గనీక గుణశోభితులై నయపక్షపాతికిన్
శక్యముకాని యట్టిపని సంభవమానె జగత్త్రియంబునఁ.

వారు కాలగోచరులైరి వారిపిదప
దేశ మల్లకల్లోలమై దిక్కులేమిఁ
గాఱుచీకట్లు దిశలెల్లఁ గమ్మికొనఁగఁ
బ్రజలు కళవళించి రుపద్రవములచేత.

తమిళ కేరళ తులువ రాష్ట్రముల పూర్వ
పుణ్య పరిపాకమునఁజేసి పోషరించి
రచట నాయర్లు వెళ్ళాలు నతుల శౌర్య
విదిత కీర్తి భాసితులైన మొదలియార్లు.

తెలుఁగు దేశంబునందు దేదీప్యమాన
శక్తి రాజ్యంబుఁ జేసిరి సారభుజులు
వెలమ మన్నీలు రెడ్డి హంవీరవరులు
కాపు సరదార్లు నాయకుల్ కమ్మదొరలు.

వికృమావష్టంభ ఖిభవాతిరేకులై
విదళించి కొట్టరి నెలమదొరలు
సమర శౌర్యాటోప చండ ప్రచండులై
కవ్వించి నెట్టరి కమ్మదొరలు
నిర్ణిద్ర దోస్సార నిర్భిన్న వైరులై
రెట్టించి మెట్టరి రెడ్డిదొరలు
వైరి భీకర ఖడ్గపాండితీదక్షులై
కదియించి దట్టరి కాపుదొరలు

శాత్రవానీక మీరీతి సమసిపోవ
దుర్భరావగ్రహ విపత్తి తొలఁగిపోవఁ
బ్రజలు బ్రదికిరి తస్కరభయము లేక
తెలుఁగుదొరలేలు మాగాని పొలములందు.

వర్తమానంబుననుఁగూడఁ గీర్తిధనులు
వెల్గుచున్నారు పై వారు తెలుఁగుదేశ
మందుఁ బెట్టి పోషించెడు నట్టిశక్తి
నంగరంగ వైభవముల నంగవించి.

ఒక్కగతి పులి మేకయు నొక్కతోవ
నందు నీరుఁ ద్రావెడునట్లు లధికశక్తి
న్యాయభావంబుతో దక్షిణాపథంబు
నెల్ల ద్రావిడరాజన్య లేలుచుండ.

ఉ త్తరంబున నాప్య లుద్భ్ర త్తిసపుము
చతురుపాయంబులఁ బ్రయోగచతురులగుచు
శత్రుకాండీరులను నెల్ల సదమదించి
దక్షిణాపథమ్ము జయింపఁ దలఁచి తలఁచి.

సర్వతంత్ర స్వతంత్రుండు శ్రద్ధాదానుఁ
డింగితజ్ఞుండు వేద వేదాంగవేది
యగు నగస్త్యుని బిలిపించి యప్పుడపుడె
చెప్పిరిటు పల్కఁ నయగార మొప్పుచుండ.

తెక్కలి నిన్న మొన్న పరదేశమునుండి బిరానవచ్చినా
మెక్కడఁజూచినన్ రిపు లదేపనిగా మనచుట్టుమూఁగి తా
ముక్కడగింపనుండి రెటులో యొకదారిని నుత్తరాదినిన్
గక్కసపెట్టి వైరులను గాపురముంటిమి కత్తిబల్మిచే.

మనచే నోడింపఁబడిన
మన వైరులు దక్షిణమున మసలుచునుండన్
మన కబ్బఁగలదె క్షేమము
మనఁగలమే చిక్కులేక మసమిచ్చోటన్.

శత్రుపరిశేష మెటువం'టి సాహసునకుఁ
బ్రాణహానికరంబని రాజనీతి
కోవిదులు పల్కుచుందురు గునియకుండఁ
గాన మసమది పాటింపఁ గ్రమ్మరాను

కతిపయ శిష్యులుంగొలువఁగాఁ బయనంబయి యిట్లై వింధ్యప
ర్వత వనభూములంగడచి ద్రావిడదేశముఁజొచ్చి యచ్చటన్
బ్రతివసథంబునన్ విడిసి వారలకుం దలలోని నాల్కలైై
మతమును బోధసేయు మిష మర్మముతోనటియించి పిమ్మటన్.

భేదోపాయముచేతన్
భేదముపుట్టించి మిగుల భేదజ్ఞుఁడనై
వాదులతో మూదలతోఁ
గాదనకొప్పించి తీర్పఁగదె మన పనులన్.

ప్రజ్ఞచేత దివ్యమగు నుపజ్ఞచేత
లోకవృత్తం బెఱుఁగజాలు మీకు ధర్మ
ములుపదేశించు పాటివారలము కాము
గాని చెప్పుచుంటిమియని యైన నినుఁడు.

బెరసిమాటాడఁ బోకు మీ పరులతోడ
నరసినాగింపు తంత్ర మాదరముతోడ
మురిసి కిటుకేమి చెప్పకు మొరులతోడ
నిరిసియైనఁ బట్టినపట్టు నెల్లఁదీర్పు.

దేశకాలపాత్రంబుల దీక్ష్ణదృష్టి
సఖముఖంబులఁ బరికించి నిఖిలగతుల
విప్రకారంబుఁ దగ్గించి వేచియుండి
మంచికాలంబున విరోధి నొంచవలయు.

ద్వితీయాశ్వాసము

ఎట్టులనేని సంఘహితమే పరమార్థమటంచు నెంచి యి
ప్పట్టున గట్టిపట్టుదలఁ బైకొని మేలొనరింపు దాన నీ
పుట్టువు సార్థకంబగును బ్రొద్దులుపుచ్చఁగవచ్చు హాయిగా
రట్టడిలేని రాష్ట్రముల యంపిలుచుండఁగఁ బిన్నపాపలున్.

అని యిూరీతిఁ జదువు సాములు నేర్చిన కులము సాములు నచ్చఁజెప్పి, మున్నడి దీవించి, యగస్త్యునిఁ బ్రయాణోన్ముఖుఁజేయ సతండును వల్లెయని, నైళమ శిష్యపరివృతుండై, యత్యుత్సాహంబునఁ బయనంబై, వింధ్యపర్వతంబు నిర్గమించి, తద్దక్షిణదిశాభాగ పరిన్యాప్తంబగు కీకారణ్యంబుఁ బ్రవేశించి, వాసయోగ్యంబులగు పొలముల నెమకి, జలతృణ కాష్ఠ ఫలవృక్ష సమృద్ధంబగు ప్రదేశంబులయందు మునిపల్లెలు గట్టుకొని, జన్నితోఁ బుట్టుల నేర్పఱచికొని, వెడ్డకులగు శిష్యులంగూర్చికొని, ద్రావిడ జనపదంబులకుఁబంపి, విచ్చలవిడి వేదాంతంబు బోధింపించి, పూర్వాచారంబులఁ దెగడి, నెగటు పుట్టించి, తర్క-పాండితీ మహిమంబు వెలయ, వితండవాదంబుఁ గావించి, పూర్వాపరసందర్భముల మఱపించి, ద్రావిడ సంఘంబునుండి జాతిద్రోహుల సృష్టించి, బెరయించి, కొంత దనుక సఫలీకృత మనోరథుఁడై, యువ్విళ్ళూరుచుఁ గులు కుచుఁ గొండొకనాఁడు, తమకించి యిట్లు విచారింప దొడఁగెను: "స్వార్థపరులై, సంఘద్రోహమునకు వెఱవక, జాతి వైరంబు దిగఁద్రావి, విడివడి, యార్యసంఘదాసానుదాసులై

జోహారులు చేయుచున్న ద్రావిడమాత్రులకు, నైహికవాంఛా
సంతృప్తిఁ జేయంజాలు విడిముడి యిచ్చినంగాని, కులగౌర
వంబు నొసంగినఁగాని, యార్యసంసర్గంబు నైహికాముష్మిక
ఫలదాయకంబని, విశ్వాసంబుఁ గల్పించినంగాని, వీరార్య
విజృంభణంబునకుఁ గొఱుముట్టులు కానేరరు, కావునఁ దత్క్షణమ
సమాధానపఱచుట సమీచీనంబని, నిర్ధారించి—

కులము లేనట్టివారికిఁ గులమునిచ్చి
పేరు లేనట్టివారికిఁ బేరునిచ్చి
సొమ్ము లేనట్టివారికి సొమ్ములిచ్చి
పనిని సాగించెను గుల నాపకులఁజేసి.

ద్రావిడసంఘమున వదలి తక్కుచు వచ్చినవారి నెల్లరన్
బ్రోవుగఁజేసి మాట పయిపూఁత మెఱుంగులుదోఁప నార్య ధ
ర్మావళి నాచరించునెడ నైహికసౌఖ్యములబ్బుఁ బిమ్మట
దేవపదంబుఁ బొంది కడతేరఁగవచ్చునటంచుఁ జెప్పుచున్.

కులగోత్రములఁ గొన్ని కొత్తగాఁ బుట్టించి
విప్రులటంచును బేరుపెట్టి
తమ తాత ముత్తాత తండ్రులు వీరికి
గోత్రపురుషులంచు గొనియిచెప్పి

తమతో సమానపదవి నిచ్చిరెమటంచు
కపటగౌరవ మింత గానుపించి
క్రమముగా భోజన ప్రతిభోజనంబుల
నిప్పించి మర్యద నేర్పఱించి

ద్రావిడులపల్లెలకుఁబోయి తప్పకుండ
బైసి విడనాడి వారితో బాసలాడి
మనకుఁ గింకరులనుజేయుఁ డనుచు దెల్పి
తెలివితేటలతోఁ బనిదీర్పుఁ డనుచు.

అగస్త్య సంయమీంద్రుండు సమాధానవాక్యంబులఁ
గార్యగతి నిరూపించిచెప్ప, యుగపల్లబ్ధ గౌరవ సంజాత సంరం
భంబున నగస్త్యప్రశిష్యులం గూడి యభినవబ్రాహ్మణులు
చెలరేగి ప్రవర్తించి కొంతకాలంబుచనుడు ద్రావిడుల పాయ.
కట్టులకుం జని–

"గంగ"గుడులు మాని కట్టుఁడీనీరు సీ
తారాములకు నేలి దద్దళములు
"పోతురాజా"దుల ముందు చిందులుమాని
పట్టుఁడీ భద్రుని పళ్ళెరంబు
"గొంతెమ్మ"దేవర కొలుపుమాని కొలువుఁ
డీ బ్రహ్మవిష్ణు మహేశ్వరులను
మాత "పోలేరమ్మ"ని జాతరలుమాని
సలుపుఁడీ బలులతో జన్నములను

గొఱ్ఱెలను మేఁకలను గొంతుఁ గోయమాని
గొంతుఁగోయుఁడీ గోవుల నుట్టములను
సంశయింపంగ మీకేల సత్య మిదిగో!
చచ్చిపోయినపిదప మోక్షంబువచ్చు.

జుంటితేనె ప్రాఁదేనియల్ జుఱ్ఱవాని
జుఱ్ఱుఁడీ మీరు కడుపాఱ సోమరసము
నప్సరఃకామినీ మధురాధరమ్ముఁ
భానమునుజేయు యోగ్యత పట్టఁగలదు.

అబ్బురపాటు పాటిలఁగ నందఱు నీగతి వేడబంబుతో
నిబ్బరమైన పట్టుదల నెక్కొన నచ్చెఁగఁజెప్పి మైకమున్
బబ్బగఁజేసి ద్రావిడులు వంచనఁజేయుచు నార్యకింకరుల్
దబ్బరలాడి యాడి తమదారికిఁ ద్రిప్పిరి కొంతమందినిన్.

పిమ్మట నార్యకింకరు లుపజాపకులై పుటమరించి నిక్క
నీల్గుచు విఱ్ఱవీగుచుఁ గ్రిందుమీఁదెఱుంగక, స్వజాతినిధిఃకరించి
స్వజాతీయుల మూఢులని తలపోయసాఁగి క్రమక్రమంబుగా-

మాతృ భాషాభిమానంబు మఱచిపోయి
యన్యభాషయనెడి బైసిలైనలేక
సంస్కృతంబును శ్రద్ధగాఁ జదువసాఁగి
యీసడించివైచిరి సొంత భాస నకట,

ప్రాచీనాచారములు స
మీచీనము గాదటంచు మిక్కిలి కినుక
వాచాలత్వముతోఁ బూ
ర్వాచారంబులఁ ద్యజించి రార్యానుచరుల్.

భేదభావంబు లీరీతి విస్తరించి
యార్యకింకరు లధిక గర్వాఢ్యులగుచు
మచ్చరం బంతకంతకుఁ బెచ్చుపెరుఁగ
నుద్ధవిడి వేరుశాఖయ్యెయుండి పిదప.

ద్రావిడ ప్రజావళియెల్లఁ దమకుఁ గైవ
సంబు కాకపోయెనను క్రోధంబుచేతఁ
గలియుగంబునఁ బరికింపఁ గలవు రెండె
వర్ణము లటంచు నార్యులు నిర్ణయించి.

బ్రాహ్మణులును శూద్రులును మాత్రంబె కలరు
క్షత్రియులు వైశ్యులును లేరు కలియుగమ్మె
నందు నంచు సిద్ధాంతవాక్యములు వ్రాసి
పెట్టిపోయిరి స్మృతులు ద్రావిడులకొఱకు.

మాయావాదము నిల్వదు
మాయాపుల మంత్ర తంత్ర మహిమం బిదిగో!
పాయఁగఁజొచ్చెను మాయో
పాయము లెన్నటికినైన బయలం బడవే?

స్మృతులనుచు మతీయుఁ బురాణవితతి యనుచుఁ
ముక్తినీఁజాలు గ్రంథ సమూహ మనుచుఁ
గల్ల కపటం బెఱుంగని నల్లవారు
నెమ్మనమ్ముల గట్టిగా నమ్మి చెడిరి.

వినుము కుమార ! నీకు వినిపించెద సర్వము భావిసంగతుల్
కనుకనిచేత నింకఁ జిరకాలము ద్రావిడభూమి యీగతిన్
బనవదు పూర్వకాల పరిభావము నీఁగనుమా ! ప్రబోధముం
గని యెసఁగి ద్రావిడులుఁగాంచెద రర్హపదంబుఁజెప్పితిన్.

సేతువుఁదొట్టి వింధ్యగిరి సీమలదాఁక వసించు ద్రావిడ
వ్రాతము కన్నువిప్పి యొకపారి కనుంగొని యాత్మదుస్థితిన్
దీతువుసిట్టవోలె నిగ దించెడి జాల్మల త్రుళ్ళువాపి రుం
ద్రాతత పూర్వవైభవ సమన్వితులై యురళింతు రెంతయున్

జూఁకఁ బదిబదారేండ్లుగ డాకమున్న
నూత్నభావోదయముగల్గి నూతన పరి
బోధమునుగల్గి ద్రావిడుల్ పూర్ణ గౌర
వంబుఁ బొందఁగలరు నిక్కువంబుగాఁగ.

అ సు ర ల వ ల స

అని వచియించి, సూతమహర్షి నాచే నర్థింపఁబడి
యనలి కథాప్రపంచమును వినిపింప సమారంభించి –

ద్వి తీ యా శ్వా స ము

అసురులు ప్రాణగొడ్డమగు నాఁకటి చిచ్చునకోర్వలేక నీ
రసపడి యెట్టకేని పరరాష్ట్ర పరంపరఁజూచి సోచికో
నసువులఁ బశ్చిమాభిముఖులై చని కాననసీమలందు దు
ర్వ్యసనములందుఁ జిక్కక పరివాసముఁజేసిరి సంతసంబుతోడ.

కాయకష్టంబులకునోర్చి గహనభూమి
శరభ సింహశార్దూలాది జంతువితతిఁ
జంపి వాసయోగ్యంబుగా సవదరించి
కాపురంబుండిరచట సౌఖ్యంబుతోడ.

క్రొంప గోడిగల గడించి కుములుడించి
పొట్టకూడు మరియుఁ గట్టు బట్టగల్గి
పిల్ల జెల్లలతోడ వర్ధిల్లినార
లసురసింహులందందుఁ గాఱడవులందు.

అసుకులిదె నేఁటి పారశీ కార్యులైరి
యసురసంతతి పారశీలైరి నిజము
పారశీకమయ్యె నసుర వాసభూమి
శికమకలులేక చర్చింపఁ దెలియఁగలరు.

అసురవితానముంగలిసి యచ్చటఁ గాపురముండఁబోక యా
దెసలను వీడుచున్ యవలి దేశముఁబోయి సదా యయోనిజల్
పసగల దేశముల్ గనిచి పట్టి సుఖోన్నతిఁ బొంది నేఁటికిఁ
వసతుల నేర్పఱించికొని వాసముఁ జేతురు పేరుపెంపునై.

వారిపేర నచ్చటినాఁడు వన్నెకెక్కె
వారిపేర నచ్చటి వార్ధి వాసికెక్కె
నేఁటికినిగూడ వారి యనింద్యకీర్తి
యూదిశాభూమిఁ దాండవం బొడుచుండె.

ఆర్యనై భవంబునుగాంచి యసురవర్య
లీసుతో వారిపైకి దండెత్తివచ్చి
తుముల సమరంబుఁ గావించి తుట్టతుదకు
నాశమంది రార్యావర్త దేశమందు.

ద్రౌపదీ ధృష్టద్యుమ్నుల జన్మ వృత్తాంతము

ఈ సందర్భమునఁ జిత్రమగు నొండుపాఖ్యానంబుఁ దెలి
పెద నాకర్ణింపుము. ఎఱుంగుదువుకదా, వ్యాసభట్టారకుండు
లిఖియించిన పంచవేదంబన నెగడు మహాభారతమునందు,
బంచపాండవుల యర్ధాంగియైన కృష్ణయుఁ దత్సేనానియగు
ధృష్టద్యుమ్నుండును సయోనిసంభవులని వర్ణింపఁబడుట,
లోకప్రతారణార్థంబు కల్పింపఁబడిన యేతద్విషయముంగూర్చి
సాకల్యంబుగా సత్యంబుఁ దేటపఱతు.-

ఆలమునంపు శౌర్య మడియాలముగా విహరించు వీరపాం
చాలకుమారసింహ గురుచాప సముజ్జృత శింజినీధ్వనుల్
జోలలు పాడుచుండఁగ సుషుప్తినిబొందుచునుండు ధారణీ
పాలవతంసుడౌ ద్రుపదభానుఁ డొకండు కలండు వెల్గుచున్.

చిన్ననాఁడితండు క్షత్రియకులోచిత ధర్మంబగు విలు విద్యను నేర్వ మున్యాశ్రమంబులకుం జని యందు విలువిద్యఁ గఱచుచుండ, భారద్వాజుఁడగు ద్రోణుండు సహపాఠియై తనతో మెలంగుచుండఁ గొండొకనాఁడు ద్రోణునిం జేరంజీరి "నెచ్చెలీ! మా పాంచాలదేశంబునకు నభిషిక్తుండనై నేను రాజ్యంబుఁ జేయునప్పుడు నీవట కరుదెంచినవో నిన్ను మన్నించి నీ యభీప్సితంబుల నీడేర్తు"నని ముట్టఁబలికి విద్యాభ్యాసంబుఁ బరిసమాప్తిఁ గావించుకొని మగిడి పాంచాలదేశంబుఁ జేరి రాజ్యంబుఁ జేయుచుండ, ద్రోణాచార్యుండు కుటుంబభారంబుచేఁ గ్రుంగఁబడి; ద్రుపదుని వేఁడవచ్చి తన్నెఱింగించికొని తత్సన్నిధానంబున నిలువంబడి, చిన్ననాఁటిమాటలు జ్ఞప్తికిఁ దెచ్చి తా వచ్చినపని వినిపించిన, ద్రుపదుండు –

ఓరకంటను బొడఁగాంచి యూరకుండి
యాప్తులనుగూడి పాచికలాడుచుండి
మాటలాడమి గిఱ్ఱున మగిడి ద్రోణుఁ
డచ్చటను బాసి వెడలె దురాగ్రహమున.

తిన్నగ హస్తినాపురము తెన్నునఁబోయి సురాపగాసుతున్
గ్రన్ననఁ గాంచివచ్చిన ప్రకారము సర్వముఁ దెల్పి వానిచే
మన్ననలందుచున్ గురుకుమారులకున్ దగురీతి నొజ్జయై
యన్నము సుంత లేక ధనురాగమ మెల్లను నేర్పి పిమ్మటన్.

గుబుదక్షిణగా భారత
సరపాలకుఁ గట్టి తెచ్చి నాకొసఁగుఁ డో
ధరణీశతసయులారా !
యటమటలే కంచు ద్రోణుఁ డాడిసయంతన్.

ఉరు గర్జాపరిపూర్ణ దిక్తటుఁడునై యుద్యోగసంరంభుఁడై
నరసింహాకృతి దివ్య ఘూర విలసన్నారాచతూణీరుఁడై
నరుఁడుగోర్కిదతిఁ భార్గవుఁబొడిచి విన్నాణంబుతోఁదెచ్చి భూ
సుర పాదంబులమ్రోలఁబెట్టఁ బరితుష్టుండై యతం డిట్లనున్

వీరెవ్వరు ద్రుపద ధరా
వరులా ! యిట్లుల వచ్చిపడినారలు భూ
సుర పదములపై ? తగునే
మతి ? యం చుడికించి పెక్కుమాటలచేతన్.

విడిచిపుచ్చిఁ భాంచాల విభుఁడు మాన
ధనుఁడు రాజలోకమునందుఁ దనకు సంభ
వించినట్టి పరాభవ మెంచి క్రోధ
తప్తచిత్తుఁడై పగ సీగ దారిలేక.

తండ్రిసూడు దీర్పఁ దగిన సూనుఁడు లేమిఁ
దనకుఁ గడిమి లేమిఁ దలఁచి తలఁచి
వనట మిగులఁజెంది పగఁబట్టియున్నట్టి
తాపసుపాముఁనోలె వల్లడిలుచు.

బిడ్డలుసూడుఁ దీర్పఁగల వీకులు గల్గమిఁ దాల్మిలేక యే
యడ్డమువచ్చినప్పటికినైనఁ గదించి నితాంతశక్తి నే
నెడ్డను నేనియుం వగ నబిడ్డలఁబొందెడి నిశ్చయంబుతోఁ
నెడ్డఁదలంచి మంచిదగుతే యెప్పఁడువచ్చునొయంచు నుండఁగన్.

ఉత్తర కురుభూములలో
నుత్తర దిగ్భాగమం దయోనిజ తండం
బత్తరిఁ గాపురముండిన
వృత్తాంతం బెఱిఁగి చకుల నెంటనె పంపన్.

యాజోపయాజులను ముని
రాజుల యుపదేశమంది రహిఁ బ్రాకృత పృ
థ్వీజాని యానఁ దలనిడి
జాజరతోఁ వారు పనిని సాధింపంగన్.

వేగులవాం డ్రావీటికి
వేగమ చని యందుఁగల్గు బిడ్డలనెల్లన్
బాగుగఁ గనిపెట్టుచు నా
భాగమ్మున వేచియుండ బహు నైపుణితోఁ.

పొంగారెడి లావణ్యము
బంగారమునఁ బోని మేనివన్నియ మిగులన్
రంగారెడి సౌష్ఠవమును
సింగారము గలియున్న శిశువులనెల్లన్.

కాంచి, హర్షించి, యేలిక మనోరథం బీడేర్పఁజాలుదు
మని యెంచి, పొంచియుండ నొక్కఁ డేయి—

తెల్లని వెన్నెల గాయఁగఁ
జల్లని పయ్యెరలుదోలు సమయమునందున్
సల్లాపించుచు వచ్చిరి
పిల్లలు కవ లారుబైట విహరింపంగన్.

మూఁడు ఱారలవిల్లు మూపుపై నానించి
పొదినిండ ఱాణముల్ పదిలపఱచి
కైజారు మొలధట్టి గట్టిగానిఱికించి
బారు టేకెను బ్రక్కఁ జారవిడచి

గొనబుగాఁ దలమీఁదఁ గుళ్లాయి సవరించి
మైయెల్ల గోపించు మఱువుఁదొఱిగి
చిక్కిలిజేసినకత్తి చేత్రిలో ధరియించి
బొబ్బరించెడి గవ్వఁజబ్బఁ దాల్చి

గున్న టేనుఁగు మఱపించు గునుకునడల
మొలకలెత్తెడి చిఱునవ్వు మోముఁగప్పఁ
బదిపవారేండ్లు గడచన్న బాలకుండు
ధైర్య సౌందర్యరాశి యచ్చటకువచ్చె.

ద్వితీయాశ్వాసము

మసక మైచాయ దెసలెల్ల మసరుచుండఁ
గసటులేని లావణ్యంబు గంతులిడఁగ
ముద్దు మాటలుగట్టిడి ముద్దరాలు
బాలయొక్కర్తు నీఁతోఁ బయలుదేఁగ.

ఇదె యదనని తలపోసి దు
పద భూపతి చారపాళి పఱిగొనవారిన్
గడసి పయింబడి పట్టుక
పదపదమని పైనమయ్యెఁ బాఱతుకడకున్.

వచ్చిన చారులు మ్రొచ్చిమిఁ
దెచ్చిన బిడ్డలను గలక దేరిన మదితోఁ
జెచ్చెరఁ గనుగొని, పసదన
మిచ్చి యవలకంపి వారి నెల్లరఁ బిదపన్.

పట్టరానట్టి సంతోష భావమునను
ముద్దు పసిబిడ్డ లిద్దరి మోముఁగాంచి
యేమిచేయంగఁ జేయూడ కేకతంబ
మిగుల యోజించి, యోజించి మెలపుతోడ.

శిష్టులఁగూడి మంతనముఁ జేసి, పరాకిసుమంత లేక సం
తుష్టినిబొంది యంత తమ తోయమువారికిఁ జెప్పి పుత్రికా
మేష్టి నొసర్చి బిడ్డలను నెట్టులొ కాంచెదనంచుఁ గార్య సం
సృష్టమనంబునన్ బలికి చెచ్చెర దీక్షితుఁడై పునీతుఁడై.

హోతలు బుక్కులం జదువ చుండగ మిక్కిలి శ్రద్ధతోడను
ద్గాతలు సామవేదమును గానముసేయ మనోహరంబుగా
భ్రాతిగ యాజికుల్ సకల వస్తువులన్ సమకూర్చుచుండగ బ్రి
ఖ్యాతిగ యజ్ఞగుండ సముఖంబున భూమిపుత్రుడి దేవిత్రో.

సమిధలనువేసి యజ్ఞ గుండమున మిప్పుల
నాజ్యమునుబోసి యగ్ని చల్లారకుండ
వేల్చుచుండెను దుపద పృథ్వీవరుండు
భార్యతోడబాటు పరవశత్వమునజేసి.

యజ్ఞధూమంబు దిశలెల్ల నావరింప
యజ్ఞగుండంబు మంటతో నావళింప.
జెవులు చిల్లులుపడుచుండ జెప్పదొడగి
రథిలమంత్రంబు లొప్పుగా నచ్చి మునులు.

ముగిసీ ముగియకమునుపే
బగబగ సవనాగ్ని యన్నివైపులం బర్వెన్
సెగచే మొగములు మొగిడెక
బొగచేం బ్రజ కన్నుదోయి మూతలుపడియెక.

కన్నుగవవిప్పి కనుగొన్న ఋణమునందె
మెఱుగు టొడలితో జన్నంపు టరుగుకడను
బాలుడొక్కండు ముఱిపెంపు బాల యోష్ట
నిలిచియుండిరి మిఱుమిట్లు గొలుపునట్లు.

ద్రుపదరాజన్యవంశంబు దొట్టుటకును
నగ్నిగుండంబులో నిప్పు డవతరింపఁ
జేసె నీయమళంబును సృష్టికర్త
యనుచుఁ దడబాటు లేకుండ ననిరి మునులు.

ద్రుపదధరాధినేత పరితోషవశంవదుఁడై వినీతుఁడై
విపుల తపోధనుల్ మిగులఁ బ్రేమను దీవనలిచ్చి పంపఁగా
నపుడె శిశుద్వయంబునుబ్రియంబునఁదోడ్తొనిప్రోలుచొచ్చిమో
హపరవశత్వభావమున నన్నియు నేమఱిపోయె నక్కటా !

యజ్ఞవేదికామధ్యమం దవతరించి
నందున నయోనిజులు కసిగందులనుచుఁ
జాలెఁ బాంచాలమెల్లను మాటుఁబెట్టి
వారి యన్వయంబుఁ దెలియఁబఱచకుండ.

కృష్ణ యనుపేర బాల వరిష్ణయగుచుఁ
బాండవేయుల యుమ్మడిభార్యయయ్యెఁ
బాండవ పృతనాధీశుఁడై బాలకుండు
వినుతికెక్కె ధృష్టద్యుమ్నుఁ డనెడిపేర.

పుట్టుపూర్వంబు లజ్ఞాతంబులగుటంజేసి, కాలవశంబున
నయోనిజుఁడనెడి పేరు విలుప్తంబగుడు, ధృష్టద్యుమ్నుఁడు
పాంచాలుండయ్యెఁ గృష్ణయుఁ బాంచాలియయ్యె. ఇదియ
సురాసురాయోనిజుల పూర్వవృత్తంబు. విస్తరించి యెఱింగిం

చితికదా! మునిమాపగుచున్నది. బిడ్డా! యీ గోష్ఠిఁజాలించి కాల్యంబులఁ దీర్చికొన, గంగమదువునకుఁ బోదము" అని వాక్రువ్వ వెంటనే నేను గట్టాయితంబుకాగా బయలుదేరి పోయితిని.

ఈ కథ వ్రాసిన విన్నను
వాకొన్నను బాడిపంట పరుపముసుబ్బన్
తేకువ జోకయుఁ బ్రబ్బున్
బ్రాకటముగ లిబ్బులుబ్బుఁ బైఁబములబ్బన్.

ద్వితీయాశ్వాసము సమాప్తము

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్స్, విజయవాడ-2.

సూతపురాణము

తృతీయాశ్వాసము



కవిరాజు

త్రిపురనేని రామస్వామి చౌదరి



తొలిపలుకులు :

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, ద్రావిడులు,
దక్షిణాపథము, ఆర్యమంత్రాంగము, రఘునీతి,
రాముఁడు, రావణుఁడు.

మొత్తము కోళ్ళు

యథార్థ ప్రహ్లాదచరిత్రము

యథార్థ రామాయణము



తొలిపలుకులు

"ఆర్యస్త్రైవర్ణికః" యని పూర్వులు నిరాఘాటంబుగ వాకొనియున్నారు. దీని యర్థమేమి? ద్విజులని నేఁడు వ్యవహరింపఁబడుచున్న మూఁడుకులములవారే యార్యలోకంబునకుఁ జెందినవారని పూర్వుల యభిప్రాయము. అయినచో శూద్రులని కలగూరగంపగా వర్తమానంబున వ్యవహరింపఁబడుచున్న నాల్గవజాతివారి యుపపత్తియేమి? ఎవ్వరువీరు? చిరకాలమునుండి సామాన్యస్వత్వదూరులయి వీరు నీచదశం బొరలాడుటకుఁ గారణమేమి? స్మృతులయందుఁ జెప్పఁబడిన వీరి జన్మకథనము నిజమయినదేనా? నిజముగ స్మృతులు వీరికొసంగిన స్థానమేనా వ్యావహారికమునందుఁ జెల్లినది, చెల్లుచుండినది? స్మృతివాక్యములకు నాచారమునకు భేదమెట్లు తటస్థించినది? స్మార్తధర్మవిరుద్ధముగ దక్షిణాపథమున వీరికిఁ బ్రజాపాలనము, సేనాపతిత్వము, మంత్రిత్వ మెట్లు లభించినది? ఈ యంశములన్నింటిని గూలంకషముగను, సిద్ధాంతముగను, సవితర్కముగను జర్చించుట మా విధియని నమ్మి యిప్పుడద్దాని కుపక్రమించుచుంటిమి.

ఉపర్యుదాహృతమగు లోకోక్తినిబట్టి శూద్రశబ్ద వాచ్యులయిన మానవులు 'ఆర్యులు' కాక 'అనార్యుల'ని మాత్రము స్పష్టముగఁ దేలుచున్నది. అయినచో నీయనార్య

లెవ్వను? శాస్త్రోపశాస్త్రసమన్వితమయిన ద్రావిడలోకంబు సకుఁ జెందినవారు. వీరార్యపూర్వప్రాయాత్రకుఁ బూర్వమునుండి యీ దేశంబున వసించుచున్నవారు. విదేశీయులు, విజాతీయులయిన యార్యులు తమ దేశంబునకు వలసవచ్చినపుడు, మోహరించి, యొడ్డారంబులొడ్డి యొఱగడ్డములందొక్కి, పెక్కుశతాబ్దులు హోరాహోరిం బోరి, పోరి, యార్యుల తెక్కలి త్రోవలను నరికట్ట సడుముకట్టి వసుంధరాభాగమును, గవోష్ణ రక్తధారాపరిప్లుతమును జేసిన మహావీరులు. ద్రవిడోపహాతులయి వెడందలగు నార్యుల కుతంత్రంబులకును, నవినీతికిం జిక్కి పరాభూతులయి వీరు త్తరాపథమునుండి వెనుకకు మరల వలసినవారైరి. వెనుదిరిగిన ద్రావిడలోకంబు నందలి క్షుత్ క్షామములను, వికలాంగులను, బందీలుగాఁబట్టి యార్యులు వారలను బానిసీకరణ జేసికొనిరి; లోఁబడిన ద్రావిడులను గట్టు దిట్టములలో నుంచి, యొన్నడెట్టి తిరుగుఁబాటు జరుగకుండుటకునై, స్మృతులు రచియించి, వీరికి ధర్మోపదేశంబుఁ గావించిరి. సర్వస్వాతంత్ర్యములకు దూరగులంజేసి, కొంచెమించుమించుగా సంఘబహిష్కృతులనుగాఁ జేసిరి. వీరికిఁ ద్రైవర్ణిక శుశ్రూషయే విధివిహితమనిరి. ఇస్తువును గడించుటకు హక్కులేదనిరి. గడించిన యిస్తువేమిటిని నున్న యొడల బ్రాహ్మణుల పరముఁ గావింపమనిరి. వీరికడ ధనమున్న యొడల రాజు బలాత్కారముగానైన లాగికొనుట ధర్మమనిరి. ఇవియుత్తరాపథమున నున్న ద్రావిడుల స్థితిగతులు.

తొలిపలుకులు

ఇది యిటులుండ నార్యులయందలి మూఁడు వర్ణముల వారికి స్వత్వములయందు నీషద్వ్యత్యాసమైనను గల్గుటకుఁ కారణమేమియో యోజింతము. దీనిని బరిపూర్ణముగా గ్రహించుటకు మూలసూత్ర మొక్కటియున్నది. అది యేదంటికేని, విపరించెద మాలించుఁడు. స్మృతికర్తలు పెద్దలు నీ మూఁడు భాగములయందలి మానవులకు శరీరవర్ణము (అనఁగా నొడలిరంగు) మూఁడు రకములుగ నుండునని వాకొనిరి. ఒక్కజాతియుండే దేహచ్ఛాయయందు నీ భేదము కల్గుటకుఁ గారణమేమి? నిజముగ నార్యా భాగములవార లార్యా వర్ణములఁ గలిగియే యున్నారా? దీనికిని జాతివిభాగమునకును, స్వత్వనిర్ణయమునకును, సంబంధమేమయిన నున్నదా? మీమాంసఁజేసి పరిశీలింతము.

మా యభిప్రాయమున నార్యా విభాగములకుఁ జెప్పఁబడిన దేహచ్ఛాయకును, స్వత్వనిర్ణయమునకును గావలసినంత సంబంధమున్నది. శీతోష్ణ పరిస్థితులవల్ల దేహచ్ఛాయ మాఱు ననుట యెల్ల రెఱిఁగినదియే. అతిశీతల దేశవాసులు తెల్లగను, నత్యుష్ణదేశవాసులు నల్లగనుందురు. ఈ కారణముచే శీతల దేశ వాసులగు నార్యులు తెల్లగను, నుష్ణదేశవాసులగు ద్రావిడులు నల్లగనుండిరి. ఇందు సృష్టివైచిత్ర్య మేమియు లేదు. హిమాలయోపరిభాగమందున్న కైలాసమందు వసించిన శివుఁడు తెల్లనివాఁడని పురాణములయందు వర్ణింప

బడెను. శ్వేతాంగులయిన యార్యులయందు వర్ణవిభేదమెట్లు సంభవించినది? సంభవింపనియెడల నీ దిగువఁ జెప్పఁబడు నార్యనిర్ణయమునకు నర్థమేమి? బ్రాహ్మణులు శ్వేతాంగులనియు స్మృతికర్తలు నిర్ణయించిరి. దీనికర్థమేమి? వివరింతుము. శ్రద్ధగా నాలింపుఁడు.

ఆర్యులు శ్వేతాంగులు; ద్రావిడులు కాలాంగులు. వీరిరువురి రక్తసాంకర్యముచేఁ గలిగిన ప్రసవములయొక్క దేహచ్ఛాయ రకరకంబులుగ నుండును. అనఁగాఁ దెలుపుగాక, నలుపుగాక, తెలుపు నలుపు నడుమనున్న రంగులన్నియు సప్పుడప్పుడు బిడ్డల శరీరమునందు గన్పట్టుచుండును. ఈ కారణముచేతనే యార్యులయందు వర్ణవిభాగ మేర్పడవలసి వచ్చెను. ఈ వర్ణవిభాగముతో హక్కులయందుఁ దారతమ్యముకూడ నవసరమయ్యెను. అంతియకాని కొంద ఱాధునికు లాడునట్లు సంఘశ్రేయస్సుకొఱకుఁ, గార్యవిభాగము చేయఁబడినది యని చెప్పుమాట నిరర్థకము, నిర్మూలము, నిరాధారము. పైన వాక్రొనఁబడిన గుప్తభావమును వ్యక్తీకరించుటకొఱకే, దీనికి వర్ణవిభాగమని పేరిడఁబడెను. వర్ణమనఁగా దేహమునయొక్క రంగు. రంగునుబట్టి యేర్పడిన విభాగమని యనుమానరహితముగ స్పష్టమగుట లేదా? వైతండికులకు నేమి చెప్పఁగలము? ఎట్లు నచ్చఁజెప్పఁగలము? స్వత్వభేద మెట్లువచ్చునో క్రింద విపులీకరింతుము.

బ్రాహ్మణులు శ్వేతాంగులు

బ్రాహ్మణవర్ణము తెల్లనిది. అనఁగా నార్యుల దేహ చ్ఛాయ యెట్టిదో, బ్రాహ్మణుల దేహచ్ఛాయకూడ నట్టిది. దీనింబట్టిచూడ బ్రాహ్మణజాతియందు సాంకర్యములేదని ధ్రువంబగుచున్నది. సంకరులుకాక యార్యత్వము మూర్తీభవించినట్లుండిన బ్రాహ్మణు లార్యులయందుఁ బరిశుద్ధులుగను, బరిపూతులుగను నెన్నఁబడిరి. మహమ్మదీయ రక్తసాంకర్యము లేని చిత్తూరు రాణావంశమునకున్న గౌరవ మితర రాజపుత్ర కుటుంబములకున్నదా? ఇది యట్టిది. ఈ కారణముచేతనే యార్యసంఘము బ్రాహ్మణులకు "దాసోహమ్మ"నినది. సంఘమును శాసించి నడుపుటకు వీరికే యధికారము కల్గినది. దోషాదోష నిరూపణము వీరి హస్తగతమయినది. విన్నన్న చెప్పినదే వేదమయినది. స్థిరచరరూపకమైన యిస్తువును గడించుట వీరి విధికాదు; కాని దానిని బరిపాలించుటకుఁ బంచి పెట్టుటకు సర్వాధికారమున్నది. ఈ పద్ధతిమాత్ర మద్భుత మేధావిశేష నిష్పన్నము. గడించలేకపోయితిమే యను బెంగ యిక్కడ లేదు. ఇంకలోఁ బోయి రాజుటలేదే యను విచార మక్కడ లేదు. కొడ్డిగము తీయనక్కడ లేదు. ఏ దినమున కా దినము వలయు పదార్థములతో వీరియింటిని సంఘమంతయు నోలలాడించును. అవురా! తొల్లిబ్రాహ్మణుఁడు సంఘశ్రేయస్సు కోఱకై యెట్టి దుర్భరకష్టములను బొందెనో చూచితిరా!

క్షత్రియులు రక్తాంగులు

అత్యధికాంశ మార్యరక్తము, స్వల్పాతిస్వల్పాంశము దావిడరక్తము కల్గియుండుకతన నీవర్ణమేర్పడును. ఇందు చేతనే బాహ్మణుల కున్న యధికారములో లవలేశము తక్కిన దక్కిన యధికారమంతయు క్షత్రియులకుం గలదు. యజనయాజనాధ్యయనాధ్యాపక దానప్రతిగ్రహములలో నొక్క ప్రతిగ్రహముదక్క క్షత్రియునకు సర్వాధికారమున్నది.

వైశ్యులు పీతాంగులు

క్షత్రియులకన్న నెక్కువ రక్తసాంకర్యము కలవారు. అనఁగా నెక్కువ దావిడరక్తమున్నవారు. ఇందుచేతనే పీత వర్ణము వచ్చినది. వీరి యధికారము సంకుచితమైనది. షట్కర్మములలో యాజనాధ్యాపక ప్రతిగ్రహములకు వీరి కధికారము లేదు. ఇంతకన్నను నెక్కువ దావిడ రక్తమున్నవారెల్లరు దావిడులుగనె పరిగణింపఁబడిరి. ఇచ్చట నొక్కటి విచారింపవలయును. పుట్టిన బిడ్డయొక్క జాతి నిర్ణయింపవలసి వచ్చినప్పుడు బీజక్షేత్రములయందు బీజమునకే నాఁడెక్కువ ప్రాధాన్య మీయఁబడినది. పల్లెదానియందుఁ బరాశరునికిఁ బుట్టినబిడ్డ తండ్రినిబట్టి బ్రాహ్మణుఁడయ్యెను. చండాల స్త్రీ యయిన యరుంధతి (అక్షమాల) యందుఁబుట్టిన శక్తిమహా

మునితండ్రిసంబట్టి బ్రాహ్మణుండయ్యెను. నాడు నేడు వోలె క్షేత్రప్రధానముగాక బీజప్రధానముగా నుండె. పెండ్లి పేరంటము లేని ఋషులు పెక్కురు ఇంగ్లీషు భాషలోని లోక్కోక్ట్రిబోలె Sowing of wild oats నిరాఘాటముగ జరిపిరి. ఇందుచేతనే పెక్కువాంతర జాతు లేర్పడుటకు వీరు గారణభూతులైరి.

ద్రావిడులు కొలాంగులు

ఆర్యులచే నోడింపబడిన ద్రావిడులకు బానిసతనము తక్కువ వేఱే యిస్తువు లేకపోయినది. పరువు ప్రతిష్ఠలు మటు మాయమయ్యెను. ఆర్యులు మహాహంకారముతో ద్రావిడులతో బొత్తు నిచ్చగింపక, మిగుల దిరస్కారమును జూపించిరి. చెప్పరాని కట్టుదిట్టము లేర్పఱచి ద్రావిడులను దూర దూరముగా నుంచిరి. కట్టుదిట్టములదాటి యేర్పడ్డ వివాహముల వలన గల్గిన సంతానమును, హీనజాతులను గొన్నింటి సృష్టించి, వానిలోనికిం ద్రోసిపుచ్చిరి. ఈ జాతులకు సుగతులు లేవని చెప్పిరి. ఇది యార్యావర్తనసుసందలి కథ.

దక్షిణాపథము

దక్షిణాపథమున వైశ్యులనబడు కోమటులెన్నడు కర్షకులుగానిగాని గోపకులుగానిగాని లేరు. ఎన్నడు పీతవర్ణులుగానుండ నున్నట్టు కన్పట్టదు. తెలమ, కమ్మ, రెడ్డి మొదలగు

వారు సేవావృత్తియందు లేరు. స్మృతులు చెప్పిన ''సచ్ఛూద్రా గోపనాపితౌ,'' అను ననుశాసనము దాసీవిడలోక మెప్పుడు నెఱుంగదు. నాపితులను (మంగలులను) దాకిన స్నానము చేయకుండుట సంప్రదాయ విరుద్ధము. ఇంతియ కాక మృతాశౌచములయందు స్మృతి నియమములకు మిగుల విరుద్ధములయిన యాచారములు స్మార్తశూద్రులనఁబడు వెలమ కమ్మ రెడ్డి జాతులయందు సుప్రసిద్ధములు. ఇందు చేతనే స్మృత్యధికారము దక్షిణాపథమునం దెన్నఁడు ప్రచారముఁ గాంచలేదని చెప్పుచుంటిమి. గౌతమ ధర్మసూత్రములు మొదలు పరాశరస్మృతివఱకుఁ గల స్మృతులయందు నెచ్చటను జెంచుజాతి దక్క దాసీవిడజాతులు పేర్కొనఁబడి యుండలేదు. మనుస్మృతియందు మాత్ర మాంధ్రులు మ్లేచ్ఛులుగాఁ బరిగణింపఁబడి గ్రామబహిష్కృతులయిరి. ఈ 'ఆంధ్రులు' తెలుఁగువారు కారు. ఆంధ్రుల మాతృ భాష ప్రాకృతము. తెలుఁగువారి మాతృభాష తెలుఁగు. ఆంధ్రభాషాలిపి నాగరలిపిని బోలియుండును. వైయాకరణులు తెలుఁగును వికృతియనిరి. ఇది ప్రమాదజనితము. సంస్కృత మెట్టిదో తెలుఁగుగూడ నట్టిదే. అనగా సంస్కృత మెంత స్వతంత్రభాషయో, తెలుఁగుకూడ నంత స్వతంత్రభాష. ఇంతియెకాని తెలుఁగు సంస్కృతభాషావికృతి కాదు. కాల వశంబునఁ బెక్కు సంస్కృతభాషాపదములు, ప్రాకృతభాషా పదములు, సంస్కృతమున దాసీవిడశబ్దములు చొరినట్లు,

తెలుఁగునం బ్రవేశించి కొంతవఱకు వికారరూపము గల్గించిన మాట వాస్తవము. ఈ వికారరూపమే కొందఱనభీజ్ఞులను దెలుఁగు సంస్కృతభాషాజన్యమనియు, వికృతియనియు నని పించినది; యనిపించుచున్నది. క్రీస్తుశకమునకుఁ బూర్వము "ఆంధ్రులు" తెలుఁగుదేశమును జయించి, రాజ్యముచేసి, కాలచోదితులయి రాజ్యమును గోల్పోయి, తెలుఁగువారి యందు లీనమైపోయిరి. ఇందుచేతనే యాంధ్రుల దేహచ్ఛాయ రకరకంబుగ నుండును. బాపన వెల్లరంగు మొదలు కారునలుపు రంగువఱకు గల రంగులుగల్గి యాంధ్రుల దేహచ్ఛాయ యెప్పుచుండును. ఘూర్జర దేశము మొదలు తెలుఁగు నాఁటివఱకు నాంధ్రుల శిలాశాసనములు ప్రాకృతభాషలోను, బ్రాకృతలిపిలోను నచ్చటచ్చటఁ గనపట్టుచున్నవి. నాఁటనుండియు నేఁటిదనుక "ఆంధ్రశబ్దము" తెలుఁగు శబ్దమునకుఁ బర్యాయపద మైపోయినది. నేఁటికిది చరిత్రాంశమైనది. భేదము పాటింపఁదగినది కాదు.

ఆర్యులు బహుశ్రద్ధతో, దూరదృష్టితో ద్రావిడులతో వివాహసంబంధము నిషేధించిరి. అందు ముఖ్యముగా నార్యస్త్రీలకును ద్రావిడ పురుషులకును జరుగు పెండ్లింపు పాపహేతువని శాసించిరి. ఏతత్సంతానమును సంఘబహిష్కృతులనుగాఁ జేయుటకై చండాలాది జాతులను సృష్టించి యందుఁజేర్చిరి. కాని యార్యపురుషులకును ద్రావిడ స్త్రీల

కును వివాహములు సంపూర్ణముగా నిషేధింపఁబడినట్లు తోచదు. మునివర్యుఁడయిన వసిష్ఠుడు, చండాలినియైన యక్షమాలను వివాహమాఁడెను. ఈ వివాహ మార్యజన దూషితము కాలేదు. ఇట్టి వివాహములచేతనే వర్ణభేద మేర్పడుచుండును. అమెరికా దేశమునందు 'అమెరికను-నీగ్రో' యనులోమ విలోమ వివాహప్రతిఫలముగా నిట్టి వర్ణభేదముగల మానవులు పెక్కురు దృష్టింబడుచుందురు. ద్రావిడుఁ డార్యస్త్రీతో వ్యభిచరించినయెడల విధింపఁబడు శిక్ష ప్రాజ్ఞలోకమునకుఁ గంపము గల్గింపక మానదు. ఆర్య ద్రావిడులు సమాన నింద్యులయినప్పుడు విధింపఁబడెడి శిక్ష యందుఁ దారతమ్యము చాలఁగలదు. ఋషులనుగూడ జాత్యహంకారము, జాతివైరము ధర్మదూరగులనుజేయుట సంతాపకరము. మూఁడు నాలుగువేల సంవత్సరములనాఁ డార్యావర్తమునఁ బ్రబర్శింపఁబడ్డ నాటకమే యీనాఁడు 'అమెరికా' దేశమునఁ బ్రబర్శింపఁబడుచున్నది. నాఁటి యార్యావర్తము నేఁటి యమెరికా యైనది. మూఁడు నాలుగువేల సంవత్సరములు కడచెన్నను నార్యమంత్రాంగమునం దేమాత్రము వ్యార్పు గానరాదు. హిందూస్థాన్యుల స్మృతులను బరీక్షించి, అమెరికనులు నీగ్రోలయెడఁ జూపు దుస్సహ ప్రవర్తనమును బరిశీలించినయెడల నేమాత్ర భేదము గన్పట్టక యచ్చున గ్రుచ్చినట్లుండును; దేశకాలపాత్రముల వలనఁ గల్గిన యీషద్భేదము మాత్రమే లోచనగోచరమగును. ఆర్యావర్తమున

ద్రావిడులు పరాజితులయిసను రాజ్యములు కొన్ని యట్లే నిలిచియున్నవి. బాహుశాలురగు ద్రావిడవీరులు దక్షిణా పథమునం దార్యులను గాలు వెట్టుకుండ దోర్బలమునుజూపి తఱుముచునే యుండిరి. అమెరికాయందున్న నీగ్రోలు బాని సలుగాఁ బోయి, యమెరికనుల కపణాకటాక్షముచే నెట్టులో స్వాతంత్ర్యమును గడించినవారగుటచేతను, నీగ్రోరాజులు లేమిచేతను, అమెరికనులను మాఱాండ్రగల పోటరుల లేమి చేతను "అమెరికను" ఆర్యుల నిరంకుశాధికారము శతాధి కముగా విశంకటముగా సాగుచున్నది. హిందార్యులు కొన్ని నియమము లేర్పఱచికొని మృషావిచారణనైనను సల్పి ద్రావిడులకుఁ గఠినదండనల విధించిరి. అనఁగా నేదోయొక గతి శాసనబద్ధులై యుండినట్లు నటించిరి. ఇఁక అమెరికనులో విచ్చలవిడి చెలరేఁగి దోషియని చెప్పంబడునీగ్రోను, విచా రణలేకయే, దోషము నిర్ధారణచేయకయే, యే చెట్టునకో, యే యురికంబమునకో వ్రేలాడఁ గట్టుదురు. నీగ్రో దురవస్థఁ జూడ, న్యాయస్థానము లేదు. రక్షకభటులులేరు. దైవ మంత కన్నను ముందే లేఁడు. దారిని బోవువారెల్లరు రివాల్వరుతో నొకటి రెండుగుండ్లను నా నిర్భాగ్యుని జీవచ్ఛవంబు దూసి పోవ వదలుచుందురు. సంవత్సరంబున కిట్టి దుర్మరణములు పెక్కులు వాటిల్లుచుండును. దీనినె 'Lynching' అందురు. ఇట్టిమానవపిశాచులను ప్రభుత్వమైనను శిక్షించుట లేదు. పరస్పరాంగీకారముతోనైన నీగ్రో పురుషుఁడు అమెరికను

శ్వేతాంగితో వ్యభిచరించిన, Lynching జరుగుచుండును. కాని బలవంతముగా నమెరికను పురుషుఁడు నీగ్రో స్త్రీతో వ్యభిచరించిన, విచారణ లేదు. శిక్ష లేదు. భగవంతుడు నిష్పక్ష పాతియఁట. సర్వాంతర్యామియఁట. ప్రతిఫలము లేకుండ నిట్టి ఘాతుకకృత్యములు నిరంతరాయముగా వందలకొలంది యేండ్లేల సాగుచుండెనో యెవ్వనికెఱుక ? దక్షిణాఫ్రికా యందును గొంచెము భేదముతో నిట్టి విషమపరిస్థితులే తెల్ల నల్ల జాతులమధ్య సాగుచున్నవి.

ఆర్యమంత్రాంగము

ఆర్యులు కార్యసాఫల్యమునకుఁగాను నెట్టి కొఱ ముట్టులనైన నుపయోగింప వెనుదీయనివారు. పెక్కుమా రులు స్త్రీల నుపయోగించి కార్యము నెఱవేర్చికొనిరి. కాని తఱచు ద్రావిడ రాజ్యములను బదభ్రష్టులను జేయుట యందుఁ గుటుంబ కలహంబులను గల్పించియు, రాజద్రోహు లను సృష్టించియుఁ గార్యంబుల నెగ్గించుకొనుచు వచ్చిరి. సుగ్రీవునిఁ జేపట్టి, నాలిని సంహరించి, వానరరాజ్యంబును సామంతంబుగాఁ జేసికొనిరి. వేరిమిచేఁ బ్రహ్లాదునిఁ జీలఁదీసి, హిరణ్యకశిపుని మడియించి, ప్రహ్లాదుని నామమాత్ర రాజును జేసి, తద్రాజ్యమునఁ బలుకుబడి సంపాదించుకొనిరి. రాజ్య తృష్ణఁ గల్పించి విభీషణుని దగ్గరకుఁదీసి రావణునిగూల్చి లంకారాజ్యమును హరించిరి. సత్యనిరతుండును ధర్మరతుం

డును నైన బలిచక్రవర్తిని, జారుండును భ్రాతృహంతకుఁడు నగు దేవేంద్రునికై మాయోపాయంబుసఁ దెగటార్చిరి. ఆర్యులు కర్జముఁ దీర్చికొనుట కెట్టి హేయభాజనములగు ధర్మపీడలుచేయఁ గొంకరో యీ క్రింది కథంజదివిన బోధ పడకపోదు. వైరిజన దుర్భేదమగు కోటనుగట్టికొని త్రిపురా సురులు నిశ్చింతగా రాజ్యము చేయుచుండిరి. ఆర్యులు వారల నొంచనేరక, వారివైభవము కన్నుఁగుట్ట శాంతిలేకయుండిరి. త్రిపురాసురపత్నులు మహాపతివ్రతలు; ధర్మపరాయణులు. ఎన్నివిధములఁ బ్రయత్నించినను, నార్యుల వేగుపనివల్ల లాభము చేకూరదయ్యె. దాన నార్యులు కలుషితహృదయులై బుద్ధుని (శాక్యమునికాదు) త్రిపురాసురుల భార్యలంజేరి, వారిని ధర్మచ్యుతలంజేసి, వారివల్ల రహస్యములను దెలిసికొని రమ్మని ప్రేరేఁచి యంపిరి. బుద్ధుఁడెన్నిదినములో వేచి వేచి, యెట్టులో వారల నేకాంతముగఁ గలిసికొని, పాషండమతము బోధించి, వేదబాహ్యులనుజేసి, లోఁబఱచికొని, గుట్టుఁ బేడు చేసి మగిడివచ్చెను. అటుపై నార్యులు దండెత్తి త్రిపురంబు లను ముట్టడించి కీలెఱిఁగినవారగుటచే నశ్రమంబున త్రిపురా సురుల నొడిచిపుచ్చి, వారి పట్టణంబులఁ ధ్వంసముఁజేసి జిల్లేడువిత్తనముల పెదఁజల్లిరి. భగవంతుఁ డార్యుల యేఁటి కోళ్ళు, మొత్తుకోళ్ళంగీకరించి బుద్ధుఁడై యీ యకార్య మును జేసెనఁట. ఈయన యెట్టిభగవంతుఁడో తెలియ రాదు.

శ్రీరాముఁడు వాలింజూచి బెగ్గిల్లి, ప్రాణంబు లెగిరి పోవ నొంటి ప్రాణంబుతోఁ, జెట్టుమాటున డాఁగి, యొక్క యమోఘశరంబుఁ దొడిగి, యొంటివానిని, భయమ్మునిండ్లో నైమఱచి యొక్కటి కయ్యంబుఁ జేయువానిని, జంకుగొంకు మాని చంపెను. కట్టకడపటి యుద్ధంబున రావణునితోఁ బోరి పోరి, డస్సి వ్రస్సి, యధర్మంబని యెఱింగియుఁ, దన్నాభీ కమలంబున నమృతంబున్నదని సాఁకు గ్రహించి, శ్రీరాముఁడు రావణుని బొడ్డుపైఁగొట్టి మడియించెను. సత్యైకనిరతుఁడును నిష్కపటియు నగు ♦ బలిచక్రవర్తి తాఁకోర్కజాలక వరంబను మిషచే నొక్క 'పొట్టిబింగణా'చే నెత్తిపైఁ గాలు వెట్టించి పాతాళంబునకు దిగఁద్రొక్కించిరి. భీమార్జునకృష్ణులే కమై, రాత్రిపూట, శివపూజానిమగ్నుఁడయిన జరాసంధుని నొంటివానిని, నిరాయుధుని మడియించిరి. ఇట్టి నెన్నియో

♦ బలిచక్రవర్తి మలయాళదేశమునకుఁ బ్రభువు. నేఁడుకూడ మలయాళీలు 'ఓనమ్' పండుగ యని యొక్క పెద్దపండుగఁ జేతురు. అది బలిచక్రవర్తి దేశమును సుభిక్షముగాఁ బరిపాలనఁ జేసినందులకుఁ గృతజ్ఞతా సూచకమని యందురు. పండుగదినములలో దేశమంతయు నిత్యకల్యాణము పచ్చతోరణముగా నుండును. పండుగదినములలో బలిచక్రవర్తి యేఁడాదికి నొక్కతూరి తనదేశమును జూచిపోవ్రుటకు వచ్చునని మలయాళీల మూఢ విశ్వాసము.

నిదర్శనములు చూపవచ్చును. ఇఁక రామాయణ కథానాయ కులఁ గూర్చి కొంత చర్చింతము.

రా ముఁ డు

పితృవాక్య పరిపాలకుండనియు, నేకపత్నీ వ్రతుండనియుఁ బూర్వ లుగ్గడించిరి. రావణుండు లోకకంటకుండనియు, నాతని జంపెఁ గావున నవతారపురుషుడనియుఁ గొనియాడిరి.

పితృవాక్యపరిపాలకుండేనా ?

కృతజ్ఞతాపూర్వకంబుగా నిచ్చిన వరద్వయంబున నేకాఁకియై రాముఁడు పదునాలుగేండ్లు వనవాసంబుఁ జేయుట, భరతుండు పట్టాభిషిక్తుండగుట యభిలషించి కైక దశరథుని యర్థించెను. దశరథుండును. పిడుగడచిన చ్చె యగునఁ, గాదని చెప్పకుండఁ జింతావేగమున నోడలు తెలి యక నోటికొలంది కైకను దిట్టి, తిట్టి విసంబుఁడై పడిపో యెను. రాముఁడు చనుదెంచి సర్వంబును గైకేయి ముఖం బున నెఱింగి వనవాసంబునకుఁ బయనమయ్యెను. ననుయాయి యయిన లక్ష్మణుండు రాకమానసని చెప్ప, అర్ధాంగియయిన సీత తన్నుఁ గొనిపోవఁగఁ జిత్తో బతిమాల, శ్రీరాముండు వెంటనే యిరువురితోఁడను బయనించెను. దశరథుండు శ్రీరా మునకు నేమియుం జెప్పలేదు. కైక యొక్కనినే యడవికిఁ బొమ్మనియె. ఇరువురితోఁ గలసి శ్రీరాముఁ డడవికిఁ

బోయెను. మేనమామ యింటినుండి పితృమరణవార్త విని భరతుండు సాకేతంబునకు వచ్చి, తల్లివలన సరోష్మదంతంబెఱింగి, యచట నిలువ నొల్లక, చిత్రకూటంబుననున్న శ్రీరాముని కడకు వచ్చి సాకేతంబునకుఁ దిరిగివచ్చి, పట్టాభిషేకంబుఁ జేసికొమ్మని నొక్కి-నొక్కి వేడెను. శ్రీరాముండు కారణాంతరములచే సమ్మతిలేనివాఁడై, రాజ్యంబు తన చేతినుండి జారిపోకుండ నుంప నిశ్చయించినవాఁడై, వెట్టిభరతునకు నచ్చఁజెప్పి, తనకుఁ బ్రతిగాఁ దన పాదుకాద్వయము వానికి నిచ్చి పంపెను. శ్రీరాముని యీ కార్యముచే భరతుఁడు సాకేత సింహాసన మెక్క-లేదు; తా నొంటిగా నరణ్యమునకుఁ బోయి యుండలేదు. దశరథుడు కైకకు నిచ్చిన రెండువరము*లీవిధముగా శ్రీరాముఁడు తీర్చెను. శ్రీరాముఁడు పితృవాక్యపరిపాలనమిషచే ద్రావిడలోకంబును జయించి, రాజ్యావిస్మృతిఁ జేసికొనుటకు దక్షిణాపథమునకు వచ్చెను గాని వేఱొండుకాదు.

నిష్కారణముగ మునులయెదుట గాక్షసవధ చేసెదనని శపథములు పల్క-న రామునిఁజూచి, సీత భయపడి యేల యిట్టి శపథమును జేసితిరని శ్రీరాముని బ్రశ్నింప సీతతో నిట్లు చెప్పెను:. * "నేను గైకేయీ వరవ్యాజంబున వసంబునకుఁ జనుదెంచితిని".

---

* గోపీనాథరామాయణము, మొదటి సంపుటము 40 వ పేజి.

ఏకపత్నీవ్రతుఁడేనా ?

బహుభార్యాత్వము నాఁడు పండితసంభావితము కాక పోయెను. బహుభార్యాత్వము ముందటితరముతోడనే ముగిసిపోయెను. లక్ష్మణ భరత శత్రుఘ్నులకూడ నేకపత్నీవ్రతులే. ఔరా! రాముఁడు భగవదవతారము. సీతామహాదేవి యాయన యర్ధాంగి. సీతతో సమానమగు దాంపత్యసౌఖ్య మనుభవించిన వారెవ్వరున్నార లీప్రపంచమందు? పెండ్లియయినదిగోలె శ్రీరాముఁడు ప్రతినిమిషమును నామెయీలుప్రను శంకించుచునేయుండెను. రామునకు మనశ్శాంతి యెన్నఁడున్నట్లు తోఁచదు. పైకిమాత్రము శంకించుచున్నట్లు కన్పట్టక యే చాకలివాఁడనో, యే పామరలోకమువాఁడనో నెపమువైచి, నిందమోపి, యది నిజముకాదని బుజువుచేయు భారము సీత నెత్తిపైఁ బెట్టుచుండును. ఔరౌరా! యిదియా ఏకపత్నీవ్రతుని లక్షణము? సీత లంకలో నగ్నిపరీక్ష యొనర్చి, తన పాతివ్రత్యమునుగూర్చి తనకును, నెల్లలోకమునకు శంకా నివృత్తిఁ జేసెను. ఇంతటితోఁ బరీక్ష ముగియలేదు. శంక నివృత్తి కాలేదు. శ్రీరాముఁడు నిండుచూలాలిని మోసగించి, కారడవిలో వదలిపెట్టించెను. ఈకార్యముఁ బచ్చి నెత్తురు తాఁగివు కటికవాఁడయినఁ జేయ సాహసించునా? ఎట్టులో యడవిలోనున్న మున్యాశ్రమమునుండి సీతాదేవి, యయోధ్యకుఁ గొనిరాఁబడెను. శ్రీరామచంద్రు సమ్ముఖంబున నుంపఁ

బడెను. మరల నెప్పటిపాటయే. అనుమానము వదలింపుమని శ్రీరాముఁడు సీతను గోరెను. సీత మనస్సు చివుక్కు–మని యెను. నిరంతరము సంశయాత్ముఁడగు భర్తతోఁ గాపురముఁ జేయ రోసి, యేవపడి, సభాముఖంబునఁ బెక్కు–వేలమంది చూచుచుండ భూవివరంబునఁ బ్రవేశించి యాత్మహత్యఁ గావించుకొనియెను. ఈకథ శ్రీరామచంద్రుని యేకపత్నీవ్రత మెట్టిదో నిత్యము చాటుచుండును. సీతమ్మ చెఱల కెవ్వరు మూలహేతువు ?

లోకకంటకుండయిన రావణుని సంహరించుటకు భగవంతుఁ డీరూపమున భూమిపై నవతార మెత్తెనఁట ! నిజమే. ఎత్తునుగాక! ఆర్యలోకంబునకు రావణుండు కంటకుండు. రక్షో(ద్రా)విడ) లోకమునకుఁ రాముండు కంటకుండు. వీరిలో నెవ్వరు ధర్మపరులని యెవ్వరు నిర్ణయింపఁ గలరు ? ఔరంగ జేబు హిందూలోకంబునకుఁ గంటకుండు. ఛత్రపతి శివాజి మహమ్మదీయలోకంబునకుఁ గంటకుండు. రావణుఁడు సర్వ లోకకంటకుం డనుట వితండవాదము. విష్ణు లొప్పుకొనరు. రావణుని ధ్వజపటంబుక్రింద ద్రావిడలోకంబు కడుపులో చల్ల కదలకుండ కాలక్షేపముఁ జేసెను. లంకారాజ్యము సమైశ్వర్యంబులతోడను వెలదూఁగుచుండెను. ఆర్య లెఱుంగని యాకాశవిమానముల నిర్మించు నైపుణ్యము ద్రావిడశిల్పు లెఱుంగుదురు. ఒక్క యాకాశవిమానము లేకాదు; ద్రావిడ

శిల్పి లాకాశ పట్టణంబులఁ గూడ నిర్మించిరి. సౌంభకము నిదర్శనము. ఆర్యకపులు కూడ నసఁగా మునులు కూడఁ గొంతవఱకు రాముని నిజతత్వ మెఱుంగుదురు. ఎఱింగియే శ్రీరాముని మాయామానుషవిగ్రహుఁడనిరి. అనఁగా తెలివి తేటలు లేని మానవుఁడని యర్థము. రాముఁడు మునులనుండి పంచాంగము వినువాఁడేకాని గ్రొత్తలకుఁ బంచాంగము గఱపఁజాలినవాఁడు కాఁడు.

రావణుఁడు దశగ్రీవుఁడేనా?

రావణునకుఁ బదికంఠము లున్నవాయను సంశయం బును బెక్కు-రు వాదోపవాదములుగాఁ జర్చించి యున్నారు. కొందఱిది యసంభవమనియు, నైజవిరుద్ధమనియుఁ జెప్పు చున్నారు. కాని యీ ప్రవాదమేల బయలు వెడలినదో చెప్పఁ జాలకున్నారు. ఇటీవలి కులంకషపరిశోధనచే రావణుఁడు కోయదొరయనియు, లంకావాసులు కోయలనియుఁ దేలినది. రావణుని మాతృభాషయగు కోయభాషఁ బరిశీలించినయెడల సంస్కృత శబ్దములని భ్రమపడుచున్న కొన్ని శబ్దములకు, సంస్కృతమున సరియైన యర్థముఁ జెప్పఁజాలని కొన్ని శబ్దములకుఁ జక్కని యర్థములు స్పష్టపడుచున్నవి. అట్టి శబ్ద ములఁ గొన్నింటి నిట వివరించెదము.

రావణుఁడు దశగ్రీవుఁడేనా?

రావణుఁడు.

ఈ శబ్దమునకు సంస్కృతమున బొబ్బ పెట్టువాఁడని యర్థము చెప్పఁబడుచున్నది. అనఁగా రావణుఁడు పుట్టినప్పుడో తరువాతనో పెద్ద బొబ్బలు పెట్టెనఁట. ఇఁక గోయభాషయం దేమి యర్థమున్నదో చూతము.

రావణ – రావ + అన; కోయభాషయందు 'రవ' అనఁగా నేడ్చుట.

కోయభాష	తెలుఁగు	కన్నడము
రవ	రవ్వ	రావ

రవయనుమాట రావయయ్యెను. దీనియర్థమేమన నితరులను నేడ్పించుటయందు మిగుల పరాక్రమము కలవాఁడు. అన యనునది, పుంలింగద్యోతకము. రావ + అన = రావన; ఇతరులను నేడ్పించుటయందు నతి పరాక్రమము కలవాఁడని యర్థము.

దశగ్రీవుఁడు

సంస్కృతమున నీశబ్దమునకుఁ బదికంఠములు కలవాఁడని యర్థము చెప్పఁబడుచున్నది.

కోయభాషలో 'దసగీవ' యను మాట కలదు. దస యనఁగా బాధ; గీవ యనఁగఁ బ్రగలుగఁజేయుట. దసగీవ యనఁగా బాధను గలుగఁజేయువాఁడు. గీవ శబ్దము ప్రేర

ణాకారములో నుపయోగింపఁబడుచుండును. ఈ దశగీవ శబ్దము దశగ్రీవయైనది; పదితొడల యర్థమును గడించినది.

దశాస్యుఁడు.

పదిమొగములు కలవాఁడని యర్థము.

కోయభాషలో, దస + అసి; దస అనఁగా బాధ; అసి పుంలింగద్యోతకము; బాధను జేయువాఁడని తేలుచున్నది.
దస + అసి = దసాసి, దశాసి = దశాస్యః = దశాస్యుఁడు.

రక్షస్సులు - రాక్షసులు.

సంస్కృతభాషయందు. వీనికి సరిపడు నర్థములు లేవు. అందుచే వెవ్వేరు నైఘుంటికులు నెవ్వేరర్థములను జెప్పుచున్నారు.

కోయభాష	తెలుఁగు	కన్నడము
రాకు	రక్కు	రాక
గందరగోళముచేయుట.	గిల్లుట.	బాధించుట.

రాక + అసి = రాకాసి; రక్క + అసి = రక్కసి.

ఈ రెండుశబ్దములను సంస్కృతముగా మార్చి రాక్షసులుగాను రక్షస్సులుగాను జేసిరి.

రావణునకుఁ బదికంఠములు గాని, పదిమొగంబులు గాని యెట్లు వచ్చెనో, పై శబ్దార్థములను బట్టి స్పష్టముగా బోధపడఁగలదని యూహించుచుంటిమి. పదిమొగములు,

పదికంఠము లున్న వానికి, నిరువదిచేతులను గవులేల సృష్టించఁ గూడదు ? సృష్టించుట సహజమేయని మే మభిప్రాయపడు చుంటిమి.

కోయలు రాక్షసులేనా ?

రక్షోరాక్షసశబ్దములకు నాద్యప్రకృతులై రక్కసి రాకాసి శబ్దములకును, రామాయణములోఁ జెప్పఁబడిన, రావణపక్షయోధుల పేరులకుఁ జాలవఱకు ననఁగా రావణ, దశాస్య, దశగ్రీవ, శూర్పణఖ ప్రభృతినామములకును, సరి యైన యర్థములు కోయభాషలోఁ గన్పట్టుచున్నవి. కోయలు యుద్ధమునకుఁ బోవునపుడు శాత్రవభయంకరముగాఁ బొడ గట్టుటకునై కృత్రిమ వికృతముఖాచ్ఛాదనములు ధరించు నాచారము కలదు. రామాయణములో వర్ణితములయిన రాక్షస వికారరూపములకు నిదియే కారణము. రావణుఁడు కోయవారలను గ్రమశిక్షితులనుగాఁ జేసి, ధర్మమార్గముఁ ద్రొక్కించి యుచ్చస్థానమునకుఁ దీసికొనివచ్చెను. ఈ యుచ్చ దశ వ్రేళ్లుపాతి నిలువఁద్రొక్కుకొనుటకుఁ జిరకాలము వీలు చిక్కలేదు. రావణవధముతోఁ దజ్జాతిపతనము తట్టస్థించినది; కుక్షింభరుఁడైన విభీషణున కిది పట్టలేదు; కాన నాగరిక ప్రపంచమునఁ గోయలు పూర్వస్థానమునకుఁ బోయిరి. అదే బియా దేశమునందు మహమ్మదు జన్మించి, దేశద్రిమ్మరులుగ నున్న యరబ్బులను మిగుల నుచ్చస్థానమునకుం గొంపోయెను.

నేఁడు తిరిగి యరబ్బులు పూర్వస్థానమునుం జేరిరి. ఇట్టిస్థితియే లంకారాజ్యమున సంభవించినది యని తలంతుము. ఇతర జాతులు కోయలను, రక్కసులనియు, రాకాసులనియుఁ బిల్చుచుండవచ్చును. ఆర్యు లీదేశమునకు వచ్చినప్పు డీ పేరులు చెప్పులంబడినంత యీ శబ్దములను సంస్కృతీకరించి, రక్షోరాక్షసులుగాఁ జేసిరి. ఇందనుక నెవ్వరు విమర్శకదృష్టితోఁ జనుపలక్షింపక, తత్కారణమునఁ బ్రాముఖ్యత నీయకయున్న కాకాసురవధ రామాయణ యుద్ధమునకు మూలబీజము కాక పోయినను, మిగుల దోహదముఁ జేసెనని వచింప గడుంగడు విస్మితి జనింపకపోదు. ఆర్యులకు గోవులెంత పూజనీయములగునో, కోయలకుననేల ద్రావిడులకు వాయసములంత పూజనీయములుగాఁ బరిగణింపఁ బడుచుండెను. ద్రావిడ లోకంబునందు నేటికిని సంత్యేష్టియందుఁ బితరులు వాయస రూపంబున నుందురను మూఢవిశ్వాసముతోఁ బిండప్రదా నముఁ బొనరించుచుందురు. శ్రీరాముఁ డీసంగతి మూల ముట్టుగ నెఱింగియే, హిందువులతోఁ బోరాటమునకు మహమ్మదీయులు గోవధఁ జేయునట్టు, ద్రావిడులతో గల హింపనెంచి, కాకమునుజంపి ద్రావిడ క్రోధాగ్నిని రగులు గొల్పెను—కాకినిజంపిన రాముఁడు కాకాసురుని జంపెననియు, నది సీతస్తనచేలాంచలమును దొలఁగించి, చంచూపుటముతోఁ బాలిండ్లఁ బొడిచెననియుఁ గట్టుకథ గల్పించి వాల్మీకి యార్య ప్రపంచమునందుఁ గీర్తిగాంచెను.

రావణుఁడు

వేదవేత్త, బ్రహ్మజ్ఞాని, మహాభక్తుఁడు, మహావీరుఁడు, సుందరాకారుఁడు, అతులరాజనీతిజ్ఞుఁడు, మహాకవి, భాతృ ప్రియుఁడు, జాత్యుద్ధారకుఁడు, వివేకి, తెలుఁగు వైయా కరణుఁడు.

వేదవేత్త—శంబుకవధ పీఠికలోఁ జర్చించియుంటిమి. రావణ భట్టీయ మిందులకు నిదర్శనము.

బ్రహ్మజ్ఞాని—రావణవధచే రాముని బ్రహ్మహత్యా పాతకము పీడించుటయే నిదర్శనము.

మహాభక్తుఁడు—నవకోటి శివాలయార్చకుఁడని లోక మెఱుంగును. శిరంబు నుపాయనంబుగా శంకరుని కర్పించిన భక్తుఁడు.

మహావీరుఁడు—ఇందులకు రామాయణము సాక్షి. నూఱేండ్లు దాఁటినవాఁడయ్యు, నేడహోరాత్రములు విరా మము లేకుండ, యావనగర్వితుఁడైన రాముని తోఁ మహా యుద్ధముఁ గావించెను.

సుందరాకారుఁడు—రామాయణములోని హనుమ ద్వచనము సాక్షి.

రాజనీతిజ్ఞుఁడు—యుద్ధకాండములో వాల్మీకిమూని యీయన రాజనీతిని గూర్చి చెప్పిన పల్కులే సాక్షి.

* మహాకవి—రావణ భుజంగ ప్రయాతములు, పంచ చామరములను పేరుతోఁ గొన్ని శ్లోకము లింకను బ్రచార ములో నున్నవి. శివదర్శనకాలమున వీరశైవు లీ భుజంగ ప్రయాతపంచచామరములతోడనే భుజంగభూషణునికిఁ జామ రములు వేయుదురు.

భ్రాతృప్రియుఁడు— రాజద్రోహియైన విభీషణుఁడు, రాజ్యతృష్ణచే జాతివిరోధియైన రాముని పాదపద్మములను బట్టి

---

* రావణకృత శివతాండవస్తోత్రము.

జటాకటాహసంభ్రమ భ్రమన్నిలింప నిర్ఝరీ
విలోలవీచివల్లరీ విరాజమానమూర్ధని
ధగద్ధగద్ధగజ్జ్వలల్లలాట పట్టపావకే
కిశోరచంద్రశేఖరేరతిఃప్రతిక్షణంమమ ॥ ౧

ధరాధరేంద్రనందినీవిలాసబంధుబంధుర
స్ఫురద్దిగంత సంతతిప్రమోదమానమానసే
కృపాకటాక్షధోరణీ నిరుద్ధదుర్ధరాపది
క్వచిచ్చిదంబరే మనోవినోదమేతువస్తుని ॥ ౨

జటాభుజంగపింగల స్ఫురత్ఫణామణి ప్రభా
కదంబ కుంకుమద్రవప్రలిప్త దిగ్వధూముఖే
మదాంధ సింధుర స్ఫుర త్త్వగుత్తరీయ మేదురే
మనోవినోద మద్భుతంబిభర్తుభూతభర్తరి ॥ ౩

సహస్రలోచన ప్రభృత్యశేషలేఖశేఖర
ప్రసూనధూలిధోరణీవిధూసరాంఘ్రిపీఠభూః
భుజంగరాజమాలయా నిబద్ధజాటజూటకః
శ్రియైచిరాయజాయతాం చకోరబంధు శేఖర ॥ ౪

శత్రుసంధావారమును జేరినను లంకలోనున్న యాతని కుటుం
బమును (భార్యయగు సరమను, బుత్రియగు త్రిజటను) పల్లెత్తు
మాటయైన ననకుండఁ గాపాడెను. ఈ భాతృప్రేమయే వీనిని

లలాటచత్వర జ్వలద్ధనంజయ స్ఫులింగభా
నిపీతపంచసాయకం నమన్నిలింపనాయకమ్
సుధామయూఖలేఖయా విరాజమాన శేఖరం
మహాకపాలిసంపదే శిరోజటాలమస్తునః ॥ ౫

కరాలభాలపట్టికా ధగద్ధగద్ధగజ్వల
ద్ధనంజయాధరీకృత ప్రచండపంచసాయకే
ధరాధరేంద్రనందినీకుచాగ్రచిత్రపత్రక
ప్రకల్పనైక శిల్పినిత్రిలోచనే మతిర్మమ ॥ ౬

నవీనమేఘమండలీ నిరుద్ధదుర్ధరస్ఫుర
త్కుహూనిశీథినీతమః ప్రబంధబంధుకంధరః
నిలింప నిర్ఝరీధర స్తనోతుకృత్తిసింధురః
కలానిధానబంధురః శ్రీయంజగద్ధురంధరః ॥ ౭

ప్రఫుల్లనీలపంకజ ప్రపంచకాలిమచ్ఛటా
విడంబికంఠకంధరారుచి ప్రబంధకంధరమ్
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదం
గజచ్ఛిదాంధకచ్ఛిదం తమంతకచ్ఛిదంభజే ॥ ౮

అగర్వసర్వమంగలా కలాకదంబమంజరీ
రసప్రవాహమాధురీ విజృంభణామధువ్రతమ్
స్మరాంతకంపురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధకాంతకం తమంతకాంతకంభజే ॥ ౯

గూఁకటివ్రేళ్ళతోఁ బెకల్చి పారవేసెను. సరమ యంగదునకుఁ
బాతాళహోమముఁ జేయుచున్న రావణుని జూపించెను.
లంకలోని గుప్తికర్మమును సీత కెఱిఁగించెను. విభీషణుని

జయత్వదభ్రవిభ్రమభ్రమద్భుజంగ మస్ఫుర
ద్ధగద్ధగద్ధ్వనిర్గమత్కరాల భాలహవ్యవాట్
ధిమిద్ధిమిద్ధిమిధ్వనన్మృదంగతుంగ మంగల
ధ్వనిక్రమప్రవర్తిత ప్రచండతాండవః శివః ॥ ౧౦

దృషద్విచిత్రతల్పయోర్భుజంగ మౌక్తిక స్రజో
ర్గరిష్ఠరత్నలోష్టయోః సుహృద్విపక్షపక్షయోః
తృణారవింద చక్షుషోప్రజా మహీమహేంద్రయోః
సమం ప్రవర్తయన్మనః కదాసదాశివంభజే ॥ ౧౧

కదానిలింపనిర్ఝరీనికుంజ కోటరేవ స
న్వాముక్తదుర్మతిః సదాశిరఃస్థమంజలింవహన్
విముక్తలోలలోచనా లలామభాలలగ్నకః
శివేతిమంత్ర ముచ్చరన్కదా సుఖీభవామ్యహమ్ ॥ ౧౨

ఇమం హినిత్యమేవముక్తముత్తమోత్తమం స్తవం
పఠన్స్మరన్బ్రువన్నరో విశిద్ధిమేతిసంతతమ్
హరేగురౌ సభక్తిమాశు యాతిసాన్యథాగతిం
విమోహనంహినేహినాంతు శంకరస్యచింతనమ్ ॥ ౧౩

పూజావసానసమయే దశవక్త్రగీతం
యఃశంభుపూజనమిదం పఠతిప్రదోషే
తస్యస్థిరాంరథగజేంద్రతురంగయుక్తాం
లక్ష్మీసదైవ సుముఖీంప్రదదాతిశంభుః ॥ ౧౪

కూతురగు త్రిజట యెప్పటికప్పుడే లంక గుట్టెల్ల సీత చెవిం బడవేసెను. పర్యవసానము రావణపరాజయము, లంకాపురీ నాశనము, విభీషణుని పట్టాభిషేకము.

వివేకి—రావణుఁడు బ్రహ్మచే వరంబుల నొంది పరి వారంబుతో విశ్రవసుని యాశ్రమభూములయం దుండఁగా, మాతామహుండైన సుమాలి కుమారుండయిన ప్రహస్తాదు లాతో నచ్చోటకు విచ్చేసి, కారణజన్ముండవని రావణునిఁ బ్రబోధించి, సీతు లనేకంబులఁ జెప్పి సవతి యన్నయగు కుబే రుని లంకనుండి పారఁదోలి, లంకారాజ్యమును స్వవశముఁ జేసికొమ్మని చెప్ప రావణుఁడు జెప్పినమాట లాలింపుఁడు.

* "దశకంఠుండను, నీనుడి యథార్థంబైనచో నెంత బా లిశుఁడైనన్ నయమేది యగ్రజుని ఒల్మిన్ ద్రోచి దుర్వృత్తిఁ ద ద్వశమౌ నిల్లెటు లాక్రమించు మతిలేవా? యిండ్లు పెద్దల్ భవా దృశులేయిట్లన సన్మదాదులకు బుద్ధిస్థైర్యమున్ గల్గునే?"

పెద్దకాలము ప్రాతపగలంగూర్చి, రాక్షసాన్వయముం బొందిన కడగండ్లఁగూర్చియు నెట్లు లంకరాక్షసుల కెంకియో డానిఁగూర్చియు, మాతామహుండు చెప్పినంగాని లంకాప హరణంబునకు నీకొనఁడయ్యె.

ప్రథమాంధ్ర వైయాకరణుఁడు – రావణకారికలు లక్షణ గ్రంథములయందు నుదాహరణములుగా నీయఁబడి

---

* కంకంటి పాపరాజు, 'ఉత్తరరామాయణము' ద్వితీయాశ్వాసము, 226 వ పద్యము

యచ్చటచ్చటఁ బొడఁగట్టుచుండును.

కారణజన్ముడు, జాత్యుద్ధారకుఁడు—

మాలి, సుమాలి, మాల్యవంతుఁడు నను మువ్వురు రాక్షస నాయకులు లంకాపురిని నివాసముగాఁ జేసికొని సురలపై దండెత్తి పెక్కుమారులు, వారల నొడిచిపుచ్చి, పరాభూతులం జేసిరి. ఈ నిరంతర పరాభవముచే దేవతలు విష్ణువులై, విష్ణుని ప్రార్థింప నాతండును నడుముగట్టికొని దేవతలపక్షమై పోరికి నడచివచ్చెను. ఇరువాగులవారికి, హోరాహోరి పోరు ఘోరంబయ్యె. తుదకు నీ దారుణ సంగ్రామంబున రాక్షసులు పరాజితులయిరి. మాలి వీరశయ్యనంబు నందెను. చేయునది లేక సుమాలి మాల్యవంతులు సకుటుంబ సపరివారముగా లంకనుడించి రసాతలంబున కేగిరి. అందుండియు వారు సుఖమెఱుంగరైరి, శోకము కంటఁ గూర్కొఱుంగరైరి. పరాజయ చింతాశల్యముచే నవసి, నవసి, యెట్టులనేనియు విరోధులం దునుమాడ మార్గముల నెమకుచుండిరి. సుమాలి కుమార్తెయయిన కైకసి, రూపలావణ్యముల కలదానిని, జాత్యభిమానపూర్ణహృదయయగు దానిని, ద్రావిడ సంప్రదాయమును సంపూర్ణముగ నెఱింగినదానిని ద్రావిడాచారముల నెల్ల మిగుల నేర్పుతోఁ దలకెక్కించుకొనిన దానిని మహాతేజోవంతుఁడగు వీరాధివీరున కిచ్చి జాత్యుద్ధారకుని బుట్టించి, తన్మూలమున జాత్యవమానంబును దుడిచివేయవలయునని, సుమాలి మాల్యవంతులు తలపోయు

చుండిరి. వరునికొఱకు దేశదేశముల గాలించిరి. తుదకుఁ దమకూఁతురునకు విశ్రవసుఁడు తగినవాఁడని నిశ్చయించిరి. సాలంకృతముగాఁ గైకసిని విశ్రవసునికిఁ గన్యాదానముఁజేసిరి. జాత్యుద్ధారకుండయిన పుత్రుని బొందుటకయి ఋషిని భయభక్తులతో సేవింప, తండ్రులు కైకసికిఁ బోధించి పంపిరి. కొన్ని నాళ్ళకు కైకసి గర్భవతియై రూపలావణ్యములు గలవానిని, తేజోనిధులు కలవానిని తొలుచూలుసఁ గాంచెను. ఇతఁడే దశకంఠుఁడు. సుమాలి మాల్యవంతులు మనుమని జూచి యుప్పొంగిపోయిరి. నేఁటి కవమానమును గడన సమర్థులమైతి మనుకొనిరి. పెంచిరి, పెద్దనుజేసిరి. విద్యాబుద్ధులు చెప్పించిరి. నీతిశాస్త్ర పారంగతుని జేసిరి. రణకోవిదుని జేసిరి. జాత్యభిమానము నుగ్గుబాలతోడనే రంగరించి పోసిరి. చెవి నిల్లుఁగట్టుకొని నిత్యము జాతికిఁగలిన యవమానమును జాటి చెప్పిరి. పర్యవసానమితఁడు లోకజేతయై, యక్షులందోలి లంకను స్వాధీనముఁజేసికొని, కుల కలంకమును దొలఁగించి, జాతిగౌరవమును గాపాడెను. తాతల యభీష్టమును సంపూర్ణముగాఁ దీర్చెను. పతనముఁజెందిన స్వజాతి నుద్ధరించి సర్వలోకములను దనకీర్తిచే నింపివైచెను.

రావణ కుంభకర్ణ విభీషణుల కళత్రములఁ గూర్చి యొకటి రెండుమాటలు చెప్పవలసి యున్నది. రావణుని యర్ధాంగి మండోదరి యసురశిల్పియగు మయుని కుమార్తె. మయునకు నచ్చరలేమయగు హేమయను నామెయందు

జనియించెను. అందుచే నీమెయందు సమగ్రద్రావిడత్వము చూపట్టదయ్యెను. భర్తయగు రావణునకు సంధియని యెన్ని మారులో నీతులు చెప్పుచు సమర పరాఙ్ముఖునిఁ జేయఁ బ్రయత్నించెను. వినివిని దశకంఠుఁడు "నీ మఱఁదలి బన్నమే గతిని మానిని యీగుదు సంధిచేసినన్" అని యీమె మాటలం బెడఁచెవిం బెట్టెను. కుంభకర్ణుఁడు వజ్రజ్వాలయను నామెను బెండ్లియాడెను. ఈమె వదాన్యశిరోమణియగు బలిచక్రవర్తి కూఁతురుబిడ్డ. అందుచే జాత్యభిమానమున కునికిపట్టు, భర్తకు నీతియను నెపమున నెన్నఁడు నడ్డము చెప్పియుండలేదు.

విభీషణుఁడు సరమయను నామెను వివాహమయ్యెను. ఈమె గంధర్వస్త్రీ; అందుచే ద్రావిడ జాత్యభిమానము సుంతయు లేక భర్తను రాజద్రోహునిం జేసి, యింటిగుట్టు విరోధులకుం దెలియఁజేసి సర్వనాశనముఁ జేసెను. సరమచే విభీషణుని కుటుంబమంతయు రాజ్యతృష్ణాపీడితమును, రాజద్రోహపూరితమునై లంకను రామునకుఁ గట్టఁబెట్టి, జాతిద్రోహముఁ గావించెను. ద్రావిడజాతి యేదుర్గతిపాలయినను సరకుసేయక తన భర్తసు రాజునుజేయుట యొక్కటియే యీమె మనస్సునం దుంచుకొని మిగుల హేయమగు కార్యముఁ జేసెను. వంశపారంపర్యముగా వచ్చు పక్షపాత కథలను వదలి కొంచెము విమర్శనదృష్టిని గలిగించికొని యీ పీఠిక జాగరూకులై చదువఁ జదువరులను మరిమరి ప్రార్థించుచు ముగించుచుంటిమి.

సూతపురాణము

తృతీయాశ్వాసము

యథార్థ ప్రహ్లాద చరిత్రము

మొత్తకోకర్ల

ఒకరుఁడు 'వేదమే' భగవదుక్తమటంచు నుపన్యసించు నిం
కొకరుఁడు 'బైబిలే' భగవదుక్తమటంచును వక్కాణించు, మే
ఱొకరుఁడుమా 'ఖొరాక్' భగవదుక్తమటంచునువాదులాడు,నీ
తికమక లేల పెట్టెదవు? తెల్పుఁగరాదె నిజంబు నీశ్వరా.

మతమని వంకఁబెట్టి కసు మాలపు గట్టుపకాసులెందఱో
కుతుకలఁ బట్టి కోసికొనఁ గూడదటంచును బుద్ధిచెప్పి ఖం
డితముగ వారివారి యవి నీతుల మానిపి మేల సాధులన్
బ్రతుకఁగనీవు దేవ! యొక వారముపాటయినన్ బ్రశాంతిగా.

తగవునెఱింగి పల్కని య దంతరులన్ సృజియింపనేల ముం
దుగ? సృజియించినావుసరె తోఁచియొతోఁచకొదేనిఁగోరి ఈ
జగమున వారినే కొలము సాములఁజేసితి? వింకమీఁద నే
పగిదిని నీ ప్రపంచ పరి పాలనసాఁగునో నేనుజూచెదన్.

తృతీయాశ్వాసము

ఉల్లము విప్పిచెప్పఁ బుయి లోడుచు నేర్పునఁగప్పిపుచ్చి యే
కల్లలొ నచ్చఁజెప్పి యొడికంబున లోకము మోసపుచ్చి కో
కొల్లఁగ సంతసించు నడి గొట్టుల భారతభూమి కేటికై
యిల్లడఁబెట్టినావొ జగదీశ్వర లేవొకొ యిట్టిదేశముల్.

చదివితిఁ బుణ్యభూమియని శాస్త్రములన్ మనభారతంబు నేఁ
డది విపరీతమై జనుల కందతికిన్ బొడఁగట్టుచుండె నే
లిదముగ, సత్యశౌచములు లేవు దయారతి లేదు ధర్మ సం
పదయును లేదు, ఘోరకలిమాయు రె! ఈగతియేమి యూహ్యరా.

కథా ప్రారంభము

యతివరు దయ నాశ్వాస
ద్వితయంబు రచించి మరి తృతీయాశ్వాసం
బతిదక్షత వ్రాయఁగఁ బూ
నితి రసభరితముగ నిపుడు నేఁ బాఠకుఁడా.

ఉడికే యుడకని దుంపల
ముడికూరల తిండిచేత మొట్ట మొదటనే
బడలుచు సడలుచు నెటులో
కడపుచు నందుండఁ గొంత కాలము చనుచో.

ఓరుగాలి విసరు టుయ్యాలలోఁ గూలి
యత్తమిల్లు నాకుఁ గ్రొత్త చేసె
గాలి నీరుకూడఁ గడకు సరిపడక
జలుబుచేసి మేను పులకరించె.

వచ్చిన పులకర మట్టకె
విచ్చలవిడి పెచ్చు పెఱిగి వేదన పెట్టన్
నొచ్చె శరీరం బెంతయొ
చచ్చిన చావయ్యెఁ జిక్కి సగమైపోతిన్.

జ్వరము నయముగాదన్న సం శయముగల్గ
సచివ బాంధవ వ్రాతంబు జన్మభూమి
కన్నులం గట్టినట్టినఁ గలఁతఁజెంది
బ్రతికియున్నాఁడ నెట్లో ధై ర్యంబుతోడ.

తుదకొక మాపునన్ జ్వరము తొందర గందరగోళమైనన్
వదలక ధైర్య మొక్కఁడనె ప్రక్కపయిం బొరలాడి యాడి నే
మెదలక కన్ను మూసితిని మిక్కిలి చెమ్మటఁబట్టె నింతలోఁ
బడముల చప్పుడైనఁదడబాటు మెయిం గనువిచ్చి చూచుచున్

గురువవ్యండగు సూతుఁడు
బిరబిర నా ప్రక్కకడకు విచ్చేసి ననున్
బరికించి పాఱఁ జూచుచుఁ
జరచర మురలి చనె నొక్క ఘడియాలమునన్.

అడుగులు మెల్లఁగానిడుచు నప్పుడు సూతమహర్షి వచ్చి నా
కడ కిదిగో! గ్రహింపుము సుఖంబగునంచు వచించుచుండఁగా
బుడిసిలి నిండియున్న రసమున్ జుళుకంబునఁబట్టి వెంటనే
గడగడ త్రాగివైచితిని, గట్టునఁ ద్రేపితిఁ, తృప్తిఁజెందితిన్.

తీసివేసినట్లు దిగజారిపోయెను
గలవరంబు పోవఁ బులకరంబు;
ఒడలి సొక్కఁబోవ నుప్పొంగి పోయితి
నలఁత లేక మనసు కలఁత లేక.

అంత నా ముఖలక్షణంబులఁ జూచి పరితుష్టుండై సూతమహర్షి నాతోఁ జెప్పకుండఁదిరోహితుండయ్యెఁ. నేనును సెజ్జపైఁ బరుండి యిటునటు పడి కృతపకాలంబు చనుడు, లేచి యడుగులు తడఁబడుచుండ మెల్లఁగ మద్గురుసన్నిధికిం జన, నా మహనీయుండు ప్రీతి తోలకాడ సముచిత ప్రకారంబునఁ జూచి "కుమారా! యిట్లేలవచ్చితివి? తొందఱపని యేమియు లేదుకదా! అనామయుండవైతివికదే!" యన నూఱొట్టి "మహాత్మా! కథాశేషంబు విన నిచ్చపొడమి యిచ్చటికి వచ్చితి. బడలిక తీరెఁగావున నాకు నావలికథ విన్పింపవే", యనుచు "ఆర్యులు కేకెత్తి మంత్ర తంత్ర ప్రయోగంబుల ద్రావిడులను బరాభూతులంజేసి, యేకరణి నవల రాజ్య తంత్రంబు విస్తరిల్లఁజేసి, యెట్టుల ద్రావిడుల యాయురారోగ్యైశ్వర్యంబులఁ జూఱఁగొనిరో చెప్పవే" యనుడు వల్లెయని సూతుండు విస్తరించి చెప్ప ననువుకాదు; ఆర్య మంత్రాంగంబు స్పష్టపఱపఁజాలు నొండు రెండు పూర్వకథలం జెప్పెద సావధాన మనస్కుండవై యాలింపుము:

యథార్థ ప్రహ్లాద చరిత్రము

కుమారా! త్రివిష్టపంబున మహేంద్రుం డొక్కనాఁడు పేరోలగంబుండి, దౌవారికులు కలకలంబు నాపుచుండ, వలసపోయిన తమవారి యోగక్షేమంబు లరసి, తద్దురవస్థ తెలిసికొని, రక్తసంబంధంబుచేఁ గల్గిన సంతాపంబువలన విహ్వలచిత్తుండై, కంటనీరు కంటఁ గ్రుక్కకొనుచు, ద్రావిడ రాజ కంఠీరవుల దోర్దర్పంబునకు నోసరిల్లి మాఱుమూలల మడింగి యడంగియున్న యూర్యులఁ దలంచి చింతించి, యేవడువునకైనను వారలకుఁ దోడ్పడుట యుచితంబని నిశ్చయించి, రణపరిష్వులయిన ద్రావిడమన్నీలతోఁ బోరాడుట రాజనీతి కాదని వేఱుపాయంబునకునై నెమకుచు, వేగులపనికై పోయివచ్చిన వేగరులంగాంచి, 'కార్యంబు తెఱంగు విన్పింపుఁ' డన వారు జోహారులొనరించి యిట్లని చెప్పఁదొడంగిరి :

కొందఱు ద్రావిడుల్ కలుపుగోలుతనంబుఁ దొలంగినంతటన్
జిందఱ వందఱై కడిమి చేవయు లావును దూలి భ్రష్టులై
కుందుచుఁ బూర్వవైభవముఁ గోల్పడి డీల్పడినట్టి వైనమున్
బొందికతోఁ హిరణ్యకశిపుండు గ్రహించి కుశాగ్రబుద్ధితోఁ.

ద్రావిడదేశమందుఁగల రాజులనెల్లరఁ జేరఁదీసి సం
భావనఁజేసి కర్జము సమస్తము తప్పక నచ్చఁజెప్పి లో
లోవసివాడు ప్రాతపగలుం దొలగించి మహాభినూతనులఁ
ద్రోపకుఁదెచ్చి నేర్పున విరోధుల గుండెలు జల్లరింపగన్.

పోటరియా హిరణ్య కశిపుండిటు దార్విడ సార్వభౌముఁడై
యేటును బాటునుం దెలిసి యిక్కువ లారసి జాగరూకుఁడై
కూటమువఁగట్టి దార్విడులకుం దలకట్టయి రేఁబవళ్ళు పో
గాటముఁ జేయఁబూని తన రాణువతోఁ గనిపెట్టియుండఁగన్

త్రిభువననాథా! దేశము
సుభిక్షముగ నుండెఁ బ్రజలు శోభాయుతులై
విభవాస్పదులై యుండిరి
పరిభుభక్తి హిరణ్యకశిపు రాజేందుఁనెడన్.

మాంసపంకిలములౌ మఖశాలలును లేవు
భగవంతునకు జంతు బలులు లేవు

ఇంకిపోయెడునట్టి యేరువాఁకలు లేవు
సినమెత్తి కాయని చెట్లు లేవు

విసరికొల్లైడునట్టి వేడిగాడ్పులు లేవు
పండకుండెడి చాటి పడెలు లేవు

మూఁడువానలు లేక పాడైన నెలలేదు
ఋతుధర్మ మెఱుఁగని యేడు లేదు

లేశమైనను బ్రజలకు లేమి లేదు
దొంగ తోఁడుబోఁతుల పాజు దొడ్డ లేదు

ప్రథిత వీరాగ్రగణ్య హిరణ్యకశిపు
ధారణీ పాలకుండేలు ద్రవిడసీమ.

చిచ్చుచ్చైనను బిడికిలించెదమటంచుఁ
బోటుమాట లాడెద రందుఁ బోటుమగలు
డెప్పరము సుమ్ము వారితో డీకొనంగఁ
బ్రాణభయ మింత లేని గరాసులగుట.
శోణితధారలం బుడమి జొబ్బిలఁజేయుచు గడ్డిసోచఁగాఁ
బ్రాణములిచ్చి యైనసరె రాజును రాజ్యముఁ బ్రభోవఁగాఁదను
త్రాణము బాణముల్ దొనలు దాలిచి కేకిసలాడుచున్ సదా
రాణువ నిల్చియుండు సమరక్షితి రక్షితజన్మదేశనై.

అని వచియింప నీగతి బృహస్పతి దిగ్గునలేచి మాస్తరన్
మనము స్వశక్తి గెల్తుమనుమాట యటుంచుఁడు, రాజనీతిచే
ననువుపడం గుటుంబ కలహంబునకుం బురికొల్పి యెట్టులో
పనివడి వైరులన్ మునుము పటి వధించుట లెస్స కర్జమా.

గృహకల్లోలముచే వి
గ్రహముం గల్పించి యల్ల కల్లోలముగా
సహిత ప్రభువీరుల ని
గ్రహింపఁగావలయు నిష్ఠురంబనకుండన్.

ప్రణిధు లీమాట లాలించి పల్కిరిట్లు :
దేవ ! మన్నించి యొకమాటఁ దెలియఁబఱప
ననుమతించిన వినిపింతు మంతుదెలిసి
యెట్టి కార్యమైనను దలపెట్టఁదగును.

తృతీయాశ్వాసము

హిరణ్యకశిపునకు, రణదకుండయిన హిరణ్యాక్షుండను సోదరుండొకండు కలండు. అతం డద్వితీయ బలపరాక్రమచే నయోమయగదాహస్తద్వితీయుండై, దుష్టశిక్షణార్థంబు శిష్టరక్షణార్థంబు దక్షిణాపథంబెల్ల ముష్ర్తాద్దులఁ గుమ్మరుచుండుఁ, దత్కారణంబుననే తదాజ్యం బుపదవంబులకుఁ దొలంగి వర్ధిల్లుచుండు;

ద్రవిడరాజ్యస్థాపన విభూతి కీతని
పొంగారు పోడిమి పుట్టకోటు
జాత్యభిమానైక సంపత్తునకు వీని
కలిసిగొట్టుతనంబు కాణాచయూచి
పగ్గెలాడెడునట్టి పల్లదీండ్రకు వీని
గొట్టుతనంబు వాకట్టుమందు
అడిగొట్టు మూఁక యాగడ మడంపఁగ వీని
ఱాగతనంబు దురాయికట్టు

బిరుదుమగఁ డిటి జగదేక వీరు నొంటి
కొమ్మ్నపందిఁ బైకుసికొల్పి ఘోరకాన
నాంతరమ్మున నాజెట్టి యాదమఱచి
మసల మొన మొన్న మనవారు మన్నిగొనిరి.

ఈ కథ సర్వముం దెలిసి యించుక సేపు విషాదచిత్తుఁడై
శోకముఁ బెట్టుచుం దుదకు శూరుఁడుగావున దుఃఖమంతయున్
బోకడఁ బెట్టి ఘోరతపముం బొనరించి వరంబులందుచున్
గూకటివ్రేళ్ళతో రిపులఁగూల్పఁగఁబోయెఁ బ్రభుండు కానకున్

మొదలిటి నేరమా వలసపోవుట కానక జన్మభూమినిన్
వదలుచు నందుపై సమర పండితులున్న విరోధిదేశమం
దొదిగి తమంతటన్ నిలిచియుండుట రెండవనేర మైసనున్
సదమదమాపఁ బాడి మన జ్ఞాతులుగావున వాసు దేవరా!

ఏపనిఁజేయ నెంచిన నిదే సమయంబిది తప్పిపోయినన్
జేపడఁబోవదింక మన జీవితకాలమునందుఁ గాన దే
వా! పొరపాటులేక మన యార్యులపాలిణము నాచికోలునుం
బాపుఁడి వారలెట్లయిన భారతదేశము వీడకుండగన్.

మున్నెన్నఁడో చూఁజాయఁగ
విన్నాఁడ హిరణ్యకశిపు పృథ్వీశుస కు
త్పన్నుఁడు దొలికాన్పున ను
త్పన్నుఁ డగునటుంచు గొప్ప దైవజ్ఞులచే.

నిండుచూలాలు తద్గ్భహిణీలలామ
యొంటిపాటున నున్నది యింటిలోనఁ
గంటవత్తిడికొని తన యింటివేల్పు
మాపురేపులు పూజించి మరుగుచుండె.

ఈ వచనము లాలించిన
దైవతగురుఁ డిట్టుపల్కెఁ దత్సభలోనన్
సీవిరిఁ బుట్టిన వీవలి
వీవఁగ వజ్రితనంబు సెంపెసలారన్.

కౌపున నింద్రుం డిప్పుడె
ద్రావిడ దేశంబుఁజొచ్చి తత్ప్రభ్వని లీ
లావతి వెలార్చి గోవును
బ్రాపఁగఁ జెఱఁబట్టినట్లు పట్టఁగవలయున్.

నారదుఁ డేడకో చనుచు నాఁడు హఠాత్తుగ దారిలోపలన్
వారిని నిస్వరం గలిసి వారని యచ్చెరువంది యిందుఁజేఁ
గారణముం గనుంగొని యకార్యమటంచును బుద్ధిచెప్పి యా
వారిజపత్రనేత్రఁగొని పర్ణకుటీరముఁ జేకుగావుతన్.

చేరి మిక్కిలి గారాబంబున నాలీలావతింజూచుచు
మచ్చికచేసికొని సానునయవాక్యంబుల,

ఎల్లనాఁటివిడులకు నింటివేల్పైనట్టి
శివుమీఁదఁ గలభక్తి చెదరునట్టు
ఎన్నాళ్ళనుండియో యేతెంచు నాచార
ములమీఁదఁ గలరక్తి తొలఁగునట్టు

తాతముత్తాతల తండ్రులపై గల్గు
తలుఁగని గురుభక్తి తలుఁగునట్లు
పిలుపుతో నూకొట్టు విశ్రిత దేశాభి
మానంబు క్రమముగా మాయునట్లు

కట్టుకథ లెన్నో పుట్టించి గడుసురీతిఁ
జెలియ చెవినిల్లుఁ గట్ట చెప్పిచెప్పి
మలచి గర్భస్థపిండంబు మార్చినైచి
యెట్టయిన నింటిలోఁ బోరు పెట్టవలయు.

మందు మాఁకులచేఁ గాని, మంత్రితంత్ర
ముల వలనఁగాని, మంచి మాటలనునాడి
కాని, యేపాట్లచేనైనఁ గాని యీమె
మనము స్వాధీనమును జేసికొనఁగవలయు.

అప్పుడుగాని దారిడ ధరాధిపరాష్ట్ర విభూతియెల్లఁ గ
స్గప్పినమాత్ర ధ్వంసమయి నాశముగాదు మఱొండు త్రోవనా
కిప్పుడు గానరాదు విబుధేశ్వర ! జాగిఁక సేయరాదహో !
చప్పునఁ బైనమై వెడలి చక్కఁగ నీపని చక్కఁబెట్టుమా.

నారదుని మీఁదఁబెట్టిన భార మతఁడె
త్రిప్పుఁ దీర్పరిగాన సందియమువలదు
భరతవర్షమందలి మన వారలెల్ల
హాయిగా నిదురింపుదు రంచుఁజెప్ప.

తృతీయాశ్వాసము

గుర్వాజ్ఞాబద్ధుండై దేవేంద్రుఁ డుత్కంఠతోఁ గొలువు
చాలించి యుల్లాసంబుతోఁ బ్రాతలివంకఁ బ్రేగంటఁ జూడ—

సారథియై మాతలి తన
తేరాయత్తంబుచేసి తెచ్చి విడువఁగా
నారోహించి మహేంద్రుఁడు
వీరావేశంబుతోడ వెడలెఁ బురంబున్.

ఎతీఁగిన తెన్నులంబడి యదేపనిగా రథ మద్వితీయమై
పరుగునఁ బోవుచుండ నతి భాసుర మై తనరారెఁ గేతనాం
బరమొగి నంబరంబునను మావులు చెమ్మటఁ దొప్పదోఁగినన్
బరుగిడి పోవుచున్ భరతవర్ష ముఁజొచ్చె మహేంద్రుఁడాదటన్

తొడరి హుటాహుటిన్ రథముఁ దోలఁగ మాతలి దక్షిణాపథం
బొడయఁడు లేని చొప్పుఁగని హుంకృతి జేయుచుఁ బోవుచున్న తన్
బొడఁగని సైన్యముల్ బెదరిపోవ మదంబున గావుపట్టుతోఁ
గడపక యింద్రుఁడొక్క క్షణ కాలముకూడఁ బురంబుఁ జేరుచున్

సడిచప్పుడు గాకుండఁగ
విడివడి యతఃపురముఁ బ్రవేశించుచు దా
విడభూవరు నర్ధాంగిని
బొడమిన కిను కాపలేక పొగరెగఁదట్టన్.

అదలించియు విదలించియు
బెదరించియుఁ గొంతసేపు వీరమ్మన్యుం
డదనని ముందలఁ బట్టుఁగ
వదలించుకొనంగలేక వాపోవంగన్.

సరకుసేయక పుచ్చఁడీకతనంబుఁ దోఁసిపుచ్చి, యిందుఁడు జాలిలేక, చెఱఁబట్టి కొంపోవుచుండ, మహా సాధ్వియుఁ బతివ్రతారత్నంబును నగు లీలావతీదేవి లజ్జావతి యయ్యెఁ గురరియుంబోలె గోడుగోడునఁ దనగోడునక్కై శోకించుచుఁ బోవుచుండఁ—

దేవర్షి నారదుఁ డపుడు
తోఁచివకు నడ్డంబు వచ్చి తొందరఁగా వా
క్ప్రావీణ్యముతోఁ నాదర
భావముతోఁ నుక్కివుఁడయి భాషించె నిటుల్.

ఏమీ ! చిత్రం బిందాఁ !
యేమిది ! లీలావతిసతి యెవరనుకొనిన్ నీ
వీమెయిఁ జెఱఁ బట్టితివో
దీమసమున నిట్టివి తెగ తెంపులు తగునే ?

ఆమె దనివిడరాజేందుఁ సర్వాంగలక్ష్మి
నిండుచూలాలు మనము మన్నింపవలయు
విడువు విడువుము మారుమాట నుడువకుండఁ
గీడుమూఁడు నీదేనేరి వీడకున్న.

పొడవడగింపఁగల్గు నినుఁ బోలెడి వీరులు వేయిమంది దుం
దుడుకున నెత్తివచ్చినను దోర్బలభీముఁడు దాఁవిడేంద్రుఁ డొ
క్కఁడు మగబీరమున్ గడిమి కల్గిన పోటరి వానిదేవి ని
ప్పుడు చెఱఁ బట్టినన్ సుడిసి పోదువు నా పలు కాలకింపుమా.

మొదలె సత్వసంపన్నుఁడు పిదప ఘోర
తపముఁ జేసి వచ్చుచునుండె దర్పఘనుఁడు
దైవసాహాయ్యమును బొంది తప్పకుండఁ
జెనకఁబోకు మాతని సాధ్వి జెనఁటి వగుచు.

ఈమాట లాలించి మహేంద్రుఁడు తాఁ జేసిన కార్యంబునకు లజ్జించినవాఁడుంబోలె నుండుచు నా సాధ్వీ వతంసంబునుడించి, నారదునివద్ద సెలవుం బుచ్చికొని మగుడ, నారదుఁడు లీలావతీదేవి నుద్దేశించి యాదరంబున,

అలదె! పర్ణకుటీరము
తల్లీ! యిక్కడకుఁ జాల దగ్గర నుండెన్
మెల్లఁగఁ బోదము రమ్మా!
యుల్లాసముతోడ నందు నుండఁగవచ్చున్.

పోతుటేఁగైనఁ జొరరాదు పుండలించి
నేను గీసిన గిరి దాఁటి నెగ్గరాదు
పుణ్యవతి వీవు కాలంబుఁ బుచ్చవచ్చు
భర్త వచ్చునందాఁక నీ పర్ణశాల.

మణిమంత్రౌషధ శక్తిన్
గుణమణి ! నీభర్త నిచటకుం దెచ్చెద నే
నణిమాదిసిద్ధు లిచ్చెద
నణుమాత్రము నీకు సందియము వలదమ్మా !

అని కపటోపాయంబున
వినయం బుట్టిపడఁ జెప్పి విబుధర్షి వెసన్
గొనిచనెఁ గాంతామణిన్
దన పర్ణకుటీరమునకు దగ్గరదారిన్.

విలక్షణలక్షితంబయి, లీలావతీదేవి కందోయికి విస్మయ
జనకంబుగా నున్న యేతత్పర్ణశాల నుపలక్షించి, సంశయ
గ్రస్తయై

మానిశేఖరుతోఁ గూడి మానమూని
మానినీమణి కలవరమూని గుండె
కొట్టుకొన నడుగులు లెక్క-పెట్టుకొనుచుఁ
గడఁకతోఁ జొచ్చె మునిపల్లె గడపదాఁటి.

ఆతిథ్యోవకయున్న యగ్నిహోత్రము లేదు
యజ్ఞనైచికి యొక్కఁడైన లేడు
నీ వారబలు లిచ్చు నిష్పాపకుఁడు లేఁడు
వఱువాతనే లేచు వడుగు లేఁడు

జపతపంబులు సల్పు చాతుర్యుఁ డొక్కఁడు లేఁడు
పితృయజ్ఞము నొనర్చు నతఁడు లేఁడు
నైమిత్తికముఁ దీర్చు నైష్ఠికుండును లేఁడు
వేదపాఠముఁ జేయు వేధ లేఁదు
అతిథివర్య లభ్యాగతు లసలె లేరు
నారచీరలు కృష్ణాజినములు లేవు
పెళ్ళుమని మండిపడు రావి పేళ్ళు లేవు
అతివిచిత్రం బహో నారదాశ్రమంబు.

పనితంపు నెత్తావి పైఁడిదామరతూండ్ల
నారగించెడి రాచ యంచమూఁక
కొమ్మావి గోమించు కొంజిగురాకు సం
గోరు మెసవు మైన గోరగములు
కంగారుపడకుండఁ జెంగల్వామోక స
గంబుఁ గొఱికి మేయు కన్నెలేండ్లు
పండ్లారఁ గొఱుకుచుఁ బండ్లారగించెడి
కొంచెకోణఁగి పండు కోతిపిండు

దట్టమగు నీడ నిచ్చెడి చెట్టుమీఁదఁ
బాకి పొదరిండ్ల గట్టుఁడి వ్రతతివితతి
కల్గి చివురాకుపందిళ్లు గల్గి యొప్పె
నాశ్రమస్థ కుటీరంబు నవ్యశోభ.

పుణ్యావతి పుణ్యాజనభ ర్త పుణ్యఫలము
పతివియోగాగ్ని మఱుఁగుచు వనటఁ "బరుల
పంచ బ్రిదుకవలసెఁ దొంటి బామునఁదు
నెట్టికొఱనోములను నోచి పుట్టినానో."
అనుచు మాటిమాటికి నుస్సురస్సురనుచుఁ
బాలుమాలిక మొగ్గ నిబ్బరము తగ్గ
నురసి లీలావతీదేవి యొక్కనాఁడు
పండువెన్నెలఁ బవళించి పాలుపోక.

వేకటప్రొద్దులం దనకు సంభవించిన కడగండ్లమాటఁ
దలపోసికొనుచుఁ బూర్వవైభవంబు దలంచికొని పొంగిపొంగి
పొరలివచ్చు శోకంబు నాపుకొని లోలోనఁ గుములుచు,

గీర్వాణి వచ్చి వాకిట వేచి యున్నది
యని చెప్ప నూకొట్టు నట్టి యెడుపు
ఇందాణి కబురంప నేమితొందర యంచుఁ
గన్నుసైఁగతోఁ యనుపు సారు
మారాణిదూతిక మనవి యొక్కటి తెచ్చె
నని చెప్పఁగా వినీ వినని తీవి
శర్వాణి తనొక్కసారి రమ్మనెనన్న
వచ్చుచుంటినటంచుఁ బలుక సొబఁగు

తృతీయాశ్వాసము

తలఁచికొనుచు మనస్సులోఁ గలఁతపడుచుఁ
గాలవైపరీత్యమున కక్కజము పడుచు
దిక్కుమాలిన దైవంబు తెచ్చిపెట్టె
నిట్టియిక్కట్టు లౌకాక ! యేమి తగవు ?
కాలునిచిన యూరు కారూరు పురిట్లల్లు
పాఱుటాకుటీర పాకపఁచ
పురుడు పోయు తల్లి మునిపల్లెలోఁ బుట్టి
యేమి తెలియనట్టి యెడ్డెకత్తె.

ఉగ్గుఁ బాలు పోసి యుండరా నాయన్న !
యేడ్వఁబోకు మంచు నేడు పుడిపి
పూలతొట్టిఁ బెట్టి బోరుకాఁపుంచుట
యడవిపల్లెఁ బుట్టి నట్టి పడుచు.

జోజో యటంచును జోలపాటలు పాడి
పొదిగిళ్ళలో బిడ్డఁ బొదిగిపెట్టి
వినరాని పాటలు వినిపింప విననయ్యె
దిక్కుమాలిన నాకుఁ దెరువు లేదు

తులలేని బంగారు తూఁగుటుయ్యాలలో
ముందూఁగవలసిన ముద్దుబిడ్డ
కడిమిచెట్టులకిందఁ గడిమితోఁ గట్టిన
తీగటుయ్యాలలో నూఁగవలసె

ద్రవిడరాజన్య రత్న సంస్థగిత మైన
పైడిగద్దెపై గూర్చుండు వాడు నేడు
కాడులో మునిపల్లెలో గావ్రరంచు
నేడ్వ నాలించువా రొక్క రేని లేరు.

అని యిట్లు చింతించుచు, నింటివేల్పునకు మ్రొక్కి లిడుచుఁ, దలఁపులు నలుదెసలకుం జెదరిపోవఁ జేయునది లేక యాయాసపడుచు, నిండుచూలాలితనంబున దిగులుపడుచు, నాయంతర్వత్ని కన్ను మూఁత పెట్టుచుండ

మహాత్రి చేఁగొని నారద మౌనివరుఁడు
తరుణ మరుదెంచెనని చెప్పి తారి తారి
నాల్గుదిక్కు లు పరికించి నవ్వుకొనుచు
నిట్లు హృదయమ్మ్మలో నిశ్చయించుకొనియె.

అభిజాత్యము గల్గినయట్టి మాన
వతికి నొకమారు తలకెక్క మతపుఁబిచ్చి
యెట్టి పనియైనఁ బొనరించు నీశునాన
మానవుని వల్లఁగా దామె మనసుఁ ద్రిప్ప.

కాన్పుసే యుపాయమును గైకొని యైనను మంచిమాట లే
వో ! వినిపించి మావలకు నొప్పగ నామెను ద్రిప్పుటొప్పు, లే
దా విడిపోవు మాపన్నులు తప్పదు గావున నీమెచేతనే
హావడిఁగూర్చి ద్రావిడుల కించును నారదమౌని యంతటన్.

పున్నమరేయి యాశ్రమము పొంతను మెల్లగ సన్నగాలి పే
రెన్నిన సన్నజాజిపొదరింట్లపయిం బడి వీచుచుండగాఁ
గిన్నరసాని యెల్లుఁగొని కిన్నెర పల్కఁగ సన్నగొంతుతో
విన్ననువొప్పఁ బాట వినిపింపఁ దొడంగె మనోహరంబుగా.

పతియెడఁ బాటుచేఁ గలుగుబాధ వికోధి గృహప్రవాస దు
రతి కలిగింప నేమి యెఱుఁగంగని చిత్తముతోఁడ నాపతి
నృత వినుచుండె నారదుని పాటల నేమరి మెల్లమెల్లఁగా
మతి చెడిపోయె నొక్కగతి మ్రాన్పడిపోవఁగ నీచ్చపాటుతోఁ.

ఇదె! మంచిపాట పాడుదు నంచుఁ జెప్పి య
ప్రాకృతీమంత్రంబు నాలపించు

ఇదె! గొప్పకథయంచు నింపుగా సొంపుగా
శ్లేషవగాథలన్ వరుసఁబెట్టు

ఇదె! మేలుసున్ని చెప్పెదనంచు మురుపుతోఁ
నార్యరాజచరిత్ర మట్టె పాడు

ఇదె! లెస్స బుద్ధిపల్కెద నంచుఁ బ్రాఁవడ్డ
దాక్షిణ్యవిచారముల్ తడవుచుండు

కన్ను మూఁతలు పడుచున్న కాంత యపుడు
వినెనొ! వినలేదొ! రవ్వంత వీనినెల్ల
నారదుఁడుమాత్ర మట్టె చిన్నగవుతోఁడఁ
జెలఁగి పాడుచుండెను గొంతు చిరుగునట్లు.

విష్ణుకథలఁ జెప్ప వినరాదు నేనంచుఁ
జెప్ప లేకసోయెఁ జెలియ యపుడు
సంయమీంద్రుఁ డద్ది చక్కఁగాఁ గనిపెట్టి
విష్ణుకథల నెల్ల విప్పి చెప్పె.

వినఁగ వినఁగ భక్తి విస్ఫారఁజొచ్చెను
దెలియకుండ సుంత చెలియ కపుడు
కడకు నేమి కలదు? గర్భస్థపిండంబు
మార్పుఁ జెందెఁ దల్లి మార్పుతోడ.

తల కెక్కుచుండఁ గర్వముగఁ
గలవాణికి మాని బూటకపు నుడువులు వ్యా
కులపా టుడిగి కుతుకమునఁ
గలఁగక యందుండె బేల గావున నటుపై.

శుభలగ్నంబున నొక రే
శుభలక్షణలక్షితుండు సూనుం డొకఁడున్
బ్రభవించెఁగదా దివిడ
పరిభాపహారుం డగుచును బ్రహ్లోదుఁ డనన్.

నవనవలాడుచుం బెఱిగి నత్తినుడుల్ తడబాటు నెన్నడల్
జవజవలాడు మైనెఱుగు చక్కని చామనిచాయ మేనితో
గవగవలాడుచుండ నెసకమ్మున నెంతయుఁ గన్నతల్లి తా
నవిరళమోద మంది తనయా! యిటురమ్మని పిల్చుచుండెడిన్.

నారదమౌని శేఖరుఁడు సమ్మక మొప్పఁగఁ గన్నతల్లికిన్
సారెకుఁ జేరఁదీసి యుపచారముఁ జేయుచు విష్ణునామముల్
నేరుపరాగ బిడ్డ కివలీలను దల్లి యెఱుంగకుండ వి
స్తారపు వాలకంబునను దనొ్నరు లెవ్వరు చూడకుండఁగన్.

ఆరయుగ్గిన పండ్ల నారగింతువు రార
చెట్లచాటున కంచుఁ జేర్చుచుండు
వంచిమొల్లలు తెచ్చి మాల గుత్తువ యంచుఁ
బొదరిండ్లదరికిఁ గొంపోవుచుండు
లేఁడిపిల్లలఁ బట్టి యాడింతువా యంచు
దూరదూరమునకుఁ జీరుచుండు
రంగుపుల్లలఁ జూచి పొంగిపోదువె యంచుఁ
గాపుకొమ్మలఁ బట్టి చూపుచుండు

నారదుండు ప్రహ్లాదునిఁ జేరి యిట్లు
తంత్రములఁ బన్నసాఁగె నుద్దండుఁ డగుచుఁ
గాన నుండుటచే నొరుల్ గానకుండఁ
గడకు లీలావతీదేవి కన్నుఁ బాపి.

శివలింగధారణఁ జేయవే యని తల్లి
బహిమాల మూఁగయై పలుకకుండు
శివదేవునకు మొక్కు జెల్లింపవే యన్న
"ఊఁఊఁ"యటంచుఁ దా నొదిగియుండు

శివదేవు మంత్రంబుఁ జెప్పవే యన్నచోఁ
బేరెత్తి విష్ణునిఁ బిల్చుచుండు
నినుఁబట్టి కొట్టింతు నేనని వచియింప
నుత్తదే యనిచెప్పి యూరకుండు

పిబ్బికోలు మొండితనమ్మ పిల్లదనముఁ
జూపుచున్న ప్రహ్లాదునిఁ జూచి తల్లి
మొగము చిట్లించుకొనలేదు మొదటికాన్పు
గానఁ గనుబొమ్మ ముడివైవఁ గడఁగలేదు.

ఎన్ని పేరు లుండ వీశున కాతఁ డే
పేరఁ బిలుచుచున్న వినకయున్నె ?
పేరులోన నేమి పెన్నిధి కలదంచుఁ
దిట్టఁబోక సమ్మతించెఁ దల్లి.

నారదుఁ డిది యంతయుఁ గ
న్నారఁగ లక్షించి మోద మందుచు నుండెన్
వారుణముగఁ బెఱుయింటను
బోరును దాకొల్పినాఁడఁ బో పొమ్మనుచున్.

ఈగతి నె దేండ్లేగన్
వాగీశు ననుగ్రహంబు వలన వరంబుల్
దాఁ గొని హిరణ్యకశిపుఁడు
దూఁగాడుచు నడిచిపాటుతోఁ జొరి నగరున్.

పచ్చము పాడునుం దెలిసి బగ్గున మండి కషాయతాళ్ళుఁడై
యచ్చెరు వయ్యె దైవగతి యీ మగబీరము లేని పంద నే
నిచ్చట లేనటం చెఱిఁగి యేఁమి మొగంబున మందిరంబులోఁ
జొచ్చి మదీయసాధ్వి నెదిచూచుక ముందలఁ బట్టియీడ్చినో.

ద్విడరాజసింహంబు పరాభవంబు
నకట సహియింపనోప దేమైనఁ గాని
మగలరాజౌట నా దండి మగనిఁ బట్టి
తెత్తు మగనాండ్రి చూడఁగన్నెత్తి వాని.

అనుచు నవమానరోషంబునఁ గ్రుద్ధుండై కాల నేలందన్ని-

తలచీరఁ జుట్టి చేతన్
దలతలమను కత్తిఁ బట్టి తటుకున సైన్యం
బుల నగరంబున నిలిపి
కలకల మాపుచు హిరణ్యకశిపుం డంతన్.

కతిపయసాదులం గొని యఖండజవంబున నారదాశ్రిమ
ప్రతిసరభూమిఁ జేరి యతివవ్యని నారదుఁ గాంచి వందనం
బతిశయభక్తిఁ జేసి రయమారఁ గుటీరముఁ జొచ్చి వెంటనే
కుతుకమునొంద నందు సుమకోమలిఁ జూచి సరాగచిత్తుఁడై.

అవసరమతో నిందు
డవకాశముఁ జూచికొనుచు నవరోధము లే
కవరోధము దూరి యిటుల
నవమానము జేసె సాధ్వి హంతవ్యుఁ డగున్.

చూడుము మాపా జేపా పరికోషణఁ జేసెడ స్వర్గధామమున్
జూడుము మాపా జేపా కడుఁజూడెద భీకరశత్రిసైన్యమున్
జూడుము దేవి ! నాబలము సొంపు విరోధి బలంబుపెంపు నే
నూడనిబాడఁ జేసెద బిడౌజుని నాకులఁబాడు చేసెదన్.

హిరణ్యకశిపుం డిటు దేవేరితోఁ బరీభావంబు నీఁగు కార్యక్రిమంబు నివేదించుచుండఁ—

చిడిముడిపడు చదుగడుగుసఁ
దడబడుచున్ గొణిఁగికొనుచుఁ దందఅపడుచున్
మిడిసిపడుచుఁ బ్రిహ్లాదుఁడు
వడివడి నడతెంచి తల్లివంకకు నడువన్.

హిరణ్యకశిపుం డానందాశ్రిలు చిందుచుండఁ బర వశుఁడై బాలకు గ్రుచ్చియెత్తి ముద్దాడుచుఁ, జుబుకంబుఁ బుణుకుచుఁ, దడబడు నడలు, బుడిబుడినుడులు, మంటిబ్రుంగిస యొడలు, మురిపెంబు గడలుకొలుప

పుత్రిగాత్రి పరిష్వంగ భూరిసుఖము
నందు నోలాడి మఱపుతో నక్కు నిలిచి
కడకుఁ బ్రియురాలితోఁ దన కొడుకుతోడ
నెంటనే పయనం బయి వీడు చొచ్చి.

జైత్రయాత్రి చాటించి, ప్రిస్థానభేరి వేయించి, మహా సైన్యంబుతోఁ ద్రివిష్టపంబుపై దాడివెడలి, తన్నగరంబువలఁ

జుట్టియున్న, మిట్టుపల్లంబులకుఁ దొలంగి, సమపదేశంబున దండువిడియించి, కోటకు లగ్గలువట్టి, యత్యల్పకాలంబున సాధించి, పలుసారు చూచుచుండ, శచీదేవి కట్టెదుట నింద్రునిఁ జెఱఁబట్టి దక్షిణాపథంబునకుం గొనితెచ్చి వెట్టిపనియందు నియోగించి, యతని మొత్తుకోళ్ళతోఁ బాటు లీలావతీదేవి వేడికోళ్ళు కరుణార్ద్రచిత్తుఁడై యంగీకరించి, విడిచిపుచ్చి,

అఖిల దిగ్దేశవిజయిష్ణుఁడై, హరిణ్య
కనిపుఁ డైదారుగాదులు కడపిపుచ్చి
పిదప నుడుకు చల్లారఁగా విశ్వమెల్ల
జిక్కఁ జెఱఁబాపి రాజ్యంబు జేయుచుండి

ఒక్కనాఁడు రాకుమారుని విషయమై యోజించి, బాలుని విద్యాపరిసంగమున సంస్కరించుట యుత్తమంబని నిశ్చయించి,

పూర్ణముగ నీతిశాస్త్రంబు బోధపడదు
ప్రౌఢమంత్రాంగ మెఱుఁగంగ వలనుపడదు
రాకొమరుఁడు చదువకుండరాదు గానఁ
జదువు నేర్పింతుఁ గొలఫుటూజ్జకడ నంచు.

పదియేనేఁడులు చెల్లిపోయిన నరే వాకాటులం జిక్కఁ జొక్కఁ దివారాత్రములట్టి బాలకుఁ డహో క్రీడించుచున్నాఁడదే చదువుల్ నేర్పినఁగాని పోవదు మనోజాడ్యంబు కాఁబట్టి నేఁ జదివింపించెదఁ బెద్దయొజ్జలకడన్ శాస్త్రంబు లన్నింటినిన్.

అంచు విచారించి, సకలనీతిశాస్త్ర పారంగతులును, గులాచార్యులును నైన శుక్రాచార్యతనూజు లగు, చండా మార్క-ల రావించి, కార్యవిషయంబు ముచ్చరించి రాకుమారుని వారల కప్పగించి, పండితో త్తముం జేసి తోడ్తొ రండని యానతీయ,

మూఁడేండ్లు పోవకమున్నె శుక్రాచార్య
పట్టి ప్రహ్లాదునిం బట్టి తెచ్చి
ద్రవిడరాజేంద్రు ముందరఁ బెట్టి దీనుఁడై
యితఁ డెట్టిబిడ్డఁడో యెఱుఁగరాదు
గురుభక్తి గనరాదు సరకుసేయుట లేదు
శిక్షింతుమన్నఁ దాఁ జెడ్డకోతి
వనమెల్లను జెఱచు ననెడి నానుడిరీతిఁ
దోడిబాలురఁ దప్పతోవ్రఁ బెట్టి

అకట ! కులదైవమును దూలనాడఁ జొచ్చె
శివునికథలెల్లఁ బెడచెవిఁ జేర్పఁజొచ్చె
బాలునకు శిక్ష చెప్ప మావల్లఁ గాదు
చతురమతి నీవె యెట్లయిన సాఁకిగొనుము.

ఎన్ని చెప్పినఁ దలయూఁచఁ డింతయేని
మాఱు పలుకక తనపని మాత్ర మట్టె
పట్టుఁదలఁ జేయు నిది యేమి పాపమయ్య ?
మూఁగవానిని బోధింపఁ బూనుటయ్యె.

చదివింపఁగ దొరకొంటిమి
చదివించిన లాభమేమి సమకూడెనొకో !
చదివినయర్థం బెఱుఁగఁడు
చదివింపఁగలేము నేము క్ష్మావర ! వీనిన్.

చిరకాలార్జిత విద్యను
బరమార్థముతోడఁ జెప్పఁ బరియింపకయే
మఱుకువతో నుండును భూ
వర వీనిని సాఁకలేము పాలసుఁ డగుటన్.

దరిదిడజాతి కీతఁడు గుండె తల్లడంబు
విమల రాజవంశమునకు వేరువిత్తు
దేవ ! దీని నెల్ల నెఱిఁగి దిద్దికొనుము
నీదు తొలకాన్పుబిడ్డను నేర్పుతోడ.

కాపున నీ కుమారకుని గన్నన దెచ్చితి మప్పగింపఁగా
భూవర ! యింకమీఁద సరిపోయినరీతిని దిద్దికొమ్ము, మీ
పావనమైన వంగడపుఁ బర్వఁ బ్రతిష్ఠను ఱాఁజుఁచి లో
కావనదీక్ష నేకరణి నైన స్వధర్మము నిర్వహింపుమా.

అంచు నచియించి, చండామారుక్-లు హిరణ్యకశి పునకు హితవుం గఱపి, సెలవుం గైకొని మగిడిపోవ, తాఁ సేశ్వరుండు చింతాక్రాంతచిత్తుండై,

నయము భయ మనయము నయముగా బోధింప
మచ్చరంబు హెచ్చ మానఁ డయ్యె
మొండిపట్టుఁ బట్టె దండనంబునఁ గాని
సాధ్యపడఁ డటంచు సాహసించి.

వాదన లేటికంచు బలవంతుఁడు తేఁడు కృపం ద్యజించుచున్
గాదిలిపట్టి యంచుఁ గడకంటను జూడక నిష్ఠురక్రియా
పాదనచేత శిక్షఁ బరిపాటి విధింపఁగఁ జేసెఁ బ్ర
హ్లాదకుమార మాతుల బలంబు చలంబున రెండుపాయ లై.

రాచనగరెల్ల నిట్టి దుర్వార్త వినుచు
నట్టుడికినట్టు తుకతుక లాడిపోయె
నార్య లియ్యది కనిపెట్టి యరూఢ మంచి
తరుణ మాసన్నమయ్యె నీ సరణి ననుచు.

నీతికోవిదుల్ గుమిగూడి నిక్క మెఱిఁగి
దైవగతిచేత గృహములోఁ దారసిలిన
భేదభావంబు నెటులైన విస్తరింపఁ
జేయ సమకట్టి నారదుఁ జేరి చెప్ప.

మహేంద్రుని చెఱ విడిపించి తొల్లి లీలావతీదేవిని
దన యాశ్రమంబున నుంచికొని యుపచారములు చేసి
సంతోషపెట్టుటచే నా మానవతీమతల్లి తనయెడ కనికరించి
నిరాటంకముగా నతఃపురమునకు రాకపోకల కనుమతించిన
స్నేహంబుఁ బురస్కరించుకొని కార్యోన్ముఖుం డయి

తృతీయాశ్వాసము

నారదుఁ డొక్కనాఁడు సరనాథకుమారకుఁ జూడవచ్చి వై
వారెడిపేరిమఁ గన్నబుచి యక్కఱమాటలు నాల్గు చెప్పి వే
యారులు కొండెముల్ వలికి యూహనిపించి సుతారమెప్పుగా
దూరని తోఁపకుండ మది దూరని మెత్తని గొట్టుమాటలన్.

నీ జనకుండు గర్వమున నిర్జరకోటిని సాధుపాళి రా
రాజసటంచు నుబ్బుచుఁ బరాక్రమలీలఁ గ్రమంబుఁ దప్పి నే
రోజముఁ దూల్చుచుండ నిటు లొప్పరికించుట రాజనీతియే?
రాజులు లేరె? మున్నిటుల రాజకముం బొనరించినారలే?

యాగము ముట్టినిచ్చునను నాశ మెయిం గడు శ్రద్ధతోడ నా
యాగమవేత్త లందఱు పరీయాసముతో నొనరించుచుండఁగా
యాగము ముట్టినిచ్చునె యథార్థముగా? నని పాడుచేయు నీ
యాగము నాగడంబు తగునా యెడయుండగువాని కెందునున్?

బాలుఁడ నే ననఁబోకుము
బాలకునకు మాత్ర ధర్మపద్ధతి వలదా?
బాలుఁడె ధర్మము నిలుపం
జాలిన దైవంబు మెచ్చి సంతసపడఁడా?

నే నెటు లీపనిఁ జేసెదఁ
బోనిమ్మని నీవు చెప్పఁబోకుము బాబూ!
వేనకువేలున్నాఁడు మ
హానాయకు లిపుడు నీకు నండఁగ నిల్వన్.

తర్క-వితర్క-ముల్ వదలి తండ్రి పురోహితదండనాథ సం
పర్క-ముచే మహాకఠిన భావముఁ దాలిచి యొక్క-తీరుగాఁ
గర్కశుఁడయ్యె దానఁ బ్రజ కష్టము లొందెడుఁ గావునన్ శుభో
దర్క ముగాఁగఁ జక్క-ఁబడు దారిని బోవ్రుట పాడి పుత్రికా !

ఇంతియ కాక—

దేవరహస్య మొండు విను తెల్పెద స్వప్నమునందు సర్వలో
కావనదీక్షితుండు చతురాగమవేద్యుఁడు నాకుఁ దోచి నే
నీవఱి కూరకుంటి నిటు లే నిఁక నైఁప మదీయభక్తునిన్
భావను నిష్ఠురంబయిన బాధలు పెట్టుచు నుండ నెవ్వఁడో.

కంటకుఁడే ధరావరుఁడు కారియపెట్టిన యప్పుడే సభా
మంటపమందు నున్న యతిమాత్రపు స్తంభమునందు డాఁగి త
న్నంటిన వెంటనే యతని యాయువుఁ దీసెద నాదుభక్తు నే
నొంటరిఁ జేసి పోవ నెటు లాగారట గల్గునటంచు నాడెఁగా.

కట్టులు నూరినంతటనె కంపము నొందరు భీరు లెందుఁ గిం
చిత్తయినం బ్రమాదపడి సేయ రధర్మము గాన దీని యా
వత్తెఱఁగించినాఁడ భగవంతుని యిష్టముఁ దెల్పినాఁడ నీ
చిత్తము; ధర్మపాలనము శిష్టసమీహితకార్య మూఁగదా.

రక్షకుఁడొక్క-జేనియును రాష్ట్రమునం గనరామి నీ ప్రజల్
గూక్షుభయంబునన్ గలఁగి రోజొక యేడుగ నున్న వారు నీ
కక్షయసంపదల్ గలుగు నయ్య ధ్రువంబుగ నాస్తులా ప్రజా
పక్షముఁబూని పోరునెడ బాగని దైవము మెచ్చుఁ బ్రీతకా!

తృతీయాశ్వాసము

ఈగతి నపూర్వ రాజసేతి పరికారంబు మెఱయ, నారదుండు బోధించి, యత్రాకికుం డయిన ప్రహ్లాదునిచే వల్లె యనిపించుకొని, సూటిగా విశ్వకర్మ మందిరంబుఁ బ్రవేశించి, యెగ్గతనంబున మంతనం బాడి నేర్పరులగు పెక్కుర శిల్పుల సమకూర్చి వారికి రహస్యంబుఁ దెల్ప వారును,

ఎవరికిఁగూడ శంక ఘటియిల్లని నేర్పున మెల్పుతోడ నే బవ లనకుండ నారదుని పంకము నెగ్గెడుభాతి యుక్తిచే జివరకుఁ దత్సభాస్థలిని జిక్కని చిక్కని మాటుతల్పులన్ గవిసిన యుక్కుకంబమును గట్టిరి శిల్పకళావిదగ్ధులై.

ఆఁకొనియున్న సింగము రహస్యముగాఁ గని పట్టి తెచ్చి యే పోకలు పోవనీక యొక బోనునఁ బెట్టి యుపాయశాలులై కైకొని దాని మండపపుఁ గంబమునం దిరికించి పెట్టి తా మై కనిపెట్టియుండి రెటులౌనొకదా! యనియార్యమాంత్రికుల్

మఱునాఁడు హిరణ్యకశిపుం డాగ్రహోదగ్రుఁడై సభా ముఖంబున గద్దెపైఁ గూర్చుండి, గద్దించుచు "విష్ణుండు, విష్ణుండని నిరంతరంబు. వానిడచి, పరిలపించు చుంటివి. ఆతండెక్కడ యదృశ్యుండయి యడంగియుండెనో చూపింతువా" యనఁ బ్రహ్లాదుండు వికసితముఖుండై నిర్భయముగా "ఇదిగో! నీ సభామంటపస్తంభంబున నుండె, చూడ నిచ్చగింతువేని చూడవే" యనవుడు సార్వభౌముండు మండిపడి తోకఁ

ద్రొక్కిన మహానాగంబుకైవడి రోజుచు, గదను బిరబిర
సారించుచు గద్దినుండి దుమికి, సాకం బెఱుఁగక స్తంభంబున
కేసి యెదురు నడచి, బ్రహ్మాండంబు బూరఁబ్లి సింహనాదంబు
జేసి, డాసి యయోమయంబగు దీర్ఘ గదాదండంబు గిరగిరఁ
ద్రిప్పి పెళ్ళుమని స్తంభంబు విఱిగి కూల విసరికొట్టెను.
కొట్టిన మఱుక్షణంబుననే యదృశ్యంబులగు మఱితల్పులం
బడఁద్రోసికొని,

గర్జించుచుఁ బంచాస్యము
నిర్జరకిపుపైకి దుమికి నీరవునింగా
జర్జరితాంగుని జేసెను
భూర్జటిభక్తునకు నేమి తోఁచకమున్నే.

సింగద నవయుచుఁ జెంగున
సింగము చెలఁజేఁగి గోళ్ళఁ బిల్చుచు జేసిన్
గంగారుగఁ జేసి పిదప
నంగిడి పుట్టించి వేగ యుసు రెడఁబాఁపెన్.

కొండలు పిండిపిండిగను గొల్లెఱ మేల్పడ వాలుదంట కుం
భాండుఁడు హుంకరించి జ్వలదాతత శాతకృపాణ హస్తుఁడై
గండడగించి సింహమును గాలుని ప్రోలికిఁ బంపె వెంటనే
దుండగులెల్ల ప్రాణమపడి దూరఁగఁ దొందర సందుగొందులన్

తృతీయాశ్వాసము

పాతరలాడెను నారదుఁ
డాతరి నుప్పొంగిపోయి యనుకొన్న పనిన్
జాతురితోఁ దీర్చితి నని
చేతం బెగ మెఱయుచుండఁ జిటితాళంబుల్.

అన్నదమ్ము లిర్వురను సింహంబుచేత
నేదుపందిచేఁ గూల్పించి యెగిరిపడుచు
మోదమందె నార్యజనసమూహ మెల్ల
నెల్లభూములఁ దమయాజ్ఞ చెల్లుననుచు.

ద్రావిడరాజ్య మంతయును దక్కొనఁజేసిన తత్క్షణంబునన్
ద్రావిడు లెల్లఁ బోరెదరు ప్రాణముపైఁ గల తీపి మాని రా
జ్యావనదీక్షుఁ బూని సమరాంగణ మెల్లను బిన్గుపెంటలై
పోవఁగఁ గాన నిప్పు డిది పోలదటంచు మునీంద్రుఁ డంతటన్.

రాజనీతి విరుద్ధమై ప్రాణహానిఁ
జేయు నీకార్య మరయ నిషిద్ధమంచు
నాప్తులకుఁ జెప్పి యొప్పించి యవలఁ గార్య
చతురుఁడై దూరదృష్టిచే సకల మెఱిఁగి.

కీలుబొమ్మ నొండు కీలకమ్మున గట్టి
మీఁద నుంచునెడల మీఁద మేలు;
ఎల్ల లేని నేల యెల్ల నీతనిపేర
నేలవచ్చు పలుక నేల యనుచు.

జాతిద్రోహునిఁ దాతమారకుని వంశభ్రష్టుఁ బ్రహ్లాదునిన్
జేతోమోదముతోడ నార్యజనముల్ సింహాసనారూఢునిం
బ్రాతిం జేసిరి తత్తణంబ ద్రవిడ వ్రాతంబు నిర్వ్యాజులై
కాతర్యంబున నేమితోఁచకయె దిగ్భ్రాంతాత్మలైడాఁగఁగన్.

అతిమతావేశకలనచే నాదమణచి
గురువులకు లోఁగి మతిచెడి కులముఁ జెఱచి
వంశనాశంబుఁ జేసిరి పాపమనక
తల్లిబిడ్డ లొక్కటయి పెంపెల్లఁ బోవ.
ఆకలంబు సాపడు మూని యైన నేమి ?
యాకులంబుఁ జెందినవాసి నందఁ డెండు
నేకలం బీశ్వరునిఁ జేసె నేకలంబు
నాకలంబుసకు జోహారు లనకయున్న.

యథార్థ ప్రహ్లాద-చరిత్రము
సంపూర్ణము

యథార్థ రామాయణము

శ్రీరామాయణకృతిలో
మీ రెఱుఁగని భావమొండు మిసుకునె? కాసన్
గారుణికోత్తమ! చెపుఁడీ
శ్రీరామాయణమునఁ గల చిత్రము లెల్లన్.

మార్తర పేరులం దలలు మాతీచియున్ దలక్రిందుచేసియున్
నేర్తనటంచు గర్వమున నిక్క్ర ప్రచేతసుతుండు తెంపునన్
బూర్తిగ రామచంద్రకథ మున్ రచియించెనటంచు బాపురే!
వార్త యొకండు నేఁడు వినవచ్చెడి సత్య మెఱుంగఁబల్క-వే.

అనినంతనె సూతమహా
మునిచందు)ఁడు పలెక్కఁ బ్రేమమున నిట్లనుచున్
వెనుకటి గాథలఁ జ్ఞప్తికిఁ
గొనితెచ్చికొనుచు మనంబు కుతుకముఁ జెందన్.

బిడ్డా! నీసంప్రశ్నము
దొడ్డది; యఖిలంబు చెప్పుదున్ విను మిపుడే
చెడ్డయొ మంచియొ తెలిసిన
గడ్డువిశేషంబు లెల్లఁ గాదనకుండన్.

పేరులు మార్చినాఁడు తలపెట్టి దుర్ధము రాఁగఁ గొన్నిటిన్
బేరులు మార్చినాఁడు తలపెట్టి యపార్థము రాఁగఁ గొన్నిటిన్
బేరులు మార్చి మాఱుతుర పేరు ప్రతిష్ఠను బాడుచేయుచున్
బేరు గడించె నాదికవి పేరు పొగడ జగంబు నిండఁగన్.

'దసగీవ' యనెడి శబ్దను దశగ్రీవఁ గా
వించి గొంతులు బంతి పెట్టినాఁడు.
'రావన్న' యనుపేరు రావణగాఁ జేసి
బొబ్బమానిసి చేసి పోయినాఁడు
'చుప్పనాక'ను దెచ్చి శూర్పణఖం జేసి
చేటగోరులదానిఁ జేసినాఁడు
'రక్కసి' యనుమాట రక్కస్సుగాఁ జేసి
యేమేమొ యర్థముల్ ప్రామినాఁడు

లోకసామాన్యకవియె వాల్మీకిమాని !
తలలు తెగమార్చినట్టి పదాలన్నిల్ల
వేఱె యొకనాఁడు చెప్పెద విస్తరించి
నేఁడు రామాయణాంశముల్ నీకు వినుఁడు.

లంకాపుర వర్ణనము

మూఁడు కాలములందుఁ బూచి నెత్తావులం
బొలమెల్ల విరఁజిమ్మి పూలచెట్లు,
ఆకాల మీకాల మేకాల మనకుండఁ
బగటిల్లి తెగకాయు పండ్లచెట్లు

మిద్దెమేడలకొద్ది నిద్దంపు మెఱుగారు
ముద్దుకల్ప నొసంగు మద్దిచెట్లు
పశుపక్ష్మి మృగకోట వర్గంబునకు నెందు
నిలువ నీడ నొసంగు నిడుదచెట్లు

తీగగుంపు, గాటంబుగాఁ గొగిఁలింప
మిగుల రమణీయమై చూపుమేరవఱకు
వ్రేఁగువ్రేఁగుగాఁ గన్పట్టు విపినభూమి
యిమ్ముగొని యుండు ద్రవిడదేశమ్మునందు.

ఓదములన్న లెక్కగొనకుండ మదంబున గుంపుగుంపులై
గాదము మేయుచున్ బసరుగ్రక్కెడి పచ్చనియాకుకొమ్మలన్
బోదెలఁబట్టి తొండముల బోరఁగల్చుచు బృంహితంబులన్
వాదములాడుచుం దిరుగు వన్యమదేభ సమూహ మచ్చటన్.

పిడికెడు వి త్తనంబులను వి త్తినమాత్రన మూఁడుకారులన్
గడుపున చిచ్చుఁబుచ్చఁగల కమ్మని మేలిమి పంటపైరులన్
పుడుకులనిచ్చి భూప్రజను బోషణఁ జేయుచునుండు నెప్పుడో
పుడమిని దక్షిణాపథముఁ బోలెడిదేశము వేఱెయున్నదే!

బుధజనవాసయోగ్యమయి పుణ్యనదీనదవారిసేవ్యమై
మధురఫలప్రసూన తరు మండలమండిత దివ్యభాగ్యమై
పృథుతర దివ్యభోగ్యమయి వెల్గెడి పూతచరిత్రదక్షిణా
పథమును నంటి దక్షిణపు వైపున దక్షిణవార్ధియొప్పెడిన్.

నారి కేళావనీరుడ్వానంబులందుఁ
గాపురము సేయుచుందు రక్కడి జనంబు
పరమ సంతుష్టులగుచు నొంటరము లేక
పరుల యధికార మెట్టిదో యెఱుఁగఁబోక.

అఱవము, జానుతెల్గు, మలయాళము, కన్నడబాస, కోయ, చెం
చెఱుకల గోందు భాసలకు నెల్లను దొల్లిటిదైన భాసనున్
నెఱపడి మాటలాడెదరు నీతిదొఱంగక సంచరింపుచున్
బిరుసున మానరక్షణకుఁ బిక్కక ప్రాణము పూట వెట్టుచున్.

కోయని యార్చిచూడు మిదిగో! యని కొందళుకేను కత్తితోఁ
గోయఁ బ్రతీపకంఠములఁ గొంకరు జంకరు మానరక్షకై
కోతులు చెంచులున్ దులువ కోటులకోటులుపోటుమానిసుల్
పాయరు జన్మభూమిఁ దెగనైచెద రన్యులు కాలు వెట్టినన్.

అంకపరి దక్షిణాంబుధి యంకమందు
లంక, శివలెంక, ప్రతిభాంక లంక వెల్గు
నిత్యనిష్పంక, నిశ్శంక నిష్కళంక
వంక గానకా దావంక వంకవంక.

తొలుత సాలకటంకట కలజులైన
మాల్యవంతుండు మాలి సుమాలి మొదలు
గాఁ గలుగువారు లంకలోఁ గాపురంబు
సలిపి రాజ్యమేలిరి కత్తి బలిమిచేత.

తృతీయాశ్వాసము

నిరంతర పరాజయసంభవావమానంబుచేఁ గుమిలి కుమిలి, విద్వేషులెల్ల రొక్కటయి, దండెత్తివచ్చి మాలిఁ జంప మాల్యవంతుండును సుమాలియు లంకను బాడువెట్టి రసాతలంబునకుం బలాయితులైరి.

పాడువారిన లంకను బాడుగిపి
జక్కఁ లందుండ వారలఁ జావమోది
నడల నడచిరి కోయలు జడుపునుడిగి
వశముఁ గావించుకొని బాహు బలముచేత.

కొంచె మించుమించుగ నాలుగువయిపులను
నతివిశాలం బగాధంబు నైన కడలి
యతికి యుండుటచే నారు ఋతుప్రలందు
వాసయోగ్యంబు లంక యెవ్వారికైన.

నిడుదమలవిూఁద వాటంపు నెత్తమందు
గట్టిగా మూఁడుకొమ్మల నట్టనడుమ
దుర్గమంబుగాఁ గట్టిరి దుర్గమొండు
కాసె పనిఁగన్న లోకంబు కన్నుఁగుట్ట.

అభ్రంకషోత్తుంగ హర్మ్యసౌధంబుల
పసిడిరోచులు దెసల్ ప్రాకులాడ
గోపుర ప్రాకార కుడ్యరత్నద్యుతుల్
దూఁకి యొండొంటితోఁ ద్రోపులాడ

రథకేతనాంబర ప్రథిత కాంతిచ్ఛటల్
తెంపాటి మింటిపైఁ దేలియాడ
శింజినీటంకార శృంగారి ఘ్ంకార
రావంబు లొండొంట రాపులాడ
బహుళ చతురంగ వాహినుల్ పగ్గెలాడ
మూఁడులోకంబులకు గుండె ముల్లు వెలసె
మాట జవదాఁట నేరని పోటుమగల
కాపురంబైన రమ్య లంకాపురంబు.

చల్లని పిల్ల తెమ్మెరలు సాఁగుచుఁ గమ్మని పూవుతావిలో
మెల్లఁగఁ బొర్లిపొర్లి తమ మేనఁ బువ్వుం బొడి మేదుకొంచు న
లలన కుంటికుంటి నడయాడుచు నుండఁగ మింటనుండి జా
బిల్లియుఁ గాయఁగాఁదఱిపి వెన్నెల హాయిగ నుండు లంకలో.

అంకాపొంకములెల్లఁ జేవదలి యత్యానంద నిర్మగ్నులై
శంకాతంకవిచారదూరులయి యశ్రాంతంబు నావీట శౌ
ర్యాంకుల్ వాసము చేయుచుందురు సమస్తైశ్వర్యభోగాఢ్యులై
లంకారాజ్య మహావిభూతి గరిమన్ శ్లాఘింపఁగా శక్యమే ?

వేడఁద మొమ్ములగల్గి నిడుద చేతులుగల్గి
మూట యురువుగల్గి నీటుగల్గి
జిద్దు నేర్పుగల్గి చిట్టంటు లంకలో
మాసటేఁడులైరి మనుజులెల్ల.

పదిదిక్కులను గెల్చి బహు జయస్తంభముల్
పాతి పెట్టించిన బల్లిదుండు
పదిశాస్త్రములుగట్టి పట్టుతోఁ బఠియించి
ప్రజ్ఞాధురీణుఁడౌ పండితుండు
పదునాల్గు లోకముల్ బవరాస నోడించి
కాలిక్రిందను బెట్టు కాలిబంటు
పదియారుకళలఁ బ్రపంచంబుఁ దనియించు
శశిచెంపఁ గొట్టిన సౌమ్యమూర్తి

కడుపులో చల్ల రవ్వంత కదలకుండ
ద్రవిడ జాత్యభిమాని యథార్థవాది
ప్రాజ్య రాజ్యమేలుచునుండె రావణుండు
దర్పితాహిత లోక విద్రావణుండు.

పలుగాకి పులుగాకుఁ బొలిపుచ్చి తననాఁడు
చీకాకు పడకుండఁ జేసినాఁడు
గాటంబుగాఁ జెలగాటంబుగాఁ జెల
రేఁగి మాస్తరఁ జీల్చి రేఁగినాఁడు
గోపురంపు పురంబు బాపురే ! యన మూఁడు
గొండగొమ్మలమధ్యఁ గూర్చినాఁడు
కలిచేతఁదన్ని యాకలిమాన్ని గిలిమాన్ని
నలిమాన్ని మెల్లర నిలిపినాఁడు

కుదుసునకుఁ బట్టుఁగొమ్మయై కుదిరినాఁడు
నాఁడు తనుఁగొల్వ నొనరించినాఁడు నాఁడు
నదుసులేని నాయంకుఁడైనాఁడు నాఁడు
రావణుం డార్యలోక విద్రావణుండు.

లంకాపురీంద్రమే లబ్ధవసునకెంతో
బడలార్చు బంగారు పడుకటిల్లు
దక్షిణాపథమే విపక్ష పక్షాంతకు
నలరించు నసివారు నాఁకతోఁట

భారతఖండమే బాహాబలాఢ్యతకు
సవరించి గడితేర్చు సాముగరిడి
ఖండాంతరంబులే గాసకళావేది
కరియప్పనములిచ్చు నట్టిపొలము

ద్రావిడావళి కెవ్వాఁడు జీవగట్టి
యతఁడు వీరశైవుండు మహాభిమాని
రావణుండు విద్రావితైరావణుండు
గొనబు జాళువా గద్దెపైఁ గొలువుఁదీర్చు

కోయవారల నాగరికుల నొనర్చి
చదువు సాములఁ జెప్పించి చక్కఁబఱిచి
యాభిజాత్యభావోదయమ్ములవరించె
నవుర ! రావణుం డెంత ధన్యాత్మఁడగును.

'అన్నమో రామచంద్రా' యటంచు నేడ్చు
వా రయోధ్యలోఁ బెక్కుఁ డున్నారు కాని
'యన్నమో రావణప్రభూ' యంచు నేడ్చు
వారు లంకలో నెవరు గన్పట్టరారు.

కలఁడు తోబుట్టువొక్కఁ డుక్కలుఁడు రావ
ణునకు జగజ్జెట్టి కుంభకర్ణుండు, నిమర
పోతు చిననాఁడె చౌదంతి పొడుగుకొమ్మ్ల
లొడిసి చేపట్టి యుయ్యాల లూఁగినాఁడు.

విపుల తంత్రజ్ఞుఁడైన విభీషణుండు
పోకలాఁడు; పెద్ద వదరుబోతు ఖరుఁడు;
మాఱు తమ్ముల్లలు చెల్లెలు 'మాటకారి'
శూర్పణఖ యన్నలకు ముద్దుఁ జూపుబిడ్డ.

శైవమతాభిమానియగు జంగమదేవర గావునన్ సదా
రావణభూవరుండు తన రాష్ట్రమునందున జీవహింస తా
నేవిధినైన మానుపుటయే మతధర్మమటంచు నెంచి యే
జీవులఁ జంపఁగూడదని చేసెను గట్టడి ధర్మలోలుఁడై.

గొంతెత్తి తొలుసారి కోడికూయకమున్నె
పురవీధులను నూడ్చి తిరిగిపోవు
పడకమంచమునుంచి పడుచు లేవకమున్నె
మెల్లఁగా గలయంపి చల్లిపోవు

వంటపుట్టియ సిద్ధపడి చేరకయమున్నె
నీళ్ళతో బంకెలు నింపిపోవు
ముంగిళ్ళు సరిచేసి ముగ్గుపెట్టకమున్నె
వెన్నాడి ప్రొయిరాజు బెట్టిపోవు
వాయుదేవుండు మేఘుండు వరుణదేవుడు
డగ్ని దేవుడు తమయంత నుగుదెంచి
ప్రాలుమాలక యేప్రొద్దు వరవుడంబుడు
జేయుచుందురు లంకలో సిగ్గుపడక.

పాదులు కూలడ్రోసి పగవారల పొజులు బట్టి యొక్కడే
బాదిగువించి కట్టికొని వచ్చిన నారును సామియాన దా
మాదలదాల్చి కాదు మరి యట్లా ననకుండగ నెల్లవేళలన్
జీదర మాటలేక పని జేయుచునుందురు లంకలోపలన్.

పురుషులతో సమానముగ బోటులు సర్వకళాభిరామలై
గురువులవద్ద విద్దెలను గోరిక నేర్చి యొకాక ఘోర సం
గరమున సస్త్రశస్త్రములఁ గైకొని యేయుట నేర్చియందఱున్
గఱగఱతికన్ స్వరాష్ట్రమును గాచెడి ప్రూనిక నుందురెప్పుడున్.

ఇంకని పొరసేవ యొకటే పరమార్థము నిచ్చనంచుఁ గూ
లంకష పాండితీగరిమ లాభముచేత గ్రహించి మంచితో
లంకిణి పెండ్లిమాని యమలం బతులంబగు బ్రహ్మచర్యమున్
గొంకక స్వీకరించె బుధకోటి "హసాద"నఁ ద్యాగశీలయై.

పొలిసిపోని లంకారాజ్యమునకు నెల్లఁ
జేవఁగల లంకిణీదేవి చేతి కత్తి
వ్రేటు పెట్టని కట్టని కోటయయ్యెఁ
గనుగవను మూసి పోరులు కునుకుచుండ.

లంకిణిఁగంచెలన్ దొడిఁ, విలాసముగాఁ గయిసేసి కాంచికా
కింకిణిజాలమున్ మెఱయఁ గింకిరిమాస్తర ప్రాణగొడ్డవూ
వంకిణి చేతఁబట్టి పరువంబున రేఁబవ లొక్కఁ డైవడిన్
లంకిణి శాత్రవుల్ బెదర లంకను గావలిగాయు నెప్పుడున్.

రాజులు లంక వైపునకు రారు భయంబున లంకిణీ రిపూ
ద్వేజక మైన కత్తిఁగని బెళ్కుఁతి దానను శాంతిభద్రముల్
రాజిలు పోరపాళి కవురా ! యిది కన్గొని లంకిణింగనన్
లాజలు చల్లుచుండెదరు లంకనుగల్గు పురంధ్రులందఱున్.

ఆశ్రమంబులలో గృహస్థాశ్రమంబె
యఖిలజనశిరోధార్య మా నంచుఁ దలఁచి
సోకు టిల్లాండ్ర తలపూన చుప్పనాక
చేకొన గృహస్థధర్మంబు చింతలేక.

కేలుపట్టిన పెనిమిటి గూల, గోల
దండకావన సీమలోఁ దపము సేయు
నేకసుతుఁ డూతకోలగా నెగ్గతంబ
శూర్పణఖ ప్రొద్దులనుబుచ్చు సుగతిఁగోరి.

బోటులకెల్ల ధర్మము ప్రబోధముఁజేయుచు జీవహింస బా
హాటముగాఁగనాపుపనికై నిరతంబువిసుమూలకయెల్లప్రొద్దులా
మాటలె చెప్పుచుండి మను మార్గమునందున సంచరింపుచున్
దాటక రాజయోగ పరితర్పితయై పురివీడి పిమ్మటన్.

వానప్రస్థము నూనుచు
వానుగఁ దాటకి మహాభిసూనవతి యనూ
చానమటంచును దండక
కాననమున సుతులఁగూడి కాపురముండెన్.

ఈగతి స్త్రీ పురుష ప్రభేదంబువలన స్వత్వంబుల
యందు వ్యత్యాసంబుఁ బొరయకుండ ధర్మసంరక్షణంబుఁ
జేయుచు.

పంతముతోడ నన్య నరపాలురపైఁబడి దోర్విభూతి చే
శాంతర సీమలం గెలిచి యావలిపుట్టఁగ వారినెల్ల సా
మంతులుగా నొనర్చికొని మంతునకెక్కి- యథేచ్ఛతోడ వి
శ్రాంతినిబూని రావణుఁడు రాజ్యముఁజేసెడి కాలమందునన్.

గండోపలచ్ఛటా గండూషితప్రస్థ
వింధ్యపర్వతపంక్తి వెనుకనెట్టి
పంచాస్యశాఖాల వన్యేభసంకీర్ణ
ప్రస్ఫురద్దండకా వనముదాఁటి

ప్రావృట్సమారంభ బహుపయస్సంపూర్ణ
దుర్లంఘ నిర్ఝరుల్ దూఁకివచ్చి
విషసరీసృపచమూ విష్కంభ దుర్లోక
తృణలతాగుల్మముల్ తీసివచ్చి

యార్యసంఘంబు మునిపల్లె లచ్చటచటఁ
గట్టుకొని వేగుపనికినై కాపురంబు
లుండి బహుజంతుహింసా ప్రయుక్త యజ్ఞ
యాగములు చేయఁజొచ్చిరి యాగకుండ.

మానినులెల్లరున్ భయము మాని విచారముమాని నెంటరా
మానిజనంబు దండము కమండలముంగొని పోయిపోయి, వే
కాననసీమలన్ నెమకి కాపుర ముండిరి పల్లెలన్ జన
స్థానమునందు గట్టుకొని దారులుకాయుచు మాఱుమూలలన్

వృత్తవేది రావణుఁ డీ ప్రవృత్తిఁదెలిసి
శైవమతవిరుద్ధంబైన జంతుహింసఁ
బెద్దప్రొద్దు చింతించి మాన్పింపఁదలఁచి
వీరసువు తాటకిని బిలిపించి పల్కె.

తాటకి సాధ్విరో! వినుము తప్పక యేమని చెప్పనేర్తు ? నా
నోటను మాటరాదు విన నోచితి నీ విపరీతకర్మముల్
మాటలఁదీరునే యొడలు మంటలబ్రుంగుచు నుండఁగాన నో
పాటలగంధి! యెట్లయినఁ బాపవో ! నాపరితాపవహ్నినిన్.

ఆర్యులఁట నీతిపరులఁట యూహితాగ్ను
లఁట యెచటనుండియో వచ్చిరఁట పరోప
కాకులఁట ద్రావిడులనఁట కాదసకఁట
దొడ్డమంత్రంబులఁ గడతే స్తురకె తల్లి.
నియతిన్ గోమేధంబఁట
హయమేధ మఁట నరమేధ మఁట చేతురటే
దయమాలి స్వార్థపరులై
వ్యయప్రయాసములు లేక యార్యమునీంద్రుల్.

ఎఱుఁగుదు నీకుమారకుల నిర్వార దుర్జయ బాహుసారులన్
దెరలని స్వామిభక్తులగు దిట్టగరాసుల వారితోడుతో
నరిగిన నీకుఁ దప్పక జయంబగు నమ్మిక మాటలేల? యీ
తరుణమునందుఁ గర్జమును ధైర్యముతో నొనరింపఁగాఁదగున్.

కాదసఁబోకుమమ్మ, పసి గర్లెనటం చెదురాడకమ్మ, త
ల్లీ! దరి తెన్నుఁ గానక చలించెడి డెందము మౌనమూని యీ
మాదిరి నూరకున్న విషమంబగు దుర్గతి సంభవించు లె
మ్మా! దరిఁజేర్పుమమ్మ, మను మార్గముఁ బట్టిన నీకుఁదప్పనే?

పరుసని మాటలాడకుము వారలతోఁ దగురీతి నేర్పులై
గరుసును దెచ్చి యొప్పిదముగా మనయేల్బడినున్న సీమలన్
బరగెడి దేశధర్మమును వాకొని వారికి నచ్చునట్లులే
సరణిని జాతుహింస నిట సల్పఁగరాడని యొక్తిచెప్పుమా.

ఆముకవిసి విశ్వామిత్రుఁడనెఁడు మౌని
వరుఁడు గోమేధమును జేయవలయునంచు
యుదియఁగొని యుంఁడెనఁట వాని యుదియ యుడిపి
వెలఁది! యీపులుగాకు తప్పింపవలయు.

మన ముపేక్ష సేయు నెడ నీ యనువునందు
ధర్మనాశనమౌనమ్మ తప్పకుండఁ
బొడువారి దేశము ప్రజా పీడగల్గుఁ
జావు కడులెస్స ధర్మరక్షణము కొఱకు.

మనతాతలు ముత్తాతలు
తనుగ్రలు బుడగలనుచు మదిఁ దలఁచియు కాదే
యనిసేయుచుఁ దెగబారిరి
జనములు మెచ్చఁగ స్వధర్మ సంరక్షణకై.

రాజాజ్ఞ లేనిదే రాజ్యంబుఁ జొరరాదు
పరరాష్ట్రవాసులౌ ప్రజలు తెగువఁ
జొచ్చిరేనియుఁ జొచ్చి చొచ్చుటతోఁ దమ
రాకఁ దెలుపకుండ రాదు పతికి

ఉండిరేనియు నేత దుర్నీతశాసన
ములనెల్ల జవదాఁటి పోవరాదు
పోయిరేనియు వారు భూపాలు శిక్షలఁ
దిన్నఁగాఁ దలఁదాల్చి శీరవలయు

చోరులంబోలె దేశంబుఁ జొచ్చి నాకు
పూని ధర్మవిరుద్ధంబులైన పనులు
చేసి రాజాజ్ఞ ప్రతిఘటించెదరు, దండ్యు
లైరి యాకారణముచేత ననుచుఁ దెల్పి.

మంచిమాటల జన్మంబు మానిపెంపు
లేద దండకాటవినుండి లేవఁగొట్టి
పొమ్మ్మను మఁటన్న నా మంత్రిణమ్ము వడిసి
చనియెఁ దాటకి రాజాజ్ఞ జక్కఁబెట్ట.

పూఁచిన కార్యభారమున మున్నడి తాటకియింటికేగి మా
రీచ సుబాహులం బిలిచి తీని యనుజ్ఞనుఁదెల్ప వారలున్
లాఁచి నితాంతశక్తిని జలంబునఁ దల్లిని గూడి దివ్యవ
ర్ష్మాచితదేహులై కడలి యందలు చేరిరి యజ్ఞవాటికన్.

చేరి గాధేయునకు జేఁడు చెప్పినంత
పూస గ్రుచ్చినట్లవడి బోధపఱిప
నెంతలేసి మాటలని గ్రుడ్డిఁజేసి
నిప్పు త్రొక్కిన కోతియై నిగిరిపడుచు.

కాపేయంబునఁ గ్రిందుమీఁదెఱుఁగకా కంపించు దేహంబుతోఁ
గోపాటోప విషూర్ణమానుఁడయి సంకోచంబు నేమాత్రమున్
జూపంబోవక కౌశికుండపుడు గ్రచ్చుల్ గొట్టి వాచాలుఁడై
మాపట్టున్ విడఁబోవమంచుఁ బలుకన్ మర్యాద లేకుండఁగన్.

పల్కులాలించి సంక్షోభ పడక, యుదరి
పడక, మోమోటుపడక నిబ్బరము చెడక
తాటకీసాధ్వి రాజాజ్ఞ తప్పదనుచుఁ
బాఱఁజూచి పుత్రులనంక బఱటినంత.

పశువుమంచు మారీచ సుబాహులపుడు
పట్టి విడనాఁడవో మృషా బ్రాహ్మణుండ !
కాంతు మీవేమిసేయఁగాఁ గలవో యంచు
యజ్ఞ విఘ్నంబు సల్ప నాయత్తపడుచు.

యూపంబులకుఁ గట్టియున్న యాఁబెయ్యల
మెడత్రాళ్ళ సడించి విడచిపుచ్చి
చిద్రుపలుగాఁగొట్టి చేర్చియుంచిన రావి
చిదుగు కుప్పలపేళ్ళ చిమ్మివైచి
గుగుగువ త్రావి యా గుబ్బగాఁ గొట్టు నా
వ్రల నేతి పంకెల బోర్లగించి
కుండంబులోనుండి కొలఁది నాల్కలుగ్రోయు
నగ్నిహోత్రమ్మునఁ జల్లార్చివైచి

దర్భలను నాల్గుమూలలం దరలవైచి
పాఱుఁబోతులం బెదరించి పాఱఁద్రోల
మిన్ను వితేగి కూలినమూడిక మిణకరించి
చూచిచూచి యప్పుడు గాధిసూనుఁడంత.

ప్రాఁతలాతాము మెల్లగాఁ జేతఁబట్టి
చంక నిఱికించి చినిఁగిన జింకతోలు
లెండు లెండంచు శిష్యుల లేవఁదీసి
తలుడిలి సాకేతంబు దారిపట్టి.

కూఁకలు పెట్టుచుం బెదరఁగొట్టుచు నట్టడవిన్ వసించి కా
రాకులు కూడుగా మెసవ్రన్నటి మునీంద్ర జనంబుమీఁదికిన్
దూఁకులుదూఁకి కావరముతోఁ దెగనాడిరటంచు రాజుతో
సాకులు చెప్పుచుం దగినశాస్తి యొనర్చెదనంచుఁ జెప్పుచున్.

గోవులఁ జంపినంత తమ కొంపమునుంగునె? వీరి కక్కటా!
గోవులు గోవులంచుఁ బయికొందురు తద్వధనాపద్రావిడుల్
గోవుల మాంసపుంజవులు కొద్దిగనైన నెఱింగియున్నచో
గోవులఁ జంపఁగూడదని గొల్లునఁ జెప్పుట వీరు మానరే.

ఎంతయత్నంబుఁ జేసిన నేమివచ్చె?
నావు నెఱుచిని రుచిచూడరైరి వారు
సోమపానంబునుం జవిచూడరైరి
ఇందుచే నిన్నియిక్కట్టు లేగుదెంచె.

అమ్మరివోసి చుల్కనగ నాఁడుది సైతము లక్ష్యశుద్ధితోఁ
గిమ్మనకుండ శాత్రవులఁ గీటడగించుచె కాక ఘోరిసై
న్యమ్మును నిక్కుఁగో నని మొనన్ నడిపింపఁగనేర్చు నిట్టి రా
జ్యమ్మును దొల్లి యే నెఱుఁగనైతిని నైతి యెటో జయింపఁగన్

పోలుకానితోడఁ బోటుక త్రిచు కూడ
నిలిచి పోరుచుండ నిలువఁగలరె
వీరులెంత గండు వజ్రులైనను ?
మాట దక్కఁబోదు మాటలేల ?

బొమ్మ ముడివేసి తలముడి పుచ్చకుండ
అవికముడి వేయునట్లు లాఘవముగొరల
నరుల ముడివేసి ముడిచేస నరులగొంతు
ముడి నరలఁబుత్తు రిచ్చటి ముద్దరాండ్రు.

అంచుఁ జింతించుచుఁ జింతాకులమానసుండై, శిష్యులంగూడి యిటునటు చూడక, యడుగులు లెక్కించుకొనుచుఁ గాలినడకతో, గాలిపాటునకు జంకక, గాలిపాటలు పాడుకొనుచు నెమ్మదిగా,

ఏరులుదాఁటి వాటముగ నెన్నియొ క్రొందలిరాకు బాటలన్
నేరుగ దండకావన వినిర్గమనంబొనరించి పిమ్మటన్
వారక భంగపాటు పొరపాటును దల్లడపాటు పెట్టఁగా
నూరక గాధినందనుఁ డయోధ్యకుఁబోయెను దొట్రుపాటుతో

కులపతియూ వసిష్ఠమని కొంపను జొచ్చి రహస్యపద్ధతిన్
గల తెఱఁగెల్లఁజెప్పి యిది కాదదికాదని దీర్ఘదృష్టితోఁ
బలుమరు చర్చఁజేసి యిది భావ్యమటంచును నిశ్చయించి తా
వెడలెను గౌశికుండు పృథివీపతి దర్శన సంభ్రమంబునన్.

దశరథభూమిపాలకుని దర్శనమును బొనరించి పేర్మితోఁ
గుశలమునడ్గి యేమిపనికోరని వానినిబోలె సర్వమున్
విశదముగా నెఱిఁగి తన విహ్వలభావము తోఁపకుండ నా
కుశికతనూభవుండు కొనగోళ్ళను గడ్డము చిక్కఁబీయుచున్.

పొరపడకుండఁ దొట్రుపడఁబోక గరాగరి మంచిమాటలన్
నరవరు మోమునుపాఁగని సమ్మకము జెడకుండఁ జక్కఁగా
సరిపడునట్లుగా, నొరులు సైతము మేలని మెచ్చురీతిగా
వరుసగఁ జెప్పె నిట్లు నరపాలుని ప్రశ్నలను జాలజాలితో:

పాపభూయిష్ఠ ప్రవర్తనంబును బాసి
సంసారసంబంధ సరణి రోసి
బహుళజనాకీర్ణ పట్టణంబుల వీడి
కారుపల్లెలలో మెకాలఁగూడి
ప్రత్నశిష్టాచార పథమవ్వలి చేపట్టి
మొలచుట్టు పాఁతుటాకులనుజుట్టి
ఐశ్వర్యములనెల్ల నటుకాల దిగఁదన్ని
భాగ్యభోగ్యములన్ని పాఱఁదన్ని

క్షుద్రసోపేతమైన భోజనముడించి
కాయగసరులతో నెట్టో కడుపునించి
పారమార్థిక చింతతోఁ బరముఁగొల్చి
బదుకుచుంటిని తాపసాశ్రమముఁ వాచ్చి.

సూరవంశాభి వృద్ధిని గోరి కాదె
యూరి తేరిన మేధావ్రులైన మునులు
దండకావనిఁ జేరి యందుండి తపముఁ
జల్పు చెల్లను నగచాట్ల సరకుగొనక.

ఆర్యులను పేరు విన్నంత నచటి రాజు
లాగ్రహోదగ్రులై వారి హత మొనర్ప
సిద్ధమాదురు మావంటి శీర్ణదేహు
లేమి సేయంగ నేర్తురో నృపతిచంద్ర !

సెలయేళ్ళ నీళ్ళ దోసిళ్ళతోఁ గడుపాఱఁ
ద్రావి ముప్పూటలఁ దనియుచుండి
పండి రాలిపడిన యెండుటాకులు పండ్లు
నొంటిపూట భుజించి యొదిగియుండి

పూలతావులలోనఁ బొరలివచ్చెడి గాలిఁ
గోరెక్కమై దనివోవఁ గ్రోలుచుండి
మనసుపోయిననాఁడు మాత్ర నివ్వారిభోజ
నముఁజేసి యెట్టులో నవయుచుండి

యుఱికియూరాలసొంత గూర్చుండు మమ్మ
నడవి మెకములం జూచెడునట్లు చూచి
యెక్కసక్కెములంజేసు రేవగించి
జాతి వైరంబు మనసులో సందడింప.

ఎంతమూరంబు తత్రేము ముసీశ్వరుండు
చెప్పచుండిన దశరథ క్షితివరుండు
మాటలాడకుండిన యంత మసలిపడుచు
న్నలకుట్టు మాటలచేత నులికిపడగ.

దూరము బొ అజాడు చెవిదూర్ర నేనిపుడాడు పల్కులున్
గారణమేమియో తెలుపఁ గాదగునయ్య యసహ్యమయ్యనే?
పాఱులు నిల్వనేరని నృపాలుర రాజ్యము వృద్ధిఁబొందునే?
కారియలందఁడే నృపతి కష్టపరంపర రాక తప్పునే?

పులినోటికండవలె మా
సులు ముప్రొద్దుల మహా మనోవ్యధచేతన్
గళవళపడి నిలువంగాఁ
దెలియని వానివలెనుండఁ దెలిసిన పనియే?

తెలిసికొనవా నీరాజ్య విస్మృతికిఁగాదె
ఋషులు దండకావనసీమ కేగి యందె
నిలిచి పోయినా రిది నీవు తలపవెట్లు?
ఇంతటె కృతఘ్నతను నే సహింపఁజాల.

చొచ్చిరి దండకావనము శుష్కశరీర విషణ్ణచిత్తులై
నొచ్చిరి ద్రావిడప్రభుల నూరిన వెల్లెడి చిక్కటూరులన్
వచ్చిరి నేఁడు దిక్కని భవచ్చరణంబును గోరి వారలన్
గ్రచ్చటి నాదరించి, యుపకారముసేయ వదేమి చెప్పుమా !

కుశికసుతుం డిటులాడఁగ
దశరథుఁడుం గటకటపడి దైన్యముతోడన్
దిశలూరక కన్గొనుచు వి
వశుఁడగుచు వచించెనిట్లు భయభక్తులచేన్:

కులపతులా మునీశ్వరులకున్ బలవంతులు గల్గుచుండ వా
కులపడకుండ నుండుదు మె? కొందలమందదె మాదు డెందమున్
విలయము వచ్చిపడ్డ రఘువీరులు పాలుల బ్రోవకుండ శ
త్రులమొగసాలముందుఁబడ్రోతురె? యెంచులకిట్టి నిందలున్?

ఇదె! పోదము రాఁగదె దో
ర్మదమున ద్రావిడులు పోవు మార్గము లెల్లన్
వదలక యరికట్టెద నా
ప్రదరములకు నెవ్వరడ్డు పడఁగలవారో!

తడయఁగ వద్దు పోవుదము దండక కాననసీమ కిప్పుడే
గుడుసువడంగ సింగిణి లకోరులు 'రంయిసి' దూఁకుచుండఁగాఁ
గెడపెద నేను మాస్తురను గీటడగించెద ద్రావిడప్రజన్
గడగడలాడఁజేతు గమికాండ్రను గాండ్రని బొబ్బ పెట్టుచున్

అబమును సుబమే మెఱుఁగని నా యట్టివాని
మీఁద నిందమోపుట ధర్మమే? మహాత్మ!
విప్ర సంతర్పణంబైన పిదపఁ గాదే?
యేము భక్తితో భుజియించు టింతో యంతో.

మీ తపు రా ణ ము :

ఏయుగమందు మా రఘుకులేశులు భూపతులన్నమాట కా
నీ! యెపుడైన నొక్కపని యేని స్వతంత్రత జేసినారలే?
యీ యనుమానమేల? పదుఁడీ యిపుడే పయసంబయైతి స్వా
మీ! యిటువంటి పల్కులు సహింపఁగనేరను వేయు నేటికిన్

అని చెప్పుచు నుండంగాఁ
జనుదెంచి వసిష్ఠమౌని సాంతముగాఁ దా
విని సర్వోపంత్రంబిటు
జనపాలుని తోడఁబల్కె ఛద్మముతోడన్:

కమపృచ్ఛుండవు నీవి
క్కడ నిలిచి యుండి దేల గల్లుమగాసీ
యడవుల వెంబడిపడి మ్రు
క్కిడి మాసస్రలఁ బడఁగూల్పఁ గల్లదువొకో!

చెలువముకగ్గ ని వయసు చెల్లఁ బటుత్వము కొంత తగ్గ నీ
కిలపయిఁ దీరఁగాఁదగు నశిష్టము లెల్లను దీరిపోవ నీ
యలవుచలంబు నెందులకు నక్క-అిరా పడిగాక నీతనూ
జులకు విరోధిమారణముఁ జూఱిగొసంగను నేర్పఁగాఁదగున్

కాస్రుప రామలక్ష్మణుల గాదిలి బిడ్డల నిర్వురన్ మహా
పావనుఁడైన మౌనికుల వర్యుని చేతను బెట్టి పంపుమా
పూవులలోన పెట్టికొని పోయి విరోధిచమూసమూహమున్
జావఁగఁ గొట్టి తెచ్చి మన సన్నిధి నుంపఁగలంతు భూవరా!

భానువంశంబునకు వన్నె వాసికల్గుఁ
జెలఁగి నీకీర్తి దెసలెల్లఁ జిందుఁద్రొక్కు
వెనుక ముందు యోజనల్లు విడచిపెట్టు
మంచుఁ జెప్పఁగా దగరక్షుఁ డావులించి,

కంటినీటితోఁ బిడ్డల జంటచేసి
చివుకుమన గుండె మానీంద్రు చేతఁబెట్టి
శోక మెటుమాన్తురో నాకు? లేక లేక
కన్న సంతాన మియ్యది కావుమన్న !

చెలియొకవై పునకు నిలిచి చిందులుద్రొక్కఁగ రామలక్ష్మణుల్
ముతియుచుఁ గౌశికుండు తనముప్పు దొలంగెనునేటితోడ నం
చురవడిఁ బైనమయ్యెఁ జటులోగ్ర భయంకర దండకాటవిన్
జొరి పరిమార్చి ద్రావిడులఁజుబ్బన చూఱఁగ నిబ్బరంబుగన్.

పిన్నలు రామలక్ష్మణులు బెగ్గిల వచ్చును వింటిమ్రోఁతలన్
విన్నను వేగిరింపఁ జెడుపేయగుఁ గావున మెల్లమెల్లఁగా
వెన్ననఁ దట్టి భీతి యొకవేళ ఘటిల్లినఁ బోవఁబుచ్చి రా
మన్నకు మున్నగాఁ దెగువయబ్బఁ గైవడిఁ జేయుటొప్పుగన్.

అనుచుఁ దలపోసి పోసి యనంతరమ్మ్ము
తికమకలు మాని వాని యుద్రేకమడఁచి
యొక యుపాయంబు నూహించి యొరుల కేమి
చెప్పకుండఁగాఁ గార్యంబుఁ జేయనెంచి.

ముతేముతి చీఁకటుల్ దెసలు మూసెడివేళ నరణ్యసీమ నొం
టరిగవసించు తాటకిఁ దటాలునఁ బైఁబడిగూల్చుటొప్పుఁదొం
దరపడకుండ నాఁడుదిగదా! యెటుపో యెటువచ్చినన్ సరే
దెరలఁగవచ్చు రామునకుఁ దీరఁగవచ్చు భయంబు కల్గినన్

ఈగతి ననేకవిధంబుల నూహించుచుఁ బ్రొద్దు పడమటి
దిక్కునకు వ్రాలుటఁ దలంచి యుత్తలంబున
ఎత్తిలి కాలిబాటఁబడి యేగుచు సంయమి దారిలోఁ బురా
వృత్తము లెన్ని యేని వినిపించుచు శౌర్యము పొంగిపోవఁగాఁ
జిత్తములోన నూహలొగిఁ జిక్కురు బొక్కురుగాఁగఁ బుట్టఁబే
రెత్తినఁ గాలుద్రవ్వునటు లెంతయుఁ జేసెఁ గుమారులిర్వుర.

ఈప్రకారంబునఁ గొంతదవ్వేగి సంభ్రమించుచు విశ్వా
మిత్రుండు రాముం జూచి ప్రసన్నవదనంబుతోఁ నిట్లు మూద
లించి పలికెను:

అల్లడె! చూచితే! యుటజమక్కడ నొక్కటి దానిలోపల
గల్లలమారియైన యొక కామిని తాటకి పేరుతోడ నే
ల్లవసించు నీమె హసియించెడి నార్యలు గోళ్ళునలంచు నీ
యల్లరి రూపుమాపనలె నాయమనుం దొలిముద్దఁజేయుచున.
ఆఁడుదియని తండ్రీ! యెదు
రాడకు నీవింటికి నెఱయగునటుగాఁ దూఁ
టాడుము దయమాలుచు నీ
యాఁడుది జగజెంత యెంతకైననుజాలున.

అనిన వెంటనే సరపాల తనయు లట్టె
విల్లు సవరించి సరిచేసి పిఱుతివిడుక
దూసి కఱకుటమ్ములఁ గవ దొనలనుండి
నారి మ్రోయింప దెసలెల్ల బూరటిల్ల

తాటకి వింటిమ్రోఁతవిని దబ్బున బైటకువచ్చి నిల్వఁగా
వాఁడు తూపులఁ సుదతిపై గురియించిరి చిత్తజుల్లుగా
గాఁలుబెట్టుచుఁ దుదకు గాళ్లునుజేతులు మ్రొంచిమ్రొంచి య
చ్చోటనె కూల్చివైచి రతిశూరులుగారె కుమారులిర్వురుఁ

ఇంతమొగముఁ జేసికొని మునీశ్వరుండు
కేకిసలు గొట్టుచుండ సింగిణుల యెక్కు-
డించి మూఁపుదోయికి దగిలించి రామ
లక్ష్మణులు నిల్చియున్నంత గ్లానిలేక

ముక్కువాతను నెత్తురుల్ మ్రక్కి మ్రక్కి
చాపకట్టుగాఁ బుడమిపైఁ జచ్చిపడిన
పడఁతిఁ బెడసవ్వ్యతోఁ దేరి పాఱఁజూచి
మౌని సాఁగెఁబో రామలక్ష్మణులఁగూడి.

ఇట్లు వేయిమాసంబుల ప్రాయంబుచెల్లి మూఁడుకాళ్ల
ముదుసలియగు తాటకిని యీవనప్రాదుర్భావమునఁ గలిగిన
కండక్రొవ్వున మిట్టిపడుచున్న యిక్ష్వాకు రాకుమారులచేఁ
జంపించి యొడలు తెలియక సల్లాపంబు లాడికొనుచుఁ గలఁక

దేఅని మనంబుతో రామలక్ష్మణుల వింటినేర్పు ముక్కా
కలందీరిన ద్రావిడహంవీరవరుల నేర్పునకు నుద్రికాదని
సంశయగ్రస్తుండై, విశ్వామిత్రుండు పాలువోక ముంచునకు
సాగిపోవుచు, నుచ్చరంబునఁ దన పూర్వాశ్రమంబున నేర్చి
కొన్న యఖిలాస్త్రశస్త్రంబులఁ దొడుగను నేయను ముడు
వను నేర్పి, తన యాశ్రమంబుఁజొచ్చి తల్లడపడుచున్న మగం
బుతో సంభారంబులఁగూర్చికొని, చవిచచ్చియున్న నాలుక
త్రుప్పపడుల్లపుచ్చ వేగిరపడుచు, గోమేధంబును జేయు
యత్నించుచుండెను. ఇంతలో మాతృమరణంబు నెఱుంగని
మారీచసుబాహులు, తల్లి యానతిఁ దలమోయుచున్న వారు
గావున యజ్ఞవిఘ్నంబు నాచరించ సమకట్టి శ్రీరామభద్రుఁడు
నాఁడునేఁటి తడియారని చేతితో వాఁడియమ్ములు దొడిగి
చీకటి యోలంబున నిలిచి, సడిచప్పుడుకాకుండఁ జెవిఁ దాఁకు
నటుకు లాగి విడువ నందొక్కటి సుబాహు ప్రాణంబుల
హరియించె; రెండవది లక్ష్యశుద్ధి కోఁజవడుటచే గుఱితప్పి
మారీచు ప్రాణంబుల హరియింపనోపకఁ డిల్లపడునట్లు
భూమిపై డొల్లఁజేసె. అంత నతండు భీఁతిగుడిచి పలాయితుం
డయ్యె. పిమ్మట విశ్వామిత్రుండు నిరాటంకంబుగా యజ్ఞ
పరిసమాప్తిఁ గావించి, రామలక్ష్మణులు చేతి లావు చాలమిఁ
జక్కఁగా గ్రహించి మిన్నకుండవలసిన వాఁడయ్యెను. రాము

తృతీయాశ్వాసము

లక్ష్మణులతోఁ గొంతకాలంబు తన యాశ్రమంబున విశ్రమించి వారిచే నగు కార్యము లేమిఁజేసి విశ్వామిత్రుండు తిన్నగా వారలం దోడ్కొని దుక్కిదున్న ననువుగాని వేవిలి మెట్టదారుల నెతీడిపోలములంబడి, మిథిలకుం గొంపోయి, యందుఁ బదిపండ్రెండు తరములనుండి పడియుండి చివికి చెవదిన్న పెద్ద ప్రాతవింటిబద్ద విఱిచి, రాజకీయసఖ్యంబు నపేక్షించి, యార్యులయందల్లి రెండు తెగలవారికిఁ జుట్టుతికం బెట్టులయినఁ గూర్పఁ గట్టిచేసికొని, శ్రీరాముని కంకెఁ బెద్ద దియుఁ దెలియని పుట్టుపూర్వములు కలదియు నగు సీతామహాదేవిని, శ్రీ రా ము న కుఁ బెండ్లిచేయించి, సాకేతంబునకుఁ దిరిగివచ్చుచు, దారిలో ముసలివగ్గు వడుగైన పరశురాముని దన గుబుధనుర్భంగముచేఁ గుపితుఁడైనవాని బదరి, వానిని వింధ్యాటవులందాఁటి దక్షిణాపథమున మూలనున్న కేరళదేశంబునకుఁ బోయి యందు నార్యనాగరికత వ్యాపింపఁజేయ నొడంబఱిచి పంపి, యయోధ్యకరిగి యందు రామలక్ష్మణుల డించి, కౌశికుం డొండే యేగెను.

రాజ్యతృష్ణ తీరని దశరథుఁడు రాజ్య
భారమును రాముసకు నీక పాలసంబుఁ
జేయుచుండ శ్రీరాముండు సీతఁగూడి
కామతంత్రుఁడై ప్రొద్దులు గడపుచుండెఁ.

తోడుతోనాఁడునెట్టురుఁ ద్రావి కడుసాఁటి
తెపతెపలాడు మానుపులులైన
చిచ్చఱమ్ములపిండు చెలరేఁగి కవచొసల్
త్రోపాడి నాలుకల్ గ్రోయుచుండ
దార్విడ మన్నీల ప్రాణంబుల హరింప
శ్రీరామచంద్రుండు చింతఁజేసి
ఏయెక్కుచేనైన నిల్లువాకెలిడించి
దండకారణ్య భూస్థలికినేగి

యూర్యరాజ్య విజృంభణ మాచరింప
మంచి తరికోసరం బట్టె పొంచియుండ
నింతలో రాజు వార్ధక్య మెనయఁదన్నుఁ
జెలఁగి పట్టాభిషిక్తునిఁ జేయనెంచ

కేకయ రాజపుత్రిఁగని కష్టపరిస్థితిఁ బూసఁగుచ్చిన
ట్లేకసు వెట్టి యేకరణి నేనియుఁ దల్లిరో! దండకాటవీ
ప్రాకట వీథులందిరుగు భాగ్యము నాకొడఁగూర్చిపంపవే
వీఁకమెయిఁ విదల్చు రిపువీరుల, రాజ్యము పెంపుచెందఁగన్

రాజు సంతుష్టుఁడైనచో భ్రష్టుఁడగున
టంచుఁ బెద్దలు నుడువు వాక్యమ్ములన్ని
యెఱుఁగుదువు కాదె? తల్లి! నా కేడుగడవు
నీవుదక్క వేఱెవ్వరు నేఁడు కలరు?

అని యిూగతి శ్రీరాముఁడు
పినతల్లినిఁ జేరి పలుకఁ బ్రేమముతోడ
విని కేకయ రాజాత్మజ
చనువున వచియించె నిట్లు చతురోక్తులతోఁ:

సరిలెమ్మ్ము కన్నతండ్రి!
తరుణము కనిపెట్టియుంటి తప్పక నేనే
వెరవున నైనను నీపని
సరిఁజేసెద నమ్మ్ము మెట్టి సడిపైఁ బడినన్.

అని కైకేయి వచియింప శ్రీరామచంద్రుండు ప్రహ్లా
ష్టాంతరంగుండై, పినతల్లివద్ద సెలవుంగైకొని వెడలిపోయె.
అంపిమ్మట వెండియు నొక్కనాఁడు కైకేయి పుట్టినింటి
దాసియైన మంథర వడివడి వచ్చి "దేవి! కేకయరాజపుత్రీ!
సార్వభౌముండు శ్రీరామచంద్రుని బట్టాభిషిక్తునిఁ జేయు
టకులగ్నంబు నిశ్చయించి సంభారంబులను సేకరించుచుండెను,
తేవే పర్వదినంబ"ని రోజుచు నుడువఁ గైకేయి తనకుఁ దలఁ
చని తలంపుగాఁ జేఁజిక్కిన సమయంబునకు ముతిసి, తొల్లి
మహోదాకుణరణంబునఁ దాఁజేసిన తోడ్పాటున కలరి, తన
పతి యిచ్చిన వరద్వయంబున రాముని వసవాసంబునకు,
భరతుని పట్టాభిషేకంబునకు వయోవృద్ధుండును, స్త్రీలోలుం
డును నయిన చక్రవర్తిని నొప్పించి, యొప్పించి యీ సమా
చారంబు శ్రీరామునకుఁ దెలుప సహధర్మ చారిణియగు సీత

తోడను, సోదరుండైన లక్ష్మణుని తోడను విపినావాసంబు
నకుఁ దండ్రి వలదని వలవల వాపోవుచుండఁ బయనంబై,

రథముతోలంగఁ బ్రాజిత రాజవీథిఁ
బోయి గంగనీళ్ళాడు రేవ్రనకునేగి
యచట దేరుడిగ్గి సుమంత్రు నంపివైచి
తోఁచని మదితో దొన్నెకై వేచియుండ

రాజనీతిజ్ఞుఁడైనట్టి రాముఁడంత
దేశకాల పాత్రంబులఁ దెలిసికొనుచుఁ
జతురుపాయపర్యోగ కౌశలముచేతఁ
దన యభీష్టంబు నెఱవేర్చి కొనఁదలంచి

పురుషు లేసట్టి లావరి బోయపెద్ద
సదురులేకుండ గంగపై నడపఁగలఁడు
పడవ యెట్టిదైనను నట్టి గడుసుదిట్ట
గుహుఁడు వాని నేస్తముఁజేసి మిహిరకులుఁడు

మంచిమాటలాడి మన్నించి పదిలంబు
గాఁగఁ బడవ నెక్కి- గంగదాఁటి
కాలినడకతోడఁ గదలిపోయిరి ముగ్గు
రంతఃపాంతులేని యడవి కేసి.

భద్రముగాఁ బ్రయాసపడి వారలు మూవ్వురుపోయి చిత్రకూ
టాద్రిని జేరఁగా భరతుఁ డచ్చటికిం జనుదెంచి దీర్ఘమా
నిద్రనుబొందెఁ దండ్రియన నిక్కమవందురి పాదుకాద్వయీ
ముద్రనొసంగి రాఘవుఁడు పొమ్మనిచెప్పి తలంచె నీగతిన్

ఇచ్చట నున్నచో భరతుఁ డీగతి నెండియు బాధపెట్టఁగా
వచ్చును జాలితోఁ దిరిగి పట్టణసీమకు రమ్మనుంచు నా
వచ్చిన కార్యముం జెడఁగ భక్తుఁడు నాకతఁ డెంతొగాన మే
మిచ్చటనుండి దూరముగ నేగుట కర్జమటంచు నెంచుచున్

వానవంగుళ్ళ కోరిచి వలికి నోర్చి
యుఱుము మెఱుముల కోరిచి యుబ్బకోర్చి
యెండ దగ దప్పులకునోర్చి యెడకు నోర్చి
పయన మైరంత దక్షిణా పథముఁబట్టి

ఇటు పడిపోవఁబోవఁగ మునీశ్వరపుత్రు డొకండుదారిలోఁ
దటుకునఁ గానిపించిన ముదంబున క్షేమ మెఱింగినంత నీ
యటవిని మౌనిశేఖరుల యాశ్రమభూములు కొన్నియున్న వే
యిటకు సమీపమందు నొకచేనియుగల్గునె? చెప్పుమీయనన్.

మాణవకుఁ డంతఁ జెప్పె నీ మార్గమందు
ననతి దూరంబునందునే యాశ్రమమొకఁ
డున్నయది దేవ! మిక్కిలి యొప్పుగల్గి
యనిన మూవురా దారినే చనుచునుండ

చిఱుతతనంబుగోలెఁ బరసేవయొ వృత్తిగ నించుచున్ సదా
గరువతనంబు మాని కలకాలము మానుల యాకుపాకలన్
దొఱకెడి భుక్తశేషమును దూఁటుచు సాపడి వారిపొత్తుచేఁ
బొరయుదు స్వర్గమంచుఁ దలపోసెడికామిని యుండెనచ్చటన్.

ఇట్లు చెప్పుచుండ నేనును సంకులితస్వాంతుఁడనై, యట్టి నిరభిమానంబున సంచరించిన యామెచరిత్ర మెట్టిదో, యామె యానుపాను లెట్టివో యొఱుంగ నభిలషించి, సూత మహర్షి మోమునుదిలకించి–

ఆమె పేరేమి? యేజాతి యందుఁబుట్టె?
జగతియందున నేడామె జాతికలదె?
యున్నచో నిప్పుడెచ్చట నుండెసయ్య
సంగ్రహంబుగఁ జెప్పుఁడో సంయమీంద్ర!

అనిన మౌని యధ్యనిమీలితాక్షుఁడగుచుఁ
జెప్పుఁదొడఁగెను నీకీర్తి సీదృపడక
పెద్దవార లామెకుఁ బేరు పెట్టలేదు
శబరి యనిమాత్ర పిచ్చిరి జాతిపేర

మునులకు బటల నుదుకుచుఁ
గనిపెట్టుక యుండి యొక్క కడికూటికినై
పను లెబ్బెటీకము లేకయె
పొనరించెడి వంగడంబు పోడిమి చెడఁగాన్

జాతి భ్రష్టయటంచును
జాతి శబరు లట్టి బానిసను వెలివేయన్
వాతెఱఁ గొఱుకుచు నామెయు
జాతామర్షంబునఁ దన జాతినిబాసెన్

పాసినయంతమీఁద ముసిపల్లెలయందు సదా వసింపుచున్
బాసినకూడు నొక్క కడివంతున వారలు పంచిపెట్టఁగా
దోసిటఁబట్టి సాపడుచుఁ దొరికిసలాడక బ్రహ్మవిద్యనున్
బాసినవంటకంబొసఁగె బాపురె! యంచుఁదలంచునా మెయిన్

వరవ్రుడం బెంతచేసినఁ బాపమేమి
వచ్చె? నీయరయిరి గౌరవంబు సుంత
జాలితో నామెపల్కుల నాలకించి
కనుఁగొమ లెఱుకనైతు రా మునిజనంబు

పేరుపెట్టినయైన శబరిఁ బిల్వలేదు
పసువు చెడిపోవునటంచు గర్వంబుచేత
నిట్టి యవమాన మెవఁడు సహింపనేర్చు?
బళిర! చెంచెత యనిమాత్ర పల్కినారు

సవరలనుపేర నీనాఁడు జయపురమునఁ
గిమిడికొండలఁ డెల్లు నాఁట మనుజాళి
కలరు వారినే పరిజల్లి బిలిచినారు
వానకులని తొల్లి యెఱుఁగవా? కుమార!

నాఁటి శబరులే యీనాఁటి సవరులై రి
నాఁటి కారుకుప్పమ్మలు నాఁటిగవు లె
నేఁటికిని మనిక-పట్టులై నిగడుచుండె
నాగరికత యొక్క-విధంబు నాఁడు నేఁడు

పదంపడి పథిశ్రమంబు సరకుఁగొనక,

శబరి యాతిథ్యము గ్రహింప సంభ్రమించి
రామలక్ష్మణు లభిరామ రామఁగూడి
ముచ్చెమట లట్లు దిగజారఁ బోయఁబోయి
యేతదాశ్రమభూమికి నేఁ నిల్వ

మునివర్యులు చెప్పిన యడియాలంబుచే సీతారామ
లక్ష్మణులఁ బొడఁగాంచి గుర్తించి, పరమానందకందళిత
హృదయయై శబరి,

వంగిన పండ్లకొమ్మలను బట్టి విదల్చుచుఁ గొన్ని పండ్లనున్
జెంగునఁగోయుచున్ గొఱికిచెడ్డవొమంచినొయంచుఁజూచియా
యెంగిలిపండ్లనున్ రఘుకులేశున కిచ్చినఁ దోడుతోడ ను
ప్పొంగుచు వానినిందినియె భూపరుఁ డాకలిచేత మూఁటుచున్

ద్రవిడలోకబునంద్లె దప్పి దారి
యాభిజాత్యంబుఁ గోల్పడ్డ యట్టి శబరి
యెంగిలి భుజించె శ్రీరాముఁ డేవపడక
కార్యపరులకు నెగ్గులు కలవె ? చెప్పుమ!

ఆర్యమునుల యుచ్ఛిష్టంబు నహారహంబు
కుడిచి దేహంబుఁ బోషించు కొనియెఁగాన
నామెయెంగిలిఁ దిన దోష మేమియుండు?
యుమ్మి యుమ్మిలోఁ గలసినట్లుండుఁగాక
శబరి భక్తిని గనిపెట్టి సంతసించి
కంటిచూపుతో మోక్షంబుఁ గట్టిపెట్టె
శంబుకుని తపంబును మెచ్చి సాహసించి
కత్తివ్రేటుతో మోక్షంబుఁ గట్టిపెట్టె
తదనంతరంబు సీతాలక్ష్మణ సహితుండై శ్రీరాముండు,
పలువయొండల కెండి వానలకుఁ దడిసి
తులువ మెకముల బొబ్బరింతలకు జడిసి
యేమిచేయంగఁ దోఁచ కొక్కింత తడసి
బయలుదేరి యాకానలోఁ బాడుదారి
ముదురు వెదురుప్రాలు ముర్వుతో భుజియించి
పుట్టతేనెఁ ద్రావి పొట్టనిండ
ముడియిప్పకల్లు లడిగం బంకించి
ముగ్గు రడవినడచి పోయి పోయి
ఏదుబందులు సివ్వంగు లెలుఁగుబంట్లు
క్రేళ్ళువారు కుందేళ్ళు తోడేళ్లు లేళ్లు
చిటుతపులులు బెబ్బులు లెల్లఁ దిరుగుచుండు
కారడవిఁ గాళ్లు బలపాలు కట్టఁ దిరిగి

నానుడు వానలచేతన్
నానినఁ జేయెత్తుపెఱిగిన తఱచుపులులో
మానక డాఁగుడుమూఁతలు
లోనమునిఁగి తేలు మెకములు గలుగుచోటన్

ఇంటిపట్టునకు సనువైన పట్టులం గనుంగొనఁజాలక
విసుగుచేఁ బోయిన పోకగాఁ బోవుచుండ నొక్కనాఁడు-

దాపునఁ బర్ణశాల తమదారిని నొక్కటి కానుపింప నా
వైపున కేగి యందు మునివర్యుఁ డగస్త్యుఁడు భార్యతోడుతన్
గాపురమున్న మాటెఱిఁగి క్రన్నన చూచుట మేలటంచు న
త్తాపసిసమ్ముఖంబునకుఁ దద్దయు నేగిరి ముగ్గురొక్కటై

వీగి, కులగోత్రనామంబులు చెప్పుచుఁ దమ్మెఱింగించి
కొని, సాష్టాంగముగాఁ బ్రణమిల్లిన నపరిమితానందముఁ బొంది
యగస్త్యుఁడు వారల దీవించి, భూతభవిష్య ద్వర్తమానంబు
లెఱింగిన యాతండు శ్రీరామచంద్రునిచే నిఖిలంబెఱిఁగి,
కొంతవడి వగచి, యెఱుక కలవాఁడు గావున వగపుడిగి
శ్రీరామచంద్రునితోఁ-

జటిలవరుఁడు తొల్లికిట్టఁబఱి యిటులఁ బల్కె-
నిటకు మందటఁ బిప్పలీ జటిలమైన
పంచవటి నాఁగవెల్లెడి వనమొకండు
వాసయోగ్యంబు మీఁబోఁటి వారికదియు

చెక్కుచెమర్పకుండఁగ వసింతురు పెక్కుగు మానులచ్చటన్
నిక్కిన చెట్లనీడ నవనీపతిపుత్రికులార! మీరటన్
మిక్కిలి చిత్తశాంతిని గమింతురు మింతురు మేలుగాంతుకీ
రిక్కడనుండి పాసిచనుఁడీ! మునిదర్శన లాభమూననన్

మునితల్లజు ననుమతినిం
గొని రాఘవు లవనితనయఁ గొని గొనకొని వెం
టనె పైసమయిరి పంచవ
టిని జేరఁగ దెన్నెఱిఁగి వడిన్ గాలినడన్

పంచవటిఁ జేరి యటనొక్క పర్ణశాల
గట్టికొని రాముఁ డందుండెఁ గాపురంబు
సీతయును లక్ష్మణుండును జెంతనుండ
గడచిపోయిన కార్యముల్ దడవికొనుచు

తనబాతి తనకులం బనువారు గనరాని
పొల్లిద్దుపొడుపులేని భూములందు
ఓరుగాలి చెలంగి యుయ్యాల లూఁగించు
పాఱుటాకుల కప్ప పాకలందుఁ

గాపురంబుండ నేకాకియై యొకనాఁడు
మాలిమితోఁ నొక్క మాలకాకి
పర్ణశాలనుదూరి వసుధాతనూజాత
బెదరించి కొట్టిన వీడకున్న

భ ర్తతో నెన్ని యెక్కు-లో పల్కు-పల్కు-
కాకిఁ జంపించి ముంగిటఁ గాకిగడకుఁ
గడకుఁ గట్టించె నది జారిపడకయుండఁ
దమకు నేదృష్టి దోషంబు తగులదనుచు

పులుఁగులందుఁ గాకములను ద్రావిడులు పూ
జింతురనుచుఁ ద్రిబేమ బెంతురనుచు
నెఱిఁగియుండి చంపె నృపతిచంద్రుండు ద్రా
విడులతోడఁ బోరుఁ బెట్టుకొనఁగ

కాఱుచీకట్లు దిశలెల్లఁ గ్రమ్మువేళ
గొఱ్ఱెమందను గాచెడి గొల్లవోలె
వదినె యన్నయు నిమరించు పర్ణశాలఁ
గాచుచుండుఁ దమ్ముఁడు నిద్ర గాంచకుండ

ఘనుపగుద్ధి యొకచేత నెనయుచుండ
నురులు మూపుపై ద్రవ్వాడుచుండ నొక్క-
దినము కందమూలంబులు దెచ్చుపనికి
నినకులుండైన సౌమిత్రి యేగుచుండ.

సునిశిత చంద్రహాస మొకచోటఁ గనంబడ దారిలోపలన్
గనుకని మందహాసమునఁ గైకొని చెచ్చెర వాయి యెట్టిదో
కనుఁగొనఁగోరి యాత్రపడి కాచిసమేలిమి ధారుణీజ పా
ళిని బడఁగొట్టుచుండఁగఁ జలింపక దక్షిణ బాహుశక్తిచే

ప్రక్కనుగల్గునట్టి ముని పల్లెలనుండిన మానులెల్లరున్
గ్రక్కునవచ్చి యేమిపని? కారుణ్యకోత్తమ! పూచికాయు నీ
చక్కని పండ్లచెట్లఁ బెలుచన్ బడఁగూల్చెదవేల? యిట్లు మా
చిక్కులుదీర నొక్కపనిఁ జేయుము మాయెడఁ బేర్మిజూపుచున్

అదె! వెదురుపొద యెదురుగాఁ
బొద! పొద!! యచ్చోటకీవు పొదిపడఁ జదుపన్
సాదవదలెడి నందేదులు
పొదలును సరకుగొనఁబెట్టి పోటరినైనన్

అనిన నటకేగి యతఁడు బాహాప్పలించి
చిప్పకత్తి నాదర సరిచేసి చూచి
పటుతరంబైన దక్షిణ బాహువెత్తి
వ్రేటుతోడనే పడఁగూల్చె వెదురుపొదను

చూరకత్తిపై నెత్తుటి జారలుండె
వెదురుప్రాలు రక్తాక్తత వితతియయ్యెఁ
గాంచినంతనే లక్ష్మణు కన్నుచెదరె
నెంతపాపంబుఁ జేసితి నెట్టులనుచు

నిటునటు పరికించినయం
తట మెడతెగిపడ్డ మాని నాథుండొకఁడున్
దటుకునఁ బొడగట్టిన ముం
దట గడగడలాడి లక్ష్మణ కుమారకుఁడున్

ఎలుఁగురాల్పఁడఁ గన్నీరు కొలఁకులంచు
ముత్తియములట్లు కన్పట్ట ముసుఁగు వెట్టి
పర్ణశాలకు సై దోడు పజ్జకేగి
పాదయుగళంబుపై వ్రాలి పనవి పగవి,

అన్నన్న! ఘోరపాపం
బన్నా! యెొనరించినాఁడ నజ్ఞుఁడన్నై యీ
పన్నఁడ ననుఁగావుము నీ
కన్నను దిక్కెందుఁగలదు? కారుణ్యనిధీ

వెదురుపొదలోనఁ గూర్చుండి విప్రుఁడొకఁడు
దీర్ఘ తపముఁ జేయఁగ దలఁ దెల్లిపడియె
వంశనాశంబుఁ జేయంగ వంశనాశ
మగునొ! శ్రీరామ యీ బ్రహ్మహత్యచేత

నిష్కారణముగ నెఱుఁగక
దుష్కృత్యముఁ జేసినాఁడ దుందుడుకొప్పన్
నిష్కృతి కల్గినయెడలఁ బ
రిష్కృతి యొనరించి యుద్ధరింపుఁడు నన్నున్

అనపుడు రామచంద్రుఁడకటా! యెటువంటిప్రమాదమయ్యె దు
ర్జనులనుగూల్చి ధర్మ పరిరక్షణముం బొనరింపనున్న యీ
మన కిటువంటి సంకటముమాయురె! రాఁదగునేకుమార? యే
మనియెొదనేమిత్తోఁచదుకదా!యని యూఁటఁబల్కుచుండగన్

మునివరులు పర్ణశాలకుఁ
జనుదెంచుచు బ్రహ్మహత్య సల్పఁడహో నీ
యనుజుఁడు తలఁడెగి కూలిన
మనుజుఁడు బ్రాహ్మణుఁడుకాఁడు క్ష్మాతలనాథా!

వొంగబ్రాహ్మణుం డాతండు దొంగ తపసి
రావణానుజయైన శూర్పణఖ సుతుఁడు
కినియువాఁడు జంబుకుమారుఁ డనెసినాఁడు
వానిఁ జంపినమాత్రపాపంబు లేదు

నావిని మోదమందె నరనాథుఁడు లక్ష్మణుఁ డంతమీఁద మో
దావహుఁడయ్యెఁ దప్పెఁగదా! మనమేర్చెడి బ్రహ్మహత్య నేఁ
డే విధిసంచు, మానిజన మేగెను బిమ్మట నొక్కఁడొక్కఁడున్
భూవరు మోసపుచ్చి పొరిపుచ్చఁగ నేర్చితిమంచు నొక్కనిన్

ప్రథిత లంకాధిపతియైన రావణునకు
మాఱుచెల్లెలు జంబుకుమారుతల్లి
ఖరునితోడఁ బుట్టువ పరామరికగలది
యనఁటి గొడ్డురా లాఁజాత్యంబుకలది

ప్రాయంబు సుంత నై వ్రాలకుండినినాఁడె
దొమ్మిలోఁ దనభర్త ద్రుంగిపోవ
సతతశుభోపవాసములచేఁ గడు డయ్య
నేండ్లు పూండ్లు చాల నెగిరిపోవ

మోపువారిన మోము ముడుత గడ్డలచేత
ముసలితనమ్మ్రుచేఁ బుట్టిల
తూఁగాడు రొండిచే దుద్దెక్కు బొరడుచేఁ
గడువగ్గు గబ్బుచే నొడలుదనర

చూపరుల కేవ న్రట్టించు చుప్పనాక
బిడ్డపైఁ గల్గు కూరిమి వీడలేక
యకట దండకాటవియందు నాకుపాక
లంమఁ గాపురముంజేయు నెందుఁబోక

కామదేవున కెన్నఁడో కాన్కలిచ్చి
సాఁగనంపి వైరాగ్యంబు సంగ్రహించి
పారలౌకిక చింతచే బ్రబికియుండెఁ
జుట్టపక్కాల దరిఁబోక చుప్పనాక

ఒక్కగా నొక్కబిడ్డ మహోగ్రతపము
సలుపుచుండంగ లోలోన జాలిఁబొంది
ప్రూలఁబండ్లను నందిచ్చి పోవుచుండుఁ
గొండిక తపంబు చాలించి యుండునపుడు

శుచిరస్థలంబులన్ నెమకి రోసి ప్రియంబున నేరితెచ్చి మం
చి చవి గలట్టి దుంపలను జేకొని మిక్కిలి దేవపూజకై
యుచితములైన పూవులను నొక్కదినంబునఁ గూర్చితెచ్చి సా
ధు చరితయైన శూర్పణఖ తోటిలుచుంజను దెంచి చూచుడున్

కొడుకు గానఁబడఁడు కొడుకున్న వంశంబు
కుప్పగూరగాఁగఁ గూలియుండెఁ
జట్టుప్రక్క పొలము శోధింప మొదలిడె
గుండె కొట్టుకొనఁగఁ గొడుకుకొఱకు

అటునిటు చూచుచున్న సమయంబునఁ దేజనమధ్యమందును
నటపటుశోకముంగొలుపఁగాఁగనుపించెను మొండెమొక్కచో
బొటబొట కంటివెంటఁబడి బొట్టులు గారెను నేకధారగా
విటతటమైన డెందమున వెంగలియైచనె నేమిచెప్పుదున్

కొడుకు శవముమీఁదఁ గూలియాక్రోశించి
తలను మోదుకొంచుఁ దల్లియపుడు
గోడుగోడుమంచు గొంతెత్తి పలవించి
యేడ్వలేక చివర కేడుపుఁగి

ప్రక్కఁదనర్చినట్టి మునిపల్లెకుఁ బోయి యిదేమి పాపమో
యుక్కడగించిపోయె నెవఁడో యొకదుష్టుఁడు నాకుమారునా
యుక్కివ్రుఁ డెవ్వఁడో తెలుపకుండిర యేని త్వదీయ జీవముల్
దక్కవు చెప్పఁడన్న మునితల్లజు లందఱు నొక్కపెట్టునన్:

ఎఱుఁగము తల్లి! నీసుతుని నెవ్వరుచంపిరొ క్రూరకర్ములై
యెఱుఁగము నీతనూజామృతి యెన్నఁడుకల్గునొ కాని యెవ్వరో
యిరువురు పర్ణశాల వసియింపుచునుండిరి యొక్కతన్వితో
నెఱుఁగక వారలేమయిన నీయెడ నీపనిఁ జేసియుండిరో

కడుపుచిచ్చార్చుకొనుటకై కందమూల
ముల మెసవి నీరుఁ దెగ్రద్రావి పొట్టనిండ
బొ్రద్దులను బుచ్చుచున్న మా బోంట్లకమ్మ!
పరులఁ జంపఁ జేయూడునే పాపమనక?

గొబ్బునఁ బర్ణశాల కడకుంజని వారల బృచ్ఛనేయ నీ
యబ్బిని దొంగపోటున గతాసునిజేసిన వారలున్నచో
దబ్బఱలాడకుండఁగ యథార్థము నీకెఱిఁగింతురమ్మ యి
ట్లబ్బరపోయినందునఁ బ్రయోజనముండునే? యంచుఁ దెల్పఁగన్

వగ్గుతనంబుచే నడుము వంగిన దేహము తూలుచుండఁగా
నగ్గమగాని శోకమున నంగములన్నియుఁ గంపమొందఁగా
నగ్గలెఱుంగనట్టి తన కీయుగచాట్లు ఘటిల్లనంచునున్
గగ్గుచుఁబోయె శూర్పణఖ కాకులుదూఱిడి పర్ణశాలకున్.

సీతతోడఁగూడి శ్రీరామచంద్రుండు
సుద్దులాడుచున్న చోటికతిగి
చుప్పనాక తొంగి చూడఁగాఁ గనిపెట్టి
సీతనవ్వె నొక్క చెనఁటి నవ్వు.

శూర్పణఖయు, సీత వెడసవ్వు చీరికింగొనక శ్రీరాము
నుద్దేశించి "మీర లెవ్వరో యెఱుంగ; పరమతపోనిరతుం
డును, జీవహింసాపరాఙ్ముఖుండును, నా యేక పుత్రుండును
నగు జంబుకుమారుండు త్రుటితమస్తకుండై ధరంగూలియున్న

వాఁడు. మునిపల్లెనున్నవారి నడుగ నా కుమార హంతకుని మీ రెఱిఁగియెుండనోపుదురని వాకొన నిటకు వచ్చితి. కన్న కడుపుగాన నూడుదీర్ప వేగిరపడుచుంటి. మీ రెఱిఁగినఁ దెల్పి ధన్యులుకండు. ప్రతాప లంకేశ్వరుని సోదరిని జెనకి బ్రతికి పోవుట సుకరముకాదు. ఎఱుంగఁ జెప్పుచుంటి'' ననవుడు శ్రీరాముండు ''మే మెఱుంగుదుము. అతండు మునిజనాపకారి యగుటచే మాచే నిహతుండయ్యె'' నని చెప్ప, మిన్నువిఱిగి కూలినట్లు నివ్వెఱఁగంది శూర్పణఖ దుస్సహశోకాతిరేకం బునఁ గ్రోధవివశయై, ''మునిజనాపకారి యని యపవాదంబుఁ గల్పించి నిరపరాధుని జంపి సిగ్గిలకుంటిరేల? మీరు హంత వ్యులు. ద్రావిడరాజపుత్రికలు పరాభవంబు నీగంజాలుదురని యెఱుంగరు కాఁబోలు'' నంచు మొలనున్న చురియంబెఱికి మీఁదికిఁబోవ, సీత కెవ్వునకేకవేయ శ్రీరాముం డులికిపడి, శూర్పణఖకరంబు కరంబున నిఱికించి గట్టిగాఁ బట్టుకొని యడంచియుంచిన, సౌమిత్రి చనుదెంచి పెడకేలువిఱిచికట్టి, రామాజ్ఞచే, నిస్సహాయయైన యబలను, శతవృద్ధను ముక్కు-చెవులుంగోసి, విరూపంజేసి, క్షత్రధర్మమును నిర్వహించి విడిచిపుచ్చెను. అంత శూర్పణఖ కనలురాజ, రోజుచుఁ బొగులుచు నడవులంబడి సోదరుండగు ఖరునిజేరి తన పరాభవంబు విన్నింప, నతండు మండిపడి, రామునిపైకి దండెత్తి వచ్చి, ఘోరయుద్ధంబున మృతుండయ్యె.

ఖరుని చావుఁజూచి కాలుసేయూడక
యడవి నిలువలేక యడలలేక
చీరచెఱఁగుకాళ్ల జీరాడు చుండఁగా
నింతి యపుడు లంక కేగి పిదప
రావణభూమినేతకుఁ బరాభవమెల్లను మూలమట్లుగా
గావురుమంచుఁ జెప్పి ప్రతికారముఁజేయుచు బన్నమొగఁగాఁ
బావనమైన ధర్మమని పల్కి-నయంతట రావణుండు కో
పావిలమానసుండయియహంకృతిహుంకృతిఁజేసి యూర్చుచున్
ఆంతరంగిక సచివుండయిన మారీచునిఁ బిల్పించి,
మంతనంబాడి, రాజపుత్రికయు నందు నా సోదరియు నగు
శూర్పణఖయెడ రామలక్ష్మణు లొనరించిన యవమానము
ననున్నాపాదమస్తకంబు దహించుచున్నది. మతియు నిఖిల
ద్రావిడలోకమనస్సంతాపంబుఁ జేయు వాయసవధ ననున్న
నిలువున నీఱుచేయుచున్నది. ప్రతీకారంబు తప్పనిపని, కావున
స్త్రీయెడ వీరపురుషానుచితమైన కార్యంబు సల్పినవాఁడు
గావున శ్రీరామచంద్రునకు స్త్రీ మూలకంబయిన పరాభ
వంబుఁ జేయుట సమంచిత ధర్మమని నిశ్చయించి, కార్య
క్రమంబు మారీచున కుపదేశించి పంపెను. అటుపిమ్మట
మారీచుండు దక్షిణాపథంబునకుఁ జని మాయామృగరూపం
బున, రామలక్ష్మణుల దవ్వుల కెలయించి కొంపోవ నా
యదనున రావణుండు పర్ణశాలనున్న సీతను మునివేషంబున,
ముచ్చిలి కొంపోవుచు దారికడ్డంబయిన జటాయువుం దునిమి,

యుత్తుంగా భంగభంగయగు దక్షిణోదధి దాఁటి స్వకీయా
భ్యంతరమందిరంబుసకుఁ గొంపోయి డించి, తన మనంబున
నిట్లు తలపోసెను:

పతియున్న పరకాంత బదరించికొనిదెచ్చి
తనయింటిలో నుంచికొనుట తప్పు
భావింప లోకాపవాదంబు తప్పు దీ
కటిలోకంబు వాకట్టరాదు
కాన సీతాదేవిఁ గంకేళి తోఁటలో
వీటికిఁ బరగడఁ బెట్టియుంచి
రాజపుత్రికగాన రామకుం దగినట్లు
రాణివాసంబు కొఱవడకుండఁ
గాలయాపనఁ జేయుంగఁ గాపు వెట్టి
యుంతు మా త్రిజటను సీత యొద్దననుచుఁ
బండితుండైన రావణ ప్రభువకుండు
నిబ్బరించి యాత్రపడక నిర్ణయించి
సీత నశోకవనికామధ్యంబున నుంచి, తమ్ముని కుమార్తె
యగు త్రిజటను గావలియుంచి యవిచారిత మనస్కుండై,
వీతమనశ్శల్యుండై లంకలోఁ గాలక్షేపంబుఁ జేయుచుండె.
త్రిజగములెల్లఁ గెల్చి గడిదేరిన లౌకిక శేఖరుండు భూ
ప్రజలకుగూర్చు భూవరుఁడు రావణుడెంతయమాయకుండొయా
త్రిజటను నమ్మి మోసపడి దెబ్బునఁ గావలియుంచి సీతకున్
గజిబిజిగాఁగఁ జేసికొనెఁగా! తనలంకను తెప్పపాటులో

ఇచ్చట రామచంద్ర ధరణీశుఁడు భార్యను గోలుపోయి యే
మచ్చనసేని శోకమును మానఁగలేక విషణ్ణచిత్తుఁడై
యెచ్చటఁ గాననొనోయని యేగెను రోయుచు గాననంబులన్
బొచ్చెము లేని సోదరుఁడు మూల్గుచు భక్తిని గొల్చి వెంటరా

ఇట్లు పోయినపోకఁగా బోయి యరణ్యంబులన్నియు
గాలించి, వై దేహినిం గానక పొగులుచున్న రామలక్ష్మణు
లకు, రావణునిచేఁ గూల్పంబడి కొనప్రాణములతో నున్న
పితృసఖుండగు జటాయువు సీతాసమాచారంబు విన్పింపఁ
దిన్నఁగా నతఁడిగి వారిర్వురు ఋష్యమూకపర్వతంబుఁజేరి, దట్ట
మగు నొక్క పిప్పలిచెట్టు నీడఁబడియున్న రచ్చబండపైఁ
గూర్చుండిరి. మంత్రిపరివృతుఁడై యందు సంచారంబుఁ
జేయుచున్న సుగ్రీవుండు దూరముననుండి వీరింజూచి భయ
కంపితగాత్రుఁడై,

కంటివె! యాంజనేయ! రణ కర్కశు లిర్వురు చాపధారులై
యెంటరిగాఁగఁ జెట్టుకడ నుండిరి! యేపనిఁగోరి వచ్చిరో
తుంటరు లెవ్వరేని యిటు తోడ్కొనివచ్చిరొ కీడుసేయఁగా
వెంటనె పోయి వారల ప్రవృత్తిని నీవుగ్రహించి రాఁదే
బాల్యముసందు నీవు మునిపల్లెలయందు వసిం చాలఁ గా
శల్యముతోడుతం జదువ్రు సాములునేరిచి యార్యభాషసా
కల్యముగా నెఱిఁగితివిగావున నిప్పుడు వారితోడఁ జా
పల్యము లేని మాటలను బల్కి నిజంబును సంగ్రహింపుమా

ఆర్యులపొత్తియున్నయది యీ విలుకాండ్రమొగంబునందువా
రార్యతె యీదు రీక్షణము యచ్చటికిం జని యెట్టులేని నా
కార్యముదీర్పఁగా దగిన గట్టుపకాసువు సందియంబులే
దార్యమనంబు నీ వెఱిఁగినట్లొరు లెవ్వ రెఱుంగలేరసన్

జేనిముదల నౌఁదలఁదాల్తు నేనటుంచు
వారి యీచారము లెఱుంగు వాఁడనంచు
గాలిగాఁబుట్టి పెఱిగిన గాలికొడుకు
గాలినడనేగె రామలక్ష్మణులకడకు

తిన్నగా రామలక్ష్మణుల జేరి యందందునిలిచి వందనం
బాచరించుచుఁ, దా వచ్చినపని వినయోక్తుల విన్నవించి,
వారివలన సర్వంబెఱిఁగి, సుగ్రీవునితో సఖ్యంబు సమకూర్ప
నిశ్చయించి, ఋశ్యమూకంబునకుఁ దోడ్కొనిపోయి, కొమ్మల
రాపిడిచే నగ్నిని బుట్టించి, యగ్నిసాక్షిగా రామలక్ష్మణ
సుగ్రీవులకు సఖ్యంబుఁ గావించినపిమ్మట నొండొరుల భార్యల
నాకొళ్లొకల్లిప్పించుకొనుటకు బాసఁజేసికొనిరని సూతుం డాన
తీయ, దేశికేంద్రా! మీరు చెప్పిన వాక్యార్థంబు బోధపడ
దయ్యె; విశదీకరించి చెప్పవే యనవుడు సూతమహర్షి యిట్లు.
చెప్పఁదొడంగెను:

వాలిన శక్తిచే వాలిని బడఁగూల్చి
రుమను వానరరాజ్య రమనుఁ దెచ్చి
భద్రంబుగా రామభద్రుండు సుగ్రీవు
నకునిచ్చి మాటఁదీర్చికొనుటకును
సుగ్రీవుఁ డామోద సుదతి సీతాదేవి
యేనాఁటి నుండెనో యెఱిఁగివచ్చి
బవరంబు గావింప వచ్చినఁ గావించి
తెచ్చి శ్రీరామున కిచ్చుటకును

భాసఁజేసికొనిన పిదప రవిసుతుఁడు
సింహనాదంబుఁ జేసి కిష్కింధకేగి
దురముఁజేయంగ వాలిని దోడితేరఁ
గాంచి శ్రీరామచంద్రుండు కంపమొత్త

ఎదుర్కొ వాలిని డీకొని
కదనంబున నొడిసిపుచ్చఁ గష్టంబనుచున్
బొదమాటున బొంచి మహా
ప్రదరంబున వానిఁ జంపి వైచినసిదపన్

రామచంద్రుండు స్వార్థపరత్వబుద్ధి
నతుల వానరరాజ్య పట్టాభిషిక్తుఁ
జేసె సుగ్రీవుఁ బ్రథిత కిష్కింధనంత
సోదరుని భార్య సుగ్రీవుఁ డుంచుకొనియె

తమ్మునిదారఁగైకొనె మదమ్మున వాలియటంచు బొణపా
తమ్మున వానినిం దునిమి ధర్మము నిల్పెనటంద్రు మోహగీ
తమ్మున జ్యేష్ఠసోదరునిఁ దారను దారను గొన్నఁ బట్టుపా
తమున సూర్యపుత్రకునిఁ దప్పున నేరకపోయె రాముఁడున్

కృతజ్ఞుండయిన సుగ్రీవుని పంపున దశదిశలందునున్న గిరిదుర్గ మారణ్య సీమలనుండి వానరులు కిష్కింధలో గుమి గూడి సీతాదేవి యున్న చోటులు గాలింపఁ బ్రయాణోన్ముఖులగుచుండ హనుమజ్జాంబవన్న నీలనైందద్వివిదాదులు యువ రాజగు నంగదుని సేనాపతిత్వముక్రింద దక్షిణదిశాభాగంబునకు బయలుదేరిరి. శ్రీరామచంద్రుం డప్పుడు హనుమంతునిం బిలిచి, కౌఁగలించుకొని, తోరంబుగా బాష్పపూరంబు లొలుకుచుండ డగ్గుత్తికతో-

ఎండకన్నుఱుఁగని యిల్లాలు వైదేహి .
కడగండ్లు పడెఁదొల్లి కాననలందుఁ
బరునింట నేకీతి బ్రదికియుండెనొకదా
యాసలన్నియు నడుగంటిపోవఁ
జిరకాల మెడబాటు చిచ్చులో మఱుఁగుచో
నిలుపునఁ బ్రాణముల్ నెగిరిపోవు
నీవు నాకేకాక నిజముగా మాజాతి
కెల్ల దాసుఁడవాట యెఱుఁగువాఁడ

ఇదిగో! ముద్దుటుంగ్రంబు నీ కిచ్చుచుంటి
నాదు క్షేమంబు నెఱిగించి నళిననేత్ర
కానవాలేమయిన నామె నడిగితెమ్ము
మఱచిపోవ సాయ్యమ్ము నా మాటనమ్ము
అంచు వచియించి, దుఃఖింబు నాపుకొనుచుఁ,
బోయిరాఁగదే యసిచెప్ప భూవరుండు
కుప్పెగంతులు వైచుచుఁ గొంతిహానుమ
చెంగలించెను వానర సేనఁగూడి

ఇట్లు హనుమంతుం డెలగోలుపౌజుదారుఁడై నడిపింప,
వానరులు చెలరేఁగి, సీతాన్వేషణార్థంబు దక్షిణదిశకు బయ
నించుచుండ నచ్చట లంకలో-

సవతాలిబిడ్డలు సైదోడులగుటచే
మనసులో విరిపోట్లు మానవయ్యె
సరమావిశాలాక్షి పరజాతి గరితౌట
ద్రవిడజాత్యభిమాన మపిసిపోయెఁ
దల్లిపోలికవచ్చెఁ దనయయా త్రిజటకుఁ
బెదతండ్రి యింటికిఁ బెట్టఁ జిచ్చు
రాజ్యతృష్ణమసంబు రగిలి దహింప వి
భీషణుం డేదేని వినఁగనుండె

తృతీయాశ్వాసము

లంకలో గృహచ్ఛిద్రములు బలసె 'ఇంటి
గుట్టు లంకకుఁ జేటు' వ్యోఁ దుట్టతుదకు
బహుళ విజయసంజాత గర్వంబుచేత
మడిసెఁబో రావణుండు ప్రమత్తుఁడగుచు

లంకానగరం బిట్టి దురవస్థకు లోనగుచుండ సశోకవనికా
మధ్యంబునఁ బెదతల్లి యాజ్ఞఁ బాటించుచున్నట్లు నటించుచు-

సీతకుఁ జెంగటన్ నిలిచి చిన్నరి పొన్నరి నవ్వు నవ్వుచున్
జేతులు మోడ్చుచుం ద్రిజట చేయుచునుండె సపర్య లెన్నియో
యేతరినేని నా మెకడనే కనిపెట్టుకయుండి జాణవై
సీతకు నమ్మికం గలుగఁ జేపకొనెం దనయందు గట్టిగా.

బెదరింపక బదులాడక
మెదలుచు మదికెక్కు-న్నట్లు మిక్కి-లి భక్తిన్
దుదకొకనాఁ డిట్టు త్రిజట
పదెపదె చెప్పుంగఁదొడఁగె వసుధాసుతతోఁ:

పదినాళ్లు కాలేదె పాకారిఁ దనతేరి
సుతఁగట్టి తెప్పించె సుకుసినితోడ
నలునాళ్లు కాలేదె నందనోద్యానంబుఁ
జొరఁబాతి చీకాకు పఱచివచ్చె

మూనాళ్లు కాలేదె ముక్కంటి పడకింటి
నొక్కడే యుట్టూత లూచివచ్చె
రెన్నాళ్లు కాలేదె యన్నపై దండెత్తి
పుష్పకంబును జూఱ బుచ్చివచ్చె

తల తిరుగుచున్నదమ్మ సీతమ్మతల్లి
పెద్దతండ్రి చేసెడిపనుల్ విన్నయెడల
నేమి కలదమ్మ లంకలో నిప్పుడొక్క
దినము తలలెత్తుకొని మేము తిరుగలేము

మాజనకుండు బొత్తిగ నమాయకుఁడో నొకు లేవిచెప్పినఁ
వ్యాజము లేక నమ్మి యటుపై నగచాట్లను బొందుచుండునే
యోజన లెన్ని చెప్పినఁ బ్రయోజన ముండకపోయె, దీనతా
భాజనులన్ బొనర్చెమము 'వాతలు పెట్టిన వాజమానునే'

మాపెదతల్లి సద్గుణ సమన్విత యుత్తమసాధ్వి విస్ఫుర
ద్రూపవతీలలామ యవరోధ విభూషణ కన్నతల్లిగా
మాపయి: ప్రేమముంగురియు మక్కువ లోపము సుంతగానరా
దాపెయెడన్ నయంబు వినయంబునుజూపెద రెల్లవారలున్

ఆమెప్రేమ మాకు నాటంకమయ్యెను
నామెమంచి మాకు నడ్డమయ్యె
నేమిచేయఁజాల కిట్లూరకుంటిమి
రాజ్యతృష్ణ మమ్ము రాయిడింప

తృతీయాశ్వాసము

ఈమాట లమృతోపమానంబుగాఁదోప సీత విప్రార్థన
మోమునతోఁ ద్రిజటను బరికించి చూచి సంతృప్తిఁజెంది,
సరసగుణాఢ్య! మీ జనని సాధుచరిత్రను జేపొ మాపొ యొ
క్కరుతుక నీ యశోక వనికాస్థలికిం గొనితేర నామెతో
బరిచయముం ఘటించుకొని వాకొనిధర్మము లెన్ని యో యొడం
బఱచెదఁ దోడ్పడన్ మనకుఁ బ్రొద్దుగొందము భావిసంగతుల్

సీతమాటల నాలించి చిత్తమనుచుఁ
ద్రిజట తనతల్లిఁ దోడ్కొని తెత్తునిస్సం
డనుచు నడుగులు లెక్కించుకొనుచుఁ జనియె
బట్టణాభిముఖంబుగా బదరి బదరి

మాపటివేళ పెన్నిరుల మాటునఁ గూఁతురు దారితీయ నె
ట్లో పుయిలోడుచున్ సరమయెంటి నశోకముక్రిందనున్న సీ
తాపతివత్ని చెంగటకుఁ దర్లి సుఖంబుగఁ గూరుచుండి యే
మో పడిపోయినటుగను ముచ్చటలాడెను ద్రొద్దుపోవఁగన్

కరమునిరముఁజేర్చి కరము పెరిమనంత
సరమపురమువంకఁ దతీమి యఱుమఁ
గుంటినడకతోడఁ గొంతదూరంబేగి
త్రిజట సీతకడకుఁ దిరిగివచ్చె

కిష్కింధాపురమునుండి బయలువెడలిన కపిసైన్య
సమాచారంబు నాలింపుము.

హనుమంతుఁడు నడిపింపఁగ
వనచర యూథంబుఁగూడి వాలిసుతుండున్
జని దక్షిణాబ్ధి చెంతకు
వనధిఁ వననిధిదాఁట వలయునటంచున్

చాలకాలంబు మనసులోఁ జర్చఁజేసి
యూథపులఁ కెల్లఁ జెప్పఁ దా మోపమనిరి
జాంబవంతుండు ప్రేరేప సాహసించి
సడుముఁ గట్టెను సామీరి కడిఁదాఁట

గండిచిన్నదైనఁ గప్పగంతులు వైచి
గొప్పదైన నీతఁ గొట్టికొట్టి
కులికికులికి కపులు కొనియాడుచుండఁగా
లంకఁ జేరెఁ బ్రొద్దు గ్రుంకువేళ

నదురుబెదురుమాని పవనుకొమ్మనిభూని
కన్నుమూఁతమాని కాయుచుండె
లంకగవనుముందు లంకిణిఁ బొడఁగాంచి
దొంగపోటుపొడిచి ద్రుంచివైచె

సంజదాఁటిపోవ సందుగొందులుదూర
నానవాలుపట్టి నైతికాద
టంచుఁ దలఁచి పొదలయందు దాఁగుచిరులు
బయలుప్రాకునపుడు బయలుదేరి

ఈడును జోడులేనిసిరు లెల్లెడఁ గన్పడ నేత్రపర్వమై
మేడల రామణీయకత మిడ్డిల సుందరతాప్రశస్తిక
న్మోదును బుట్టఁజేయఁగ దిగుల్వడి గాడుపుబిడ్డ యందుఁ గ్రీ
నీడల వంగివంగి యవనీసుత రోయఁగఁబూనె లంకలో

నేర్పుతో లంకగాలించి నెమకి నెమకి
సీతఁ బొడగానలేమి నిస్సి!యటుంచు
దూరమునన్న కంగేని తోఁటకేగి
వెదకివచ్చుట మేలంచు మదిఁదలంచి

దట్టమగు తీవపందిలి నట్టనడుమ
చివురుటాకుల కంగేలి చెట్టు మొదట
డెక్కిటను జేయిఁజేర్చుక చింతపడెడి
చెలియఁ బొడఁగాంచి గంతులు చెలఁగిపైచి

అచ్చటికేగి మిక్కిలి రహస్యముగాఁ దనుఁదెల్పికొంచుఁ దా
వచ్చిన కార్యముండెలిపి భద్రముగా ముడినున్న యుంగరం
బిచ్చి శిరోవతంసము గ్రహించి యనుజ్ఞనుబొంది వెంటనే
తచ్చిన లాడియాడి వసుధాసుతతో నిటులాడె నెమ్మదిన్

ఎవ్వరు గానరిందు నినునేఁ గొనిపోవఁగ నేర్తుఁ దల్లిరో!
జివ్వున నభిదాఁటి రఘుశేఖరుముంగలఁ బెట్టఁగల్గుదున్
నెవ్వగ లెల్ల మాని యవనీపతి రంజిలనంచుఁ జెప్పఁగా
నవ్వచు సీతపల్కెఁ దన నాథుని మర్మము విప్పిచెప్పుచున్

నిజముగ నన్ను రావణుఁడు నిబ్బరికింపక మోహానిష్టుఁడై
యజమున జుల్మ్మచేసి గదియం దమకింపఁగ తెప్పపాటుకూ
డ జమక కొంటిపాటున నిటన్ నిలువంగను నోపువాననే
రజనిచరాంగనల్ సలుపు ఱద్దిని రవ్వను జూచుచుండియున్
బంగరులేడి నాపతిని వంచనసేయఁగ దూరమేగినన్
దొంగిలి రావణుండు ననుఁ దోడ్కొనివచ్చిన మాటకల్ల యే
భంగపడంగలేదు పొటపాటున మే మఖిలం బెఱింగియే
దొంగిల వీలుచూపితిమి తోడ్కొనిపోవఁగ గార్యసిద్ధికై

కావున ఘోరయుద్ధమున గండడగించుట యొండె మాయచే
ద్రావిడపాళినింగలఁచి దాస్యమునందునఁ జొన్పి వెంటనే
పావనమైన యార్య పరిపాలనముల్ నెలకొల్పుటొండె, వే
ఱేవియు మాకునచ్చపు సరే ! చెవికెక్కవు మారుతాత్మజా

కాన నీతోడ వచ్చుట యేనికడకుఁ
బోలదిప్పుడు పనిఁ. జెడి పోవు దాన
నీవు నమ్మినబంటువౌ టెఱుఁగుదాన
నంచు సొగసుగ సీతమాట్లాడినంత

సీతాదేవికి జోతలు
చేతులు జోడించిపెట్టి చిత్తంబనుచున్
నాతల్లి! పోయెదనని
వాతూల కుమారకుండు పయనంబగుచున్

కొంతవడిఁబోయి రావణ కుతలనాథుఁ
గాంచిపోవుట యుత్తమ కార్యమనుచు
బాహుసంపదఁ జూపింప భావ్యమనుచు
క్షణములో మేను వెంచి యుత్సాహగరిమ

గురుతరవృక్షముల్ విఱిగి కూలఁగఁదన్నుచుఁ బెద్దకొమ్మలన్
విఱుచుచు, వేఁగ నేలఁ బడవేయుచుఁ గూఁకటివ్రేళ్లతో సరా
సరిఁ దలక్రిందుచేయుచుఁ గుజంబులఁగొన్నిటిఁ బెచ్చుపేఁగఁగా
పరులరుదేర వారలను బాది గతాసులఁ జేసి చెచుడుఁ

అక్షయుఁడువచ్చి క్రొవ్వాఁడి యంపగమిని
నాంజనేయుఁపై బరగించి యతులశక్తిఁ
బిరుతిపియ కట్టె పోరాడి వీఁగి తుదకు
వీరశయసంబు బొందెను విధివశమున

ఇంద్రజిత్తు జిత్తులమారి యేగుదెంచి
సునిశితాస్త్రంబులనువైవ సొమ్మసిల్లఁ
బట్టి హనుమంతుఁ గొనిపోయి భక్తితోడ
నప్పగించెను దండ్రి యోరా! యసంగ

హనుమంతఁడంచను రావణుఁ జూచి చూచుటతోడనే
మనంబులో నిట్లు తలపోయుఁజొచ్చెను:

వీడలేరోరాయు వీడలేచోరబాతి
పైకొన్నవాడలే గాలికలమూ
వీడలేముక్కంటి వీడలేపైశాత్తి
క్రొండాడినాడలే కొండవీడు
వీడలేనాడలే మెట్టివారలఁజేసి
పీడించినాడలే వేల్పుమూకఁ
వీడలే కొడుకుచేఁ బెడబ్రొక్కలనుగట్టి
తెప్పించినాడలే దివిజనాథు

వీడలే తనపీడీడు జోడుజూడ
లేనిదానింగా జేసిన మాసభునుఁడు
చేతులనున్నీ మోహారు సేయుతలఁపు
పుట్టుచుండె నిప్పుడు బ్రాణిఁ గట్టఁబడిన

అవుర! యింతతేజశ్శాలి యగుటచేత
నే, తిర్రోకంబు లరికట్టి నిల్పనేర్చెఁ
దెగువఁజూపించి, యెల్లెడఁ దిరుగనేర్చె
వీనిజన్మంబు ధన్యంబు పృథ్వీలోన

హనునుంతు డిల్లు విచారించుచుండఁ బ్రితాపలంకేశ్వ
రుండయిన రావణుండు

పట్టువడినట్టి పగవానిఁ బాఱఁజూచి
కొలువులోసఁ శిక్షించుట కుడుచునుచు
మంత్రివర్గంబుఁ బిల్పించి మంత్రివేత్త
తత్క్షణమ కొల్వ్యాసేయ సిద్ధపడుచునుండ

విభీషణుండు పుత్రికాముఖంబున నీ యుదంతంబంతయు నెఱింగి, యేపన్నుగడలైన నాంజనేయుని శిక్షఁ దప్పించుట స్వార్థంబునకు మిగుల ననుకూలించునని యెంచి, యత్యుత్సాహంబుతోఁ నొడ్డోలగంబునకు నేగి యందు మరణదండన యొక్కటియే సముచితంబగు శిక్షయని జగుచున్న చర్చ నాలించి, వారించి, యగ్నిజున్నుద్దేశించి,

దూతయవధ్యుఁ డాతనిని దుంచుట ధర్మము కాదు సోదరా!
నీతిదొరంగి యీవిధము నీయటువంటి మహానుభావ్రఁడే
దూతను జంపుచో జగము దూరదె ధర్మవినాశమంచు? నీ
వీతనిఁ జుపమాని యెదియేనొకశిక్ష విధించి పంపుమా

దూతను బరిమార్చినచో
భ్రాతిఁబరస్వరము రాయబారము లెల్ల
భూతల పతులకు నడచును
దూతల వశియింపఁదగదు దొరలకు నెందున్

దూత దుండగీడై నచో దొట్రిపడక
యంగనైకల్య మొసరింప నగునుగాన
వీని మొలచుట్టుఁ గడు భాగీత పేటికలను
గూర్చి కొఱవిగప్పుఁగొని దాకొల్పువమ్మ

లెస్సయని రావణుం డట్లులే యొనర్పుఁ
డంచుఁ గొలువుకూటమువీడి యరిగెఁ దోక
చుట్టి కట్టుటనిప్పుాదిపెట్టి, సాఁగ
నంప నాంజనేయుఁడు దెసలద్రువనార్చి

గుప్పగుప్పున మంటలు గప్పుచున్న
తోఁకచిచ్చు లంకాపురీ దుర్గమునకుఁ
దోఁకచుక్కయ్యె నిల్లిల్లు దూరి నిప్ప
నెట్ట, లంకెల్ల బూడిదఁ గుట్టయయ్యె

నసనిధిదాఁటి వాయుజుఁడు వాలిసుతాదులఁగూడి రామభ
ద్రునికడ కేగి, సీత దయతోడనొసంగిన మస్తభూషణం
బునొసఁగి సర్వముందెలుప బోరననేడిచి కొంతసేపు, వెం
టనెముదలిచ్చె సైన్యము హుటాహుటిఁ దిన్నఁగఁబోవలంకకున్

దూతయెవండో! యేప్రభువు దూతగ నీహనుమానుసంపెనో!
సీతను జూచిరమ్మనుచుఁ జెప్పెనుగాని రఘూద్వహుండొగిన్
దూతఁగఁబోయి రావణునితోఁ దగుకీర్తిని రాయ భారమున్
భ్రాతిగ నడ్డిరమ్మనుచుఁ బంపెనె? రాఘవుఁ డెంతమోసమో!

తృతీయాశ్వాసము

దూతయగువాఁడు లంకిణిఁ ద్రుంపనేల?
రాత్రి పురిమాఱుఁ దీల? ధరాజతోడ
మాటలేల? వనమునెల్ల మాపుఁ దీల?
యక్షయాదివీరులఁ దెగటార్చఁ దీల?

కలదొక్క ధర్మసూక్ష్మము
వలఁతులు తొల్లింటి పెద్దవారలు మతిమం
తులు తెలిసి కప్పిపుచ్చిరి
తెలిపెద నిపు డద్ది నీకుఁ జెల్లముగాఁగన్

దూతదూతయంచుఁ దొందఱుగాఁ జెప్పి
దూతఁ జంపుకెడల దోసమంచు
బంకుబొంకుబొంక వంక తెలియ లేక
భ్రమసి మోసపడియె రావణుండు

అట కిష్కింధాపురిలోఁ
బటుతర సుగ్రీవునాజ్ఞఁ బాటించుచు మ
ర్కటసైన్యము లత్తిరభసో
త్కటముగ లంకానగరికిఁ గదలఁగసాఁగెనీ

వానరవాహినీపతు లపారబలంబులతోడ వచ్చుచుం
భ్రాణములొడ్డి సీతఁ గొనివత్తుమటంచును గ్రచ్చులాడుచుం
గానలనుండి కైకొనిన కమ్మనిపండుల నారగించుచున్
బైనముకాఁగ రాఘవులు వానరనాథునితోడ నెంటనే

కోలాహలమున జేయుచు
గోలాంగూలములునడువఁ గోయని ధరణీ
పాలసుతులు సుగ్రీవుని
కేలూనుచు నడచిరంత కేరింతలతో

వారము లెన్నియోకడవ వారులంగొని దక్షిణాంబుధిం
జేరి మహాసముద్రమిది సేన లపారము, లెట్టు దీని నే
ర్వారఁ దరింపఁగల్గుదుమొ యంచు విభాకరపుత్రుఁగూడి సా
మీరినిబిల్చి మంతనము మిక్కిలి చేయుచునుండ నచ్చటన్.

రాగవ్రఁ డబ్ధికావలను రాణువతో దిగియున్న వార్తనున్
వేగులవారిచేఁ దెలిసి వేగమ రావణుఁ డాప్తమంత్రులన్
వేగుర దండనాయకులఁ బిల్చి సమస్తముఁ దెల్పి కర్జమున్
బాగుగ నిర్ధరింపుఁడని పల్కి నిజస్థితి నిండుకొల్వులో

ఎటులో విభీషణుండెటోఁగి యీ సభసంగతి యప్పుడప్పు డే
కటఁదొడఁపూసికట్టి యొడికఁబుగఁ గొల్వునుజేరి యందు నొ
క్కఁట నుపనిష్టుఁడై సరిగఁ గన్గొనుచుండి సభావిశేషముల్
చిటుకున బూటకీడగుచుఁ జిత్తములోఁ దలపోసె నీగతిన్

ఇదె సమయంబువచ్చె నెది యెట్లయినన్ బదులాడి యన్నతోఁ
బదెబదె తిట్టులం దిని సభాస్థలి లోకులు బ్రువ్వఁదిట్ట త
ప్పిదమును నన్న నెత్తిపయిఁ బెట్టి పురిందిగఁ బెట్టి రామభూ
మిదయితు పాదపద్మముల మీఁదనువ్రాలి నమస్కరించెదన్

ఈయుపాయంబుచే నిప్పుడేయపాయ
మెనయకుండఁ బడసెద నభీష్టసిద్ధి
యంచు నొడ్డోలమంత వీక్షించి యిట్లు
పాపభీతిఁ బొరయకుండ వక్కాణించెఁ:

సీతను బట్టి తెచ్చి వనసీమను బెట్టిన నాఁటఁగోలె నేఁ
జూతుఁ బురంబునందుఁ బలుచోటుల దుశ్శకునంబులెన్నియో
భీతి మునింగియుండెఁ, బ్రజబెళ్కురె నేమియుఁ దోఁచకున్న మీ
రీతరి సంధిసేయ నశియింపక నిల్చును లంక యగ్రజా !

రాముఁడు గుణాభిరాముఁడు
తామసిగాఁడు శరణంబు తప్పకయిచ్చున్
గామిడి మూఁకల మాటల
కేమీ ? చెప్పుదురు వార లేమయినసరే

శూర్పణఖ తెచ్చిపెట్టె నీ సూడు, సోడు
ముట్ట లంకనెల్ల నిపుడు చుట్టఁబెట్టి
కాల్చివేయంగ నుండెఁ, నే కరణినేని
మీకు దప్పింపవలయు సుమ్మాయఁటన్న

పండు పటపటగొఱుకుచుఁ గండుఱుముచు
నట్టహాసంబుఁ గావించి కట్టలుకను
సోదరుం డిట్లు మాటాడఁజొచ్చె నకట
యంచుఁ జిఱుసుతాడి లంకాధివిభుఁడు

అభిజనుఁ డెవ్వఁడేని యిటులాడునె దుస్సహజాతిపైరినే
యభయముఁ గోరుమంచు నకటా సభలోపల? వీఁడుతమ్ముఁడా
యుభయకులంబులున్ జెఱుప నుద్భవమందినవాఁడుగాక పా
పభయముఁదక్క నే నెడలఁబంపెదఁ బ్రేంపెద స్నేహవల్లికన్

తమ్ముఁడటంచు వీడుపెడదారులఁ గ్రుమ్మరుచున్నఁజూచియున్
గిమ్మన కూరకుంటి నదె కీడయి యింతకుఁదెచ్చెనార నా
సమ్ముఖమందె నిట్టుల ససహ్యపుమాటలఁ బల్కఁజుండె నే
నెమ్మయి వీనిఁబట్టి తుమియింపఁగనేర్తును మాటిమాటికిఁ?

జాతిపౌరుషంబు జాత్యభిమానంబు
జాతిగౌరవంబు జాతిపరువు
వీనియందు లేవు వీఁడెట్లు పుట్టెనో!
కుక్కమూతిపిందె కులముచెడఁగ

ఇంతలోన విభీషణుఁ డేమియన్న!
తగనప్రలాడకు మీయెడఁ దప్పనిమోది
సీతనర్పించి శరణంబుఁ జెందు, రాముఁ
డతిదయాళువుగాన ని న్నాదరించు

శూర్పణఖ బన్న మెల్లఁ బోకార్పనెంచి
యఖిలకులమును నీవు పోకార్పవలదు
శరణమనకున్న నాత్మనాశంబుగల్గు
ఁకవలదన్న, రావణుఁ డంకపడుచు

"బ్రతికినన్నినాళ్లు రావణాధ్యాపతి
పౌరుషంబుతోడ బ్రబలికెనఁగ
సర్వనాశమైన జాతిప్రతిష్ఠను
గాచువాఁడ రిపుల నేచువాఁడ

పరదారాగర్భ నిర్భేదనచణ ధనుర్జ్యావల్లీకిణాంకితము లైన యీ హస్తములు, నిరంతర నవకోటి శివాలయార్చా పవిత్రీకృతములయిన యీ హస్తములు, ధర్మపీడాపరాయణ కంఠలుంఠనపటిష్ఠ ద్రాఘిష్ఠ ఖడ్గపుంఖరత్న ప్రభారించోళీ విభ్రాజితంబులయిన యీ హస్తములు, సంతత చామజలధారా పరిప్లుతములయిన యీ హస్తములు, నీచమానవునకు, జాతి ద్రోహికి, హతభాగ్యునకుఁ గైవారంబు సేయునా? ఓరిపాపీ! ఓరీ కులద్రోహీ" యంచు.

బెట్టిదంబుగ నటకాలఁ బెట్టితన్నఁ
గ్రిందపడి గద్దెపైనుండి కిందకేలేచి
తలపులీడేరె నని పొంగి కొలువువదలి
క్రొవ్వుమాటలు తెగఁబఱిచి క్రొన్నిపఱిచి

నలుగురు మంత్రులంగలిసి నక్కి- విభీషణుఁ డప్పు డబ్ధియా వలఁగల రామచంద్రు పదపద్మయుగంబున బ్రాలి దీనుఁడై గిలి నభయంబువేడఁగ నొగిన్ హనుమంతునిమాటమీఁదనె చ్చెలిగ గ్రహించి రాముఁ డభిషిక్తునిగా నొనరించె లంకకున్

పిదప విభీషణుండు తన ప్రెగ్గెడలం బుటికొల్పి మంత్రమె
ల్లఁదెలిసి వేగ రండనుచు లంకకుఁబంపఁగ వారు తోడుతోఁ
గదలి పురంబుఁజేరి యటగల్గు రహస్యము లాకలింపుచున్
బదపడి దాఁచకుండ రఘువర్యునికిన్ వినిపించి రంతటన్

ద్రావిడ శిల్పియా నలుఁడు రామునిపంపున గండ్లుఫూడ్చి త
జ్జీవనధిన్ దరించుటకు సేతువుగట్టఁగ నబ్ధిదాఁటి సీ
తావిభుఁడా సువేలమున దండును డించుచు రాయభారిగా
రావణు చెంతకంపె యువరాజగు నంగదు సంధిసేయఁగా

రాయబారంబు చెడిపోయె రావణుండు
స్వాభిజాత్యంబు విడనాడి సంధిసేయ
నొడఁబడకపోవ నందుచే యుద్ధభేరి
మ్రోయఁగా గోలాహలము మిన్ను ముట్టుచుండ

సంధికుదర లేదనుమాట సరమచెప్ప
సీత నెరడించి కూర్చుండి చెట్టుక్రిందఁ
గడకుఁ గానున్న దేదియో కాకమాన
ైన నొకమాట నాలింపు మనుచువేడె

గుప్తి కర్మమెట్లు కొనసాగుచుండెనో!
మంత్రనిశ్చయంబు మాటయేమొ!
తెలిసివచ్చి తేట తెల్లంబుగాఁజెప్పు
సరమతల్లి నిన్ను మఱువననిన

సరమపురంబుఁజేరి పటుశక్తి రహస్యములన్ గ్రహించుచున్
సరగునవచ్చి మైథిలికి సంగతులన్నియుఁ జెప్పుఁగాఁ బ్రభా
కరకులహేళికిం గబురు గ్రక్కునఁబంపె యథోచితంబుగా
మఱగుచునుండె నేమగునొమంపిలు యుద్ధమటంచు నెమ్మదిన్

ఇరువాఁగులు పోరితమున కాయిత మై మహాదారుణ రణంబు ప్రారంభింపఁ బెడబొబ్బలు, పెడనవ్వులు, కనకతప్పటలగ్రోఁత, యేన్గుల గీపెట్టులు, జక్కుల సకిలింపులతో నిలాతలంబు దద్దరిల్ల, రోదసీగహ్వారంబు తూఁటుగట్టఁ, జావునకుఁ దెగించి, కనుఱెప్పపాటులోఁ బోరు ముగించుటకోయన, వీర రసావేశంబుతో, నట్టహాసంబుతో, నష్టంభంబుతో దొమ్మి నడుప మోటువనాటుల పోటుధాటికి నిశ్శాటులొదుగ, నింద్ర జిత్తు సూరెలనిల్చి, కోర్తులఁజేయుచుఁ జెలరేఁగి కొంతవడి యుద్ధంబుఁజేసి, కార్యంబు సుకరంబుగా సాధించుటకు యజ్ఞ దత్తంబులయిన రథాశ్వంబులుండుట సముచితంబని యెంచి రణవిముఖుండై, వీడుచొచ్చి, నికుంభిలయందు హోమముఁ జేయసాఁగెను. ఈ సమాచారంబు చారులవలన నెఱింగి విభీషణుండు వెంటనే రామునకు విన్నవించెను. శ్రీరాముండు లక్ష్మణకుమారుని ససైన్యంబుగాఁబంప నతండు మేఘనాథుని యునికి యెఱుంగనేరక తహతహపడుచుండఁ—

అతిరాజ్యతృష్ణచే నడియాస పాల్వడి
జాతివిరోధి నేస్తంబుసల్పి
కన్నకూఁతురఁ జేసికొన్న నాతినిగూడ
లంకలో దిగఁబెట్టి శంక లేక
పగవాని శరణంచుఁ బజ్జఁజేరి కులంబు
కూఁకటివ్రేళ్లతోఁ గూల్పనున్న
తెసయాలుబిడ్డల ననుకంప నిరతంబు
కంటిఱెప్పవిధానఁ గాచుచున్న

సోదరుని బిడ్డయని జాలి చూపకుండ
లక్ష్మణునకుఁజూపె నికుంభిలఁ జలపట్టి
పరమభాగవతోత్తమ వరుఁడుకాఁడె
విమలచరితుండుకాఁడె విభీషణుండు !

సరమాసతీవిభుండీ
కరణిని లక్ష్మణున కచటఁ గన్పటపంగా
శరపాళిని నిగుడించుచుఁ
బరిమార్చెను మేఘనాథుఁ బటుతరశక్తిన్

జ్యేష్ఠపుత్రుని మరణంబు చెవినిబడిన
రావణుఁడు శోకవిహ్వల భావమునను
గొంతసే పూరకుండి సక్రోధుఁడగుచు
శత్రుమారణోపాయంబు సంస్మరించి

పాతాళహోమంబుఁ బరిపాటిఁజేసి
లబ్ధదోస్సారుఁడై లావుతోఁ మెఱసి
జయలక్ష్మి కైదండ చనువుతోఁబట్టి
యేపార రావణుం డెదనిశ్చయించి
మఱువున నొకచోట మంత్రాలతోడ
నొక్కఁడే పాతాళ హోమంబుఁజేయ
సల విభీషణుండంత యాత్రంబుతోడ
శ్రీరామునకుఁజెప్పి సిబ్బితి లేక
యంగదాదులఁ బంపె నాహోమవిఘ్న
మాచరింపఁగ వార లంతటఁబోయి
దితిజేశు జాడలు తెలియఁగాలేక
మల్లాడుచుండంగ మతిమాలి సరమ
వీక్షించి వెంటనే వ్రేలితోఁజూప
నంగదుఁ డచ్చోట కతితంత్రబోయి
పెనుగొండ కైవడి పీటపైనుండి
యగ్నిహోత్రమువేల్చు నచలసమానుఁ
లంకాధినాథు విలక్షణుఁజూచి
.జన్నంబు మాన్పింపఁ జాలఁగాలేక
యవరోధ మెదిలేక యవరోధమేగి
చెక్కునఁ జెయిఁజేర్చి చింతిల్లుచున్న
మండోదరినిగాంచి మాటాడకుండ
ముత్యాల చేర్చుక్క పుడమిపై రాల

జాఁ క్రొన్నెదఁబట్టి చరచరలాఁగి
రాజవీథులఁ గుండ రమణిఁదోడ్తేర
వీక్షించి యేరాలు నెడనవ్వునవ్వ
రాక్షసేశ్వరుముందు రాముని నిల్వ
నామె విలాపంబు నాలించి రావ
ణుండు డాగ్రహోదగ్ర మండితుండగుచు
యువరాజు నెదుటఁ దమ్ముని నొకతన్నుఁదన్ని
యర్ధాంగి విడిపింప నాతండు పర్వె

ఏర్చు పరాభవాగ్నిఁ దపియించుచుఁ గందుచునున్న భార్యతో
దార్చి విరోధివర్గమును దండడిఁ దొండడిఁ జేసి వారిఁబో
కార్చి జయంబుఁ దెత్తునని గ్రక్కున దేరును నెక్కిపోయి బా
ణార్చుల కారుచిచ్చు బయలంతయుఁ గ్రాకఁగఁ జేసె నంతటన్

పడరాని యవమాన బాధ లంకేశుండు
సీతాపహరణంబుఁ జేసి పిదప
బహుళ సాంద్రాశోక వనములోఁ గూర్చుండఁ
బెట్టఁగాపాయిగాఁ జెట్టునీడ
రావణుండెంత దుర్మార్గుఁ డౌరా! యంచు
శ్రీరాముఁ డెల్లెత్తి చెప్పుచుండె
సుశ్లోకవతి దివ్య సుగుణాఢ్య పతివత్ని
మండోదరిని మోటు మర్కటుండు

కానివాసంబుఁ జొచ్చి దుర్మదముతోడఁ
గొప్పవట్టిడ్వ వీధులగుండ నార!
మైథిలీభర్త పల్లెత్తు మాటయైనఁ
దప్పనంగ లేదటువంటి ధార్మికుండొ!

అసలు నూఱేండ్లు డాఁటిన ముసలియయ్య
గుడుసువడుచుండఁ జాపంబు గడుసువడుచు
వెలితియగుచుండఁ గవదొసల్ పెలితిపడక
పోరుసాఁగింప రావణ భూవరుండు

మోటువనాటులైన కపి ముఖ్యులు సంగరభూమిఁజించి పే
కోటమిఁ బొందుచున్ నిలుననోపక వెన్కకుఁజూడకుండ మై
పోటులు చూచికొంచుఁ బడిపోవదొడంగిరి యొక్క పెట్టఁబో
రాట నెఱుంగు దేవ్రఁడని యంత కనుంగొని యుగ్రకోపుఁడై

ఓడకుఁడోడకుండనుచు నొక్కఁడు రాఘవుఁ డడ్డువచ్చి తూ
టాడఁదలంప రావణుఁ డహంకృతిఁ దూపులువేయఁ గాలుసే
యూడక యుూరకున్నఁగని యంత విభీషణుఁ డల్లనల్ల మా
టాడక వచ్చవచ్చి సమయంబునకై పరికించి చూచుచున్

దొందడి కయ్యముల్తోనన్
సందడి కనిపెట్టి గుదియ సారించుచుఁ ద
త్స్యందన హయముల నాల్గిటి
ప్రమందించెను నొక్కదెబ్బ మాసఁటికాఁడే?

విరథుండయ్యును రావణ
ధరావరుఁడు కొండొక యురదంబెక్కి నెసన్
దురము జేయుచునుండఁగ
గిరగిర కన్నుంగవదిరిగెన్ రామునకున్

బడలిన రామచంద్రుఁగని ప్రామిడితో సరమావిభుండు త్రొ
క్కఁదుపడి రావణుండు రణకోవిదుఁ డీతని గెల్వనేరఁ డీ
వ్వఁడయిన ధర్మయుద్ధమున బాపురె! కావునఁ బో త్రోకడ్పుపై
గుడికొని బిట్టుగొట్టి పడఁగొట్టుమనన్ రఘురాముఁడెంతయున్

నాభిమీఁదను వాలమ్ము నాటి పుడమి
వాల్చె డబ్బాటుతోడ రావణసరేంద్రు
భాగవతుఁడౌ విభీషణు పల్కఁవినుచు
ధర్మమొ యధర్మమొ పనిమాత్రంబు దీరె

అవనిపైఁ జాపకట్టుగ నణఁగియున్న
యన్న కగ్నిసంస్కారము లాచరింప
ననె విభీషణుఁ డన్న యత్యధికపాపి
ధర్మదూరుడటంచును దగవుచెప్పి

లోకమువిన్న ధర్మపరిలుప్తుఁ డితండనిచెప్పి తిట్టునే
మోకదయంచు రాఘవుఁడు యోజనచేసి విభీషణా! సరే
నీకిది యెప్పుకాదు రజనీచరనాథుఁడు లోకజేతయే
కాక సహోదరుండుకనుకన్ బొనరింపుమ యగ్నిసంస్కృతుల్

చావుతోఁ దప్పులన్నియు సమసిపోవుఁ
గానఁ బ్రేతకు నగ్ని సంస్కారములను
జేయుమని రాముఁడాసతిఁ జేసినంత
యటులె చేసె విభీషణుఁ డౌనటంచు

పాలుత్రాగెదవా? నీవు బసవ! యనుచు
ప్రత్తివిత్తులు తిందువా? బసవ! యనుచు
మంచిమార్గంబుఁ బట్టెను మావిభీష
ణుండు నేటిదాఁ కెన్నో సన్నుతులుగాంచె

ఈరేడు జగముల కీఁజేఁడు తగువాఁడు
వేరేఁడు తగఁడన్న పేరుఁగాంచె
చదువు సాములనేర్చి చదువు సాములనేర్చి
చదువు సాములనేర్చి చతురుఁడయ్యె
గోవాండ్ర సరిదిద్ది గోవాండ్రఁ గని యిద్ది
గోవాండ్రఁ గనుడంచుఁ జూవఁగొల్చె
ఆపగతురజట్టు నాపఁగఁ బురిచుట్టు
నాపగ దొరఁబెట్టి యధికుఁడయ్యె

ధరణిఁ బుట్టుట గిట్టుట కొఅకుఁగాదె
యెప్పుడో యొకప్పుడు చావు తప్పబోదు
జాతి యభివృద్ధికొఅకునై సమసిపోయె
రావణుం డెంతధన్యుఁడో ప్రథనభూమి

విధవయైన లంకాపురి సధవఁజేసి
సీత నగ్నిలోపలఁ బ్రవేశింపఁజేసి
మరలఁ గొనుచు సయోధ్యకు మరలివచ్చి
వానరులతోడ రాముండు వైభవమున

భార్యఁగొంపోవఁగ విరోధి, వానరులను
జేరి శరణంచు బగవానిఁ జించి భార్యఁ
దెచ్చికొన్న రాముఁడు కీర్తిఁ దెచ్చికొనియె
వసుధ నెవరియదృష్ట మెవ్వరికివచ్చు

ము గి ఁ పు

నాఁటికిఁ గథాశ్రవణంబు చాలించి, సంధ్యావంద
నాదులుసల్పి, యా రేయినిదురించి, యుషఃకాలంబునఁ దత్తర
పడిలేచి, కాల్యంబులఁ దీర్చికొని, గురువరుండగు సూత
మహర్షిం జేరి వందనం బాచరించి,
కడచిన రేయి నొక్కకలగంటిని మాదగు కమ్మనాఁటిలో
గడబిడలేమొ కల్గి కడగం డ్లగచాట్లు ప్రజాసమూహాముఖ-
సుడుపులు పెట్టిపెట్టి పరిశోషణఁజేయుచు నుండెనంచు న
క్కడ కిపుడేగినూచి యటఁగాంచిన సంగతులన్ని చెప్పెదన్
బుద్ధిపుట్టెను మాయూరు పోయివత్తుఁ
జుట్టపక్కాల నెల్లరఁ జూచివత్తు
దేశికేంద్ర! రెన్నెల్లలోఁ దిరిగివత్తుఁ
గొంతవడ్డ ధన్మంబుల నెఱుఁగుకొంతకు

ఎల్లకాల మెల్ల వృత్తంబు లెఱుఁగుదు
రైనఁ గన్నులార నేనుచూచి
మీకు విన్నవింతు నాకడ కథలెల్లఁ
దప్పుపట్టవద్దు తండ్రి! నన్ను

అనవిని మౌనిచంద్రుఁడు రయంబున లేచుచు నొక్కఁ యోషధిన్
గొని యరుదెంచి చూడుమిదిగో! యపురూపపుమందుటాకు దీ
నిని నఱకాలఁ బ్రొద్దునెడ నింగినిబోయెద నెంతదూరమై
నను గనుఁగొప్పపాటుననన్ విని మిక్కిలి యాదరంబునన్

బిక్కమొగమున మునినాథు చక్కఁచూచి
యేమితోఁచక కూర్చుండి యించుకంత
పైన మప్పుడే నిశ్చయపఱచి నేను
యోగవాగలు సంచిలో నుంచికొనుచు

పాదలేపసంబుఁ బట్టింప నఱకాల
మింటికెగసి నాడఁ మంటినుండి
తెల్ల వారలేదు దిగినాఁడ మాయూరి
చెఱువుగట్టుమీఁది చెట్టుక్రింద

తృతీయాశ్వాసము

సంపూర్ణము

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ-2.

ఫ ల శ్రు తి

సూతప్రో క్తపురాణసంహితను సంశుద్ధాంతరంగంబుతోఁ
బ్రాతస్స్నాయములం బఠించునెడలన్ బ్రహ్మాయురారోగ్యముల్
భూతప్రీతియుఁ జిత్తశుద్ధియుఁదమోలుంటాక వైరాగ్యమున్
నీతిప్రోత వివేచనంబు గలుగున్ నిత్యంబు సత్యంబుగన్.

ఈ కథ వ్రాసిన విన్నను
వాకొన్నను బాడిపంట పరువము సుబ్బున్
తేకువ జోకయుఁ బబ్బున్
బ్రాకటముగ లిబ్బులుబ్బు బైరము లబ్బున్

సూతపురాణము

చతుర్థాశ్వాసము

తొలిపలుకులు

యాదవు లెవరు ? శ్రీకృష్ణుని రాజనీతి, వంశవృక్షములు,
యాదవ ప్రళయము, భీష్ముఁడు, రాధ, ధృష్టద్యుమ్నుఁడు.

పొత్తుకోళ్ళు

కథాప్రారంభం

హంసడిభకుల మృతి

ఏకలవ్యుని వృత్తాంతము

ధర్మజు రాజసూయము

పౌండ్రక వాసుదేవుఁడు

కృష్ణుని రాయబారం

కురుక్షేత్రయుద్ధము

ఓకుభంగము

యాదవ ప్రళయము

తొలిపలుకులు

రామరావణ యుద్ధకాలమునాఁటికి వింధ్యదక్షిణ దిగ్భాగము మహదరణ్యానులతో నిండియుండెను. ప్రాణసంరక్షణార్థమయి పరాజితులయిన ద్రావిడులు చెట్టుల గుట్టలపాలయి మధ్యదేశమునం దల్లాడు చుండినట్టు పొడఁగట్టును. దక్షిణాపథమునకుఁ జనుదెంచిన రామునకు విరాధునివంటి వారెవ్వరో యొక రిద్దరు దానవు లెదురుపడిరి. కాన నాఁడుదక్షిణాపథమునందు వానరరాజ్యము దక్కఁ ద్రావిడ రాజ్యములుగాని ద్రావిడరాజులుగాని యున్నట్టు చూపట్టదు, ఇంతియెకాక దక్షిణాపథము ద్రావిడ జనాకీర్ణముగాఁగూడలేదు. నామమాత్రపట్టణమగు కిష్కింధాపుర మొక్కటియే దృగ్గోచరమైనది,

భారతకాలమునాఁటి కీ పరిస్థితులు తాఱుమాఱయిపోయినవి. దక్షిణాపథమునఁ బాండ్యరాజ్యము చాల సుప్రసిద్ధముగా నుండెను. దీని ప్రభువు మలయధ్వజుఁడు. ఈ రాజశేఖరుని పుత్రికయగు చిత్రాంగదను నర్జునుఁడు వివాహమయ్యెను. ఈరీతి మలయధ్వజుఁడు ప్రార్థని నింటియల్లునిఁ జేసికొనియెను. చిత్రాంగదయుఁ దండ్రినిఁ దలఁదన్నఁగల కొడుకును బభ్రువాహనుఁ గాంచెను. మలయధ్వజుఁడు కడు దురభిమానమును నహంకారమునుగల రాజు. కృష్ణార్జునులె తనకు దీటురారని నిక్కి నీల్గెడివాఁడు. ఇతఁడతిరథుండు, ఎవరయిన సరిపోల్చి చెప్పుచో బొమముడిపెట్టువాఁడు, అల్లునికోసమై కురుక్షేత్రయుద్ధమున నితఁడ శ్వత్థామచేఁజచ్చెను.

ఇంకఁ గళింగరాజ్యముకూడ వన్నె వాసికెక్కియున్నది. దీని జనపాలుఁడు చిత్రాంగదుఁడు. దుర్యోధన సార్వభౌమునకుఁగూతునిచ్చిన మామ, కడు వృద్ధుఁడు. కురుక్షేత్ర యుద్ధమున నొడలు దాఁచక కళింగ సైన్యములు మహోదారుణముగఁ బోరాడినవి. ఈ కళింగరాజు పౌండ్రక వాసుదేవునితోడను గాశి రాజుతోడను మిగులఁ జెలిమి కలిగి యుండెడి

వాఁడు. ఈ కాళింగులు యాదవులు హీనజాతి సంభవులని యెంతయో గేలిసేయువారు. ఈ కళింగరాజు బలరాము నెన్నిమారులో గేలిసేసి యా బలరాముని చేతిలోనె చచ్చెను.

నిషాదదేశము: దీనికిఁ గృష్ణుని పినతండ్రి కుమారుడైన యేక లవ్యుఁడు ప్రభువు. మఱియు సాళ్వదేశము కలదు. భీష్మకుండేలిన విదర్భ కలదు. ఇట్టివి యెన్నియో రాజ్యములు తలయెత్తినవి. ద్రావిడ దేశమంతయు జనాకీర్ణముగానే యుండెను. రాక్షసత్వమును విచలివేసి ద్రావిడులు మానవులయిరి. అడవులు వదలి రాజాలక యుండె మోటు జీవనముఁ జేయుచున్న ఘటోత్కచాదులు రాక్షసులుగనె పరిగణింపఁబడిరి.

మధ్యదేశమునందు (అనఁగా వింధ్యపర్వతపంక్తి నానుకొని యుత్తరమున నున్న దేశము) ద్రావిడరాజ్యములు చిక్కురుబొక్కురుగా నుండెను. మధ్యదేశమందలి ద్రావిడులు పూర్వపు టౌన్నత్యమును గడింపఁజాలిరి. మగధరాజ్యము, దీనికి జరాసంధుఁడు ప్రభువు; చేది దేశము, దీనికి శిశుపాలుఁడు ప్రభువు; దశార్ణదేశము, దీనికిఁ గాశిరాజు ప్రభువు; అవంతిదేశము, దీనికి బాండవులపినతల్లి కుమారులును, గృష్ణుని బావమఱఁదులునైన విందానువిందులు ప్రభువులు; మాళవ శూరసేనదేశములు, వీనికిఁ గంసుఁడు ప్రభువు; కుంతి భోజదేశము, దీనికిఁ గుంతి భోజుఁడు కుంతి పెంపుడు తండ్రి ప్రభువు; హైహయదేశము, దీనికి నీలుఁడు ప్రభువు.

నేఁటికి వివాహరూపకమయిన చుట్టరికం బార్యద్రావిడులకుఁజాల బలసిపోయినది. వసుదేవుని చెల్లెలు, కుంతిభోజుని పెంపుడు కుమార్తె పృథ (కుంతి)ను బాండురాజు పరిణయమయ్యెను. అర్జునుని చుట్టరికం బంతయు ద్రావిడులతోడనే. చిత్రాంగద, యులూచి, సుభద్ర మువ్వురు ద్రావిడకన్యలే. ఒక్క కడుపు చేసికొన్న దాశరాజు కూతురయిన సత్యవతిని శంతనవుండు పెండ్లియాయెను. భీముఁడు హిడింబను గాంధర్వంబునఁ గైకొనియెను. ఇట్టి వెన్నియో చూపవచ్చును.

దేశ మిట్టి స్థితియం దుండఁగా జరాసంధుఁడు మగధదేశమునకు రాజయ్యెను. జాతి వైరము వానిఁ బ్రేరేఁప ద్రావిడరాజుల నందఱి

నొక్క మొగమునకు దెచ్చి యార్యులను దేశమునుండి తఱుమఁ బూనికొనెను. ఈ యుత్కృష్టకార్యమున జాలవఱకు సఫలీకృత మనోరథుఁడయ్యెను. వీనికిఁ జేదిదేశమునకు రాజయిన శిశుపాలుండును, గంగాతీరవాసులగు మహాయోధులు హంసడిచికులు మంత్రులు సేనా పతులు నైరి. మూర్తికావత పురమునకు రాజయిన సాళ్వుని నీతండు సామంతునిఁ జేసికొనియెను, పౌండ్రకదేశ ప్రభువగు పౌండ్రిక వాసు దేవుని జెలిగా నొనరించుకొనెను. మధురాధినాథుఁడగు కంసుఁ డీతని కల్లుడయ్యెను. ప్రాగ్జ్యోతిషా ధీశ్వరుండగు నరకుండు నేస్తమయ్యెను. నిషా నాథుండగు 'ఏకలవ్యుఁడు' మిత్రమయ్యెను. జరాసంధ సార్వభౌముని శ్వేతచ్ఛత్రముక్రింద ద్రావిడు లేకముఖంబునఁ గూడిరి. ఒకప్పుడు కర్ణజరాసంధు లొకరితోడ నొకరు పోరాడి బలాబలంబులను జూచికొని మిత్రులైరి. జరాసంధ ప్రయత్నము లీ కైవడి ఫలోన్ముఖంబునకు వచ్చెను. కాని దైవవిధి వేరువిధముగ నున్నది. అవరోధము సంభ వించినది. ఆ యవరోధము జరాసంధున కవిలంఘనీయమయినది, మహా మాంత్రికుండయిన శ్రీకృష్ణుం డవతరించెను. కథ తలకిందై నది. ఒక విధముగా వ్రాయఁదగిన భారత చరిత్ర వేఱువిధముగా వ్రాయవలసి వచ్చెను. విధి దుర్లంఘముకదా!

యాదవు లెవరు?

శ్రీకృష్ణుండు మధురలో యదుకులంబునఁ బ్రభవించెను. తల్లి దండ్రులకుఁ జెఱనిప్పించి పిదపఁ దాను పుట్టెను. యాదవులు, వార్ష్ణే యులు, భోజులు, అంధకులు, సాత్వతులు, దశార్హులు అను తెగలు నాఁడు మధురలోఁ గాపురముఁ జేయుచుండెను. ద్రావిడజాతి స్కంధ మునకు నీ జాతులు కొమ్మలు, రెమ్మలు.

యాదవులఁగూర్చి పురాణము లేమి చెప్పుచున్నవో మనము పరిశీలింతము. చంద్రవంశపు సార్వభౌముఁడగు యయాతి పెద్దకుమా రుఁడు యదువు. ఇతండును నితని మగ్గురు తమ్ములును బిత్రాజ్ఞఁ బాలింపమిచేఁ జక్రవర్తులు కాలేదు. కడఁగొట్టితనయుఁడయిన పూరుఁడు

తండ్రియానతి జవదాటక పాలించుటచే జక్రవర్తి యయ్యెను. గుప్తముగా నిందొక్క ధర్మసూక్ష్మ మిమిడియున్నది. యయాతి కిర్వురు భార్యలు. పెద్దభార్య దేవయాని. ఈమె రాక్షసగురువగు శుక్రాచార్యుని తనూజ; యయాతి చంద్రవంశ క్షత్రియుడు. శుక్రాచార్యుడు బ్రాహ్మణుడు. కావున యయాతి దేవయానుల యుద్వాహము ప్రతిలోమ వివాహమగును. ప్రతిలోమ వివాహమున సంకర్ణులు పుట్టుదురని స్మృతికర్తలు ఘంటాపథముగ వచించుచున్నారు. కావున క్షత్రియ పురుషునకును బ్రాహ్మణ స్త్రీకిని బుట్టినవాడెవడై యుండును? "బ్రాహ్మణ్యామ్ క్షత్రియాత్సూతః" అనగా బ్రాహ్మణస్త్రీకిని క్షత్రియునకును బుట్టినవాడు సూతుడగును. సూతునకు రాజ్యాధికారము లేదు. అందుచేతనే యదువునకు యౌవరాజ్య పట్టాభిషేకముగాని, పట్టాభిషేకముగాని జరిగియుండలేదు.

ఇక యయాతి రెండవ భార్యయగు శర్మిష్ఠనుగూర్చి విచారింతము. ఈమె దానవేంద్రుడగు వృషపర్వుని కూతురు. ద్రావిడ జనపాలురను భారతకాలమునాడు క్షత్రియులుగనే యార్యులు చూడమొదలిడిరి. అందుచేతనే యయాతి శర్మిష్ఠా వివాహము సవర్ణవివాహమయినది. ఇది కారణముగ శర్మిష్ఠా సుతుండయిన పూరుడు యయాతి యనంతరము చక్రవర్తి యయ్యెను. ఈ పూరుడే కౌరవపాండవులకు మూలపురుషుడు. యదువు యదువృష్ణి భోజాంధకాది జాతులకు మూలపురుషుడు. యాదవులగూర్చి భాగవత మేమి చెప్పుచున్నదో చూతము: ద్వాదశస్కంధములో భవిష్యన్నరపాల రాజ్య పరిపాలన కాలనిర్ణయాను వర్ణనములో నీ క్రింది వాక్యములు చెప్పబడెను. "పురంజయుండు మగధదేశాధిపతియై పుట్టి. అంత నతండు పుళింద యదు మద్రదేశవాసులగు హీనజాతి జనులు బ్రహ్మజ్ఞాన విహీనులై హరిభక్తి విరహితులై యుండువారికి"-ఈ మాటలను బరిశీలించి చూచినయెడల యాదవులు, పుళిందులతో సాటివారుగా గన్పట్టుదురు. పుళిందు లెవరు? "భేదాఃకిరాత, శబర పుళిందాహ్లేచ్ఛజాతయః"అని అమరుడు కంఠోక్తిగా వచియించుచున్నాడు. కనుక యాదవులు

మ్లేచ్ఛజాతివారు. ఇఁక మ్లేచ్ఛులన నెవరు? మ్లేచ్ఛంతే అవ్యక్తం భాషంతే ఇతిమ్లేచ్ఛాఃమ్లేచ్ఛ, అవ్యక్తేశబ్దే, అనఁగ నవ్యక్తమగు భాషకలవారు. ఆర్యులకు ద్రావిడభాషలు "అవ్యక్తములే". ద్రావిడ భాషలనుగూర్చి యార్యులయందు వ్యాపించియుండిన యిట్టి యభిప్రాయములే నేఁటికిని మన కర్ణ రంధ్రములఁ బడుచుండెను. నన్నయకాలమునాఁడు తెలుఁగు భాష "గాసటబీసట"గా నున్నదని తలంపఁబడెను. తెలుఁగుదేశమునఁ బుట్టి తెలుఁగుభాష నేర్చిన నన్నయాదులకే తెలుఁగు "గాసటబీసట"గాఁ గన్పట్టినప్పుడు తెలుఁగుబాస నుడికారపు మెఱుంగని యార్యులకుఁ దెలుఁగుబాస యవ్యక్తముగా నేల పొడచూపదు? ఈ మ్లేచ్ఛజాతులన్నియు ననార్యులనియు ననఁగా ద్రావిడులనియు మా యభిప్రాయము.

వసుదేవుని మూఁడవ తమ్ముఁడగు "అనాధృష్టి"కి శత్రుఘ్నుండను నామాంతరముగల ఏకలవ్యుఁడు కుమారుఁడు. ఈ యేకలవ్యుఁడు "నైషాది" యని బ్రహ్మపురాణము మోమోటమిలేక సత్యమును వెలి బుచ్చుచున్నది. కావున యదుజాతి మ్లేచ్ఛజాతి; అనఁగ నాటవికులయిన కిరాతాది జాతులలోనివారు. ఇట్టి యదుకులంబున శ్రీకృష్ణుండు జనియించె.

యదువృష్ణి భోజాంధకాది జాతులయందు భోజవంశము రాజవంశము. అనఁగా నీ జాతులను బరిపాలించు రాజులు భోజకులమునందే యుండవలయును. వసుదేవుని భార్యయగు దేవకియు, శ్రీకృష్ణుని భార్యయగు రుక్మిణియును నీ భోజాంగనలే! వసుదేవుని చెల్లెలగు పృథ (కుంతి) భోజకులంబునందలి రాజగు కుంతికిఁ బెంపుడువోయి కుంతి యయ్యెను. ఈ కుంతి భోజునకు నాగులచుట్టరికం బున్నదందురు. నాగులకుఁ బెండ్లిండ్లులేవు. అందుచేతనే కాఁబోలు గుంతి సంతుగని దిసంతుతోఁ బెండ్లిఁ జేసికొనినది.

భోజులకుఁ గంసుఁడు ప్రభువయ్యెను. తస్మూలమున యదువృష్ణి భోజాంధులకెల్లఁ బ్రభువయ్యెను. జరాసంధుఁడు తన కూతుండ్ర నిర్వురహస్తిని, ప్రాస్తినిఁ గంసున కిచ్చి పెండ్లిచేసెను. భోజు లధిక సంఖ్యాకులును, రాజపంశమువారును, సార్వభౌమునితోఁ జుట్టరికంబు కలవారు

నగుటచేత యదువృష్ణికులంబులను దమతో సరిసమానముగాఁ జూచు కొను నలవాటు లేకపోయినది. అందుచే యదువృష్ణి కులములకును, భోజాంధకులకును దమదమ మనస్సులందు విరిపోట్లు కలిగి నెలకొనెను. ఈ సమయంబునఁ గంసభీతి నవయుచున్న దేవకీ వసుదేవులకుఁ జెఱలోఁ జిన్నికృష్ణుఁడు ప్రభవించెను. కంసుఁడు వ్రేలు విడచిన మేన ల్లునిఁ జంపునేమో యను భయంబుచేఁ బుట్టిననాఁటి నడిరేయి వసుదే వుఁడు కృష్ణుని గొనిపోయి వ్రేపల్లెలోనున్న నందగోపకుని భార్య యశోద ప్రక్కఁ బరుండఁబెట్టి యామెయాఁడుబిడ్డనుదెచ్చికొనెను. కం సుండీ యాడుపాపను జంపివైచెను. కృష్ణుఁడు గోపకుని యింటఁ బెఱిగి గోపాలుఁడయ్యెను. శ్రీకృష్ణుఁడు వ్రేపల్లెలో బాల్య పౌగండములు గడ పెను. శ్రీకృష్ణుని పెంపుడుతండ్రియైన నందుఁడు రాజపట్టణంబునకు దగ్గర నుండుటకు భయంపడి బృందావనంబునకు లేచిపోయెను.

వ్రేపల్లెలో నుండఁగా వసుదేవుని యింటి పురోహితుండగు గర్గుఁడు వ్రేపల్లెకు రాఁగా నందుఁడు రామకృష్ణులకు నామకరణము జేయుమని పేడఁగా గర్గమహాముని చెప్పిన మాట లాలింపుఁడు. "తొల్లి యీ శిశుపు ధవళారుణ పీత వర్ణుండై యిప్పుడు నల్లనైన కతంబునఁ గృష్ణుండయ్యె." పరికింపుఁడు, ధవళారుణ పీతవర్ణంబులు క్రమముగా బ్రహ్మ క్షత్రియ వైశ్యుల వర్ణంబులు. నల్లని వర్ణంబు శూద్రవర్ణంబు అనఁగా ననార్య వర్ణంబు. దీనింబట్టి చూచినను యదుకులంబు ద్రావిడ జాతిగనే స్పష్టమగుచున్నది.

శ్రీకృష్ణుండు బృందా వనములోఁ దన యౌవనములోఁ గొంత భాగంబు గడపెను. గోప ప్రభుండయిన నందునకు లేకలేక కన్న సంతానమగుటచే నందుఁడు శ్రీకృష్ణుని నదుపర, నాజ్ఞలలోఁ బెట్టి పెంప లేదు, శ్రీకృష్ణుఁడు బృంద యంతయు విచ్చలవిడి తిరుగనేర్చెను. అక తాయి యయ్యెను. పుల్లుఁడయ్యెను, జారుఁడయ్యెను, జోరుఁడయ్యెను, గాయనుఁడయ్యెను, తాంత్రికుండయ్యెను, వేదాంతి యయ్యెను. స్వేచ్ఛా మధుర రసమును గుత్తుకబంటి గ్రోలెను. ప్రాకృత లోకంబునకు నిర్ణ యింపఁబడిన మర్యాద లతనికి నచ్చలేదు.

ఈ మర్యాదలకులొంగి ప్రవర్తించుటకు స్వేచ్ఛాజీవనసారముఁ గ్రోలిన యీ మహాతేజశ్శాలి ప్రవృత్తి తిరుగుబాటొనరించెను. దానం జేసి యాటవికుల కట్టుబాట్లను దుత్తమురు చేసెను.

ఈ స్వేచ్ఛ జీవనమే భవిష్య ద్రాజకీయ రంగమున శ్రీకృష్ణుని నెదురులేనివానినిగాఁ జేసెను. బృందావనమందలి శరద్రాత్రులన్నియు రసము చిప్పిల్లు వీని మధుర వేణుగానముచే నుత్ఫుల్లము లయ్యెను. చంపక పొగంధికా వాసితములగు సరస్సు లన్నియు వీని జలక్రీడలచే నల్లఁ తల్లఁ యయ్యెను. వ్యాకోచ వివిధ పుష్ప సౌరభ్య సంవాసితంబు లయిన నికుంజ పుంజములు వీని రాసక్రీడలచేఁ బరిష్కృతములయ్యెను. మాధవీలతా మంటపములు వీనికిఁ బరిష్కృత పుష్పశయ్యాగారము లయ్యెను. గోపగోపికా రసనాగ్రములపై నిరంతరము వీని నామము మంగళ తూర్యారావములతో నాట్యమాడెను, అహో ! స్వేచ్ఛ జీవనము నకు మూల్యమేది ?

కన్నులు దెఱువనినాఁడే గోపకునియింటికిం గొంపోఁబడి,యందె పెఱిగి పెద్దయయ్యుఁ గృష్ణుండు దన వంశ చారంబులను సంప్రదాయ ములను విస్మరింపఁ నేరఁడయ్యె. ఏమి యీ చిత్రము ? కిరాత జన సామాన్య నిరోలంకారమయిన కేకి పింఛము నెత్తిపై నుయ్యాలో జొం పాలో యనుచుండ యూఁదుఁ గ్రోవిని చేతఁబట్టి కనుబొమ లెగుర పైచుచుఁ దచ్ఛంశనాళముపై మునివ్రేళ్ళు తాండవింపఁ జేయుచు గోపికా జనంబును జిందులు ద్రొక్కించెను. ఆ మనోజ్ఞ వేణుగానము నాలకిం చిన యాటవికు డెవ్వఁడు పాటకు సరిపడు నడుగు వేయకదారఁగలఁడు? నిశాత బాణ పరంపరచేఁ గాని కార్యము, ముట్టినఁ దునుగు వెదురు బూరచేఁ జేయనేర్చెను, ఆరసికశిఖామణికి బృందావనమంతయు గైవసం గైపోయెను.

శ్రీకృష్ణుండు నెమ్మదిగ రాజకీయరంగమును బ్రవేశించెను. మహా మేధావియగు వీనికి భావికార్యంబులు కన్నులఁగట్టినట్టు గన్పట్టసాగెను. తల్లి దండ్రులు పడ్డ కష్టంబులు, తన్నుఁ జిన్ననాఁడు కంసుఁడు పెట్టిన పాట్లు, భోజులు తమ్మగౌరవంబుగాఁ జూచు తెఱంగు శ్రీ కృష్ణుని

మనంబు కలవరపెట్టసాగెను. భోజులను బదచ్యుతులను జేసి, ద్రావిడ సార్వభౌముండయిన జరాసంధు పీఁచమడంచి తానే యాపదవి నాక్రమింపఁగూడదా! యనునూహ పొడమెను. వెంటనేప్రయత్నములు చేయబూనెను. ఈ ప్రయత్నములచేఁ జేతి కందనున్న పండు చేజారిపోవుచున్నట్టు జరాసంధునకుఁ దోఁచెను. దీన మాగధుండుక్రుద్ధుండై యతి నిగూఢంబుగఁ బ్రతియత్నములఁజేయసన్నద్ధుఁడయ్యెను. ఇరువుర కిట్టులాంతరంగిక యుద్ధము తలయెత్తెను. ఇరువురును బయటపడిరి. చేతులు గలిపిరి. చదరంగపు టాటలోనికి దిగిరి. ఎత్తునకు మారెత్తుతోఁ గొంత కాలంబు గడపిరి. మహా మాంత్రికుండయిన శ్రీకృష్ణునిముందు జరాసంధుని యెత్తులు సాఁగలేదు. భటులను గోలుపోయెను. గుఱ్ఱములు, నేనుఁగులు మాయమైనవి. శకటములు రూపఱెను. మంత్రులు మటుమాయమైరి. ఆట కట్టెను. ఇరువది ముప్పదియేండ్లు పోరి పోరి శ్రీకృష్ణుఁడాటకట్టించెను, తానుమాత్రము ఫలమును బొందలేదు. కృష్ణ నిర్యాణ సమయంబున యాదవులు మిగుల బలవంతులైరి కాని సంపూర్ణ క్షత్రియత్వమును బొందలేకపోయిరి. క్షత్రియులతో విద్యయము, నైద్యయము, తప్పినఁ గయ్యముఁజేయసామర్థ్యమును సంపాదించిరి బొమ్మికములేని రాజులైరి. ఇంతటితో నవసానదశ సంప్రాప్తమయినది. సుగుణములన్నియు నశించినవి. యాదవ కులంబున మిండరికము, వ్రాగుబోతుతనము క్రమక్రమముగా హెచ్చినది. గురుధిఃకారము మూఁడుపూవులారుకాయలుగా దెసలావరించినది. పెద్దలదగ్గఱనుండి పిన్నలవఱకుఁ ద్రాగఁజొచ్చిరి. బలరామ సాత్యకుల సురాపానంబునకు మితియు, మేరయులేకుండఁ బోయెను. కోడిపందెములకుఁ బోయినట్టు పోయి, సముద్రతీరమునఁ దెగఁ ద్రావి యదువృష్ణి భోజాంధకు లెల్లరు తన్నుకుని చచ్చిరి. కృష్ణుఁడు చూచుచుండగనె యిదియంతయు జరిగిపోయెను.

శ్రీ కృష్ణుని రాజనీతి

ఈయమేయ ప్రతిభావంతునకున్న దూరదృష్టి యద్భుతజనకము. తన కార్య సాఫల్యమునకు నవరోధములు కలుగుచో నెట్టి సాధన

సంపత్తిచేనైన వానిని దొలఁగించుకొనుటకు వెనుదీయఁడు. కార్యనిశ్చయము కూడ కడు వేగముగఁ జేయుచుండును, సామాన్య రాజకుటుంబమున జని యించి భారతలోకమునంతయు నొక కీలుబొమ్మగా నాడించుటకు నెట్టి ప్రతిభయుండవలయును? చుట్టపక్కములు కూడ వీని రాజ్యతృష్ణకు నాహుతి యగుచుండిరి. కాని శత్రునిశ్శేషమునకయి యెన్నఁడేనియుఁ బ్రయత్నించినట్టు కానరాదు.

శ్రీకృష్ణుండు యావద్భారతవర్షమునఁ బలుకుబడియో, రాచరికమో సంపాదింపఁ జిన్నతనమునుండి తలంచుచునే యుండెను. దీనికై మునుముందు స్వసంఘమునఁ బెత్తనముసమకూర్చు కొనవలసియున్నది. శీఘ్రముగఁ జుట్టరికమును బెంపుచేసెను. యదు వృష్ణిభోజాంధక సాత్వతి కన్యలను బెండ్లియాడి యంతశ్ఛిద్రముల నుడిపికొనియెను. కాని మేనమామయగు కంసుఁ డడ్డమువచ్చెను. వెనుక ముందు చూడక తుదముట్టించెను. ముసలియగు తన తాతను నుగ్రసేనుని నామమాత్రపు రాజునిఁ జేసి నిరాటంకమును, విశంకటమునైన పెత్తనముఁ జెల్లించికొనెను. కంసవధ సందర్భమున శ్రీకృష్ణుని యద్భుత రాజనీతి లోకవిదితమైనది. కంసభీతిచేఁ గృష్ణుని వంగడమువారు పలుదేశములకు వలసఁబోయిరి. తన్మూలమున యాదవులయందు మిగుల యసంతుష్టి ప్రబలియుండినది. దానిం గనిపెట్టి శ్రీకృష్ణుఁ డొక్కఁడే యన్నతోఁ గలిసి మధురకు రహస్యముగాఁ బోయెను. రాజకుటుంబము యొక్క రహస్యములు తెలిసికొన వలయునన్న దాసీ సాంగత్యముఁ జేయవలయునని పెద్దలు చెప్పుచుందురు. మధురకు నేగిన గోపాలుఁడు తిన్నగాఁ గంసునింటి దాసియైన త్రివక్రయగు కుబ్జ యింటికేగుటయేకాదు, దానితో రతిక్రీడలం దేలి యలరించెను. ఏమి రహస్యములు గ్రహించెనో భగవంతుఁ డెఱుఁగును. కాని యొద్దోలగంబునకే నిర్భయంబుగా, హఠాత్తుగాఁ జని కంసునిపైఁ బడి చంపెను. రాజ్యము మాత్రము స్వాధీనముఁ జేసికొన ప్రయత్నములు లేకయే, ముసలివానిని గద్దెపైఁబెట్టి, వలసకుఁ బోయిన తమవారిని రప్పించి, యభయప్రదానముఁ జేసి, మధుర నెలవుల నిప్పించి, తన పక్షమును బలపఱచికొనియెను. కంసవధచే శ్రీకృష్ణునకు

బలవద్విరోధము సంప్రాప్తమయినది. కాని స్వసంఘమును గిరిగీసి నిల్పఁగలిగెను. కంసుఁడన్న సామాన్యుఁడుకాడు; జరాసంధుని యల్లుఁడు. జరాసంధుని బలపరాక్రమములు, ముష్టియుద్ధకౌశలము లోకవిదితము. అతని సైన్యము వీరసుభటాకీర్ణము. ఇఁడు బహుదాంధవుఁడు. ద్రావిడ సంఘము చీలిపోయినది. ఇరుపాయలయినది. బహుళ సంఖ్యాకులు జరాసంధుని కేలన బహిరంగము క్రింద ద్రోపియిరి. యదువృష్ణి భోజాంధకులయందు సగిక సంఖ్యాకులఁ జేపట్టి. శ్రీకృష్ణుఁడు జరాసంధునితో డీకొనెను. జరాసంధ పక్షమునసున్న పీచులం జీలదీసి యొకరు తోడ్పడక మున్న యొకరిని పొడపడంచుటకు నారంభించెను. ఆశ్రమంబున హింసచిచికుల మాయోపాయముచేఁ గూల్చెను దీనజరాసంధుఁడపరిపది యప్రయత్నుఁడై చెన్నియో సారులు పండెత్తిపోయి శ్రీకృష్ణుని బరాభూతుని జేసెను. మధురలో నున్నచోఁ బ్రాణంబులు చక్కఁపని యెటింగినవాఁడై జలదుర్గము నాశ్రయించుట యుత్తమంబని యూహించి వెంటనే సముద్రమధ్యలో ద్వారవతియను పట్టణంబుఁ గట్టించి యచ్చోటకుఁ దరలెను.

ఇచటనుండి నిర్భయుఁడై తంత్రములు పన్నసాగెను. ఏకలవ్యుఁ డీ సమయంబుననే ద్వారవతిపై దండెత్తి యా పురంబును మిగులఁ బాడొనరించి పట్టగించివైచెను. సాల్వుఁడు వికత్థనము లాడుచుండెను. శిశుపాలుఁడు మహోల్లాసంబున సైన్యంబులఁ గూర్చుకొని బెదరించుచుండెను.

విషమస్థితి

ఇట్టి విషమస్థితియందు దిక్కుఁ తోఁచలేదు. దరి తెన్ను గానరాలేదు. ఏవైపు చూచిన వైరి సింహనాదములే, ఏవైపుఁ దిలకించినను వైరి ధనుష్టంకారములేఁ, ఏవైపుపలక్షించినను వైరి సేనాశిబిరములే. ద్రావిడులలో నొక్కఁ వీరుఁడయిననుఁ జేయూత యిచ్చువాఁడు గానరాఁడయ్యె. శ్రీకృష్ణుఁడు భయభ్రాంతుఁడయ్యెను. జకితుఁడయ్యెను. జడుఁడయ్యెను. ఆర్యుల సాంగత్యమున కాసింతమన్న నప్పటికి నార్య రాజుల

యందు విరోధభావములు లేమింజేసి తన్నాదరింపరు. వారితో గలియుటకు నిష్టపడఁడయ్యె. ఒక్కటే శరణ్యమైనది; మంత్రము. మంత్ర సాహాయ్యముచే నార్యులను జీలదీసి యొకపక్షమును జేఁబట్టవలయును. అది యెట్లు తటస్థించును ? కురుపాండవులకు విరోధము గానరాదు. ఇఁకఁదప్పదు. కల్పింపవలయును. ధర్మరాజుచే రాజసూయముఁజేయింప నిశ్చయించెను. జరాసంధుఁ డెదురుతిరిగెను. పాండవులకుఁ దన్నాశ్రయింపక తప్పనదికాదు. భీమార్జున కృష్ణులు మువ్వురు స్నాతకబ్రాహ్మణ వేషములు దాల్చి కుట్రను బన్ని గిరివ్రజపురంబుఁ బ్రవేశించి యర్ధరాత్రమున రాజమందిరములోనే జరాసంధుని బిలుకుమార్చిరి. రాజసూయము పూర్తియయినది. అందు నగ్రపూజావిషయంబున భిన్నాభిప్రాయుఁడయిన శిశుపాలునిఁ బ్రమత్తుని శ్రీకృష్ణుండు చక్రముఁ బ్రయోగించి, తునిమివేసెను. రాజసూయముఁ జూచిన దుర్యోధనునకుఁ గన్నుఁగుట్ట నీర్ష్యాసూయ లేర్పడి రాజద్రొడంగెను. రాజసూయసమాప్తితో నిర్వురు మహావైరియోధులు సమాప్తిఁజెందిరి. శ్రీకృష్ణున కప్పుడు కొంతవఱకు మనశ్శాంతి చేకూరెను. శిశుపాలవధానంతరము శ్రీకృష్ణుడు సాళ్వుని పౌండ్రక వాసుదేవునిఁ జంపఁగల్గెను. నిరుపద్రవస్థితికి వచ్చితినని శ్రీకృష్ణుండు తలంచెను. ఉత్సాహము మిన్నుముట్టెను. సాహసముతో గార్యములు చేయసాఁగెను. ఈవిధముగ నార్యులతోఁ బొత్తు కుదిరించుకొని క్రమక్రమముగా దిట్టముచేసికొని ద్రావిడసంఘ విముఖుఁడయ్యెను. విముఖుడగుటయేగాక ద్రావిడజాత్యున్మూలమునకే కడంగెను.

శ్రీకృష్ణుని రాయబారము.

కురుపాండవుల మధ్య తాను వెదఁజల్లిన విరోధబీజములు మొసలెత్తి, పెరిగి, పెద్దవై మహా దారుణమయిన కురుక్షేత్ర యుద్ధమునకు మూలకందమైనవి. శ్రీకృష్ణుని తంత్రము ఫలవంతమయినది. మంచి తరుణము వచ్చినది. దాయభాగవిషయమయి భారతయుద్ధమాసన్నమయినది. సంధి చెడి భారత సంగ్రామమే ప్రవర్తిల్లినఁ దన కమిత లాభమని చక్కగా గ్రహించెను. కురుపాండవులకుఁ బోరాటము కల్గి యెవ్వరు

గెల్చినను దనకు నష్టము వాటిల్లకుండునట్లు లెక్కలు వేయసాగెను. ఇరు పక్షములనున్న మహావీరులు చచ్చుటయే యతని యభిమతమయ్యెను. ఎవరు గెల్చినను నధిక నష్టముతో గెల్తురని విశ్వసించెను. జేతలుగూడ మిగుల బలహీనులుగా నుందురని నమ్మెను. అట్టివానిని దనచేతిలో నుంచుకొని కీలుబొమ్మలవలె నాడింప నేర్తునని నెఱనమ్మెను. అందుచే తనే యెటీగి యెటీగి సౌప్తికవధ కంగీకరించి, పాండవ సాత్యకులం దక్కఁ నెల్లర నశ్వత్థామబాటిం బడద్రోసెను. సాత్యకి నచ్చిన బంటు కాకున్న సౌప్తికవధలోఁ బేరులేకుండఁ బోయెడివాఁడే. దీని నంతయు గూలంకషముగఁ జర్చించియే యాదవమహావీరులను యుద్ధములోనికి రానీయలేదు. సాత్యకి చేకితానులుచక్కఁ యాదవవీరులెవ్వరు పాండవ పక్షమునఁ జేరరారైరి. కృతవర్మ విందానువిందులు నారాయణ గోపాలు రుదక్కఁ నితరు లెవ్వరు కౌరవపక్షమునకుఁ బోలేదు. సత్యభామావివాహ సందర్భమున గృతవర్మ శ్రీకృష్ణునకుఁ బగయయ్యెను. అందుచే నాతఁడు కౌరవులం గలసెను. విందానువిందులు పాండవుల పినతల్లి బిడ్డలయ్యుఁ బాండవ విద్వేషులు. దాన వారు కౌరవులం గూడిరి. నారా యణ గోపాలురనే శ్రీకృష్ణుండు యుద్ధమునకు నెసకొలిపి పంపెను. ఈ నారాయణ గోపాలురు మిగుల బలవంతులును, బొగరుబోతులును. శ్రీకృష్ణుని తిరస్కరించుటకు వెనుదీయనివారు. ఇందుచే నిష్టమువచ్చి నట్లు మారణము చేయవచ్చునని తలంచి కుతంత్రముఁబన్ని వారలను గౌరవబలంబును జేరఁబంపెను. ప్రద్యుమ్న, గద సారణచారుధేష్ణ సాంబాదులు కురుక్షేత్ర యుద్ధమునకు దిగినయెడల నా యుద్ధ మట్లుండె డిదికాదు. కురుక్షేత్రయుద్ధమున పాండవులు విజయులైనను మిగుల దుర్బలులైరి. జయము నామమాత్ర జయమైనది. చతురంగబలమా లేదు. వీరులా లేరు. ఉత్సాహమా బంధునాశముచే నశించినది. పుత్రమారణ ముచే దిగులేర్పడినది. తత్కారణంబుచేఁ బాండవులు శ్రీకృష్ణుని నవస రము వచ్చినప్పుడుగూడ ధిక్కరించుటకు శక్తిసామర్థ్యములు లేక యుం డిరి. ఇట్టి పాండవులను శ్రీకృష్ణుఁడు తనచేతిలో నుంచికొని యాడిం చుట మిక్కిలి సుకరమైనది.

మొట్టమొదటినుండియు, బై, జెప్పిన కారణములచే శ్రీకృష్ణునకు సంధి చెడ, గొట్టవలయుననియే తలంపు. భారతమున శ్రీకృష్ణుడు సంధికై పోవువేళ, జెప్పినవాక్యము లాలింపుడు.

ఉద్యోగపర్వము తృతీయాశ్వాసము

''ఆసుయోధను ముక్కున నావిగలుగ,
బుడమి నీకీడు గావున, బోరకలుగు
నేను గయ్యపుశకునము లెన్నియేని
కంటినీవనుత్సాహివి కా,గవలయు.

చతురంగ బలంబుల నాయితంబు, గావించుచు దొరలం బురికొల్పి కొనుచు నాలస్యములేక సమరమునకు సన్నాహంబు సేయుచుండ వలయు.''

భీమసేనుని బురికొల్పుటకు, గూడ నీయుద్దేశ్యమేమూలకారణము. ద్రౌపది నూరార్చు సమయంబున, జెప్పిన సూక్తులకు, గూడ నీతలంపే ముఖ్యహేతువు. ఆయా ఘట్టములు చదివిన సర్వము బోధపడకమానదు.

కౌరవసభలో సంధి విషయము ముచ్చటించునపుడు సైతమేపద్ధతి నవలంబించిన సంధి తప్పకచెడునో యాపద్ధతి నవలంబించియే మాటా డెను. రాయబారి సంధి పొసగించుటకు వలయు కారణములను నుడువ వలయునుగాని తనపక్షమును ముందుగ మితిమీటి కొండాడుట ధర్మమా? తన పక్షపువారి యందున్న మంచిని గోరంతలు కొండంతలుగా నుపన్యసించుట లెస్సయా ? ఎదిరి పక్షమునన్న చెడుగు గోరంతలు, కొండంతలుగా నిందించుట మేలా ? ఈ ఫక్కి సంధి, గూర్చుటకా ? చెడ, గొట్టుటకా ?

ఇక సంధి నియమంబులను గూర్చి చర్చింతము. పాండవులు కృష్ణుని ముఖంబున నైదూళ్ళనడిగిరి. ఆ యయిదూళ్లేవి ?

1, మాకంది 2. వారణావతము 3. కుశస్థలి 4. వృకస్థలి 5. మరియేదేని యొకయూరు. ఈ యూళ్లెట్టివి ? ఎవ్వరివి ? ఇందు మాకంది వారణావతంబులు పాంచాలరాజ్యములోనివి. కుమారాత్త్ర ప్రద

ర్మనానంతరము కౌరవ పాండవులు ద్రుపదునిఁ జావఁగొట్టి లాగికొని గురుదక్షిణగా ద్రోణాచార్యునకిచ్చిరి. మూఁడవదియగు కుశస్థలి కర్ణుఁడు యాదవులనొడిచిపుచ్చి గుంజుకొన్నది, కర్ణుని స్వార్జితము. సంధి కుదురుటకె కృష్ణుఁడీయూళ్ళడిగి యుండునా! ఈయూళ్ళపై దుర్యోధన చక్రవర్తికిఁ బెత్తన మేమియుండును? ఎట్టులనేని యీ యూళ్ళను దుర్యోధనుఁడీయ నిష్టపడిన, గర్ణద్రోణులు కౌరవపక్షమునుండి చీలిపోవచ్చునను నాశతో వేసినయెత్తు. ఎత్తు సాఁగలేదు. ధర్మజుడు గురుధనాపహరణంబునకు జంకఁడయ్యెను. మొండి దుర్యోధనుఁడు సంధి కుదరనీయలేదని ప్రాకృత లోకమాడుచుండెను. ఏమి చిత్రమోకదా! నీతిపేత్త భీష్ముఁడు వాయెత్తలేదు. ఎప్పుడు నితండు మతకరియుఁగపటియేకదా?

శ్రీకృష్ణుఁడు యుద్ధమును నెట్లునడిపించెను? రణనీతి గంగఁగలిపి ధర్మజునకు విజయముఁ జేకూర్చెను. భూరీశ్రవునివధ, ద్రౌణవధ. కర్ణవధ, దుర్యోధనవధ ఇవి యన్నియు నతిహేయములును, నింద్యములును, యుద్ధప్రారంభమున నేర్పఱచికొన్న నియమములకుఁ బూర్ణవిరుద్ధములును.

యాదవ ప్రళయము

కురుక్షేత్రయుద్ధ సమాప్తితో భారతవర్షంబున శ్రీకృష్ణుని యాజ్ఞ సుగ్రీవాజ్ఞయైపోయినది. దానిచే యాదవులు కన్నుఁగానరైరి. మిన్ను మన్ను నెఱుంగరైరి. కావరమెగఁదట్టెను. పోసరించిరి. ఈ యప్రతిహతాధికారము యాదవ జాతిపతనహేతువైనది. ద్వారకాపురమంతయు కౌండికమయమైపోయెను. పానగోష్ఠులు మదస్థానములు క్రిక్కిరిసెను. జారత్వము హెచ్చెను. మద్యపాన మపరిమిత మయ్యెను. చీకులమ్మినంగడులు విస్తరిల్లినవి * ఆచార్య తిరస్కారము చెలరేగెను. ఏకలవ్యుఁడు రణనిహతుండయినను. దత్సంబంధికులు తరుణముసకయి వేచియుండి, ద్వారకను జుట్టిముట్టియేయుండిరి. భారతవర్షమునంతయు

---

* భారతమౌసల పర్వములోని యీ పద్యములఁ దిలకింపుఁడు 29, 29, 40, 57, 93, 66.

నదిమిపట్టియుంపఁగల్గిన శ్రీకృష్ణుఁడు యాదవులను మర్యాదాబుద్ధులను జేయఁజాలక నీరవుఁడయ్యెను. నిర్వీర్యుఁడయ్యెను. యాదవ కుమారులొడలు తెలియక మత్తులై, సముద్ర తీరమునకుఁ బోయి చెడఁ ద్రావి, లేనిపోని పోరాటము కల్పించుకొని కొట్టుకొని చచ్చిరి. ఏకలవ్య సంబంధికులు సమయము దొరకెఁగదాయని సముద్రతీరమునఁ గనిపెట్టుకొనియుంటిరి. యాదవులు నిశ్శేషముగాఁ ద్రెళ్ళి రణరంగమునఁ బడియున్నప్పుడు బభ్రువొక్కరుఁ డాదారుణ రణరంగమున నతికరుణముగా నేడ్చుచుఁ దిరుగుచుండ బోయఁడొక్కఁడు దొంగపోటునవానిఁ దెగటార్చెను. ॥ శ్రీకృష్ణుఁడు రుక్మిణిని బలవంతముగా నెత్తుకొని పోయినప్పుడు, కోపమును బట్టఁజాలక శిశుపాలుఁడు ద్వారకపైబడి, యీ బభ్రుపు భార్యనే హరించి, కొంపోయెను.

యాదవ ప్రళయానంతరము శ్రీకృష్ణుఁడతి దుఃఖముతో నొక చెట్టునీడఁ బరుండియుండ నింకొక బోయఁడు, తీవ్రబాణ హతునింజేసి ప్రాణములు హరియించెను. శ్రీకృష్ణుని వధకు మన పూర్వులు కట్టుకథనొకదానిని సృజించి సమాధానముఁ జెప్పజూచిరి. గాని, బభ్రువధకు నెట్టి సమాధానమును జెప్పఁ బ్రయత్నింపరైరి. సమాధానము లేకపోవుటం బట్టియే యాదవ కాంతలను ద్వారకపురినుండి కృష్ణానుమతంబున నింద్ర ప్రస్థపురంబునకుఁ దోడ్కొని గ్రీడి పోవుచుండఁగా బోయలు చుట్టముట్టిరి. ముసలివాఁడయిన యర్జునుండు గాండీవమును మోపెట్ట నేరడయ్యె. బోయలు విస్తారసంఖ్యగల వారగుటచేతను, దానొక్కఁడగుట చేతను, రక్షణీయులు స్త్రీబాలవృద్ధ జనం బగుటచేతను, గలవరపడి క్రీడి గాండీవము మోపెట్టనేరక యుండును! దీనింగనిపెట్టిన బోయలు పెచ్చుపెరిగి యాదవ కాంతలను నిలువు దోపిడి చేసిరి. ఇంతతోఁ దనియక కొంతమందిని లేపదీసికొని పోయిరి. మరికొంతమంది తమంతతామే లేచిపోయి చెంచువాండ్రతోఁ గాపురంబునకయి యడవులకుం బోయిరి. ఇట్టి కులావమానముతో శ్రీకృష్ణుని యవతారము ముగిసినది. అధిక


॥ 72 మౌసల పర్వము.

రాజ్యతృష్ణచే బలవద్విరోధము సంపాదించుకొన్న వారి యంత్యకాలమును నిరుపద్రవముగమ, సుఖముగను గడవ నేర్తురా ?

భారతకాలమునాటికి సాంఘిక పరిస్థితులు చాల దాఱుమాటైనవి అనులోమ వివాహములు విశంకటముగా జరుగుచుండెను. ఒక నిదర్శనము జూపింతుము. చంద్రవంశ క్షత్రియుడయిన ముద్గలుని సంతానము బ్రాహ్మణులైరి. బ్రాహ్మణులేకాదు. నాల్గుకులములవారైరని భాగవతము చాటుచున్నది. నేటికిని ముద్గల గోత్రజులు బ్రాహ్మణులయందుగలరు. ముద్గలుని పుత్రుడైన దివోదాసుని వంశమునందు ద్రుపదుడు జన్మించి క్షత్రియుడుగనే యుండెను. ముద్గలుని కుమార్తెయయిన అహల్యవంశమందు గృపాచార్యుడు పుట్టి బ్రాహ్మణుడయ్యెను. అహల్య గౌతముడను బ్రాహ్మణుని బెండ్లియాడి బ్రాహ్మణ సంతానమును గన్నది. తేలినసంగతి యేమి ? కృపాచార్యునకు దల్లివైపు చుట్టములు పాంచాలురు. కృపాచార్యుని చెల్లెలయిన కృపి ద్రోణాచార్యుని బరిణయమై యశ్వత్థామను గాంచినది. ఒక్కవంశమునందు బుట్టిన పాంచాలురకు రాజ్యముండి తనకు లేదనియే కాఁబోలు నశ్వత్థామకు పాంచాలురపై నంత దురాగ్రహము. బ్రాహ్మణుండయ్యు క్షత్రియత్వము బూనుట కిదియే కారణము. దీని ఫలితమే కాఁబోలు నతని హృదయకార్శ్యముగూడ. చదువరులకు సుకరంబుగ నుండుటకై ద్రుపద కృపాచార్యుల వంశ మిటఁ బొందుపఱచుచున్నాము.

బ్రహ్మపురాణమునుబట్టి.

శ్రీకృష్ణుని వంశవృక్షము.



శ్రీకృష్ణుఁడు, యుద్ధవుఁడు, ఏకలవ్యుఁడు అన్నదమ్ముల బిడ్డలు; బ్రహ్మపురాణము సుభద్రను బలరాముని తోఁడ బుట్టువుగాఁజెప్పుచున్నది. భాగవతపురాణము శ్రీకృష్ణుని తోఁబుట్టువుగాఁజెప్పుచున్నది. ఇందేది నిజంబో కదా. వంశవృక్షములనైన బురాణములు సరిగా నీయఁజాలకున్నవి. త్రికాలవేదులయిన మునులుచెప్పుటచేతఁ గాఁబోలు.

ద్రుపద కృపాచార్య వంశవృక్షము.

ముదలుఁడు

దివోదాసుఁడు

మిత్రాయువు

చ్యవనుండు

సుదాసుఁడు

సహదేవుఁడు

సోమకుఁడు

సుజన్మకృత్తు

నూర్వురు కొడుకులు

పెద్దవాఁడు జంతువు

కడచూలు ద్రుపదుఁడు

ద్రౌపది.

అహల్య (గౌతముడు)

శతానందుఁడు

సత్యధృతి


కృపుఁడు, కృపి

కృపి ద్రోణాచార్యుని బెండ్లియయ్యె

అశ్వత్థామ

సగోత్రజులుకూడ దమలో దాము పెండ్లిచేసికొను నాచార మున్నది. సాత్యకి వంశమందు బుట్టిన సత్యభామను శ్రీకృష్ణుడు పెండ్లియయ్యె.

వంశవృక్షము.



కర్ణుడు సూతుడేనా ?

ఇందునుక గర్గుని బురాణములు, భారతము సూతుడని వచించు చున్నవి. ఈ కింవదంతిని నాధారము చేసికొని యనేక గాథలు బయలు దేరినవి. కాని భాగవతములో జెప్పబడిన వంశవృక్షమును నిట బొందుపఱచుచున్నాము. దానిబట్టి చూడ గర్గుని పెంపుడు తండ్రియైన యతిరథుడు చంద్రవంశక్షత్రియుడైనట్టు పొడకట్టుచున్నది. ఈ చిత్ర మేమియో కర్ణుడు సూతపుత్రుడను ప్రవాద మేల బయలువెడలినదో దుర్గ్రాహముగా నున్నది. పుట్టిననాటినుండియును గర్ణుడు దురదృష్ట వంతుడే.

(యయాతి కొడుకు అనువు సంతతి)

చంద్రవంశము.

రోమపాదుఁడు

|

చతురంగుఁడు

|

బృధులాశ్వుఁడు

|

బృహద్రథుఁడు

|

బృహన్మనస్సు

|

జయద్రథుఁడు

|

విజయుఁడు

|

ధృతి

|

ధృతవ్రతుండు

|

సత్యకర్ముండు

|

అతిరథుఁడు

|

కర్ణుఁడు

భీష్ముడు

ఆసేతు శీతాచలము భారతవర్షమునందలి హిందువులు భీష్ముని స్వార్థ త్యాగియనియు నీతివేత్తయనియు నేటివఱకుఁ గొనియాడు చుండిరి. కాని యింతకపటి, యింత పక్షపాతి భారత యోధులందు మఱి యొకరు గన్పట్టరు. దక్షిణ గోగ్రహణ సమయంబున నర్జునుండు గోవు లను మరలింప బయటఁపడినప్పుడు పదమూఁడు వర్షములు పూర్తికాలే దని దుర్యోధనుని నమ్మకము. అందుచేతనే గోగ్రహణంబు జరిగినది. భీష్ముఁడు దీనినెఱింగి యియ్యకొనియెను, నిజముగఁ బదుమూఁడు సం వత్సరములు చెల్లిపోయినయెడల భీష్ముండు దుర్యోధనునకు గోగ్రహ ణమునకుఁ బూర్వమే వినిపించియుండును. అట్లు జరుగలేదు. పదు మూఁడేండ్లు పూర్తియయ్యెనేయని తాతను దుర్యోధనుడు ప్రశ్నించి నపుడు మహా నీతివేత్తయగు భీష్ముఁ డేమిసమాధానముఁ జెప్పెనో చూడుఁడు.

*సీ॥ రెండవయేట నొక్కండధిమాసమి
ట్లైక్కిన యన్నెల లెల్లఁగూర్చి
కొనఁ బదుమూఁడు హాయనములు దప్పక
నిన్నఁటితోడనె నిండెనంత.

ఈసిద్ధాంత మెచ్చటిదో బోధపడదు. అధిక మాసములయొక్క యుద్దేశ్యమేమి ? సౌరమాసము ప్రకారము సంవత్సరమున కుండదగిన రో॥ 365-6 గంటలు చంద్రమానములోని పండ్రెండు మాసములు గూర్చినఁ గొఱవడిన దినములను బూర్తిచేయుటకేకదా యేర్పడినది ? అట్టిచో నాయధిమాసములను బ్రత్యేకించి లెక్కపెట్టి దొంగలెక్క సిద్ధముచేసి భీష్ముఁడు దుర్యోధనుని మోసపుచ్చఁజాలెను. ఇట్టి సంప్రతి నెచ్చటను బుట్టియుండఁడుకదా,

---

* విరాటపర్వము, చతుర్థాశ్వాసము 232వ పద్యము.

అతికపటియై కర్ణుని నర్థరథునిగా నిరూపించెను. నిజముగ గర్ణుని నిరసించి, నిరుత్సాహుని జేయు తలంపే లేనియెడల, గర్ణుని నతిరథ శ్రేష్ఠునిగాజెప్పి, వానికింగల్గిన శాపాదులచే నిర్వీర్యఁ డగుటచేఁ జేయఁదగినంత యుద్ధము జేయఁ జాలడని చెప్పవలసి యుండు, ఎటిఁగి యెటిఁగియే పాండవులకుఁ దోడ్పడ నెంచి యీ పద్ధతి నవలంబించెను. ఆంపసెజ్జపై భీష్ముండు పడియుండఁగా జూచుటకునై కర్ణుఁడు వెళ్ళియున్నప్పు డిరువురకు జరిగిన సంభాషణము జూడుఁడు.

రాధ.

రాధ లిరువురున్నట్లు పురాణాంతరములయందుఁ జెప్పఁబడియున్నది. ఒక రాధ నందునిచెల్లెలు, కృష్ణుని మేనయత్త. రెండవ రాధ కృష్ణుని సయ్యాటకత్తె; కీలారులందలి చెలిమికత్తె. ఈ రాధయే మహా భక్తురాలనియుఁ గృష్ణుని పరతత్వమహత్వముఁ గనిపెట్టిన జాణయనియు భక్తులచే వర్ణింపఁబడినది. నామసామ్యముంబట్టి యొడఁబెఱుంగని భక్త కోటిచే నిరువురు నొక్కరుగాఁ జేయఁబడిరి. ఇట్టిది యింకొక యుదాహరణ మిత్తుము. చంద్రవంశమున దశరథుండను రాజొకండుకలఁడు. ఈతనికి శాంతియను కుమార్తె కలదు. ఈయమనే ఋశ్యశృంగునికిచ్చి పెండ్లిఁజేసిరి. సూర్యవంశమున శ్రీరాముని జనకుఁడయిన దశరథుఁడు కలఁడు. మతిమాలిన భక్తులు నిరువురను నొకటిఁజేసిరి. శాంతను సీత యాడుబిడ్డను జేసిరి. ఆడువారి పాటలలోని కెక్కించిరి. ఇట్టి ప్రమాదము లెన్నెన్ని కలవో యెవ్వడెఱుంగును ?

ధృష్టద్యుమ్నుడు.

భారతము వీనిని శ్వేతజాతుండనియు, నయోనిజుఁడనియు వచించుచున్నది. అయోనిజులు శ్వేతాంగులే. ఈ యయోనిజులు చిర కాలమునకుఁ బూర్వము గ్రీకులయందు నొక తెగగానుండిరి. అయోనియన్ సముద్రమనియు, నయోనియన్ దీవులనియు వీరి పేర నేటికిని సుప్రసిద్ధములై యున్నవి. కావున భారతవర్షమునకు ధృష్టద్యుమ్నుఁడు దత్తపుత్రుడని యూహించు చుంటిమి.

ధర్మజ భీమార్జునులు మూవురు కుంతీదేవి పుత్రులేనా ?

పృచ్ఛాసుతులనఁబడు ధర్మజ భీమార్జునులు మూవురు పార్థులని పిలువంబడక, యొక్క యర్జునుఁడే పార్థుఁడని పిలువంబడుటచేనర్జునుఁ డొక్కఁడే కుంతిపుత్రుఁడని కొందఱు వాదించుచున్నారు. భారత వీరుల చరిత్రలో బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారీవాదమును మొలకెత్తించినారు. తమ వాదమును బలపఱచికొనుటకుఁ బెక్కు కారణము లిచ్చియున్నారు. ఇది యిట్లుండ బ్రహ్మపురాణములో యయాతి వంశమును జెప్పుటలో "కృష్ణద్వైపాయనుఁడగు వ్యాసులా వైచిత్ర వీర్యక్షేత్రంబున, మాత్యనియోగానుసారంబున ధృతరాష్ట్రుఁడు, పాండుఁడు, విదురుఁడు ననువారలను బుట్టించెను. ధృతరాష్ట్రునికి గాంధారి యందు నూర్గురు పుత్రులు పుట్టిరి. అందు దుర్యోధనుఁడు జ్యేష్ఠుఁడై యెల్లరకు ప్రభువై యుండెను. పాండునకు ధనంజయుఁడు, నాతనికి సుభద్రయందు నభిమన్యుడు, నాతనికిఁ బరీక్షీతుండును బుట్టిరి," అని వర్ణింపఁబడెను, దీనింబట్టిచూడ ధర్మజ భీములు కౌంతేయులుగాని, పాండవేయులుగాని కానియటు పొడకట్టుచున్నది. ఒకవేళ పాండునకుఁ గృతకపుత్రులేమో ! ఆకాలంబునఁ గృతకపుత్రులు ధర్మసంతానముగనే పరిగణింపఁబడిరి.

సూతపురాణము

చతుర్థాశ్వాసము.

మొత్తకోళ్ళు

చెవిటిదేవుఁ డొక్కఁడు పాప చెవులదేవుఁ
డొకఁడు లోకపాలనఁ జేయు చుందురట్టి !
యెటులఁ బ్రార్థింపవలయునో యెఱుఁగరాదు
భక్తకోటికిఁ బ్రాణాల పైకీవచ్చె.

అఖిల భువన సంవ్యాపకుఁ డంచు బుధులు
నుడువుచుందురు నినుఁగూర్చి నోటినిండ
నదియె నిజమైనచోఁ దీర్థ యాత్రలెల్ల
భగవదపచారములు గావె పరమపురుష ?

పరమ సుశీలఁ బాలసుని పాలొనరింతువు మూర్ఖురాలినో
పరసుని పాలుఁజేసెదవు స్వామి ! యిదేమి ? ప్రపంచ మెల్ల దు
ర్భరతర దుఃఖభారమున ప్రుగ్గుచునుండఁగఁ గాంచి యెంతయో
ముదిసెదవా ? యిట్లైననిను భూస్థలి నమ్మెడు వారలుందురే ?

పాఠకా ! యనంతర కథావిశేషంబు, నిరవశేషంబుగా విన్పింతు
సావధానుండవై యాలింపుము.

నా గోడు

బాల్యమిత్రుల విహితుల బంధుజనుల
గూడి సుఖముగాఁబుచ్చితిఁ గొన్ననాళ్లు
కాని యేలొకోక్రమముగాఁ గష్టమగుచుఁ
బుట్టినూర నుండఁగ బుద్ధి పుట్టదయ్యె.

తుదకొక నాఁట నేదియును దోఁచక యూరకయుండలేక నె
మ్మదిఁగను పొంచె సూతముని మండను నాశ్రమభూమికేగి, కొ
న్నిదినములందె యుండి బహు నీతివిశేషములన్ గ్రహింప న
భ్యుదయము గల్గునంచుఁ దలపోయుచుఁబైనము నిశ్చయించితిన్.

బలసి బూజుపట్టిన యోగ వాగ్గలపుడె
చేతఁగైకొని యోర్మితోఁ జికిలిచేసి
తూర్పురేక లారకముందె తొంచరించి
మెదలకుండ బయలుదేరి చదలబాట.

దవ్వని యెంచకేను జనుదారిని లేవలిగాడ్పు తెమ్మెరల్
టివ్వున మోముదూసి చన టిచ్చను బొందితి నెంతయేని నా
కొవ్వమి, యేదియెట్లయిన నోపికపెట్టి మనంబు తాయిగా
నవ్వినువీధిఁ బోయితి నవాంబుదముల్ మెయిసోకుచుండఁగా.

మింటిత్రోవ నీగతిఁజని మిహిరుఁడల్ల
ప్రొద్దుమలమీఁదికెక్కక మున్నె గుదుని
పర్ణశాల నొక్కెడ నానవాలు పట్టి
గంగయొడ్డున దిగినాఁడ నంగవైచి.

చతుర్థాశ్వాసము

అప్పటికప్పుడే సూతర్షి తనకుటీరంబు ముంగలఁగల జగతిపై నల్లని యిట్టికశాసంబుఁ బఱచి కూర్చుండి నన్నుఁగాంచి, దరహసితవదనుండై, కన్నన్నరమ్మని పిలువ, సామీప్యంబునకు నేగి, సాష్టాంగ దండప్రమాణంబు లాచరించి, కూర్చుండ నన్నుఁగాంచి కుమారా! శుష్కభూత శరీరుండవైతివేల? యన నేనును గాద్గద్యంబు బయటఁ దోఁపనీక యిట్లంటి.

పరమసాధ్వి నీలీరాగ వతి కళత్ర
మఱఁగ మునిచంద్రమతిపోయె నందుచేత
నిటుల శుష్కించి శుష్కించి యెండిపోయి
శల్యగతజీవినైతిని జావలేక.

ఈ యువంతంబు గురువరుం డాలకించి తాత్కాలిక ముఖవికారంబు పొడకట నూరకుండి తుదకు.

మఱగిన జాయ మానవతి మాన్యచరిత్ర దివంబుఁ జేరఁగా
మఱుగుట మానరాదయిన మానకచేసెడిదేమి? సౌఖ్యమే
మఱుగును గాన లోఁబొగుల మానుచుఁ బెద్దలత్రోవఁబోవుచున్
దురటిలఁబోక చూడు సుఖ దుఃఖములన్ సమభావమొప్పఁగన్.

సుఖదుఃఖములు 'కావడికుండలు' దీని నెటింగి మెలంగిన లగ్గగు నన్ననేనును జింతదేటి, కుత్తుకబంటి శోకమును దిగమ్మింగి, పోయివచ్చిన కార్యంబు సర్వంబు నివేదించి జన్మభూమి దుర్దశాకథనంబు వినిపించి, పురాణకథాశ్రవణకుతూహలుండనై యిట్లు ప్రార్థించితి.

కథాప్రారంభము

శ్రీకృష్ణ చరితంబుఁ జెప్పవే సర్వంబు
పుట్టు పూర్వములన్ని పొందుపరచి
తలిదండ్రు లెవ్వరో ! దాయాదు లెవ్వరో !
తాత ముత్తాతలు భ్రాత లెవరో !
ఎచ్చోట జన్మించి, యెచ్చోటఁ బెఱిగెనో
పెట్టి పెంచినవారి పేరు లేవొ !
ఎలప్రాయ మెచ్చోట నేరీతిఁ గడపెనో !
యెవరితోఁ బోరెనో యేదికోరి !

చుట్ట పక్కంబు లెవ్వరో సూడువార
లెవ్వరో ! రాజ్య తంత్రంబు నెవరిఁగూడి
యెట్లు సాగించెనో ! ఫల మేమి వచ్చి
పడెనొ ! యవసానదశ యెట్లు కడపినాఁడొ !

ఆ పెంపుఁ బసిగాపుఁ బూఁబోండ్ల పాలిండ్లఁ
బుణికి పుచ్చని దొండు పుట్టఁబోదు
రేఁబవళ్ళనకుండ ప్రేపల్లెలో ప్రేఁత
గడపఁ ద్రొక్కనియిల్లు కానరాదు
పిన్నయై వెన్నంటి వెన్నంటు పంటులఁ
గెలకకుండిన దొండు కలుగఁబోదు
"రార ! పోరా"యంచు రాకొట్టి పిల్వని
పడుచొక్కతైనఁ గన్పట్టఁబోదు

పోకముడి విప్పనీయని పోఁకలాఁడి
రైకముడి విప్పనీయని సాకులాఁడి
బళిర! యుండరైరంట వ్రేపల్లెయందుఁ
గృష్ణు పోకిళ్ళచే నిది యెంత నిజమొ!
వరుస వావులు లేక వ్రేపల్లెనున్న
యట్టి మగవాండ్రు అంకుటాండ్రై రటంచు
సాటి లోకులు వాయెత్తి చాటుచుండ్రు
కృష్ణు పోకిళ్లచే నిది యెంత నిజమొ.

మౌనీశ్వర! చెప్పంగదె!
బోనము తినలేని పాల బుగ్గలనాఁడే
తా నత్తమిల్లె నందురు
మేనత్తగు రాధఁగూడి మేలటికమునన్.
గొల్లఁడందురు కొందఱు గొల్లగాఁడు
యాదవుండను వార్ష్ణేయు డందు రితని
గద్దెపై నెక్కరానట్టి క్షత్రియుండ
టందు రింకఁగొందరు తెల్పరా? నిజంబు.

పొగరు విలుకాండ్ర గమికాండ్ర మొగముఁదన్ని
చాలఁగైచాపు లందుకోఁ జాలునట్టి
యేకలవ్యున కీతని కేలపుట్టె
జన్మవైరంబు సంయమీశ్వర! వచింపు.

ఇదియది యననేల? శ్రీకృష్ణ చారిత్రంబున మీ రెఱింగిన యంత వట్టి మూలముట్టుగఁగల గుట్టుపట్టులఁ జెప్పరే యనవుడు సూతర్షి యత్యుత్సాహంబున నిట్లు చెప్పఁదొడంగెను:

మిహిర బింబముఁగప్పు మిడుత దండునుబోలె
నార్యులు దండెత్తి యాక్రమింపఁ
బొరిపుచ్చఁజాలక యరికట్టనేరక
ప్రాలేయ భూధర ప్రాంతభూమి
'ద్రావిడమన్నీలు' త్యజియించి యందుండి
మధ్యదేశముఁజొచ్చి మాటుపడుచు
పంచబంగాళమై పొంచియుండిన సేన
గుదికట్టి యందందుఁ గూర్చి పెట్టి

చిన్నిరాజ్యంబు లెన్నియో సేకరించి
యేలుకొనుచుండ్రి వారు దోర్బలమెఱయ
వేరమియు నొంటరములేక బెట్టుతోడ
కాలవై పరీత్యమునకుఁ గళవళించి.

పుండ్రహైహయ చైద్య భోజాంధకదశార్హ
సాత్వత యదువృష్ణి జాతులెల్ల
మధ్య దేశమునందు మహిత బలాఢ్యులై
యాతి బాధలులేక యేలుకొనఁగ
మాగధుండైన దుర్మదవైరివీరభం
జనపటిష్ఠుఁడు జరాసంధ విభుఁడు
సార్వభౌముండయి జనరంజకముగ నే
కాతపత్రముగాఁగ నవనియెల్ల

నేలుచుండ నార్యులు భీతి యినుమడింపఁ
తేటిపాటఁ జూడఁగలేక దినదినంబు
కుటిల దుస్తంత్రములు పన్ని కొన్ని యెటులొ
వీనిఁ దెగటార్పఁ దలపెట్టి వేచియుండ

కొండలచుట్టు నేర్పుమెయిఁ గోటనుగట్టి గిరివ్రజంబునాఁ
గొండొకపత్తనంబు ననుకూలముగా విరచించి దానిలో
నుండి బృహద్రథాత్మభవుఁ డోడక రాజ్యముఁ జేయుచుండె దో
శ్చండిమ జాతివైరులసు జంపుచు నింపుచుఁ గీర్తి యెల్లెడన్

ఆ గిరివ్రజపురికి రహస్యపథము
కల దొకండందు నెవ్వైనఁ గాలువెట్ట
దుందుభులు మ్రోగుఁ దమయంత తూఁటుగట్ట
నెల్లరికి వారికాకెల్ల నెఱుకపడఁగ

దేవీ పూజారహితుఁడై
పావనుఁడై విప్రభక్తి పరతంత్రుండై
యేవేళ నీతిదొరఁగక
భూవలయము నేలుచుండెఁ బోడిమినతఁడున్.

యాదవపాదపంబునకు నంధక సాత్వత వృష్ణిభోజులున్
మీఁద దశార్హవర్గమును మిక్కిలి కొమ్మలు వీరలెల్లరే
భేదములేక యెల్లపుడు వేడుకతో మధురాపురంబులో
వాదులు పుట్టకుండఁ బరిపాలనఁజేతురు ధర్మబద్ధులై.

రాజ్యకాంక్ష వీరలు మధురాపురంబుఁ
జేరుటకు ముందరణ్యాని జీవనంబు
సల్పుచుండెడివారు దోశ్శక్తి నమ్మి
వ్యాధవృత్తినిఁ జేపట్టి వాడికల్గి.

యోజింప యదువృష్ణి భోజాంధకాదుల
రాజవంశమువారు భోజకులులు
రాజయ్యె నందుచే భోజకులుండైన
యుగ్రసేనుండు యథోచితముగ
కంసాదు లాతని కన్నబిడ్డలు దేవ
కీదేవి కంసపృథ్వీదయితుని
పినతండ్రి దేవకజనపాలకుని బిడ్డ
యైనప్పటికిఁ గంసుఁ డామె సాఁకు
చుండె నుగ్రసేనుఁడు వృద్ధుఁ డోపకున్కి
రాజ్యభారంబు వహియించెఁ బ్రాజ్యలీలఁ
గంసభూజాని మధురఁ జీకాకులేక
ప్రజల గాపాడుచుండె దోర్బలముపేర్మి.

బాంధవకోటి మెచ్చ నతి వైభవ భాసురలీలతో జరా
సంధుఁడు ధైర్యశాలియుఁ బ్రశస్త గదారణ శౌర్యశాలియున్
సింధురవైరివిక్రముఁడు చేసెను బెండ్లికొమార్త లిర్వురన్
బంధురబాహుశాలియగు పార్థుఁడు కంసునకిచ్చి పేర్మితో.

వినుము వసుదేపుఁడు కులము పెద్దయయ్యె
సకల యాదవ వార్ణేయ జాతులకును
నతిపురాతన సంప్రదాయమ్ముచేతఁ
గాని బాహుబుద్ధిబలమ్ము కలిగికాదు.

వైరి సంహతిఁ గడతేర్ప బలములేక
దేశము జయింపఁ దంత్రముల్ తెలియలేక
యౌర ! పదుముగ్గురను బెండ్లియాడె నాతఁ
డొండు తోఁచక యూరకే యుండలేక

చతుర్థాశ్వాసము

భోజవంశ్యులకును యాదవులకు నెపుడు
లోని పగలును బయలి చెల్మిలును గల్గి
యొకరినొక్కరు లో నమ్మ కుందురెందు
దురభిమానంబు నీర్ష్యయుఁ బఱగుచుండ.

జనబాహుళ్యము కలుగుట
జనపతి తమ వంశమందు సంభవమగుటన్
జనులను మెచ్చకమురితోఁ
జనుచుందురు భోజకులులు సంభ్రమపరులై

కృతవర్మయు నక్రూరుఁడు
శతధన్వుండును బ్రసేన సత్రాజిత్తుల్
పతులై భోజాంధకులకు
నతులగతిం దోడుపడుదు రవనీపతికిన్.

పెండ్లియయ్యెఁ బన్నిద్దరఁ బెళ్లిమంచు
భోజకులముతో వియ్యంబుఁ బొందఁగోరి
జంకక పదుమూఁడవసారి శౌరసేని
మరులు పురికొల్పఁ బెండ్లికుమారుఁడయ్యె

ఓవనివారలుందెగడ నుబ్బరికించుచు భోజవంశ్యుఁడౌ
దేవకుకూర్మి బిడ్డయగు దేవకిదేవిని బెండ్లియాడె, ధా
త్రీవరుఁడైనయట్టి వసుదేవుఁడు భోజుల ప్రాపుగల్గినం
చీవిధిసంతసిల్లుచు నభీష్టములన్నియుఁ దీరునంచొగిన్

కట్ట! దేవకిమెడఁ దాళిబొట్టుగట్టి
నపుడె తన కురిత్రాడంచు నఱయఁడయ్యెఁ
గంసుఁడేమందుఁ జిత్రంబుగాదె? చెపుమ!
యెప్పుడేపని యెటులౌనొ యెవ్వఁడెఱుఁగు?

బావను జెల్లెలిఁగంస
క్ష్మావరుఁడనుకంపఁ జీర సారెలనేనొ
ప్రోవిడి యరణంబిచ్చి మ
హా విభవముతోడ వారి నంపెడివేళన్
తేటికొన్న డెందములతోఁ దేరిచూచి
తేరుపై నెక్కి వారలేతేరదారి
వారినవ్వారిగా ఘర్మ వారి పట్ట
సేదదేర్చికొనంగఁ బ్రస్వేదముడిపి

తెల్లనియెండ వీడ్వడుచు దేవకియున్ వసుదేవ కంసులున్
జల్లని చెట్టు నీడ వెవఁ జల్లఁగ హాయిగఁ దేరుతిగ్గి య
ల్లల్లన విశ్రమింప నడయాడుచు నందఱు చెల్లక్రిందకున్
మెల్లనపోయిపోయి విరమించిరి యచ్చట నింతలోపలన్

సమయంబునకై నిరీక్షించి, వెన్నాడి వచ్చుచు దట్టంపుఁ బొదల నట్టనడుమ నడంగి,

ఆకాశవాణీయనుకొనఁ
గూఁకలనిడె నార్యతాంత్రికుఁడొకఁడు "కంసా!
యీ కాంతాష్టమగర్భము
పోకార్చెడి నిన్న"టంచుఁ బొడఁగట్టకయే

ఈ మాటలు చెవింబడిన వెంటనే యులికిపడి కంసుఁడు-

కొంచించి యేమిచెప్పక
యించించుక నమ్మినమ్మి యేమయినసరే
వంచించి చెల్లెలిని మా
యించన్ మది నిశ్చయించె నేమనువాఁడన్

కుటిలకుంతలఁజూచి కుటిలాత్మకుండయ్యెఁ
గుటిల ప్రచారముల్ పెటిలుచుండ
శాతోదరినిజూచి శాతసత్పథుఁడయ్యె
శాతాసిఁబాపంబు సల్పనెంచి
వక్రాలకంగాంచి వక్రమార్గుండయ్యెఁ
బ్రక్రమనయమెల్లఁ బాడువార
చపలాక్షిఁ బొడగాంచి చపలభావుండయ్యెఁ
గృణపణవృత్తికిఁజొచ్చి యపనయింప

స్వార్థమెంతటి పెడదారి పాలుసేయుఁ
దోడఁబుట్టినయామెను దోడునీడ
యైన యామెను దరవాయి యలుకతోడ
గొప్పతరవారిఁజేఁబూని కూల్పనెంచె

అంతటఁ గంసుని ముఖ్యాలక్ష్యం బుపలక్షించి వసు
దేవుఁడడ్డంబు సొచ్చి దీనస్వరంబున,

సిరి సంపత్తులు, భోగభాగ్యములు దాసీదాస సంతానముల్
మెఱుపుందీవలు నీటిమీది బుడగల్ మీసాలపైఁ దేనియల్
పరమార్థజ్ఞులు వీనినమ్మి యెపుడున్ బాపంబు గావింపఁబో
వరుసుం తేనియుధర్మదూరులయి బావా ! నీవు చింతింపవే.

తల్లిమాటునఁ బెఱిఁగిన పిల్ల, బేల,
వాలకం బెఱుఁగని గోల యేల ? చాల
వాలుకందోయి కన్నీటి జాలువెడల
బాల బొరిపుచ్చఁబాడియే జాలిలేక

మంగళాభ్యంజన మహిత కేశంబుల
నట్టొట్లుపడుట మానంగలేదు,
అగురు కెంజిగురాకు నవఘళించెడునట్టి
యడుగుల పారాణి యాటలేదు
పచ్చబ్రాల్తలనుండి పడుటచే నైనట్టి
పసుపు బట్టల నేని పాయలేదు
క్రొత్త పెండ్లికొమార్త కొంగ్రొత్తగాఁబొందు
మందాక్షమైనను మానలేదు.

పెండ్లిపీటలపై నుండి పెళ్ళగించి
యత్తవారింటి కంపెద నరణమిచ్చి
యంచు గొనివచ్చి చెల్లెలి నక్కటకట!
గొంతుగోయుట ధర్మమా చింతమాని?
కావునఁ గరుణింపవె యొక
త్రోవను జూపింతుదాన దొలఁగునునీకున్
బావా! ప్రాణభయము మటి
దేవకిజీవంబునిల్చుఁ దికమకలేలా?

బిడ్డలు పుట్టినయప్పుడే
యడ్డంబులు చెప్పకుండ నర్పించెదనే!
సొడ్డులు తలపెట్టక నీ
వొడ్డారింపకయె ప్రోవు ముగ్మలిననినన్
భోజకులైకభూషుఁడు ప్రభూతముదంబున నాలకించి యం
భోజముఖిన్ సహోదరిని ముగ్ధను నూరక చంపనేల? యీ
యోజ నుపద్రవంబుడుగు చుండిన నంచుఁ దలంచి వెంటనే
వాజులఁబూన్చి తేరుపయి బావను జెల్లెలిఁ బెట్టితోలుచున్

చతుర్థాశ్వాసము

అత్తవారింటి కిర్వుర నంపి, తిరిగి
వచ్చి కంసుండు తల్లడ పాటుఁదొరఁగి
కొంతకాలంబు మధురలోఁ జింతలేక
యుండ నఖిలమాదమఱచి యొక్కనాఁడు
వసుదేవుఁడు తొలికాన్పును
గసిగందును దెచ్చియీయఁ గంసనృపుండున్
గసిమసఁగం జేయూడక
పసిపాపను నిచ్చి చెప్పె వసుదేవునితోఁ:

ఈ పాపని మూలంబున
నాపత్తులు నాకు నేమి యరుదెంచును? పోఁ!
పోఁ! పాపనిఁ గైకొని నే
నీపనిఁ జేయంగనేర నెట్లయిన సరే!

అని చెప్పి కంసభూజాని నసుదేవునిఁ బంపివైవ, నేనాఁడు కంసుండుదరిపడి. తనకుఁ బ్రాణోపద్రవంబుఁ గలుగఁజేయునో; యేనాడు తనకన్నబిడ్డనుఁ దనకుగాకుండఁ జేయునో యను భయంబు నిరంతరంబు పీడించుచుండఁ జేయునదిలేక—

ఆనక దుందుభి భయమును
మానక శోకాగ్ని దగ్ధమానసుఁడగుచున్
మానవనాయకుఁ జంపఁగ
దైనందిన మధికకుటిల తంత్రుండగుటన్
చక్కఁగఁ గంసుఁ డిదియెటీఁగి
గ్రక్కున వసుదేవుఁబట్టి కారనుబెట్టెన్
గ్రుక్కిళ్ళు మ్రింగ సతితో
వెక్కసమైనట్టి కోప వేగముచేతన్

గర్భవతిగాన, జెఱసాల, గాపువెట్టి
కన్నబిడ్డను ప్రుంచించి కత్తివాత,
ప్రాణభీతిని సర్వంబు, బాపికొందు
ననుచు నట్టహాసంబుతో నతడు పల్క-

మనంబు సంచలింప సంశయగ్రస్తుండై యిట్లు తలంచెఁ:

అష్టమగర్భంబనునటి
స్పష్టముగా నేను విన్నవాఁడనో లేదో!
కష్టము నాకేటికి నా
యిష్టము వచ్చిన తెఱఁగున నే, జరియింతున్

బూమెలు చెప్పఁగ నేలా?
యేమనుజుని నమ్మనేల? 'యేపుట్టను నే
పామున్నదో' యెవ్వఁడెఱుఁగు?
ప్రామిసి యన్నంత నేమి పై బడునంచున్?

గొల్లరు మన, దలిదండ్రులు
నల్లరనెల్లరను బట్టి హతమొనరించెన్
జెల్లాచెదరై పోయిన
యుల్లము కుదుట, బడఁగంసు, డుగ్రుండగుచున్.

అంత గొన్నాళ్ళు చనిన యనంతరమ్మె
చెఱను దేవకి ప్రసవించె, జిన్నికృష్ణు
డొంగప్రొద్దున నెల్లరు డొంగినపుడు
కావుకావంచు మార్మ్రోగె, గారయెల్ల

తల్లిదండ్రులు శోకమోదములఁబొంది
వీని బ్రదికించు పెటులంచుఁ బిటికిఁబడఁగఁ
గడకు వసుదేవుఁ డారాట ముడిగ పిదప
నొక యుపాయంబుఁ దలపోసి యొదిగి యొదిగి
కావలివారిఁ గట్టికొని కాళుల సంకెల లూడ్చిపుచ్చి యా
త్రోవకు నడ్డమౌ యమున తోయములం దిగి, పాటిరేవులో
నావలిగట్టుఁజేరెఁగద యానక దుందుభి నెత్రుకందుతోఁ
గేవల పుత్రమోహమునఁ. గ్రిందును మీఁదునుజూడకుండఁగన్

నెత్తురుకందును తొమ్మున
హత్తించికొని వసుదేవుఁడరిగె నిశీధిన్
బిత్తరపడ కడవింబడి
యెత్తిన యీ పుత్రమోహ మెంతకుఁదగదో?

నందగోపకుండు బృందడగ్గఱికాన
వల్లవులను గూడి పల్లెఁ గట్టి
యాలకదుపులెన్నో యార్జించెఁ గొల్లఁగా
సొమ్ములన్ని తనకు సొమ్ముఁగాగ

ఎచ్చట జూచినంబసులె యెచ్చట జూచినఁ దొట్టుపట్టులే
యెచ్చట జూచినన్ గదుపు లెన్నియొమేపు కిలారి మూఁకలే
పచ్చని బీళ్ళపైఁ బరుగు వారెడి చక్కని కోడెదూడలే
ముచ్చట గొల్పుచుండు వనభూముల నందునిపల్లెయంతటన్.

గోరాడు గుట్ట మెట్టల
గోరాజులు బటువుగుబ్బ కొమ్ములచేతన్
గాఱలు తిరిగిన మెడలును
గాఱునలుపు మూపురములు గలిగి కడంకన్

పుల్లావు లొకవంక బుల్లు మేయుచునుండ
నల్లావు లొకవంక నములుచుండ
కఱియావు లొకవంక గాడివద్దను మేయ
దోరావు లొకవంక దొడ్డినుండ
మసరావు లొకవంక గసవు మేయుచునుండ
మైలావు లొకవంక బాలుపితుక
వెల్లావు లొకవంక బేరెమేగుచునుండ
బట్టావు లొకవంక బయట నిల్వ

పొందుకల్గి నందుని యాలమందపట్టు
దోసతోట్టు చేయు గందోయి విందు
బాడికదుపులు కొదలేక పాడియిచ్చు
దమకు దమవారికిని వెక్కసమగురీతి
కడలుచేయని కోడెలు కాలుద్రవ్వి
మోరవంచి అంకెలిడ మార్మ్రోగ దొడ్డి
కట్టు కారుపెయ్యలు తోక లట్టెమెత్తి
మెడలు సారించి మూచూచు మేతమాని

తలుగులమోపు, చిక్కములు డామెనలున్ మొగముట్టుచుట్టలున్
బలుపులు, కట్టుగుంజగుదిబండలు, పెన్ సెలకోలకట్టలున్
బలుతలత్రాళ్ళు, మువ్వమెడ పట్టెలు, బందము, లెన్నిమెన్నియో
కలిగిన నందగోష్ఠములు కన్నులపండువుసేయు నిత్యమున్

బడుగుక్రేపుగాని చెడిపెపెయ్యయుఁగాని
గోనయావుతెవులు గొంటుగాని
కరటువంజగాని కనమువందునకైన
నందునాలమంద యందునెందు

చతుర్థాశ్వాసము

అతని ధర్మపత్ని యశోద యనెడి యామె
యాడుబిడ్డను బ్రసవించె ననుటతెలిసి
యాత్రపాటుతో బిడ్డను నదిమికొనుచు
నేమియో తలంచికొనుచు నేగెనటకు
వెలుగుకోటలేని ప్రేపల్లియకునేగి
కదలకుండ సుంత మెదలకుండ,
బొంచి పొంచి పోయి పురుటాలిపొదిగిళ్ల
బిడ్డనుంచి, యామెబిడ్డ,గొనుచు

కటికచీకటిలో దారితెలియనిచే నిట్టటులడిగిపోయి
తుట్టతుదకెట్టులో మరల యమునదాటి చెఱసాల బ్రవేశించి,
యాడుచంటిపాపను దన పుటిమాలికిచ్చి యేమియెఱుంగని
వాసఁబోలెఁగాళ్ళకు సంకెళ్ళు తగిలించుకొని నందు నిమురించు
చుండె. ఇంతలో జెల్లెలు ప్రసవించినమాటఁ గావలివారివలనఁ
దెలిసికొని కంసుండు గారాగృహంబున కరుదెంచి చెల్లెలు కంట
దడపెట్టి వలవల వాపోవుచున్నను సరకుసేయక పసికూనను
బలవంతముగా విసరి లాగికొని యట్టె యాకసమున కెగురవైచి
కత్తివాత కెఱఁజేసి యగిడి చనియె. ఇంకనచ్చట ప్రేపల్లెలో—

నందునింటను గృష్ణుఁడా నందగరిమఁ
బెరుగుచుండెఁ బెరుఁగుఁద్రావి వెన్నఁదినుచు
నామెతగమేను మిసమిస లాడుచుండ
నేమితక్కువ కలవాని యింటబిడ్డ?

నందగోపకు చెల్లెలు నాతిమిన్న
రాధయనునామె ప్రేమైక రసముతొలుక
సతత మల్లారు ముద్దుగా సాఁకుచుండె
ముద్దుకృష్ణుని దుండగంబుల సహించి

ముద్దుకృష్ణుండు క్రమముగాఁ బెద్దయగుచుఁ
గొంతెకృష్ణుఁడై యావుల వెంటబడుచుఁ
గానలన్నియుఁ దిరుగుచుఁ గాయనేర్చె
నెటులఁ ద్యజియించుఁ గులవిద్య నెవ్వఁడేని ?

మందకట్టుఁదప్పి మర్యాదలనుదప్పి
మందఁగాయనేర్చె మందలందు
మందకాయువారు మందెమేలమ్మంచ
మందలందునేర్చె మాటలెన్నో

నందుం డా ప్రేపల్లియ
కుందొర యటె లేక లేక కొడుకొక్కఁడటే
దుందుడుకు పనులు నేర్వక
మందునివలె నెట్టులుండు మర్యాదలతో ?

గారాపుబిడ్డఁ డగుటన్
మారాములు పెక్కఁజేసి మఱిమఱియెన్నో
పోరాములు గూర్చికొనియె
నారామలతోడఁ గృష్ణుఁ డభిరాముండై

ఒకొక్కనాఁడు కొంతెకృష్ణుండు చెలికాండ్రనుగూడి
యమునానదీతీరంబునఁ బిల్లంబులు దాల్చి తిప్పకాయయై—

చ తు ర్థా శ్వా స ము

గోపికలు నెత్తికుదురుపైఁ గుండలుంచి
కొనుచు యమునాజలముఁదెచ్చికొనుచునుండ
నొక్కయమ్మునఁ గుండకు బొక్కవెట్టి
నీరుకారనీ కప్పుడే నిల్పునొకట

మందలకడనుండియుఁ దాఁ
బెందలకడ రాఁడిదేమి వేడబమనుచున్
వందురు నెప్పుడు ముంగిట
ముందల మేనత్తరాధ ముటిముటిపడుచున్

ఇంటికి వచ్చిన వెంటనె
తుంటరి; మేనత్త రాధ తొందరపడి వె
న్నంటుచు "నాయన్న జడిసి
కొంటివె" యని బుజ్జగించి కొంపోయివెసన్

ఆవు పెన్నతో నొడలెల్ల నలమి తోమి
గోరుపెచ్చని నీర్వోసి కోఁదుడిచి
యగురు సాంబ్రాణి పొగవెట్టి యప్పుడపుడె
"రార! నాయన్న!" యని చెప్పి రాధ యంత

ఆవునేతిలోఁ బొరలించి నట్టి కూర
గాయలాఱురసంబులు గల్గు మేళు
వంటకము సిద్ధపఱచి స్థాపడఁగబెట్టి
కడను గూర్చుండుఁ కృష్ణుండు గుడుచునపుడు

యాదవుండమ్మె యదువంశ మందుఁబుట్టి
గోపకునియింట వర్ధిల్లు గొల్లఁడమ్మె
దానిచేత గోపకులు యాదవులుగారు
యాదవులు గోపకులును గా రఱసిచూడ

యదువంశాంతర్గతమయి
పొదలిన వృష్ణికులమందఁ బుట్టుటచేతన్
బదిలుఁడు శ్రీకృష్ణుఁడు భూ
విదితుఁడు వాసుదేవుఁడనెడి పేరన్ వెలసెన్

ఇట్లు శ్రీకృష్ణుఁడు వైశవక్రీడారతుండై నందగోష్ఠంబు
లఁ దిరుగువేళ—

రాధ యనుగోపబాలికా రత్నమొర్తు
నవ్యతారుణ్యలావణ్య దివ్యగాత్రి
నందు మందఁగీలారి తనమ్మునందు
మెలఁగుచుండును సర్వదా మిట్టిపడుచు

కాలగతి వేపల్లెలో నంచుని యాలమందలో నొకరిత్తో
నొకరికిఁ బొత్తుకుదుర రాధాకృష్ణు లిర్వురు నీడుజోడై వైశవ
క్రీడల నిరంతరంబు ప్రొద్దులు పుచ్చుచున్న కతంబునఁ బరస్ప
రానురాగంబంకురించి తృణతృణ ప్రవర్ధమానం బగుచుండ—

ప్రొద్దుపొడుపుమొదల్ ప్రొద్దు గ్రుంకువఱకుఁ
జిన్నికృష్ణరాధలకట్టె చెలిమికల్గి
యొకరినొక్కరు విడనాడి యుండలేక
తనిసి వింత సుద్దులు చెప్పుకొనుచునుండ్రు

ఈరములనుదూరి యేటితీరముఁ జేరి
చెట్టునీడ నిక్కఁ గట్టులెక్కఁ
ప్రణయమగ్నులగుచు రాధికాశ్రీకృష్ణు
లాడుకొందు రెవరు చూడకుండ

చ తు ర్థా శ్వా స ము

మువ్వకోడెల మెడనూలి మువ్వలులియ
మురువునడచేత మొలనూలి మువ్వలులియఁ
దమ్మితూఁడుచే నదలించి తఱుముకొనుచు
వచ్చు రాధ శ్రీకృష్ణుని పజ్జకెపుడు

వెన్నెలకారునం జెలఁగి వెన్నెల నవ్వున వెన్నుఁ డొక్కచో
వెన్నెలరేల రాధఁగొని వెన్నెలకుప్పల నాడియాఁడి యా
వెన్నెలపుల్లలో యనఁగ వీడక జోడునుగూడియాడుచున్
వెన్నలదొంగ రాధయును బృందఁ జరింతురు బద్ధరాగులై

ఇఱుకు గుబ్బలమధ్య యిటికి పిసాళించు
పుంజాలదండ చన్నొనలఁజిక్కఁ
పుంజాలదండలోఁ బువ్వాటలాడెడి
పులిగోరు పతకంబు గులకరింప
తొడవుగా నిడినట్టి మెడనిండ మెలివడ్డ
గురివెందపేరులు గునియుచుండ
పచ్చరాల్ దాపిన యచ్చగుండుల సరుల్
మిట్టుగుబ్బలమీఁద మిడిసిపడఁగ

నడ్డబాసయు ముంగెఱ నటమటింపఁ
గాలియందెలు గల్లురు గల్లురనఁగఁ
జొక్కపుందీవి రాధిక చొక్కుచుండుఁ
దనదు సోయగంబునుజూచి కొనుచుఁ దనిసి

తుఱుము విదల్చుచున్నపుడు తొంగలితుమ్మెదఱెక్క వెండ్రుకల్
పిఱుఁదులమీఁద జారిపడి పెక్కుటి మిట్టిపడంగ ముంగురుల్
మురువుమొగంబుమీఁదఁ బడ ముద్దులమూటనుగట్టు రాధికా
తరుణి హరించుఁజూపరుల ధైర్యము పుత్తడి బొమ్మలాగునన్

ప్రొద్దుపొడవక మునుముందె పొరలిలేచి
దూపుముడిలోన విరిపూలు తుటిమి, తుటిమి
చెలఁగి చిన్నికోలను రాధ చేతఁబట్టి
తోలుకొనిపోవు నామంద దొడ్డినుండి

జాఱుపయ్యఁటనట్టె సవరించు నెపముచే
వలుఁదపాలిండ్లఁ గన్పఱచుచుండు
కందోయి మూసికో కలదు చిత్రంబంచుఁ
బూదుమారంబులో ముంచియెత్తు

గుమ్మపాలను దెచ్చి కోకొమ్మ నాసామి
యనిపాలదుత్తను నందియిచ్చు
కనుగొమ్మ నే నెవ్వరినొ యంచుఁ గనుమూయు
వెనుకగా తొమ్మిలు వెన్నునాన్చి

తెలిసియో తెలిసికొనకో కలికిమిన్న
దొంగకృష్ణుని ప్రేమంబు దొంగిలింప
జగములన్నియు దిగ్రమింగఁ జాలుజాణ
కందచందము లెన్నియో యట్టెచూపు.

మిట్టుగబ్బిగుబ్బల మొనల్ మీటి చింపు
ననుచుఁ జనుకట్టును దొడిగి కొనుటమాని
పైఁట చెఱఁగున తొమ్మిల పట్టుఁగప్పుఁ
బుట్టి మెఱుఁగఁబోమిటువంటి పొదుపులాఁడి

రాగములేని రాధ యనురాగము క్రొన్నన సాగుచుండఁగా
రాఁగ ముదంబు కృష్ణుని సరాగములాడెడి కోర్కెపుట్టఁగా
రాగముఁదీయుచున్ సుమపరాగము పై విదలింపఁ బట్టుకో
రాఁగ మురారి, యుందకయె ఱాఁగతనంబున దాటు జాణపై

చ తు ర్థా శ్వా స ము

వెన్నుఁడు రెండుచేతులను బిల్లనగ్రోవిని గావిమోవిపైఁ
బన్నుగఁబెట్టి మైమఱచి పాడుచునుండఁగ బూవుఁబెత్తులన్
గొన్నిటిఁదెచ్చి వంశమునకుం గయిసేయుచు రాధ మాయమై
మన్ననమాలి పూఁబొదల మాటున డాఁగిలిమూఁతలాడెడిన్

కొండగోఁగులపూలు కొండె సిగం జుట్టి
కొండాడుచుండు మా కొండఁడంచు

నెమ్మికుంచియఁ దెచ్చి నెత్తిపైఁ గుదిరించి
కుదిలించి యూఁగించి కులుకులాడు

బుట్టకొమ్మలో బుక్కాము విరఁజిమ్మి
"యేర ! మాధవ!" యంచు నెత్తిపొడుచు

బొండుమల్లెలదండ దండ చేతికిఁగట్టి
దండంబు నిడుచుండు దండనిల్చి

పూనిగొల్లెత వాతెఱ పానకంబొ !
పూవుఁదేనియయో ! యిచ్చుఁ బుక్కాలింత
కలవిగాకుండ, నాపోవు నామతించి
జాజిపూవుల పొదరింటి చవికెయందు,

కేతకీ కుంజంబు క్రేవల కేగితే ?
చెక్కాళ్ళపై నుండెఁ జిన్ని గీట్లు
వకుళావనీజంబు వద్దకుఁ బోయితే ?
మొగమెల్లఁ బుప్పొడి పులుముకొనియె
క్రొమ్మావిగున్నల క్రొన్ననల్ కోసితే ?
యెంతో నీ మునిశ్రేఱు లెట్టివడియె
ముండ్లతీవెలుగల్లు పొదరిండ్లు దూరితే ?
చెదరి నీకీర్తంటు చిక్కువడియె

నొక్కచోటను నీవు కూర్చుండలేవె ?
కాలు కుదరదే నీకెందు? బాలయంచు
చిట్టివ్రేలితో మెల్లగా జెంపమీటి
ముద్దుకృష్ణుండు రాధను బుజ్జగించు

కర్ణికారముదెచ్చి కర్ణయుగ్మంబున
సొగసుగా గీలించి సొక్కచుండు

మెట్టదామరదండ మెడనిండ దిగవైచి
ముసిముసి నవ్వులో ముసుగుచుండు

కలువపూవులపేరు కలకంఠి సిగచుట్టు
జాజికుండగ జుట్టి సంతసించు

పొగడొందు క్రొందావి పొగడపూవుల సరుల్
మణిబంధమున జుట్టి గొణుగుచుండు

మోముదమ్మిపై బుప్పొడి బొట్టుపెట్టి
యూగు నెమలియీకలజూచి యురలినవ్వు
ముద్దుకృష్ణుని రాధిక ముద్దులిడుచు
మెలగు బృందావనీవీధి మేనుమఱచి

రోమాంచలముచేత రోమంధములు మాని
నిలువుగ్రుడ్డున నాలు నిలిచియుండ
కాళింది బేడిసమీలెల్ల నెదురెక్క
వేలంబునకుజేరి వినుచునుండ

గంధమాకుల డిగ్గి కాలాహితండంబు
నిలువునఁ బడగెత్తి నిలిచియుండ
వ్రేపల్లెలోనున్న వ్రేతలు గుదికట్టి
పనిపాటలను డించి వచ్చుచుండ

చ తు ర్థా శ్వా స ము

చాల విరిపూలు జలజల రాలుపొగడ
నీడలోనఁ ద్రిభంగిగా నిలిచియుండి
మురళి చేఁగొని విశ్వ సమ్మోహనముగఁ
బాట పాడును దనరాధ ప్రక్కనున్న
ప్రొద్దున మేలుకాంచి నవ మోహిని రాధఁ దలంచికొంచు వే
చద్దిని వెన్నతో మెదిపి సాపడి మెల్లననూదు గ్రోవినిన్
దద్దయుఁబట్టికొంచుఁ దన దారిని మంచకుఁబోవు నెప్పుడున్
ముద్దియఁయైన రాధనెటి ముద్దుమొగంబునుజూచు కోర్కెమై

వాగరమ్మల వలె నను
రాగాతిశయమ్ము చేత రాధాకృష్ణుల్
భోగాభోగముల మఱచి
యోగీశ్వరులట్టులుందు రొకపై మెపుడున్
ఇంటికడ మంచకడ రాధ కృష్ణమూర్తి
కన్నుదోయికి నిండారఁ గానుపించుఁ
గృష్ణునకు రాధమయమమ్మె నీజగంబు
పగలురేలను భేదంబు పాసిపోవ

బృందయంత గోగోపికా బృందమెల్లఁ
గృష్ణమయమై కనుంబడు నెల్లయపుడు
రాధికాచకోరాక్షి నేత్రయుగమునకు
నొండుగనరాదు శ్రీకృష్ణు డొకఁడుదక్క
ఓరంత పొర్లిపొర్లికొండే
యూరంతయుఁ దిరిగితిరిగి యుబలాటముతో
గోరంత భయములేకయె
కేరింతలనింటి కరుగుఁ గిలకిలనగుచున్

ముక్కు గోళ్లుబికించి మోరెత్తుముడిగిబ్బ
నఱచేతి దెబ్బతో నదిమిపట్టు
కాల్దగ్గివ్విపోరాడు కారుగిత్తలనొత్తి
యొక్కఁడే పోరాట ముడుపుచుండు

అంకెవేసెడికోడె యంకెవేసిన ముట్టి
తెగియించి చెవిఁబట్టి తెచ్చునొకఁడె
కాళ్ళబందెముదూసి క్రేళ్లువారెడినట్టి
బదరించియొక్కఁడే పట్టితెచ్చు

ఒరులు సేయంగనేరని బిరుసుపనుల
నెన్నియెన్నియోచేయుచు నెన్నరాని
మిత్రకోటిని గడియించి మెలఁగు ననవ
రతము, కృష్ణుండుయౌవనా రంభవేళ

జగజెట్టిచనుదేరఁ జలపట్టి పోరాడి
తనచల్లడముక్రింద ననుపుచుండు
బుసకొట్టునెలత్రాచుఁ బుట్టకల్గిననుండి
వెస బైటకునులాగి విసరికొట్టు
అలవోకకారుదున్నల కొమ్ములనుబట్టి
నిమిషంబులో వాని నిల్వరించు
ఎత్తైన నెత్తమ్ము లెగబ్రాకి గండభే
రుండకులాయముల్ రోయుచుండు
ఆకతాయి పనులనిట్టు లాచరించు
గోపబాలురతోఁగవ గూడిబ్బంద
నిండుమురితోడఁ జరియించు చుండు ననవ
రతము కృష్ణుండు యౌవనారంభవేళ

చతుర్థాశ్వాసము

వాసింపన్ శారద రజనులున్ బాండురజ్యోత్స్నచే ను
ల్లాసంబొప్పన్ వ్రజ తరుణులెల్లన్ బిసాళింప రారా
ప్రైసంతోసిల్లి మురహరుఁడున్ యౌవనారంభవేళన్
రాసక్రీడా చతురుఁడగుచున్ రాజిలున్ బృందలోనన్.

కారానిపోరాని గహన భూములనెల్ల
ద్రిమ్మరీఁడై దిమ్మ దిరుగనేర్చె
తెలినీట యమునలో జలకమాడెడి గోపి
కల కోకలను మూటఁ గట్టనేర్చె
తనతోడనాలమందలఁగాయువ్రేతలన్
జిట్టంటు చేతలన్ ముట్టనేర్చె
కొండాటముంగోరి కొంపకొంపలు దూరి
మిసిమివెన్నలముద్ద మెసవనేర్చె
కొంచెతనమేల రాకుండు గొప్పయింటి
బిడ్డకును జెల్లుబడి యుండ నడ్డమేమి ?
అవును గాదనువారెవరైన నుండు
వారె నిజముగా నొక గొల్ల పల్లెయందు

క్రమముగా శ్రీకృష్ణుండు పెఱిగి పెద్దయై చెలరేఁగి,

ఒకనాఁడు పెనుబండి నూడి కూలఁగఁదన్ని
నొకనాఁడు పెన్దార్చి నుక్కడంచు
ఒకనాఁడు సుడిగాలి నురలించియెగఁజిమ్మి
నొకనాఁడు కార్చిచ్చు నుమిసివైచు
ఒకనాఁడు గాడిద నోడించి పొరిపుచ్చు
నొక్కనాఁడాంబోతు నుసురుఁదీయు
ఒకనాఁడు యమునలో నుంకించి వెసదూఁకు
నొకనాఁడు రాకాసి మొకముఁదన్ను

వీనిఁ గనుచున్న రాధిక బేలుపోయి
దేవునంతటివాఁడంచు భావమందు
నమ్మి ముద్దుకృష్ణుని ప్రక్క నక్కియుండి
నిరతమాతని జపియించుఁ బరవశమయి

మరులు జడవేసి కైసేసి మరులు గొల్పుఁ
"జెన్నకృష్ణుండు" రాధిక చీర చెఱఁగు
గట్టిగాఁబట్టికొని, పోపుఁ గాలికొద్ది
మరులు జడఁద్రొక్కినటువంటి మనుజుఁబోలె

పసులను గాయఁబోయెడి నెపంబున మంచకు బోయికృష్ణుఁడున్
బసులనుగాయకుండఁ బొరపాటునన్నైనను, రాధఁగూడుచున్
దుసికిలుచుండెనంచువిని ద్రొక్కినలాడక మేనయత్త తా
ముసిముసినవ్వునవ్వుకొని మోదమునందుచునుండు రాధయున్

రాధికఁగూడిమాడి యనురాగమునన్ నిరతంబునున్ రసాం
భోధినిమగ్నుఁడయ్యుఁ దల మున్కలుగాఁ జరియింపుచుండియున్
మాధవుఁ డెంతమాత్రము, ప్రమత్తుఁడుగాక మనంబులో సదా
క్ష్మాధవుఁడైన మాతులునిఁ గంసునిఁగూర్చి తలంచె నీగతిన్

క్రోధపరీతమానసుఁడు క్రూరుఁడు భోజకులాభిమాన సం
బాధితుఁడైన కంసజన పాలుఁడు జీవముతోడ నున్నచో
గాధలు చెప్పనేమిటికి ? గల్గునె యోగము రాజభోగమున్
బాధలు తీరునే? తుదకుఁ బ్రాణముమీఁదికి రాకయుండునే

భోజ దౌర్జన్యవాహిని పొంగి పొరల
నానకట్టను వేయక యూఁగియున్న
బొంచి యాదవ ద్వీపంబు మించివైచు
నంచు నిరతంబు లోలోఁ దలంచుచుండు

సార్వభౌముండనని జరాసంధ విభుఁడు
సరకుసేయుటమానె నెవ్వరినిఁగూడ
వానిఁదెగటార్పకున్న లాభంబులేదు
పురుషకారంబు మానుట పోలదిపుడు

హంసడింభికసాళ్వనరక కంస దంత
వక్త్రశిశుపాల పౌండ్రక వాసుదేవ
దివ్యధానుష్కమణ్యేకలవ్య ముఖర
యోధులను గూడి వర్తించు చుండు నతఁడు

ఒక్కొక్కవంకఁ బెట్టుకొని యొక్కొక వీరవరున్ గ్రమంబుగా
నొక్కొక్కపట్టునందు సమరోర్వినిగూలిచి మాగధేంద్రునిన్
దెక్కలులేని పుల్గునొనరించి హరించుట యెప్పుఁగానిచో
దక్కునెరాజ్యభోగములు ? దక్కునె రాచరికంపుమన్ననల్ ?

కాని కథయొక్కటున్నది కదనమందు
నొంటరిగఁ బోరుసల్పుచో నోటమబ్బు
మాగధుఁడు దివ్యసేనా సమన్వితుండు
శత్రుభీకర యుద్ధ విశారదుండు

నిట్టలమైన నేర్పుమెయి నిత్యము మాగధవైరిపాతిరోఁ
జుట్టటికంబుఁజేసి రణశూరుల వీరులఁ బ్రోవుచేయుచున్
గుట్టుగ సైన్యసంపదను గూర్చుటమిక్కిలి రాజనీతి, యే
దెట్టులనైన సాయమగు నీపనిచేత దురంబుకల్గినన్

అంచుఁ గృతనిశ్చయుండయి యూవులించి
యప్పుడే యుద్ధవిడిలేచి యరిగె నింటి
కొకఁడె రాధకడకుఁబోక యొక్కనాఁడు
కార్యభారంబు మనసులోఁ గలఁతపెట్ట

చరణాబ్జ యుగ్మలాక్షారసం బొకమాటు
పగవారిక్రొన్నెత్రు వాఁకయొకట
ముగుద వాలుంజూపు మొత్తంబు లొకమాటు
వైరుల తూపుల బారులొకట
మదనరంగస్థలీ మండనం బొకమాటు
కదనరంగస్థలీ గరిమమొకట
కామతంత్రపరీత కార్యంబు లొకమాటు
రాజ్యతంత్ర రహస్య రాజినొకట

కలలు గనుచుండె రేలెల్లఁ గళవళించి
యన్యదుర్లభమైన కార్యంబుఁజేయఁ
బూన్కఁ గైకొన్నవాఁడౌటఁ బోహళించి
కుసుకుపట్టునే కార్యాతురునకు నెందు ?

దూరదృష్టియు, దివ్యదృష్టియుఁగల్గి శ్రీకృష్ణుండు
వెఁటనే బహుబాంధవ సంపాదనంబునకై నడుముకట్టికొని
బహుళ ప్రయత్నంబులఁ జేయసిద్ధపడి—

భోజక్షమానాథు పుత్రి రుక్మిణి చెట్ట
వట్టెను రాక్షసోద్వాహమందు
బూటకంబులు చెప్పి పొరపుచ్చి సత్యభా
మను వివాహంబాడె మరులుచూపి
విందానువిందుల ప్రియసహోదరి మిత్ర
విందను మెలపుతోఁ బెండ్లియయ్యె
నగ్నజిన్నృపుని నందన నాగ్నజిత్తిని
బరిణయం బాడెను బండెమొడ్డి

చతుర్థాశ్వాసము

నరకుఁ బొరిపుచ్చి దురమందు నరులుబెగడఁ
బెండ్లిపెండ్లంచుఁ బదియారు వేల రాచ
కన్నెలకుఁ దాళిబొట్టును గట్టివైచె
మధ్యదేశంబు బాంధవమయము గాఁగ

అతి భయంకరాటవులందు యమునయొద్ద
స్వైరవృత్తిని నిరతంబు సంచరించు
నాటవికకన్య కాళింది యనెడు నామెఁ
బరిణయంబయ్యెఁ దనవార లెఱుఁగకుండ

మద్రవసుమతీనాథు కోమార్తయైన
భద్ర గుణసముద్రను భూరి వైభవమున
మత్స్యయంత్రంబుఁ బడఁగొట్టి మహితశక్తిఁ
బెండ్లి పెద్దలు వెఱగంద బెండ్లియాడె

కొండగవులయందుఁ గ్రుమ్మరు భల్లూక
జాతి జాంబవంతుఁ జావఁగొట్టి
వానిబిడ్డ జాంబవతిని బెండిలియాడె
నడవిజాతి పొందు నాశఁజేసి

యాదవాన్వయులకును భోజాంధకులకుఁ
గలుగు వైమనస్యంబెల్లఁ దొలఁగిపోయె
రుక్మిణీ సత్యభామా సరోజ పత్ర
నేత్రల వివాహములచేతఁ జిత్రముగను

ఇట్లు గృహచ్ఛిద్రంబులన్నియు నుడిపికొని బలవంతుండై మంత్రవత్ప్రభావంబుచే నత్యుత్సాహంబుసంజెలఁగి, మిఁటికి మంటికిఁ దాళమువేయు నొచుచుండ,

మాగధు(డీయుచంతము సమ స్తము(జారులచే గ్రహించి యా
యాగడమేమి? యాదవునకా తలవంచుట మాగధుండు ? భూ
భాగమునన్ జరాసుతుని బాహుబలంబున కడ్డుగల్గునే ?
సాగునె యిట్టిచిత్రములు ? సాగునె యీ విపరీతకర్మముల్

ఓడుగోరు వెచ్చని నల్ల నొలసి ముద్ద
కట్టినట్టి కృష్ణుని యెమ్మొక పొడి యనెఁ
కుంకుమున బొట్టుపెట్టెవ(గొంకులేక
యలుగుసెలచేత జయలక్ష్మి యలికమందు

ఎవని(గా(దల పోసెనో ? యీ జరా త
సూజు? ఎవరిగా(దలపోసెనో మగధన్య
పుని బలంబుల? అడవి మూ(కనుచు నాత్మ(
దల(చెనో యత(డె నిజంబు(దెలిసికొనును

అంచు దుడనాయకులం బిలిపించి పణవధక్కాది ఘోషంబులచే భూనభోంతరాళంబు బీటలువార నతులచతు రంగపృతనావితాన పరీవృతుండై, కృష్ణునిపై దాడివెడలి నాల్గ హోరాత్రంబులు హోరాహోరింబోర యాదవ సైన్యంబులు, పంచబంగాళమై, వీటతాటమై, చెల్లాచెదరైపోవ, శ్రీకృష్ణుండు చేయునవిత్రక యాప్తబంధు సహితంబుగా బలాయితుండయ్యె. జరాసంధుడు మగిడినుగధం బ్రవేశించెను. శ్రీకృష్ణుండు విసుగువిరామము లేక, నిత్తెగిపాతిక సైన్యంబుల(గూర్చికొని, మరల యుద్ధప్రయత్నములు సేయుచుండ మాగధుండు వెండియు దండెత్తిపోయి పరాభూతునిం జేయఁ జేఁజిక్కక శ్రీకృష్ణుండు

దుసకిల్లెను. ఈకైవడి నిరువదివేలు లోడించి శ్రీకృష్ణునిఁ బలాయనసూత్ర పరాయణునిగాఁ జేసెఁ దత్కారణంబున జరా సంధుఁడు యాదవునిఁ బట్టుకొన నేరకపోయె. ఈ పోరిట్టు లేఁగుచుండ,

మధురాధిపుఁడగు కంసుఁడు
పృథు సైన్యంబులను గూర్చి కృష్ణుని నెట్లో
మధియించుట ధర్మంబని
క్రుధతోఁ దలపోయుచుండెఁ గుసలింతలతో

ఇది కనిపెట్టి నేర్పుమెయి వృష్ణికులుండిటు నిశ్చయించె నే
యదనునైనఁ గంసవసు ధాధిపుపైఁ బడుచున్ హతాత్తుగా
గుదియను దచ్చిరంబుఁ బడ గొట్టుచుఁ జుట్టలు రాకమున్నె త
ప్పదవిని నాక్రమించికొనఁ దప్పదు తప్పినఁ గార్యముంజెడున్
మాగధనృపాలకుం డనుమానపడిన
నతుల సైన్యంబుతోడ సాయంబువచ్చు
జగతి "నాలస్య మమృతమ్ విషమ్మనంగ
వినమె? పెద్దలనుడి రిత్త చనునె యెందు?

కృష్ణుఁ డీరీతిఁ దలపోసి కితవబుద్ధి
నన్నతో మధురకు నేగి యందుఁ గృష్ణ
నింటి దాసియైన త్రివక్ర యింటికేగి
ప్రేమతో నామెతో నొక్క రేయి కడపి
ఖలసంయోగమటంచు దానెఱిఁగియున్ గార్యార్థి శ్రీకృష్ణుఁ డా
కులపాటుం గనకుండ దాసియను సంకోచంబులేకుండఁ బు
వ్వులసెజ్జన్ గఱగించెఁ గుబ్జసుగడున్ ధూత్కారసీత్కారముల్
గళరావంబులు ధూత్కృతంబులు సెలంగన్ గామశాస్త్రజ్ఞుఁడై.

అనునయసూక్తులాడుచు రహస్యములన్నియు సంగ్రహించి కు
ఱ్ఱను మఱపించి మాటుపడి సాహసపద్ధతిచేత నన్నతో
జనపతి కొల్వుకూటమును జయ్యనచొచ్చి ప్రశాంతచిత్తుఁడై
సునిశితఖడ్గమట్టికొనుమన్‌దెగవైచె శిరంబురెండుగన్

సభికులాహారవంబులు సల్పుచుండ
భటులుచెదరి నల్దిక్కులు పాఱుచుండఁ
గొలువుకూటంబు గందర గోళమయ్యె
వాసుదేవుని సింహావంబుచేత

కలగుచు బొందుచున్ మధురఁ గ్రక్కున వీడుమఁగంసభీతిచే
వలసకుఁబోయినట్టి తమవారలఁ బిల్వఁగఁబంచికృష్ణుడున్
నెలవులు వారికేర్పఱచి నీతులుసెప్పి బహూకరించియే
యలజడియుండదంచు నభయంబునొసంగి ప్రమోదచిత్తుఁడై

పిమ్మటనుగ్రసేన పృథివీపతిఁదాతను బ్రీతిగద్దెపై
నిమ్మగనుంచి రాజనుచు నెల్లరకుంబ్రకటించి మంచినే
స్తమ్మగడించి కొన్ని దివసమ్ములపాటటనుండుచున్ స్వప
క్షమ్మును బెంపుఁజేసికొనె సాహసనేత్రుఁడుమంత్రవేత్తయై

పతివ్రతియాలకించి యతి పాపుఁడు యాదవుఁడెంతకార్య మీ
గతినొనరించి పోయెఁ గడగంట్లు సదా మముఁ జుట్టుముట్ట భూ
పతికిదియంతయుం దెలిపి వానినిజంపఁగఁజేతుమంచుఁ దా
మతికుపితాత్మలై చనిరి హస్తియుఁ బ్రాస్తియుఁదండ్రియొద్దకున్

తండ్రియగు జరాసుతుని చెంతకునుబోయి
బిట్టు కంబీనీకోడికఁ గట్టుచుండ
వెక్కివెక్కి యలందురి విభుని యాద
వుండుగూల్చిన విధమెల్ల బొగిలిచెప్ప

చ తు ర్థా శ్వా స ము

కన్నబిడ్డల దుఃఖంబు గంటఁజూచి
యల్లుఁడేకాదు పరమాప్తుడైన బంటు
నొకఁడు చంపెననుటచేత నుమ్మలించి
పల్కెమగధభూనేత కట్టల్క నిట్లు:

పదిదినములు చనకుండన్
దుదముట్టించెదను గృష్ణ దోర్బలలీలన్
విదళించెదఁ గనుగొనుఁడో
సుదతీమణులార నాదు శూరత్వంబున్

వందలకొలఁది యున్నారు భార్యలతని
కందటిని మిమ్ముఁబోలెనే నగతికలను
జేసిపుచ్చెద క్షణములోఁ జింతఁదక్క
పొడ్డుఁదీర్చెద నో కన్నబిడ్డలార!

అనుచు బుజ్జగించి తనయల నిర్వురలోనికంపి యతి రోషావేశంబున యుద్ధసన్నాహంబుఁ గావించి దిక్కులు పిక్కటిల్ల భూమి గ్రక్కదలఁ బ్రస్థానభేరి వేయించి,

నడగొండ లన్నట్టు లెడమీక నడతెంచు
గుడికొన్న పొగరేన్గు గున్నదండు
కాలిగిట్టలగాలి నేలఁబై కెగఁజిమ్మి
తేలిపేరెమువారు తేజిపౌజు
మిఱుమిట్లు గొనునట్లు మిట్టాడఁ గొఱమట్లు
దిటవుగాఁగలమేలు తేరిబారు
వీఁకమై రిపుసేన చీకాకుఁబడఁదూఁకి
పడనూకుజోకకాల్బంటుమూఁక

కల్గిదుర్జయంబైన మాగధన్యపాల
చంద్రచతురంగవాహినీ సముదయంబు
యాదవద్వీపమును ముంచునట్లు బయలు
దేరె దుర్వాద భండనోద్రేకగరిమ

వచ్చిన మాగధసైన్యము
జెచ్చెర యాదవులుగాంచి సిద్ధంబగుచున్
గచ్చలు బిగియించికొనుచు
విచ్చలవిడి వచ్చిపడిరి విద్వేషులపై

ఏటున కొక్కనిఁ గూల్పఁగఁ
బోటరియగు యాదవుండు పోపో యదియున్
వ్రేటా ! యని మాగధుఁడిదె
నూటికి నెలగంచుఁ జంపె నూర్వర నొకఁడే

సెలవింటిదెబ్బ నెత్తుటి
సెలయేరులుపాఅ మగధ సేనాసుభటుల్
సెలరేఁగి పగరనలుగుల
సెలచే గుదిగ్రుచ్చిసెలగి సెలఁగుదురంతన్

కోటానకోటులు కుప్పఁగూరఁగ గూలఁ
బంచబంగాళమై పాఅ రిపులు
వెన్నాడి మాగధ వీరాధివీరులు
పాఅదోలిరి యాదవ ప్రవరుల

కృష్ణుఁడీయోటమి నీక్షించి యన్నయా
బలరాముతోఁగూడి పాఅపోయి
యనతి దూరమునందు నలరు ప్రవర్షణ
గిరిఁజేరి డాగెఁ గందరమునందు

చ తు ర్థా శ్వా స ము

నిది జరాసంధ భూపాలుఁ డెఱిగి గిరికి
నగ్గి దాకొల్పనందుండి యన్నతోడ
మాగధునికంటఁ బడకుండ మాయమయ్యె
వ్రేత యిండ్లఁదిరుగు వ్రాఁత వెన్నడొంగ

విసివి జరాసంధ సార్వభౌముండు మరలి మగధ రాజ్యంబుఁ జొచ్చి మంత్రాగంబుఁ జేయుచుండె.

హంసదిచికులమ్మతి.

మాగధపృతనాధీశు లమాత్యవరులు
హంసదిచికులు రాజసూయాధ్వరంబు
జేయ సమకట్టి యుప్పుకై చీరియొక్క
బ్రాహ్మణుని బంపిరప్పుడు ద్వారవతికి

ద్వారకకేగి బ్రాహ్మణుడు పద్మదళాక్షుని దర్శనంబు దై
వారగజేసి పిమ్మటను వచ్చిన కార్యముదెల్ప శ్రద్ధతో
బాయుడువల్క నెన్నుదుల వక్కణియెల్లను నాలకించి లో
సారెకు నీగతిన్ దలచె సాధకబాధకముల్ మురారియున్

'వెదుకబోయిన తీవెయే పదములందు
దగిలె'నన్న సామెతరీతి ధరణీసురుడు
తంత్రమును నడ్పుచుండె హితమ్ముగోరి
సంశయింపంగ బనిలేదు సమయమంచు

వితర్కించి శ్రీకృష్ణుండు కొండొకసేపు మానమువహించి యెట్టకేలకు ధరణీసురునితో నిట్లు వచియించె:

ఓ ధరణీసురా! చని హితోక్తులు చెప్పుము మీదుధారుణీ
నాథునితోడ యాదవులనన్ దలలొగ్గరు పైరిపా థికిన్
గాథలు చెప్పనేల? యపకర్ష సహింపరు ప్రాణభీతిచే
సాధక బాధకంబు లొకసారి బరీక్షను జేయమేలగున్

ఉప్పఁదెమ్మంచు మీతోడఁ జెప్పెనోటు ! /
వింత విడ్డూర మిప్పుడు వింటిముప్పు
గోరుచెల్లను దమముప్పఁ గోరుకొనుచె
యనుచు మీరాజచంద్రుతో నాడఁదగును
మీరలు ధర్మమూర్తులరు మేమిఁకమాటలఁ జెప్పబోమదే
మారణభేరి చెప్పెడుసుమా ! యతిమాత్రము మాకు మారుగా
మారణకేళి నిక్కముగ మారణకేళి విచారమేల ? ని
ష్కారణయుద్ధమేమిటికిఁ ? గల్గునె లాభము దానఁజెప్పవే

కావున మీరు వెంటనే చని యీ యుదంతమంతయు మీ భూకాంతుల స్వాంతంబున కెక్కునట్లు లెఱిఁగించి, పోలిన తెఱంగున బుద్ధులు గఱపుఁడు. మీ ముక్కున నావియున్నం తవఱకుఁ బరులకు జంకి యుస్పెచ్చువారము మాత్రము కాము. ధర్మయుద్ధమున వీరశయ్యాసుఖ మనుభవింప నిచ్చించువార మనుఁడు. విప్రుండు లేచి వాసుదేవునివద్ద సెలవుంగైకొని ప్రయాణోన్ముఖుండయ్యె. అంత—

ఆనక దుందుభిసూనుం
డానక దుందుభివిరావ మతిభీషణమై
మానక ప్రోఁగుచునుండఁగఁ
బూనికఁ దన సేనఁగొంచుఁ బోరికి వెడలెన్

అంతకుమున్నె జరాసంధుఁడు చారులవలన శ్రీకృష్ణ రణప్రారంభ మెఱిఁగి, సమరోత్సాహంబున సైన్యముల గూర్చు కొని, హంసడిభకులకుఁ దోడ్పడ గంగాతీరంబున దండువిడిసి,

యాదవసేనకై యెకుసుసూచుచుండెను. కోలాహలంబుతో
యాదవ సైన్యంబు లరుదేర దోఃకంపూతినిరాసంబుగాఁ
బోరఁదొడంగెను.

అలమటఁ బొందకుండఁగ బృహద్రథపుత్రుఁడు వైరిసైన్యమున్
దలపడి పోరనొక్కఁడ వితాకును జెంద మఱొక్కచోట ను
త్తలపడి యాదవుల్ పఱపఁ దార్కొని హంసుఁడు యుద్ధమాడఁగా
విలయముఁజేయు నాడిచిక వీరుఁడు వేఱొకచోట నుద్ధతిన్

ఈ వీరత్రయంబుచేయు కోల్తలకు నిలువంజాలక తల
చీరలూడ యాదవ సైన్యంబు క్రేగ్గుటకు చుండఁగాంచి,
శ్రీకృష్ణుండు సైన్యరక్షణం బవశ్యకర్తవ్యమని నిశ్చయించి,

డెప్పరముగ నొక్కట పోరుచిచకు కడకు
వార్తఁ బుత్తెంచె హంసుండు ప్రధనభూమి
నీల్గెనని దీని నాలించి యెన్నరాని
శోకమున మున్గిచిచకుండు శూరుఁడయ్యె

అన్నలేని రాజ్యంబేల ? యాయువేల ?
భోగభాగ్యంబు లవియేల ? భూములేల ?
యంచు మిక్కిలి వగచేత నోడుఁగజుచి
గంగలోఁదూఁకి ప్రాణముల్ గంగఁగలిపె

తమ్ముఁడు గంగలోదుమికి తా మరణించెనటన్న వార్త శో
కమ్మును గూర్పఁగా నడలి గ్రక్కునఁ దమ్ముఁడు లేనిరాజ్యమున్
దమ్ముఁడులేని వైభవము తమ్ముఁడులేని సుఖంబులేల ? నా
కిమ్మహినంచు గంగఁబడి యాల్గెను హంసుఁడు ధీరచిత్తుడై

చతుర్థాశ్వాసము

అన్నదమ్ము లీగతిఁ దెగ టారినంత
బహుళ తత్సైన్యములు పటాపంచలగుచుఁ
బొంగి పార్థప్రథియు నాల్గు మూపులగుచు
యాదవులనెల్ల నరికట్టి యాఁగెనంత

వాసుదేవుండు తనసైన్య పటలినెల్లఁ
జేయునదిలేక మరలించి చెప్పకుండఁ
బ్రధనభూమిని విడనాడి పాఱిపోయెఁ
బౌరుషము మాటెఱుఁగు భగవంతుఁడనుచు

మధురకడనున్నఁ బ్రాణముల్ మఱియుఁ దక్క-
వంచు లోనెంచి శ్రీకృష్ణుఁ డాప్తబంధు
సుత కుటుంబసహితముగా హితులతోఁ గు
శస్థలీవిషయమునకుఁ జనఁగ నెంచి

పడమటి సంద్రమందు ఫలవంతమునై వెలుగొందు దీవిపై
గుడులును గోపురంబులును గోటలు పేటలు రాచబాట క్రొ
త్తడములు మిద్దెమేడలును దద్దళముల్ మిఱుమిట్లుగొల్పఁ బు
త్తడి యదునోటిగించి పనితంబుగఁగట్టిరి ద్వారకాపురిన్

ద్వారపతియన వెల్గు నీ పత్తనంబు
వైరి దుర్భేదమై యిందు వాసుదేవుఁ
డెలమి యదువృష్ణి భోజాంధకులను గూడి
రాజ్యమును సేయు నే బద్ది బవ్వలేక

దివ్యజ్ఞానము దివ్యదృష్టి వెలుఁగన్ దేదీప్యమానంబుగా
నేవ్యాసంగములేక యబ్జనయనుం డేకాగ్రతన్ భూరి శ
త్రువ్యూహంబుల మంత్రతంత్రములచే మాపింప యత్నింపుచున్
దీవ్యత్సైన్యము గూర్చి పెట్టికొని యుండే యుండె నిశ్చింతతో

ద్రావిడ జాతినిందొజఁగి ద్రావిడసంఘము పొత్తుసూని యా
ద్రావిడసార్వభౌముపయి దర్పముఁజూపఁగ నెంచినందునన్
ద్రావిడులెల్ల మార్తురయి దగ్గరఁజేరగ నీకపోప్రటన్
ద్రోవమఱొండులేక పెఱ తోయమువారలఁ జేరనెంచుచున్

అనువుగల్గిన యప్పుడెల్ల యాదవుండు
సహచరులతోడఁ జెప్పును జాత్యహంక్ర
తి విడనాడి కార్యంబు సాధించుటొప్పు
బాగుపడనెంచు వారికెప్పాటనైన

దేశకాలపాత్రంబులఁ దేరిచూచి
మొనయు వల్లెఁ దప్పించు కొనుటమేలు
మొండితనమును జూపెంప మొసటికంట
నాత్మనాశంబుగల్గు న టంచు జెప్పి

ఒకవంకన్ శిశుపాలుఁడుండ గురు యుద్ధోద్యోగసంరంభియై
యొకవంకన్ మగధక్షితీశ్వరుఁడు సైన్యోపేతుఁడైయుండ మీఁ
దకు లంఘింపఁగ దాయలో కపటులై తారాడుచుండంగ వే
ఱొకవంకన్మనమున్ సురక్షితులపై యుండన్ సహాశక్యమే

కావున నార్యులం గలిసి కాలముఁబుచ్చుట యొప్పు లేనిచో
దేవుఁడెఱుంగుఁగాడె మన తిప్పలు తప్పవు, చాపులక్కటా!
నావచనంబులన్విని వినాశముఁబొందకుఁడంచు నార్య ధా
త్రీవరమైత్రి కిష్టపడు రీతినిఁ జేసి స్వజాతివారలన్

అంతకుమున్నె పాండవ్యపుఁ డంతలపొంతల చుట్టమౌటచేఁ
జింతయొనర్చుచున్ సవతి చెల్లెలిఁ బిత్రసు గ్రీడికిచ్చెఁబో
పంతముతో సహోదరుఁడు వద్దని చెప్పుచుఁ బట్టుఁబట్టినం
గంతులువైచు నగ్రజుని కండ్లకు గంతలుకట్టి మాయుచున్

చతుర్థాశ్వాసము

కొన్నియేఁడులిట్టులు కడచన్న పిదప
నన్నకూతురి మేనల్లుఁ డర్జునాత్మ
జుఁ డభిమన్యునకు నొసంగి సోదరుండు
వలదు వలదన్న దొంగపెండిలినిజేసె

సురటిపై యుయ్యాలొ ణొంపాలొ యనుచుండు
నెమ్మియూఁకలకుంచె నెత్తిఁజూచి
"నా పితృవ్యసుతుండు నళినాక్షుఁడ"ని చెప్పు
నేకలవ్యునిమాట లాకలించి

"నన్నుఁబెండ్లాడవా నాముద్దు చినకృష్ణ"
యనెడి చెంచెతపల్కు లాలకించి
కారుమబ్బులతోడఁగయ్యమాడఁగఁజాలు
నిద్దంపుమైచాయ నిగ్గుఁగాంచి

చెంచులకు నింటిపేల్పాయి మించుకృష్ణ
నేకులమునందు నేజాతి నెందు బుట్టె
నని వితండ వాదముఁ జేయనగునె చెపుమ
తేటపఱచవే యవియెల్లఁ దెల్లముగను?

కిట్టని మాట యౌనె? యొక కేలను వేణువుగల్గఁ మౌళిపై
నట్టువపిట్టకుంచియ కనంబడుచుండఁగఁ జెంచువారితోఁ
జుట్టటీకంబు గల్గఁ గడుఁ జొక్కపు నల్లనిమేనిచాయక
న్పట్టఁగఁ జెంచుకాఁడనుచు వాకొన సత్యవిరుద్ధమేకదా!

ఏకలవ్యనిష్క్రాంతము

అఖిలయదువృష్ణి భోజాంధకాది జాతు
లన్నితొలుదొల్త మ్లేచ్ఛులై యెన్న(బడియె
నార్యజాతికి భిన్నంబు లగుటచేత
నడవిపల్లెలు కాపురంబగుట చేత

ఆర్యసంబంధమును బొంది యణ(గి మణ(గి
వర్తిలుటచేత శ్రీకృష్ణు పంగసంబు
క్రమముగా గపించెను గొంత గౌరవంబు
దాన(బరులు మ్లేచ్ఛులనుట యూనినారు

ఆర్య జనాచారంబులు
నార్యమతవిశిష్టధర్మ మనుపమునుచున్
గార్ష్ణులగుచు యాదవ
వర్యులు గైకొన్నవారు బ్రమపడివానిన్

ఆర్యజనులకు"దాసోహ" మునిన యాద
వాళి మ్లేచ్ఛదశను దాసి యబ్బురముగ
క్షత్రియత్వం బొక లవలేశంబు(బొంది
బొమ్మికములేని రాజులై పోయినారు

జాతివిడనాడి తొల(గుట జాతిధర్మ
ములను నంత్యజించుట పాపమూల మంచు
జాతివీడకనిచ్చిన శబరులెల్ల(
శబరులుగ నుండిపోయిరీ జగతియందు

చతుర్థాశ్వాసము

అభిమానంబునఁ బెనఁగుచు
వ్యభిచారముసల్పఁ బోక వర్తిలువారల్
శుభములఁ బొందఁజాలక
యభిభూతములందు దొక్కఁ యబ్బుర మగునే ?

ఆర్యులపురములఁ గలయని
వార్యంబగు సంతసంబు పరిగొనఁగా నా
యార్యులరీతిగ నుండఁగఁ
పర్యాలోచించి మోహ పరవశులగుచున్

వనములనుండలేక యదువర్యులు కొందఱు సంభ్రమంబునన్
దనియక కొంచెమేని నవనాగరికంబును బొందఁగోరి ప
త్తనములఁ గట్టుకోఁచలఁచి దారసుతాదులఁగూడి యేడకో
చనిరినితాంతహర్షమున జయ్యనఁబిమ్మట నొక్కఁయిమ్మునన్

అధికోత్సాహంబున మరి
పృథుసామర్థ్యంబున యదుపృష్ణ్యంధకులున్
మధురాపురి నిర్మించిరి
ప్రధితంబుగ నెల్లవారు ప్రస్తుతిసేయన్

వసుదేవాదులు తమ దా
రసుతాదులఁగైకొని మధురాపురమునకున్
వసియింపఁగ బోయిరచట
వసతి గలదటంచు భోగభాగ్యములందన్

పిమ్మట నావసుదేవుని
తమ్ముఁడ నాధృష్టి యనెడి ద్రావిడవరుఁడున్
సమ్మతిపడఁడయ్యె నర
ణ్యమ్ముల దిగఁబెట్టి పోవ నా నగరునకున్

అనాధృష్టికి నశ్మకి శ్రుతదేవ యను కళత్రద్వయంబు కలదు. శ్రుతదేవియందు శత్రుఘ్నుండను నామాంతరముగల యేకలవ్యుండు జనియించి మహావీరలక్షణ లక్షితుండయి పెరుగుచుండ నొక్కనాఁడు తండ్రియగు ననాధృష్టి కొడుకుం జూచి యనురాగంబున నిట్లనియె: కుమారా! శస్త్రాస్త్ర విద్యాప్రాగల్భ్యంబు మనకుం దరతరంబులనుండి కలదు. అవి మన కక్కఱకు వచ్చునట్టి తెరువులకు రావు. మహదరణ్యానిం గాపుర ముంటిమి, ధనుర్ధరుండగు ద్రోణాచార్యుని కడకుం బోయి, ధానుష్క శేఖరుండవై రమ్మనవుడు,

మేచకదేహకాంతి మిఱుమిట్లు గొనం, దల మేచకంబు వ్యా
కోచముగాఁగ విల్లును లకోరులునింపిన తూణయుగ్మమున్
గోచతనంబుఁ బోవిడచి కుఱ్ఱఁడు గైకొని, కాసెఁగట్టి సం
కోచముమాని కూర్మిపితకున్ నతిసేసి సెలంగి పైనమై

చని ద్రోణాచార్యునిఁగని
ప్రణతియొనర్చి విలువిద్య పారము ముట్టన్
దనకున్ నేర్పుఁడటంచును
వినయంబున వేఁడి వేఁడి విఫలుండగుచున్

మరలి కానకసీమకుం బోయి జనకుం గాంచి విషణ్ణచిత్తుండై దైన్యంబున సర్వంబు వినిపించి, రెట్టించిన పట్టుదల నెట్టయిన శస్త్రవిద్యా పాండిత్యము సాధింప దీక్షవహించి, పరాకాష్ఠ నేకాగ్రచిత్తుండై ద్రోణుని ప్రతిరూపంబున దృష్టిని బద్ధముం జేసి, దృఢముష్టిలక్ష్యలాఘవంబుల నిరంతరాభ్యాస

చతుర్థాశ్వాసము

పటిమంబుచేఁ గొశలంబు సంత్తరించి, గొలుపులు తేరిచూడఁగ
రానిరీతి విక్రమోపేతుండై వెల్లుచుఁ దన యుశశ్చంద్రికలు
గహనసీమ నాల్గుకొనలు వ్యాపింపఁ దేదీప్యమానంబుగా విరా
జిల్లుచు జనకుని మరణానంతరము రాజ్యంబు వహించి పూజ్య
భావంబునఁ బ్రజలను గాపాడుచుండెను.

కన్నుఁ బొడుచుకొన్నఁ గనరానియడవులఁ
జిమ్మచీకటులెల్లఁ జిమ్మివైచె
కాలు వెట్టఁగరాని కఱకునేలలనెల్ల
సవరించి తిన్నఁగా సాఁగుచేసె
వన్యమృగంబుల వల్లఁ దప్పింప
వలఁజుట్టి దిట్టమౌ వెలుగువేసె
చిలుగుతొడుగుకంపఁ జెలగివేయుచు మంచి
యాఁకతోఁటలగుంపు నలపరించె

పోసరించిన బలుకిట్ట పోటు బంటు
లోక్మఁ బనయాజ్ఞఁదాలించుచుండ నెపుడు
ధర్మమొకవీసమేనియుఁ దప్పకుండ
నేకలవ్యుండు రాజ్యంబు నేలుచుండె

చెంచుజోని యటవీరాజ్యంబున నాకలిదగదప్పి లేమిం
గక, కుసిలింత లెఱుంగక, యసంతుష్టి యెఱుఁగక,
పుట్టతేనెగలిపి మధురు వెదురుప్రాలు
కడుపునిండఁ గుడిచి గట్టుమంచుఁ
ద్రేచి తనివిఁజెంది తిరుగాడుదురు తప్పు
లెంచరానివారు చెంచువారు

పాయకట్టుకట్టుఁ బాయఁగొట్టఁగలేరు
మాసటీఁడులైన మనుజులైనఁ
పలికి బొంకువారు గలుగఁబోఁరుసుంత
యేకలవ్యనృపతి యేలుబడిని

ఏసినతూపుతప్పి చని యెప్పుడు జీత్తగఁబోవ లేదొరన్
దీసినకత్తి యెప్పుపనిఁ దీర్పకయుండఁగలేదు, భీతిచేన్
డాసినవారికెప్డు శరణంబునొసంగమిలేదు, వానికై
వాసిగ నేకలవ్య సరిబంటొకరుండుగలండె భూమిలో ?

యదుకులంబునఁ బ్రభవించి నట్టివాఁడు
కాననాంతర రాజ్యంబు గలుగువాఁడు
వినుము కృష్ణునిపినతండ్రి యనుఁగుబిడ్డ
యేకలవ్యుండు శబర జాత్యైకవిభుఁడు

జాతిని బాసి తామయిన క్షత్రియులంపుఁ బలంచి గొప్పఁగా
నేతుమటంచు నిక్కుచును నీర్ష్యాపరతోడఁ బోకహో !
జాతిని ధర్మమున్ విడువఁ జాలనివారికిఁ జెంపువారికిన్
భూతలనాథుఁడై పెలసెఁ బోటరిమూటరి యేకలవ్యుఁడున్

అరయ రెండుపాయలైన యాపదలకు
నుద్ధిలేనిరాజు లిద్ధరైరి
యొకరు మధురలోన నొక్క రడవియందుఁ
గృష్ణుఁ డేకలవ్యుఁడేలుచుండ్రు

వెన్నునిఁ గన్నఁ గన్నెయుపు వెక్కసమౌఁగద చెంచుబేనికిన్
వెన్నుని మాటయన్నఁ బ్రభవించెడిపేరము చెంచుబేనికిన్
వెన్నుని బూటకీఁడనుచు వెక్కసముఁ జెప్పును నేస్తకాండ్రతో
వెన్నుని నమ్మఁడెన్నఁడును వీరశిరోమణి యేకలవ్యుడున్

జ్ఞాతి ద్రోహియధర్మమంచు ననకేస్వార్థంబపేక్షింపుచున్
జ్ఞాతిన్వీపి యెనర్చెనార్యతతితో సంబంధబాంధవ్యముల్
గోతం బెట్టెదనంచు నుండు శబర క్షోణీశుఁడత్యగ్రుఁడై
'జ్ఞాతిశ్చేదనలేనకిమ్మ'నెడి వాక్యస్ఫూర్తి దీపింపఁగన్
ఏతరి నేకలవ్యు మొగమించుక చూచినఁగృష్ణుఁడద్దిరా!
యీతఁడు జాతిజాతియని యెప్పుడు త్రుళ్ళుచుఁ గల్వరించుచున్
జాతిని గూడియుండు నతిసాంద్రవనంబుల జాతిపైరమున్
సైతము మానఁడంచు నెకసక్కెము లాడుచు గలిసేనెపిన్

ఇట్లు పరస్పర విరోధభావంబులచే భానంబులు కలనవ
పడుచుండ,

గరువతనంబుచేతఁ జెలికాండ్రనొకానొకనాఁడు గూడుచున్
గురుతర కాననస్థలికిఁగోయని యార్చుచుఁదోయి యంచబున్
గరమరుదైనవేట తమకంబున రేగుచు సంచరింపుచున్
దరమిడి క్రూరజంతువుల దద్దరిలంగను జేయుచున్నెడన్

కటుకు పదనుగల్గు కొండంబునొకదాని
వింటఁదొడిగి పందిపెంటఁబడుచు
నేకలవ్యుఁడొక్కఁ డే కాకిపైపోయి
యేకలంబు సురుగనీక తరుమ
కొండొకవైపునుండి రణకోవిదుఁడైన కిరీటియప్పుడే
కొండపు వింటనుండొడిగి గమ్మున నేసెను పేసినంతనే
యొండొక బాణమో రభసమొప్పఁగ జిప్పిన పెచ్చి సూటిగా
నిండుమొగంబుఁదాకి ధరణీస్థలిపైఁ బడఁగూల్చెఁ బందినిన్

లక్ష్యశుద్ధి యద్భుత శరలాఘవంబు(
గాంచి నరు(డేకలవ్యుని(గంట(జూచి
యీడుగానని చెప్పి తానీడ(బోయి
తేరి పాఱ(జూచి యపుడె తిరిగిపోయి
ఇంతటి విద్యానైపుణి
యింతటి శరలాఘవంబు నెన్నండెఱు(గన్
వింతకదా ! యిత(డెవ(డో
యంతెఱుగుట మేలటంచు నాతండపుడే

చాపాచార్యుండగు ద్రోణాచార్యునింజేరి వినయం
బుట్టిపడ దీనాననుండై,

ఎఱు కొక్క-ని(గంటీని ద
చ్ఛరలాఘవమెల్లగంటి సాంద్రాటవిలో
గురువర ! యాతని రూపము
మఱువ(గ రాదయ్యె నాకు మాపులుజేపుల్.

మూ(డులోకాల విలుకాండ్ర మొత్తమందు
నన్ను సరిలేని బంటునొనర్తునంటి
వదియు నే(టికి వమ్మయ్యె నక్క-టకట !
మీరలేమిసేతురొ నాకు మేలు నే(డు
సరియెకాదయ్య నాకంటెనురువగునత(
డెచటనేర్చెనొ విలువిద్య నెరు(గరాదు
బాసమాత్రము తీర్చుకోవలయునన్న
గురుడు చింతించి మిగులసంకోచపడుచు

వెంటనె క్రీడిఁగూడి యటవీస్థలికేగ గురుండు సిద్ధమై
జంటఁగనంటి వెంటఁబడి ఛాత్రుడు ముందుగ దారితీయ గో
రింటల డొంకలన్ నడచి త్రిప్పులు పొందుచుఁ గాంచిరొక్కెడన్
వంపెముకాని గూడెమును వారలు దానిని డాసినంతటన్

నెట్టెంబుఁ గైసేయు నెమ్మిపురితురాయి
కనువిచ్చి దెసలెల్లఁగాంచుచుండ
దొనల రారాపుచే తను గాయగాసిన
యెగుమూపు దోయిమై బిగువుచూప
ఎన్నెన్నొ కత్తరి వన్నెపూసలపేరు
లెదురొమ్మ్మైఁబడి కదలుచుండ
మొలచుట్టుచుట్టిన మోటువన్నియు ప్రాత
మోకాలు దిగజారి పోకయుండ

నింటిముంగలియజుగుపై నొంటరిగను
రెడ్డిగమువేసి కూర్చున్నదొడ్డజేని
శబరజాతి క్షమానాథుశౌర్యరాశిఁ
గాంచి గురుశిష్యులిర్వురు కొంచెపడిరి

అతిథులిద్దరింటికి వచ్చుటల్లకాంచి
దూరముననుండి తొందరతోడలేచి
యర్ఘ్యమును బాద్యమునునిచ్చి యాదరించి
వారి పయనంపు బడలికఁ బాపనెంచి

చారపప్పును నూచబియ్యము సన్నమండిగ గుగ్గిళుల్
దోరముగ్గిన మావిపండులు దుర్లభంబగు ద్రాక్ష ఖ
ర్జూర పక్వ ఫలాళి తంగెటి జుంటితేనియఁజక్కఁగా
నారకాగిన యూవుపాలను నారగింపఁగఁ బెట్టుచున్

ఇంటికి వచ్చిన పెద్దల
వెంటనె పూజించునియతి విహితంబుగఁ జే
కొంటిమి యాతిథ్యమె మా
పంటలు వీనిఁగొని పేదఁ బాపుకొనుండీ

అని బహుప్రకారంబుల వేడిన ద్రోణాక్షునులతిథి సత్కారముల గ్రహించి తృప్తులైన యనంతరంబు వారలం జూచి యేకలవ్యుండు—

ఏపనిఁబూని మీరిటులిచ్చటికింజనుదెంచినారు ? మీ
కాప్తులమేది ? నాపయిఁ గాఁగలకార్యముఁజెప్పుఁ డున్నచో
నాపనిదీర్తు నాకలిమైన నటంచు వచించినంతనే
చాపగురుండు పల్కెను నిజంబును దెల్పునుఁదత్క్షణంబునన్

నాపేరు ద్రోణుఁడందురు
చాపాచార్యుండ నిఖిలజనపాలనుఁబొన్
నాపట్ట నేర్చికొందురు
చాపాభ్యాసంబు దివ్యశరలాఘవమునన్

క్రియిరంబు ఘోరరణకేళివిదగ్ధుఁడు మొన్నమొన్న వే
టాడఁదలంచి యాయడవియందునఁజొచ్చి చరించుచుండఁగా
గ్రోధముతోడవచ్చి యిటపైన్ గుబిలెబ్బి శరంబుఁయిచ్చఁ దో
ద్రోడఁవ్యధీయవాణము రయిన్ రయమారఁగ వానిఁగూల్చుడున్

నీ శరలాఘవంబు గని నిర్వ్యాజపాటవనయంగ వేగ నా
వేశముఁజొచ్చి యీవెఱపు ప్రేమకిఁదెచ్చెను నిన్నుఁజూఁడగా
నీ శరవిద్యకెప్పుడెటు లెవ్వనిపద్ధ నేర్చినాడవో

అనినంత నేకలవ్యుఁడు
వినయాదర మొప్పుచుండ విస్పష్టముగాఁ
దనగురునితోడసు బలికెఁ
గనుదమ్ములవింతకాంతి గంతులువైవన్
ఏమేమీ ! యితఁడర్జునుఁ
డా ? మీరలుద్రోణగురువులా ? మోదంబా
హా ! మీరాకసు ధన్యుఁడ
నే మీకడఁగా దె విద్య నేరిచికొంటిన్

ఈ మాటలాలించి ధనురాచార్యుండు కలగుండువడిన మనంబు కలవాఁడై, బోయతుంటరియై, మెఱమెచ్చులకో, మిడిమేలమునకో, మేలముకో యిట్లాడుచుండెనని సంశయించి, యేకలవ్యుఁ ముఖలక్షణంబుల నుపలక్షించి, నిలక్షణంబుచేమి యుఁ గన్పట్టమిఁ గుమటుఁబడిన మనంబుకలవాఁడై —

చిత్రముఁ జెప్పుచుంటివి, హసింపఁగనేమొకొ నిన్నెఱుంగఁబో !
ఛాత్రుఁడపై మఱుఁగొలిచి సాంగముగా విలువిద్యనెన్నఁడే
మాత్రము నేర్వవీవిటుల మాటలుచెప్పఁగనేల ? నీదు చా
రిత్రమువిస్మయంబుఁ బఱపించెనియంచు పచింప, బోయఁడున్
ఎఱుఁగకపోవుటేమినను ? నే విలువిద్దె గ్రహించు కోర్కితోఁ
బిఱుత తనంబునందు మిముఁ జేరి భయంబునఁ జాఁగిపేడఁగా
నెఱుకకుఁ జెప్పరాదనుచు నెన్నియొ శాస్త్రములున్నపందుచే
గఱపఁగజాలనంచు ననుఁ గత్తరిమాటలనాడి పంపరే

అట్లు మీచేత నవమాన మంది దుఃఖి
తాత్ము(డనయి యేమియు(దోచ కలమటించి
యించుకంతవంచిన తల యె త్తకుండ(
దిరిగి మాచెంచుగూడెంబు చరియ(జొచ్చి

సతతము కొలిచితి నే మీ
ప్రతిమారూపంబు భ క్తిపరతంత్రు(డనై
జితకాశినైతి దానన్
గృతహస్తు(డనైన నాకు నెదురునెఱుంగన్

నా పే రేకలవ్యుండు, ఈ యాటనిక ప్రదేశంబు మదీయ బాహువప్రయుగళీ గుప్తంబై, దొంగ-తోడుబోతులవలని వల్లడిదక్కి చల్లగ వర్ధిల్లుచుండు. నాకమురుగాని యెమురుగాని లేక యిండె వసియింతు;

మాకొరవంజిగూడెములు మాటలు తప్పవు తప్పినంతనీ
లోకములోన(బుట్టుగతులున్ మరియుండవు చుట్టపక్కముల్
బాకులుదూసి మీ(దబడి ప్రాణములన్ హరియింతురట్టి యీ
మూ(కలకెల్ల నే దొరను బొంకులెఱుంగని కారుకోనలో

అంతట ద్రోణు(డిట్టు హృదయమ్మున(దా(దలపోయ(జొచ్చె వీ(
డంతక కల్పు(డీతని యుదంచితభీషణ బాహుశౌర్య వి
క్రాంతియు వీనినిస్తుల పరాక్రమ మీతనిచాపవిద్య, ప్రా
ణాంతక మార్య కోటి కెటులైనను హీనుని(జేయుటొప్పగున్

వీనివింటికి నెదురెత్తివింటినారి
లేశమైనను మ్రోగింప లే(డెవండు
వీని భుజశక్తి(బొరిపుచ్చ లేనియెడల
మాకు బ్రదుకుట దుర్లభంబయని యెంచి

ఎఱుఁగవె శిష్టాచారం
బెటిఁగియు నిట్లాచరింప నెఱుకకుఁదగునే
గురుదక్షిణఁ బెట్టని యా
కటికి సద్గతులు పుట్టఁగలవేయెందున్ ?

ఇట్లు గురుండు కుత్సితుండై తనయభీప్సితంబును మఱుగు పుచ్చి పల్కినవెంటనే యేకలవ్యుండు—

"తల తల మను కత్తిదిగో !
తలయిదిగో ! కోరుకొన్న దానిని నిపుడే
తలఁగక యిచ్చెద గురువర !
తలఁగోసిమ్మనుదొలేక ధన మిమ్మనుదో !"

చెడుతలఁపున ద్రోణుండ
ప్పుడు పలికెను నాకదేదిపోలదుగానీ
కుడిచే బొటమన వ్రేలా
కొఁడు చాలును దానినిమ్ము గురుదక్షిణగా

చెంగట నిల్చి కుంభజుఁడు చెప్పినమాటలనాలకించి యం
దుగల మోసముందెలిసి తొట్రిలకుండఁగ నేకలవ్యుఁ డా
యంగుటముంగరుక్కున ఖరాసినిగోసి యిదేగ్రహింపవే
వెంగలికాఁడహో ! శబర వీరుఁడు బాసను దప్పఁడెన్నడున్

ఇట్లు వచించి, నిర్వికారంబున
తలతలలాడు కత్తి నొఱఁదాల్చి విషణ్ణతఁబొందకుండఁగా
జలజల రాలుచున్న క్షతజంబును సుంతయు లెక్కపెట్టకే
కలకలలాడు నెమ్మొగము కొంతులు పర్వఁగ మాటలాడఁగా
బలపలనౌచు ద్రోణుఁడును ఫల్గునుడంతట బిత్తరింపుచున్

ఏకలవ్యుని గురుశిష్యులిర్వురంత
చిట్టకంబున(బొడ(గాంచి సెలవు(బొంది
కోర్కెలీడేఱెనని చెప్పి కులుకుతోడ
మరలిపోయిరి తమవీటి తెరవు(బట్టి

ద్రోణాజ్జునులు మగిడిపోయినపిమ్మట నేకలవ్యుండు తన మనంబున నిట్లు తలపోయసా(గెను:

గురు(డటవీ(డు నన్ను వెడ కోర్కెలు గోరుచునంగుటంబునున్
సబక(గజేసి కైకొనియె న్యాయమ ? శిష్యుని(బుండలింప(గా
గురుజను(డున్ స్వలాభమును గోర(గవచ్చునుగాని శిష్యునిన్
గరుణయొకింతలేక యపకారమునన్ గ్రసియింపధర్మ్మవే ?

చింతింపక యొకనికినై
యంతఃకరణ ప్రవృత్తి నావలనిడె(బో
యంతే ! వాసిచెఱుచుకొనె
నంతేవాసి చెడ(బంతయైనను గను(డీ

హృదయంబు కలనరపడుచుండ(దన్నుదానూర
డించుకొని

కృష్ణమూర్తి మేనత్తయౌ పృథకు(గొడుకు
నరు(డు వానిగురువు చాపగురుడుగాన(
గృష్ణు(డీపనియెల్ల(జేయించియుండు
వేఱువిధముగా(దలపోయ వీలులేదు

ఇంతమాత్రంబునకు నైనదియేమి ? త్రిజగంబులు విస్మయంపడ శ్రీకృష్ణుఁడు సంగ్రామరంగంబున నా ప్రళయతాండవముంగనుంగొని తెచ్చిపడుఁగాక;

అడ్డంబువచ్చిన హరిహరాదులనైన
"ఉప్ప"ని క్షణములో నూదివైతు
శ్రీకృష్ణుడేవచ్చి డీకొన్నచో వాని
వేటారుతునియల విఱుగవైతు
దండెత్తిపోయి నే ద్వారకావతిలోన
దండాటలాడింతు దండునెల్ల
పాండుపుత్రకులెతోడ్పడవచ్చుచో ముట్టి
పెలుచవారల తలల్ డులిచిపుత్తు

వెలయఁ బదిప్రేళ్ళలో నొక్క ప్రేలుపోయి
సంతమాత్రాన నేమి దురాశగాక ?
ఏకలవ్యుండు సర్వలోకైక ధార్మి
కుండనఁగ మారుమ్రోగింతుఁ గుతలమెల్ల

అంచు రోషించి మంచికాలకులఁబంచి, చెంచు గూడె ములనుంచి చెంచుదొరలం బిలిపించినఁ బేరుమోసిన సెలనిలు కాండ్రు, తడవిలుకాండ్రు, వెడుక విలుకాండ్రు, వెడవిఱు కాండ్రు నెమరులేక యెొకరి నొకరు పిలుచుకొని, మించిన భక్తితో జేసినకడకు రా నేకలవ్యుండు రణభేరివేయించి, పైనంబుఁ జేసి ద్వారకాపురినిడాసి, చుట్టుమూఁగి పైఁబడి యాయా చారులనెల్ల నరికట్టి, ఘరంబునున్న సరదారుల నాదాకులం జేసి, కట్టెదుటనున్న తోఁటలను, దొడ్లను బాడుచేసి, జోదుల పెక్కండ్ర మడియించి, కృష్ణుండు లేమిచే. మగిడినచ్చె. పదం పడికొండొక కాలంబున మరల యుద్ధంబు ప్రవర్తింపనందు నన్యాయంబుగాఁ గృష్ణునిచే నతఁడు నిహతుండయ్యె.

నిరంతర ఘోర సంగ్రామవ్యాపారసంక్షుభిత మన
స్కుఁడై శ్రీకృష్ణుండొక్కనాఁడేకాంతంబున, నవరత్నస్థగిత
కుడ్యపరిభ్రాజమాన నిజసౌధాభ్యంతర చంద్రశాలలో, సాంద్ర
చంద్రమరీచి జాలంబు హృదయాహ్లాదంబు కలుగఁజేయుచుండ
నెమ్మదిఁ గూర్చుండి యిట్లు తలపోయసాఁగెను:

మురనరకహంసడిచికశ
బరభూవరకంసముఖర పరనృపవరులన్
బొరిగొనితి ననుచెకానీ
యెఱుగనయితిఁ గంటినిండ నెన్నఁడునిద్రన్

ఒకమూల మాగధుం డూర్జితసత్త్వుఁడై
దండెత్తిపైఁబడఁ దలఁచుచుండ
ఒకవంక శిశుపాలుఁ డుద్భటారభటితోఁ
గ్రాహలముఁజేయఁ గొంకకుండ
ఒక చెంప పౌండ్రకుం డుత్సాహవంతుఁడై
డెప్పరంబుగ ముట్టడింపనుండ
ఒకప్రక్క సాల్వుండు వికటాట్టహాసియై
కైలాటములు పెట్టఁ గదలుచుండ

కాలయవనుడొక్కఁట నౌడు గఱచుచుండ
దంతవక్త్రుండు తనదండఁ దట్టుచుండ
వీరిబారిఁ దప్పించుక వేగుచెటులొ !
కలలలో వీరిమూర్తులే కానిపించు
వినరాదువీరి పల్కులు
కనరాదిసుమంత వీరి కార్యచయంబున్
మనరాదు వీరిపొత్తునఁ
జనరాదొక యింత వీరి సంగడికొఱకై

ఆర్యసంఘంబుతో నైక్యమైతినటంచు
మాజాతివారెల్ల మసకపడుచు
ననుఁజూచి కినుకతో నాయందు లేని త
ప్పులమోపి దవ్వుగాఁ దొలఁగిపోయి
చతురంగసైన్యంబు సమకూర్చి నిరతంబు
వెంటాడుచుండిరి విసుగులేక

కంటినిద్రయెరుంగఁ గడుపుకూడు నెఱుంగఁ
జాలకాలమునుండి జడుఁడనైతి

నొంటరిగ వీరితోఁబోరుచుండ లేక
జన్మభూమిని గాపాడు శక్తిలేక
కానిద్వీపంబులోనిల్లు గట్టుకొనుచు
నిట్టు లారాటపడుచుంటిఁ దుట్టతుదకు
పాపియగు జరాసంధుఁడైశ్వర్యమత్తుఁ
డగుచు రాజచక్రమునెల్ల నానకట్టి
తోలుచుండె నామీఁదకు ధూర్తుఁడతఁడు
జాతివిద్రోహినని చెప్పి సాకువెట్టి

అతనిపేరు సింహస్వప్న మగుటచేత
దొలఁగియుండుట లగ్గంచుఁ దలఁచినేను
మధ్యదేశంబు నెడఁబాసి మాటుపడుచు
వచ్చియిందుంటి బాంధవ వర్గిజముతోడ
ఎచ్చటి పచ్చికబీళ్ళను
విచ్చల విడిమేయు ధేనువిసరంబులు నా
కిచ్చినవొ గుమ్మ్మపాలను
నచ్చటి భూములను వీడనాడఁగవలసెన్

జన్మభూమియొ మధ్యదేశంబునందు
నిలువనీడ లేకుండఁ జేఁ గలిగినాఁడు
వీనిరాజ్యంబు కూఁకటి వ్రేళ్ళతోడఁ
బెళ్ళగింపకుండినఁ బేరుపెంపు చెడును
ద్రావిడ జనముల పంచకుఁ
బోవక యెట్లయిన నార్య భూమీశ్వరులా
పోవఁదలలోని నాలుక
కైవడినే సంచరింతుఁ గార్యార్థుఁడనై

సంజకెంజాయలోఁ జలువతిన్నెలమీఁద
విరమించు భాగ్యంబు వెడలిపోయె
పండువెన్నెల నారుబైటలోఁ బవళించు
సౌభాగ్యగరిమంబు సమసిపోయె
ముప్రొద్దులందుఁ బుప్పొడి దుమారంబులో
మునిఁగితేలుట యెల్ల ముగిసిపోయె
పున్నాగములకూడి పున్నాగములనీడ
పన్నాగములఁబన్ను చెన్నుపోయె

చతుర్థాశ్వాసము

జన్మశతములకైన నా జన్మభూమి
సౌఖ్యములమాట మఱవంగఁ జాలనౌర
రాజచండాలుఁడైన జరాతనూజు
వల్లనింతవల్లడిగల్గె వల్లమాని
అమ్మ్మడువోయితిననుచున్
సమ్మతిఁ జూపింపలేక సందేహముతో
నమ్మరు ద్రావిడజనములు
నమ్మినలాభంబులేదు నాకిఁక వారిన్

అరయఁగ నార్యసంఘమున యందిపుడిప్పుడె భేదభావముల్
పొరయుచునుండెఁగాన నెఱి ఘూనికతో నెటులైన వానినిన్
బెరయఁగఁజేసి చిక్కులను బెట్టి నిజంబుగ రెండుపక్షముల్
స్థిరముగఁ గూడకుండునటు చేసినమేలగు రాజనీతిచే
కౌరవ పాండవుల్ తొడరి కౌరవ రాజ్యరమానిమిత్తమై
పోరఁగనున్న వారలని పొక్కెను వార్తలు, కాన వెంటనే
వారి విరోధముల్ చతురుపాయములన్ నిగుడింపఁజేసి యే
తీరునైన దగ్గరకుఁ దీయుట మంచిది యొక్కపక్షమున్

చతురంగబలముతోడన్
సతతము సప్తాంగ బహుళ సంపదతోడన్
ధృతరాష్ట్రిపుత్రుఁ డుండెను
జతపడునేఁవానిపొత్తు సరిపడి మాకున్
పర్యవసాన మేమయినఁ బాపమొ గీపమొ తప్పకుండ నా
యార్యులఁ జీలఁదీసి సమయజ్ఞత వారలు కూడకుండఁగా
ధైర్యముతోడ నీపనిని దప్పక చేయకయున్న బాపురే!
కార్యము తప్పిపోయి యడకత్తెఱలోపలి పోకనయ్యెదన్

బలవంతునితో నెన్నఁడు
చెలిమించేయంగ రాదు చేసిన యపుడే
సిలుగులు తప్పకకలుగును
జెలిమియు బగయౌచునుండుఁ జిటివరకున్

పగ్గెకలట్టివారు బహు బాహుబలాఢ్యులు నెట్టివారికిం
దగ్గరు పంచపాండవులు దర్పసమగ్రులు యుద్ధభూమి, మా
దగ్గర చుట్టముల్ గనుక దగ్గరతీసి వివేకమొప్ప నా
యగ్గముఁ జేసికొన్నఁబని యంతయు నెగ్గును నెగ్గులేటికిన్

అన్నన్నా ! నన్నెంత వి
పన్నునిఁ గావించినాఁడు బార్హద్రథియున్
గన్నీటి ధారలొలుకన్
మున్నీటి మయమ్మునందు మునుగఁగవలసెన్

చుట్టపక్కాలు తక్కువ చుట్టునున్న
యట్టి బలగంబు తక్కువ యగునుగానఁ
బరమసంతుష్టులగుచు నా ప్రాపు ప్రోపు
నొందఁ బాండవు లువ్విళు లూరుచుంద్రు

కాఁగ నామాటలపై
గావలసినయంత నమ్మకంబుంతురు గా
దే వారలు దానివలన
నావచనములేవిధైన నచ్చఁగవచ్చున్

చండమ కంబునన్ దిరిగి సాహసచర్యల నాచరించు రా
ణ్మండలి వారికిన్ బృధకుమారులకుం బగఁజేసిపెట్టి నా
యండను బాయకుండెదరు ప్రాణభయంబునఁ బాండవేయులున్
నిండు బలంబు చేకురును నిక్కము మేలగు నాకు దానిచే

చతుర్థాశ్వాసము

రాజసూయాధ్వరంబొనర్పంగఁ బాండ
వులను బురికొల్చి నంతటఁ బుడమిఁ బొడమి
యారిపోవని శత్రుత్వ మఖిల రాజ
రాజితోడి క్షణంబులో రాజఁగలదు

అని యీరీతి .రాజనీతిజ్ఞుడై లోతు విచారించి విత
ర్కించి, వెంటనే దేవర్షియగు నారదుని బిలిపించి, కార్యవిధా
నంబు సర్వంబు నిరూపించి చెప్పింప, నారదర్షియు నింద్రప్ర
స్థంబునకేగి పాండవులచే సర్ఘ్యపాద్యాది విధులం బూజింపఁ
బడి, క్షేమసమాచారంబు లెఱింగి, ప్రసంగవశమున నేమియు
నెఱుంగని వానింబోలె నిట్లుచెప్పనొడంగె:

"మొనమొన్ననె త్రిదివమునకుఁ
జనివచ్చినవాఁడ నేను జనపాలా! మీ
జనకుని నటఁ గాంచితి నా
యనఘుఁడు సౌఖ్యముల నోలలాడుచునుండెన్

ననుఁగాంచినయంత మీపిత నాకమందున వెంటనే
ననునడగ్గరి మీదుక్షేమము నాముఖంబునసర్వమున్
విన్నవాడయి సంతసిల్లుచు బిక్కమోమున నాపయిన్
గొన్నిమాటలు మీకుఁజెప్పఁగఁ గోరి యిట్లనిచెప్పెఁగా.

భూతలంబున నున్నయప్పుడు భూతలేశులఁగూల్చుచున్
భూతిఁగూర్చుటెకాని మీకయిబుద్ధిపుట్టకపోయెఁగాఁ
భూతయజ్ఞము లాచరించుచుఁ బ్రోవనై తిని బుణ్యమున్
భూతలంబును వీడినప్పుడు పుణ్యలోకముఁ జేరఁగా

అజ్ఞుఁడయ్యునధర్ముఁడయ్యును నల్పుఁడయ్యును నెవఁడే
యజ్ఞమొక్కఁడు చేసియుండునొ యట్టివానికినిత్యమున్
బ్రజ్ఞగల్గును సత్యలోక నివాసమొందఁగ సర్వదా
ప్రాజ్ఞులయ్యును నాకమందునఁ బ్రాకులాడెవరన్యులున్

ఎద్దడిలేని భూమితలమెల్లనునేలుచునుంటి వింటికిం
బెద్దవుపెద్దవీవయనిపించుకపేరును మోసినావు నీ
కెద్దియు నడ్డులేదు పృథివీశులు తమ్ములు రాజసూయమున్
వద్దనఁబోరు తోడుపడవత్తురు జన్నము నేతునన్నచో

నాకంబెన్ గుణహీనులైనన్యపులున్ నాకంబె భ్రష్టచ్యుతుల్
నాకంబెన్ గడులుబ్ధులుంటిరిగవన్నా ! సత్యలోకంబులో
నాకుంగూర్పుము సత్యలోకము మహానందంబు వాటిల్లఁగా
సాకల్యంబుగ రాజసూయమును యజ్ఞంబొండుగావించుచున్

కానఁ బిత్రాజ్ఞఁబాలించి మాననీయ
చంద్రవంశ మర్యాద దేశములయందు
నిలిపి నన్నుఁద్ధరింపంగ వలయునంచు
బలికి, ధర్మజా ! నన్ను మీవద్దకంపె"

నారదుఁడాడిన మాటల
గారవమున నాలకించి కంపిల్లుచుఁ గ
న్నీరొలుకఁగ నిట్లినె వసు
ధారమణుఁడు తండ్రిపాట్లు తత్తరపెట్టన్

తండ్రీ ! చెప్పితి గదె మా
తండ్రి దివమునందు నందు తాపంన్ను నే
మంద్రొజనంబులు విన్నన్
తీండ్రించుచునుండె శోకతీవ్రత నన్నున్

చతుర్థాశ్వాసము

తండ్రి యానతి నేఁదలఁదాల్చి చేతు
రాజసూయ పవిత్రాధ్వరంబు నిపుడె
కాని మాకేడుగడయైన కంసవైరిఁ
బిల్చి చెప్పవలసియుండుఁ బెద్దమాకు

అనుచున్న వెంటనే దౌవారికుండు చనుదెంచి శ్రీకృష్ణు
నాగమనంబు వినిపింప యుధిష్ఠిరుండు దిగ్గన లేచి యెదురేగి,
సాష్టాంగదండప్రణామంబులాచరించిన శ్రీకృష్ణుని గ్రుచ్చి
కౌఁగలించి యుచితాసనంబునఁ గూర్చుండఁబెట్టి, కుశలసంప్ర
శ్నముఁ జేసి, నారదుండు చెప్పిన యుపంతంబు విన్పింప పరమ
సితవదనుండై యదూద్వహుండు—

ఇంతకన్నఁ గావలసిన దేమిమనకు ?
తండ్రికన్న వేఱుగలండె దైవమొకఁడు ?
తండ్రి సంతుష్టిఁ బొందినఁదప్పకుండ
భువనమంతయు సంతుష్టిఁబొందఁగలదు

దైవజ్ఞుల రావించి సుముహూర్తంబు నిశ్చయించి
వెంటనే,

నల్వర తమ్ములంబిలిచి నాలుగుదిక్కుల కప్పనంబులన్
గొల్వఁగఁదేరఁబంపు సమకూర్పుము ద్రవ్యములన్ని చక్కఁగాఁ
బిల్వఁగబంపు చుట్టములఁ బెత్తనముంబొనరింప నిప్పుడే
పల్వరచేత యజ్ఞము నెబాసనిపించెదఁ దండ్రి హర్షిలన్

కానుకలీయకయున్నన్
మానక చండెత్తిపోయి క్ష్మాపాలకులన్
దీనులఁజేయుచు నీ స్వా
ధీనముఁగావింతు వారిదీమసమెడలన్

అధ్వరసమాప్తి యయ్యెడు నంతపిఱకు
నిందెయుండి సంభారము లెల్లఁగూర్చి
పెట్టి మెప్పించెద విరోధి వితతిచేతఁ
గలఁతపడనేల యీపాటి కార్యమునకు ?

అని ప్రోత్సాహముఁ జేసినంతటనె యజ్ఞారంభసంరంభియై
తన తోఁబుట్టుల నల్వురంబనిచెఁ బంతంబొప్ప నల్దిక్కులం
గని రాజన్యులనుండి యప్పనములంగైకొంచు నమ్మించుఁ జ
య్యనఁ గుంతీతనయాగ్రజుండపుడె పిత్రాజ్ఞానిబద్ధాత్ముఁడై
కొన్ని దివసంబు లట్టిపే చన్నపెదపఁ .
గవలు వడమునఁపచ్చిరి కానుకలను
సకల రాజచంద్రులనుండి సంగ్రహించి
వాసుదేవ ధర్మజులు సంతోసమంద

బేలుపోయినమనసుతో విజయు డొకఁడు
పట్టిచేతులతోఁదిగ్గివచ్చెనకట !
సిగ్గు మునుపిరిఁ గొనుచుండఁ, జెప్పలేక
చెప్పె నగ్రజుతోఁ జిట్ట చిఱునగితో

రాజగృహంబుఁజొచ్చుచు జరాసుతుఁ గన్గొని యెంటిపాటునన్
నేఁ జనివచ్చినట్టి పనినిన్వినిపింపఁగ నవ్వి యిట్లనెన్
రాజసె ధర్మసూనుఁడవురా! యిది యెన్నఁడుపచ్చి పైఁబడెన్
రాజనుకొన్న మాత్రనె జరాసుతుఁడిచ్చునె యప్పనంబులన్ ?

అరియప్పనంబులీయం
డరివారము ద్రుంచుఁగాని యరుదెంచిన నా
హరిహడులరిఁ గొనఁదలఁగక
యరిగాపులఁ జేసికొనును నరి నరవరులన్

ఇటు జరాసుతుఁ డాడ నే నేవపడియు
నోరు కదలింప కరికట్టి యూరకుంటిఁ
జేయునదిలేక యచ్చట సిగ్గువడితి
రాజచంద్ర! దుస్సహామీపరాభవంబు

వానినిఁజంపి కాని కయివాల్చను నాకనుదోయి బెప్పలన్
వానినిఁ జంపికాని కుడువం దలపోయను భోజనంబునున్
వాని కఠోరవాక్యములు వానిఛలోక్తులు నీసడింపులున్
మానవనాథ! నాచెవుల మానక గింగురుమంచునుండెఁబో
అనవిని కృష్ణుఁడిట్లనియె నౌర! జరాసుతుఁడన్న నల్పుఁడే?
యనిమొనఁ జూచితీకవలె నాతనిచేవ, బలంబు, సొంపు, నా
తని పటుముష్టియుద్ధము, గదారణపాండితి, శత్రువీరులై
నను నుతియించి తీరుదురు నాపలుకుల్ వినియూరకుండుమా

భీమార్జునులిర్వుర నా
తో మానవనాథ! పంపు తొందరపడ కె
ట్లో మాగధు లోఁబరచెద
సామముననొ లేక ఘోర సమరమ్ముననో

నేటికిఁ గొల్వు చాలింతమని చెప్పి లేచి శ్రీకృష్ణుఁడు కొండొక తృణంబు భర్మాజునితో రహస్యాలోచనంబుఁ గావించి, రాత్రిఁ గడపిపుచ్చి మఱునాఁడు పెందలకడనిద్దుర లేచి భీమార్జునులను గూడి గిరివ్రజపురంబునకుఁ బ్రయాణోన్ముఖుండయ్యెను.

వెలయ స్నాతక బ్రాహ్మణ వేషములను
గొనబుగా సంతరించి ముగ్గురునుగూడ
వెడలి ముచ్చిచ్చురీతిగా బిడియపడక
చనిరి యప్పుడప్డె గిరివ్రజపురమునకు

ఒద్దికవారు మూవురును నుబ్బకు నెండకునోర్చి దారిలో
సుద్దులుకొన్నిచెప్పికొనుచుం జనుచుండఁగ నోర్మినొక్క నా
డద్దమరేయియైన యపుడందఱు రాజగృహంబు చెంతకున్
దద్దయుఁజేరి యొక్కయెడ దారికిదూరమునందునిల్వఁగన్

వాసుదేవుండొ యిటునటు పాఱఁజూచి
చీమ చిటుకుమన్న నులికి చివుకురుమసఁ
దోడవచ్చిన పార్థులతోడ నేమి
పలుకులో పల్క యచ్చోటనిలువనీక

రాచబాటను దిగఁద్రొక్క కోచలగుచుఁ
గొండకోనలో లోయలోగుండ నడచి
కాలి సవ్వడి కాకుండఁ గట్టకడపఁ
గదలివచ్చి నిల్చిరి కోటగమిచివాత

ఎఱిగినవాఁడుగాన మును కృష్ణుఁడు పాండు నృపాలపుత్రు లి
ద్దరి విడి దుందుభుల్ గలుగుతావున కేగి యగల్చివైచుచున్
బిరబిరవచ్చి వారలను వెంటనె తోడ్కొని పట్టణంబునున్
జొరి చనె నెట్టి సంశయము చొప్పడకుండఁగ నెట్టివారికిన్

రాజమందిరమేగి యారాత్రిపూట
వార్తఁబంపిరి కావలివానితోడ
స్నాతకులు మువ్వురు తమ దర్శనముఁగోరి
నిలిచియున్నారు మొగసాల నీడ ననుచు

చతుర్థాశ్వాసము

శైవపూజానిమగ్నుఁడై సర్వసూద
మఱచియున్న జరాసంధ నరవరునకు
సొవిదల్లుఁడు మెల్లగాఁ జనియచటకు
విన్నవించె నీవార్త భూవిభునితోడ

వచ్చినది విప్రుఁడగుటన్
జెచ్చెర వినిపింపకున్న శిక్షించునొకో
మచ్చరపడి భూపతియని
క్రచ్చర వినిపించెనపుడు కావలివాఁడున్

ముంగిటియందు బ్రాహ్మణులు మూవురు నిల్చిరటన్న వార్త వ
ల్లంగలగుండుఁ బొంది పదిలంబుగఁ బూజనుమానివైచి క
న్నుంగవబాష్పముల్ దొడర, నూత్నవికాసము మోముగ్రమ్మఁగా
ముంగల నంగజాల వడిఁ బోవుచునుండఁగ దారితీయుచున్

పంచరత్నీ ప్రమాణంబు బహుళమాంస
లాంగకములుగల్గు శరీర మగ్గలింప
విపులవక్షఃకవాటంబు వెల్గుచుండ
నంగణమున జరాసంధుఁ డవతరించి

మువ్వురిమూర్తులంగని యపూర్వమువీరలబ్రహ్మతేజమున్
మువ్వురియందుఁ గన్పడదు పూర్తిగ వీరలు విప్రులౌదురా!
యెవ్వరొ వీర లెందుకయి కృత్రిమ వేషములిట్లు దాల్చిరో
నివ్వెఱ గల్గుచుండె గమనించుట మంచిది వీరి చర్యలన్

అంచు నిగతి లోలోన విచారించుకొని జరాసంధుండు
డోలిక పోలిక నూగులాడు మనంబుల్లో వారలంజూచి,

ఏనినిఁజూడఁగోరి యిటు లిచ్చటికిన్ జనుదెంచినారు ? మీ
మీనివసించు భూములయు మీనరపాలుర పేరులేవియో
యీనడిదేయి యేమిపని కిచ్చటి కీగతి వచ్చినారలో
నేననుమానముంబడితి నిక్కముచెప్పుఁడి వాఁచకుండఁగన్

ఈ మాటల నాలించిన
తామరసాక్షుండు పల్కె దంబముతోడన్
మోమున విలక్షణంబుల
నేమియుఁ జూపట్టనీక యెంతో కపటియై

స్నాతకులమైన మాకొక్క సమయముండె
రెండుజాముల మునుముందు రేయియందుఁ
బల్కరింపము పల్కము పరులతోడ
నిందుచే వచ్చితిమి యిట కీ యవేళ

మీతోడంబని గ్లుట
చేతన్వచ్చితిమి యీ నిశీథిన్ దేవా !
మీతోఁ జెప్పెదమంతయు
నేవునకైన పోదమేకాంతముగా

అనినంతనె వెంట జరా
తనయుఁడు భీమార్జునులను దామోవరునిన్
గొనిచనె నిర్వాతమయిన
తన పూజాగృహమునకును దద్దయుఁబ్రీతిన్

నలుపరు లోనికేగిన యనంతర మర్జునుఁగన్నులైగచేఁ
దెలుపఁగ యాదవుండతఁడు దీనినిచెల్లగ్రహించి వెంటనే
తలుపులుమూసి మాగధునివగ్గరఁజేరుచుఁ జుట్టుమూఁగియే
పలుకులొకొన్ని పల్కుచును వావలలోనికిదింపి యంతటన్

జిలిబిలిపలుకులు పలుకుచు
జెలిమిని నటియించి కొంతసేపు తటుకునన్
దొలకరిమెఱుపుల బలె బై
గలియంబడి మూవురొకటిగా మాగధుపై

పిడికిటిపోటులం బొడిచి పెళ్ళుపోవగ నజ్జునజ్జుగా
గడిమిచెడంగ బాదముల గట్టిగదాకుచు గొంతుబట్టుచున్
సుడిబడగ్రుమ్మిమక్కముల క్రుక్కగజేయుచు మూవురొక్కపై
మడియగజేయుకోర్కెమెయి మాగధుదాకిరి భీకరంబుగన్

మొనసిజరాతనూభవుడు మూపురితోడను మూడుమూర్తులై
కినిసిప్రచండవేగమున గిట్టిచలంబున గీలుకీలునున్
దునిసిపడంగ వారిపయి దూకుచు నూకుచు రెండుమూర్తముల్
పెనగెను ముష్టియుద్ధమున వీరుడితండని తెల్పనోయసన్

మూవురు మిక్కిలి రోజుచు
చావులు దప్పించుకొనగ జకితాత్మకులై
పైపచ్చి పడుటమానుచు
లావును దగ్గింపగను వెలార్చిరి వానిన్

క్రమముగ బలముడుగుటగని
సమయమరుగుదెంచెననుచు సాహసలీలన్
బొమముడి బెట్టుచుభీముడు
తమకమ్మున మీదికుఱికి ధరబడగొట్టెన్

పడినవాని గృష్ణార్జునుల్ పట్టుకొనుచు
నదిమిపెట్టంగ భీముండు కదిసి కాలు
పట్టి పెళపెళారావంబు లుట్టిపడగ
జీల్చివైచె జరాసంధు శీర్ణదేహు

తెల తెలవారకమున్నే
బలవంతపు టేనిచావు పట్టణమెటిఁగెన్
గలగుడుపడి చెడిపోయిరి
పలపలనయి యెందుఁగల్గు బవినీంద్రెల్లన్

పేరుమోసిన రారాజుపేరు మాసి
పోవఁ బురిలోననున్నట్టి పోటుకాండ్రు
బిత్తరిల్లిరి యెదురెక్కపెనఁగులాట
మాటఁ దలపెట్టలైరి డబ్బాటుచేత

వీరగంధము నొడలెల్లఁ బెటిలఁబూసి
యెట్టి కనుగ్రుడ్లు మిక్కిలి యెట్టిపూల
దండ లెట్టివల్వలును మైనిండఁదాల్చి
రాచబాట నిలచిరి వీరత్రయంబు

స్నాతకు లొకక్షణంబులో నల్లఁద్రావు
కటిక వారలై పోయిరి కాలమహిమ
ఘోరహత్యలు చేయఁగాఁ గొంకరెందు
మానవులు రాజ్యకాంక్షచే మఱుగునపుడు

గిట్టిజరాతనూభవునిఁ గీటడఁగింప నరాజకంబుగాఁ
బట్టణమెల్లఁ బాడువడ వందురుచుండుటఁగాంచి తత్సుతున్
దిట్టతనంబులేని సహదేవుని రమ్మని పిల్చి వానికిం
బట్టముగట్టి పాఁపమెయిఁ బాలనసేయుమటంచుఁ దెల్పఁగన్

తండ్రిచావుచే భీతిల్లి తత్తరించి
జడిసి సహదేవుఁ డుడుగరల్ చాలఁదెచ్చి
కృష్ణ సన్నిధిఁ బెట్ట నాకేటి కనక
వాని నన్నింటిఁ జేకొని వరుసఁబెట్టి

చ తు ర్థా శ్వా స ము

మాగధుచేత నోటువడి మ్రగ్గుచునుండిన రాజలోకమున్
మాగధుకార నుండిరసుమాట యెటింగి యమూవ్యహుండు తా
వేగమె వారినెల్ల విడిపింపగ బోయిరి వారువీళ్ళకున్
భోగములందు కోర్కెపరిపూర్ణముగాచము కొందరింపగన్
పోయిన రాజులెల్ల యదు ముఖ్యప్రధాతనయాభిమానులై
పోయిరి కారయున్ వదలిపోయె నటంచును నేటితోడ నా
పోయిరి పూర్వభాధదలపోయుచు మిక్కిలి తందరించి వా
పోయిరి సొంతవీడులకు బోయిరి క్రోధపరీతచిత్తులై

ఇట్లు జరాసంధ జీవోత్సాటకులైన యాదవ పౌరవీరులిం
ద్ర ప్రస్థపురంబునకు నేగి, చింతాకులుండై యెదుచూచు
చున్న ధర్మసూతికి నఖిలంబు నెఱింగింప, నాతడు విస్మయాకుల
చిత్తుండై యద్భుత రసావేశమగ్నుండై శ్రీకృష్ణభీమార్జునులఁ
గాంచి గాఢపరిష్వంగసుఖంబునఁ దేల్చి రాజసూయ మహా
ధ్వరారంభ ప్రయత్నంబుననుండ,

దూరభారమనక మాఱుమూలలజనం
బధ్వరంబుఁజూడ నరుగుదెంచెఁ
బిక్కటిల్లెపోయె నొక్కొక్క గేహంబు
నేలయూనినట్లు నిండెఁబురము
దిక్కులనుండి భూపతులు తెచ్చిరి కానుకలు చుట్టపక్కములో
పెక్కురు ద్రవ్యరాసులను బెక్కులుతెచ్చిరి మేలివస్తువుల్
మిక్కిలి గూర్చితెచ్చిరి సుమీ యభిమానము గల్గు రాజు
లమ్మక్క! యటంచునుంబొగడి రాపురమంచలి యమ్మలక్కలున్

దైవజ్ఞోపదిష్టంబుగా ధర్మజుండు మంగళస్నానం బాచరించి సహధర్మచారిణియైన ద్రౌపదిం గూడి, దీక్షితుండై యజ్ఞప్రారంభంబుఁ గావించి శాస్త్రానుసారంబుగా నగ్రపూజాపరిశిష్టంబుగా ముగియించి, తత్పూజార్హా లెవ్వరాయని లోవిత ర్కించికొనుచుఁ బట్టతుదకు–

తమమాటన్ దలపెట్టె కెప్పుడు దయాదాక్షిణ్యభావంబుతోఁ
గనుదోయింగను జెప్పలట్టులు మమున్ గాపాడు చున్నట్టి వె
న్నుని సంప్రీతుని గాఁగఁజేసికొని సంతోషించు భాగ్యంబు క
న్నను నాకున్ మఱి వేరుధర్మ మొకటైనన్ గల్గునే ధాత్రిలో ?

నాకంటెన్ బలవంతులైన నృపులున్ నాకంటె శౌర్యాఢ్యులున్
నాకంటెన్ రణదక్షులైన నృపులున్ నాకంటె ధైర్యాఢ్యులా
భూకాంతుల్ గలుగంగ నీసవనమున్ భూపాలకశ్రేణియున్
నాకౌకుల్ వెరగందుచుండ నిపుడున్ నాచేతఁజేయింపఁడే

కృతకృత్యుఁడ నయ్యెదనేఁ
గృతజ్ఞతను గానింపుఁ గృష్ణుని సభలో
నతిభక్తిఁ బూజచేసెదఁ
బ్రతిపక్షుల తోడనాకుఁ బనియేమిం పున్

ధర్మజుఁడు తన మనంబులో నిట్లు నిర్ధారించుకొని, పూజాద్రవ్యములన్ గ్రహించుకొని సంపూర్ణోత్సుకత్వంబుతో రాజీవాక్షుని పాదపద్మముల నారాధించి సద్భక్తితోఁ బూజించెన్ గద తత్సభాముఖమునన్ బోరామియేపారఁగా దేజఃపుంజముచేత మోము వెలుఁగన్ దేదీప్యమానంబుగా

కొందరు సంతోషించిరి
కొందఱు మౌనంబుఁదాల్చి కూర్చుండి రికన్
గొందఱు గుందిరి చైద్యుం
డందఱి నదలించి యాపి నతఁడిట్టనియెన్

పేరున ధర్మరాజనని బెట్టుగ నుంటివి యింతమాత్రమో
రౌర ! యెఱుంగఁజాలవో కొ యాఁకడియయ్యెను వృద్ధసేవ నీ
పేరుప్రతిష్టలున్ జెడియె వెంగలివైతివి యిప్పు డీ సభా
గౌరవమేల యిచ్చితివి కంటిమె వింటిమె యిట్టి చిత్రముల్ ?

క్షత్రియుండని కాళ్లు కడిగి పూజించితే
యుండఁడేయిందు దుర్యోధనుండు ?
ఆచార్యుఁడని చెప్పి యరసి యర్చించితే
కలుగఁడే యిందు గంగాసుతుండు ?
వృద్ధుడంచును విచారించి సేవించితే
వర్తింపఁడే యిందు బాహ్లీకుండు?
వేదవేత్తని చెప్పి పిలిపించి కొలిచితే
వరలఁడే యిందు ద్వైపాయనుండు?

కులములేదు జాతియులేదు గుణములేదు
ధర్మ మెఱుగఁబోఁడాచార్య తత్వమెఱుగఁ
డేల పూజించినాడవో కృష్ణనిపుడు
సభికులకుఁ దలవంపులు సంభవింప

రౌర ! నిన్ను మొన్నటిదాఁక యదుకులంబు
మ్లేచ్ఛజాతిగా నున్నది మేదినీశ !
యెఱుఁగవా యట్టివానికి నిప్పు డగ్ర
పూజనిత్తువా యీ సభాముఖమునందు ?

ఉత్తమ రాజవంశ్యులకహో తలవంపులు చేసినావు నీ
చిత్తము నేఁటికిందెలిసె సీ! యిది ధర్మమె? యెందతోనిసున్
మెత్తనివేఁగివందురది మిథ్యయొకించుకకూడఁగాదు యా
వత్తునెఱింగి భీష్ముఁడొక పల్కును బల్కఁడు మూఁగలాగునన్
గుసగుసలాడుచె కానీ
బిసవిడి మాటాడరిందుఁ బిటికితనముచే
నిసిరో! యిట్టి సభికులున్
వసుధంజూపట్టువారె పరిశీలింపన్?

చుట్టమైనచోఁ గుడువను గట్టనిచ్చి
పూజలొనరించెదవు గాని బుద్ధిలేక
పూజ్యుల యెదుటఁ బూజించి పొగడుటేల
గొల్లవారింటి గజదొంగఁ గొంకులేక?

ఏటికి మముఁబిలిపించితి?
వేటికిటు పరాభవింప నీ సభలోనన్
జిటికి మాటికి నిటు కై
లాటముతో సంచరింప లగ్గగునొక్కో!

బాలుండగు శిశుపాలుం
డీ లీలం బలుకుచుండ నిదియదియని వా
చాలుండై సభికులలోఁ
గోలాహల మట్టెపుట్టెఁ గొల్లుగ నపుడున్

అంత్రఁ దోకఁద్రొక్కిన మహానాగంబు చందుబుగ
గోజుచు నతి రోషంబున సహదేవుండు లేచి నిలువఁబడి,

ఊరక ప్రేలుచుండితివి యో శిశుపాల ! సభాముఖంబునన్
బాఁజులు క్షత్త్రియోత్తములు పండితులుండిరటంచు నెంచవె
వ్వారలు మమ్మఁగాదనుచుఁ బ్రల్లదమున్ వచియించువారలో
వారలఁ దన్నిపంపెదము పంతముతో నిది చెప్పుచుండితిన్
బాలుఁడవయ్యున్ బెద్దలఁ
బోలెన్ ధర్మంబు జెప్పఁ బోలునెఁ పోపో
బాలిశ ! పెద్దల సభలో
నాలోచింపక ప్రసంగ మాడందగునే ?

సహదేవుని వాక్యంబుల
సహనము విడనాడిపోవ సంభ్రమపరుఁడై
యహమహమికతో నప్పుడు
సహదేవునిఁజూచిపలికెఁ జైద్యుండిటులన్
తన్నెదనంచు నెత్తిన పదంబిడె పెద్దలు చూచుచుండగా
దిన్నఁగ నాకటారిఁ దెగితీరును మిక్కిలి ప్రల్లదించినన్
దన్నఁగలట్టి శక్తికలదా ? తమపట్టను జూతమేది ? నీ
యన్నలులేక తన్నఁగలవా ? సహదేవ ! యెఱుంగనింతకున్

తన్నెదననుచున్ సభలోఁ
దన్నక కూర్చుండి మాటఁదప్పినవానిన్
మన్నింపరు పెద్దలెపుడు
తన్నుటొ తన్నించుకొనుటొ తప్పదు నీకున్
మూగురు దొంగవేసములబూని యధేచ్ఛమహానుభావు మా
మాగధు విప్రబంధుని బ్రమత్తుని నిర్మలు స్నేహపాత్రునిన్
మూఁగుచు నర్ధరాత్రిఁ బొరిపుచ్చుట మాత్రము కాదురోరి ! మీ
యాగము సాగునా యిఁకను యాగమునందిటు దూరి పల్కినన్

శిశుపాలునితో బోరుట

వశమగునే నిస్సుబోని పంచకుజెమగా !
శశిధరునంతటివాడు వి
వశుడయ్యెడు వానిబారి బడినంతటనే

అని గంభీరవచనంబులు నడివి ధర్మనిర్ణేతలు ధర్మంబు నెఱింగియు, ధర్మనిర్ణయంబుజేయక యధర్మంబుసాగనిచ్చుటంజేసి యిందుండగ దగవుకాదని లేచిపోబోవుచుండ, ధర్మజుండు శిశుపాలుని వెంటంజని వానింబట్టుపఱచి తోడ్కొనివచ్చెను. శిశుపాలుండును బాలుండగుటచే బరుషవాక్య పరంపరల విరమింపడయ్యె. భీమసేనుండు దాన రోషకషాయితనేత్రుండయి భుజాస్ఫాలనంబుజేసి యుద్రోన్మఖుండయ్యె. భీష్మాండిని చూచి భీముని నదిమిపట్టికొని శిశుపాలుండలంతియని తలంచితివే ? నీ కసాధ్యం, మూరకుండుమని బోధింప మిన్నకుండెను. శిశుపాలుని పరుషవాక్యంబులకు, వీరవాక్యంబులకు వికత్థనంబులకు యాదవ పాంచాలురు సంక్షుభిత మనస్కులైరి. చైద్యులను సంగరోన్ముఖులగుచుండిరి. సభ యంతయు నల్లకల్లోలమైపోయెను. ఈ సందడిం గనిపెట్టి చైద్యుండు ప్రమత్తుండై యుండుటంగాంచి-

ఎగుమూపునకున్ నేర్పునఁ
దగిలించినయట్టి చక్రధారను శిరమున్
దెగిపడఁ దటుకునఁ గృష్ణుఁడు
మొగిసి ప్రయోగించెఁ జక్రమును సభ చెదరన్

ఈగతి రాజసూయము మహీశుఁడు సాంతముఁజేసి దూరదే
శాగతబంధులన్ బనిపి యందఁడు మోదము, కాని కృష్ణుఁడున్
బాగని లోఁదలంచె శిశుపాల జరాసుతులిర్వు రింతలో
నేగిరి స్వర్గలోకమిఁక నిక్కటులేవియుఁ రావటం చొగిన్

కలిగించెం బగ చేదిరాజమగధ క్ష్మాపాలసంహారమున్
గలఁగించెన్ గురురాజుమానసము యజ్ఞంబింక మాయిక్కటుల్
తొలగెంబొమ్మని ధర్మరాజుకడనెంతోభక్తి శ్రీకృష్ణుఁడున్
సెలవుంగైకొని ద్వారకానగరముం జేరెన్ బ్రమోదంబునన్

ద్వారకఁజేరి యందుఁగల తల్లిని దండ్రిని నన్నదమ్ములన్
గూరిమి బిడ్డలంగనుచుఁ గొన్నినెలల్ గడుపంగ నారిటం
కారములున్ వినంబడవు గంధగజేంద్ర ఘటాకఠోర ఘీం
కారములున్ వినంబడవు, క్ష్మాస్థలి శాంతిగ నుండె, నింతలో

చైద్యునిఁజంపె గృష్ణుఁడను సంగతి సాళ్వుఁడెఱింగిఁ కృద్ధుడై
చైద్యుఋణంబుఁ దీర్చెదను సంగరమందునఁ కృష్ణుఁజంపి యా
యుద్యమమందు నాయుసురులుంకువఁజేసెద నెవ్వరడ్డినన్
జైద్యునిచావు ద్రావిడుల శౌర్యము నింకఁగఁజేయజాలునే

ఎప్పుడు నిట్టివాఁడెయగు కృష్ణుఁడెఱుంగమె? యీర వీనికిం
దప్పులులేవు, లేదు రణధర్మము శూరకులంబునందునన్
జొప్పడ బుట్టియుండినను సుంతయెఱుంగఁడు శూరధర్మముల్
ముప్పొడఁ గూడు నిక్కముగ ముక్కున వీనికి నావి యున్నచో

చచ్చుటొ వీనిం జంపుటొ
మచ్చరముగఁ బోరుసల్పి మానకయనుచున్
జెచ్చెరసాళ్వనృపుండు వి
యచ్చరులెల్ల గుమిగూడి యచ్చెరువందన్

దంభన్నృపాలకోటి మదదర్ప సమగ్ర భుజావలేప సం
స్తంభన మాచరింపఁగల దారుణబాణకృపాణయుక్తమౌ
సౌంభకపట్టణంబు రిపుజాలముఁదూల్పక వ్రేల్పకెల్ల వి
శ్వంభర దిర్దిరం దిరిగి వాలక మ్రాలక యుండ సుంచునే

ప్రళయతాండవమాడింతు భగ్నరథము
శిథిల సమరాయుధంబు విశీర్ణదేహ
మై రణస్థలి గోమాయువాహరించి
మిగులవిహరించు భోగభూమిని నొనర్తు

అని వచియించి కృతనిశ్చయుండయి,

తుంగమాతంగ తురంగశతాంగ స
ద్భటరాజి నెక్కించ పదిలపఱచి
ఆయుధాగారంబులన్నింటి శస్త్రాది
నిఖిలాయుధంబుల నించువెం చి
వివరించి స్త్రీ బాల వృద్ధరోగార్తుల
మంచిమాటలు చెప్పి దించివై చి
మేఘమండలిపైకి మెలపుతో నెగయించి
యలవోక తనచారిఁ దొలఁగనీక

సౌంభకవిమాన నగరంబు సాళ్వుఁడెక్కిఁ
జండభయదవలాహక స్వనితతులిత
చటుల గంభీర భేరికాస్వనమునిగుడె
జైత్రయాత్రాసముత్సాహసమయమందు

తలఁగక యాదవుల్ కడలి దాపునబందరునందు సాళ్వునిన్
దలపడి లెక్కపెట్టక విశాకుసు జెందక పోరుచుండఁగా
నలవు జలంబుతోడసు భయంకరరీతి జయాభిలాషచేఁ
దొలఁగెను మానసముల్ జయము తోఁపకపోయె లవంబు సైతమున్

చతుర్థాశ్వాసము

ఆరునెలలు పోరు ఘోరంబుగాఁజేసి
సాళ్వభూమి ధవుఁడు సమసిపోయె
గాలిజోగుప్రోలు కడలిలో దిగఁబారి
పేరు మాసిపోయె విభునిఁగూడి
యాదవ సాళ్వవీరు లిటు లాలముఁజేసెడి కాలమందునన్
జూదమునాడి పాండు నృపసూనుఁడు కోల్పడిపోవ రాజ్యమున్
గాదిలితమ్ములన్ సతిని గౌరవనాథుఁడు యాజ్ఞసేనినిన్
ద్మోదయితుల్ కనుంగొన సుమాళముతో సభకీడింపఁగా

కనుగొనలందు నశ్రువులుగ్రమ్మఁగ బోరుననేడ్చెఁదత్సభన్
గనుగొనఁ గాచువారలటఁ గానమిఁ గృష్ణుఁడు సాళ్వరాజుతో
డ నని యెనర్చుచున్ మిగుల డస్సి భయంపడి వేగవీనినిన్
దునుముట యెట్టులో యనుచు దూబయియిచ్చట నేడ్చుచుండఁగన్

పౌండ్రక వాసుదేవుడు

కలడొక ద్రావిడప్రభువు గండరగండఁడు పుండ్రజాతికిన్
గులపతి వాసుదేవుఁడను క్షోణిధవుండభిమానవంతుఁడున్
జలజదళాక్షుసన్నిధికిఁ జారునిబంపె నొకప్పుడీగతిన్
బలుకుపుటంచుఁజెప్పి తనభావముతేటపడంగఁజెచ్చెరన్

వాసుదేవుఁడన్‌పేరుగా వలసెనోటు
ఇపుడు శంఖచక్రములు నీకేలవలసె?
నెంతవాఁడవె తౌరౌర! యింతలోనఁ
గృష్ణ! గోపీకుచాలంకరిష్ణునీవు

ఏమిర! కృష్ణ! చిత్రములనేకము(జేయుచు నుంటివంట నా
నామము బూనినావఁట వినాశము నీకిఁకఁదప్పబోదు పై(
గా మము ధిఃకరించుటకు(గైకొనినావఁట శంఖచక్రముల్
నీ మతి పోయెనే? బ్రదుక నేరవె? తీరని వైరమేటికిన్.

పేరు ప్రతిష్ఠలేల? యదువీర! చలంబును మాని వీడు నా
పేరును శంఖచక్రముల వీడకయున్న శరీరమంతయున్
బేరుకొనంగ నెత్తు అరివీరులు పేరుకొనంగ నన్ను నీ
పేరునడంతు నీక్షణమ పేరులకోరుల గ్రొచ్చిపాతుచున్

చారముఖంబునన్ వినివిచారములేకయె కృష్ణుఁడీ సమా
చారము యాదవప్రజకు సర్వము చక్కఁగ విప్పిచెప్పి గో
చారఫలంబుఁజూచికొని సంగరభూమికి ఘూరి సైన్యసం
చారముతో బయల్వెడలెఁ జయ్యన వైరులు పిచ్చలింపఁగన్

గాండ్రని బొబ్బరింతలిడు గండుపులింబలె గ్రుమ్మలద్రిప్పుచుం
బొండ్రక వాసుదేవుఁడు జవంబున యాదవ వాసుదేవునిన్
దీండ్రిలివచ్చి దాఁకెఁ గడతేర్చెదనంచు జయాభిలాషచే
వాండ్రును వీండ్రు నీపగిది వచ్చిన పైఁతునెయంచు గర్వియై

శరసంధానముఁజేసి లాఘవముతో సవ్యాప సవ్యంబుగా
దురముంజేసిరి వాసుదేవయుగమున్ దోస్సాహదుర్వారులై
సరిపోరాటమటంచు వీరభటులాశ్చర్యంబుతో వింతతోఁ
బరికింపం దివసంబులేగె సమరవ్యాపార మేపారఁగన్

శౌరి గర్జించి నిర్ణిద్ర శక్తిపటిమ
భండనంబునఁ బొండ్రక వాసుదేవు
శిరము చక్రధారాహతి దొరలనేసెఁ
బుండ్రజాతి దొరలు నేల పొరలి దొరల

— ఇటు యాదవుంపు ద్రావిడలోకంబునంగల దొరల
నొక్కొక్కరిం బట్టుకొని చతురుపాయంబులమ్రుందించి పరి
శ్రాంతుండై యెగులుదిగులు లేక కాలక్షేపంబుఁ జేయుచు నార్య
లోకంబునందు తనమంత్రాంగంబుచేఁ గల్గినవిభేదంబు లెట్లు
విస్తరిల్లునాయని యోజించుచునసరంబున—

కృష్ణని రాయబారము

ద్యూతమాడుటకునై దుర్యోధనుఁడు పిల్వ
ఋత ధర్మమటంచు సాకువెట్టి
తనకున్న యక్ష విద్యాప్రౌఢి నెఱనమ్మి
పూర్వాపజయముచేఁ బొగులుచుండి
కురురాజ్య విభవంబుఁ గొల్లఁగొట్టఁగవచ్చు
ననిచెప్పి పాండవేయాగ్రజుండు
పదిరెండు వర్షముల్ వనవాసమామీఁద
నొకయబ్దమజ్ఞాత మొనరుపంగ

నిండుసభలోనఁ బందెంబు నిరయించి
శకునితో జూదమాడి సభికులయెదుట
నోడి, పెండ్లామ తమ్ముల తోడఁగూడి
బయలుదేరెఁ దత్క్షణమ ప్రవాసదీక్ష

అవ్యయమైననోర్మి సమయాబ్దములన్ గడువంగఁబుచ్చి నా
నావ్యధలంది ఘోర గహనంబులఁ గ్రుమ్మఱి యెట్టెటో యుప
ప్లావ్యపురంబుఁజేరి తమభార్యను దమ్ములఁగూడియుంటి కా
లవ్యవధిన్ సహింప కుబలాటముతోడ బృహాతసూజుఁడున్

చిడిముడిపాటుతోఁ గలఁత జెందిన డెందముతోడ బాలలో
బడినటువంటి బల్లివలెఁ బాండుతనూభవుఁడుండి చాలసే
పెడతెగకుండ లోఁదలఁచి యేమియుఁ దోచక బేలుపోయి యె
క్కఁడె తుదకీవిధంబు మతకంబునఁ జేయఁగనెంచెఁ గార్యమున్

రణము రణమన్న వత్తురో రారొ ! రాజు
లఖిల బంధువర్గము వెనుకాడునేమొ !
యేదొ యొకయుపాయమ్ముచే నిటకు నెల్ల
వారి రప్పించి యొసకొల్ప వలయునంచు

ఉండెఁగా యభిమన్యు నుద్వాహకార్యంబు
సరవితో నేఁడెల్లి జరుగవలసి
యదిసాకుగా నిప్పు డఖిల బంధుజనంబు
విహిత సంఘుంబుఁ బిల్పించువాఁడ

పెండిలియైనంత పెద్దవారలముందు
మాగ్ఁడుచెప్పి బాగోగులెల్లఁ
జక్కఁవిచారించి సామరస్యముతోడ
సంగోరు నిప్పించి సంతరింప

వేడికొనువాఁడ నెటులైనఁ బెండ్లిపెద్ద
లందఱిని బోరుపెద్ద లౌనటులఁజేసి
రాణువను సేకరించి రారాజుతోడఁ
బోరుసాఁగించు పనిఁజేయఁ బోలునంచు

ధర్మజుఁడు వెంటనే మహాసూత్రికులరప్పించి లగ్న నిశ్చయంబుగావించి నిఖిలబంధునర్గంబుగకును, మిత్రులకును, విహితులకును శుభలేఖలఁబంపి వారిరాకకై యెసుచూచు చుండఁ—

కౌంతేయు లేఖలంచిన(
జింతింపకఐ తక్షణం స్నేహితులగు భూ
కాంతులు బాంధవులును న
త్యంతామోదంబుతో(బయనమై యప్పుడే

అరుదెంచి దండువిడియ(గ(
బరివారముతో(బ్రభూత పరివాహముతో(
దెఐపేమియి లేకయె క్రి
క్కిటిసి యుపప్లావ్యమంత కిటకిటలాడెన్

కుంతి భోజులుకొందఐ గొంతి యన్న
దమ్ములును మాద్రిదేవి సోదరు(డు శల్య
ధారుణీనాథు(డొకఁడును వైవగతిని
బాండవుల(జేరరారైరి పల్కరైరి

పోసరమెత్తి చిత్తముల భూవరుల త్తరి బిత్తరించి మా
మీసములుండిరేయనుచు మీసములన్ మెలివెట్టి దువ్వుచున్
రోసపు(బల్కరాడుచును బొచ్చుచు వారలొకర్లొకళ్ళతో
గోసు(దలంపకుండ(దెగ(గోయుచునుండిరి కో(త లెన్నియో

వేఐగ ద్వారకాపురికి(బెండ్లికి రమ్మనువార్త వచ్చిఢున్
సారసపత్రనేత్రు(డొకసారి మనోబ్జమునందు సర్వమున్
బాఐ(గ(జూచి పాండవులపాలికి(బోవుట కర్జమంచు ని
ర్ధారణ(జేసి వైనమయి దారుకు రమ్మని చెప్పినంతటన్

చతుర్థాశ్వాసము

కౌమోదకీనందకసుదర్శనంబుల
బహు జాగరూకుఁడై భద్రపఱచి
శుభ్ర చిహ్నితశైభ్య సుగ్రీవ మేఘ పు
ష్పవలాహకాబ్వరాజములఁబూన్చి
పైరి దుర్లోక దుర్వారమై క్రూరమై
తనరారు గరుడ కేతనముఁగట్టి
దారుకుండు రథచోదకుఁడై శతాంగంబు
నిటు పన్నికొనితెచ్చి యెదుటబెట్టి

బలుడు కృతవర్మ సాత్యకీ ప్రభృతు లెల్ల
బయలుదేర వెంటనె యుపప్లావ్యమునకు
దారిలో వాసుదేవుండు తలఁపసాగె
భావికార్యంబులను గూర్చి యీవిధంబు:

ఆర్యసంఘమందున నేఁటి కవతరించె
ఘోర వైరాగ్ని దానిఁజల్లారకుండఁ
బట్టుదలతోడఁ గాపాడవలయుఁ గాన
సంధి చెడఁగొట్టితీరెద రంధిఁజేసి

సంధి నియమంబులను విన్న జగతియెల్ల
బళి! బళీ!! యంచు శ్లాఘింపవలయు, సంధి
కుదురకుండఁ బోవలయు లోకులకు రాజ
నీతి నైపుణిఁ జూపింపనేర్తు నేఁడు

నా పూనుకార్యంబునకుపోద్బలంబులగు పరిస్థితులు పెక్కులుగలవు.

గురు ధనుర్వేది పాంచాలకుల విరోధి
గురుఁడు తనయూళ్లు పాలించుకొనుచునుండ
బ్రదికి యున్నాఁడు జీవచ్ఛవంబు కరణి
మానధనుఁడైన పాంచాల మనుజవిభుఁడు

కురుపాండవు లొక్కటియై
గురుదక్షిణకొఱకుఁ జావఁగొట్టి ద్రుపద భూ
వరు వారణావతంబును
మటీ మూకందిఁగొనుచెల్ల మాకుండెలియున్

గురుదక్షిణ యనుచు ధను
ర్గురునకు నీయూళ్ళు రెండు గొనియిచ్చిరి మున్
కురువర పాండుకుమారులు
గురువశమై యుండె నాఁటఁ గోలెనవిరెండున్

దుర్మదుఁడై విభాకరసుతుండు మనుండెరలించి యెన్నఁడో
దోర్మదమొప్పఁ గైకొనియెఁ దొల్లి చలంబున మాకుశస్థలిన్
మర్మము జీల్చుచుండెఁగద మున్మది నేటికి బూటకంబులన్
ధర్మజు సమ్మతింబఱచి దానిగ్రహింపఁగఁ బోలు నేర్పునన్

కావునఁ గుశస్థలియును మాకందివాస
ణావతముల వృకస్థలిందప్పకిచ్చి
మరియు నేదేని యొక యూరు మాకునీయ
సంధియగు నంచుఁ జెప్పింతు జడియకుండ

దీనంజేసి స్వార్థపరాయణత్వమునఁ దప్పక,

పాంచాలురు నాపట్టయి
కొంచింపరునన్ను గొల్వఁ గూరిమితోడన్
గొంచెంబైనను మమ్మెది
రించంగలవారలుందురే సభలోనన్

ఐదూళ్ళేనడిగించెద
నైదూళ్ళనుగూడ నీయనని కురుపతిచేఁ
గాదనిపించెదగట్టిగ
నాదోసముఁ గప్పిపుచ్చి నటియించెదనే

రాయబారంబు నడపెద రాజరాజు
కడకు నారాజనీతి ప్రకారమెల్ల
బయలుపడకుండ రాజప్రపంచమంత
నన్ను నగ్గింపఁ జూపింతు నాదుశక్తి

కౌరవులు భీతులైసంధిఁ గోరి పాండ
వులకు నీయూళ్ల నైదీయఁ గలుగునొక్క-
మేలు; కాకున్నచో రెండు మేళ్లుగలుగు
లగ్గుగాని యిందేమియు నెగ్గులేదు

శ్రీకృష్ణుండిట్లు తర్కించుకొనుచు, బలరామకృతవర్మ సాత్యకి సహితుండై యుపప్లావ్యంబుఁజేరి తనకై యెదురు చూచుచున్న రాజలోకంబును సమాదరించి, పాండవులంగుశల సంప్రశ్నముఁజేసి, రాజహంసంబురీతి నడయాడుచు, నిష్ఠగోష్ఠిఁ గొంతప్రొద్దుపుచ్చెను. పదంపడి యభిమన్యు పెండ్లిముచ్చటలు దీర, నేకాంతంబునఁ గృష్ణుండు ధర్మజుంగూడి పెద్దప్రొద్దు సంధివిషయంబుఁ గూర్చి చర్చించి మెత్తఁబఱచి, యైదూళ్ళ

నడుగుటకు ధర్మజు నొడంబఱచి, సింహాసనంబున నియ్యది నిర్ధారణఁజేయుట యుత్తమంబని యూహఁజేసి యేమెఱుంగ నట్లు మిన్నకుండెను.

ఆమఱునాఁడు నిండుసభయందున రాజులుకొల్వుదీర్చి యా బాహునఁ బాండవుల్వడిన బన్నములందలపోసి, యింక సం గ్రామము దప్పఁబోదు, కురురాజనరాని వృథాభిమాని తా నేమెయిఁ బంచిపెట్టఁడెవరెన్నివిధంబుల నొక్కిచెప్పినన్

ఆమాటల నీమాటలఁ
దామసులై యిట్లుచెప్పు ధరణీపతులన్
మోమోటపఱచి మెల్లఁగఁ
దామసిలఁగఁ గోరిపల్కె ధర్మజుఁడంతన్:

ఓనృపులార ? మీరుకని యుంటిరె? వింటిరె? యెన్నఁడేనియున్ గానలకేగు పండెపునుగల్గిన జూదము మోసగింపఁగా నీనియమంబువెట్టి మము నెల్లరఁ గానలకంపినారు మే మానియమంబుఁ దీర్చియిపు డంచటి ముందటనుంటి మిగతిన్

జూదము పూర్వములేదా ?
జూదములోఁ జూటి గొన్న శూరులులేరా ?
యేదీ వారిటు జేసిరె ?
జూదపు గెలుపొక్క గెలుపె సుజనులకెందున్?

సిగ్గగుచుండె మీయెదుటఁ జెప్ప రజస్వల నేకవస్త్రునున్ బెగ్గిలఁ గొప్పువట్టి పదివేవురు చూడఁగఁ గొల్వులోనికిన్ సిగ్గిలకీడ్చి తెచ్చి యొకసెక్కపులాడరె క్రొవ్వుచేత ? నీ యెగ్గులు రాచబిడ్డలు సహించెదునట్టివె? మీరుచెప్పుఁడీ!

పెద్దలు ద్రోణభీష్ములును బెద్దలు బాహ్లిక సోమదత్తులున్
వద్దనరైరి జూదమును వద్దనరైరి పణంబులొడ్డ మా
వద్దనయుండి చూచెదరు వద్దన వారికి మాకు నిట్లు స
య్యెద్ద తొలంగునే యిటుల? యుద్ధమువచ్చునె సర్వనాశమై?
జూదమునాడు నాఁడనిన చొప్పుననే పసమూఁడు వర్షముల్
కాదనకుండఁ గ్రుమ్మడుచు గాననసీమలయందు డాఁగి యె
ట్లోదరిఁజేరఁ గల్గితిమి లోకులఁ జూడఁగనింక మీఁదటన్
మీ దయ యెట్లు చేసినను మీరలె దిక్కయినారు నేఁటికిన్
అడుగుటలేదు మేము సమయంబనియన్యుల భాగమీయఁగా
నడుగుట లేదు భూతలము నంతయు మాకును గట్టఁబెట్టఁగా
నడుగుటలేదు మేమిపుడ యన్యులరాజ్యముఁ బంచిపెట్టఁగా
నడిగెదమింతె మా జనకుఁ డార్జనఁజేసిన యర్థభాగమున్
కావున,

రాజరాజుకడకు రాయబారమునంపి
యిచ్చినట్టిదేదొ పుచ్చుకొనుటొ!
కాక రణముఁ జేసి కైకొందమందురో
చేతఁబడిన పుడమిఁ జెప్పుఁడన్న

బలరాముండది యూలకించి పలికెన్ బౌరవ్యవంశాగ్రణీ!
బలమున్ నమ్మి రణాంగణమ్మునకుఁ బోవన్ ధర్మముంగాదు మీ
రలు రోషంబున సంధియత్నము లొనర్పన్ మాని, కాల్దివ్వ లో
కులు నోనాడరె మీదెదోషమని మీకున్ మేలు చేకూరునేన్?
అన్నదమ్ముల బిడ్డలరైన మీర
లొకపవిత్రాన్వయంబున నుద్భవించి
పంచుకొనలేక పోరు సాగించిరన్న
విన్నవారలు నవ్వరే పృథ్విలోన?

పాలడుగంగఁ గొలవుని పాలికిఁ బంపుము రాయబారమున్
మేలగు సంధియైనయెడ మీకునువారికిఁ గాకపోయినన్
నాలుగుమూలలన్ గల జనంబు మిముంగొనియాడియాడి యే
వాలుననేని మీరెగెలువన్ వలెనంచుఁ దలంతురన్నచో

శినివరుఁ డాలకించి యిటుచెప్పెను బిమ్మటఁ దత్సభన్ సుయో
ధనుఁడతిలోభి వానికిని దగ్గరనుండిరి కర్ణసౌబలుల్
మనలను లెక్కఁపెట్టఁడు సుమావృధ! వానికిరాయబారమున్
బనుచుటగాన నీమెయిని వైరమెచాటుట నామతంబగున్

బంధుజనంబులోఁ గలఁత వచ్చిన నిద్దురఁ బోక యెట్టులో
సంధియొనర్చి యెల్లరకు సౌఖ్యముఁ గూర్పఁదలంచు దుష్క్రియా
గంధములేదు కల్లయెఱుఁగంజనఁ డుత్తయమాయకుండునున్
బంధుజనప్రియుండు సమభావుఁడు మాబలదేవుఁ డెప్పుడున్

కార్యగతి తెఱంగెఱుఁగండు కపటిగాఁడు
కాన నామాటలనునెల్ల గట్టిపెట్టి
గఱువచందంబుఁ దలపోసి కత్తిఁగట్టి
పాలు పంచించితీరఁగావలయు నిపుడు

దండిమగలు కలరు మన దండునందు
భయముపడనేల? సంధికిఁ బంపనేల?
భయదఘోర బాణకృపాణ పాణులగుచు
సదమదింతురు కురురాజ సైన్యపట్టి

ఈమాట లాలకించుచు
దామోదరుఁడపుడు పల్కెఁ దగ దనకుండన్
భూమీశ్వరు లాసభలోఁ
బ్రేముడి నందఱును జెవులు టిక్కించి వినన్

లోకులు పాండవేయులదె లోపమటంచును జెప్పికొందు రే
పోకలు పోయినన్ గురువిభుండటు కావున సంధియత్నముల్
మేకొని చేయఁగావలయు మీరలు కౌరవరాజు సంధినిన్
బోకడఁ బెట్టకుండఁ డతిమూర్ఖుఁడు గల్గును దీన లాభమున్

జనవాక్యమ్మనుకూలము
మనకగునది కల్గునెడల మనకుం జేకూ
రును బలమెంతో కావున
మనుజేశ్వరులార వద్దుఁ మానఁగ సంధిన్

కౌరవరాజు పక్షమునఁ గయ్యము సేయఁగ నున్నవారు దు
ర్వారులు దోణభీష్మ లతి బాహుబలాఢ్యులు సంధియత్నముల్
మీరలు సేయకున్న మితిమీఱిన కోపముఁ బొంచవచ్చు, నె
ట్లో వెరవాఱ వారలను లొంగఁగఁదీయుట మేలు ధర్మజా!

కౌరవేశ్వరుండు కలుషాత్ముఁడై సంధి
కిచ్చగింపకున్న నేవగించి
పక్షపాతమూని వారిర్వురు మనకు
మేలుసేయవచ్చు జాలిపడుచు

జలజాక్షుని నుడువులువిని
తలలూఁపిరి యిదియె మంచి దారియనుచు భూ
తలపతులు ధర్మసూనుఁడు
పలికెను నిండోలగమునఁ బదపడి యిటులన్

గతజల సేతుబంధనము కల్గఁగఁజేయునె యెందు మేలు? దు
ర్గతులనుబొంది యింతదనుకన్ గొఱప్రాణముతోడనుండి మీ
యతులిత బాహుశక్తి విజయమ్మును నమ్మిచుఁదండ్రిపాలు గో
రితి మదికూడ నీయనని పేర్మిలుచునుండెను ధార్తరాష్ట్రుఁడున్

పద్మనాభునికన్న సుపాయశాలి
లేడు మనపక్షమందు గాలించి వెదుక
గాన రాయబారిగ నేను వాని బంపు
చుంటి దేవునిపై భారముంచి నేడు

శ్రీకృష్ణుండీ ప్రసంగంబాకర్ణించి తనమంత్రంబుపాత్రనియెఱింగి, దాత్పర్యంబు బూనసంగీకరించిన ధర్మజుండతి హృష్టుండై,

దేవగురునంత వాడవో దేవ! నీవు
నీకు నీతులు గఱపంగనేర మైన
మా మనోగతు లెఱిగించి మసలకుండు
మపల నీయిష్టమెట్లో యట్లాచరింపు

పాండున్నపాలు బిడ్డలము పాండున్నపాలుని పాలు పంచి మా కిండని మేముగోరదగదే? యిదితప్పని చెప్పు పెద్దలిం దుండిరె! తండ్రి సొత్తుపయి నుండదె బిడ్డల కాస మాకు ని ట్లుండుట నేరమౌనె చెపుడోన్న పసత్తములార మీరలున్

కూల్పజాలము మాపాలు కోసరంబు
నిఖిల భూపాలచంద్రుల నేలపాలు;
ఆర్తరావముల్ మినుముట్ట నవని నేల
జాలమింకేల జాలంబు సంధిసేయ !

పద్మనాభ! మా సాబాలు పంచిపెట్ట
నిష్టపడకున్నచో గౌరవేశ్వరుండు
నిఖిలజనపాలలోక సమ్ముఖమునందు
వినుము కడసారిమాట జెప్పెదను నేను

చతుర్థాశ్వాసము

కదనమన్నచో భయపడికాదు సంధి
సల్ప, వంశక్షయమునకు జంకి కాని
కాన నైదూళ్ళ నిచ్చుచో గాదునాక
యెప్పు వారల మీమాట దప్పబోము

అనియెవ్వియంటివేని వృకస్థలి కుశస్థలి మాకంది వార
ణావతంబు మఱియేదేని నొక గ్రామంబు. ఈమాటలు ధర్మ
జుని నోటినుండివెలువడినంతనే ధర్మజుండింత పేదఱికంబు
జూపునే యనువాఁడును ధర్మజుండెంత పాపభీతికలవాఁడను
వారును, సాత్యకి ధృష్టద్యుమ్నులు గలుగఁదనకింత పిఱికితనమేల
యనువారును, ధర్మజుఁడుసామాన్యుఁడె! యిందేదియో
నిగూఢ రహస్యంబిమిడియున్నదని తలంచువారునై సభ
యంతయు గుసగుసలతో నిండిపోయెను.

ధర్మపుత్రునిమాటలు తనదుచెవులఁ
బడెనొ పడలేదొ ద్రుపదభూపాలపుత్రి
చిఱ్ఱుబిస్సుమనుచు లేచి చెప్పె బొమలు
ముడివడఁగ నేలిదపు మూతి ముఱికటించి
ఏమని సంధి సెప్పవుగ యే వినఁగూడదె సంధిమాట ? ని
న్నేమని చెప్పఁగోరెను నరేంద్రుఁడు కౌరవరాజు కొల్వులో
నేమఱియుంటి గృష్ణ యిది యిట్టనిచెప్పిన నాలకించి యెం
తోముదమందెదన్ బతులతోడిద లోకమ యాడువారికిన్

ఓళ్ళయిదిచ్చుచో దనివి నొందెదమంచనినాఁడె ధర్మరా
జిళ్ళును వాకిళుల్ దమకునేవియుఁగల్గమి నిన్నమొన్నదాఁ
కేళ్లకొలంది కాబడవు లేలినరాజులువీరు; వీరి కై
దూళ్ళునుగూడ లేనియెడ నుండగనేర్తురె రాజ్యమిత్తో?

నామగలేవురుంగలిసి నా పగఁ దీర్పక మిన్నకున్న నే
నేమనుదాన? నీయెడకు నిప్పుడువచ్చిన రాచవారలో
యేమిమొగంబుఁ బెట్టికొని యిండ్లకుఁబోదురు వాసుదేవ! యీ
భూముల నాడువారలకుఁ బుట్టుగతుల్ మఱిలేవె చెప్పుమా !

ఎఱుఁగవే నీవు వారునన్నెంతలేసి
మాటలనినారొ సభలోన మఱువఁగలనె ?
వారునన్ బఱిచినపాట్లు వాసుదేవ !
యెచ్చటేని యిల్లాండ్రు సహింపఁగలరె ?

ఏమనిసేతుమంచు నృపు లిచ్చటనించఱుకూడి యుండఁ దా
వేమని సంధిసేయుమనె నీపునరాజను గాక కృష్ణ ! నీ
నేమిమునింగిపోయెనని యీవెడ సంధికి రాయబారివై
యేమనియుండ హస్తినికి నేగుచునుంటివి నాకుఁ జెప్పవే

ముడికోకఁ గట్టుచుంటిని
ముడివేయకయుంటిఁ గురులు ముడిబొమదక్కన్
ముడి దుర్యోధను కుత్తుక
ముడి యూడకరముడి శాంతిఁ బూనంగలనే

చెనఁటియైన దుశ్శాసను చేతిర్వేళ్ళ
సగముద్రెసినయట్టి కేశంబులివిగొ
దాఁచియుంచితి నిన్ని వత్సరములెల్ల
దారుణపరాభవాగ్ని చల్లారకుండ

చతుర్థాశ్వాసము

ఎట్టయినన్ దరించితిమి యేడుతరంబులదాఁకనేఁటికీ
చుట్టఱికంబు చేతనసుచున్ ముదమొంచఁగమాదుతండ్రిచే
పట్టితిఁబంచపాండవుల పాగుగఁగోటరికంబుఁజేసినే
బొట్టెలఁగాంచితిన్ భరతభూమిని వన్నెకువాసికెక్కితిన్

ఇన్నియుండియు నాబ్రతు కిట్టులయ్యెఁ
బతులుచూడంగ నన్ గొప్పువట్టి సభకు
నీడిపించిన యాచేయి యేనుఁజూడఁ
ద్రెళ్ళిపడదయ్యె నాయేడ్పు తీరదయ్యె

పంచపాండవు లైదూళ్ళ పాలిగాండ్రె
యంచు మాతండ్రి యెఱిఁగి యున్నట్టియెడల
నిట్టి సంబంధమునుగూర్ప నిష్టపడఁడు
పెళ్ళి సేయఁబోవఁడు వారి కాళ్లుకడిగి

కొలువున కీడిపించెననుఁ గొప్పును బట్టిన ప్రాతికామిచే
గిలగిలమంచు కొట్టుకొని కెవ్వున కేకలు వేయుచున్ రజ
స్వలనని చెప్పుచున్నను సభన్ వినకొల్లక కౌరవేంద్రుడున్
గిలకిల నవ్వె నాతనికిఁ గడును రోయక యుండనేర్తునే?

వగలు కండ్లారఁజూచి నా మగలు పగలు
దీర్చి నాయెగులుదిగులు దీర్పకున్న
సెగలు చిమ్ము తూపులు గల్గు జెట్టిమగలు
నా సహోదరుల్ తండ్రియు నాకు లేరె?

రాచపుట్టువుఁ బుట్టియు రాచదొరలు
మలయు పేరోలగమున నా మగల యెదుటఁ
బరులచేఁదిట్లు తిని యేల బ్రదుకవలయు?
యంత తీపియా ప్రాణంబులన్న కృష్ణ?

పాపైన మఱచిపోవును
భామిని మఱవంగఁబోదు పగనెన్నఁటికిన్
దామోదర ! యాలింపుము
నామాటలు, సంధినాకు నచ్చదు నేఁడున్
ఏటికి దొరలెల్లరు నీ
వీటికిఁ జనుదెంచినారొ విల్లంబులతో?
నేటికి నిటఁగూర్చుంటిరొ ?
బోటిక నభయంబు నిచ్చి బ్రోవఁకయున్నన్

అతిరథులున్ మహారథులు నంచఱుకూడిన నిండు కొల్వులో
నతివయొకర్తు చెప్పవలెనా? యిది క్షత్రియధర్మమంచు భా
రతకుల వీర్యమున్ మఱచిరా? తగునా? యిటువంటి జోలికూ
డుతినుతలంపుమీకు టకటొంకులు చెల్లునె సంధిగల్గునే!

భీమసేను గదను విజయుగాండీవంబు
నెఱదనమ్మి మోసపడిసదాన
నిండుకొల్వులోన నేఁబడ్డబన్నంబుఁ
దీర్పఁగలునట్టి దిక్కులేదు

మా కులగౌరవంబు కనుమాయకయుంపఁగఁ గోరుచున్న యీ
మా కుల దైవతంబయిన మాధవుఁడేమనె? ద్రోణ భీష్ములో
యీ కురురాజుపక్షమయి పత్తురటంచునుగాదె? చెప్పుఁడీ
మీకు భయంబుకల్గునెడ మీరలు నిండ్లకుఁబోవవచ్చుగా

ముసలివగ్గు లిర్వురునేఁడు బుసలుకొట్టి
భయముకల్గిన మీరలు పాటిపొండు
కాంచెదముగాక యేమౌనొ కట్టకడకు
దారలేనట్టి యీయాఁడుదాని బ్రతుకు

అయినను రణపరాఙ్ముఖులు కానన్న మిాత్రో నేను
చెప్పనేల్త; ఇన్నింటికి మిన్నగలసిన పనియేమున్నది?

నన్నుఁగాంచిన పాంచాల నరపరుండు
నన్నుబెంచిన జోదుమాయన్నకలరు
కయ్యమును వారు చేయరే కత్తిఁగట్టి
పేరు చెడ నామగలు సంధిఁ గోరుచున్న?

వీరపత్నినని నేను గర్వించుట నేఁటికి సంశయాస్పద
మయ్యె. కాని నేనింకను వీరసుప్రగనే యుంటిని.

హైడింబేయుఁడు లేఁడా?
లేడా యభిమన్యుఁడింక లేరా? ననుఁగా
పాడంగా నా బిడ్డలు
నాడింపనె కౌరవేంద్రు ననిమొనలోనన్

బాణము చేతఁబట్టిన నృపాలుడుఁ ప్రాణములెక్కఁపెట్టకేఁ
బాణమువేసెఁదొల్లి తలప్రాణము తోకకు వచ్చుచుండినన్
బాణమువేయ జంకెదరు ప్రాణభయంబుననేఁడు మీరలీ
క్షోణిని మిమ్ముబోని రణశూరులఁగంటిమె యెన్నఁడేనియున్

సంగరభయ నిరాసంబును రణోత్సాహజనకంబునైన
యీ ద్రౌపదీవాక్యంబులాలించి, కొల్వంతయు నిస్తరంగ
నీరాకారంబుఁబలె నిశ్శబ్దముగానుండ, వాసుదేవుండు మెల్లగ

బీభంబుననుండి ప్రేచి ద్రౌపదీదేవి దక్కునకు దరహాసచంద్రికల
బ్రసరింపజేయుచు మృదూక్తుల నిట్లు ప్రసంగించెఁ:

ఎఱుఁగవె తల్లి నన్నుఁ బగనీగకయుందునె యెన్నఁడేనిఁ? నే
నెఱుఁగనె నిన్నుఁ గౌరవనరేశ్వరుఁడా సభకీడ్చితెచ్చి యం
దఱు వినుచుండఁ బల్కినవిధంబును దుస్సహవర్తనంబు? నే
నెఱుఁగక చేయుచుంటినని యెంచకు మీపని యిట్టు సోదరీ !

ఉడుగుము శోకమేబ్రదికి యుండిన నీపగయెల్ల దీర్తు నీ
వడుగకయున్నచో మఱతునా? యిపుడెంతటి బేలవైతి వీ
యడుగులు రెండునున్ బవరమందున మార్తఱ నెత్రుఁబోటిలోఁ
దడిపెదనంచు నేను శపథంబును జేయుచునుంటి సోదరీ !

వేడినెత్తుటి తొంగిళ్లు ప్రేళ్ళనుండి
జారిపడుచుండ యువరాజు సంతసమున
జడలుగట్టిన నీకురుల్ చక్కదువ్వి
మరులు ముడివేయఁ గలఁడమ్మ మాటలేల ?

ఇట్లు సమాధాన వాక్యంబులఁజెప్పి ద్రౌపదిం బట్టు
వఱచి, యూరార్చి,

చ తు ర్థా శ్వా స ము

శ్రీకృష్ణుండు ప్రయాణోన్ముఖుండగుట, సహదేవుండు తిలకించి నదరించుకొనుచు, గృష్ణునిఁజూచి యీగతి నుడివె:

ఒచ్చెములేదు కౌరవులు యుద్ధముమానిన మానకున్న ని
క్కచ్చిగ మాటలాడి మన గౌరవముం జెడకుండ సంధికై
యిచ్చకముం గనంబఱపు మింతియె పెక్కులవద్దు వారలున్,
గచ్చియమానకున్న మన కచ్చెను దీరిచికొందమంతయున్

అయిన నది యటులుంచి యిటు వినుము.

రాజునకును నే నెదురాడ రాదు గాని
చెప్పుచున్నాఁడ నొకమాటఁ జెవినిజేర్పు
సంధిసేయంగ నీకెట్లు సాధ్యపడునొ!
ధర్మనిర్ణేతవైతి వీ తరుణమందు

జూదమునాడు నాఁడుమనజూదరిపందెముఁ బెట్టినాఁడొకో!
మాదగుదాయమెల్లఁ గురు మానవ నాథున కిత్తునంచు; వాఁ
డో! దయమాలి సర్వమును డొంగిలె సీపదుమూడు వర్షముల్
పేదఱికంబుఁ బాపుటకుఁ బెత్తనముం బయివేసికొంటివే?

పదుమూఁడేఁడుల్ యీయాయము
పదిలంబుగ సంప్రతించి వశపఱచనచోఁ
గుదురింతువె సంధిని? నీ
పదకంబేమియొ తెలియదు బావా! నాకున్

శ్రీకృష్ణుండీ వాక్యముల నాకర్ణించి సహదేవునిభుజంబుఁ దట్టుచు నీచెప్పిన ధర్మసూక్ష్మంబు బుధజన గ్రాహ్యంబు, కౌరవరాజు సభలో సంధిప్రస్తావన సమయంబున నీనుడులు

మనస్సునందుంచికొనియె ముచ్చటించెదవని బుజ్జగించుచుఁ
బ్రయాణంబు సన్నద్ధపఱచి వివిధాయుధంబుల రథంబునందిడి
కొని సాత్యకిని రథంబెక్కించికొని తాఁ బక్కఁ గూర్చుండఁ
బెట్టికొని హస్తినాపురికోన్మ్రుఖుండై పోయి,

ఎవని పాత్రతాపుర్రీడు తన హృదయమందు
సతము లేశంబు నమ్మక సంచరించు
చుండి యొకకంటఁగనిపెట్టి యుండునట్టి
విదురునింట శ్రీకృష్ణుండు విడిది దిగియె

సుయోధన సార్వభౌముని కొలువుకూటంబుఁ బ్రవేశించి సంధి విషయక ప్రసంగంబుఁ గావింపకమున్న హస్తినాపురమునందలి రహస్యంబులఁ దెలిసికొనుట ధార్యంబనియెంచి వినుచుండు ధృతరాష్ట్రునుండియుఁ బాండవపక్షపాతియని యెఱింగిన వాఁడగుటచే శ్రీకృష్ణుండు వినుసునిఁట ఒనచేసెను. సుయోధనుండిదియెఱింగి మంత్రిసామంత పరివృతుండై, విదురునింటికిం జనుదెంచి కుశల సమాచారంబు లడిగి తనయింటికి విందారగింప రమ్మని శ్రీకృష్ణునిఁ బ్రార్థింప,

పాండుపుత్రులకును బగవాఁడవౌట
నాకుఁ బగవాఁడవైతివి న్యాయమగునె
యెంచఁ బగయింట విందారగించుటనుచుఁ
బుల్లవిఱుపు మాటల నంపిపుచ్చె రాజు

నుఱునాఁడు రారాజొద్దోలగంబుఁ దీర్చి సంధివిషయక ప్రసంగంబు విన శ్రద్ధాళువై సింహాసనంబునఁగూర్చుండఁ

గమలనాభుండు సాత్యకి కృతవర్మలంగూడి కొలువుంజొచ్చి
యామాటల నీమాటలఁ గొంతతడవుపుచ్చి జల్మాకుఁడై ధర్మ
రాజంసిన బట్లువోలె,

ఫాలబుగ్గలతోడఁ బాఱాడునప్పటి
నుండి ధర్మాత్ములు పాండుసుతులు
గురువృద్ధజనముల గురుభక్తి సర్వదా
కొలిచి సేవించిరి కొఱఁతలేక
పంచజనులకెల్లఁ బంచప్రాణములౌచు
సంచరించిరివారు శ్రద్ధతోడ
దాసదాసీజన తండంబుఁ బ్రేమతో
నిరతంబు సాకిరి నిన్నుఁబోలె
పెక్కుమాటలేటికి? నింటి పెద్దవనుచు
నడుగులకు మ్రొక్కులొత్తిరి యహరహంబు
నీకు నట్టివారలను ధృణీకరించి
పరుల పంచలఁ బట్టింపఁ బాడియగునె?

తడయక వారు ధర్మమొ యధర్మమొ జూవపుఁ గట్టుబాట్లచే
నడవులయందుఁ గ్రుమ్మరుచు నాకలిదప్పుల కోర్చి యెట్టులో
విడివడి వచ్చి నేఁడు పృథివీపతులంచటిఁ జూడఁగల్గి రీ
యెడ మిమువంటిధర్మపరు లెద్దడిచేయుట ధర్మ్మమౌనొకో
పాండున్నృపాలు పాలు తమ పాలొనరింపుమఁటంచు జాలితో
నిండుసభన్ వచింపుమని నేర్పునఁజెప్పిరి యాంబికేయ! నీ
కండఁగనుండు నేర్తురు యథార్థముఁ జెప్పుచునుంటి నిప్పుడే
యొండనకుండఁ బాండపుల నొప్పరికింపక పిల్వఁబంపుమీ

దుర్యోధనుండతి ధూర్తుఁడై చిననాఁడు
పెక్కుకష్టంబులఁ బెట్టినాఁడు
లక్కయిల్ గట్టించి లాలించి యందుంచి
వచించి తగులఁ బెట్టించినాఁడు
నీచాతినీచమౌ నెత్తంబు లాడించి
మించియిల్ వెడల గొట్టించినాఁడు
కాకోదరములెన్నో గడియించి తెప్పించి
భీమసేనుని గబపించినాఁడు

ముట్టుతను సభకీడ్పించి ములుచయగుచుఁ
బల్వారి యెదుట నవమానపఱచినాఁడు
చేయరానట్టి పనులెన్నో చేసినాడు
సాధువని యెంచగలవె దుర్యోధనుండు ?
కావున దమ్ముబిడ్డలను గాదని చెప్పుటకన్న నీసుతున్
భూవర! త్రోసిపుచ్చిసరిపుచ్చవె దాయము పంచిపెట్టవే
వేవురు మెచ్చికొందురు వివేకముఁజూపితివంచు దాన ఘో
రావహమెల్లఁ దప్పు నృపులందఱు సౌఖ్యమునందుచుండఁగన్

కర్ణసుబలపుత్రుల ప్రసంగంబు విన్న
భారత కులక్షయమునకే దారిచూపు
జెడుగుమాట లాకర్ణించి చెడఁగనేల?
పరువు మర్యాదలు సెలంగ బ్రదుకలేవె?

కృష్ణుండీగతిఁ బెక్కు తెఱంగుల రాజనీతి వైశద్యంబు
విశదంబగుచుండ ముచ్చటింప,

[1-౬]

సంధివిషయప్రసంగంబు సల్ప మొదలు
పెట్టినపుడెంచఁ భూమివిభులు సంధి
సుముఖులైయుండి కృష్ణుని సూక్తులెల్ల
ముగియువేళకెల్లరు పరాఙ్ముఖులైరి

అంత సుయోధనుండుద్దిక్తనయునుండ్డై లేచి సభనెల్లఁ గలయంజూచి వాసుదేవునిదిక్కుమొగంబై "బావా!. యీ సంవేశంబుతోఁ బనియేమి?

అవిభాజ్యంబగు రాజ్యమైన కురురాజ్యంబందు భాగంబు నీ
వెవియో చెప్పుచుఁ బంచిపెట్టుమన నే నెవ్వండనో! నీ వెఱుం
గవె? ముత్తాతగు బాహ్లికుండడుగొ! భాగంబాతఁడర్థించెనే?
వివదింపన్ దలపోసి పంచుమనుచున్ వేలార్చెనే యన్ననున్?

ఓ యదునందనా! పెక్కుమాటలేటికి?
నిఖిలధారుణీ చక్రంబు నేఁటిదాకఁ
దఱుకు నాకత్తిమొన యందు నిలిచియుండెఁ
బరుల ప్రార్థింప నీకేమి వచ్చిపడును?
మాట వ్యయమౌట యొక్కటే బూటకీఁడ"

సారసనేత్రుని నుడువులు
రారాజు వచించినట్టి ప్రతివచనంబుల్
కౌరవపక్ష నృపాలకు
లోరిమి విని తలఁచిరిట్టు లుల్లములందున్:

పాండవులు ధర్మపరులు గావచ్చుఁగాని
యితఁడు రారాజు దూషింప నేలయనుచు
నపుడు గ్రుడ్డెట్టిఁజేసి ధరాధిపతులు
కత్తులను ముట్టసాఁగిరి బిత్తరించి

కౌరవపక్షయోధులకుఁ గల్గినయట్టి యశాంతినెల్లఁ గ
న్నారఁగఁజూచి సంతసిలి యాదవవీరుఁడు దూరదృష్టిచేఁ
గౌరవ పాండవేయులకుఁ గాదిఁకసంధియటంచు నెంచి గం
భీరమనస్కుఁడై పలికె వేరమునంతయు డాఁచిపెట్టుచున్:

పిన్నలు పెద్దలు నీసభ
నున్నారుకదా యిఁకేమి యుండగలదు? నా
విన్నపమొక్కటి వినుఁడీ
యన్నెపు పున్నెంబువలదయార్యుల కెందున్?

పాండు నరపాలు సంగోరు పాలుపంచి
యీయమీకు నిష్టంబు లేదేని తుదకు
నిప్పుడేవుర కేనూళ్లు లిచ్చి సంధి
సేయఁబాడిగాదో యాంబికేయ! చెపుమ

ఆయూళ్లెవ్వియంటివేని వినుము కుశస్థలి వారణావతంబు
మాకంది వృకస్థలి మఱేమేదేని యొక గ్రామంబు

కడసారిమాటఁ జెప్పితిఁ
గడగండ్లను దెచ్చికొనుట కర్జంబగునా?
చెడుగులమాటలు విన్నన్
జెడు రెండుకులంబు లేమి చెప్పఁగవలయున్?

రాధేయుండు శ్రీకృష్ణ వాక్యంబులయందలి నిగూఢ
భావంబు గ్రహించి వెంటనే చిడిముడిపాటులేక,

జలజాక్ష! నీయెత్తు సాఁగిరాఁకమీఁద
నింతమాత్రంబు మే మెఱుఁగలేమె?
కలహంబు మాలోనఁ గల్పింపనెంచి యీ
యైదూళ్ళనే కోరి యడిగినావు
నాకుఁగుశస్థలి, మాకందివారణా
వతములు గురునకు వచ్చుఁబెఱిఁగి
యాయూళ్ళ నవిగితి పందుచే రారాజు
పై మాకుఁ గోపంబు వచ్చుననుచు

సంధిచేయ దుర్యోధన చక్రవర్తి
యిష్టపడెనేని నైదూళ్ళనిత్తుమిపుడె
సకలకురురాజ్య సౌభాగ్య మొకటె మాకు
వలసినట్టిది, వేయేల వాసుదేవ?
రవితనూజు పల్కులువిని రాజరాజు
సింహసంహనసుఁడు దిగ్గి సింహపీఠి
పలికె గంభీర భాషణంబులనుసభికు
లెల్లఁ దలయూఁచి కొండాడ నొప్పిదముగ:

శైశవమునుండి రాజవంశంబు దొరఁగి
పెఱిగి పెద్దవాఁడవయి తాభీరపల్లి
వారి యాచారములెనీకుఁ బట్టువడియెఁ
బల్లెపాటలమానుమో పంకజాక్ష!
చిఱుత తనంబునన్ జదువు చెప్పిన హేతువుచేత భక్తితో
గురునకు మేము వారలును గూడియెపార్షతుఁజాపఁగొట్టి యా
నరపతి రెండుగ్రామముల నాఁచియెసంగితిమౌర! నేఁటికిన్
గురుధనమున్ హరింపగను గోరెనె? ధర్మఁజుడెట్టి శిష్యుఁడో!

విపులతేజః ప్రతాపంబు వెలయ మిమ్మ్
నొడిచిపుచ్చి కర్ణుఁడు తొల్లి పుడికిపుచ్చు
కొనెఁ గుశస్థలి దానినేమనుచుఁ గర్ణ
నడిగి పుచ్చుకొనుచు మీకు నిడెడివాఁడ?

అతి కరుణాసముద్రులయి యాగురు కర్ణులు నన్నుఁజూచి స
మ్మతిపడి యీయవచ్చు బతిమాలిన వారల మూఁడుగ్రామముల్
కితవుని మాటలాడెదవు కేవల మీవెపుడైన వింటివే?
వితరణమిచ్చి యాపయిని వెండియు దానినిగొన్న రాజులన్

పేరుపెట్టి యీ యైదూళ్ళఁ గోరుటేల?
లేవె కురురాజ్యమందు నిఁకేవియేని
యూళ్ళయిదు? వానిఁగోరక యుండుటేల?
యింతమాత్ర నీ మతకంబు నెఱుఁగలేమె?

అఖిల భూచక్రమంత నా కగ్గమయ్యెఁ
బరుషవాక్యంబులనిమెంచ వలదు, వాఁడి
సూది మొనమోపఁ జాలిన చోటుకూడ
నీయ నెవ్వరిప్పింతురో యేనుజూతు

దుర్యోధనసూక్తుల భూ
వర్యులు కొనియాడినపుడు బళిరా! యనుచున్
గార్యజ్ఞులగుచు యాచక
వర్యుని బంధింప మేలు వచ్చునటంచున్

ఒలయక యాత్మలోఁదలఁచి యొక్కరికొక్కరు మూకభాషచే
బొలకువఁజెప్పికొంచు విడిపోవుచుఁ గూడుచు వెంటవెంటనే
కొలువును జొచ్చుచున్ బయటకుంజని వచ్చుచు నొక్కరీతిగా
నలజడిఁ బొందుచున్ దిఱుగుటందఱు గాంచుచునుండనప్పుడున్

ప్రత్యయికుండు తత్సభిక వర్గము పన్నుచునున్న కుట్రనున్
సాత్యకి తా గ్రహించి యదునాథునకున్ వినిపింపనంతయున్
దౌత్యము మాటమానుచు యథార్థముఁజెప్పినయంత నాపగా
పత్యముమాటమీఁదుగ సభన్ ధృతరాష్ట్రుఁడు మాన్ప నెంచగన్

ఐంద్రజాలికుండయిన నందనందనుండు కనుకట్టు ప్రభావంబుచేఁ బల్వురు జోదులు తన్ను బలసికొనుచున్నట్లు కన్పట్టజేసి సాత్యకితోడఁగూడ బయటఁబడినంత వైచిత్రవీర్యుండు కొలువు చాలించెను. రాజులెల్లరు తమతమ నిడిదలకుంజనిరి. లేనిపోని పోరామిఁ గల్పించుకొని శ్రీకృష్ణుండు కర్ణుని కరంబు కరంబునఁ దెమల్చికట్టుకొని తనతోఁ గొంతదూరంబు గొని పోయి, మెల్లఁగా నొరులెవ్వరు వినరానిరీతి నాతని జన్మరహస్యంబు నెఱింగింపఁ గర్ణుండు వాసుదేవుని నెగాదిగ చూచి "కృష్ణా! యీ నీ మేనత్త రహస్యంబుఁ దాఁచక నాకేల చెప్పితివి? నన్నేమని పాండవులం జేరమంటివి? కని పాలు వేసినది కుంతిదేవి. కని పెంచినది రాధాదేవి. కన్నులు దెఱువని నెత్తుకంపును బొదిగిళ్ళత్రోఁబాటు నట్టిటఁ ద్రోసినది కుంతీదేవి; నట్టిట దొఱికిన కసిగందును బొదిగిళ్ళలోఁజెట్టి పెంచినది రాధాదేవి. పుత్రమోహమును దిగ్రద్రావి జాలిలేని రాతిగుండెత్రో నన్నెము పున్నెమెఱుంగనికన్న బిడ్డను లోకాపవాదముఁబాపుకొన గంగపాలుచేసినదికుంతీదేవి; కావుకావంచు నేడ్చుచున్న దిక్కులేని పసికూనను దెచ్చి చన్నుడుపులిచ్చిపెంచి పెద్దను జేసి మంచినది రాధాదేవి. పెండ్లి పేరంటములు చేసి

యపర్మితానందముఁబొందినది రాధాదేవి. నేనెవ్వండనైన నేమి? నేను లోకంబునకు రాధేయుండనగుదును గాని కొంతే యుండఁగానోప. చదువు సాములు చెప్పువారు లేక దేశదేశం బులు తిరిగి తిరిగి ద్రోణునిఁజేర మోమోటమిలేకకుటిలుండై నీకు బ్రహ్మాస్త్ర ప్రయోగంబు నేర్పనుచితికాదని చెప్పి యవ మానపఱచినప్పుడు పరశురాముండో కష్టకాలంబున భార్గవా స్త్రంబు ప్రతిభాపింపకుండునట్లు శపియించినప్పుడు నిష్కారణం బుగ నొక బ్రాహ్మణుండు నన్నుఁ దిట్టినప్పుడు, కుమారాస్త్ర ప్రదర్శన సమయంబున భీముఁడు నన్ను గేలిచేసినప్పుడు నేఁబడ్డ మనఃపరితాపంబు నెవ్వండొటుంగంజాలు? నాకీ ప్రపంచము నందుఁ జోటున్నదాయని సందియంబు పొడమినది. ఇట్లు బ్రాహ్మణులచే శప్తుండనై దిక్కులేక నేనల్లాడిపోవునప్పుడు నన్నుంగని కనికరంబున సుయోధనసార్వభౌముండు నాకాశ్ర యంబునిచ్చి, యాదరించి, గౌరంబిచ్చి, పెద్దనుజేసి,పరివారంబు నిచ్చి, పరివాహంబునిచ్చి సకలవారలలో తలయెత్తికొని తిరుగ నవకాశమిచ్చి మన్నించె. స్వామిద్రోహంబుగాని, మిత్రద్రో హంబుగాని యీ కర్ణునకుఁజేతరాదు. ఓ కృష్ణా! యీ జన్మంబునకుఁ గర్ణుండు రాధేయుండే. సుయోధన సార్వభౌ ముండు నమ్మినబంటే. ఈ మాటకుఁ దిరుగులేదు. గోపాలా! నాకు రాధాదేవి కన్నతల్లి, మహారథుండు కన్నతండ్రి,సుయో ధనుండేలిక. ఇవి త్రికరణశుద్ధిగా జెప్పుచున్న మాటలు. ఈ మహానుభావున కపచారంబుఁదలంచుటకాని చేయుటకాని

మహాపాప హేతువు. తలపెట్టజాలను, జేయజాలను. ఇంక మాటలు చెప్పి నన్నుఁ బడింపక మగిడిపొమ్మ"ని చెప్పి, తటాలున నెలవంది గిరుక్కున మగిడి కర్ణుండు శ్రీకృష్ణుని సన్నిధానంబునకనుండి తిరుగుదుపడుచున్న మనంబుతో వెడలి పోయెను.

అంతట శ్రీకృష్ణుండు నిశ్చయింపడి కొండొకసేపేమియుఁ దోఁచక నిలిచియుండి మేలత్తయగు కుంతిని దర్శించి సభావృత్తాంతం బెఱిఁగించి యామెచెప్పినమాట లాలించి పిమ్మటనితో ముచ్చటించి యటనుండి తిన్నగా నుపప్లావ్యమునకు నేగి,

పాండవపక్షయోధులకుఁ బాండుకుమారుల కీయుదంతమున్
నిండు సభాముఖంబున గణించినపిమ్మట యోధులెల్ల రు
ద్దండత సింహనాదములు దారుణపద్ధతిఁ జేసి ధీరులై
భండన మెప్పుడెప్పుడని పంతములాడగఁ జొచ్చిరెల్లడన్

ఉపప్లావ్యమంతయు, భేరీభాంకారములతోడను, మత్త కుంభీంద్ర ఘ్రుంకారములతోడను, ధనుష్టంకారములతోడను బూరటిల్లెను.

కురుక్షేత్రయుద్ధము

. విజయాభిలాషచే నిరువాగుల దొరలు నవష్టంభ విజృం భణంబునఁ దమతమ సైన్యంబులతోఁబోరికిఁ గాల్దీవ్వుచుఁ బుణ్యక్షేత్రంబగు కురుక్షేత్రంబున పాళెంబుదిగిరి. యాదవవర్గం బునంను గృష్ణ సాత్యకి చేకితానులు పాండవపక్షపాతులై వార లం గలిసికొనిరి. నారాయణ గోపాలుసు విందానువిందులు కృతవర్మయు దుర్యోధనపక్షంబునుంజేరిరి. బలరాముండు దుర్యోధన పక్షపాతియయ్యె, భీముండు శిష్యుండగుటచేతను, దమ్ముండగు శ్రీకృష్ణుండు పాండవ పక్షపాతియగుటచేతను బాహ్లీక సోమదత్తాదులు దుర్యోధనపక్షంబున నుండుటచేఁదాను బాహ్లీకనిమనుమండగుటచేతను, నేమియుఁ జేయనేరక తీర్థ యాత్రాపిషంబున నెండేనరిగెను. భీష్మకసుతుండగు రుక్మి పక్షద్వయంబుచేఁ దిరస్కృతుండై యింటిమరుపునడాఁగె. దుర్యోధనుని సవతితమ్ముండగు యుయుత్సుండు ధర్మజుంగలిసె. ధర్మజుని మేనమామలగు కుంతిభోజు లిరుపక్షంబులం జేరిరి. కవల మేనమామయగు శల్యుండు దుర్యోధనపక్షమవలంబించె. ఈగతిఁ గురుపాండవులు పరస్పరాభిముఖులై నిలువంబడిరి. పాండవసైన్యంబునకుధృష్టద్యుమ్నుండు సర్వసేనాధిపతియయ్యె. కురుబలంబునకుఁ బితామహుండైన భీష్ముండు సేనాపతి

యయ్యెఁ. ఆసన్న గుహవ్రదఘాతి బంధురధ్వజుఁ శ్వేతవాహనుని శోధించి సమరసు ముఖునిగా శ్రీకృష్ణుఁడొనరింప, నుభయసైన్యంబులు పెచ్చుపెరిగి తిలపడి పోరు నారంభించెను.

గ్రీష్మభానునిభంగి భీష్ముండు చెలరేఁగి
చిచ్చరమ్ములచేత జిచ్చపడఁగ
పాండవవాహినీ పతనంబుఁగావింప
నొక్కనాఁడర్జునుండోర్వలేక
గాంగేయునెదిరింపఁగనలి యాతండతి
క్రూరాశుగములచేఁ గొట్టినంత
ఆయుధంబుల పుట్టనని బాసచేసిన
నగధారిపగ్గముల్ నొగలఁబెట్టి

చక్రమును ముట్టి చేఁబట్టి సాహసించి
శాంతనవుపైకి లంఘించెఁ, జంపిపైతు
ననుచు నపుడు ధనంజయుఁ డడ్డువచ్చి
తివిచి మరలించి కొంపోయెఁ దేరుపైకి

తన్నఁ గాపాడ నాసుదేవుండు ప్రతిజ్ఞాభంగంబగు
నన్న సంకోచంబులేక చక్రధారి యయ్యెనని సిగ్గిల్లి ఘల్లనుండు
కినిసి సముత్సాహ సంరంభంబున గాండీవచండకోదండజ్యా
నిర్ఘోషంబుఁ గుసేన బెగ్గిలిపాఱ నిశాతబాణపరంపర బడలు
వడఁజేసి యుద్ధంబు ప్రవర్తింపఁజేసెను.

పాండవసేనలుంజెపరి పాఱఁగ భీష్ముఁడు విక్రమింపఁగాఁ
గొండొకనాఁడు శౌరి మునికోలధరింని నదీతనూజునిన్
మొండెముఁజేతుఁ జూడుమని మొగ్గరమందు ప్రథంబు దీగ్గనా
ఖండలసూతి యప్డుపడెఁ గర్ణముకాదని నచ్చఁజెప్పుచున్

తొమ్మిదవనాఁడు సంగ్రామ దోహలుండు
జాహ్నవీసూనుఁడుగ్రుఁడై సమరమించెఁ
బాండవచమూసమూహంబు బడలు పఱుచి
ఘోర శరపాళి సేన గగ్గోలుపుట్ట

పంచపాండవుల్ సైన్యాధిపతులు గూడి
యుక్కు చెదియొక్క యెడగూడి యుమ్మలించి
వడకునంగకమ్మలతోడ నడలుతోడ
నిలిచియుండగ వెన్నుండు కలయఁజూచి

ధర్మజుతోడ నిట్లనియెఁ దాతకు నీవనినంత నెంతయో
యర్మిలి యెట్లునీకు విజయంబొడఁగూర్చఁ చలంచుఁగాపునన్
మర్మముచిప్పి చెప్పు మనుమూనుము మానుము తప్పకుండ దు
ష్కర్మమటంచునెంచకమె జాహ్నవిపుత్రునిఁ జూఁడబోవుమా.

పోరునకుముందు సెలవంచఁ బోయినపుడు
మించి యాపదల్ నిన్నావరించినపుడు
వచ్చి తనుఁ జూడమనిచెప్పి పంపలేదె?
తగినసమయంబు పొమ్మన్నఁ దాతకడకు

తాతకడకేగ నిచ్చించి ధర్మసుతుఁడు
దొరలు శిబిరంబులను నిద్ర దొరలుచుండఁ
దారి మెల్లగా నడిచేయి తాతకడకుఁ
బోయి తనగోడు నిటు వెళ్ళఁ బోసికొనియెఁ:

అదవదలమ్మె నాబ్రదుకు నాహవభూమికి నీవురాఁగ నీ
యెదుటను నల్లబ్రాడు బిగియించి శరంబును వింటఁదొడ్డి నె
మ్మది గురితప్పకేయఁగల మానటియొక్కఁడు గల్గువాఁడె యీ
పదిపది నాల్గులోకముల? వట్టిదిగాదె జయంబు నాకిఁకన్?

ఇంతటిజాలిలేక ఋణ మిట్టులు సేతుపఁటన్న మేము మా
వంతును బంచిపెట్టమని పట్టును బట్టగఁబోము వారు మ
మ్మెంతలు చేసినారొ యవి యెల్ల నెఱుంగవె నీవు తాత? మే
మింతకు బీదవారమనియేకద! యిట్టులుపేక్ష సేయుటల్

చెప్పెదనేఁడు రాజులకుఁ జెప్పెరఁబొంకిఁక వీళ్ళకంచు నా
తప్పిదమున్ క్షమించి యొక దారిని జూపకయున్న వారలన్
ముప్పులపాలు సేయఁగల మూర్ఖుఁడఁగాను మహానుభావ! నా
కిప్పుడు తోఁచదేమియును నీవొకదారిని జూపి పంపవే

తాతవునీవు చిన్నపుడె తాతగతించిన బాలచేత నీ
చేతులమీఁదఁ బెంచితివి చేతముచల్లఁగ నీవునేఁడొ యా
చేతులమీదఁ జంపెదవె, చిత్తమువచ్చినయట్టు చేయు మీ
చేతులు మోడ్చి భక్తిమెయిఁ జేతును జోతలఁటన్న పిమ్మటన్

ముసిముసి నవ్వునవ్వుకొని మోము వికారముఁ దోపనీక సం
తసపడి జాహ్నవీసుతుఁడు ధర్మజుతో నిటుపల్కె నర్థరా
త్రసమయమందు నొంటరిగ రాఁదగునే పరసైన్యమధ్యమం
దెసగు గుడారముల్ చొరఁగ నేటికిఁజేసితివీయకార్యమున్

కూడుగుడ్డలనిచ్చి కాపాడుచుండె
నేఁటిదాఁక దుర్యోధనుఁడేటికూట?
ధర్మమో యధర్మమ్మొ యుద్ధంబుఁజేయ
బూనితిని వానిపక్షంబు పొమ్మటంచు

దీనాననుఁడగు కుంతీ
సూనునిఁగనుగొని సుతనది సుతుఁడు కనికరం
బూనుచుఁ గటకటఁబడుచున్
మౌనముతోనుండి కొంత మూటాడె నిటుల్:

"ఇంతకుమున్నె నీవిచటికేలరుదెంచఁగలేవటంచు నే
నెంతో తలంచుచుంటిఁగద యిప్పుడు వచ్చితి వేమిసేతు నీ
వంతలుదీరుపెట్లు బలవంతుఁడు కౌరవరాజు భూరి వి
క్రాంతిగలట్టి సైన్యములు గల్గును వానికి వేల పెట్టుగన్

నా వంతలయిక చేసిన
నీ వంతలు నీకుఁ దీరునే? కురుపతికిన్
మావంతులు రేవంతులు
లావంతులు బలముకలదు లక్షలకొలఁదిన్

చాపము నాచేనుండినఁ
జాపాచార్యుండుగూడ శరమొక్కటియైన్
మోపెట్టి వేయనేరఁడు
నీ పట్టుగలట్టివారు నేర్తురె? భైనన్

ముదుసలినైతి నే బ్రదుకఁబోనిఁక నెన్నియొ యేండులక్కటా!
బ్రదికిన లాభమేమిపుడు? పౌత్రులు గొట్టుక చచ్చుచుండఁగా
నని కనులారఁగాంచు టొక టబ్బెను గావున యువ్వమందునన్
గదిరినచావుకన్న మరి క్షత్రియుఁడొక్కటి గోరనేర్చునే?

బ్రదికియుండిన నీకు దోడ్పడఁగఁజాలఁ
జచ్చిపోయిన లాభంబు సంక్రమించు
నొక యుపాయంబుఁజెప్పెద నొండునాక
నాకమరణంబుఁ గూర్పఁగా నీకతగును

చతుర్థాశ్వాసము

నాకొక ప్రతిబంధకులదు. అంగనాపూర్వాల మోహము దిలకింపను. నీవు ఆదియగు శిఖండి యుంగనాపూర్వుడు. వానిని ముందల నిడికొని సవ్యసాచివే పోపు నన్నుం బడవే యింపుము. మీకు లగ్గగు. మిమ్ముం బెంచినవాడ నగుటచే సిరాయెడం గూర్మికలవాడ. మీకు భాగ్యబుం బంచిపెట్టింప విశ్వాసయత్నంబులు చేసితి. దుర్యోధనుండు విడడయ్యె. కర్ణుని దివ్యాస్త్రమహిమంబు నమ్మియున్నవాడు. ఏతత్కారణంబున వానిని నియత్నాహానిం జేయుటకై యర్ధరథుండని నిర్ణయించితి. దాన మీకు లాభంబుగలిగె. ఇంతదనుక సత్యుడు రణరంగంబునకు రాడయ్యె. అతండసామాన్యుండైన యోధుండు. వానినిం గనిపెట్టియుండుట సముచితంబు. నీవిడిదలకుంబోయి కార్యోన్ముఖుండవుకమ్ము." ధర్మజుండంత తానిక సాగి ప్రణమిల్లి సెలవుగైకొని సంభ్రమంబుం దన పృష్ఠగోపుండైన పృష్ణుకకు సర్వంబు విన్నవించి యా మహినాథుని గాండీవాస్త్రదిష్టంబుగా రణంబు సడపి కపణమాలి తాతయని తలపక్రోడిచే శరశయ్యాగతునిం జేయించెను.

అంపసెజ్జమీద నాపగా తనయుండు
కూలియున్నయంత కురున్నపుండు
కుంభభవునిదెచ్చి కురుసేనలకునెల్ల
బట్టభద్రుజేయ బైసితోడ

పాంచాలరంధ్రోడనున్న పూర్వనైరంబు మనంబునం
దుంచుకొని ద్రోణాచార్యుడు విక్రమావష్టంభంబునవిజృంభించి
యొకనాడు—

తామర మొగ్గరంబు నొకడానిని బిన్ని ప్రచండుడై సమి
ష్టామి విహారమున్ సలుప దోర్బలుడై యభిమన్యుడొక్కడున్
దపసమూని చీల్చి చొరి తేకువజూపగ యోధులెల్ల సం
గ్రామముచేయజూచికడకన్ గుమిగూడినయంత బైటనున్

భీమముఖ్యులు తోడ్పడ పెనలిచుండ
మొగసు సైంధవుండాకట్టె బగవనెల్ల
మొగ్గరంబున బిల్వారు ముట్టిగిట్టి
చంపివై చిరి యభిమన్యు జలముపట్టి
కవ్వడి యీసంగతివిని
నివ్వెరగుసు బూనియపుడె నిశ్చేష్టుండై
చప్పులనుండిన సైంధపు
బ్రువ్వుండెగడిపిపల్కె బొక్కుచు నిటులన్

"అస్తగిరిపైకి నాదిత్యు డరుగకుండ
నపని సైంధవు తల గూల్పనైతినేని
నాలుకలు గ్రోయు నగ్నిలో గూలువాడ
గాండివముతోడ నెల్లరు గాంచుచుండ"

సకలం బాలించి గురుడు
కటవ్యూహంబుబన్ని సైంధపు సైన్య
ప్రకరముతో దానినమమ
సుకరముగా నుండుమంచు సుస్థిరుజేయన్

పసునాఁడు భీభత్సుఁడు భీభత్సంబుగా భూనభోంతర
రాళంబు పిక్కటిల్ల దేవదళంబుఁ బూరించి, ప్రచండగాండీవ
గోదండజ్యావల్లీటంకారంబునఁ గుసైన్యంబు కలవరపడ, రథం
బెక్కి శకటవ్యూహాంబుఁజేరి తత్సేనాముఖంబుననున్న గురు
నిత్తోఁ గయ్యంబొడఁదొడంగె. శ్రీకృష్ణుఁ డీదిగాంచి కాలహర
ణంబగునని తలపోసి గురుసుతుఁ బ్రదక్షిణంబుగాఁ దేరుపోనిచ్చి
తప్పింప క్రీడి సైంధవుండేసు తమకంబున శకట వ్యూహాంబును
జించుకొనుచు మహాదారుణంబుగాఁ బోరాడుచుఁ బోవు
చుండ, నిక్కడ

శినివరుఁజూచి ధర్మజుఁడు చెప్పెను నీగురుఁడొక్కరుండె బా
సను నెఱవేర్చికోఁదలఁచి సైన్యసమాకులమైన మోహరం
బునుఁబొరె నేప్రకారముగఁ బోరుచునుండెనొ నేనెఱుంగఁ గా
వున నరుఁజేరి తోడ్పడుము పొమ్మన సాత్యకి పొంగిపోవుచున్

మొగఁగాచి యున్నద్రోణుని
మొగమునఁబడకమొగఁ దప్పి పోవుచు ఘోరం
బుగ సైన్యముఁబడఁ గూల్చుచుఁ
బగతుఱకును బిట్టుపిడుగుభాతిఁ జరించెన్

శకటవ్యూహ మధ్యభాగంబునకుఁ జనుసంత భూరిశ్రవుం
డెదురుపడఁ బ్రాతపగలు పొగలెగయ నోకరినోకరు పేరొక్కని
దాకొక్కని మాకొక్కని తెలారణంబుఁ జేయుచు నిరువురు వీర
ఘుల్లై ముష్టియుద్ధంబునకుఁ గడంగిరి. భూరిశ్రవసుండు సము
త్సాహంబున సైన్యంబుబట్టికొని, పడవేసి తొమ్మిఁద

క్రోధ్ధ సలిచి, కాలసర్పంబుఁగోని ఖడ్గయుక్తంబయిన భుజా
దండంబు పైకెత్తఁ గృష్ణుండు దూరంబుననుండి పరికించి తొర
పడి క్రీడిం గనుంగొని,

అదె చూడుము నీశిష్యుని
మదమునఁబడవైచి యొక్క మానిసి గొంతున్
విదళింపఁగ నున్నాఁడదె
బ్రదికింపుము పగతుచేయి బడఁగూల్చినచన్

ఱణనీతి దైవమెఱుఁగును
ఱణమున నిశిష్యునిపుడు వబ్రదికింపయో
ఱణమున నీకైవచ్చెను
దొణకినలాభంబులేదు తొందరపడుమా

అనిన సవ్యసాచి యమోఘమైన తూపు
వింటసంధించి పెంటనే విచినంత
సామవర్తి హస్తంబును నగమువఱకుఁ
ద్రుంచిపడవైచె నామిపై దొరలు బెగడ

క్రోధోద్రేకంబున నొడలు తెలియక సాత్యకి భూరిశ్రవ
సునిఁ గ్రింకికి దొరలించి నిక్రృష్టకంఠునిఁ జేయు నుభయసేనలు
హాహాకారంబులు చేసెను. అంత సైంధవ నధ్యోత్కంఠ సర్జు
నుండు భటసేనాపతులఁ గాందిశీకులం జేయుచుండఁ బ్రొద్దు
గ్రుంకుతఱి యగునపు విషణ్ణవదనుండై యుండ—

చ తు ర్థా శ్వా స ము

ప్రౌద్దుక్రుంకుచుండఁ బొడతెంచె బెడగొండ
నలమె నెట్టిచాయ లభ్రవీధి
మెడను సాచిసాచి పడమటిదిక్కును
సింధు రాజుచూచి చెలఁగుచుండె

సమయం బిదెయని కృష్ణుఁడు
తమకక బోధింపఁగ్రీడి తతదివ్యామో
ఘమగు శరమువింటఁ దొడిగి
తమకంబున సైంధవుతల ధరఁబడనేసెన్

ప్రౌద్దుగ్రుంకెననుచు మొఱపెట్టి కొందఱు
బాస తప్పెననుచుఁ బల్కినారు
ప్రౌద్దు గ్రుంకలేదు పొరపడినారంచుఁ
గొందఱాడిరపుడు గొల్లుమనుచు

ఏది యెట్లయిననేమి ? సైంధవుండు హతుండయ్యె.
విచ్చ్చుండు చిచ్చుఁజొరఁడయ్యె.

పదునేనవనాఁడు గురుఁడు
తుదియగు యుద్ధంబు నేఁటితోనని పెలుచన్
వదరుచు ద్రుపదవిరాటులఁ
దుదముట్టించెఁ గడువాఁడి తూపులచేతన్

ద్రోణాచార్యునిఁ బొడఁగని
ప్రాణంబులమీఁది తీపిఁ బాండవసేనల్
క్షోణీతల మెల్లనద్రువ
బాణంబులు విడిచిపెట్టి పరుగిడుచుండన్

అప్పుడు ధర్మరాజుఁగని యాదవుఁడీగతిఁజెప్పె ధర్మజా!
తప్పని చెప్పబోక రణ ధర్మవిరుద్ధమటంచుఁ బల్కఁబో
కిప్పుడు ద్రోణుఁజేరి వచియించినచో నొకమాట వేగ నీ
ముప్పుతొలంగు లేనిఁయెడ మూడునుబో మన చావులిప్పుడే

ద్రోణాచార్యుండు సన్యస్తశస్త్రుండైనంగాని మన మోర్వంజాలము. వినఁగూడనిమాట నిన్నచో నతం డస్త్ర సన్యాసంబుఁ గావించుననుట నీనెఱింగిన విషయంబె; కావున మన భీముచేఁ జచ్చిన యశ్వత్థామనామ కుంజరమిషంబున నశ్వత్థామ చచ్చెనని గురునకుం జెప్పు మనవుఁడు ధర్మజుండు కొంతవడి నిష్టంబుఁ జూపకుండి పిదప వల్లెయని ద్రోణాచార్యు నింజేరి, పేరెలుంగున నశ్వత్థామ చచ్చెనఁయు నీరెలుంగున గుంజరంబనియుఁ జెప్పఁ గురుండు నమ్మి యస్త్రసన్యాసంబు గావించెను. ధృష్టద్యుమ్నుండపుడు విజృంభించి ద్రోణురథంబు మీఁదికి లంఘించి కేశాకర్షణంబుఁ గావించి, కృత్తుకను త్తరించి కబంధంబు భూమికి డిగ్గఁద్రోసెను

గురుఁడగు ద్రోణుండీల్గినఁ
బరివాహమునిచ్చి కర్ణుఁబట్టముగట్టెన్
గురు సైన్యంబుల కెల్లను
గురుపతి, తత్సైన్యమెల్లఁగోల్తలు సేయన్
పదునేఁడవదివసమ్మునఁ
గదనముఁజేయంగబూని కర్ణార్జునులున్
మదమునఁ గొల్తలఁజేయుచు
నెదుకొ్కనిరి నొకరినొకరహీనజవమునన్

అతులితశిక్ష కన్పడఁగ నందఱయోధులు పిచ్చలింప న
ద్భుతముగ రెండుసైన్యములు పోరునుమాని తమంత వారి పో
రితమును జూట్టుమూఁగి కనురెప్పలవేయక చూచుచుండఁగా
జతపడి పోరుసేయఁగను సాగఁగ నిర్వురు నొక్కరూపుగా
తేరికండ్లు రెండు దిగఁబడ భూమిలో
నొడ్డగెడవుగాఁగ నొండుచేయ
లేక కర్ణుడంత లేచి రథమునుండి
డిగ్గి నిలువఁబడుచు వెగ్గలించి
నే నిరాయుధుండ నిర్వాహకుండను
గనుక ఁగండ్లనెత్తు కొనెడుదనుక
బాణమేయమాను పార్థ! నీ కెప్పుడు
క్షత్రధర్మ మెఱుఁగఁగాని దగునే ఁ
అనినఁజిన్నవాని నభిమన్యు మత్పుత్రు
నొంటివానిఁబట్టి యుసురుదీయ
క్షత్రధర్మ మెటకుఁ జని యుండెనోచెప్పు
కానిమాట లేల ఁ కర్ణ యనిన!
పలువురతోఁ బోరాడఁగ
వలయుననుచు వచ్చినట్టి వానిని గలనన్
బలుపురు చంప నధర్మమేఁ
పలికెదవేమైననీవు పాలసుఁడౌటన్
అయినను
ఇదిధర్మంబని చెప్పినాఁడసుమి యంతేకాని నీతోడి యీ
కదనంబన్న భయంబుఁజెంది యెటులో కాపాడుకోఁగాదు నే
నెదియర్థింపను బుట్టిబుద్ధెటిఁగి, మున్నెవ్వానిఁ బ్రార్థించియు
న్నదిలే దర్జున! యిచ్చువచ్చినటు లెట్లయినన్ బ్రతారింపుమా

ఒక(డధర్మంబొనర్చెనం చోర్మివిడచి
నీ వధర్మంబు(జేయ ననింద్యమగునె?
కృష్ణ శిష్యుండవైన నీకేమి తగవు
కలదని వచింప(బార్థు(డాగ్రహముజెంది

ధర్మమేల? మాకు(దలపోయ రాధేయ!
శత్రుహనన మొకటి చాలుగా(న
గాచియుండనోప(గలపనులను నీవు
తీర్చికొనెడిదా(క(దేర్పకుండ

అగునగు(గృష్ణుని శిష్యు(డ
వగుదువుగా యిట్టి ధర్మమాడ(గ నీవున్
దగుదువు గాకేమియనుచు
నగుమొగమున(గర్ణు(డని యనంతర మత(డున్

కడ(గి రథచక్రమునుబట్టి కాలుదన్ని
పైకి లేవనెత్తిడివేళ(బార్థు(డట్టె
దివ్యబాణ మొక్క-ండు సంధించి విడచి
పుచ్చె(గర్ణుండు తల(ద్రెళ్ళి చచ్చిపడ(గ

పిమ్మట శల్యుని(గురుసై
న్యమ్ముల కధినాథు(జేయ నహికేతను(డున్
దొమ్మిరిపులను గలచి జీ
వమ్ముల విడె ధర్మసూతి బాణమ్ములచే

సెల్లు(డు ద్రెళ్ళినంత తనసేనలు పర్విడ(గౌరవక్షమా
వల్లభు(డల్ల కాంచి యి(క వల్లడి తప్పదటంచు డెందమున్
డిల్లపడంగ(దో(చమి కటిందివిచారము(బూనియేడకో
తల్లడమంది దాపెనుగదా కలితుండయి చాటుమాటుగన్

ఉ ద్యో గ ప ర్వ ము

శంఖచక్ర పద్మరేఖాంకితములయిన పదములజాడంబట్టి దుర్యోధన సార్వభౌముండు ద్వైపాయన హ్రదంబున జలస్తంభనవిద్యచే డాగెనని యెంచి ధర్మజుండు శ్రీకృష్ణసహితుండై యచ్చటికిఁ జనెను. పిమ్మట భీమాదులు పోటుమాటలచే నుడికింప మానసుయోధనుండు నీరంబునెల్లడి తీరంబునుంజేరి నిలువంబడెను. అంతట శ్రీకృష్ణుండు పరిహాసపూర్వక దరహసిత వదనుండై

ఓ కురువంశవర్ధన! సహోదరబాంధవ పుత్రమిత్రులన్
నాకముఁజేరఁబంపితి వనాదృతిదాయము పంచిపెట్టకే
నీకయివచ్చి యెందఱవనీపతులీల్గిరొ చూచియుండియున్
లోకులు నవ్వ నీమడుగులోపలడాఁగఁగనేల? యన్నచో

డస్సితి సేదదీర్చుకొన డాఁగితి నంతియెకాని మీకునై
యిస్సిరొ! నేను భీతివడి యిచ్చటడాఁగను గృష్ణ! మీదు మే
దస్సున సందియంపడక ధారుణి సర్వము కప్పకున్న నా
దుస్సహమైన దుఃఖమును ద్రోయఁగ నేర్తునె యంచు రాజనన్

ఒక్కఁడవీవు మేమిచటనుంటిమి యేవురమంచు భీతి నీ
కక్కఱలేదు నాడు పలుకాలనఁజేయుము వీరియందు నీ
వొక్కనితోడఁబోరి జయమొందినఁ గౌరవరాజ్య సంపదల్
దక్కును రాజరాజ! యది తప్పిన దక్కును స్వర్గభోగముల్

కావున నీయిష్టంబగు
నేవిధ యుద్ధమయిన సరియే వినుమా మా
యేవురియం దొక్కనితోఁ
గావింపు మటంచుఁ జెప్పఁ గొంతేయుండున్
ఉలికిపడి సారసదళాక్షుఁ డుద్ధుకుఁచి
విస్మయంబునఁ బరికించి వెగటుపడుచు
నరుని దరిఁజేరి మెల్లగా బటుటు చుండఁ
గాంచి దుర్యోధనుఁడు కృష్ణుఁ గనలిపల్కఁ

వనరుహనాభ! ధర్మజుఁడు వట్టియమాయకుఁడంచు నీవు లో
ననుకొనినావె? తప్పగు సుమా! యతఁడందఱి కన్నమేటియౌ
ననయము నాస్వభావమును నాతఁడెఱింగియె యిట్టులాడెఁ గా
వున ననుమానమీయెడల బొందఁగనేటికిఁ భీతియేటికిన్
తెలిసియె తెలియకొ! నాకుం
గలిగించెను నతఁడుగొప్ప గౌరవమదియున్
దొలఁగింపక దక్కించెదఁ
గలగుడు పడనేల ? నీవు కంజదళాక్షా !

పాలించినాఁడనే బౌర వాన్వయసంప్ర
దాయమ్ము లిసుమంత తప్పకుండ
ఆలించినాఁడనే నార్తావిలాపంబు
లతిశయ శ్రద్ధచే నరులుపొగడ
దూలించినాఁడనే దుర్మదారులనెల్ల
ధర్మంబు లవమైన దాటకుండ
తోలించినాఁడనే దొంగ దొడ్డడికాండ్రఁ
బరసీమలకుఁ జేరి బ్రతుకుచుండ

చ తు ర్థా శ్వా స ము

నర్థులకు నీవి యిచ్చితి నడిగినంత
జన్నములు చేసితిని బ్రజల్ సంతసింప
అనుభవించితి భోగ భాగ్యంబులెల్ల(
జావు చావన్న భయమున్నె? శంకయున్నె?
వచ్చు జయంబు నేనెఱు(గు వాఁడ గదా రణమందు నిన్నొ వి
వ్వచ్చునొ మాద్రిపుత్రులనొ వచ్చి రణంబొనరింపుఁడన్నచో
మెచ్చదు నామనంబు ననుమెచ్చదు లోకము దీనిఁజేసినన్
జచ్చెడుదాఁకనున్ మఱవఁజాలను బంతగు నాభిజాత్యమున్

రాజరాజనుపేరుతో రాజ్యమెల్ల
నేలినాఁడనేనిందాఁక నింకమీఁద
మానదుర్యోధనుండంచు మనుజగణము
నన్నుఁ గొండాడఁజేతు నీ నాఁడుమొదలు

అంచు బరవసంబుఁ జేయుచు మహాసంరంభంబున భీమునిదిక్కు-
మొగంబయి చేయివీచుచు,

ఇరువురమొక్క- యొజ్జకడనే కద తొల్లిగదారణంబునున్
గఱచితి మంతెకాని మన కౌశలమున్ గనుపింపఁజేయ నే
వెఱవును గల్గదయ్యె నదివెన్నుని సన్నిధి సబ్బెనేఁడు నా
తెఱఁగును నీతెఱంగు బలదేవుఁడు సాక్షిగఁ దెల్లమయ్యెడున్
అతులమహానుభావుఁడగు నాబలరాముని వద్ద విద్ది నే
ర్చితిమి రహస్యముల్ మనకుఁ జెప్పెగురుండును దద్విశేషముల్
వితథముఁ జేయకుండ నొకవీసము ధర్మము తప్పకుండనిన్
బితరులఁ జూడబుత్తు నొకపెట్టున మాధవుఁడావులింపఁగన్

అదె ! తాలాంకుఁడువచ్చెను
బదపద యభివాదనంబుఁ బచరింతముపై
గదనముఁ జేతుము మనకుం
గొదలుండవు భీమసేన కొంకఁగనేలా ?

భూభుజులందఱుంబొగడ భూరిగదారణ పాండితీ మహా
వైభవముం గనంబఱచి ప్రస్తుతికెక్కఁగవచ్చు వాయుపు
త్రా భయదావహంబు మఱితప్పదు నాకును నీకు ధర్మపీ
డాభయముండ నేరదిఁక డాయుము పోరికి మాటలేటికిన్

అంచు సుయోధనుండు వినీత వేషుఁడై బలరాముం జేరి-

శిష్యుఁడభివాదనంబును జేయుచుండె
నతిభయంకర ఘోర జన్యంబుసల్పఁ
బ్రాణము పణంబుగా నొడ్డి యరుగుచుండె
దీవెనలనిచ్చి పంపవే దేశికేంద్ర !

సుయోధనుండంత నాశీర్వాదంబునిచే దీవనలంది మోము విప్పార నొడలు పెంచి, భుజాస్ఫాలనంబుఁగావించి, గర్జించి దీర్ఘగదాదండంబు గమిచిపట్టి, యుద్ధరంగంబున నిలువంబడ, భీముండును గన్నెఱుంగని కోపంబుత్రోఁ గదంబట్టి సారించుచు మల్లచఱచి, సుయోధనుని నెదుర్కొనఁ బరస్పర జయకాంక్షచే వారు పోరసాగిరి. ఒకరినొకరు డాయుచు, వీడుచు వ్రేయుచు గదను బికబికఁ ద్రిప్పికొట్టుచు, మండల ప్రచారంబుల భ్రమించుచు, మలయుచు, నొడుపెఱిఁగి మట్టుచుఁగొంతవడి పెనంగిరి. స్థూలకాయుండగు భీముండు క్రమక్రమముగా డయ్య నారంభించి, నోజుచునిట్టూర్పు విడుచుచుండెను;

అతికష్టంబుపై మండలభ్రమణంబుఁ జేయుచుండెను. ఎదిరిఁ
గొట్టుటమాని, తన్నుఁ గాపాడుకొను ప్రయత్నంబున నుండెను.
దుర్యోధనుం డతిలాఘవంబునఁ జుఱుకుదనంబున నెచ్చటఁ
జూచిననుదానయై భీమసేను వెలార్చ మొదలిడె.

చకచక మాటల నాడుచు
జకపిక గదత్రిప్పి త్రిప్పి సర్పధ్వజుఁడున్
గకవికలై బెకబెకలై
తికమకలై భీముఁ గళ్ళు తిరుగఁగఁ గొట్టెన్
సొక్కి భీమసేనుండంత సొమ్మసిల్లి
తేరి, తేరి కొంతవడికి దెప్పిరిల్లి
గదను జేఁబట్టి తన యొడుఁ గఱచికొనుచు
యుద్ధమును జేయుచుండెను నోసరిల్లి
తడబడు నడుగులతోడన్
గడలుకొనెడి భీతితోడఁ గంపముతోడన్
బడలిన వడముడిచేగద
గిడుగయ్యెను జెప్పనేమి! కృష్ణుండపుడున్

వినవోయి ఫల్గునా! మన భీమసేనుఁ డీ
యహికేతనుని గెల్చుననుట కల్ల
అలవాటులేమిచే నాయాసమున భరం
పడిపోరుచుండెను బాటఁజూడు

సారెసారెకుఁ దూలి జవ్వాడుచుండెను
నడకలో బిగువు కన్పడుటలేదు
అతిలాఘవముతోడ హస్తిపురీశుండు
వెఱవుతో గదత్రిప్పి విసరుచుండె

భీమసేనుండు ప్రతివీరు పీఁచమడఁచు
యత్నమునుమాని తన్నుఁగాపాడుకొనెఁ
యత్నముననుండెఁ జూడుమా యక్కటకట!
చూడఁజాలఁ గంటను వాయుసూను చావు

నిట్టూర్పులగమి మిక్కిలి
దట్టంబగు చుండె నింక దక్కుఁడు మనకున్
గట్టా! భీమునిఁ గొట్టన్
గట్టలక్కన్ గాచియుండె గౌరవనృపుఁడున్

ధర్మమనుమూట మనమేల తలఁపపలయు?
తొడలు విఱుగఁగొట్టించి యాధూర్తుఁడైన
కౌరవేశ్వరుఁ జంపించి తీరువాఁడ
శ్రీ విజయలక్ష్మి ధర్మజుఁ జెట్టఁబట్ట

నాభిక్రించ ఘోర గదా రణంబునందుఁ
గొట్టరాచనిచెప్పి పల్కుచురు నీతి
విదులది యెఱిఁగి కౌరవ విభుఁడు జోకఁ
గాచుకొనుచునుండెను నూర్ధ్వ కాయమొకటె

బలరాముని భయమొక్కటి
కలఁగించుచునుండె నైనఁ గౌరవన్యపు భూ
తలమునఁ గూల్చినపిదపన్
బలరాముని బట్టుపఱప వచ్చునెట్లో

కావున భీమునెదుటఁ దొడ
నీవు చఱచికొనినయంతనె యతఁడెఱిఁగి యా
పై విఱుగఁగొట్టి దొడలను
బోపుమ యిదినీవుచేయఁ బొక్కకు మన్నన్

భీము కట్టెదుటకు నేగి విజయుఁడప్పు
డేమొ పనియున్న యటు నటియించి కొంత
తొడను జఱచుకొనియె దీని వడముడియును
జక్కఁగా గ్రహియించి యుత్సాహమూన

సర్పకేతనుండు దర్పదుర్వారుఁడై
యుప్పరంబు నెగసె నురవడించి
గదను జిక్కఁబట్టి గర్జించి భీముని
మట్టుఁబెట్ట నొక్క పెట్టుచేత

మీఁదకుదూఁకి గర్జిలి సమిద్ధజవంబున వచ్చు కౌరవ
క్ష్మాదయితుంగనుంగొని ప్రచండగదాహతి నూరు యుగ్మమున్
బాదెను నుగ్గునూచముగ బాణహతింబడు పుల్గు కైవడిన్
వేదనఁబొంది రాజు పృథివీస్థలిఁగూలగఁ గుప్పకూరగా

పడినటువంటి కౌరవసృపాలునిఁ గన్గొని మచ్చరంబునఁ
వడముడి డాసి డగ్గరకుఁ బల్వారువద్ధని చెప్పుచున్ననున్
దొడిబడి దూరి కట్టలుకతోడ సుయోధను నుత్తమాంగమున్
గడువడి ధూర్తుఁడై యెడమ కాలను దన్నె దురాగ్రహంబునన్

శాలాంకుండిదికాంచి దుర్భర పరీతాపంబునుంబొంది యా
భీలంబౌగదఁ జేతఁబట్టి యిదిగో! భీమా! నినుంగూల్తు నీ
లీలం ధర్మముతప్పి కూల్తువెనృపున్? లేలెమ్ము కౌరవ్య భూ
పాలక్షోభము మాన్పనేరనె గదా ప్రావీణ్య మేపారఁగన్?

అంచు లేచిన బలరాము నడ్డగించి
ధర్మజుడు ధర్మపీడచేఁ దత్తరింపఁ
జేతులను బట్టి గదలాఁగి చెప్పె నిట్లు
వాసుదేవుండు గద్గద స్వరముతోడ

చచ్చిన దుర్యోధనుఁడిఁక
వచ్చునె మన భీమసేను వధియించినచో ?
నిచ్చలు మేన త్తనినున్
బొచ్చెము లేదంచు నెపుడు పొగడుచునుండున్
అయినపని యేమొ యైపోయె నాగ్రహింప
వలవదని చెప్పి బతిమాలి యవల కంప
నేవపడియప్డె బలరాముఁ డేగెనకట!
కర్మఫలము ననుభవింత్రు గాతమంచు

ఈ సంభాషణంబు నంతయు భీమ గదాక్షేపంబున భగ్నోరువుండై పడియున్న దుర్యోధనుం డాలించి వడుము సలిగిస, మణిరోచిష్ణువగు పడగవిప్పి లేచి యాడుమహానాగంబు చందంబున, వివిధమణిప్రభాపుంజ ధగద్ధగిత నిస్తుల కోటీర ప్రభ స్తంబయిన మస్తంబెత్తి భూతలంబుఁ జేతుల నానుకొని కృష్ణునింజూచి—

సేతువుఁదొట్టి శీతనగ సేసులదాఁకను గల్గు భూతధా
త్రీతలభాగమంతయును రేఁగిన తీరని యాడుకూయిచే
మ్రోఁతలు మ్రోఁగుచున్నఁగసుమూసిన రాతులు నిద్రపట్టునే?
సీతలవ్రాత యీవిధము నీకొడ గూర్చె దురంత దుఃఖముల్
ఎల్లరు పేరుమోసిన మహీశులు యుద్ధమునందుఁ జావ నీ
వెల్ల వసుంధరావలయ మేలఁగవచ్చునటంచు నెంచుచున్
బల్లిదులైనయట్టి యదుపర్యలఁదోడ్కొనిరామిఁ బోరికిం
దెల్లము; కాని ధర్మజుఁడు. దీని నెఱుంగఁగ నేరఁడేమియున్

చెల్లదు, సత్యమున్ వినుము చెప్పెద మాధవ! సర్వధారుణీ
వల్లభులున్ నశింప యదు వంశమె యేలెడు నన్నమాట; నీ
వల్ల నొనర్ప(బడ్డ బహు పాతక మూలక ధర్మపీడలున్
వల్లడి(గూర్చికూర్చి యదువంశము(బీలిచి పిప్పి(జేయవే

బలవంతు(డైనవానిని
బలహీనుం డెందు నమ్మవచ్చునె చెపుమా !
బలవంతు(డు సమయంబున
బలహీనుని మ్రింగకున్నె పటుతరశ క్తిన్

పట్టించితివిగదా పగవాని కాళ్లునిన్
నమ్మియున్నట్టి పాండవులచేత
కొట్టించితివిగదా కురువృద్ధ గురుభీష్మ
గురుయోధులనునెల్ల(బరువుచప్పి
మట్టించితివిగదా మహితవీరులనెల్ల
సంగ్రామ నియమముల్ జారవిడచి
ముట్టించితివిగదా ముమ్మరంబగుచిచ్చు
భరతాన్వయారామ పటలికెల్గ

ఎవ్వ(డనుభవించు నీమహాదారుణ
పాపకార్యవితతి ప్రతిఫలంబు
రాత్రులెల్ల నిద్రరామిచే శ్రీకృష్ణ!
కలలుగాంచి చావ(గలవు నీవు
దారుణ సంగరంబు రణధర్మము(దప్పక చేసినా(డనే
వీరవిహారమున్ సలిపి పెద్దలు మెచ్చ(గ నాకభోగముల్
జూర(గ(బోవుచుంటి(గద శోకమునాకి(క లేదుమాధవా !
భూరి విషాదఖేదముల బ్రుంగుడు గాంతురు నీవు పాండవుల్

కృష్ణా ! నీవుండెమేలంబునఁ బాండవులు ధర్మసూనులై
నీతిబాహ్యులై భారతకులంబుననుఁ గలంక మాపాదించిరి.
చంద్రవంశంబునకు నీపుట్టువునఁ బుట్టువచ్చ దాకొనె,
కంటిఁ గన్నార నీవు వెన్నంటి భీము
నెదుటఁ గ్రగడిచే సైఁగఁ జేయించు టెల్ల
నింత పాపకార్యంబుఁ జేయింతువసుచు
నెఱుఁగనైతి నద్దానిచే నిట్టులైతి
బలదేవ దేశికేంద్రుఁడు
కలఁడుగదాయంచు నూర్ధ్వ కాయము నేనున్
గలఁగక కాపాడుకొని వ
దలితి నధఃకాయ మిట్టిదశ ప్రాప్తింపన్
వీరస్వర్గముఁ బొందెదఁ
గౌరవ వీరాధివీర గణమిచ్చెడి కై
వారంబుల నాలించెద
గౌరవమున నాకుఁగొదువకలదే కృష్ణా !

అని చెప్పుచు డగ్గుత్తికపడి క్రమక్రమంబుగ భ్రమాఁగన్ను వెట్టి మూటూడనేరకయున్నఁ బాండవులు కృష్ణునింగూడి యథేచ్ఛగాఁ జనిరి.

మఱుకువలేక మాధవుఁడు మానసమందుఁ దలంచె సీక్రియన్
గురుపతి చావునుం దెలిసి కొన్నయెడన్ గురుపుత్రుఁ డుగ్రుఁడై
దురమునఁ బాండవేయులను ద్రుంచుటయొండెను దొంగపోటునన్
బొరిగొనుటొండె చేయఁగల పోటరికావున నేర్పుతోడుతన్

పాండవేయుల నీరాత్రి వానిబారిఁ
బడక తొలఁగియుండెడునట్లు భద్రపఱుప
వలయుననిచెప్పి వెంటనే పాండవాగ్ర
జునిఁ గనుంగొని శ్రీకృష్ణుఁ డనియె నిట్లు:
ధర్మజ! డస్సియుంటిమి గదా! పదునెన్మిదినాళ్ళ పోరుచే
దుర్మదుఁడౌ సుయోధనుఁడు ద్రుంగెను నోఘవతీస్ఫురన్నదీ
నిర్మల వాయువీచికల నిద్దురఁబోవుద మేనునీవు నీ
పేర్మి సహోదరుల్ మఱియు వృష్ణికులుండును నేఁటిమాపునన్

అనిచెప్పి ధర్మజు నొడంబఱచి నాఁటిచేయి పంచపాండవులు కృష్ణుండును సాత్యకియు నోఘవతీఫులినంబులవిశ్రమించిరి. అశ్వత్థామ విజృంభించి న్యాయయుద్ధంబునఁ బాండవులఁ గెలువఁ దుర్లభంబని యెంచి యర్ధరాత్రంబునఁ బటకుటీరంబులం జొచ్చి కృపకృతవర్మ సాహాయ్యంబున నెల్లరం బొరిపుచ్చి, రారాజు ఋణంబుఁ దీర్చికొనియె.

యాదవ ప్రళయము

భారతయుద్ధమైన పిదపన్ యదుపర్యఁడు పాండవేయ స
త్కారమునొంది సంతసిలి ద్వారవతీపురి కేగుచుండఁగా
దారిని బ్రొద్దుగ్రుంకఁగ నుదంక మునీశ్వరు పర్ణశాలయున్
జేరువసున్నమాటెటిఁగి చేరెసు నచ్చట రేయి పుచ్చఁగన్

చేరిన కృష్ణునిఁ గనుఁగొని
గారవమున సంయమిప్రకాండుఁ డతిథి స
త్కారముఁ జేయుచునీగతి
సారసదళనేత్రుతోడఁ జనవున ననియెన్

కౌరవ పాండవేయులకుఁ గల్గిన యాపగ యేవిధంబుగా
మాటెను? సంధియౌననెడి మాటలు నిక్కమె? సంధియయ్యెనే?
సారసనేత్ర ! సత్యముగ సంధిని నీవొనరింపఁ బూన, నె
వ్వారును మాన్పలేరిది ధ్రువంబనిపల్కఁగఁ గృష్ణుఁడిట్లనెన్

మొండి దుర్యోధన నృపాలకుండు వినక
సంధిచెడఁగొట్టె నందుచే సమరమయ్యెఁ
గౌరవులు చచ్చిపోయి రొక్కరును లేరు
ధర్మజుని బొందె జయలక్ష్మి తాపసేంద్ర !

పదునెనిమిది యక్షోహిణు
లెదురెదురై పోరి పోరి యేపటికడకున్
బదునెనిమిది దినములలోఁ
గదనంబున నీల్గిచచ్చెఁ గ్రమ్మఱకుండన్

చ తు ర్థా శ్వా స ము

కౌరవులయందుఁ గృతవర్మ గౌతముండు
ద్రోణసుతుఁడును మిగిలిరి తుదకుఁ ధర్మ
తనయు దెసఁ బంచపాండవుల్ శినివరుండు
నే యుయుత్సుండు చావక నిల్చినాము

అతిభయంకరమైన యా యాహవమ్మునఁ
గన్నవారికిఁ గంపంబు గల్గఁజేసె.
భరతవర్ష మీరీతిగాఁ బాడువడియె
నన్నదమ్ములు పాళ్ళకై తన్నుకొనఁగ

అనునీనుడులను వినుచును
గనారిలుచు మండిపడుచుఁ గటము లదరఁగా
మునికుల శేఖరుఁ డిట్టుల
వనరుహపత్రాక్షుతోడ వక్కాణించెన్ :

పానలుపూననేల? కురు పాండవ యుద్ధము మాన్పఁబూనుచో
మానుపఁగల్గియుండియును మాన్పక కౌరవపక్షయోధ సం
తానమునెల్లఁ గూల్చితివి న్యాయముమాని రణంబునందునన్
మానక శాపవహ్ని నిను మాడ్చెద జూడుమటంచుఁ గ్రోధివై

శాపోదకమిదుగోఁ నీ
చాపల్యము మాన్తునంచు సంరంభమునన్
జేబట్టి కమండలువున్
గోపంబున శాపమీయ గొదగొనుచుండన్

ఆగుమాగుము కోపంబు నాఁచికొనుము
నీకమండలమటుపెట్టి నేను జెప్పు
చూటలను నాలకించి పిమ్మటను నీవు
చేయవచ్చునుగాదె తోఁచినవిధంబు

వారిని వీరఁబోలెనను బల్కఁదవేటికిఁ? జాలు, నీశ్వర
ప్రేరితమై మహారణము వీరవినాశన హేతుభూతమై
ఘారుణి భూరిభారము వదల్పఁగవచ్చె నిజంబు గాన నీ
పోరునుమాన్ప నేనెవఁడఁబో ! తలపోయవె మౌనిచంద్రమా !

పూర్వ కర్మఫలము సర్వంబు భుజియింప
కుండ నెవరిశక్యమో మునీశ !
మర్మమేల ? నరుఁడు కర్మంబు చేతిలోఁ
కీలుబొమ్మగాదె కేవలంబు ?

ఎన్నిపాటులు పడినానో యెవ్వఁడెఱుఁగు ?
సంధిసేయంగ నెటులైన శక్తివంచ
నంబులేకుండఁ గౌరవనాథుఁ డొకఁడు
వినక చెడఁగొట్టె నందుచే బెడిసె సంధి

అందఱు దారుణయుద్ధము
నందున మరణించుచుండ నతిభయదముగాఁ
గ్రందై యేడ్పులు సెలఁగన్
విందగునే నాకుఁజెప్పు విపరీతముగాన్ ?

శ్రీ కృష్ణుండిట్లు కల్లబొల్లుమాటలు పెక్కులు చెప్పి
యుదంకమహాముని నిరుత్తరుంజేసి, మిక్కిలి చనువుతో-

మౌనిపర్ణశాల మరుభూమియందుండ
మంచినీళ్లులేక మాఁడుచుండఁ
గాష్ఠలోనదానిఁ గనిపెట్టి చక్కఁగా
మంచిమాటలాడి మౌనితోడ

చుట్టుప్రక్కపొలము శోధించి త్రవ్వింప
నీళ్లు పడెనిచోటు నిశ్చయించి
నిలువులోతుపోవ జలజలమని జెల
పొంగి పైకివచ్చి పొలముఁదడిపె

మౌనియు నీయాకస్మిక జలపాతముచే మెత్తవడి,
వాయెత్తి మాటాడ నేరఁడయ్యె. శ్రీకృషుఁడీగతి బొంకులు
బొంకి యుదంకమహామును హృదయకలంకముఁ బాపి, సుయో
ధనుని వంక వంకనిల్పి, తదాశ్రమంబున సుఖముగా నారేయి
ప్పుచ్చి, సుప్రభాతంబుననే లేచి, మునీశ్వరుకడ సెలవంది, ద్వార
వతిం బ్రవేశించి, నిశ్చింతతోఁ గాలముఁ గడుపుచుండ,

భారతభూతధాత్రిఁ గురు పాండవయుద్ధము వీరరక్తకా
సారమయంబుఁ జేయ్ఁగ విసారమునై బహుదీర్ఘశోకవి
స్తారపరీతమై కుములఁ జారులుచోరులు భీతిలేక సం
చారముఁ జేయసాఁగిరి విశంకటపీడల నాచరించుచున్

వినరావు మంగళ స్వనములు రవ్వంత
యోదార్పరాని యేడ్పొకటి తక్క
కనరారు నగుమోము కలవారు శిశువృద్ధ
వికలాంగ బధిరాంధ వితతి తక్క
పరికింపఁగాలేవు పంటపొలంబులు
పీన్గు పెంటలఁగ్రుళ్లు బీళ్ళుదక్క
పొడకట్టఁగారారు పుణ్యాంగనామణుల్
విలపించు ముండమోపులును దక్క

ఏడ్పుబొబ్బలు లేనట్టి యిల్లుగాని
యూరు పల్లెలుగాని కొండొక్కఁడైనఁ
గటకటా! కన్నుదోయికిఁ గానరాపు
వలుకులై పోయె భారత వర్షమెల్ల

ఒక్కని రాజ్యతృష్ణ మటియొక్కని మొండితనంబు నింక మే
లొక్కని రాజనీతి భరతోర్వినిఁ బీలిచి పిప్పిఁజేసెఁబో
పిక్కటిలంగఁ బేదటిమి పెంపలఁజేసె మహోగ్రభంగినాఁ
ద్రెక్కొక్కను బీదసాదలకు దిక్కెవరుంటిరి కాచిప్రోవఁగన్

ధర్మపీడలుమాన్పఁ దగువారు లేమిచేఁ
బాపముల్ మినుముట్టి వరుసఁబెఱిగె
బలవంతులైనట్టి పరిపాలకులు లేమి
జారచోరులబాధ సాఁగిపోయె

పగవాండ్రు మరణింప మగనాండ్రు చెలరేఁగి
తిరుగాడఁ జొచ్చిరి తెంపుఁజేసి
తగవుఁదీర్పఁగఁజాలు తగవరుల్ గనరామి
గోవాండ్ర గోవారు గుబ్బటిల్లె

భరతపృథ్వింబు దుస్సహ నరకమయ్యెఁ
గాలు కదలింపగా వీలు కలుగదయ్యె
బ్రాణభయమొక్క క్షణమైనఁ బాయదయ్యె
దిగులు విడనాడిపోదయ్యెఁ దినదినంబు

ఇట్లు భరతవర్షంబు సంక్షుభితమై, వ్యాకులమై, యాభీ
లమై, పాపమూలమై శోకరసాధిదేవత కనికిపట్టియుండ

చతుర్థాశ్వాసము

ద్వారకయందు యాదవులు దర్పసమగ్ర మహోగ్రులౌచు నె
వ్వారిని లెక్కపెట్టక యపారబలంబున వృద్ధిఁజెంది దు
ర్వార పరాక్రమాఢ్యులయి రాజులనెల్లర ధిఃకరించి వై
వారుచునుండి రాపురిని వైరులు లేరని గర్వశీఢులై.

కులవృద్ధులను జూచి గురుభక్తిఁ బూజించి
మర్యాదలనుజూప మానినారు
ఆచార్యులనుగాంచి యర్చించి శ్రద్ధతో
నుడుగరలిచ్చుట యుడిగినారు

ధర్మాత్ములగువారి దర్శించి నెమ్మితో
భాషించుపద్ధతి వదలినారు
వైష్ణవారాధన తత్పరత్వముమాని
మూడు సంజల పూజ వీడినారు

యాదవకుమారు లుగ్రులై వ్యసనసప్త
కమునఁజిక్కి దురంతులై క్రమముఁదప్పి
వృద్ధజనముల గికురించి పెడగులగుచు
దిరుగుచుండిరి ద్వారకాపురమునందు

ఆయము లెక్కపెట్టకయె యందఱీముందఱఁ గేరడించి, మై
రేయముఁద్రావి మైమఱచి రేఁబవలొక్కరుఁ డొక్కకైవడిన్
బ్రాయముఁ బానగోష్ఠికల వద్దను బుచ్చుచునుండఁ గాంచియున్
న్యాయము కాదటంచు నొకరైనను జెప్పెడివారు లేరటన్

త్రాగుబోతుతనము తగవుగాదంచును
ముట్టఁబలుకువారు పుట్టరందు
నేమి పల్కనుండె; నిందీవరాక్షుని
మొదుట సాఁగుచుండె నిట్టిపనులు

త్రావుము త్రావుమంచు దెగ ద్రావుమటంచు నొకళ్లొకళ్ళనున్
ద్రావగ జేసిచేసి మదిపంబును లాహిరిబొంది వారుణీ
దేవత కేటికిళ్లు నిగదించెద రాపురిగల్గు శౌండికుల్
త్రావుచు నేలమీద బడు దాకమదంబుముదంబుమీఱగా

ఓరోరీ ! తేరమదిర
తేరా ! చషకంబునిండ దెగ ద్రావెద నా
పేరెఱుగవురా యనుచున్
బూరింతురుగిండ్లు త్రాగుబోతులు చొరవన్

మద్యము సాని యూని యవమానమెఱుంగక రాచబాటలన్
జోద్యము లాడుచుందిరుగుచున్ గనుపింతురు చేతనున్న యా
ఖాద్యములన్ బసాపడుచు గాఱులు ప్రేలుచు బాసలాడుచున్
బద్యము కూసరాగమున బాడుచు యాదవ శౌండులప్పురిన్

ఎప్పుడు పురవీధులలో
దప్పక కనవచ్చు దప్పుద్రాగినవారిన్
దుప్పతలల ముండలతో
దప్పుటడుగు లిడుచు దారి దారెడివారిన్

మదిరాపాన విహీనమానులగుచున్ మల్లాడి మల్లాడియున్
మదిరాక్షీపరిరంభ సౌఖ్యములతో మత్తిల్లిపువ్వాటలో
మదమత్తుల్ చరియింతురాపురమునన్ మర్యాదలేకుండ నా
యదువంశోద్భవులేమి చెప్పెదను దుర్వ్యాపార లీలారతిన్

డెప్పరంబుగ బోరు కడింది మగలు
సందుగొందులఁ దిరిగి నిస్సారులైరి
పుడమి నెదుర్కొనువారు కన్పడమిచేత
నౌర ! సామరి సోపరి యయ్యెనచట

చతుర్థాశ్వాసము

ఆనదొరంగి ద్వారవతి యందువసించెడి మత్తకాశినుల్
పానముఁజేయనేరిచి పిపాసను దీర్చికొనంగ వారుణిన్
బానలు నింపియుంపఁ దమవంతు మహోససమందునన్మద
స్థానములయ్యె గేహములు ధర్మవినాశసమూలకంబులై

పొరుగూరి పెద్దలయినన్
బొరపడి ద్వారవతికట్టె పోయిరయేనిన్
బరువు ప్రతిష్ఠలు దక్కవు
సురచే మత్తిల్లిన యదుసూనులయెదుటన్

నారద ప్రభృతి మునిజనమునకైనఁ
దప్పవయ్యె నీపాటులు ద్వారవతిని
యదుకుమారుల స్వైరవిహారమిట్లు
తెన్నుగానక మితిమీటి మిన్నుముట్టె

వివిధములైన పద్యముల విల్చుచు నమ్మఁగ శౌండులెల్ల ద్వా
రవతిని బాన గోష్ఠికల రాయిడియేమని చెప్పనేర్తు రేఁ
బవలును మాయఁగాఁబడవు వానిని బాయరు త్రాగుబోతులున్
బవరము పానగోష్ఠికల పద్ధఁగనంబదు గంప్రగోళమై

పత్తనమిట్లు దుర్వ్యసన పంకిలమైకనుపట్టఁ గృష్ణుఁడున్
జిత్తులమారియయ్యె నెది సేయఁగలేక విషణ్ణచిత్తుఁడై
యొత్తిగిలంగ యాదవులహోఃచెలరేఁగుచు నంతకంత రే
కెత్తఁగ నుగ్రసేన పృథివీశుఁడు చాటఁగఁబంపె నీక్రియన్

హాలాపానముఁజేసిన
వేళాకోళమ్ముగాదు వినుఁడీ వారిన్
శూలారోపణఁ జేసెద
జాలింబడఁ దత్కుటుంబ సహితముగాఁగన్

ద్వారకాపట్టణపు(బొలిమేరలోన(
బానగోష్ఠులు పెట్టినవారినెల్ల(
బట్టి మరుభూములకు(బంపివైతు సర్వ
జనుల కవిలంఘనీయ మీ శాసనంబు

ఈ శాసనంబు నాకర్ణించి యతికుపిత్తులై యదుకు
మారులందఱు నొకచోట(గుమి(గూడి
ముదుక(డుగాన నెట్లయిన భూపు(డు ప్రొద్దులు పుచ్చవచ్చు(గా
గొదగొనియున్న యీపడుచు కుట్టలమాట(దలంపకిట్టు బె
ట్టిపమగు శాసనంబు నొకటిన్ ప్రకటించుట రాజనీతియే ?
యిది కనుగొందమంచునపుడెల్లరు రోషకషాయతాప్తులై

అతినిగూఢంబుగా నొకరినొకరు బిలిచికొని బందు కట్టి
శాసనంబు నిరర్థకంబు(జేయ సమకట్టి జాత్రయను నెపంబున
బుసబుస పొంగారి పులికంపు(గొట్టుచుం
డెసి కల్లుకుండ కాపడుల(దార్చి
పదపువాసనగొట్టు మధువునింపిన పంట్లు
మూపులపై(బెట్టి మోసికొనుచు

లాహిరి గలిగించి లంభింప(జేసెడి
వారుణీ భాండముల్ పట్టుకొనుచు
మదిరాక్షులకు(గూర్చు మదిరతో(దెగనిండి
తొలుకు కుండల బండ్ల(దోలుకొనుచు

ద్వారవతివీడి యాదవుల్ బయలుదేరి
వార్ధి చెంతకు(జిత్తంబు వచ్చినట్టు
త్రాగవచ్చునటంచును దరలినారు
క్షోణిధపు(డేమి సేయునో చూతమనుచు

రాజశాసన భయము సర్వంబు తొలఁగఁ
జేతఁ జషకముల్ వూని వాచేరఁబట్టి
రేకలనుదాల్చి మంచి మైరేయమెల్లఁ
గ్రోలిరప్పుడు యాదవుల్ గొంతువఱుకు

కవకవలుగఁ దిరుగాడుదు
రవదంశము లఘ్ఘునట్టి యంగడులందున్
దెవఁద్రావిన యదువంశ
ప్రవరులు మాటాడకుండ బందరునందున్

తసతసఁ గూలెడువారై
విసవిసఁ బరుగెత్తుచుండి విగతాంబరులై
గుసగుస లాడెడివారై
పసచెడి కందోయి తేలపై చెడివారై

యాదవ సంమోహం బొడలెఱుంగక సంచరింపుచుండు
టంజేసి ప్రచండ శౌండపిచఁడిలంబై సముద్రతీరం బంతయు
మహా కోలాహలంబులుగానుండె. అట్టిసమయంబునఁబ్రద్యు
మ్ననిపై నానుకొని యతి వాచాలుండై,

కనుగ్రుడ్లెఱ్ఱవడంగా
శినివర్యుఁ తప్పఁద్రావి చిటచిటమనుచున్
ఘనయోధుని గృతవర్మను
గనుగొని యిట్లాడిపోసెఁ గనుబొమ లెగురన్

ప్రధనముఁ జేసిచేసి శిబిరమ్ముల నిద్దుర వోవు బాలురన్
బ్రథితుల నర్ధరాత్రమునఁ బైఁబడి కంఠమునొక్కి కోయఁగా
రుధిరముఁ గ్రక్కుచుండగను రోయక పాయక తాన్మృశంసుఁడై
వధయొనరించినట్టి బలవంతుని నేఁ గొనియాడుచుండెదన్

అనవిని కృతవర్మయుఁ దన
మనమునఁ గట్టల్క-రాజి మండుచునుండన్
వెనుదీయక చెప్పె నిటుల
శినివరు వీక్షింపకుండఁ జిఱునవ్వొలయన్

పగతుఁడు నేలమీఁదఁ బడవైచి రణస్థలి యందు స్నేహితుల్
పగవఁగఁ గొమ్మఁ ద్రొక్కి-నిలువంబడి కంఠముఁగోయఁజేయఁ పై
కెగయగఁబట్ట దానిఁ బయిసే తెగఁగొట్టఁగఁ గ్రీడి యొంటిచే
పగతునిఁద్రోసి కూలిచిన వానిని వీరవరున్ స్మరించెదఁ

అనిపలికి కొంచెచూవుల
వనరుహముఖి సత్యభామ వదనముఁజూడం
గను సిగ్గు నలుక ముప్పిరి
గొనఁగాఁ దలవాంచుట గనుగొని సాత్యకియున్
చిత్తముఁగలంప భోజుని యెత్తిపొడుపు
సత్యభామావమానంబు సంగ్రసింపఁ
గుపితుఁడయ్యె సాత్యకి వేగిరపడకుండ
దృష్టిసారింపఁ గృష్ణుని దిక్కొనకును

కమలనాభుఁడంత కడగంటి సైగచే
హెచ్చరింపఁజూచి వృష్ణికులుఁడు
సంభ్రమంచి సాహసంబున నుత్సాహ
భరితుఁడగుచుఁ బెదవి కొఱుకుకొనుచు

అగునగు స్మరియింతువులే
యిఁగ నెన్నాళ్లోయనిచెప్పి కృతఘ్నతలన్
దెగిపడఁగొట్టెను వెంటనె
తగవుండునె త్రాగుఁబోతుతనమున్నయెడన్

ఇదికని భోజులెల్లరు సమిద్ధపరాక్రమ విక్రమాఢ్యులై
మదమునఁ గన్నుఁగానక ప్రమత్తతఁ దాలిచి క్రూర ఖడ్గముల్
బెదరక త్రోసికొంచు యదువృష్ణి కులంబులవారి మీఁదికిం
గదియుచుఁబోరుసేయఁగడఁగన్ యదువృష్ణిజులంత నొక్కటన్

చేకొనిరి కత్తులభోజుల
డీకొని యెదిరించి నిల్చి డెప్పరముగ భూ
మీకంపము గల్గినటుల
నాకట్టుచుఁ బోరుచుండ యాదవవరుఁడున్

దారకుని డగ్గరకుఁ బిల్చి ద్వారవతిని
గల్గు స్త్రీబాల వృద్ధ సంఘంబునెల్ల
హస్తినాపురంబును జేర్చి యాదరింపఁ
బార్థుతోడఁ జెప్పుమటంచుఁ బంపివైచి

చెంతకప్పుడే బభ్రునిఁ జేరఁజీరి
పార్థుఁడరుదెంచు నందాఁక ద్వారవతిని
గల్గు స్త్రీజన శిశువృద్ధ గణమునెల్లఁ
బ్రోచుచుండు మనుచుఁ జెప్పి పుచ్చి పిదప

ఒదిగి యొక్కఁడే యెంగడెడసిల్చి సముద్రతీరంబున
మహోదారణంబుగఁ బ్రవర్తిల్లుచున్న సంగ్రామంబును జూచు
చున్న యెడ

అధిక సంఖ్యాకులగుటచే యాదవులను
వృష్ణికులులను భోజులు వీఁచమడఁప
వాసుదేవుండు క్రుద్ధుఁడై వసుధగూల్చె
బోరుసాఁగించి మిగిలిన భోజకులుల

యాదవవృష్ణి సాత్వత దశార్హులు భోజులు నీవిభంబు తా
మై దెగఁద్రావి మైమఱచి మైకము కప్పఁగఁ గ్రూరకర్ములై
వాదములాడి తస్మ్నుకొని ప్రాణము వీడుటఁగాంచి రాప్తులే!
యాదవనాశ మీకరణి నయ్యెనె నేఁటికినంచు జాలితో

కఱ్ఱెదుటన్ గులక్షయము కల్గుటకాంచి దురంతవేదనా
ఘట్టిత మానసుండగుచుఁ గన్నుల గాంచఁగలేక దైవమున్
దిట్టి సముద్రతీరమును దించి సమీపమునందు నొక్కచో
దట్టపుఁజెట్టునీడఁగని దగ్గరకేగి పరున్నయంతటన్

చిన్నతనంబునుండియును జేసినకార్యము లొక్కమాటుగాఁ
గన్నులఁగట్టినట్టు పొడగట్టఁగ మిక్కిలి విస్మయంబుతో
నన్ని తలంచికొంచు హృదయమ్మున నబ్బురపాటుఁ జెందుచున్
కొన్ని నిమేషముల్ గడవఁ గొంచెముకొంచెము నిద్రఁగూర్కఁగన్

బోయఁడొక్కఁడు వీక్షించి సొల్లిబట్టి
చిక్కనేచిక్కఁ గృష్ణుండు చేతికిప్పు
డెటులఁ దప్పించుకొని యాతఁ డేగఁగలఁడో
కాంతునని చెప్పి సంతోష కలితుఁడగుచు

వెల్లకిలం బరుండి వృషభీజముక్రిందను నుమ్మలమ్మచే
నుల్లము తల్లడిల్లఁబడి యుండగ నొక్కఁడు చాపకట్టుగా
ఖిల్లుఁడుచూచి బాణమును వేయ రహంతయు వీలు చిక్కమిన్
బుల్లవడంగ మోము కొఱవోవ్రచునుండగ నింతలోపలన్

కాలు కదలించి యిట్టట్టు కమలనాభుఁ
డెడమకాలిపైఁ గుటికాలు నిటిమునించి
నిదురపోవుచునుండెను గవలకుండ
నెఱుక కనిపెట్టి సంతోష మెనయుచుండ

వెడదవాతియమ్మ వెసలాగి పొదిసుంచి
వింటఁ దొడిగి యెరుల కంటఁబడక
తివిచి యల్లెత్రాడు చెవిదాఁక గుఱిచూచి
విడిచిపుచ్చె దాని విధమెట్టింగి

ఎఱకలొగి తోడుపడుచుండ నెఱుకయమ్మ
జీవ్వుజీవ్వున సూటిగా తెచ్చిపోయి
పోయి కృష్ణుని కుడికాలి బొట్టవ్రేలు
నెఱుక చెడిపోవ మొదలంట నటికివ్వెచె

కట్టిడియైన బోయ విశిఖమ్మొకరుక్కున దూసిపోవఁగా
బొట్టనవ్రేల్ చురుక్కునఁ జివుక్కునఁ గృష్ణుఁడు కన్నువిప్పియ
ట్టిట్టలుచూడఁ గట్టెదుట నే యగుపించెను బోయ, యెండొరుల్
గుట్టుగ భావముల్ తెలిసికొంచును మౌనముతోడనుండఁగన్

వెనుకకు గిరుక్కునఁ దిరిగి
చనియెఁ బ్రహృష్టుండగుచు నిషాదుండటుపై
వనజాక్షుఁడు వెనువెంటనె
తనువు వదలి తాఁ బరమపదంబును బొందెన్

కులనాపకుఁడగు కృష్ణుని
కొలపెద్దలు సంతసింపఁ గూల్చితిననుచున్
గులికెను బోయఁడు ప్రాత ప
గలుమాయునెఁ యూరకెంత కాలము చనినన్

చౌశీతి వర్షంబులు భారత వర్షంబును నఖచేతనిడికొని
డేగాట యాడించిన లీలామానుష విగ్రహుండగు శ్రీకృష్ణుండు
కాలంబునకుం జిక్కి, నిషాదబాణవ్యాఘాత వ్యాజంబునఁ

దనుత్యాగంబుఁ జేయవలసినవాఁడయ్యె. ఇంతకుమున్న యాదవ
ప్రళయంబు సముద్రతీరంబున మహా ఘోరంబుగాఁ బ్రవర్తించు
చుండ నొక్కయెడ,

బలుఁడు తెగఁద్రావికుత్తుక బంటిగాఁగ
నొడలు తెలియక తూలి తప్పడుగులిడుచు
దారిలోనున్న యొకకోడె త్రాఁచుఁద్రొక్కఁ
గస్సుమనిలేచి బలరాముఁ గాటువేయ

త్రాగియుండినవాఁడొట నాగుబాము
బట్టి యిట్టట్టు వేలార్చి పాఱవైచి
కదలి మత్తతో నొకచెట్టు మొదటఁబండి
గుట్టుపెట్టుచు నిద్దుర గూరెనపుడు

కసిఁబట్టిన యాపామో
పసిఁబట్టి యచటకువచ్చి పైబడివానిన్
బుసగొట్టుచుఁ గాటందెను
వెసమోమున దాన నతఁడు వెంటనెయొల్లెన్

దారకునిచేఁ బంపఁబడినవా గ్రశూలాయమానమై చెవిని
బడినంతనె, పార్థుండు బయలుదేరి నిరంతర ప్రయాణంబుచే
ద్వారవతిం జేరి, శ్రీకృష్ణసాత్యకి బలరామప్రముఖ మహావీర
శూన్యంబును, నార్తాలాప దైన్యంబునునై, యాపురంబు
కురుక్షేత్ర యుద్ధానంతరము పెంపుచెడియున్న హస్తినాపురం
బును జ్ఞప్తికి దేరఁజాలసేపు వగచి, తన్నుఁ దానూ
రడించికొని, ధైర్యంబవలంబించి,

చతుర్థాశ్వాసము

అంతఃపుర కాంతాజన
సంతాపముడించి సవ్యసాచి కడంకన్
గాంతల వృద్ధుల బాలుర
చింతలుదీరంగఁజెప్పి చిడిముడిపడుచున్

పసిపిల్లలఁ గసిగందుల
ముసలిముదుకవారినెల్ల ముసుగుడుపడుచున్
దెసలారసికొనితెచ్చుచు
పెన ద్వారక డించిపోవ పెడలినయంతన్

ద్వారక చుట్టునున్న కొఁబవంజులమూఁకలు మూఁకఁగట్టుచున్
డారులుగట్టి యాదవనితంబినులెల్లరఁబట్టి ద్రోచుకో
బారులుగట్టి నిల్చె నతి బంధుర కాననసీమలందునన్
మోరకులై ప్రచండులయి పూర్వవిరోధముతొందరింపఁగన్

పార్థుండొక్కఁడు రక్షణకార్య నియుగ్నుండై యాదవ
స్త్రీజనంబులఁ గొనితెచ్చుచుండ నకస్మాత్తుగా జెంచు
దొరలువారలపైఁబడి నిర్దయులై దోపిడి మొదలుపెట్టిరి.

ఉన్మత్తచిత్తుఁడై యొకచెంచు చెలరేఁగి
నిలువుదోపిడిచేసె నెలఁతనోర్తు
కన్నుఁగానక బోయ కడముట్టి యొకకాంత
ముప్పేటహారంబు మొలసుదోపె
కొఱవంజి యొకఁడొక్కఁ కొమరాలి నదలించి
ముంగెరఁ దెగగుంజి మూటఁగట్టె
శబరుఁడొక్కఁడు ధైర్య సహసంబుల చేత
నొకకాంత మెడపేరు లూడలాగె

వ్యాధుఁడొక్కఁడొక్క పడంతి నదిమిపట్టి
యొడలి బంగారమెల్లను నొలిచి కొనియె
ఒక్క యెఱుక పేరాసతో నొక్కబోటి
పైడిమొలనూళ్లపైఁబడి యూడఁదీసె

ఆలగోలు బాలగోలయ్యె యాదవ
మదవతీ సమూహ మధ్యమందు
నేమిచెప్పువాఁడ నిదియెల్ల వీక్షించి
పార్థుఁడుగ్రకోప భరముచేత

బావురుమంచు నేడ్చుయదు భామినులందఱిఁ బాఱఁజూచి లో
షావిల చిత్తుఁడై యతిభయంకర రూపముఁదాల్చి దివ్యగాం
డీవము నెక్కుపెట్టుటకు నేర్పున యత్నములెన్నో చేసియున్
లేవడి యల్లెత్రాడు తగిలింపఁగలేక కిరీటియంతన్

వింటిపట్టుజార కంటిబొట్టులు గాఅ
నల్లెత్రాడు గూర్పు వల్లఁగాక
చిత్తమెల్లఁ జెదర జీకాకు పడిపోయె
ముసలి చెయివణకి పోవుచుండ

తెఱచిన కన్నులతోడన్
మఱచిన గాండీవ చాపమధ్యముతోడన్
బఱచిన తలఁపులతోడన్
నరుఁడట్టే నిల్చియుండె నల్వురు నవ్వన్,

నిలువుగ్రుడ్డుతోడ నిలిచియుండఁ గిరీటి
నిలువుదోపిడంత నిలిచిపోక
యదుపులేక సాఁగె, యదువధూజనమంత
క్రొత్తపోటరులకు మెత్తవడుచు

చతుర్థాశ్వాసము

పూర్వార్జితములైన పొలముల నన్నిటఁ
బొరలివచ్చిన వార్ధి పూడ్చివైవ
కాయకష్టముతోడ గడియించిపెట్టిన
ధనధాన్య సంపత్తి పొనుగుపడియె
పుట్టి పెఱిగినట్టి పుటభేదనంబెల్లఁ
గడలిలో క్షణములోఁ గలిసిపోయె

కనుకుట్టు లేకుండ మనుగడ జరిపించు
పెనిమిటు లని లోన దునిసిపోవ

ఎఱుకలేని దేశాలకు నేగవలసె
నెఱుకతో మనియుండుట పరువుగాదె ?
ఏల పరదేశమునకేగి యిలియుఁబెల్ల
ననుచు యాచవ కామినీ జనము తలఁచి

కడగంటి వాల్చూపు గమిచేత నొకచెల్వ
సొగసుకానికిఁ జాల సూరెలంపె
సొక్కి సోలి మనస్సు చుక్కాని వెసఁద్రిప్పె
సుందరాంగునివైపు సుదతియోర్తు
కంచెల తెగిపడ్డ చంచలాక్షి యొకర్తు
వంచించి కొంపోయెఁ జెంచుమగని

పెరిగిపోయిన పేరు వెదకుచు నొకకాంత
మరులుచూపునుబంపె మరల మరలఁ
దోచుకున్నవారు దోచఁబడినవారు
జంటజంటలైరి క్షణములోన
యాచపకులకాంత లటులౌటఁగన్నార
నర్జునుండు చూచి యౌడుఁగఱచె

నవరాగోదయమైనన్
నవలావణ్యంబుతోడ నవలాగుమి భి
ల్లవరులతో గిలకీలమన
నవమానము జూడలేక యలమటపడుచున్

చెంచుదొరలనోపమి దన యెట్టయెదుట నతి కుత్సితం
బుగా నడుచుచున్న యాకార్యంబు నాపజాలక భీభత్సం
డొక్కయెడ నిల్చియుండ,

రుక్మిణీదేవి సొదజొచ్చి రూపుమానె
జలిమలకునేగె దపియింప సత్యభామ
తక్క కులకాంత లేమైరొ దైవమెఱుగు
యాదవకులంబు తుదకు నిట్లయ్యెనకట!

కామోపభోగముల్ కాంక్షించి వాంఛించి
చెలరేగి యాదవ స్త్రీజనంబు
మితిమీరి గతివప్పి మ్లేచ్ఛకిరాతని
షాదపురుషపాణి పజ్జవేరి
కాంతారవీధుల గదలిపోయిరివారు
మరులెత్తి సరిక్రొత్త మగలతోడ
శ్రీకృష్ణునంతటి చిరయశోవంతుని
చెలిమి చుట్టరికంబు జేసియుండి

యతడు చనినంత కులగౌరవాదులె స
రకుసేయక దుశ్చింత జారపాళి
గూడియేగిరి కామాత్త కుటిలలగుచు
నేమికలదు రామస్వామి! యింక జెప్ప?

లేచిపోఁగా మిగిలిన లేమపిండుఁ
గొని ధనంజయుఁ డిభపురంబునకుఁదెచ్చి
ధర్మసూతికి వినిపింప దద్దరిల్ల
భయముఁ గొల్పెడి యాదవ ప్రళయమెల్ల

పెద్దప్రొద్దునగచి నిట్టూర్పు విడచి,

సరసిజనేత్రుచావు విని సాత్యకి దుర్మృతి యాలకించి వా
రిరువురు చిన్ననాఁట గొలె నెప్పుడు చేసినమేళ్ళ నెంచుచున్
బురపుర పొక్కి ధర్మజుఁడు పోయినవారలఁగూర్చి యేడ్చినన్
బొరయదు లాభమంచు వగపున్ విడియెల్లరసమ్మఖమ్మునన్

వాసుదేవ ప్రపౌత్రుఁడౌ వజ్రుఁగాంచి
కురుస్వపాలుఁ డింద్రప్రస్థ పురమునిచ్చి
చుట్టలలరంగఁ బట్టంబుఁ గట్టి పాడి
తప్పకేలుకొనుమటంచుఁ జెప్పిపంపె

సాత్యకి తనూజునకు సరస్వతిపురంబు
నిచ్చి మూర్తికావతపురంబిచ్చె భోజ
కులుడు కృతవర్మ పుత్రునకును నరాజ
కంబుగానది చెడియున్న కారణమున

పదంపడి ధర్మతనూభవుఁ డొక్కనినంబున నతి దుఃఖా
వేశపరవశుఁడై కలవరపడి యొంటరిగఁ గూర్చుండి దీర్ఘముగ
విచారించి,

ప్రాణసమానుఁడై తనకుఁ బ్రాభవమిచ్చిన కృష్ణమూ ర్తి ని
ర్వాణముఁ జెందనున్నడ దురంతవిచారముఁ గూర్చుచుండె న
క్షీణధరాధిరాజ్యమును శీఘ్రమ మన్మనికిచ్చి యీ జగ
త్త్రాణపరాయణుంగుఁచి ధ్యానముఁ జేసికొనంగ మేలగున్

అంచు నిశ్చయించి వెంటనే ద్రౌపదీభీమార్జున నకుల
సహదేవులం బిలిపించి కంపితస్వరంబుతో వారల నుద్దేశించి
సంబోధించి,

కాలము మాఱిపోయె మన కాలము సర్వముఁ జెల్లిపోయె దు
ష్కాలము దాపరించె మన కన్నులముందఱ యెంతమందియో
కాలముఁజేసినారు గతకాలమె మేలుగఁదోచు నక్కటా !
గాలమురీతి గ్రుచ్చుకొను కష్టపరంపరవచ్చెఁ గంటిరే !
ఇష్టసఖుండు కృష్ణుడఖిలేశ్వరుఁడక్కట యస్తమింపగాఁ
గష్టసుఖాలు చెప్పికొనఁగా దగువారలుకూడ లేరు సం
తుష్టియు మాయమయ్యె నెదితోఁచక యుంటినిగాన నిట్టి ప్ర
భ్రష్టజగంబునన్ నిలువవచ్చునె? చెప్పుడిమీరలిప్పుడున్

పౌత్రుని నీధరాస్థలికిఁ బట్టముగట్టి ముదంబుతోడ నే
మాత్రము సంశయంపడక మౌనిజనంబుల సేవఁజేయుచున్
క్షత్రియ వృత్తినిన్ విడచి క్షాంతిని బూనుచు సన్యసించి లో
కత్రయ కారకుం బరముఁగన్గొనఁబోవఁగ నిశ్చయించితిన్
అన్నా ! పూర్వాచారము
లన్నియు మనకండ్లయెదుట నతివేగముగా
మన్నైపోవుచు నుండెను
ఛిన్నాభిన్నంబులగుచుఁ జెప్పఁగనేలా ?

కోనీనుఁడన్నచోఁ గసరికొట్టుటెకాని
కొమరాంద్రు సరిపుచ్చుకొనరునేఁడు
క్షేత్రజుండన్నచోఁ గేరడింపులె కాని
ప్రోయాంద్రు తలలూఁచఁ బోరునేఁడు
మరి, సహోఢజుడన్న మందెమేలమెకాని
పడుచుకత్తియలిష్టపడరు నేఁడు
అవుర! గూఢోత్పన్నుఁడన్న దూరులెకాని
మగవాంద్రు మొగమిచ్చి మనరు నేఁడు

తాఱుమాఅయ్యె జగమెల్ల దండ్రి! వింటె!
యెట్టి విడ్డూరములు నేఁడు పుట్టుచుండె
కాలమెంతలోఁద లక్రిందు గాఁగ నయ్యెఁ
గలిప్రవేశించినట్టి యీ క్షణమునందె
పుత్రులు లేకయున్నయెడఁ బున్నరకంబు తొలంగిపోవఁగా
గోత్రమునిల్ప బ్రాహ్మణుని గూడి సుపుత్రులఁ గాంచుమన్న నే
మాత్రము మాటలన్ వినరు మారుతి? భార్యలె యింక నేఁడు తా
పత్రయమెట్లు తీరునొకొ! బాపురె! యెంతటి చెడ్డకాలమో!

బహుపతిత్వము తప్పు పనికిరాదని చెప్పి
మగువ లీపెండ్లిండ్లు మానినారు
చూలాలు పెండ్లాడఁ జుల్కఁ నౌనని చెప్పి
పడఁతులీపెండ్లిండ్ల నుడిగినారు
సంతుగాంచినఁబెండ్లి సల్పరాదనిచెప్పి
ముదిత లీపెండ్లిండ్లు వదలినారు
మారుమనువుగూర్చ మర్యాదకాదంచు
వెలఁదు లీ పెండ్లిండ్లు విడచినారు

తాఱుమాఱయ్యె జగమెల్లఁ దండ్రి! వింటె!
ఎట్టి విడ్డూరములు నేఁడు పుట్టుచుండెఁ
గాలమెంతలోఁ దలక్రిందు గాఁగనయ్యెఁ
గలి ప్రవేశించినట్టి యీ క్షణమునందె

సత్యమె చెప్పవలయునటె
సత్యము వలయునటె కార్యసాధనకైనన్
సత్యము దప్పిన నరకము
సత్యముగావచ్చునటె! విచారములేలా!

ఏనియమంబులేనియెడ నిష్టముచొప్పున సంచరింపఁ, గా
నీనులు పుట్టవచ్చునని నేఁటికిఁ బెద్దలు బాల్యమందునే
మానక పెండ్లిచేసియును మాయురె యింటనునుంచుచుండ్రి, క
న్యానివహంబు పూర్వము వినంబడెనే యిటువంటి చిత్రముల్ ?

మృగయాక్రీడలసైతమున్ మృగములన్ హింసింప గారాదు, మే
ధగవాశ్వంబులఁ జంపఁగూడదను వాదంబున్ బయల్దేరె, నే
డీఁగనే చిట్టలుపుట్టుచున్నవి కదే యేమైన కానిండహో !
తగదీరాజ్యమునందు నిల్వనిఁకమీఁదన్ జాముసేపేనియున్

వేదం బార్షేయమటే
వేదంబెల్లరును జదువ వినఁజదివింపం
గాఁదగుదురటే, చిత్రము
గాదటె! యిదియెన్నఁడేని కంటిమెచెపుఁడీ!

మదిరాపానముతప్పటె!
మదిరాక్షులు దీనిమాట మన్నించుటె! త
ప్పిదమటె! పూర్వాచారము
లవపదలైపోయెనేమి యబ్బురమొ కదే

పోయెదనింక నేను వనభూముల మౌనుల సేవఁజేయుచుం
బ్రాయముపుచ్చెదన్ వినుఁడు ప్రాయముఁబట్టుదుగట్టిగాఁ దృణ
ప్రాయముగా శరీరమును బాసెద మోక్షపదంబుఁబొందఁ నీ
తోయము మంచిమార్గమని తోఁచెను బెక్కులిఁకేల? చెప్పితిన్
నాతోపత్తురయేనిన్
జేతో మోదంబుతోడఁ జేకొని పోదున్
మీతెఱఁగును వినిపింపుఁడు.
వాతూలతనూజ! తక్కువారలు నీవున్

నావుడొకరి మొగంబు లొకరు చూచుకొని తుట్ట
తుదకుఁ "బితాతోడ నెందేని వచ్చుటకు సంసిద్ధులమ"ని యెల్లరు
చెప్ప, ధర్మజుఁడు పరీక్షిత్తును వెంటనే పిలిపించి సకల కురు
రాజ్యంబుసకుఁ బట్టంబుఁగట్టి "ఇది సంధికాలమగుటంజేసి
ధర్మాధర్మ నిరూపణంబుఁ జేయుట మిగుల దుష్కరంబు,
కాన నప్రమత్తుఁడవై యతి శ్రద్ధాళుఁడవై రాజ్యపాలనంబు
జేయుచు ననూకపరిపాటిని గాపాడు"మని మనుమనికి మనికి
తెఱంగులు చెప్పి, బుద్ధులు కఱపి హస్తినాపురంబు డించి,

ధృతిమెయి మాతృభూమి శతశృంగ మహీధర సానుదేశముల్
వితనుగ నేర్పరించుకొని వాసముఁజేయు తలంపుతోఁ బృథా
సుతుఁడు సహోదరుల్ ద్రుపదసూతియు గొల్వ గ రూక్షకంటకా
వృతనధిఁబట్టిపోవఁ దొడఁపెన్ వెసుకాడక బంటుకైవడిన్

దగదప్పులచే నాకఁటి
సెగచేఁ గరువలివలిపిరిచే వగచే నా
మగువయు మగ లొకరొకరే
తెగటారఁగ ధర్మసుతుఁడు త్రెళ్ళక చనియెన్

ము గి ం పు

ఆటలనాడినాఁడడవులందున నావుల మేపునుండి
సయ్యాటలనాడినాఁడు కొమరాంధ్రసుగూడి మనోహరంబుగా
బాటలుపాడినాఁడు వసివాడిన మ్రోళ్ళు చిగుర్పగా జగ
న్నాటకసూత్రధారుడయినాఁడెతఁడోయతని నితనిన్దలంచెదన్

కవిరాజు రచనలు

సూత [illegible]రాణం	8-00
[illegible]	[illegible]-00

అచ్చులో

కుప్పుస్వామి శతకము

ధూ[illegible] నవా

సూ[illegible] గీతాలు

శం[illegible] వధ

[illegible]రుక్షేత్ర సంగ్రామము

[illegible]

వివాహ [illegible]

సోల్ డిస్ట్రిబ్యూ[illegible]

నవోదయ [illegible]బ్లిషర్స్,

ఏలూరురోడ్డు :: విజయవాడ-2.